కర్నాటక ప్రభుత్వం

సమాజ విజ్ఞానం

పాఠ్య పుస్తకం

9

తొమ్మిదవ తరగతి

2015

Karnataka Textbook Society (R.)
100 Feet Ring Road,
Banashankari 3rd Stage, Bengaluru - 85

ಮುನ್ನುಡಿ

2005ನೇ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮದ ಆಧಾರದ ಮೇಲೆ ರಚಿತವಾದ ಕರ್ನಾಟಕ ರಾಜ್ಯ ಪಠ್ಯವಸ್ತುವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘವು 2010 ನೇ ಸಾಲಿನಿಂದ ಒಂದನೇ ತರಗತಿಯಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ರಚನಾ ಕಾರ್ಯದಲ್ಲಿ ತೊಡಗಿದೆ. ಒಟ್ಟು 12 ಭಾಷೆಗಳಲ್ಲಿ ಭಾಷಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಹಾಗೂ ಕೋರ್ ವಿಷಯಗಳನ್ನು 7 ಮಾಧ್ಯಮಗಳಲ್ಲಿ ರಚನೆ ಮಾಡಲಾಗುತ್ತಿದೆ. 1 ರಿಂದ 4 ನೇ ತರಗತಿಯವರೆಗೆ ಪರಿಸರ ವಿಜ್ಞಾನ, ಗಣಿತ ಮತ್ತು 5 ರಿಂದ 10 ನೇ ತರಗತಿಯವರೆಗೆ ಕೋರ್ ವಿಷಯಗಳಾದ ಗಣಿತ, ವಿಜ್ಞಾನ ಮತ್ತು ಸಮಾಜ ವಿಜ್ಞಾನಗಳಿರುತ್ತವೆ.

2005ರ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮವು ಈ ಕೆಳಗಿನ ವೈಶಿಷ್ಟ್ಯಗಳನ್ನು ಹೊಂದಿದೆ.

- ಕಲಿಕೆಯನ್ನು ಜೀವನದ ಅವಶ್ಯಕತೆಗಳೊಂದಿಗೆ ಜೋಡಿಸುವುದು
- ಕಂಠಪಾಠ ವಿಧಾನದಿಂದ ಕಲಿಕೆಯನ್ನು ಮುಕ್ತಗೊಳಿಸುವುದು
- ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಹೊರತಾಗಿ ಪಠ್ಯಕ್ರಮವನ್ನು ಶ್ರೀಮಂತಗೊಳಿಸುವುದು
- ಜ್ಞಾನದ ಅಭಿವೃದ್ಧಿಗೆ ಕಲಿಕಾ ಅನುಭವಗಳನ್ನು ಬಳಸುವುದು
- ಭಾರತದ ಪ್ರಜಾಸತ್ತಾತ್ಮಕ ನೀತಿಯನ್ವಯ ಮಕ್ಕಳ ಅವಶ್ಯಕತೆಗಳಿಗೆ ತಕ್ಕಂತೆ ಸ್ಪಂದಿಸುವುದು
- ಶಿಕ್ಷಣವನ್ನು ಇಂದಿನ ಹಾಗೂ ಭವಿಷ್ಯದ ಜೀವನಾವಶ್ಯಕತೆಗಳಿಗೆ ಹೊಂದುವಂತೆ ಮಾಡುವುದು
- ವಿಷಯಗಳ ಮೇರೆಗಳನ್ನು ಮೀರಿ ಅವುಗಳಿಗೆ ಸಮಗ್ರದೃಷ್ಟಿಯ ಬೋಧನೆಯನ್ನು ಅಳವಡಿಸುವುದು
- ಶಾಲೆಯ ಹೊರಗಿನ ಬದುಕಿಗೆ ಜ್ಞಾನ ಸಂಯೋಜನೆ
- ಮಕ್ಕಳಿಂದಲೇ ಜ್ಞಾನವನ್ನು ಅಭಿವೃದ್ಧಿ ಪಡಿಸುವುದು.

ನೂತನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಲ್ಲಿ ನೂತನ ವಿಧಾನಗಳಾದ ಅಂತರ್ಗತ ವಿಧಾನ (Integrated Approach), ರಚನಾತ್ಮಕ ವಿಧಾನ (Constructive Approach) ಹಾಗೂ ಸುರುಳಿಯಾಕಾರದ ವಿಧಾನ (Spiral Approach) ಗಳನ್ನು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ವಿಷಯ ಹಾಗೂ ಅಭ್ಯಾಸಗಳು ವಿದ್ಯಾರ್ಥಿಗಳನ್ನು ಯೋಚನೆ ಮಾಡುವಂತೆ ಮಾಡಿ, ಚಟುವಟಿಕೆಗಳ ಮೂಲಕ ಜ್ಞಾನ ಹಾಗೂ ಸಾಮರ್ಥ್ಯಗಳನ್ನು ಪಡೆಯುವಂತೆ ಮಾಡುವ ಪ್ರಯತ್ನ ಮಾಡಲಾಗಿದೆ. ಪಠ್ಯವಸ್ತುಗಳೊಂದಿಗೆ ಅತ್ಯಂತ ಅವಶ್ಯಕ ಜೀವನ ಮೌಲ್ಯಗಳನ್ನು ಅಂತರ್ಗತವಾಗಿ ಬಳಸಲಾಗಿದೆ. ಈ ನೂತನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳು ಪರೀಕ್ಷಾ ದೃಷ್ಟಿಯಿಂದ ರಚಿತವಾಗಿಲ್ಲ. ಬದಲಾಗಿ ಅವುಗಳು ವಿದ್ಯಾರ್ಥಿಗಳ ಸರ್ವಾಂಗೀಣ ವ್ಯಕ್ತಿತ್ವ ವಿಕಸನಕ್ಕೆ ಪೂರಕವಾಗಿವೆ. ತನ್ಮೂಲಕ ಅವರನ್ನು ಸ್ವತಂತ್ರ ಭಾರತದ ಸ್ವಸ್ಥಸಮಾಜದ ಉತ್ತಮ ಪ್ರಜೆಗಳನ್ನಾಗಿ ಮಾಡುವ ಪ್ರಯತ್ನ ನಡೆದಿದೆ.

5ನೇ ತರಗತಿಯ ಸಮಾಜ ವಿಜ್ಞಾನ ಪಠ್ಯಪುಸ್ತಕದಲ್ಲಿ ಒಂದು ಹೊಸತನವನ್ನು ತರಲಾಗಿದೆ. ಕರ್ನಾಟಕದ ನಾಲ್ಕು ವಿಭಾಗಗಳಿಗೆ ಬೇರೆ ಬೇರೆ ಪುಸ್ತಕಗಳನ್ನು ತಯಾರಿಸಲಾಗಿದೆ. ಅವುಗಳಲ್ಲಿನ ಮೊದಲ ಅಧ್ಯಾಯ ಆಯಾ ವಿಭಾಗದ ಇತಿಹಾಸ, ಭೌಗೋಳಿಕ ಲಕ್ಷಣಗಳು, ಜನಜೀವನ, ಸಂಸ್ಕೃತಿ, ಸಂಪ್ರದಾಯಗಳು ಹಾಗೂ ಆ ವಿಭಾಗದ ಜನಜೀವನವನ್ನು ಶ್ರೀಮಂತಗೊಳಿಸಿದ ವಿವಿಧ ಕ್ಷೇತ್ರಗಳಲ್ಲಿನ ಹಿರಿಯನಾಯಕರ ವಿಚಾರ ಮಾಹಿತಿ ಇತ್ಯಾದಿಗಳನ್ನು ಕೊಡಲಾಗಿದೆ. ಎನ್‌ಸಿಎಫ್ 2005 ರ ಮಾರ್ಗಸೂಚಿಯಂತೆ ಇತಿಹಾಸ, ಭೂಗೋಳ, ರಾಜ್ಯಶಾಸ್ತ್ರ, ಅರ್ಥಶಾಸ್ತ್ರ ಹಾಗೂ ವಾಣಿಜ್ಯಶಾಸ್ತ್ರಗಳ ಅಂಶಗಳನ್ನು 8 ರಿಂದ 10ನೇ ತರಗತಿಯಲ್ಲಿ ಸೇರಿಸಲಾಗಿದೆ. ಅನೇಕ ಅವಶ್ಯಕ ವಿಚಾರಗಳನ್ನು ಆವರಣಗಳಲ್ಲಿ ಕೊಡಲಾಗಿದೆ. ಮಕ್ಕಳು ಸ್ವಂತವಾಗಿ ಕಲಿಯುವುದಕ್ಕೆ ಅವಕಾಶ ಮಾಡಿಕೊಡುವ ನಿಟ್ಟಿನಲ್ಲಿ ಅನೇಕ ಪ್ರಾಜೆಕ್ಟ್‌ಗಳನ್ನು ಸೂಚಿಸಲಾಗಿದೆ. ಆದರೆ, ಕಂಠಪಾಠ ಮಾಡುವ ಅಂಶಗಳಾದ ಇಸವಿಗಳು, ಅನಾವಶ್ಯಕ ವಿಷಯಗಳನ್ನು ಕಡಿಮೆ ಮಾಡುವುದರ ಮೂಲಕ ಕಲಿಕಾ ಹೊರೆಯನ್ನು ಕಡಿಮೆ ಮಾಡಲಾಗಿದೆ.

ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘವು ಈ ಪುಸ್ತಕದ ತಯಾರಿಯಲ್ಲಿ ಸಹಕರಿಸಿದ ಸಮಿತಿಯ ಅಧ್ಯಕ್ಷ ರಿಗೆ, ಸದಸ್ಯರಿಗೆ, ಕಲಾಕಾರರಿಗೆ, ಪರಿಶೀಲಕರಿಗೆ, ಸಂಯೋಜಕ ಅಧಿಕಾರಿಗಳಿಗೆ, ಶಿಕ್ಷಣ ಮಹಾವಿದ್ಯಾಲಯಗಳ ಸಿಬ್ಬಂದಿವರ್ಗದವರಿಗೆ, ಜಿಲ್ಲಾ ತರಬೇತಿ ಸಂಸ್ಥೆಗಳು, ರಾಜ್ಯ ಮಟ್ಟದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಪಾದಕ ಮಂಡಳಿಯ ಸದಸ್ಯರಿಗೆ ಮತ್ತು ಪುಸ್ತಕವನ್ನು ಸುಂದರವಾಗಿ ಮುದ್ರಿಸಿದ ಮುದ್ರಕರಿಗೆ ತನ್ನ ಹೃತ್ಪೂರ್ವಕ ಕೃತಜ್ಞತೆಗಳನ್ನು ಸಲ್ಲಿಸುತ್ತದೆ.

ದಿನಾಂಕ : 1.3.2013

ಪ್ರೊ. ಜಿ. ಎಸ್. ಮುಡಂಬಡಿತ್ತಾಯ
ಮುಖ್ಯ ಸಂಯೋಜಕರು
ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣೆ ಹಾಗೂ ಪಠ್ಯಪುಸ್ತಕ ರಚನೆ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು

ನಾಗೇಂದ್ರಕುಮಾರ್
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ
ಬೆಂಗಳೂರು

ಅಧ್ಯಕ್ಷರ ಮಾತು

ಪಠ್ಯಕ್ರಮ ಬದಲಾಗಬೇಕು ಎಂಬ ಮಾತು ಸಾರ್ವಜನಿಕರಿಂದ ಮೊದಲಿನಿಂದಲೂ ಕೇಳಿ ಬರುತ್ತಿತ್ತು. ಇದಕ್ಕೆ ಓಗೊಟ್ಟು ಪರಿಷ್ಕರಣೆಗೆ ಕರ್ನಾಟಕ ಸರಕಾರ ಮುಂದಾಗಿದೆ. ಇದರ ಪರಿಣಾಮವಾಗಿ ಒಂಬತ್ತನೆಯ ತರಗತಿಯ ವಿದ್ಯಾರ್ಥಿಗಳಿಗಾಗಿ ರಚಿಸಿರುವ ಪ್ರಸ್ತುತ ಈ ಪಠ್ಯಪುಸ್ತಕವು ಬದಲಾಗುತ್ತಿರುವ ವರ್ತಮಾನ ಸಮಾಜದ ಸನ್ನಿವೇಶಗಳಿಗೆ, ವಿದ್ಯಾರ್ಥಿಯು ತನ್ನನ್ನು ತೊಡಗಿಸಿಕೊಳ್ಳಲು ಅನುಕೂಲವಾಗುವಂತೆ ರಚಿಸಲಾಗಿದೆ. ಮೊದಲಬಾರಿಗೆ ಇತಿಹಾಸ, ರಾಜ್ಯಶಾಸ್ತ್ರ, ಭೂಗೋಳಶಾಸ್ತ್ರ ಮತ್ತು ಅರ್ಥಶಾಸ್ತ್ರಗಳೊಂದಿಗೆ ವ್ಯವಹಾರ ಅಧ್ಯಯನ ಮತ್ತು ಸಮಾಜಶಾಸ್ತ್ರ ಅಧ್ಯಯನಗಳನ್ನು ಹೊಸದಾಗಿ ಸೇರ್ಪಡೆಗೊಳಿಸಿದೆ.

ಗ್ರಾಮ ಮತ್ತು ನಗರ ಪ್ರದೇಶಗಳನ್ನು ಗಮನದಲ್ಲಿಟ್ಟುಕೊಂಡು ಅವರ ಸೃಜನಶೀಲತೆಗೆ ನಿಲುಕುವ ಹಾಗೆ ಈ ಪಠ್ಯಪುಸ್ತಕವನ್ನು ಸರಳವಾಗಿ ಓದಿಕೊಂಡು ಹೋಗುವಂತೆ ರಚಿಸಲಾಗಿದೆ. ಈ ಪಠ್ಯಪುಸ್ತಕದಲ್ಲಿ ಮಕ್ಕಳನ್ನು ಹೆಚ್ಚು ಹೆಚ್ಚು ಕ್ರಿಯಾಶೀಲವಾಗಿಸುವ ಚಟುವಟಿಕೆಗಳನ್ನು ಹಾಗೂ ಯೋಜನಾಕಾರ್ಯಗಳಿಗೆ ಅವಕಾಶ ಕಲ್ಪಿಸಲಾಗಿದೆ. ಇಂದಿನ ಸ್ಪರ್ಧಾತ್ಮಕ ಹಾಗೂ ಮಾಹಿತಿ ಯುಗಕ್ಕೆ ಅನುಕೂಲವಾಗುವಂತೆ ಹೆಚ್ಚಿನ ವಿಷಯಗಳನ್ನು ನೀಡಲಾಗಿದೆ. ಕ್ಲಿಷ್ಟವಾದ ಪದಗಳನ್ನು ತೆಗೆದು ಸರಳ ಶಬ್ದಗಳ ಜೋಡಣೆ, ಕಠಿಣ ಪದಗಳಿಗೆ ಅರ್ಥ, ವಿಷಯಕ್ಕನುಗುಣವಾಗಿ ಮಾತ್ರ ಇಸವಿಗಳನ್ನು ನೀಡಿದ್ದು, ಈ ಎಲ್ಲ ಉತ್ತಮ ಅಂಶಗಳನ್ನು ಅಳವಡಿಸಿಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಹೀಗಿದ್ದು ನಾವು ಎಲ್ಲ ದೃಷ್ಟಿಯಿಂದ ಯಶಸ್ವಿಯಾಗಿದ್ದೇವೆಯೇ ? ಹಾಗೇನಿಲ್ಲ. 2005ನೇ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮದ ಆಧಾರದ ನೀತಿಯ ಚೌಕಟ್ಟಿನಲ್ಲಿಯೇ ಈ ಪಠ್ಯಪುಸ್ತಕ ರಚನೆಗೊಂಡಿದೆ. ಭಾರತೀಯತೆಯ ಶುದ್ಧ ಅಳವಡಿಕೆ ಇನ್ನೂ ಸಾಲದು.

ಈ ಪಠ್ಯವನ್ನು ಸದಸ್ಯರು ಯಶಸ್ವಿಯಾಗಿ ಪೂರೈಸಲು ನೆರವಾದವರು ಪಠ್ಯಪುಸ್ತಕ ರಚನಾಸಮಿತಿ ಸಂದರ್ಭಾನುಸಾರ ಸಲಹೆ ಸೂಚನೆಗಳನ್ನು ನೀಡಿದ ಪರಿಶೀಲನ ಸಮಿತಿ, ಸಂಪಾದಕ ಮಂಡಳಿ, ಅನುವಾದಕರು ಹಾಗೂ ಮುಖ್ಯ ಸಲಹೆಗಾರರಿಗೆ ನಮ್ಮ ಕೃತಜ್ಞತೆಗಳು ಸಲ್ಲುತ್ತವೆ.

ಪಠ್ಯಪುಸ್ತಕ ಯೋಜನೆಯನ್ನು ಸಮರ್ಥವಾಗಿ ಹೊರತರಲು ನಿರಂತರವಾಗಿ ಶ್ರಮಿಸಿರುವ ಈ ಯೋಜನೆಯ ಮುಖ್ಯ ಸಂಯೋಜಕರಾದ ಪ್ರೊ.ಜಿ.ಎಸ್. ಮುಡಂಬಡಿತ್ತಾಯರವರಿಗೆ ಹಾಗೂ ಎಲ್ಲಾ ರೀತಿಯ ಸಹಕಾರ ನೀಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಅಧಿಕಾರಿಗಳಿಗೆ, ಪ್ರೋತ್ಸಾಹ ನೀಡಿದ ತುಮಕೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯದ ಮಾನ್ಯ ಕುಲಪತಿಗಳು ಮತ್ತು ಕುಲಸಚಿವರಿಗೆ ನಮ್ಮ ಕೃತಜ್ಞತೆಗಳು.

ಡಾ. ಎಂ. ಕೊಟ್ರೇಶ್

ಎ.ಎಸ್. ದೀಕ್ಷಿತ್

ಅಧ್ಯಕ್ಷರು, ಪಠ್ಯಪುಸ್ತಕ ರಚನಾ ಸಮಿತಿ.

ರಚನಾ ಸಮಿತಿ

ಅಧ್ಯಕ್ಷರು

ಡಾ॥ ಎಂ. ಕೊಟ್ರೇಶ್, ಸಹಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಇತಿಹಾಸ ಮತ್ತು ಪುರಾತತ್ವ ಅಧ್ಯಯನ ಮತ್ತು ಸಂಶೋಧನಾ ವಿಭಾಗ, ತುಮಕೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ತುಮಕೂರು–572103.

ಶ್ರೀ ಎ.ಎಸ್. ದೀಕ್ಷಿತ್, ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ವಾಣಿ ವಿದ್ಯಾಸಂಸ್ಥೆ, ಬಸವೇಶ್ವರನಗರ, ಬೆಂಗಳೂರು–79

ಸದಸ್ಯರು :

ಡಾ॥ ಬಸವರಾಜ ಎನ್ ಅಕ್ಕಿ, ಸಹಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸರ್ಕಾರಿ ಪ್ರಥಮದರ್ಜೆ ಕಾಲೇಜು, ಆಳ್ನಾವರ, ಧಾರವಾಡ ತಾ॥

ಶ್ರೀ ಎನ್. ಸತ್ಯಪ್ರಕಾಶ, ಮುಖ್ಯಶಿಕ್ಷಕರು, ವಿದ್ಯಾವರ್ಧಕ ಸಂಘ ಪ್ರೌಢಶಾಲೆ, ರಾಜಾಜಿನಗರ ಒಂದನೇ ಬ್ಲಾಕ್, ಬೆಂಗಳೂರು – 10.

ಶ್ರೀ ಟಿ. ನಿಂಗಯ್ಯ, ಸಹಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸರ್ಕಾರಿ ಪ್ರಥಮ ದರ್ಜೆ ಕಾಲೇಜು, ಗುಬ್ಬಿ, ತುಮಕೂರು ಜಿಲ್ಲೆ.

ಶ್ರೀ ಬಿ.ಕೆ. ವಾಸುಕಿ, ಸಹಶಿಕ್ಷಕರು, ವಿವೇಕಾನಂದ ಗಿರಿಜನ ಸನಿವಾಸ ಪ್ರೌಢಶಾಲೆ, ಬಿಳಿಗಿರಿರಂಗನಬೆಟ್ಟ, ಚಾಮರಾಜನಗರ ಜಿಲ್ಲೆ.

ಶ್ರೀ ಬಿ. ಹನುಮಂತರಾವ್, ಉಪನ್ಯಾಸಕರು, ಸರ್ಕಾರಿ ಪದವಿಪೂರ್ವ ಕಾಲೇಜು, ಚಿಕ್ಕಬಳ್ಳಾಪುರ.

ಶ್ರೀ ಕುಮಾರಸ್ವಾಮಿ, ಪ್ರಾಂಶುಪಾಲರು, ವಿದ್ಯಾವಾಹಿನಿ ಪದವಿಪೂರ್ವ ಕಾಲೇಜು, ತುಮಕೂರು.

ಶ್ರೀ ಎಸ್.ಹೆಚ್. ಕುರಕುಂದಿ, ಚಿತ್ರಕಲಾ ಶಿಕ್ಷಕರು, ಸರ್ಕಾರಿ ಪ್ರೌಢಶಾಲೆ, ಮಾಸಣಗಿ, ಬ್ಯಾಡಗಿ ತಾ॥, ಹಾವೇರಿ ಜಿಲ್ಲೆ.

ಪರಿಶೀಲಕರು

ಡಾ॥ ರಾಜಾರಾಂ ಹೆಗಡೆ, ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಇತಿಹಾಸ ವಿಭಾಗ, ಕುವೆಂಪು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಶಂಕರಘಟ್ಟ, ಶಿವಮೊಗ್ಗ.

ಪ್ರೊ. ಟಿ.ಡಿ. ದೇವೇಗೌಡ, ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ರಾಜ್ಯಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಡೀನ್ (ಅಧ್ಯಯನ ಕೇಂದ್ರಗಳು), ಕರ್ನಾಟಕ ರಾಜ್ಯ ಮುಕ್ತ ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಮೈಸೂರು.

ಡಾ॥ ಶೌಕತ್ ಅಝೀಮ್, ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸಮಾಜಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಕರ್ನಾಟಕ ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಧಾರವಾಡ.

ಪ್ರೊ. ಪಿ. ಮಲ್ಲಪ್ಪ, ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಭೂಗೋಳಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಜೆ.ಎಸ್.ಎಸ್. ಮಹಾವಿದ್ಯಾಲಯ, ಮೈಸೂರು.

ಡಾ॥ ಎಸ್.ಆರ್. ಕೇಶವ, ಅಧ್ಯಾಪಕರು, ಅರ್ಥಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಬೆಂಗಳೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಬೆಂಗಳೂರು.

ಡಾ॥ ಕೆ.ಆರ್. ಶ್ರೀಲಕ್ಷ್ಮಿ, ಸಹಪ್ರಾಧ್ಯಾಪಕರು, ವಾಣಿಜ್ಯಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಸರ್ಕಾರಿ ಪ್ರಥಮದರ್ಜೆ ಕಾಲೇಜು, ಜಯನಗರ, 6ನೇ ಬ್ಲಾಕ್, ಯಡಿಯೂರು, ಬೆಂಗಳೂರು.

ಸಂಪಾದಕ ಮಂಡಳಿ

ಡಾ॥ ಎಂ.ವಿ. ಶ್ರೀನಿವಾಸ್, ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು ಇತಿಹಾಸ ವಿಭಾಗ, ಮೈಸೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಮೈಸೂರು.

ಡಾ॥ ಆರ್.ಎಲ್.ಎಂ. ಪಾಟೀಲ್, ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ರಾಜ್ಯಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಬೆಂಗಳೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಬೆಂಗಳೂರು.

ಡಾ॥ ಈಶ್ವರಪ್ಪ, ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಭೂಗೋಳಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಬೆಂಗಳೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಬೆಂಗಳೂರು.

ಅನುವಾದಕರು

ಶ್ರೀ ಎಮ್. ನಾಗಪ್ಪ, ಸಹಶಿಕ್ಷಕರು, ವಿಜಯ ಪ್ರೌಢಶಾಲೆ, ಜಯನಗರ 3ನೇ ಹಂತ, ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀಮತಿ ವಿಜಯಲಕ್ಷ್ಮಿ, ಉಪನ್ಯಾಸಕರು, ಶಾರದ ಪದವಿ ಮತ್ತು ಪದವಿ ಪೂರ್ವ ಕಾಲೇಜು, ಗಾರ್ವೆಪಾಳ್ಯ, ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀ ಬಿ. ವೆಂಕಟರಾಮಿರೆಡ್ಡಿ, ಸಹಶಿಕ್ಷಕರು, ಸರ್ಕಾರಿ ಪ್ರೌಢಶಾಲೆ (ತೆಲುಗು ಮಾಧ್ಯಮ), ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರ, ಬೆಂ.ಗ್ರಾ.

ಶ್ರೀ ತಿರುಮಲವಾಣಿ, ಸಹಶಿಕ್ಷಕರು, ಸರ್ಕಾರಿ ಪ್ರೌಢಶಾಲೆ (ತೆಲುಗು ಮಾಧ್ಯಮ), ವಿವೇಕನಗರ, ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀ ಜಿ. ರವೀಂದ್ರರೆಡ್ಡಿ, ಮುಖ್ಯಶಿಕ್ಷಕರು, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಪಾಠಶಾಲೆ, ಒ.ಹೆಚ್.ಪಿ.ರಸ್ತೆ, ಶಿವಾಜಿನಗರ, ಬೆಂಗಳೂರು.

ಮುಖ್ಯ ಸಂಯೋಜಕರು

ಪ್ರೊ. ಜಿ. ಎಸ್. ಮುಡಂಬಡಿತ್ತಾಯ, ಪಠ್ಯಕ್ರಮ ಪರಿಷ್ಕರಣೆ ಮತ್ತು ಪಠ್ಯಪುಸ್ತಕ ರಚನೆ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು.

ಮುಖ್ಯಸಲಹೆಗಾರರು

ಶ್ರೀ ನಾಗೇಂದ್ರಕುಮಾರ್, ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀ ಪಾಂಡುರಂಗ, ಉಪನಿರ್ದೇಶಕರು, (ಪ್ರಭಾರಿ) ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು.

ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು :

ಶ್ರೀ ಎ.ಟಿ. ರಂಗದಾಸಪ್ಪ, ಹಿರಿಯ ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು.

విషయ సూచిక

చరిత్ర

అధ్యాయం-1

క్రైస్తవ - ఇస్లాం మతాలు

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- ఏసుక్రీస్తు - మహమ్మద్ ప్రవక్తల జీవితం.
- క్రైస్తవ - ఇస్లాం మతాల అభివృద్ధి.
- క్రైస్తవ - ఇస్లాం మతాల భోధనలు.
- క్రైస్తవ - ఇస్లాం మతాల ప్రచారం మరియు విస్తరణ.

నేడు ప్రపంచ వ్యాప్తంగా వున్న మతాల్లో క్రైస్తవ ఇస్లాం మతాలు ప్రముఖమైనవి. ఇవి మధ్య ఆసియాలో జన్మించాయి. వీటిని సెమిటిక్ మతాలు అని పిలుస్తారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో ఈ మతాలు విస్తరించాయి.

మీకిది తెలుసుండనీ

క్రైస్తవ మరియు ఇస్లాం మతాలను రిలీజియన్ అని పిలుస్తారు. రిలీజియన్ అంటే ఈ బ్రహ్మాండంను సృష్టించిన సత్య దేవుడు. మానవ ప్రవక్తలకు తెలిపిన సత్యమార్గాలు. ఆ విధంగా ఈ మార్గాలను తెలుసుకొన్న ప్రవక్త, సత్యమునకు అనుగుణంగా రాసిన గ్రంధాలు, ఆచరణలను పాటించుటకు విధించిన తత్వాలు రిలీజియన్‌కు పునాది లాంటివి. ఈ కల్పన పై మతాలకు మాత్రమే పరిమితమైంది.

క్రైస్తవ మతం



ఏసుక్రీస్తు

జీసస్ జ్యూడియా ప్రాంతానికి చెందిన జెరుసలేం నుంచి 5 కి.మీ దూరంలో వున్న బెత్లహాంలో జన్మించాడు. జోసఫ్ మరియు మేరి అనే పేద దంపతులకు ఏకైక పుత్రుడు. జీసస్ ప్రారంభ జీవితం చాలా విశాధంగా వుండేది. జీసస్ అరామిక్ మరియు సెమిటిక్ భాషలలో పాండిత్యం సంపాదించాడు. ఇదే సమయంలో యూదులు తమను కష్టంనుంచి రక్షించే మహారక్షకుని గురించి ఎదురు చూస్తు వుండిరి. ఆరు వచ్చిన వ్యక్తి జాన్, జాన్ మూలతః మత ప్రవక్త అని పిలిచేవారి తన సహాయం కోసం వచ్చిన వ్యక్తులకు దీక్షాస్నానం చేయించి దీక్షచేయించేవాడు. జీసస్ కూడా దీక్షాస్నానం జాన్ దగ్గర చేరెను. జాన్ జీసస్‌ను "యసీహ", లేదా "మహారక్షకుడు" అని చెప్పడం జరిగింది. అప్పుడు ఏసుక్రీస్తుకు 30 సం.

జీసస్ ప్రపంచ దేశాలలో సంచరిస్తూ మత ప్రచారం మరియు బోధనలు చేస్తువుండేవాడు, కొంతకాలం తరువాత యూదులు జీసస్‌ను మత పెద్దగా అంగీకరించారు. ఏసు మొదట12 మంది శిష్యులను పొందియుండే వాడు వారిని ''అపోసల్స్'', అని పిలిచేవారు. పీటర్ అతని మొదటి శిష్యుడు.

జీసస్ రోగులను దీనులను దళితులను గురించి కనికరం – కరుణను పొందివుండేవాడు. అతని అసామాన్య శక్తితో పేదల కష్టాలను తీర్చడానికి ముందుండేవాడు.

ఏసు క్రీస్తును ఎందుకు శిలువ వేశారు: యూదుల నుంచి మహారక్షకుడు అని పిలుపించుకొన్న ఏసు జనుల మనస్సును గెలిచాడు. ఈ ప్రజల ప్రేమను రోమ్ చక్రవర్తులు సహించలేకపోయారు. ఇతను పొందిన మత విధి విధానాలను యూదుల సంప్రదాయ వర్గం వ్యతిరేకించడం ప్రారంభించారు.

ఈ కారాణాలన్నింటి నుంచి క్రీస్తు జేరుసలేం పోయినపుడు అక్కడవున్న యూదు పోలీసులు బందించి రోమ్ రాజ్యపాలకుడు ''పాండియస్ పైలేట'' కు అప్పగించారు. పైలేట ఏసుకీస్తును ''శిలువ ఎక్కించండి,'' మరణదండన శిక్షను విధించాడు. క్రీ.శ. 30 సం. ఏప్రిల్ 7 శుక్రవారంనందు రోమ్ సైనికులు ''గోల్‌గోథా,'' అనే కొండ మీద శిలువవేశారు.

ఏసుక్రీస్తు బోధనలు:

కీస్తు బోధనలు అత్యంత సరళంగా, సూటిగావుండేవి, సామెతల ద్వారా ఉదాహరణలు ఇచ్చి విషయాన్ని బోధించేవాడు.

1) దేవున్ని తండ్రి స్థానంలో చూడాలని చెప్పాడు. మానవులు దేవుని పిల్లలు అని బోధించాడు.

2) మానవ సోదరభావమును ప్రతిపాధించాడు.

3) ఏ విధమైన ఆచరణల గురించి నమ్మకం వుండేది కాదు.

4) మానవుడు తానుచేసిన తప్పులకు ప్రశ్చాత్యాపం పొందితే, దేవుడు వారిని క్షమిస్తాడని బోధించాడు.

5) ''ఇతరులు నీకు ఏదో చేస్తారని ఆశపడేదాని కన్నా అదే నీవు ఇతరులకు చేయి '' అనుదాన గుణమును చెప్పాడు.

6) మానవునికి సేవచేయుడం దేవుని సేవతో సమానం అనే విషయానికి ప్రాముఖ్యత ఇచ్చాడు.


ఇదే విధంగ ఇతని బోధనలు, ప్రీతి, సేవ ఉదార భావంతో తన ఆధీనంలో కల్లి వుండేవి.

క్రైస్తవ మత విస్తరణ

ఏసుక్రీస్తును శిలువ వేసిన తరువాత వీరి అనుచరులను హింసలకు గురిచేసారు. ఇంకా కొంత మందిని శిలువ వేశారు. కాన్స్టంటైన్ చక్రవర్తి పరిపాలనలో క్రైస్తవ మతం రోమ్ సామ్రాజ్య మతమయింది. తరువాత యూరప్ ఖండమంతా విస్తరించి ప్రస్తుతం ప్రపంచ మతమయింది. చర్చిలతో నిండిపోయి ఎక్కువ మంది ఈ మతంలో చేరిపోయారు. బైబిల్ క్రైస్తవమత గ్రంథం.

ఇస్లాం మతం

మహమ్మద్ ప్రవక్త పైగంబరుడు ఇస్లాం మత ప్రవక్త. ఇతను క్రీ. శ. 570 సం. మక్కా నగరంలో జన్మించాడు. ఇతని తండ్రి అబ్దులా రొజులక్కు తల్లి అమినా. మహమ్మద్ జన్మించక కొన్ని నెలలముందే తండ్రి మరణించాడు తల్లి కూడా కొన్ని మరణించారు. దీనితో వీరిచిన్నాన్న అయిన అబుబకర్ పెంచి పోషించాడు. మూలతః అబుబకర్ వ్యాపారి. పని నిమిత్తం అనేక దూర ప్రదేశాలకు ప్రయాణం చేసేవారు. ఇలాంటి సందర్భంలో మహమ్మద్ ప్రవక్తకూడా వీరితో కలిసి పోతువుండేవాడు. కొంతకాలం తరువాత మహమ్మద్ ప్రవక్తను ఒక శ్రీమంత విధవ తన వద్ద ఉద్యోగిగా నియమించుకుంది. తరువాత విధవను వివాహం చేసుకొన్నాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు నలుగురు కుమారులు.



మక్కా

మహమ్మద్ ప్రవక్త ఎప్పుడు చింతించుతూ, ఒక్కడే ప్రార్థనలో నిమగ్నమై వుండేవాడు. ఆ ప్రార్థనా స్థలం మక్కానగరంలోని ఒక గుహ. ఒక రోజు ప్రార్థణలో నిమగ్నమైవుండగా దేవ పురుషుని ధ్వని వినిపించింది. ఆదేవ పురుషుడు మహమ్మద్‌ను "నీవు అల్లా ప్రవాది". అని చెప్పాడు. తరువాత తాను అల్లా యొక్క భక్తుడు అని కుటుంబానికి, బంధువులకు, స్నేహితులకు చెప్పాడు. మహమ్మద్ ఎప్పుడు తాను దేవుణ్ణి అని చెప్పలేదు. తాను కేవలం అల్లా యొక్క భక్తున్ని మాత్రమే అని చెబుతూవుండేవాడు.

తన జీవిత కాలంలో మహమ్మద్ తను విన్న దైవ సత్యమును చెబుతూవుండేవాడు. ఈ మాటలను వారు శిష్యులు అనుసరించేవారు. ఈ మాటలనువారు ఒక పుస్తక రూపంలో ప్రకటించారు. ఈ పుస్తకయే ఇస్లాం మత గ్రంథం "ఖురాన్ ".

మక్కాలో సంప్రదాయ వర్గం ఇతనిని విరోధించటం ఆరంభమయిన తరువాత మక్కాలో పైగంబరలకు బోధించటం సాధ్యం కాలేదు. క్రీ. శ 622 సం. లో మక్కా నుంచి మదీనాకు పారిపోవటం జరిగింది. ఈ పారిపోవుట "హిజిరా", అను కొత్త సంవత్సరాన్ని లెక్క గట్టుటకు నాంది అయింది. కొంతకాలం మదీనాలో జీవించి అక్కడ అరేబియాకు చెందిన బుడకట్టు ప్రజలను (కొండ ప్రాంతాలవారు) ఒకటిగా చేసి బలం పెంచుకొని తిరిగి మక్కా నగరంకు వచ్చి చివరకు అక్కడే పరమపదించెను.

ఇస్లాం మతం ప్రముఖ తత్వాలు మరియు ఆచరణలు (మహమ్మద్ బోధనలు).

1) దేవుడు ఒక్కడే. అల్లా ముస్లింల దేవుడు. ఆయనే మహమ్మద్ ప్రవక్త.

2) మహమ్మద్ పైగంబర "ఆత్మకు చావులేదు మరియు తప్పు చేసినవారు ముందు అగ్ని శిక్షకు గురి అవుతారు" అని చెప్పేను.

3) మహమ్మద్ పైగంబర మంచి ఆచారాన్ని తెలియచేసారు. తప్పొప్పులును క్షమించే గుణం మానవులు అలవరచు కోవాలి.

ఇస్లాం మతం నియమాలు:

ప్రతి ఒక్క ఇస్లాం మతస్థుడు అనుసరించవలసిన నియమాలు :

1) దేవుడు ఒక్కడే అతడే "అల్లా", మహమ్మద్ పైగంబరులు అతని భక్తుల అని ధృడంగా నమ్మవలెను.

2) ప్రతిదినము పవిత్ర స్థలమైన మక్కా వైపు ముఖం చేసి ఐదుసార్లు ప్రార్థన చేయవలెను.

3) రంజాన్ సమయంలో 'సూర్యోదయంనుంచి సూర్యాస్థమయంవరకు ఉపవాసం చేయాలి".

4) తాను సంపాదించిన దానిలో పేదవారికి $\frac{1}{4}$వ భాగంను దానం చేయాలి.

5) జీవిత కాలంలో ఒక్కసారి అయిన మక్కాను సందర్శించాలి.

ఈ ఐదు నియమాలను "ఇస్లాం మతం ఆధార స్తంబాలు" అని పిలుస్తారు.

మహమ్మద్ ప్రవక్త ఉత్తరాధి కారులను 'ఖలీఫాలు; అని పిలుస్తారు. మహమ్మద్ పైగంబర్ అనంతరం ఖలీఫాలు ఇస్లాం మతం ధార్మిక మరియు రాజకీయ ప్రముఖ వ్యకులైనారు అబుబకర్ మొట్ట మొదటి ఖలీపా.

అభ్యాసాలు

I. ఖాళీ స్థలాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1) ఏసుక్రీస్తు పుట్టిన స్థలం ____________

2) ఏసుక్రీస్తును శిలువ వేసిన కొండ ____________

3) క్రైస్తవ మతాన్ని సామ్రాజ్య మతంగా ____________ చక్రవర్తి ప్రకటించెను.

4) మహమ్మద్ పైగంబరులు పుట్టిన స్థలం ____________

5) ఇస్లాం మత పవిత్రం గ్రంథం ____________

6) మహమ్మద్ పైగంబరుల ఉత్తరాధి కారులను ____________ అని పిలుస్తారు.

II. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) ఏసు క్రీస్తు జీవన విధానంను సంక్షిప్తంగా వ్రాయండి?

2) జీసస్ క్రీస్తు యొక్క బోధనలను పట్టి చేయండి?

3) క్రైస్తవ మతము ఏ విధంగా విస్తరించింది?

4) మహమ్మద్ పైగంబరుల జీవన విధానం తెలపండి.

5) "హిజిరా" అనగా నేమి.

6) ఇస్లాం మత నియమాలు రాయండి.

III. కార్యచరణాలు.

1) మీఊరిలో వున్న చర్చి మరియు మసీదును సందర్శించి అక్కడి దార్మిక ఆచరనలను అడిగి తెలుసుకొండి.

2) ఇస్లాం మతం సాంస్కృతిక ఆచరణలను తెలుసుకొండి.

3) ఇస్లాం మతస్థులు రంజాన్‌ను ఆచరించే విధానాన్ని తెలుసుకొండి.

IV. కార్య ప్రణాళిక

1) క్రైస్తవ మతం మరియు ఇస్లాం మతం విస్తరించిన విధానమును ఉపాధ్యాయులను అడిగి వ్యాసం వ్రాయండి.

*****

అధ్యాయం-2

మధ్యయుగంలో యూరోప్

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- మధ్యయుగంలో యూరోప్ స్థితిగతులు.
- భూస్వామ్య పద్ధతి అర్థం.
- భూస్వామ్య పద్ధతి వివిధ రూపాలు.
- భూస్వామ్య పద్ధతి గుణదోషాలు.
- భూస్వామ్య పద్ధతి పతనం.

రోమన్ సామ్రాజ్య పతనానంతరం– యూరప్‌లో మధ్య యుగం ప్రారంభమయింది. గ్రీసు, రోమ్ దేశాలు ఉత్తమ సాంస్కృతిక సాధనాల అనంతరం 1000 సం.లో ఐరోపా చరిత్రలో సాంస్కృతిక శూన్యత ఏర్పడింది. దీనినే "అంధకార యుగమని" పిలుస్తారు. ఇది ప్రపంచ చరిత్రలో స్థిరమైన కాలం. అనాగరిక ప్రజల వలన భూస్వామ్య వ్యవస్థ పునరుజ్జీవనం పొందినది.

భూస్వామ్య పద్ధతి :

రోమ్ సామ్రాజ్య పతనాంతరం యూరప్‌లో అనేక దేశాలలో రాజకీయ, ఆర్థిక మరియు రాజకీయ స్థిరత్వం కోల్పోయింది. రోమ్ చక్రవర్తి చార్లీమన్ మరణాంతరం పరిస్థితి ఇంకా తీవ్రమయింది. రాజకీయ స్థిరత్వం లేక ప్రాణ, ఆస్తి పాస్తులకు రక్షణ. లేకుండా పోయింది. ఇలాంటి సందిగ్ధ పరిస్థితులలో కొత్తరాజకీయ మరియు ఆర్థిక వ్యవస్థ పశ్చిమ యూరప్‌లో ఉదయించింది. ఇదే భూస్వామ్య వ్యవస్థ (ఫ్యూడలిజం).

> **కార్యాచరణం**
>
> మీగ్రామంలో గ్రామలెక్కాధికారిని సందర్శించి భూమి యజమాని అయ్యేవిధానాన్ని తెలుసుకోండి.

భూస్వామ్య పద్ధతి సాంఘిక రాజకీయ ఆర్థిక జీవనానికి పునాది. భూస్వామ్యం లేక వ్యవసాయ భూమి దీని ఆధారం. మధ్యయుగంలో ఒక వ్యక్తి స్థాన మానం అతనికివున్న భూ ప్రమాణం మీద ఆధారపడి వుండేది. వారి ఆధాయానికి మూలం భూమి. సహజంగా ఆ సమయంలో రాజు తనవ్యాప్తికి వచ్చే భూమికి యజమాని అయ్యేవాడు. రాజు భూమిని నోబలరిసు (భూస్వాములకు) పంచేవాడు, భూస్వాములు కౌలుదారులకు భూమిని ఇచ్చేవారు. మొత్తం మీద భూస్వామ్య పద్ధతి నిర్థిష్ట సేవలను పొందడానికి పుట్టుకొన్న ఒక వ్యవస్థ.

భూస్వామ్య పద్ధతి శక్తివంతులకు మరియు అశక్తి మంతులకు మధ్య ఏర్పడిన ఒక ఒప్పందం అనవచ్చు శక్తి వంతులు భూమి యజమాని అయివుండేవారు. వారిని "ధనవంతులు" (Noble)

అని పిలిచేవారు. శక్తి వంతునినుంచి భూమిని సాగుచేయడానికి తీసుకొన్న అశక్తివంతున్ని కౌలుదారులు అని పిలిచేవారు శక్తివంతమైన నోబల్ అశక్తున్ని రక్షించే బాధ్యతను కలిగివుండేవాడు అశక్తునినుంచి నిర్దిష్ట సేవలను పొందేవాడు.

ప్రముఖంగా భూస్వామ్య వ్యవస్థ పరస్పరం ఇచ్చిపుచ్చుకొనె వ్యవస్థ మధ్యయుగంలో యురోప్‌లోని అన్నివర్గాలలో, సంఘ సంస్థలలో ఈ వ్యవ స్థను అనుసరించారు. అయితే ఈ వ్యవస్థలో స్వరూపాలు, విధానాలు ఒకే విధంగ వుండలేదు.

భూస్వామ్య పద్ధతి స్వరూపాలు మరియు విధానాలు:

వ్యవసాయదారుడు పొందిన భూమిని " ఉంబలి" అని పిలిచేవారు. ఈ వ్యవస్థ రెండు ప్రమాణమైన సంప్రదాయ విధి విధాలను కలిగివుంది. మొట్ట మొదటిది పదగ్రహణం 'Investiture' ఈ విధానలంలో యజమాని కౌలుదారునికి న్యాయరక్షణకు భరోస ఇచ్చేవాడు. భూమి ఇచ్చేటప్పుడు రెండవ విధానం గౌరవార్పణం 'Homege' (అధి కారాన్ని న్యాయబద్ధంగా కల్పించేది) ఈ విధానంలో రైతు మరియు స్వామి సేవను కలిగివుండేవాడు. నోబల్‌లలో అనేక వర్గాలుండేవి. దీనిలో ప్రముఖవైనవి. డ్యూక్, అర్ల్, బ్యారెన్స్ మరియు నైట్స్ మొదలైనవి. కౌలుదారులు రైతుల సహాయంతో వ్యవసాయం చేసేవారు, కౌలుదారుని జీవనాధారానికి కావలసిన భూమిని వారు పని చేసినంత కాలం ఇచ్చేవారు. వీరికి డబ్బుల రూపంలో జీతం ఇచ్చేవారు కాదు.

> **కార్యచరణం**
>
> మీరు ప్రదేశంలో భూమి యజమానికి సంబంధించిన సాగు చేసి భూమిని విచారించి పట్టి చేయండి.

గుణాలు : సరళత ఈ వ్యవస్థ ముఖ్య గుణము. సరళము మరియు సిద్ధమైన పరిపాలన వ్యవస్థ భూస్వామ్య వ్యవస్థ బహుమానము, మనష్యుల రక్షణ మరియు విశ్వాసం ఈ వ్యవస్థలో చూడవచ్చు. నోబల్స్ మిలిటరి సేవను కౌలుదారుల మీద నుండి పొందేవారు. అందుకే పరిపాలన వర్గం ఇష్టం వచ్చిన రీతిలో నడుచు కోవడానికి సాధ్యంకాలేదు. ఆర్థిక వ్యవస్థలోను ప్రగతి పరమైన అభివృద్ధిని చూడవచ్చును. బార్బేరియన్‌లను అట్టహాసంగా నిలువరించడం జరిగింది. ముఖ్యంగా మనుష్యులు తమ హక్కులు, బాధ్యతను మరియు కర్తవ్యాలను ఈ వ్యవస్థనుంచి తెలుసు కొన్నారు. దీనితోపాటు ఇంగ్లండ్, ఫ్రాన్స్ మరియు జర్మనీలలో సాహిత్య అభివృద్ధిని ఈ వ్యవస్థ ప్రోత్సహించింది. విశేశ బహుమానము ఏమనగా నియమావళి (చట్టాలు) రచన. ఈ నియమానుసాం నోబలరు శిక్షణ తీసునేనారు. దీనినుంచి నోబలరు, మహిళలలను క్రైస్తవ మతమును రక్షించింది.

దోషాలు: ఈ వ్యవస్థ పరిణామం నుంచి ఉన్నత ప్రభువర్గాలు పుట్టాయి. ప్రభువర్గ కౌలుదారులు మరియు ధనవంతుల మధ్య వాదా-వివాదాలు ప్రారంభమయి. ఈ వివాదాల నుంచి భూస్వామ్య పద్ధతి ఒప్పందాలు రద్దయ్యానాయి. కొంతమంది నోబలరు ప్రభువుకు పైపోటి ప్రారంభమయింది. అనేక

మంది దేశద్రోహులయినందు వలన తమప్రాంతానికి ముప్పు ఏర్పడింది. చివరికి న్యాయ వ్యవస్థ కూడా దోష పూరితమైంది. దీనితోపాటు చర్చి మరియు రాజ్యాల మధ్య కలహాలు ఏర్పడ్డాయి.

భూస్వామ్య వ్యవస్థ పతనం: క్రీ.శ 15 వ శతాబ్దం వరకు అనేక ఘటనలు ఈ వ్యవస్థ పతనానికి కారణమయ్యాయి. ఇంగ్లండ్, ఫ్రాన్స్, స్పెయిన్ దేశాలలో పుట్టిన శక్తివంతమైన రాజుల నుంచి భూస్వామ్య వ్యవస్థ విధానం (సౌదము) కూలి పోవడానికి కారణమయింది.

ప్రాంతీయ భాషల అభివృద్ధి, జాతీయ మనోభావన, రాజుల నిరంకుశ పరిపాలన, ఆకాంక్ష , భూస్వామ్య వ్యవస్థ పతనానికి కారణమయినాయి. ప్రేలుడు పదార్థాల ఉపయోగం భూస్వామ్య కోటలను నాశనంచేసి, వారి శక్తిని తగ్గించింది. మరో ప్రక్క మధ్యయుగంలో క్రైస్తవ మతయుద్ధాలు వ్యవస్థ వినాశనానికి కారణముయినాయి. ముందు యూరప్ సుధారణలు మరియు పునరుజ్జీవన ఉద్యమం భూస్వామ్య వ్యవస్థ నాశనానికి కారణమయినాయి.

అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1) యూరోప్‌లో సాంస్కృతిక శూన్యతను ____________ యుగమంటారు.

2) భూమి యజమానితనము పొందినవారిని ____________ అంటారు.

3) కౌలుదారు పొందిన భూమిని ____________ అని పిలుస్తారు.

4) భూమిని కౌలుకు తీసుకొన్న బలహీన వ్యక్తిని ____________ అంటారు.

II. కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

1) భూస్వామ్య పద్దతి అనగా నేమి?

2) భూస్వామ్య పద్దతి గుణ దోషాలు పట్టీ చేయండి.

3) భూస్వామ్య పద్దతి పతనానికి గల కారణాలు వ్రాయండి.

*****

భారత దేశం క్రీ.శ 9 నుండి 14వ శతాబ్ధం

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- ఉత్తర భారతదేశంలో పరిపాలన చేసిన రాజపుత్రవంశాలు.
- రాజపుత్రుల సాహిత్యం కళ మరియు వాస్తు శిల్పం.
- మహమ్మద్ ఘజని, మహమ్మద్ ఘోరి దాడి, పరిణామాలు.
- డిల్లి సుల్తానుల రాజ్యస్థాపన, పరిపాలన మరియు వారి బహుమానాలు.

క్రీ.శ 9 నుండి 14 వ శతాబ్దంలో భారతదేశంలోని కొన్ని రాజవంశాలు పరిపాలన గావించాయి. వర్దన వంశం తరువాత రాజపుత్రవంశాలు ఉత్తరభారతదేశంలో పరిపాలించారు. అనంతరం ఘజని, ఘోరి ఢిల్లి సుల్తానులు పరిపాలన చేశారు.

రాజపుత్రులు

ఉత్తర భారతదేశంలో గుర్జర ప్రతిహారులు గహడ్వాలలు, పారమారులు, చౌహానులు, సోలంకీలు మరియు చందేళులు మొదలైన ప్రముఖ రాజపుత్రవంశాలు పాలించాయి, సాహిత్యం, కళ మరియు వాస్తు శిల్పం వీరు ఇచ్చిన ఉత్తమ కానుకలు.

గూర్జర ప్రతిహారులు : గూర్జర వంశానికి చెందిన హరిశ్చంద్ర పరిపాలనను ప్రారంభించారు. ఇతని నలుగురు కుమారులను ప్రతిహారుల వేరువేరు శాఖలకి జోద్‌పూర్, నందిపురం, బ్రోచ్ మరియు ఉజ్జయినికి మండలాదీసులుగా నియయించాడు. వీటిలో ఉజ్జయిని మండలాదీసునిగా వున్న నాగభటుడు ప్రముఖరాజుగా పేరుపొందాడు. అరబ్‌ల ఆక్రమణను ద్విగ్విజయంగా ఎదురించాడు. ఇతను గుజరాత్ మాళ్వా, రాజపుత్రుల కొంత భాగం వరకు తన సామ్రాజ్యాన్ని విస్తరించాడు. ఇంకొక ప్రముఖ ప్రభువు మిహిర భోజుడు. ఇతను నారాయణ పాలుడిని ఓడించి రాజ్యాన్ని విస్తంరిపజేశాడు, అరబ్‌యాత్రికులైన సులేమాన్ మరియు అల్-మసూద్ ఇతని ఆస్థానాన్ని సందర్శించారు. ప్రతిహార రాజవంశస్తుడు మహేంద్ర పాలుడు మరియు మొదటి మహిపాలుడు తరువాత ఈ వంశం పతనం చెందడం ప్రారంభమయింది.

గహడ్వాలురు : ఈ వంశ స్థాపకుడు చంద్రదేవ ఉత్తర భారతదేశంలో ఎక్కువ భాగమును ఆశ్రయించుకొని పరిపాలన చేశాడు. వీరిలో గోవింద చంద్ర పసిద్ధరాజు ఇతను మగధ, మాళ్వాను వశపరుచుకొని కళింగ మరియు ఒరిస్సా రాజులతో యుద్ధం చేసి రాజ్యంను విస్తరింపచేశాడు కాశ్మీర్, గుజరాత్ మరియు చోళరాజులతో ఉత్తమ బాందవ్యాలను పొంది వుండేవాడు.

పారమారులు : ఈ వంశ స్థాపకుడు ఉపేంద్ర కృష్ణరాజు. ఇతని రాజధాని మాళ్వాలోని ధార ఈ వంశానికి చెందిన శియాక్ రాజు రాష్ట్రకూటుల రెండవ కొట్టిగను ఓడించాడు ఇతను అనేక చెరువులూ దేవాలయాలను నిర్మించాడు. ఇతని ఆస్థానంలో ధనంజయ, భట్టహళాయుధ, ధనిక మరియు పద్యగుప్తుడు అనే విధ్వాంసులు వుండేవారు.

చౌహానులు : వీరు రాజపుత్ర వంశాలలో కెల్ల ప్రసిద్దులు, అజ్మీర్ ప్రాంంతానికి చెందిన పృథ్విరాజ్ చౌహాన్ ఈ వంశ ప్రసిద్దరాజు. ఇతను ఖుందేల్ ఖండ్ మరియు చందేల రాజులను ఓడించాడు. మొదటి తరైన్ యుద్ధంలో మహమ్మద్ ఘోరిని ఓడించాడు, రెండవ తరైన్ యుద్ధంలో జయచంద్ర యూసం చేయటంవల్ల మహమ్మద్ ఘోరి చౌహాన్‌ను ఓడించాడు. ఇతని రాజధాని అయిన ఢిల్లి మహమ్మద్ ఘోరి వశమైంది పృథ్విరాజ్ శౌర్య మరియు సాహసాలకు పేరు, ''పృథ్విరాజ్‌రాసో'', అనే హింది మహా కావ్యంలో ఇతని శౌర్య సాహసాలగురించి వర్ణించబడివుంది. ఇతడు తీసుకొన్న కొన్ని తప్పు నిర్ణయాలవల్ల నాశనానికి కారణమైంది.



పృథ్విరాజ్ చౌహాన్

సోలంకులు : సోలంకి వంశ మూల స్థాపకుడు మొదటి మూల రాజు. మొదటి భీమ దేవుడు ఈ వంశంలో ప్రసిద్దుడు. ఇతని పరిపాలనాకాలంలో మహమ్మద్ ఘజని గుజరాత్‌లోని సోమనాథ దేవాలయం పై దాడి చేసాడు. ఘజని దాడిని భీమరాయ ఎదుర్కోనుటలో విఫలం చెందాడు, దీనితో అధికారాన్ని తన కుమారుడు కర్ణదేవునికి అప్పగించాడు. ఈ వంశ పరిపాలనలో ప్రఖ్యాత జైన పండితుడు హేమచంద్ర ''దేశినామాలు'', అనే నిఘంటువును ప్రాకృతభాషలో రచించాడు, రెండవ మూలరాజు మహమ్మద్ ఘోరిని మౌంట్ అబు సమీపంలో ఓడించాడు తరువాత అల్లా ఉద్-దీన్-ఖిల్జీ సైన్య అధికారి ఉలుఫ్ ఖాన్ మరియు నుస్రత్‌ఖాన్ కర్ణుడుని ఓడించి ఈ ప్రాంతము విలీనం చేసుకున్నాడు.

చందేలులు : పారమారులు పతనానంతరం చందేలులు రాజ్యాన్ని స్థాపించారు. వీరు ప్రతిహారుల సామంతులగా వుండేవారు. డంగ ఈ వంశ ప్రసిద్ధరాజు. ఇతను ప్రతిహారులనుంచి స్వాతంత్ర్యాన్ని పొంది వారి రాజ్యాంలో పూర్వభాగాన్ని ఆక్రమించుకొన్నాడు. ఇతను పాలరను మరియు ఆద్రరను ఓడించి రాజ్యాన్ని విస్తరింపజేశాడు. హిందూషాహిరాజు, జయపాలునికి ముస్లింలకు విరుద్ధంగా సైనిక సహాయాన్ని చేశాడు. ఇతను ''మహారాజాధిరాజా'' అనిబిరుదు కల్గివుండేవాడు. ఈ వంశలో భవభూతి సంస్కృతములో ''మాలతీ మాదవ'', ''ఉత్తర రామచరిత్ర'' మరియు ''మహావీర చరత్ర'' కావ్యాలను రచించాడు. డంగరాజు స్వతః విధ్వాంసుడు. అనేకమంది విధ్వాంసులకు ఆశ్రయ కల్పించాడు. రాజ్యాన్ని ఖిల్జి సుల్తానులు ఆక్రమించుకోవడంతో అంతయొందింది. రాజ పుత్రరాజులు పరస్పర ద్వేషం, ఐక్యత లేక పోవడంతో పరిపాలన అంతమొందింది.

రాజపుత్రుల సేవలు :

రాజపుత్రులు క్షత్రియులు శూరయోదులు వీరు హిందూ ధర్మం ప్రకారం అనేక పండగలను ఆచరించేవారు. సమాజంలో స్త్రీలు-పురుషులతో పాటు సమాన స్థానం పొందివుండేవారు. సతి

సహగమన పద్ధతి, జోహార్ పద్ధతి అస్థిత్వంలో వుండేవి, రాజ వంశాల్లో స్వయంవరం వివాహ పద్ధతి అమలులో వుండేది. రాజపుత్ర స్త్రీలు స్వాభిమానులు, వీర వనితలు. ఈ కాలంలో స్త్రీలు సాహిత్య, నృత్య సంగీతం చిత్రకళలలో పరిణితి చెంది వుండేవారు.

రాజపుత్రరాజులు విధ్వాంసులకు ప్రోత్సాహంతో పాటు సాహిత్య క్షే త్రానికి బహుమానాలు ఇచ్చేవారు, భోజ, ముంజ అనే రాజపుత్రరాజులే స్వతః విధ్వాంసులు. మంజరాజు పద్మగుప్త, హలయుధ అనే కవులకు ఆశ్రయం కల్పించాడు, భోజరాజు కాలంలో శాంతిసేన, ప్రభాచంద్ర సూరి, ఘనపాల అనే జైనపండితులుకు ఆశ్రయం ఇచ్చాడు. జయదేవుని ''గీతా గోవిందం'',భారవి ''కీరాతార్జునీయం' భతృహరి'' రావణ వధ'', మహేంద్ర పాలుని 'కావ్య మీమాంస' కావ్యలు వీరి కాలంలో రచించారు. నాటకాలైన రాజశేఖర రచించిన ''బాలరామాయణం'', మరియు ''కర్పుర మంజరి', భవభూతి రచించిన 'మహావీరచరిత్ర' మరియు ఉత్తరరామ చరిత్ర' ఇతిహాసరచనమైన కల్యాణుని ''రాజతరంగిని'', జయనిక ''పృథ్వీరాజ విజయ'', మరియు హేమచంద్రుని 'కుమారపాల చరిత్ర', మహత్వమైనవి రాజపుత్ర రాజుల జీవన రచనలు ''పృథ్వీరాజవిజయంను'' బాంద్‌బర్దాన్, మరియు ''భోజ ప్రబంధ'ను బల్లాళ అనుకవి రచించాడు. వీరికాలంలో గుజరాతి, రాజస్థాని, హింది భాషాలు అభివృదివైపు సాగాయి. వీరు విద్యా కేంద్రాలైన నలందా, కాశీ, విక్రమశీల ఉజ్జయినీలకు ప్రోత్సాహాన్ని ఇచ్చారు.

కళలు-వాస్తుశిల్పం :

రాజపుత్రరాజులు, ఉత్తర భారత దేశంలో చిత్తోడ్, మాండు, రణతంభోర్, జోద్‌పూర్ మరియు గ్వాలియర్‌లలో విశాలమైన కోటలను నిర్మించారు, జైపూర్, గ్వాలియర్‌లలో విశాలమైన కోటలను నిర్మించారు, జైపూర్, గ్వాలియర్ విజయపురలలో రాజమందిరాలను, మౌంట్ అబులో దిల్వార దేవాలయం, విమలావసాయి, లునావసాయి, కళాత్మక దేవాలయాలువున్నాయి. చందేలులు మధ్యప్రదేశ్‌లో ఖజురహో మహాదేవాలయంను కట్టించారు. వీరి కాలంలో నిర్మించిన దేవాలయాలలో శివ, విష్ణు మందిరాలు ఎక్కువగావున్నాయి. వీరు చిత్రకళలకు ప్రోత్సాహాన్నిచ్చారు. వీరి చిత్రకళా శైలిని రాజస్థాని కళాశైలి మరియు పహారి కళాశైలియని వర్గీకరించారు. మేవాడ్ బికనీరు, జోద్‌పూర్, జైసల్మీర్ మరియు గార్వాల్‌లలో పహారి శైలి చిత్రాలను చూడవచ్చు.



మౌంట్ అబు మంటపం

మీకిది తెలుసుండనీ: రాజపుత్రుల సంప్రదాయాలు.	
స్వయంవరం :	ప్రాచీన కాలంలో క్షత్రీయ కన్యలు, వచ్చిన వరులలో ఒక్కరిని భర్తగా ఎంచుకొనేది.
రక్షాబంధనం :	రాజపుత్ర స్త్రీలు పురుషుల చేతులకు రాఖీ కట్టి అతనిని సహోదరుడు అని తెలిపేది. పురుషుడు తన సహోదరిలాగా అమెను రక్షించాలి.

మహమ్మద్ ఘజని : (క్రీ.శ 997 – 1030)

అలిప్తగీన్ అనే తుర్కిఖానిసు, ఘజనీలో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. ఇతనే మహమ్మద్ ఘజని. ఘజని 17 సార్లు భారతదేశం మీద దండయాత్ర చేసి అపార సంపదను తీసుకొని పోయాడు. తను దాడి చేసిన సమయంలో ముల్తాన్ రాజు, రాజా జయపాలుడు, భీమపాలుడు,చందేలరాజుత్రిలోచనపాలున్ని జయించాడు. నాగరకోట, థానెశ్వరం, గ్వాలియర్, ఉజ్జయిని మొదలగు నగరాల మీద దాడి చేశాడు.

గుజరాత్‌లోని ప్రసిద్ధ సోమనాథ దేవాలయం మీద పెద్ద సైన్యంతో దాడిచేసి శివలింగంను నాశనం చేసి, అక్కడవున్న అపారసంపదను కొల్లగొట్టాడు, ఘజని దండయాత్రల అనంతరం టర్కీల దాడికి నాంది అయింది.

ఇతను కవులు విద్యాంసులు మరియు లలిత కళలకు ప్రోత్సాహానిచ్చాడు. ఇతని ఆస్థానంలో అల్‌బరోని అనే విద్వాసుడు 'తారిక్–ఉల్–హింద్', అనే గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో భారత జీవన విధానంను ప్రస్తాపించంబడింది.

మహమ్మద్ ఘోరి :

భారతదేశంలో మహమ్మద్ ఘజని టర్కీల సామ్రాజ్యమును స్థాపించంటలో విఫలం అయిన తరువాత మహమ్మద్ ఘోరి రాజ్యమును విస్తరించే కోరికతో, భారతదేశంలోని ముల్తాన్‌ను ముట్టడించి దండయాత్రను ప్రారంభించాడు, ముల్తాన్ ప్రాంతమును వశపరుచుకొన్న తరువాత గుజరాత్ లోని అనిలవాడ మీద దండయాత్ర చేసి దండయాత్ర విఫలమైంది. ధైర్యాన్ని వదలక పంజాబ్‌లో భాగమైన పెషావర్‌ను ఆక్రమించుకొన్నాడు. తరువాత ఖుస్రుమల్లిక్ ద్వారా లాహోర్‌ను వశపరచుకున్నాడు. పెషావర్ ఇతని సైనిక స్థావరమైంది. దీనినుంచి పంజాబ్ ప్రక్కనవున్న ఢిల్లీ మరియు అజ్మీర్ ఆక్రమణకు ప్రయత్నించి రాజపుత్రరాజు పృథ్విరాజ్ చౌహాన్‌తో మొదటి తరైన్ యుద్ధంలో ఓడిపోయాడు. తరువాత జరిగిన రెండవ తరైన్ యుద్ధంలో పృథ్విరాజును ఓడించాడు. ఘోరి సామంత రాజైన కుతుబుద్దీన్ ఐబక్ ఢిల్లీని వశపరుచుకొని గంగానది బయలు ప్రదేశంలో ఇంకా కొంతమంది రాజపుత్రులను ఓడించి ఘోరి రాజ్యాంను విస్తరించాడు. ఈ విధంగా ఉత్తర భారత దేశంలో టర్కీల పాలన ప్రారంభమైంది. భారతదేశంలో పరిపాలనను చూసు కోవడానికి తన నిష్టావంతుడైన బానిస కుతుబద్దీన్ ఐబక్‌ను నియయించాడు. భారత దేశంలో రాజ పుత్రులు ఐక మత్యంగా లేకపోవడం ఘోరి సామ్రాజ్య విస్తరణకు కారణమైంది.

ఢిల్లీ సుల్తానులు (క్రీ.శ 1206 నుండి క్రీ.శ 1526)

బానిస, ఖిల్జి, తుగ్లక్, సయ్యద్ మరియు లోఢీ వంశాలు ఢిల్లి సుల్తానుల కాలంలో పరిపాలించిన వంశాలు.

బానిస సంతతి

కుతుబుద్దిన్ ఐబక్ భారతదేశంలో ముస్లిం పరిపాలనను కొనసాగించాడు. ఐబక్ మరియు అతని ఉత్తరాధికారులు బానిస లైనందువల్ల అతను స్థాపించిన వంశం, బానిస సంతతి అని పేరువచ్చింది.

కుతుబుద్దీన్ ఐబక్

ఇతను భారతదేశంలో ఢిల్లి సుల్తానుల పరిపాలనకు భద్రమైన పునాది వేసాడు. ఆఫ్ఘనిస్తాన్‌లోని తుర్కి చెందిన కుతుబుద్దిన్ బాల్యంలో ఇతని పోషకులు నిశాపురంలో ఖాజికి బానిసలుగా వుండేవారు. ఐబక్ పర్షియన్, అరబిక్ భాషలలో నైపుణ్యంతో పాటు విల్లు గుర్రపు స్వారి మరియు సైనిక శిక్షణ పొందాడు ఘజ్నిరాజ్యపాలకుడైన మహమ్మద్ ఘోరి ఇతనిని బానిసగా కొనుకొన్నాడు. ఘజ్నిలో ఉన్నప్పుడు తన శౌర్యంతో ఘోరి మనస్సును ఆకర్షించెను, రెండవ తరైన్ యుద్ధ కాలం తరువాత భారత దేశంపై దండయాత్రలు చేయడానికి సైన్యాది కారిగా తీసుకొన్నాడు. ఐబక్ మహమ్మద్ ఘోరి కాలంలో ఉత్తర భారత దేశ ఉత్తరాధికారి అయ్యాడు, ఘోరి అనంతరం స్వతంత్రంగా పరిపాలించాడు. అధికారం దక్కించుకొన్న తరువాత తన స్థానమును భద్రంగా వుంచుకోవాడానికి ఇల్తమస్ మరియు నాజిరుద్దిన్‌లతో వైవాహిక సంబంధాన్ని ఏర్పరుచుకొన్నాడు. దీంతోపాటు తాజుద్దినయిల్డోజ్ కుమార్తైను వివాహం చేసుకొన్నాడు. నాసిరుద్దీన్ మరియు తాజుద్దిన్ మహమ్మద్ ఘోరికి బానిసలైనా ఇల్తమస్ ఐబక్ దగ్గర బానిస అయ్యాడు.



కుతుబ్ మినార్

మీకిది తెలుసుండనీ :

కుతుబ్‌మినార్ డిల్లిలోవున్న భారతదేశంలో అత్యంత ఎత్తైన గోపురం దీనిని కుతుబుద్దిన్ ఐబక్ ప్రారంభించి ఇల్తమస్ పూర్తిచేశాడు. ఇది 225 అడుసలు ఎత్తు పైన సూక్ష్మరచనలు చేశారు. ఐదమ అంతస్తులో మెట్లువున్నాయి.

కుతుబుద్దిన్ ఐబక్ ఢిలిలో కువాత్-ఉల్- ఇస్లాం మసీదును కట్టించాడు. అక్కడే కుతుబ్ మినార్‌ను కూడా ప్రారంభిచాడు. ఇతని ఆస్థానంలో నిజామి మరియు షఖ్- ఇ- ముదబ్బీర అనే విద్వాంసుడు వుండేవాడు, 'తాజుల్ మాసిర్,' ఐబక్ గురించి తెలియచేసే గ్రంథము.

ఇల్టుస్ మిష్

ఇల్బరి కుటుంబానికి చెందిన ఇతడు కుతుబుద్దీన్ ఐబక్ బానిస గ్వాలియర్ పరిపాలకుడిగా కుతుబుద్దీన్ ఐబక్ ఉత్తరాధికారి అయ్యాడు.

ఇల్టుష్ మిష్ సుల్తాన్ కావడాన్ని సహించలేని ఘజ్నీరాజు తాజుద్దీన్ యిల్డోజ్ మరియు సింధ్‌రాజు నాజీరుద్దీన్ కభాచ అతనిని బంధించారు. ఇల్టుష్ మిష్ వీరిని ఓడించి తనస్థానాన్ని భద్ర పరుచుకున్నాడు. తరువాత రణథంభోర్, మాండోర, గ్వాలియర్ భిల్సా అజ్మీర్, బనారస్, కనోజేలను దశపరుచుకొన్నాడు. భారతదేశం మీద మొదటి సారిగా మంగోళులు చంగీస్‌ఖాన్ నేతృత్వంలో దాడి చేశారు.

ఇల్టుష్ మిష్ వారిని ఎదిరించి తరిమివేశాడు, ఈ సాధనతో బాగ్దాద్ ఖలీపా ఇల్తమస్‌కి అధికృత అధికార పత్రం ఇచ్చాడు. రాజ్యాన్ని అనేక భాగాలుగా విభజించి దాని పరిపాలన నిర్వహణకు ఇక్తాదారులను నియమించాడు. పరిపాలనలో సలహాలు ఇవ్వడానికి "40 మంది బానిసల సముదాయం," ఏర్పాటు చేశాడు, ప్రధానమంత్రి, న్యాయాధీసుడు సుల్తానికి సలహాలు ఇచ్చేవారు. ఇల్టుష్ మిష్ బంగారు, వెండి నాణ్యాలను చలామణిలోకి తెచ్చాడు. ఇతను కుతుబుద్దీన్ కాలంలో ప్రారంభించిన కుతుబ్‌మీనార్‌ను పూర్తిచేశాడు.

రజియా సుల్తానా

ఇల్టుష్ మిష్ కుమారుడు రుక్నుద్దీన్ పిరోజ్ అసమర్థుడు అయినందువల్ల అతని కుమార్తె రజియాబేగం అధికారానికి వచ్చింది. ఢిల్లి సింహాసనాన్ని అధిష్టించిన మహిళ. సుల్తానా అనే బిరుదును ధరించి పురుషుని వేషంతో యుద్ధంలో పాల్గొనేది. సింధ్ నుండి బెంగాల్‌వరకు సామ్రాజ్యాన్ని విస్తరించి అధికారాన్ని స్థాపించింది. ఈమే అధికారాన్ని సహించలేని ప్రాంతాధికారులు తిరుగుచాటు చేసి హత్య చేశారు.

ఘియాస్–ఉద్–దీన్ బాల్బన్

ఢిల్లీలో ఇల్టుష్ మిష్‌కు బానిస అయిన బాల్బన్ తన స్వామినిష్ట, బుద్ధివంత సద్గునంతో తుర్కి బానిస సముదాయానికి అధ్యక్షుడైనాడు రజియా సుల్తాన ఆస్థానంలో ఇతడు అమీర్ – ఇ– శికార్ అనే స్థానానికి నియమించబడ్డాడు.

తుర్కి వ్యతిరేకులను, పరిపాలన సరిగా చేయనివారిని నియంత్రించాడు. మంగోళుల దాడిని ఎదిరించి రాజ్యంలో శాంతి మరియు సువ్యవస్థను కాపాడెను. ఆస్థానంలో శిష్టాచారములు సంప్రదాయాలు తెచ్చాడు. పర్షియన్ శైలిలోవున్న ఆడంబరమైన వేషభూషణ ధరించేవాడు, తనకుతాను దేవుని ప్రతినిధి అని చెప్పుకొని నిరంకుశ ప్రభుత్వమును స్థాపించెను. అనుభవం మరియు విశ్వాసంగల సైన్యాదికారిగల నేతృత్వంలో సైనంను పునర్ వ్యవస్థీకరించాడు. జాగీర్ కలిగి సేవ సేయని కుటుంబాలనుంచి భూమిని వాపసు తీసుకొన్నాడు. మంగోళులదాడిని అరికట్టడానికి వాయువ్య గడిభాగంలో కోటలను నిర్మించెను. దక్షపరిపాలన దక్షుడైన బాల్బన్ తరువాత సుల్తాన్ కైకుబాద్ వజీర్ నుంచి చంపబడ్డాడు దీనితో బానిస వంశ పరిపాలన అంతమైంది.

ఖిల్జీవంశం : (క్రీ.శ 1290-1320)

ఖిల్జీవంశ స్థాపకుడు జలాలుద్దీన్ ఖిల్జి ఇతను మృదు స్వభావి క్షమించే గుణమును కల్గివుండేవాడుదీంతో సర్ధారులు యూసానికి పాల్పడేవారు. కొంతకాలానికి ఇతనిని అల్లావుద్దీన్ చంపి ఢిల్లి సుల్తానయ్యాడు.

అల్లావుద్దీన్ ఖిల్జి

ఇతను బాల్యంలో జలాలుద్దిన్ ఆశ్రయంలో పెరిగి పెద్దవాడయ్యాడు. శూర యాదుడైన ఇతను రాజ్యపాలకుడైన తరువాత దండనాయకుడిగా సేవచేశాడు. దండనాయకుడిగా మాళ్వా, భిల్సా, దేవగిరి పైన దాడి చేసి అపారమైన సంపందను దోచేశాడు, దేవగిరి రామచంద్రుని నుంచి అపార సంపదను లూటి చేశాడు.దేవగిరి రామచంద్రునినుంచి పొంది, అపారసంపద తన మార్గ దర్మకుడు, పోషకుడు జలాలుద్దిన్‌ను చంపెన్. ఈ విధంగా అల్లావుద్దీన్ సుల్తాను అయ్యాడు.

అల్లావుద్దిన్ మంగోళులుల దాడిని అరకట్టడమే కాక ఉత్తర దక్షణ భారతదేశ రాజులను ఓడించి అపారమైన ధనమును, గుజరాత్‌లోని వాఘేలా వంశ రాజపుత్రరాజు ఇమ్మడి కర్ణదేవ, రణథంభోర్ హామీరదేవ చిత్తోర్‌రాజు బీమసంగుని ఓడించాడు. ఇదే కాక మాళ్వ, జాలోర్, బుంది, మాండోర్ మరియు టోంకేలను గెలుసుకొన్నాడు.

దక్షిణ భారతదేశ దండయాత్ర విజయవంతనం చేసిన కీర్తి ఇతని సైన్యాధ్యక్షుడు మాలిక్ కపూర్‌కు దక్కుతుంది. ఇతను దేవగిరి, వరంగల్, ద్వార సముద్రం మరియు ముదురై పట్టణాలమీద దాడిచేసి పూర్తిగా నాశనంచేశాడు, అయితే గెలిచిన రాజ్యాలను తన రాజ్యంలో విలీనం చేయకుండా కేవలం సంపదను మాత్రమే తీసుకొని వెళ్ళాడు. ఇతని మూడోకుమారుడు, కుతుబుద్దీన్ ముభారక్ నాల్గు సంవత్సరాలు అధికారానికి వచ్చిన తరువాత ఖుస్రు అనే సైనికుడు ఇతనిని హత్యచేశాడు, అనంతరం ఘాజిమాలిక్ (ఘియాసుద్ధీన్ తుఘలక్) ఖుస్రును చంపి తుగ్లక్ వంశాన్ని స్థాపించాడు.

> **మీకిది తెలుసుండనీ**
>
> దో-ఆబ్
>
> రెండు నదుల మధ్య ప్రదేశంను దోఆబ్ అంటారు ఉదా: గంగా-యూమున దో-ఆబ్

పరిపాలన సంస్కరణలు : అల్లావుద్దీన్ ఖిల్జి పరిపాలన సువ్యవస్థతో కూడి వుండేది, ధార్మికం, ఇనామ్, భూమి మరియు సహాయ ధనమును రద్దుచేశాడు. దక్షత కలిగిన గూడాచార వ్యవస్థడు రచించాడు. మధ్యపాన, మాదకద్రవ్యాలు అమ్మటం నిషేధించాడు. సర్దారుల సముదాయం, సార్వజనికుల స్నేహసమారంభం మరియు అంతరజాతి వివాహాలను నిషేధించెను. ప్రజలనుంచి అధిక ప్రమాణంలో పన్నును వసులుచేయడానికి ఆదేశించాడు.

సైనిక సంస్కరణలు : సైనికులను భర్తిచేయటం శిక్షణ, అస్త్రాలు, గుర్రాలు మరియు నగదురూపంలో జీతాలివ్వడంలాంటవి సైనిక మంత్రి ఇచ్చేవారు. ప్రతియొక్క సైనికుడు మరియు గుర్రాల గురించి దాఖలాలు నమోడు) వుండేవి. గుర్రాలకు ముద్రలు వేసే పద్ధతినిజారికి తెచ్చాడు. చుట్టు కోటలను నిర్మించాడు.

వాణిజ్య సంస్కరణలు : జీవనాధార వస్తువులైన దాన్య, ఖాద్య, తైలము, చక్కెర, ఉప్పు, బట్టలు మొదలైన వస్తువుల లాభం మీద తక్కువ ధరను నిర్ణయించాడు. అమ్మేవారు నిర్ణయించిన ధరకు వస్తువులను అమ్మేటట్లు ఆదేశించాడు. వ్యాపార సంస్థలను నియంత్రించడానికి సహనా–ఇ–మండి అనే ఉన్నతాదికారిని నియమించాడు.

తుగ్లక్ వంశం (క్రీ.శ 1320–1399)

తుగ్లక్ వంశ స్థాపకుడు ఘియాసుద్దీన్ తుగ్లక్. ఈ వంశంలో మహమ్మద్ బీన్ తుగ్లక్ మరియు పిరోజ్ తుగ్లక్ ప్రముఖులు. ఘియాసుద్దీన్ పరిపాలన ఉదార స్వభావంతోవుండి డిల్లిలో శాంతిమరియు సువ్యవస్థను స్థాపించాడు, మంగోళుల దాడిని అరికట్టడానికి కోటను భద్రపరుచుకొన్నాడు. రైతులకు కాలువలు నిర్మించి వ్యవసాయాన్ని పట్టిష్ట పరిచాడు. భూమిపైన గుత్తను తగ్గించాడు. గుర్రాలద్వారా తపాల వ్యవస్థను అందిచాడు. ఢిల్లిలో తుగ్లకబాద్ కోటను నిర్మించెను. వరంగల్, మదురైను వశపరుచుకొని గుజరాత్ మరియు బెంగాల్‌లో పరిపాలన చేశాడు.

మహమ్మద్ బిన్ తుగ్లక్

ఇతను పర్షియన్ మరియు అరబిక్ భాషలలో పాండిత్యం సంపాదించాడు. గణిత, భౌతిక విజ్ఞాన, వైద్యశాస్త్ర పర్షియన్ కావ్యం, ఖగోళశాస్త్రం మొదలైన విషయాలలో పరిగణితి పొందివుండేవాడు. అపారజ్ఞానం కల్గివుండేవాడు, అయితే అతని వ్యక్తిత్వంలో అనేక దోషాలు వుండేని. మహమ్మద్ బీన్ తుగ్లక్‌కు వ్యవహారిక బుద్ధివంతిక, సమయస్పూర్తి, మానసిక సమతోలన, దూరదృష్టి వాస్తవ నిర్ధారం తీసుకొనె శక్తి వుండేదికాదు.

పారిపాలన సంస్కరణలు

పన్ను విధానం : తన సామ్రాజ్యంలో భూమిపై పన్నుకు సంబంధించిన అనేక అధికార దాఖలాలు వుండేవి. వ్యవసాయ సంస్థను స్థాపించాడు. వ్యవసాయ భూమిని సాగులోకి తెచ్చాడు, రైతులకు ఆర్థిక సహాయ చేసేవాడు. దో–ఆబ్ ప్రదేశాలలో భూమిపై నిర్ణయించే పన్నును పెంచాడు.

మీకిది తెలుసుండనీ

పన్నులు :

1) ఖరజ్ – ముస్లిమేతరులపై భూమిపన్ను
2) ఉశ్ర్–ముస్లిం ప్రజల మీద వ్యవసాయపన్ను
3) జకాత్–ముస్లిం ప్రజల మీద ఆసిపన్ను
4) జిజియా – హిందవావుల మీద దార్మిక పన్ను.

రాజధానిని బదలాయించడం : మహమ్మద్ బీన్ తుగ్లక్ తన రాజధానిని ఢిల్లీ నుంచి మధ్యభారతదేశంలో వున్న దేవగిరికి మార్పుచేశాడు, దీని ముఖ్య ఉద్దేశ్యం విశాల మైన సామ్రాజ్యానికి రాజధాని కేంద్రభాగంలో వుండాలి అనే ఉద్దేశ్యం, పొరుగురాజ్యాలనుంచి రక్షించడానికి అనుకూలంగ వుంటుంది ప్రణాళిక ఉత్తమంగా వున్నా స్థలాంతరం చేయడానికి సరైన ఏర్పాట్లు చేయలేదు. దీని వలన అనేక మంది ప్రజలు కష్టాలను అనుభవించారు.

సాంకేతిక నాణ్య ప్రయోగం : తన కాలంలోని నాణ్యం వెల బంగారు మరియు వెండి ధరకు సరిపోయేటట్లు చేశాడు, 'దినార' అనే బంగారు మరియు 'అదలి' అనే వెండి నాణ్యాలను చెలామణిలోకి తెచ్చాడు, వీటిని కళాత్మకంగా తీర్పిదిద్దలేదు. కొన్ని సంవత్సరాల తరువాత రాగి మరియు ఇత్తడి సాంకేతిక నాణ్యాలను చెలమణిలోకి తెచ్చాడు.

నాణ్యాలను ముంద్రిచే అధికారం ప్రభుత్వానికి మాత్రమే వుండలేదు, అందువల్ల ప్రజలంతా వీటిని ముంద్రించటం ప్రారంభమయింది. పరిపాలనలో అధిక ధరతో కూడిన ప్రయోగాలు, బీకర కరువుకాలం, రాజ ధానిని బదలాయించటంవల్ల ఖజానాపూర్తి ఖాళీ అయింది.

ధఖ్ఖన్ నీతి : మహమ్మద్ బీన్ తుగ్లక్ దక్కన్‌లో గెలిచిన ప్రదేశాలను పరిపాలించాడు. హైదారాబాద్ సమీపానవున్న కాకతీయుల వరంగల్‌ను వశపరుచుకొని, హోయసళల రాజధాని ద్వారసముద్రంను ద్వంసంచేశాడు, దక్షిణ భారతదేశంలోవున్న మదురై ప్రాంతాన్ని గెలుచుకొని దీన్ని పరిపాలించిడానికి జలాలుద్దిన్‌హసన్‌షాను రాజ్య పాలకునిగా నియమించాడు ఈవిధంగా భారతదేశంలో విశాల సామ్రాజ్యాన్ని స్థాపించిన,ఢిల్లి సుల్తాసులలో మహమ్మద్ బీన్-తుగ్లక్ మొదటివాడు.

తుగ్లక్ దూరదృష్టి లేకుండా పెద్దసైన్యంను కుదించివేశాడు. దండయాత్రలు చేయకుండా సమయంను, అదే విధంగా ధనాన్ని ఖర్చుచేసి రాజ్యం క్షీణించేటట్లు చేసి అపార నష్టాన్ని అనుభవించాడు. ఇతను చివరి 11 సంవత్సరాల పరిపాలనలో దక్షిణ భారతదేశంలో 27 సార్లు తిరుగుబాట్లు నడిచి విజయనగరం మరియు బహుమని రాజ్యాలు ఏర్పడటానికి కారణమయ్యాయి.

మహమ్మద్ బిన్ తుగ్లక్ తరువాత వచ్చిన పిరోజ్ షా తుగ్లక్ కాలంలో అనేక ప్రజాహిత పనులు అమలులోకి వచ్చాయి. ప్రజలకు కరువులు సంభవించినపుడు, పన్నుని రద్దు చేశాడు, మహమ్మద్ బిన్ తుగ్లక్ పన్నులకు అలిసిపోయిన ప్రజలకి పరిహార ధనం కల్పించెను. సుమారు 20 పన్నులును రద్దుచేశాడు, ప్రవేటు గనుల మీద మరియు నీరావరి సౌలభ్యానికి పన్నులు వసూలు చేశాడు.

> **కార్యాచరణం**
>
> ఢిల్లీసుల్తానుల కాలంలో పరిపాలన సంస్థలను మరియు ఇప్పుడు మన పరిపాలనలోవున్న సంస్థలను పోల్చి పట్టి చేయండి.

నగరం, మసీదు, మదరసాలు, ఆనకట్టలు కాలువలు నిర్మించాడు. ఇతను నిర్మించిన ప్రముఖ నగరాలలో జానపుర, ఫతేబాద్, హిస్సార, పిరోజాపుర మరియు పిరోజాబాద్. జానపురం ప్రసిద్ధ విద్యాకేంద్రం యాత్రికులకు ధర్మశాలలను నిర్మించాడు.

సయ్యద్ వంశం: (క్రీ. శ 1414-1451)

ముల్తాన్ రాజ్యపాలుడైన ఖిజర్‌ఖాన్ సయ్యద్ ఢిల్లిని వశపరుచుకొని దో-ఆబ్-బియాన్ మరియు గ్వాలియర్‌లలో అధికారాన్ని స్థాపించి తిరుబాట్లును అణచివేసి శాంతి, సుస్థరతను మరియు భద్రతను కల్పించెను. మహమ్మద్ షా అల్లా-ఉద్-దీన్ మరియు ఆలం షా, ఈ సంతతి ప్రముఖ రాజులు ఆలం షాను బహలోలోధి ఓడించి సయ్యద్ వంశ పరిపాలనను అంతమొదించాడు.

లోడి వంశం (క్రీ. శ 1451-1526)

ఢిల్లి పరిపాలనలో చివరి సుల్తాన్ వంశం. బహులోల్ లోడి, సికిందర్‌లోడి మరియుఇబ్రహింలోడి ఈ వంశం సుల్తానులు, సికిందర్‌లోడి బిహార్, బెంగాల్, దొలపూర్ మరియు చందేరి ప్రదేశాలను వశపరుచు కొన్నాడు, ఢిల్లిలో శాంతి పరిస్థితులను నెలకొల్పాడు.

ఇతని తరువాత సైన్యాది కారియైన ఇబ్రహింలోడి అధ్యక్షుడైనాడు. భారతదేశం మీద దాడి చేయమని రాజ్యపాలకుడైన అలంఖాన్ మరియు దౌలత్‌ఖాన్ ఆఫ్గన్‌లను ఆజ్ఞాపించాడు. తరువాత బాబర్ భారతదేశం మీదదాడి చేసి క్రీ. శ 1526లో పానిపట్టుయుద్ధంలో ఇబ్రహింలోడిని ఓడించి, మొగలుల పరిపాలన ప్రారంభించాడు.

ఢిల్లీసుల్తానుల సేవలు

పరిపాలన పద్ధతి : ఢిల్లీ సుల్తానులు నిరంకుశ రాజులు, సైన్యంలో ముఖ్యమైన నాయకుడు మరియు న్యాయాదీసులు, సుల్తాన్ పరిపాలన ఖురాన్‌లలో వుండే చట్టాలను అమలు చేసేవార. సర్దారులు, అమిరులు మరియు ఉలేమారులు పరిపాలనలో తమ ప్రభావాన్ని చూపించేవారు. కేంద్ర ప్రభుత్వ పరిపాలన, నిర్వహనకు సైన్య నిర్వహణకు విదేశాంగ సంస్థ, పత్ర వ్యవహార సంస్థ, దాన ధర్మ మరియు దత్త సంస్థలు ఉన్నప్పటికి వీటి విచారణకు మంత్రులు మరియు అధికారులు వుండేవారు. రాజ్యాన్ని అనేక ప్రాంతాలుగా విభజించారు. పరిపాలనలో శికిదార్, అమీన్ మరియు చౌకిదారు ముఖ్యులు. గుత్త వసూలు, శాంతికాపాడుడ, శిక్షణ ఇచ్చుట వీరి ప్రముఖ కర్తవ్యాలు.

సుల్తానుల కాలంలో ఖరాజ్ (భూమిపైపన్ను) జకాత్, ఉశ్రు, ఖమ్స్ (యుద్ధంలో జయించిన సంపదపై పన్ను) జిజియ, వారసుదారులు లేని ఆస్తి మీద పన్ను, దిగుమతి పన్ను ఇంటిపన్ను మొదలైనవి ఖజానాకు ప్రముఖమైన ఆదాయాలు, పన్ను వసూలు చేసే అధికారులు వుండేవారు. ఖాజీలు ప్రాంతాలలో మరియు పట్టణాలలో న్యాయ విషయంలో సుల్తానుకి సహాయం చేసేవారు.

సామాజిక వ్యవస్థ : సుల్తానుల పరిపాలనలో షియా మరియు హిందూ ప్రజలకు దార్మిక నిర్బంధనలు వుండేవి ముస్లింలను సర్దారులనే ఉన్నత పదవులకు నియమించేవారు. సుల్తానుల పరిపాలనలో సహాయం చేయడానికి హిందూ పన్ను వసూలు చేసే అధికారులను నియమించుకునేవారు వాస్తుశిల్పిని కట్టడ నిర్మాణానికి నియమించుకున్నారు.


బానిస వ్యవస్థ వీరి కాలంలో బాగా పెరిగిపోయింది. యుద్ధబైదీలను బానిసలుగా నియమించు కొనేవారు. రాజ భవనంలో అనేకమంది స్త్రీలు బానిసలుగా వుండేవారు. స్త్రీలకు తగిన స్థానమానం వుండేది కాదు. పరదా మరియు బాల్యవివాహ పద్ధతి అమలులో వుండేవి. ఉన్నత వర్గ మహిళలు లళితకళలలో పాల్గొనేవారు. గ్రామీణ మహిళలు వ్యవసాయం, గృహపనులలో నిమగ్నమై వుండేవారు.

ఆర్థిక వ్యవస్థ : అధిక పన్నుబారం ప్రజలమీద వుండేది. రవాణా మార్గం సరిగాలేనందు వల్ల అన్నిభాగాలలోను వ్యవసాయం ఒకే విధంగా వుండేది కాదు. వ్యవసాయం మూలం. ఢిల్లీలో సుల్తానులకు

సొంత ఆదాయంకు ఖార్కానాలు వుండేవి బంగారం, వెండి, సామాగ్రీల తయారి, బట్టలు తయారి, రంగులు వేయటం మొదలగు పరిశ్రమలు వుండేవి.

సాహిత్యం : విదేశీయాత్రికులు, చరిత్రకారులు సుల్తానుల ఆస్తానంలో వుండేవారు. వీరి రచనలు అరబిక్, పర్షియన్ భాషలలో వుండేవి. మహమ్మద్ ఘజని ఆస్థానంలో అల్బరూని అనే ప్రసిద్ధ విద్వాంసుడు వుండేవాడు. ఇతడు తత్వజ్ఞాని, గణిత భూగోళ శాస్త్రజ్ఞుడు, సాహిత్యవేత్త, భారత సామాజిక, ఆర్థిక, ధార్మిక విషయాలు కలిగివున్న తారిక్ ఉల్-హింద్ అనే గ్రంథాన్ని రచించాడు. ఉత్బిఅనే విద్వాంసుడు అరబిక్ భాషలో తారిక్ –ఇ – యామిని హసన నిజామియు తాజల్ మాసిక్ అనే గ్రంథాన్ని రచించాడు. విన్హాజసిరాజు తబఖల్–ఈ–నాసిరి గ్రంథాన్ని రచించాడు. అమిర్ ఖుస్రు ఆరు ప్రముఖ గ్రంథాలను రచించి, హిందూ–ముస్లిం సంస్కృతి గురించి సలహాలు ఇచ్చాడు. ఇతనిని భారతదేశ కోకెల అని పిలుస్తారు జియాయుద్దీద్ రచనలలో తారిక్–ఇ– పిరోజ్షాయి పిరోజ్ తుగ్లక్ పుతుహాత్ – ఇ పిరోజ్షాహి అనే గ్రంథాలు రచించాడు.

కళలు – వాస్తుశిల్పం : ఢిల్లీ సుల్తానులు భారతదేశంలో ఇండో–ఇస్లామిక్, అనే కొత్త శైలి వాస్తుశిల్పను పరిచయం చేశారు, స్తంభాలు, గుమ్మటలు మరియు మీనార్‌లు ఈ శైలి ముఖ్య లక్షణాలు. ఢిల్లీ సుల్తానులు కోట, మసీదు, రాజభవనం, సార్వజనిక కట్టడాలు, మదరాసాలు, ధర్మశాలలను నిర్మించారు. ఇండో–ఇస్లామిక్ శైలికి ఉదాహరణ: ఢిల్లిలో ఖువత్–ఉల్–ఇస్లాం మసీదు కుతుబ్ మీనార్, అలైదర్వాజ జమైత్ ఖానా మసీదులు.



అలైదర్వాజ



ఖువత్–ఉల్–ఇస్లాం మసీదు

అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. గుర్జార–ప్రతిహార రాజపుత్ర వంశ స్థాపకుడు ______________
2. పృథ్విరాజ్ చౌహాన్ మొదటి తరైన్ యుద్ధంలో ______________ ను ఓడించాడు.
3. మహమ్మద్ ఘోరి ప్రముఖ సైన్యాధికారి ______________

4. ఢిల్లీ సుల్తానుల పరిపాలనలో మొదటి మహిళ ____________

5. ఖిల్జి వంశంలో ప్రసిద్ధరాజు ____________

6. సుల్తానుల కాలంలో రాజధానిని ఢిల్లీ నుంచి ____________ కి మార్చారు.

II. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. రాజపుత్ర రాజులు సాహిత్యానికి చేసిన సేవను రాయండి?
2. ఇల్తుత్‌మిష్ పరిపాలన పద్ధతిని వివరించండి.
3. అల్లావుద్దీన్ ఖిల్జి పరిపాలన సంస్కరణలు రాయండి?
4. మహమ్మద్ బీన్ తుగ్లక్ జారికి తెచ్చిన పరిపాలన సంస్కరణలు ఏవి?
5. ఢిల్లీ సుల్తానుల కళలు-వాస్తుశిల్పానికి చేసిన సేవలేవి? ఉదాహరించండి.
6. మొదటి పానిపట్ యుద్ధ పరిణామాలేవి?

III. కార్యకలాపాలు :

1. భారతదేశ పటంలో రాజపుత్ర రాజ్యాలను గుర్తించండి.
2. భారతదేశ పటంలో ఢిల్లీ సుల్తానులు గెలిచిన స్థలాలను గుర్తించండి.

IV. ప్రణాళిక :

ఉపాధ్యాయుని మార్గదర్శనంలో ఢిల్లీ సుల్తానుల స్మారకాలు గురించిన చిత్రాలు, సమాచారం సంగ్రహించి ఆల్బం తయారు చేయండి.

*****

అధ్యాయం-4

భారతదేశ మత సంస్కర్తలు

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- భారతదేశ మత ప్రవక్తల పరిచయం మరియు ప్రతిపాదించిన తత్వాలు, బోధనలు.
- శంకరాచార్యులు, మధ్వాచార్యులు, రామానుజాచార్యులు బసవణ్ణల జీవన విధానము, బోధనలు.
- ద్వైత, అద్వైత, విశిష్టద్వైత సిద్ధాంతాలు.

సుమారు 19 వ శతాబ్దం భారతదేశంలో అనేక జాతులు, సంప్రదాయాలు మరియు మూఢనమ్మకాలు వుండేవి. ప్రఖ్యాత భక్తి ఉద్యమకారులు. కాలనుగుణంగా సనాతన ధర్మమును తమతమ దృష్టి కోణంలో వ్యాఖ్యానించారు. ఈ విధంగా భక్తిపంథం ఉదయించడానికి కారణమంది. ధర్మ సంస్కర్తలు భారతీయ ధార్మిక క్షేత్రాలలో వున్న తత్వ సంపదకు వాక్ స్వాతంత్ర్యంకు సాక్షి అయ్యారు. క్రీ.శ 9 నుండి 14 శతాబ్ది కాలంలో శంకరా చార్యులు, రామానుజాచార్యులు మధ్వాచారులు మరియు బసవేశ్వరుడు దార్మిక సంస్కరణలను అమలు చేసారు.

శంకరాచార్యులు :

శంకరాచార్యులు కేరళలోని కాలటి గ్రామంలో నంబూద్రి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. తల్లి దండ్రులు ఆర్యాంబ, శివగురులు. శంకరుని బుద్ధిశక్తి బాగా చురుకుతనం. తన ఏడవ సంవత్సరంలో అన్ని సూత్రాలను వల్లివేశాడు. గోవింధ భగవత్పాదుల గురువు నుంచి వేద శాస్త్రాలు అధ్యయనం చేశాడు.



శంకరాచార్యులు

శంకరాచార్యులు ఉపనిషత్తులు మరియు బ్రహ్మసూత్రాలు అధ్యయనం చేసి అద్వైత సిద్ధాంతమును ప్రతి పాదించాడు. ఈ సిద్ధాంతం ప్రకారం బ్రహ్మ ఒక్కడే సత్యం, మిగిలిన ప్రపంచం మిథ్యా రూపం మాత్రమే. జీవాత్మ పరమాత్మ వేరుకాదు రెండు ఒక్కటే అని చాటి చెప్పాడు.

ఈ ప్రపంచం మిద్యా, మాయ బ్రహ్మ మాత్రం శాశ్వత సత్యం అంటాడు. జనులు అజ్ఞానులు వీరికి ప్రపంచం మాయ అని తెలియదు మరియు బ్రహ్మ సత్యం అని తెలియదు అందుకే జ్ఞాన మార్గం ద్వారా మనము ప్రపంచం మాయా అని తెలుసుకొని పరమ సత్యవాదుడైన బ్రహ్మ మన జీవాత్మను విలీనం. అప్పడే మనకు మోక్షం లభిస్తుంది. ఈ విధంగా శంకరాచార్యులు జ్ఞాన మార్గమును బోధించాడు.

జీవాత్మకు ప్రత్యేక అస్థిత్వం లేదు అని, నేనే బ్రహ్మ లేదా 'అహం బ్రహ్మాస్మి' అని వాదించాడు. బ్రహ్మ సత్యం ఇది నిర్గుణం దీనికి లక్షణాలు లేవు మరియు ఆకారము లేదు అని వాదించాడు.

శంకరాచార్యులు రచించిన గ్రంథాలు : శంకర భాష్యం, ఆనంద లహరి, సౌందర్యలహరి, శివానంద లహరి, వివేక చూడామణి, ప్రబుద్ధ సుధాకర మరియు దక్షిణామూర్తి స్తోత్రం ముఖ్యమైన గ్రంథాలను రచించిన శంకరుని, 'భజగోవిందం' స్తోత్రం అత్యంత జనప్రియమైంది.

శంకరాచార్యులు కాలినడకతో కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకు మొత్తం భారతదేశం అంత సంచరించి తన అద్వైత సిద్ధాంతమును ప్రతిపాదించాడు. తన అద్వైత సిద్ధాంత ప్రచారానికి భారతదేశం నాల్గుదిక్కులలో నాల్గు మఠాలను స్థాపించాడు. శంకరాచార్యులు స్థాపించిన మఠాలు


మీకిది తెలిసుండనీ!

శంకరా చార్యులు స్థాపించిన పీఠలు

1. బదరినాథ్ – జ్యోతిర్ మఠం	2. ద్వారక–కాళికాపీఠం
3. పురి – గోవర్దన పీఠం	4. శృంగేరి – శారదాపీఠం.

శంకరాచార్యులు భారతీయ చింతనకు కొత్త రూపం మరియు చైతన్యమును తెచ్చాడు.

రామానుజాచార్యులు: రామానుజాచార్యులు చెన్నైకు దగ్గరలోని పెరంబదూర్ అనే గ్రామంలో జన్మించాడు. తండ్రి కేసవ సోమయాజి, తల్లి కాంతిమతి. దక్షిణభారతదేశంలో ప్రసిద్ధ విద్యాకేంద్రమైన కంచిలో యాదవ ప్రకాశుని నేతృత్వంలో ఉపనిషత్తులు అధ్యయనం చేశాడు నంతరం శ్రీరంగానికి వచ్చి అక్కడ మఠాదీసుడైనాడు. శైవధర్మంను అవలంబించే చోళరాజు రామానుజా చార్యునికి వేదిస్తు కష్టాలు పెట్టేవాడు. అప్పుడు కర్నాటక హొయసళలరాజు విష్ణువర్దన్ ఇతనిని స్వాగతించాడు. మేలుకోటకుపోయి అక్కడ చెలువనారాయణ దేవాలయాన్ని కట్టించాడు.



రామానుజాచార్యులు

రామానుజ చార్యులు జన సామాన్యులకు ముక్తి మార్గాన్ని చూపించడానికి అతిగా ఆసక్తి చూపెను. శ్రీరంగంలో నివాసముండే రామానుజా చార్యులు శాస్త్రాలు అధ్యయనం చేసి, అనేక గ్రంథాలను రచించాడు. వేదాంత సంగ్రహ, వేదాంత సార, వేదాంత దీపిక, శ్రీభాష్యం, తన మహత్య పూర్ణ గ్రంథమైన 'గీతం' లో భక్తి తత్వానికి ప్రాధాన్యతనిచ్చాడు.

రామానుజాచార్యులు ప్రతిపాధించిన సిద్ధాంతమును 'విశిష్టద్వైత' అని మరియు 'శ్రీవైష్ణవమతం' అనిపిలుస్తారు ఇదే విధంగా ఇతని శిష్యులు 'శ్రీవైష్ణవులైనారు'.

రామానుజాచార్యులు జీవనం మరియు పకృతి బ్రహ్మ ఆదీనం ఆత్మ మరియు పరమాత్మ ఏక కాలంలో ఒక్కటయ్యేకి సాధ్యంలేదని అని చెప్పాడు. ముక్తికి భక్తి మరియు శరణాగతి (ప్రపత్తి) చాలముఖ్యమైనవి. జాతివాదమును ఖండించిన రామానుజాచార్యులు భక్తి తత్వమును అన్ని జాతుల వారికి ఉపదేశించాడు. ఏ ఆశలెపుడే భగవంతునికి శరణం కావాలి అని చెప్పాడు. రామానుజాచార్యులు భక్తి మార్గంతో మోక్షం పొందవచ్చు అని వాదించాడు.


ఉత్తర భారతానికి చెందిన సంత రమానంద, రాయిదాస లు రామానుజ సిద్ధాంతంతో ప్రభావితమైనారు. ఈ విధంగా ఉత్తర భారత దేశంలో భక్తిమార్గం వ్యాపించడానికి ఒక దారి అయింది. విజయనగర, తుళువ, అరవీడురాజులు శ్రీవైష్ణవ మతాన్ని అనుసరించారు.

మీకిది తెలుసుండనీ

దక్షిణభారతదేశంలో కొన్ని ప్రముఖ శ్రీవైష్ణవ మఠాలు

1. యతిరాజమఠం – మేలుకోటె మరియు శ్రీపెరంబదూరు.
2. పరకాల (బ్రహ్మతంత్రం) మఠం – మైసూరు.
3. అహోబిల మఠం – అహోబిలం (గుంటూరు – ఆంధ్రప్రదేశ్)
4. అండవన్ మఠం – శ్రీరంగం
5. వామైమలై మఠం – సుచీంద్రం

మధ్వాచార్యులు :


మధ్వాచార్యులు

మధ్వాచారులు కర్నాటకలో ఉడుపి సమీపానగల పాజక అనే గ్రామంలో జన్మించాడు. ఈయన మధ్వగేహభట్టు మరియు వేదవతిల కుమారుడు. విష్ణువు వీరి ఆరాధ్య దేవుడు. మధ్వాచారులు చిన్నతనంలోనే అప్రతిమ పాండిత్యమును పొంది వుండేవాడు. గురువు అచ్యుత పేక్షకుల దగ్గర వేద ఉపనిషత్తులు అభ్యాసము చేశాడు. ఇదే గురువు మధ్వాచారునికి సన్యాస దీక్షను ప్రసాధించాడు. విద్యాభ్యాసం చేసేటప్పుడే ఇతను స్వతంత్ర జ్ఞానశక్తిని అభివృద్ధి చేసుకొన్నాడు. ధర్మశాస్త్రవాద ప్రతివాదనల్లో తనగురువునే ఓడించాడు. ఇతడు ''ద్వైత'' సిద్ధాంతమును ప్రతిపాదించాడు. జీవ మరియు పరమాత్ముడు వేర్వేరు అనేది ద్వైత సిద్ధాంతం అర్థం.

మధ్వాచారులు తన సిద్ధాంత ప్రతివాదనకు తీర్ధ యాత్రలు చేసి అనేక ప్రదేశాలలో చర్చల్లో పాలుపంచుకున్నాడు. ద్వారక నుండి శ్రీకృష్ణుని విగ్రహాన్ని తెచ్చి ఉడిపిలో ప్రతిష్టించాడు. శ్రీకృష్ణుని పూజకు అష్ట మఠాలను స్థాపించాడు.

మీ కిది తెలుసుండనీ :
అష్టమఠాలు : పలిమారు, ఆదమారు, కృష్ణాపుర, పుత్తిగే, శిరూరు. సోదే, కానేయూరు మరియు పేజావరమఠం.

శ్రీ మధ్వాచారుని ప్రకారం ప్రపంచం మాయకాదు. దేవుడు ఎంత సత్యమో ఇది అంతే సత్యం. వీటిలో ఈశ్వరుడు మాత్రం స్వతంత్రుడు. మిగిలిన ప్రపంచం మిథ్య రూపం (భ్రమ) పరమాత్మనికి జీవులకు మర్య స్వామి– సేవకుడు సంబంధముంది. విష్ణువు లేదా నారాయనుడు ఒకడే సర్వోత్తముడు, విష్ణువును భక్తితో పూజించటంవల్ల ఆత్మోద్దారం మరియు ముక్తి లభిస్తుంది.

మధ్వాచారుని రచనలు : గీతాభ్యాసం, గీతాతాత్పర్య నిర్ణయం, మహా భారత తాత్పర్య నిర్ణయం, విష్ణుతత్వ నిర్ణయం భాగవత తాత్పర్య నిర్ణయ, సూత్రబాష్య, మాయావాదఖండన మొదలైనవి.

మధ్వాచార సిద్ధాంతమును ప్రచారం చేసిన ఇతని ముఖ్య శిష్యులు పద్మనాభ తీర్ధులు, సరహరి తీర్ధులు, విజయేంద్ర తీర్ధులు, వాదిరాజ తీర్ధులు.

బసవేశ్వరుడు


బసవేశ్వరుడు

బసవేశ్వరుడు విజయాపురం జిల్లా బసవన బాగేవాడిలో మాదరస మరియు మాదలాంబికె పుత్రుడు. సంస్కృతము మరియు కన్నడ భాషాను నేర్చుకొని ఉపదేశాలిచ్చాడు. అనంతరం కూడల సంగమానికి పోయాడు. అక్కడ శైవగురువుల సన్నిదిలో లింగదీక్షను తీసుకొని ధ్యాన సాధన చేశాడు ఇతను వీరశైవమతమును అనుసరించాడు. తన కార్యదీక్షతో కలచూరి రాజైన బిజ్జళుని కోశాధికారిగా వుండేవాడు. ఇదే కాలంలో తన ధార్మిక, సామాజిక ఉద్యమును బసవణ్ణ మంగళ వాడేలో ఆరంభించాడు.

బసవణ్ణ శివునికి శరణం అయ్య, జాతిభేదమును చేయరాదు. పరిశుద్ధభక్తి శివున్ని చేరె నిజమైన మార్గము అని ప్రతివాదించాడు. ప్రతి ఒక్క మనిషి కష్టించి తినాలి పనిలో చిన్న పెద్ద లేడావుండరాదు. సామాజిక స్వావలంబన "కాయక", తత్వమును ప్రతిపాదించాడు. బసవేశ్వరుని ఉద్దేశ్యం ప్రజలు కష్టించి పనిచేసి "సంస్కృతి అభివృద్ధి చేసుకోవాలి "కాయకవే కైలాస", అని ప్రచారం చేశాడు, ఈ తత్వమును అమలు చేయడానికి ప్రయత్నించాడు.

బసవేశ్వరుడు బీదర్ జిల్లా బసవ కళ్యాణంలో "అనుభవ మంటప" అనే పేరున ఒక చరణ ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించాడు జాతిమరియు లింగ భేదం లేకుండా సామాజిక ఆర్థిక మరియు ధార్మిక సమస్యలను చర్చించాడు. స్త్రీల స్వాతంత్ర్యం సమానతను ప్రతిపాదించాడు. విషయాలను వచనల రూపంలో సమాజానికి తెలియచేశాడు. ఈ వచన ఉద్యమంలో జాతి బేధం లేకుండా వీరి

అనుచరులు ఒకటై ప్రచారం చేశారు. వీరిలో ప్రముఖులు అల్లమప్రభు, అక్క మహాదేవి, సిద్ధారామ, మెలిగె మారయ్య, అంబిగర చౌడయ్య మడివాళ మాచయ్య, మాదార చిన్నయ్య, హారళయ్య కిన్నరి బొమ్మయ్య.

వచన కారులు తమ వచనలలో మానవీయ మౌల్యములు ప్రధానంగా చెబుతూ వీరశైవ మతాన్ని ఆచరించారు. ప్రజలు నైతిక మరియు పరిశుద్ధ జీవనానికి మహత్వంను ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఉదార జీవనాన్ని అలవర్చుకోవాలి అని చెప్పారు.

విశ్వంలోవున్న మానవులు అందరూ సమానం పుట్టుకతో ఎవరు అస్పృశ్యులు కారు. వీరి ఆచార విచారం నడ–నుడి గలతో మాత్రం అస్పృశ్యులు అవుతారు అని వచనల ద్వారా తెలియచేశాడు. అనేక వచనల ద్వారా వచనకారులు సమాజంలో ఆచరణలోవున్న లోపదోషమును ఎత్తిచూపి పరిష్కరించే ప్రయత్న చేసేవారు.

మీకిది తెలుసా?

బసవణ్ణ ఒక వచనంలో ఈ విధంగా తెలియ చేశాడు ప్రతి యొక్క వ్యక్తికి అతని స్థాన మాన, పేదరికం– సిరితనం, జాతి – లింగం ఏవైనా శివుని కృపకు మరియు మొక్షంకు అర్హుడు. అది అందరికి సాధ్యమే ఎందుకంటే శివుడు మన హృదయంలో వున్నాడు.

అభ్యాసాలు

I. కింది వాక్యాలను సరియైన పదాలతో పూరించండి.

1) శంకరచార్యులు కేరళలోని __________ లో జన్మించాడు.

2) ప్రపంచం మాయ, బ్రహ్మ మాత్రం సత్యం అని ప్రతిపాదించిన వారు __________

3) రామానుజాచార్యుల శిష్యులను __________ అని పిలుస్తారు.

4) ద్వైత సిద్ధాంత ప్రతిపాదకుడు __________

II. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1) అద్వైత సిద్ధాంతమును ప్రతిపాదించినది ఎవరు?

2) రామానుజాచార్యుడు ప్రతిపాదించిన సిద్ధాంతం ఏది? ఆయన మతాన్ని ఏమని పిలుస్తారు?

3) రామానుజా చార్యుడు రచించిన గ్రంథాలు ఏవి?

4) మధ్వాచారులు ప్రతిపాదించిన తత్వాలేవి?

5) బసవేశ్వరుని 'కాయక' తత్వం గురించి వ్రాయండి?

6) అనుభవ మంటపాన్ని ఎవరు ప్రారంభించారు? దీని ఉద్దేశ్యమేమి?

7) శంకరాచార్యులు రచించిన గ్రంథాల పేర్లు రాయండి?

III. **కార్యాచరణాలు :**

1) వచనలను సంగ్రహించి ఒక గ్రూపులో రాసి వ్యాఖ్యానించండి.

2) బసవన్న లాంటి ఇతర వచనకారుల చిత్రాలను సంగ్రహించండి.

3) వచనల పోటిని ఏర్పరచండి.

IV. **కార్యయోజనాలు :**

1) ఉపాధ్యాయుని సహాయంతో ద్వైత మరియు సిద్ధాంతాం తత్వాల గురించి వ్యాసాన్ని రాయండి.

2) దగ్గరలో వుండే వచనకారులను పాఠశాలకు ఆహ్వానించి వివిధ వచనలను చేయించండి.

శక్తీ ఇమిడిన మీలో మీకూ శ్రద్ధ ఉండనీయండి మీలో దీని గురించి తెలుసుకొ ఆ శక్తిని ప్రకటించుకోండి. మీ వ్యక్తిత్వంలో చెప్పకోండి.

స్వామి వివేకానందుడు

*****

అధ్యాయం-5

విజయనగర సామ్రాజ్యం మరియు బహమని సామ్రాజ్యం

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- విజయనగర మరియు బహమని సామ్రాజ్యం స్థాపన.
- విజయనగర మరియు బహమని సామ్రాజ్యాలను పరిపాలించిన రాజవంశాలు.
- శ్రీకృష్ణ దేవరాయల సాధనలు మరియు సేవలు.
- విజయనగర సామ్రాజ్య సాంస్కృతిక సేవలు.
- బహమని సామ్రాజ్య సాంస్కృతిక సాధనలు.

భారతదేశ చరిత్రలో విజయనగర సామ్రాజ్య స్థాపన ఒక మహత్తరమైన సంఘటన. దక్షిణ భారతదేశంలో దేవగిరి యాదవులు, వరంగల్ కాకతీయులు, మధుర పాండ్యులు, ద్వార సముద్ర హొయ్సళులు మరియు తంజావూరి చోళురు మొదలగు రాజకుటుంబాలన్ని అల్లా ఉద్దీన్ ఖిల్జీ దాడులకు నశించాయి. దీని పరిణామంగా అన్ని చోట్ల రాజకీయ అస్థిరత, అరాచకత్వం మత కలహాలు, భయందోళనలు కనబడ్డాయి. ఇలాంటి సన్నివేశాలు (సందర్భాలు) విజయనగర సామ్రాజ్య స్థాపనకు నాంది పలికాయి.

హరిహర-బుక్క రాయలు అనే అన్నదమ్ములు క్రీ.శ. 1336 లో తుంగభద్రా నది దక్షిణ తీరాన విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించారు. హంపి విజయనగర సామ్రాజ్యానికి రాజధాని.

విజయనగర సామ్రాజ్యంను పరిపాలించిన నాలుగు రాజవంశాలు.

సంగమ　　సాళువ　　తుళువ　　అరవీడు

సంగమ వంశంలో (క్రీ. శ 1336-1486) ఒకటవ హరిహర, బుక్కరాయ, రెండవ హరిహర మరియు ప్రౌఢదేవరాయలు ప్రసిద్ధి చెందిన రాజులు మొదటి హరిహర రాయలు కొండల మధ్య కొత్త రాజధానిని అభివృద్ధి చేసాడు.

బుక్కరాయలు

మదురై సుల్తానును పదవీచ్యుత్తిన్ని చేసి బుక్కరాయ పుత్రుడు కంపణ సామ్రాజ్యాన్ని విస్తరించాడు. ఈ దిగ్విజయాన్ని గూర్చి గంగాదేవి రచించిన ''మధురవిజయం'', అనే సంస్కృత గ్రంథంలో చాలా విషయాలు వివరించబడ్డాయి. కొండవీటి రెడ్డి రాజులను ఓడించి పెనుకొండ ప్రాంతాన్ని బుక్కరాయలు విజయనగర చేర్చాడు. బుక్కరాయలు జైనుల, శ్రీవైష్ణవుల మధ్య ఏర్పడిన మత కలహాల్ని పరిష్కరించి సర్వమత సమాత్వనత్వ ధర్మాన్ని పాటించాడని శ్రావణ బెళగోళ శాసనము తెలుపుతుంది. రాజధానిలో కోటను కట్టించి, దేవాలయాలను నిర్మించి వ్యవసాయపనులకు ఎక్కువ ప్రోత్సాహాన్నిచ్చాడు. చైనా దేశ మింగ్ వంశ ఆస్థానానికి బుక్కరాయలు రాయబారిని పంపించాడు.

రెండవ హరిహరరాయలు

బుక్కరాయల కుమారుడు రెండవ హరిహర రాయలు 27 సంవత్సరాల పరిపాలనకాలంలో విశాల విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరించాడు. కర్నూల్, నెల్లూరు కోటలను వశపరుచుకొన్నాడు. బహమని సుల్తాన్ ముజాహిద్ చనిపోయిన తరువాత ఇతడు రాజ్యాంను గోవానుండి కొంకణ తీరం ఉత్తరానికి విస్తరించాడు. కృష్ణానది ఉత్తరానవున్న పాంగళ కోటను 1398లో వశపరుచుకొన్నాడు.

మీకిది తెలుసుండనీ:

వేదాలభాష్య లేఖనం హరిహర కాలంలో పూర్తి అయింది అందుకే ''వైదిక మార్గ స్థాపనాచార్య'' అని హరిహరరాయలకు బిరుదు. తన సామ్రాజ్యంలోని 26 ప్రముఖ నగరాలలో సంతలను ఏర్పాటుచేశాడు.

మీకిది తెలుసా?

నికోలకొంతి అనే ఇటలి యాత్రికుడు విజయనగరానికి వచ్చి విజయనగరం గురించి వర్ణించాడు. రాజధాని చుట్టూ 60 కిలో మీటర్ల వరకు విస్తరించివుందని తెలిపాడు.

రెండవ దేవరాయలు (ప్రౌఢదేవరాయలు)


సంగమ వంశంలో మిక్కిలి ఖ్యాతి చెందినరాజు. ఇతనుని 'గజ బేటకార' అనే బిరుదు ధరించాడు, రెండవ దేవరాయలు ఒరిస్సాలోని గజపతి కపిలేంద్రను ఓడించి కొండవీడును స్వాధీనం చేసుకొన్నాడు. గెలుసుకొన్నాడు. సరిహద్దు ప్రదేశాలలో వున్న నాయకులను ఓడించి ఈశాన్య సరిహద్దును కృష్ణానది వరకు విస్తరించాడు తరువాత కేరళను వశపరచుకొని కేరళ శ్రీలంకలనుంచి కప్పం కానుకలను వసూలు చేశాడు దీనితో ''దక్షిణాపథ చక్రవర్తి'', అని పించుకొన్నాడు, ఈ విజయాలవల్ల విజయనగర సామ్రాజ్యం సింహళ సరిహద్దు నుంచి కలబురగి వరకు మరియు తెలంగాణ, మలబార్ తీరానికి విస్తరించుకొన్నాడు.

మీకిది తెలుసుండనీ:

పర్షియా దేశరాయబారి అబ్దుల్ రజాక్ క్రి. శ 1443 ఏప్రిల్ చివరిలో విజయ నగర రాజధానిలోవుండి దీని వైభవంతో ప్రభావతం చెంది అతను ''విజయనగరంలాంటి నగరమును కన్నుతో చూడలేదు చెవితోవినలేదు'' ఎందుకంటే దీనికి సరితూగే పట్టణంను ప్రపంచంలోనే కనపడలేదనీ చెప్పాడు.

సంప్రదాయక శత్రువులైన బహమని అహమద్ షాను, విజయాపురం వరకు తరుముకొని పోయి ముదగళ్ మరియు బంకాపురంను తన ఆధీనంలోకి తెచ్చుకొన్నాడు. రెండవ దేవరాయల దళపతియైన లక్కణ్ణదండే శుడు నౌకాయానం చేపట్టడంలో విజయవంతుడైనాడు.


ఇతను పరమత సహనం కలవాడు. రాజధానిలో మసీదును నిర్మించాడు. జైన మరియు వైష్ణవ దేవాలయాలను నిర్మించాడు, స్వయంగా కవి అయిన ఈయన ఆస్థానంలో సంస్కృతకవి డిండిమభట్టు మరియు కన్నడ కవి లక్కణ దండేశుడు వుండేవారు దేవరాయల కాలంలో వీరశైవ సంప్రదాయం మరియు సాహిత్య పునరుజ్జీవనం చెందెను. క్రీ. శ 1446 లో రెండవ దేవరాయల మరణాంతర వచ్చిన రాజులు బలహీనులు దీనివల్ల సంగమవంశ పరిపాలన అంతమైంది.



రాజముద్ర

శ్రీకృష్ణదేవరాయలు

తుళువ వంశంలో నరసనాయకుడు మరియు రెండవ భార్య నాగలాంచికల కుమారుడైన శ్రీకృష్ణదేవరాయలు మిక్కిలి శ్రేష్టమైన వాడు. ఇతడు విజయనగర చక్రవర్తులలో మిక్కలి ఖ్యాతి గడించాడు. ఇతని పరిపాలన కాలంలో విజయనగర సామ్రాజ్యం పరాకాష్టకు చేరుకుంది. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన అశోకుడు, సముద్రగుప్తుడు, హర్షవర్ధనుడు, మొదలైన వారి సరసన నిలువదగ్గిన శ్రీకృష్ణదేవరాయలు ఇతను 20.సం. రాలు పరిపాలన గావించాడు. శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలనకు వచ్చాక రాజ్యలోపల బయట అనేక సమస్యలను ఎదుర్కోన్నాడు. క్రొత్త జలమార్గాల ద్వార వచ్చిన యురోపియనులు స్థావరాలను స్థాపించడం ప్రారంభించారు. ఉత్తర భారతదేశంలోవున్న మొఘలలు, బహమని రాజ్యంలోవున్న ఐదు షాహి రాజ్యాల సుల్తానులు శ్రీకృష్ణదేవరాయలకు విరుద్ధంగా తిరుగుబాటు చేశారు. దీనితోపాటు ఉమ్మత్తూరు మరియు ఒరిస్సా రాజులు విజయనగరం మీద పగ సాధిస్తూ వుండేవారు.




శ్రీకృష్ణదేవరాయలు

శ్రీకృష్ణదేవరాయల సైనిక సాధనలు :

చరిత్ర కారుడు రాబర్ట్ సేవెల్ చెప్పినట్లుగా శ్రీ కృష్ణదేవరాయలు ఎనలేని పరాక్రమశాలి, చతురంగ బలాలను నడిపించే మహాదండనాయకుడు, రాజకీయ నిపుణుడు అన్నియుద్ధాలలో గెలిచి దక్షిణంలో విజయనగర సామ్రాజ్యంను విస్తరించాడు. ఉమ్మత్తూరు గంగరాజులను ఓడించి వారినుండి శివనసముద్రం కోటను గెలుచుకొన్నాడు. తరువాత రాయచూరు కోటను వశపరచుకొన్నాడు, గోవాను, విజయాపురం (బీజాపుర్) సుల్తాన్‌నుంచి గెలుచుకొని, పోర్చుగీసులకు సహాయం చేసి వారితో వ్యాపార సంబంధాలను అభివృద్ధి చేసుకొన్నాడు. ఉదయగిరి కోటను ఆక్రమించి 'నేను గెలుచుకొన్న అత్యంత ముఖ్యమైన కోట ఇది. దీన్ని ఒకేరోజులో గెలుచకొన్నాను'' అని అనెను. కళింగ రాజధాని కటక్‌ను జయించి గజపతి ప్రతాపరుద్రున్ని ఓడించి శాంతి ఒప్పందం చేసుకొన్నాడు.

శ్రీకృష్ణదేవరాయలు విజయాపురం ఆదిల్‌షాను ఓడించి రాయచూర్‌ను గెలుచుకున్నాడు. రాయచూర్‌ను ముట్టడించే ప్రయత్నంలో రాయలు సైనికులను ఉద్దేశించి "ఈ ప్రపంచంలో అందరూ ఎప్పుడో ఒకసారి చనిపోవాలి యుద్ధంలో మరణిస్తే వీర స్వర్గం, గెలిస్తే విజయలక్ష్మి, అందుకే ప్రతిఒక్కరు నా వెనుకరండి; భయపడకండి", అని వారికి ఉపదేశించాడు.

రాయచూరు నంతరం బీదర్ మరియు కలబురగి కోటలను వశపరుచు కొన్నాడు. శ్రీకృష్ణదేవరాయలు బహమని రాజ్య ప్రధాని కాసింబర్‌ని ఓడించి, అతను బందించిన, బహమని రాజు పుత్రున్ని బీదర్‌లో బహమని సింహాసనంపై కూర్చోబెట్టి "యవన రాజ్య ప్రతిష్టాపనాచార్య", అనే బిరుదును ధరించాడు. శ్రీకృష్ణ దేవరాయలు మరణించే సమయాన విజనయనగర సామ్రాజ్యం అత్యంత విశాలంగా అన్ని దిక్కులకు విస్తరించివుండేది.



కార్యాచరణం
తెనాలిరామకృష్ణుని బుద్ధికి తెలివికి సంబంధించిన కథలు చదవండి.

శ్రీకృష్ణదేవరాయలు యుద్ధ నైపుణ్యంతో పాటు మంచి పరిపాలన దక్షుడు. రాజ్య పరిపాలన విషయంలో ఇతనికి వున్న వ్యవహారిక జ్ఞానమును గురించి ఇతడు రచించిన "ఆముక్త మాల్యద" అనే తెలుగు గ్రంథం తెలుపుతుంది. వ్యవసాయాన్ని విస్తరించడానికి నీటి సౌకర్యంను కల్పించాడు. పోర్చుగీసుల స్నేహంతో విదేశీ వ్యాపారాన్ని పెంచుకొన్నాడు. వివాహాల మీద వున్న పన్నును రద్దు చేశాడు, కళ సాహిత్యం మరియు ధార్మిక శ్రేష్ఠ పోషకుడై వుండేవాడు. ఇతని ఆస్థానంలో అష్టదిగ్గజాలు అనే తెలుగుభాష కవులుండేవారు. స్వయముగా కవియైన కృష్ణదేవరాయలు "జాంబవతి కళ్యాణం", అనే నాటకంను సంస్కృత భాషలో రచించాడు. అల్లసానిపెద్దన, నందితిమ్మన, దూర్జటి, తెనాలిరామకృష్ణుడు మొదలైన తెలుగు కవులుండేవారు.

శ్రీకృష్ణదేవరాయలు హంపిలో కృష్ణదేవాలయంను కట్టించాడు. ఇతను తనకాలంలో అనేక దేవాలయాలతో పాటు హంపి విరూపాక్షదేవాలయం, మహారంగ మంటపాన్ని నిర్మించాడు. అన్ని మతాలవారు ఇతని కాలంలో ధార్మిక స్వాతంత్ర్యం పొందివుండేవారని పోర్చుగీసు రాయబారి పాయెస్ మరియు బర్బోస తెలిపారు. ఇతని ఘనత మరియు సామర్థ్యంను కీర్తించారు.

విజయనగర సామ్రాజ్య పతనం

శ్రీకృష్ణదేవరాయల తరువాత అచ్యుతరాయలు మరియు సదాశివరాయలు పరిపాలించారు. కృష్ణదేవరాయల అల్లుడు అరవీడు వంశ రామరాయలు పరిపాలనను నియంత్రించాడు. రామ రాయలు తన్న 23 సం. రాల పారిపాలనలో చేసిన యుద్ధాలు సామ్రాజ్య గౌరవమును పెంచినప్పటికి ఇది విజయనగరానికి అనేక శత్రువులను సృష్టించడానికి కారణమయింది.

దక్కన్ సుల్తాను రాజ్యాలు అప్పుడప్పుడు చేసే దాడులకు ప్రతీకారంగా రామరాయలు విజయాపురం(బీజాపుర్) మరియు గోల్కొండ, ప్రదేశాలను వశపరుచుకోవటం యుద్ధానికి దారి తీసింది. విజయనగర సామ్రాజ్యాభివృద్ధి సమృద్ధితో కూడిన సంపదలపై పగ, ద్వేషాలు పెంచుకొన్న దక్కన్ సుల్తానులు మతం పేరుతో (ద్వేషాలు, కలహాలు మరచి) తమ రాజకీయ భిన్నా భిప్రాయాలను మరచి ఏకమయ్యారు.

క్రీ.శ 1565 లో నాల్గు రాజ్యాలు ఏకమై విజయనగరం మీద దాడి చేశాయి ఈ యుద్ధంలో రామరాయల సైన్యం ఓడిపోయి పతనం చెందింది, విజయం సాధించిన దక్కన్ సుల్తానుల సైన్యాలు విజయోత్సాహంతో సిరిసంపదలతో కూడిన విజయనగర సంపదను కొల్లగొట్టారు. దీంతో సామ్రాజ్య రాజధాని హంపి నాశనమై వైభవాన్ని కోల్పోయింది. తరువాత పెనుకొండ, చంద్రగిరి చివరికి వెల్లూరులో అరవీడు పరిపాలన క్రీ. శ 1646 వరకు కొనసాగింది. కర్ణాటకలో మైసూరు, కెళది, చిత్రదుర్గ మొదలైన విజయనగర సామంతులైన మాండలికులు స్వతంత్రులైనారు.

> **మీకిది తెలుసుండని**
> విజయనగర సామ్రాజ్యంలో పెనుకొండ, చంద్రగిరి, పడ్డెబీడు తిరువాడి (తిరువాంకూరు) ములువాయి (ములుబాగిలు) సాంతళిగె (శివమొగ్గ ప్రదేశ) మరియు మంగళూరు ప్రముఖ ప్రాంతాలు.

విజయనగర సామ్రాజ్య సాంస్కృతిక సేవలు

పరిపాలన : విజయనగర సామ్రాజ్య పరిపాలన వంశ పార్యంపరంగా కొనసాగింది రాజులు తన పెద్దకుమారున్నే మండలాధికారిగా నియమించేవారు. వికేంద్రీకృత అధికారము ప్రభలమైన కేంద్ర పరిపాలనను పొంది వుండేవారు. మంత్రిమండలి, సైన్యప్రభుత్వ. మండలాధికారి లేదా రాజు ఒక నాయకుడు లేదా పాలేగాళ్ళకు సైనిక సహాయ పద్ధతి ప్రకారం ఒక షరత్తుతో భూమిని ఇచ్చేవారు. నాయంకర (నాయకులు) రాజ్యమండల

> **మీకిది తెలుసా?**
> - హొన్నమ్మ అనే ఆమె 2వ దేవరాయలు ఆస్థానంలో వరదిగారరుగా వుండేవారు.
> - విజయనగర కాలంలో అత్యంత జనప్రియక్రీడ, కుస్తి, హరియక్క అనే వారు ఆ కాలంలో ప్రఖ్యాత మహిళకుస్తీయోధురాలు

గ్రామపరిపాలనను ఇదే మాదిరిగా విభజించేవారు. తిమ్మ మహాప్రధాన మంత్రిగా వుండేవాడు. సామ్రాజ్యం రాజ్య, నాడు, మరియు గ్రామ పరిపాలన ప్రాంతాలుగా వుండేది.

రాజు న్యాయ విచారంలో పూర్తి అధికారంను పొందివుండేవాడు ప్రాంతాలలో ప్రాంతీయ అధికారి న్యాయ తీర్మానం చేసేవాడు. శిక్షలు కఠినంగావుండేవి. గ్రామ పరిపాలన చివరిగా వుండి గ్రామాల్లో గ్రామసభలే గ్రామ పరిపాలన నిర్వహించుచుండేవి. కరణం మునసబు, తలారిగ్రామపరిపాలనలో సహాయ పడేవారు. నాడుకు నాడగౌడ, పట్టణానికి పట్టణస్వామి పరిపాలన నడిపేవారు.

కార్యా చరణం
గ్రామ పంచాయితికి పోయి గ్రామసభలు ఏవిధంగా జరుగుతాయో చూచి, దాని గురించి వివరాలు సంగ్రహించండి.

విజయనగరం సమర్థవంతమైన సైన్యమును పొందివుండేది. అందులో వివిధ భాగాలు కలిగివుండి రిజర్వుడు సైన్యం, సామంతుల సైన్యం,చక్రవర్తుల అంగరక్షకుల గుంపు మొదలైనవివుండేవి. సైన్యం మూడు భాగాలుగా విభజించివుండేది. పదాతి దళం అశ్వదళం, గజదళం మరియు పిరగులు సైన్యంలో ప్రముఖ భాగాలు. క్రీ.శ 1368 నుంచి యుద్ధంలోఫిరంగుల ఉపయోగం ఆరభమయింది. బృహత్ ఆకార (పెద్ద) ఏనుగులు వుండేవి. అరబ్ దేశాల గుర్రాలు విజయనగర సైన్యంలో మిక్కిలి ఆకర్షణీయంగా వుండేవి. సైన్యంలో నౌకాదళం వుండేది. అన్ని రకాల జాతులవారు సైన్యంలో చేరి గౌరవస్థానం పొందేవారు కాపు నాయకులు అనే జాతులవారు పాలేగాండ్రుగా వుండేవారు. విజయనగర కాలంలో యుద్ధంలో ప్రముఖపాత్ర వహించేవి.

సామాజిక వ్యవస్థ : సమాజం చతుర్విధ వర్ణాలతో కూడి వుండేది. చాలాజాతులు వారి వృత్తులును ఆధారంగా చేసుకొని ప్రసిద్ధచెంది వుండేవారు. కమ్మ, కంసాలి, కంచరనాడు, వండ్రంగి, తాపీపనివాడు, సాలేవాడు, తోళ్ళను పదును చేయువారు, మొదలైన అసంఖ్యాకులుగా వుండేవారు. బాల్యవివాహాలు, సతీస హగమనం, దేవాదాసీ పద్ధతులుండేవి. సామాన్యంగా ఒకే భార్యతో కూడిన (ఏకపత్నీత్వం) పద్ధతి వాడుకలో వున్నను రాజులు, ధనికులు పెక్కు బార్యలు పొందివుండేవారు. స్త్రీలు గౌరవ స్థానాన్ని పొందివుండేవారు విజయనగరంలో స్రీ జట్టిలు (కుస్తీ), రాజభవనానికి అంగరక్షకులుగా స్త్రీలను నియమించేవారు. స్త్రీలు వ్యాపార వ్యవహారల్లోను ఎక్కువ సంఖ్యలో పాల్గొనేవారు, దసరా పండగ సమయంలో రాజాశ్రయంలో మిక్కిలి వైభవంగాజరిపేవారు. సంగీత చేరీలు, దృత్యములు జన ప్రియానందాన్ని కల్గించేవి.

ఆర్థిక వ్యవస్థ : విజయనగరం ఆర్థికంగా చాలా సుభిక్షంగా వుండేది. భూమిపై పన్ను రాజ్య ప్రముఖ ఆదాయము, వ్యవసాయ దారులు తమ ఉత్పత్తిలో నాల్గవవంతు ($\frac{1}{4}$) రూపంలో చెల్లించేవారు. వృత్తి పన్ను, ఇంటిపన్ను, రోడ్డుపన్ను, సంత పన్ను వాణిజ్యపన్ను, ఎగుమతి మరియు దిగుమతి పన్ను సామంతులు నుంచి వచ్చే కప్పకానుకలు రాజ్యానికి వచ్చే ఇతర ఆదాయ మార్గాలు. వ్యవసాయం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది. సంవత్సరంలో రెండు పంటలు పండించేవారు జొన్న, రాగి, సజ్జలు, గోధుమలు, అనప, పెసులు, ఉద్దులు, కంది, నువ్వులు, వేరుశెనగ, పత్తి, చెరకు ముఖ్యపంటలు విజయనగర రాజులు

కార్యా చరణం
ఇప్పుడు మైసూరు దసరా మరియు అప్పటి విజయనగర సామ్రాజ్య కాలంలోని దసరాపండుగను పోల్చి చూడండి.

బావులు చెరువులు నిర్మించి వ్యవసాయం, నీటిపారుదలకు ప్రోత్సాహాన్నిచ్చారు. వీరికాలంలో, గేణి, గుత్తిగే, సిద్దాయ, వర మరియు గడి అనే ఐదు రకాల వ్యవసాయ పద్దతులు వుండేవి.

విజయనగర సామ్రాజ్యంలో పరిశ్రమలు మరియు వాణిజ క్షేత్రాలలో అత్యంత ప్రగతిని సాధించి వుండేవి మిరియాలు, లవంగాలు, ఏలక్కి మొదలైన మసాల పదార్ధాలు, పెట్లుప్పు, ఇనుము, వజ్రాలు, కండచక్కెర, కస్తూరి, శ్రీగంధం, సుగంధ ద్రవ్యాలు మొదలైన వస్తువులను ఎగుమతి చేసేవారు. బట్టనేసే పరిశ్రమ ఉండేది. బంగారు నగ, వెండి బిళ్ళ, రాగి నాణెం పైసలు మరియు కాసులు చలామణిలోవుండేవి.

కార్యాచరణం :
వెనుకటి కాలంనాటి డబ్బు, కానుకలు, నాణెవులు లేదా వాటి చిత్రాలు సేకరించండి.

మీకిది తెలుసుండనీ :

అనంత పురం జిల్లా గుత్తి సమీపంలోని వజ్రకరూర్ వజ్రాల కేంద్రంగా వుండేది. క్యాలికట్‌లో సముద్రపు ముత్యాలు దొరికేవి. భట్కళ ప్రదేశం ఇనుముకు ప్రసిద్ధి, పులికాట్‌లో గులాబిపూల సుగందద్రవ్యం తయారు చేసేవారు. విజయనగరరాజధానిలో రోజు ఒక సంతనడిచేదని పోర్చుగీసు యాత్రికుడు పేస్ చెప్పాడు, విరూపాక్ష, కృష్ణ, పాన్‌సుపారి, వరదరాజమ్మ, అచ్యుత, విఠల మరియు మల్యవంత అని ఏడు ప్రసిద్ధ చెందిన వ్యాపార కేంద్రాలు.

భట్కళ , హొన్నావర, మంగళూరు, విజయనగర ప్రముఖ ఓడరేవులు, అరబ్, చైనా, పోర్చుగల్ మొదలైన విదేశీవ్యాపారులు సామ్రాజ్యంతో సంబంధం పొంది వుండేవారు.

మీకిది తెలుసుండనీ:
క్రీస్తవ, యాహొదీయులు, మహమ్మదీయులు, హిందువులు, ఎవరైన నిరంతరంగా ఈ రాజ్యంలో నివశించనచ్చు బర్బోసా, విదేశ యాత్రికుడు

మతసమన్వయం : విజయనగరం అన్ని మతాలకు ప్రోత్సాహమిచ్చి కీర్తిని పొందింది. శ్రీవైష్ణవ మరియు జైన మతాచారులు తమ తమ మతాభిప్రాయాలను మరిచి. పరస్పరం గౌరవించుకొనే వాతావరణం వుండేది. విజయనగర సామ్రాజ్య ఆరంభరాజులు శైవ మరియు వీరశైవ పోషకులుగా వుండేవారు, తరువాత వైష్ణవ మత పోషకులుగా మారారు.

విజయనగరంలో ముస్లింలకు మసీదులను, విజయనగరరాజులు నిర్మించడం జరిగింది, పోర్చుగీసులతో వ్యాపార సంబంధాన్ని అభివృద్ధి చేసుకొన్న క్రైస్తవ మతానికి ప్రోత్సాహమిచ్చి చర్చులు కట్టడానికి అనుమతి నిచ్చారు.

సాహిత్యం : సామ్రాజ్యంలోవున్న శాంతి సువ్యవస్థ, ఆర్థిక ప్రగతి పరిణామం చెందడంతో సాహిత్యం వేగంగా అభివృద్ధి చెందింది. కన్నడ, సంస్కృతం, తెలుగు మరియు తమిళ భాషా సాహిత్య రచనలు చేశారు.

రత్నాకరవర్ణి అనే జైనకవి రచించిన ''భరతేశ వైభవ'', చామరసుడు రచించిన ''ప్రభులింగలీల'', కుమార వ్యాసుని ''గదుగిన భారతం'' కన్నడలోమహాకావ్యం గావుండేవి, భీమకవి, పాల్కురిసోమనాధుని

తెలుగురచన ''బసవ పురాణం'' ను కన్నడంలో రచించాడు, వీరశైవ వచనముల సంకలనం ''శూన్య సంపాదన'' రచించబడింది. లక్కణ దండేశుని ''శివతత్వచాంతామణి'' ఇవే కాక కన్నడంలో మానవ వైద్యశాస్త్ర పశువైద్యం, కావ్యశాస్త్రం, జోతిష్య, పాకశాస్త్రం రచించారు. పురందరదాస, కనకదాస, శ్రీపాదరాయలు, వ్యాసరాయలు దాస సాహిత్యమును శ్రీమంతం చేశారు. కనకదాసుని రచనలలో ''మోహన తరంగిణి'', ''నళచరిత''. ''హరిభక్తసార, మరియు ''రామధాన్య చరిత్ర'', ముఖ్యమైవి.

సంస్కృతంలో విద్యారణ్యుడు ''శంకర విజయం'', మరియు ''సర్వ దర్శన సంగ్రహం'' రచించాడు ఇతని సోదరుడైన నారాయణ చార్యుడు ''వేదార్ధప్రకాశ'', అనే వేదభాష్య ఆయుర్వేద సూధానిధి, పురుషార్ధ సుధానిధి మొదలైన రచనలు చేశాడు. కంపన రాయన గురించి గంగా దేవి ''మధుర విజయం'', అనే గ్రంథాన్ని రచించింది ఇది కంపన దండయాత్రను అక్కడవున్న పవిత్ర స్థలాల వర్ణణను తెలియజేస్తుంది.

రెండవ దేవరాయల ఆస్థాన కవియైన శ్రీనాథుడు'' కవి చక్రవర్తి అనే బిరుదును పొందాడు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో అష్టదిగ్గజాలు అనే ప్రసిద్ధ కవులుండేవారు అల్లసాని పెద్దన ''మనంచరిత్ర'', తిమ్మణ ''పారిజాతాపహరణం'', తెనాలి రామకృష్ణుడు, ''ఉభటారాధ్యచరిత్రం'', ప్రముఖ గ్రంథాలు.

తమిళ కవులైన పరంజ్యోతియార్, వీరరాఘువర్, మమడల పురుష, జ్ఞాన ప్రకాశ హరిహర మొదలైన వారు కృష్ణదేవరాయల ఆస్థానంలో వుండేవారు. పరంజ్యోతియర్ కవి ''తిరువళయాడల్ పురాణం'' గ్రంథాన్ని రచించాడు విజయనగర కాలంలో సంస్కృత కన్నడ తెలుగు, తమిళం భాషలకు ప్రోత్సాహమిచ్చారు.

కళలు వాస్తుశిల్పం

విజయనగరరాజులు కళా మరియు వాస్తుశిల్ప క్షేత్రంలో చేసిన సాధన చిరస్మరణీయమైనది. అందుకే ఈ చక్రవర్తులను వాస్తు కళామహన్ పోషకులు అని పిలుస్తారు. వీరికాలంలో దేవాలయ రాజభవనం కోట గోపురాలు, మహామంటపాలు, సార్వజనిక కట్టడాలు, చెరువు కట్టలు, కాలువలు ఆనకట్టలు మొదలైన కట్టడాలు.

కార్యా చరణం
హంపియాత్ర చేపట్టి అక్కడవున్న దేవాయాలు మరియు కట్టడాల గురించి వివరాలు సేకరించండి.

విజయనగర కళా విశిష్ట్యములు : విజయనగర రాజులు చాలుక్య చోళ మరియు హొయ్సళ వాస్తుశైలిని అనుసరించారు. వీరిశైలి ప్రధాన లక్షణమేమంటే అనేక స్తంభాల గల వరసలతో కూడిన విశాల సభా మంటపాలు. లేదా కళ్యాణమంటపాలు. దేవాలయాలపై ఎత్తైనగోపురాలు (రాయగోపురాలు) కల్గివుంటాయి. పత్రాకృతికక మానులు మరియు మంట పాది వుండేవి. ఈ కళలో అలంకారము కన్నా భవ్యత, రుద్రము, గంభీర భావనలకు ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చారు. వీరు కట్టడాలకు గట్టి కణ శీల రాతిని ఉపయోగించారు.

మీకిది తెలుసుండనీ:
వీరు కట్టించిన దేవాలయాలు కట్టడాలు, నిర్మించిన ప్రతిమలును చూసిన ప్రఖ్యాత చరిత్రకారుడం పర్సీబ్రౌన్ విజయనగర వాస్తు శిల్పం శైలిని "ద్రావిడ శైలి శ్రేష్ట రూపం అని వర్ణించాడు".

ప్రముఖ దేవాలయాలు:

వీరికాలంలో నిర్మించిన దేవాలయాలను, హంపి, శృంగేరి, తిరుపతి, కంచి, లేపాక్షి, కార్కళ మూడబిద్రె, భట్కళ చిదంబరం, కాళహస్తి, నంది, శ్రీశైలం, కోలార్ మొదలైన ప్రదేశాలలో చూడవచ్చు.

శృంగేరిలోవున్న విద్యాశంకర దేవాయలము, విజయనగర కాల ఆరంభ దేవాలయాలలో ప్రముఖమైనవి ఈ దేవాలయాల విన్యాసము భారతదేశంలోనే అపూర్వ ఆదర్శ దేవాలయం. విజయనగర కాలంలో అత్యంత ప్రాచీన హంపిలోని విరూపాక్ష దేవాలయం. విశాలమైన ప్రాంగణమును కలిగి, సొగసుగా చెక్కబడిన స్తంభాలు ఎంతో అపురూపంగావున్నాయి.



విజయ విఠల దేవాలయం



హంపి విరూపాక్ష దేవాలయం

హంపిలో వుండే విజయవిఠల దేవాయలం శృంగారమయంగ కళాత్మకతకు పేరుపొందింది. సప్త స్వరాలు వినిపించే స్తంభాలు, విశాలమైన కళ్యాణమంటపాలు, రాతితో చేసిన రథం ఈ దేవాలయ సౌందర్యాన్ని పెంచుతాయి.

శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన మహానవమి దిబ్బలో నవరాత్రి ఉత్సవాలు జరుగుతూ వుండేవి, రాజాధానికి దూరంలో వుండే ప్రాంతాలరాజులు మండలా దీసులు, చక్రవర్తి ఆజ్ఞ మేరకు వచ్చి చేరేవారని, పర్షియా రాయభారి అబ్దుల్ రజాక్ చాలా వివరించాడు కమల్ మహల్, గజశాల, రాణి స్నానగృహం ఇండో–ముస్లి శైలిలో వుండే ఉత్తమ కట్టడాలు వున్నాయి. లక్ష్మినరసింహ, కడలేకాళు గణేశ, సాశువే కాళు గణేశ, ఉద్దాన వీరభద్రుని శిల్పాలు ఆకర్షణీయంగా వున్నాయి. విజయనగర హంపికోట భద్రమైన 7 వరుసలతో కూడివుండేది. ప్రస్తుతం 4 వరుసలు వున్నాయి.

సంగీతం నృత్యం : విజయనగర రాజులు లలిత కళలైన సంగీతం, నృత్యం, నాటకం, యక్షగాన కళలను పోషించారు. కళాకారులకు రాజభవనం మరియు దేవాలయాలలో గౌరవం వుండేది. పురందరదాసు, కనకదాసు తమ కీర్తనల ద్వారా, కర్ణాటక సంగీతానికి సేవచేసారు నర్తకీయులు సర్వాలంకారంతో భూషితమై దేవాయల మరియు రాజభవనాల్లో నృత్య ప్రదర్శనలు ఇచ్చేవారు.




రాతి రథం

బహమని రాజ్యం

క్రీ.శ 14వ శతాబ్దంలో కనిపించిన మరొక మార్పే రాజ్యం బహమని రాజ్యం. బహమని సామ్రాజ్యంను క్రీ. శ 1347లో అల్లావుద్దీన్ హసన్ గంగూ బహమన్‌షా స్థాపించాడు. క్రీ.శ 1347 నుండి 1686 వరకు బహమని మరియు శాహి వంశాలు పరిపాలన చేశాయి ఈ వంశాల్లో ఒకటవ మహమ్మద్‌షా, రెండవ మహమ్మద్‌షా, పిరోజ్‌షా, యూసఫ్ ఆదిల్ ఖాన్, ఒకటవ ఇబ్రహిం ఆదిల్‌షా, 2వ ఇబ్రహిం ఆదిల్‌షా ప్రముఖులు, అల్లావుద్దీన్ హసన్ గంగు బహమన్‌షా పుత్రుడు మహమ్మద్ షా కలబురగి(గుల్బర్గా)లో ప్రఖ్యాత చెందిన విశాలమైన జామియ మసీదును క్రీ.శ 1367లో కట్టించాడు. ఇతని తరువాత పిరోజ్‌షా ఫిరోజాబాద్ అనే కొత్త రాజధానిని కట్టించాడు నక్షత్ర వీక్షణాలయను రచించాడు. ఇతడు మంచి విద్వాంసుడు.

మహమ్మద్ గవాన్ (క్రీ.శ 1411 -1481) : క్రీ. శ 1347 నుంచి క్రీ.శ 1426వరకు కలబురగి (గుల్బర్గా) బహమనిల రాజధానిగా వుండేది. గవాన్ బహమని రాజ్యానికి నిష్టావంతుడైవుండి, నిస్వార్థంతో సేవచేశాడు. బహమని రాజ్యానికి మహమ్మద్ గవాన్ ప్రధానిగా వుండి రాజ్యమును ఉన్నత శిఖరానికి తీసుకొని పోయాడు, కైరోనగరంలో ఇస్లాం ధర్మశాస్త్రం, నాయయశాస్త్రం చదివి, అరబ్బీ, పారశీక భాషలలో పాండిత్యాన్ని సంపాదించాడు. బహమని సుల్తానులు అయిన హుమాయూన్, నిజాంషా మరియు మూడో మహమ్మద్‌షా కాలంలో మంత్రిగా ప్రధానమంత్రిగా సేవచేశాడు. ఇతను తన ద్విగ్విజయాలను మరియు కట్టుదిట్టమైన పరిపాలనతో బహమని రాజ్య కీర్తిని పెంచాడు గవాన్ కొంకణ గోవా మరియు బెళగావిలను వశపరచుకొన్నాడు. తరువాత ఒరిస్సాపై దాడిచేసి అక్కడ వున్న కొండవీడు ప్రాంతాన్ని ఆక్రమించుకొన్నాడు. క్రీ.శ 1481 లో కంచిపైదాడిచేసి అపారమైన సంపదను

దోచుకొన్నాడు. బహమని రాజ్య సర్వతో ముఖాభివృద్ధికి కారణమైన మహమ్మద్ గవాన్‌పై శత్రువులు కుతంత్రం చేసి రాజ ద్రోహనిందను మోపి శిరచ్ఛేదనానికి కారణమైనారు. ఇతని తరువాత రాజ్యం బలహీనమై ఐదు బాగాలుగా విడిపోయింది.



బహమని ఐదు రాజ్యాలుగా విభజించబడింది (క్రీ.శ. 1518)

↓

అహమద్ నగర్	విజయాపురం	బిరార్	బీదరు	గోల్కొండ
↓	↓	↓	↓	↓
(నిజామ్‌షాహి)	(ఆదిల్ షాహి)	(ఇమాద్ షాహి)	(బరీద్‌షాహి)	కుతుబ్ షాహి

రెండవ ఇబ్రహీం ఆదిల్‌షా (క్రీ. శ 1580-1627) :

ఆదిల్‌షాహిలలో శ్రేష్ఠరాజు రెండవ ఇబ్రహిం 9 సంవత్సరాల వయస్సులో సింహాసనాన్ని అధిష్టించాడు. ఇతని పరిపాలన కాలం 47 సంవత్సరాలు. రాజకీయంగా విజయాపురంను వైభవం గా అత్యున్నత శిఖరానికి చేర్చాడు. దక్షపరిపాలన చేసి, కళ, సాహిత్య, శిక్షణ క్షేత్రాలలో గణనీయమైన ప్రగతిని సాధించాడు.

''కితాబ్ -ఏ-నవరస'', అనే గ్రంథంలో ఇతడు సరస్వతి, గణేశ మరియు నరసింహ స్తుతిలో ఆరంభించాడని ఇతని వైశిష్టతను తెలియచేయును. దీంతో పాటు మహమ్మద్ పైగంబర స్తుతులు వున్నాయి. ఈ గ్రంథంలో ఇబ్రహిం యొక్క విద్వత్తు, ఘనత మరియు ఉదారతకు సాక్షి అయింది.

> **మీకిది తెలుసుండనీ :**
> రెండవ ఇబ్రహీం ఆదిల్‌షా మహిపతి దాసర భాగవత ప్రవసనంతో ఆకర్షితుడై అతనిని ఆస్థానంలో ఖజాందార్ అధికారిగా నియమించుకొన్నాడు. మహిపతి దాసర భాగవత భక్తిరసం దివానబాదశహన రాజభవనంలోపల వినిపిస్తువుండేది.

బహమని సుల్తానుల సాంస్కృతిక సేవలు :

బహమని మరియు షాహి సుల్తానులు సుమారు రెండు శతాబ్దాల కాలం కర్ణాటకలో పరిపాలన చేశారు. కర్ణాటకతో పాటు తమిళనాడులోని తంజావూరి వరకు రాజ్యాన్ని విస్తరించారు. పరిపాలన ఇస్లాంమత శాస్త్ర ఆధారంగా వ్యవస్థీతం చేశాడు.

పరిపాలన : పరిపాలనలో కేంద్ర, ప్రాంతీయ మరియు గ్రామ పరిపాలన అనే మూడు విభాగాలు వుండేవి వీటిలో పన్ను, న్యాయ మరియు సైన్య పరిపాలన కూడా వుండేది. కేంద్ర ప్రభుత్వంలో సుల్తాన్ ముఖ్య నాయకుడిగా వుండేవాడు, $\frac{1}{2}$ మంత్రి మండలాన్ని ''మజ్లీస్-ఇ-ఇల్విత్'', అని పిలిచేవారు. ఉన్నత అధికారాలు, దండనాయకులు, ఉలేమార్, అమీరులుగా సుల్తాను సహాయకులు మరియు బంధువులై వుండేవారు.

గవాన్ రాజ్యంలో ముందువున్న నాలుగు తరప్(ప్రాంతాలు) లను ఎనిమది ప్రాంతాలుగా విభజించాడు ప్రాంతాలను 15 సర్కారులుగా విభజించాడు, సుబేదారు అనే అధికారి ప్రభుత్వంలో ముఖ్య పరిపాలన అధికారి. సర్కారులను పరగణాలుగా విభజించాడు. కొత్వాల్ , దేశముఖ్ మరియు దేశాయి అనే అధికారులు పరగణల అధికారులై వుండేవారు.

పరిపాలన చివరి భాగం గ్రామాలలో పటేల, కులకర్ణి మరియు కాపల దారులు అనే అధికారులు వుండేవారు గ్రామ పరిపాలన భాగాలు స్వతంత్ర సంస్థలై వుండేవి.

పన్నులు, సైన్య మరియు న్యాయ పరిపాలన : అమీర్ - ఏ-జుమ్లారు పన్ను ముఖ్య అధికారి. భూమిపై పన్ను రాజ్యానికి ముఖ్య ఆధాయం, ఉత్పత్తిలో నుంచి $\frac{1}{3}$ భాగము నుండి భాగము పన్నుల రూపంలో వసూలు చేసే వారు. ఇల్లు, గనులు, వ్యాపార, వృత్తి మొదలగు 50రకాల పన్నులు విధించేవారు, పన్నుల రూపేణ వచ్చు ఆదాయంలో రాజభవనం, యుద్ధం, అంగరక్షకుల కోట మొదలైన కట్టడాల నిర్మాణానికి ఉపయోగించేవారు.

బహమని రాజ్యం సైనిక బలం మీద నడిచేది. సైన్యానికి ఎక్కువ ఖర్చు పెట్టేవారు. వీరి రాజ్యంలో నాలుగురకాల సైనిక వర్గాలుండేవి, రిజర్వుడు సైన్యం, యుద్ధం కోసం వినియోగించే సైన్యం, సుల్తాన్

మరియు కోటను రక్షించే సైనికులు, ధర్మయుద్ధానికి చేరుకొనే సైన్యం పదాతిదళం అశ్వదళం, గజదళం, మరియు పిరంగి సైన్యం ముఖ్యమైన విభాగాలుగా వుండేవి ఆదిల్ శాహి రాజ్యంలోవున్న అనేక కోటలలో బీజాపుర కోట చాలాసుభంద్రంగా వుండేది.

సుల్తాన్ రాజ్యానికి సర్వోచ్ఛ న్యాయాధీసుడిగా వుండే వాడు సంప్రదాయ మరియు ఇస్లాం మతాను సారంగా న్యాయపరిపాలనచేసేవాడు. ఖాజీలు, పెద్ద అధికారులు న్యాయపరిపాలనలో సహకరించేవారు వీరి దక్ష పరిపాలనతో రాజ్యము ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక క్షేత్రాలలో ప్రగతిని సాధించింది.

ఆర్థిక, సామాజిక మరియు దార్మిక వ్యవస్థలు : వ్యవసాయం గ్రామాలలో ముఖ్య జీవనాధారము. నేసేవారు గాణిగ, చక్కెర, బెల్లం తయారి, నూలువుడికే, నేయుట చర్మ పరిశ్రమ, కుమ్మరులు, పేదరికం, సుగంధి, కంసలి శిల్పకారులు మొదలైన ఉద్యోగులు అస్థిత్వంలో వుండేవారు.

మీకిది తెలుసుండని :
యుసప్ ఆదిల్‌షా భార్యలు బీబిజి భానుం, దిల్‌షా అఘా, చాంద్‌బీబి, శహరభాను బేగం ఈ వంశంలో ప్రఖ్యాత చెందిన మహిళలు.

ధాబోల్, రాజాపుర, చౌల మరియు గోవా ఓడరేవులు వుండేవి. పట్టు, మద్యం, బంగారం, రాగి, వెండి, సీసం. గాజు మరియు గుర్రాలు ప్రముఖంగా దిగుమతి చేసుకొనేవారు, వ్యాపారం మరియు వృత్తి సంఘాలు అస్థిత్వంలో వుండేవి. హొన్ను అనే బంగారు నాణ్యం, "లారి", "టంక", అనే వెండినాణ్యాలు చలామణిలో వుండేవి.

సమాజంలో అవిభక్త పితృప్రధాన కుటుంబాలు వుండేవి జాతి పద్ధతి మరియు బహు పత్నిత్వ వివాహాలు కొనసాగేవి. భక్తిపంథ హరిదాసులు మరియు ముస్లిం సూఫీలు రెండు సమాజాల్లో ప్రీతి విశ్వాసం పెంచడానికి ప్రయత్నించేవారు. ముస్లిం సమాజంలో సున్ని, షియా, సయ్యద్, శేక్, పఠాన్ అనే వర్గాలుండేవి, ముస్లిం స్త్రీలలో పరదా పద్ధతి అమలులో వుండేది.

విద్య, కళలు - వాస్తుశిల్పం: వీరి విద్యా నీతి ఇస్లాం సంస్కృతిని అబివృద్ధి చేయు ఉద్దేశ్యంగా ఉండేది. మదరస అనే కళాశాలలు వుండేవి. ఇవి మసీదుల నియంత్రణలోవుండేవి. మదరాసాలలో అక్షర జ్ఞానం మత, న్యాయ, కావ్య, అలంకార శాస్త్రాలను బోధించేవారు. మదరసాలు ఉన్నత శిక్షణ కేంద్రాలుగావుండేవి, స్వయంగా విద్వాంసుడైన మహమద్ గవాన్, బీదర్‌లో ఇస్లాంమత మరియు న్యాయ విద్య ప్రోత్సహించడానికి మదరస (మహావిద్యాలయం)లను స్థాపించాడు, ఇది 242 అడుగులు పొడవు 222 అడుగులు వెడల్పు మరియు 56 అడుగు. ఎత్తు వుండే మూడు అంతస్తుల భవనం. దఖ్ఖిన్ శైలిలో నిర్మించచబడినది. ఇక్కడ సుమారు 3000 హస్త మూలప్రతులు గ్రంథాలయంలో వుండేది, ఇది విద్యార్థులకు అధ్యాపకులకు మరియు సంప్రదాయక వ్యక్తులకు సంపన్మూల కేంద్రంగా వుండేది. ఇక్కడ ఖగోళశాస్త్రం, వ్యాకరణం, గణితం, తత్వశాస్త్రం, చరిత్ర, రాజనీతి శాస్త్రాలను అధ్యయనం చేసేవారు.

సుల్తానులు ఇండో సార్సనిక్ శైలిలో వాస్తు శిల్పమును అభివృద్ధి చేశారు. ఒకటవ అలి ఆదిల్‌షా నిర్మించిన జామియా మసీదు ఈ కాలంలో ముఖ్యమైన స్మారకం. ఇబ్రహింరోజా, గోల్‌గుంబజ్, గగన్‌మహల్, అసార్ మహలులు వీరిప్రముఖ స్మారకాలు ఆదిల్‌షాహిలు ప్రపంచ ఖ్యాతి చెందారు. ప్రపంచ ప్రసిద్ధ కట్టడాలలో విజయాపురంలోవున్న గోలగుంబజ్ ఒకటి, ఇది 1800 చదరపుగల విస్తీర్ణంలో వుంది. నాలుగు మూలలలో ఏడు అంతస్తులలో ఒక్కొక్క మీనార్‌లు వున్నాయి. మధ్యలో బృహత్కార గుమ్మటం వుంది.

గోల్‌గుంబజ్ : మన రాష్ట్రంలోని విజయాపురంలో ఈ స్మారకంవుంది. దీనిని మహమ్మద్ ఆదిల్‌షా నిర్మించాడని ప్రతీతి. దీని కట్టడ నిర్మాణము సుమారు 1626లో ప్రారంభించి 1656లో ముగిసింది. ఇది సుమారు 51 మీ ఎత్తు విశాలమైన గుమ్మటం. గుమ్మటంలో నాల్గు కంభాలు, వీటిలోనుంచి పైకి ఎక్కడానికి మెట్లు నిర్మంచబడింది. గుమ్మటం గోళాకార గోడలో ఒక ప్రక్క నిల్చుకొని చిన్నగ మాట్లాడిన ఇంకొక ప్రక్కచెవి పెట్టి వినవచ్చు ఇదే దీని విశేషము. ఇది భారతదేశంలో అతి పెద్ద గుమ్మటం.



గోల్‌గుంబజ్



జామియా మసీదు



బీదర్ కోట

అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి :

1. విజయనగర సామ్రాజ్యమును స్థాపించిన సం. ____________
2. మధుర విజయ గ్రంథ కర్త ____________
3. ప్రౌఢదేవరాయల మంత్రి ____________
4. ఆముక్తమాల్యద గ్రంథమును తెలుగులో రచించిన చక్రవర్తి ____________
5. బీదర్‌లో మదర్సాను కట్టించినవాడు ____________
6. కితాబ్ ఏ నవరస గ్రంథమును రచించిన కవి ____________

II. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. విజయనగర సామ్రాజ్యమును పాలించిన నాలుగు రాజవంశాల పేర్లను రాయండి.
2. రెండవ దేవరాయల సాధనలు తెల్పండి?
3. శ్రీకృష్ణదేవరాయలు అధికారానికి వచ్చిన తరువాత ఎదుర్కొన్న సమస్యలను రాయండి.
4. ఆర్థిక వ్యవస్థ మరియు సమాజానికి విజయనగర రాజులసేవలేవి.
5. విజయనగర కాలంలో కళలు – వాస్తు శిల్పం గురించి రాయండి.
6. ఏవిధంగా మహమ్మద్ గవాన్ బహమని రాజ్యంలో ఉత్తమ ప్రధానమంత్రో తెల్పండి.
7. బహమని సుల్తానుల పరిపాలన, పన్ను వ్య వస్థను వివరించండి.
8. బహమని సుల్తానుల శిక్షణ, కళ మరియు వాస్తుశిల్పంను రాయండి.

III. కార్యకలాపాలు :

1. హంపిలోని వివిధ స్మారక చిత్రాలను సేకరించండి
2. హంపిలోవున్న మహానవమి దిబ్బలో ఆచరించే విజయదశమి పండుగ గురించి వివిధ గ్రంథాలలో అధ్యయనం చేయండి.
3. తెనాలిరామకృష్ణ కథలను మీ పెద్దలను అడిగి తెలుసుకొని రాయండి.

IV. కార్యయోజనం :

1. హంపిని సందర్శించి అక్కడ వుండే స్మారకాల గురించి రాయండి.
2. హంపిలోని విజయనగర కాలం నాటి సంత వ్యవస్థ గురించి రాయండి.

*****

అధ్యాయం-6

మొఘలులు మరియు మరాఠులు

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- ఉత్తర భారతదేశంలో పరిపాలన చేసిన మొఘల్ సుల్తానులు.
- సాహిత్యం, కళలు వాస్తుశిల్ప క్షేత్రాలలో మొఘలుల సేవలు.
- మరాఠ రాజ్య ఆవిర్భావం, శివాజి పరిపాలను.

క్రీ.శ 16వ శతాబ్దం మొదటి భాగంలో మొఘల్ సామ్రాజ్యం స్థాపించబడింది. ఇప్పటికే అధ్యాయం మూడులో తెలిపిన ఢిల్లి సుల్తానుల ఆధిపత్యం బలహీనం చెందిన తరువాత బాబర్ క్రీ.శ 1526లో మొఘల్ సామ్రాజ్య పరిపాలన ప్రారంభమైంది.

భారతదేశంలో మొఘలుల పరిపాలన (క్రీ.శ 1526 - 1707)

బాబర్ :

భారతదేశంలో మొఘల్ సామ్రాజ్యం స్థాపించిన బాబర్ తుర్కిస్థాన్‌కు చెందినవాడు. ఇతని తండ్రి ఉమర్‌షేక్ మీర్జా ఆఫ్ఘనిస్తాన్‌లోని చిన్న రాజ్యంలో వుండే ఫర్ఘాన్‌కు పరగణాకు అధికారిగా వుండేవాడు. తండ్రి మరణించిన తరువాత బాబర్ తన పదకొండు సంవత్సరాల వయస్సులో ఫర్ఘా సింహాసనాన్ని అధిష్టించాడు. తరువాత కొంతకాలానికి రాజ్యంను పోగొట్టుకొని దేశ దిమ్మరి జీవితం గడుపుతున్న సమయంలో భారతదేశం మీద దాడి చేయడానికి దొరికన ప్రేరణతో ఐదు సార్లు దాడి చేశాడు, ఢిల్లీ సుల్తానుగావున్న ఇబ్రహీం లోడిని క్రీ.శ 1526లో జరిగిన మొదటి పానిపట్టుయుద్ధంలో ఓడించి భారతదేశంలో మొఘల్ అధికారాన్ని స్థాపించాడు. దీనిని మొదటి పానిపట్టుయుద్ధమని పిలుస్తారు. ఢిల్లీ ఇతని రాజధాని అయింది. ఇతను నాలుగు సంవత్సరాల పరిపాలన కాలంలో మేవాడ రాజు రాణాప్రతాప్ సింగ్, రాజపుత్రరాజు చాందే రిమేదినరాయ మరియు ఇబ్రహీం లోడి సహోదరుడైన మహమ్మద్ లోడిని ఓడించాడు. ఉత్తర భారతదేశ విశాలమైన ప్రదేశంలో సామ్రాజ్యాన్ని స్థాపించాడు.

> **బాబర్‌నామా(తుజుక్ - ఇ- బాబరి)**
> బాబర్ తన ఆత్మ చరిత్రను తుర్కిభాషలో రచించాడు. ఈ గ్రంథంలో రాజకీయ సంఘటనలతో పాటు వివిధ నాడుల పాకృతిక స్వరూప సౌందర్యం అక్కడ ప్రాణుల సమూహం సస్యవర్గం, పక్షులుతోటలు గురించి వర్ణించాడు, బాబర్ కవి మరియు ఉత్తమ చిత్రకారుడు. అబ్దుల్ రహీమ-ఖాన్ దీనిని పర్షియన్ భాషలోకి అనువదించాడు.

హుమయూన్ :

మొఘల్ సామ్రాజ్యానికి బాబర్ పెద్ద కుమారుడైన హుమయూన్ అధికారానికి వచ్చాక, అనేక సవాళ్లను ఎదుర్కొన్నాడు. ఆఫ్ఘనిస్తానుల దాడులు, అసంఘటిత సామ్రాజ్యమును గుజరాత్‌రాజు బహద్దూర్ షాతో వైరత్వం, సోదరుల నుంచి సహాయం లేక పోవటం, ముఖ్యమైనవి కాలింజర్ కోట,

దౌరా, జౌనపురం, చునారకోట, మండసర్ ప్రదేశాలను వశపరువుకొన్నాడు, షేర్‌షా చేతిలో పరాభవం చెందిన హుమయూన్ సింధ్ ప్రాంతంలో ఆశ్రయం పొంది, షేర్‌షా చనిపోయిన తరువాత తిరిగి అధికారానికి వచ్చాడు.

షేర్‌షా : షేర్‌షా సూర్ వంశానికి చెందినవాడు, ఇతని మొదటి పేరు ఫరీద్, ఇతని బాల్యజీవనం సుఖంగాలా వుండలేదు, తల్లి దండ్రుల వాత్సనికి వంచితుడై, తన భవిష్యత్తును తీర్పిదిద్దు కోవడానికి దిమ్మరి జీవనం గడిపేవాడు, దక్షిణ బీహార్‌కు చెందిన బహరఖాన్ లోడి దగ్గర వున్న సందర్భంలో ఒక్కడే పులిని వధించడంత, దీంతో ఫరీద్ షేర్‌ఖాన్ అనే బిరుదు ధరించాడు, బాబర్ భారత దేశంలో అధికారం చేపట్టిన తరువాత బాబర్ దగ్గర సేవకునిగా చేరి మహత్వ పాత్రవహించాడు.

హుమయూన్‌ను ఓడించిన షేర్‌షా పంజాబ్, సింద్, ముల్తాన్, గ్వాలియర్, మాళ్వా, రైసిన్‌దుర్గా, మార్వాడ మరియు కళింజర్ కోటను వశపరుచుకొన్నాడు.

షేర్‌షా పరిపాలన వ్యవస్థ :

ఇతని సామ్రాజ్యం అస్సాం, గుజరాత్ మరియు కాశ్మీర్‌లను వదిలి పూర్తి ఉత్తర భారతదేశంను తన ఆధీనంలోకి తెచ్చుకొన్నాడు. ఇతని సైన్యంలో 25,000 వేల కాల్బలం 1,50,000 అశ్వధళం అత్యంత బలంగా వుండేది. సైన్యంను అనేక పౌజులుగా విభజించి వీటి పర్యవేక్షణకు అధికారిగా పౌజుదారున్ని నియమించాడు, సైన్యం సంఘటన యుద్ధ సామగ్రీలు, సైనికుల క్రమ శిక్షణ విషయంలో షేర్‌షా స్వయంగా ఆసక్తి చూపించాడు, సైన్యం ప్రయాణించే సమయంలో రైతులకు నష్ట పరిహారం ఇచ్చేది, డిల్లీ రోహతాస్, కనోజ్ మరియు పాట్నాలలో కొత్తగా కోటలను నిర్మించాడు.

> **మీకిది తెలుసా ?**
>
> పరిపాలన వ్యవస్థను చూచుకోవడానికి, దివాన్–ఇ–ఇన్సా, దివాన్–ఇ–ఆరిజ్, దివాన్–ఇ–రసలత్, దివాన్–ఇ–వజరత్ అనే నాల్గు ప్రముఖ మరియు దివాన్–ఇ–ఖాజా, బరీద్–ఇ–మమలిక్ అనే ఉప సంస్థలుండేవి.

సామ్రాజ్య భూమిలో వాటి దిగుబడిని బట్టి ఉత్తమ, మధ్యమ, కనిష్టం అనే మూడు భాగాలుగా విభజించాడు. రైతులు తాము పండించిన పంటలో వంతు పన్నును ప్రభుత్వానికి చెల్లిచేవారు.

షేర్‌షా నిష్పక్షపాత న్యాయ విధానంలో మంచి పేరు సంపాదించాడు. దీన్నుంచి అతనికి న్యాయనిష్ట సుల్తాన్ అనే బిరుదు లభించింది. సుల్తానే సామ్రాజ్యంలో వరిష్ట న్యాయధీసుడిగా వుండేవాడు. అంతిమ తీర్పు చక్రవర్తిదే. ప్రతిబుధవారం సాయంకాలం న్యాయ దర్బారు నడిచేది.


> **మీకిది తెలుసుండనీ: నాలుగు ప్రముఖ రాజమార్గాలు**
>
> 1. సోనారగాం నుంచి ప్రారంభించి ఆగ్రా, డిల్లి మరియు లాహోర్ మీదనుంచి సిందూనది తీరంవరకు ఈ మార్గంను నడక్–ఇ– అజం అని పిలిచేవారు.
> 2. ఆగ్రానుంచి బర్థానపుర.
> 3. ఆగ్రానుంచి చిత్తోడ్ వరకు
> 4. లాహోర్‌నుంచి ముల్తాన్‌వరకు, రాజా మార్గాలు రెండు పైపులనీడను ఇవ్వడానికి చెట్లను నాటించి యాత్రికులకు విశ్రాంతి గృహాలను (సరాయి)లను నిర్మించాడు).

షేర్‌షా "దామ్", అనే కొత్త వెండి నాణ్యామును అమల్లోకి తెచ్చాడు. ఇతని వెండిరూపాయి నాణ్యతూకము 180 గులగంజి. దీనిని మొఘల్ చక్రవర్తులందరు అమలు పరిచారు.

అక్బర్


అక్బర్

మొఘల్‌రాజులలో ప్రసిద్ధ చెందిన అక్బర్, సింధూలోని అమర్ కోటలో జన్మించాడు. హుమయూన్ ఇతని తండ్రి. అక్బర్ అధికారానికి వచ్చే సమయాన, అతనివయస్సు కేవలం 14 సంవత్సరాలు. హుమయున్ మరణాంతరం, బెంగాల్ రాజు మహమ్మద్‌షా అబ్దాలి దండనాయకుడైన హేము ఢిల్లి మరియు ఆగ్రాలను వశపరుచుకొన్నాడు, దీంతో 1556లో హేము మరియు మొఘులులమధ్య పానిపట్టులో భీకరమైన యుద్ధం నడిచింది, దీనికి రెండవపానిపట్టు యుద్ధం అని పేరు. ఈ యుద్ధంలో అక్బర్ విజయశాలి అయ్యాడు. ఈ సందర్భంలో అక్బర్ సంరక్షణకు ఇతని రాజ ప్రతినిధి మరియు ప్రధాణమంత్రి అయిన బైరాంఖాన్ వచ్చాడు. తన బలమైన సైన్యంతో మాళ్వా, జైపూర్, గుండవాన్, చిత్తోడ్, రణతంబోర్ కాలింజర్, గుజరాత్ బెంగాల్ రాజ్యాలమీద దాడిచేసి విజయం సాధించాడు. మధ్యకాల భారత ఇతిహాసంలోనే ఇది మహత్తర ఘట్టం.



చిత్తోడ్ రాజు రాణా ఉదయ్‌సింగ్ మరణాంతరం ఇతని పుత్రుడు రాణా ప్రతాపసింగ్ రాజైనాడు, అక్బర్ దండనాయకుడైన మాన్ సింగ్ మరియు అసఫ్‌ఖాన్ నేతృత్వంలో బలమైన సైన్యమును రాణాప్రతాప్‌కు విరుద్ధంగా పంపించాడు, ఉభయ సైన్యాల మధ్య హళిదిఘాట్ పోరాటంలో మొఘల్ సైన్యం విజయం సాధించింది.

మిలిగిన ప్రదేశాలు కాశ్మీర్, సింద్ ఒరిస్సా బెలూచిస్తాన్, కాందహార్, అహమ్మదాబాద్ నగరాలు అక్బర్ వశమయ్యాయి. ఈ విధంగా మొదటి సారి మొఘల్ సామ్రాజ్యం విస్తరించింది.

దీన్-ఇ-ఇలాహి: బాల్యంలో అక్బర్ ఉదార నీతి సంప్రదాయ తత్వాలతో ప్రభావం చెందాడు అన్ని మతాలలోని ఉత్తమ విషయాలను తన జీవనానికి అలవరుచుకొన్నాడు. క్రీ.శ 1582లో దీన్ -ఇ-ఇలాహి అనే కొత్త మతాన్ని స్థాపించాడు ఈ మతము శాంతి (సల్-ఇ-కుల్) అనే తత్వాన్ని కల్గినది. ఈ మతం అన్ని మతాల ఉత్తమ అంశాలను కల్గివుండేది అబుల్ ఫజిల్ ఈ మత వరిష్ట పురోహితుడై వుండేవాడు. ఇది విచారశీలత అనుభావ మరియు నిసర్గశక్తి ఆధారల సమ్మిశ్రమైవుండేది.

అక్బర్ హిందూ దోరణి : అక్బర్ హిందువుల విషయంలో సహాయ దోరణి అవలంభించాడు, తన రాజపుత్ర భార్యలకు రాజభవనంలోనే దేవతారాధనకు అనుమతినిచ్చాడు. హిందువులపైవున్న జిజియాపన్నును రద్దు చేశాడు హిందూదేవాలయాల నిర్మానానికి ధన సహాయం చేశాడు హిందూ ధర్మ గ్రంథాలను పర్షియన్ భాషలోకి అనువదింపచేశాడు, హిందువులకు ఉన్నత పదవులిచ్చి గౌరవించాడు, రాజతోడరమల్లు ప్రసిద్ధ ఆర్థిక మంత్రి భగవాన్ దాన్, మానసింగ్, తోడరమల్లు, రాయసింగ్ రాజ్య పాలకులుగా వుండేవారు, పన్నెండు ప్రాంతీయ అర్థమంత్రులలో ఎనిమిది మంది హిందువులుండేవారు. తన ఆస్థానంలో రాఖి, దీపావళి, శివరాత్రి మొదలైన పండుగలు ఆచరించుటకు ఆదేశం యిచ్చాడు.

అక్బర్ పరిపాలన పద్ధతి : పరిపాలనకు అనుగుణంగా అక్బర్ తన రాజ్యాంను కేంద్ర ప్రభుత్వం, ప్రాంతీయ ప్రభుత్వం, పరగణాలు అనే భాగాలుగా విభజించాడు. మున్సబ్‌దారి పద్ధతి అక్బర్ పరిపాలనలో విశిష్టమైనది అక్బర్ విశాల సామ్రాజ్య చక్రవర్తి, సైన్యదండనాయకుడు, న్యాయ విషయంలో వరిష్టనిగా వుండేవాడు. అక్బర్ పరిపాలనకు సహాయం చేయడానికి వకీల్, దివాన్, మీర్‌భక్షి మరియు ముఖ్య సదర్ అనే నలుగుట మంత్రులు ఉండేవారు. సామ్రాజ్యమును అనేక ప్రాతాలుగా విభజించాడు, వీటిని సుభాలని పిలచేవారు. ఈ విధంగా మొత్తం పదహైదు సుభాలుండేవి, ఒక్కొక్క సుభాలో ఒక సిపాహసాలార (రాజ్యపాలకుడు), ఒక్కదివాను, భక్షి, సదర్, ఖాజి, కోత్వాల్ మరియు వకీల్ నవీస్ వుండేవారు. ప్రతి ఒక్క జిల్లాలో పౌజుదారు అమల్ గుజార్, బతిక్చి ఇద్దరు వుండేవారు. పరగణ పరిపాలనను శికదార్, అమిన్, పోతదార్, కానుంగూ, చూచుకొనేవారు. అక్బర్ తన సైనాన్ని అనేక శ్రేణులుగా చేశాడు వాటికి మన్సబ్ అని వాటి ముఖ్య స్తునికి మనసబ్ దారు అని పిలిచేవారు, మొఘల్ సైన్యంలో అశ్వదళం, కాల్బళం, పిరంగిదళం మరియు గజదళంవుండేవి గుర్రాలకు ముద్రవేయడానికి దాగ్‌మహలీ అనే ప్రత్యేక సంస్థవుండేది.

భూమి శిస్తు విధానం : అక్బర్ ప్రముఖ సాధనలలో ఇది ఒకటి. జుబ్తి పద్ధతి (రైతువారి పద్ధతి) జారికి తెచ్చాడు, భూమికొలవడానికి ఇనుప కొండీలను ఉపయోగించేవారు. భూమి దిగుబడిని బట్టి వాటిని పోలజ్ పరౌతి, చచర్ మరియు బంజరు భూమి అని విభజించారు, బంజరు భూమిని వదలి మిగిలిన దాని ఉత్పత్తి అనుగుణంగా ఉత్తమ, మద్యమ మరియు కనిష్టమని విభజించారు. ప్రతి ఒక్క రైతుకు భూమి పట్టాలు ఇచ్చేవారు.

అక్బర్ కాలంలో పోలీస్ (కోత్వాల్) వ్యవస్థ సమర్ధవంతంగా వుండేది. జిల్లాలో పౌజుదారులు పరగణలో భూమి శిస్తు అధికారులు సహాయాన్ని అందించేవారు, జిల్లా రాజమార్గాల్లో మంచిభద్రత

ఏర్పాటు చేసేవారు పరగణాలలో రక్షక భటుల నిలయం వుండేవి. ఈ విధంగ మొదటి సారిగ మధ్య కాల చరిత్రలోఅక్బర్ అత్యంత సమర్ధవంత పరిపాలనను జారికి తెచ్చాడు, అక్బర్ కలా మరియు వాస్తు శిల్పానికి ప్రత్యేకమైన ఉత్తేజాన్నిచ్చాడు పతేపూర్ సిక్రిలో వుండేప్రముఖ స్మారకాలు, దౌలత్‌ఖానా, ఖ్వాజాభాఘు, దప్తరఖానా, ఇబదత్‌ఖానా, ముక్త బఖానా, జోదబాయి రాజభవనము, పంచమహాల్, బీరబల్ ఇల్లు, కబు తరఖానా మొదలైనవి.

మీకిది తెలుసుండనీ :
అక్బర్ ఆస్థానంలోని నవరత్నాలు :

తోడర్‌మల్లు, అబుల్‌ఫజల్, ఫైజి బీరబల్, తాన్ సేన్, అబ్దుర రహిం, ఖాన–ఇ–ఖానన, మహీమహుమామ్, ముల్లా దూపయ్యాజ, మరియు మాన్‌సింగ్.



ఫతేపూర్ సిక్రిలోవున్న పంచమహల్

అక్బరు తరువాత పెద్ద కుమారుడైన జహంగీర్ మొఘల్ సామ్రాజ్యంలో ఉత్తమ పరిపాలన అందించాడు. ఇతని తరువాత ఈయన కుమారుడైన షాజహాన్ అధికారానికి వచ్చెను.

షాజహాన్ :

మొఘల్ సామ్రాజ్యానికి అధికారానికి షాజహాన్ ఇతని తండ్రి జహంగీర్ మరణించిన తరువాత రాజైనాడు. అమూల్యమైన వజ్రములతో మయూర సింహాసనాన్ని నిర్మించాడు ఇతని పుత్రుడు ఔరంగజేబును దక్కన్ రాజ ప్రతినిధిగా నియయించాడు. ఇతను క్రీ. శ 1636లో పోర్చుగీసులు ఓడించి అహమ్మద్‌నగర్‌ను వశపరుచుకొన్నాడు. దక్కన్ భూభాగంలో భూమాపన మరియు మౌల్యమాపన పద్ధతిని అమలులోనికి తెచ్చాడు, అనంతరం సంభవించిన తిరుగు బాటులలో ఔరంగజేబు సుల్తాను అయ్యాడు. షాజహాన్ కాలంలో భారత మరియు పశ్చిమ ఆసియా యూరప్ దేశాలనడుమ వ్యాపారం అభివృద్ధి చెందెది. షాజహాన్ తన ప్రియురాలైన ముంతాజ్ జ్ఞాపకార్థం, ఆగ్రాలో తాజ్ మహల్

నిర్మించాడు. ఢిల్లీలో ఎర్రకోట దానిలో వున్న కట్టడాలు షాజహాన్ అద్భుత నిర్మాణాలు. అందుకే ఇతని కాలంను మొఘలుల కళ మరియు వాస్తుశిల్పుల సువర్ణయుగమని పిలుస్తారు.



తాజ్ మహల్

తాజ్ మహల్ : తాజ్‌మహల్‌ను మొఘల్‌రాజు షాజహాన్ తన భార్య ముంతాజ్‌మహల్ గుర్తుగా, ఇప్పటి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఆగ్రాలో యమునా నది ఒడ్డున నిర్మించారు. సుమారు 1632 లో దీని నిర్మాణం ప్రారంభమై సుమారు 1653 వరకు కొనసాగింది, దీనిని తెల్ల మార్బుల్ రాళ్లతో నిర్మించారు. ఇది ప్రపంచంలోవున్న ప్రముఖ స్మారకాలలో ఒకటిగా యునెస్కో స్మారక పట్టికి చేర్చడం జరిగింది.

ఔరంగజేబు :

ఇతను బాల్యంలోనే ఉత్తమ సైనిక శిక్షణ తీసుకొని సమర్ధవంతమైన సైనికు డయ్యాడు. తండ్రి షాజహానును బంధించి అధికారాన్ని స్వీకరించి అలంగీర్ అనే బిరుదును ధరించి సింహాసనాన్ని అదిష్టించాడు. ఔరంగజేబు ఖురాన్ నియమాలను ఆచరించడానికి, విచారణ చేయడానికి ముహ్తసిబ్‌లను ముఖ్య పట్టణాలలో నియమించాడు. సామ్రాజ్యంలో సతి ఆచరణ, సంగీత కచేరీలను, జూదము, మధ్యపానము మరియు గంజాయి పండిచడాన్ని నిషేదించాడు.

ఔరంగజేబు అక్రమ పరిపాలన విరుద్ధంగా ఉత్తరభారతదేశంలో జాటులు, సత్నామీలు, బుందేలురు, మరియు సిఖ్‌లు పోరాటం ప్రారంభించారు. సిఖ్‌ల తొమ్మిదవ గురువు అయిన గురుతేజ్ బహద్దూర్‌ను బంధించి, చిత్రహింస చేసి చంపించాడు. భారతదేశంలో ప్రబల శక్తివంతులైన రాజపుత్రులతో వైరత్వం పెంపోందించుకొని, తన మొఘలు పరిపాలన క్షీణించడానికి కారణమైనాడు, మరాఠరాజ్య అస్థిత్వాన్ని సహించలేని ఇతను శివాజితో నిరంతర పోరాటం చేశాడు, శివాజి తరువాత శంబాజిని బంధించి చిత్రహింస చేసి చంపడం జరిగింది. దక్షిణ భారతదేశరాజ్యాలయిన విజయాపురం ఆదిల్‌షాహి, గోల్కొండ నిజాము షాహీ లతో పోరాడి వాటిని తనరాజ్యంలో విలీనం చేసుకొన్నాడు.

మొఘలుల సేవలు

పరిపాలన : మొఘలుల పరిపాలన వంశపారం పర్యంగా కొనసాగింది. నిరంకుశ రాజరికం అమలులో ఉండేది వారు తమను సామ్రాట్‌లని చెప్పకొని “బాదశహ” అనే బిరుదు కల్గివుండేవారు. పరిపాలనలో సలహాలు సూచనలు ఇవ్వడానికి మంత్రులు మరియు అధికారులు వుండేవారు. పర్షియన్ భాష పరిపాలాన భాష అయ్యివుండేది. దక్ష పరిపాలన చేయడానికి సామ్రాజ్యంను ప్రాంతం జిల్లా, నగరాలుగా

విభజించారు. వీటి విచారణకు పరిపాలన అధికారలు వుండేవారు. సుల్తాను న్యాయ మూర్తిగా, వుండేవాడు సేనాపతులను మంత్రులను నియమించుట, తొలగించు అధికారము మొఘల్ రాజులకు వుండేది. మన్సబ్ దారుల నియామకం, జాగీర్ ఇచ్చుట, చట్టాలను తయారు చేయుట, రాజు కర్తవ్యం, దివాన్, మీర్‌బక్షి మరియు ముఖ్యసదర్ కేంద్రప్రభుత్వంలో ప్రముఖ మంత్రులు. ప్రాంతాల పరిపాలనను మంత్రి దివాన్ బక్షి వకీయా నవీస్ కోత్వాల్ పౌజుదారు అమల్‌గుజార్ మరియు బతిక్చి అనే అధికారులు చూచుకొనేవారు.

భూమి శిస్తు విధానం : వ్యవసాయం మొఘల్ సామ్రాజ్య ప్రజల ముఖ్యవృత్తి. భూమి దిగుబడిని బట్టి భూమి శిస్తును వసూలు చేసేవారు వ్యవసాయ భూమిని సంపూర్ణంగా కొలిచి పన్నును నిర్ణయించేవారు.

సమాజం మరియు ఆర్థిక వ్యవస్థ : సమాజంలో రాజు, మంత్రులు అధికారులు, ఉద్యోగులకు గౌరస్థానముండేది. ఔరంగజేబు మినహ మిలిగిన వారంత సంగీత కచేరి, మనరంజనం, మధ్యపానం, జూదం ఆటలలో సమయం వెచ్చించేవారు. రాజభవనంలో రాజుల యోగక్షేమం చూచు కోవడానికి అనేక మంది సేవకులుండే వారు. ప్రజలు ముత్యాలు, రత్నాలు మరియు లోహాలతో చేసిన ఆభరణాలను ధరించేవారు.

రాజతోడరమల్లు భూకొలత భూవర్గీకరణము చేసి ఉత్తమ పద్ధతి ఏర్పాటు చేశాడు. ఉత్తర భారత దేశంలో అనేక నదులు వుండటువల్ల వ్యవసాయ యోగ్యమైన భూమి నైసర్గికంగా వుండేది. నీటి పారుదల వ్యవసాయ అభివద్ధికి తోడ్పడింది.

లాహోర్, ఆగ్రా, పతేపూర్‌సిక్రి మరియు అహమ్మదాబాద్‌లలో ప్రభుత్వ ఖార్కానాలుండేవి. అక్కడ ప్రసిద్ధ చెందిన బట్టల పరిశ్రమలు, బెనారస్, పాట్నాడాకా, చాబస్పుర, సోనార్ లాహోర్, పతేపూర్ సిక్రి ఆగ్రాలలో ప్రముఖ పరిశ్రమలుండేవి. కాశ్మీరు శాలువాలు ప్రసిద్ధ చెంది వుండేవి. మొఘలుల కాలంలో భారతదేశం ఆసియా మరియు యురప్‌లలో అనేక దేశాలతో వాణిజ్య సంబంధాలుండేవి. కచ్చారేష్మ లోహాలు, గుర్రాలు సుగంద ధ్రవ్యాలు, బంగారం మరియు వెండి దిగుమతి చేసుకొనేవారు. పత్తి, మెణసు, ఆఫమ్, పెట్లుప్పు మొదలైనవి ఎగుమతి చేసేవారు.

సాహిత్యం : మొఘలుల కాలంలో పర్షియన్ అరబిక్, టర్కి, హింది, సంస్కృత భాషలలో గ్రంథాలు రచించారు, బాబర్ మరియు జహంగీర్, విద్వాంసులై తమ ఆత్మ కథలైన బాబర్ నామా మరియు తుజిక్–ఇ–జహంగీరిలను రచించారు. అక్బర్ ఆస్థానంలో అబుల్ పజుల్ ఐని – ఇ– అక్బరి మరియు అక్బర్ నామాలను పర్షియన్ భాషలోకి అనువదించాడు. బదౌని రామాయనంను, పైజి లీలావతి అనే గణిత గ్రంథమును, రాజతోడరమమల్లు భాగవత పురాణంను పర్షియన్ భాషలోకి అనువదించారు. తులసిదాస్ రామచరిత మానస్, సూరదాస్ సూరసాగర మొదలైన గ్రంథాలను రచించారు.

కళ – వాస్తుశిల్పం : మొఘలుల కాలంలో కళా మరియు వాస్తుశిల్పానికి అమోఘమైన సేవచేశారు అక్బర్ మరియు షాజహాన్ నిర్మించిన అద్భుతమైన కట్టడాలు ఫతేపూర్‌సిక్రి ఆగ్రా మరియు ఢిల్లీలో

వున్నాయి. ఇవి మొఘలుల రాజధానులు అయ్యివుండేవి. షాజహాన్ ఆగ్రాలో అక్బరిమహల్ తాజ్‌మహల్, జహంగీర్ మహల్ మరియు కోటలను నిర్మించారు. లాహోర్ మరియు అలహాబాద్‌లలో ఆగ్రా లాంటి కోటలను నిర్మించారు.



ఎర్రకోట

ఎర్రకోటను నిర్మించి దానిలో దివాన్ – ఇ–ఖాన్, రంగమహల్, తాజ్‌మహల్ మొది మసీదు, నక్కర్‌ఖానా ఖాసమహల్ మొదలగు కట్టడాలను నిర్మించడం జరిగింది. ఇవే కాక దేశంలో అత్యంత పెద్ద జామియా మసీదును కూడా షాజహాన్ కాలంలో ఢిల్లీలో నిర్మించారు.

చిత్రకళ: హుమయున్ కాలంలో మొఘలుల చిత్రకళ ప్రారంభ మయింది పర్షియన్ దేశానికి చెందిన మీర్‌సయ్యద్ ఆలి మరియు అబ్దుస్ సమద్‌ల సహాయంతో చిత్రకళ హస్తప్రతి రచించారు. అక్బర్ ఆస్థానంలో పదునైదు చిత్రకారులలో పదమూడు మంది చిత్ర కారులు హిందువులు. వీరిలో ప్రసిద్దులు దస్వంత్, బసవాస, లాల మరియు ముకుంద. జహంగీర్ ఆస్థానంలో ఉస్తాద్ మన్సూర మరియు అబ్దుల హసన అనే చిత్రకారులుండేవారు. వీరు ఎక్కువగా మొఘల్ రాజుల, రాణుల పెద్ద పరిమాణంలో చిత్రాలను గీసేవారు.

మరాఠులు

17వ శతాబ్దంలో దక్షిన్ భాగంలో మరాఠ రాజ్యం ఉదయించడం ఒక ప్రముఖ ఘట్టం, ఇది ఒకప్పటి ఉత్తరభారత దేశంలో విస్తరించింది. 17వ శతాబ్దంలో మహారాష్ట్ర అహమ్మద్ నగర, నిజామ్‌షాహి మరియు విజయాపురం ఆదిల్ షాహి ఆదీనంలో వుండేది. ఈ సుల్తానులు స్థానిక మారాఠులను సైన్యంలో నియమించుకొన్నారు. దేశపాండే మరియు దేశముఖ్‌లు భూమిశిస్తు వసూలుచేసేవారు. వీరిలో షాజిభోశంస్లే విజయాపురం సుల్తానుల పరిపాలన అధికారిగావుండి సుల్తానులనుండి కొన్ని జాగీరులను తీసుకున్నాడు.


శివాజి



శివాజి

మరాఠుల సామ్రాజ్య స్థాపన భారతదేశ చరిత్రలో కొత్త అధ్యయమును ప్రారంభించింది. దేశాన్ని రక్షించడానికి మరాఠులు మొఘలులతో పోరాడారు మరాఠులలో శివాజి గొప్పరాజు. సామ్రాజ్య విస్తరణతో పాటు ఉత్తమ పరిపాలన చేయటంలో శివాజి విజయం సాధించాడు. మహారాష్ట్ర సుప్రసిద్ధ సన్యాసుల బోధనలు హిందూ ధర్మరక్షణమరియు మరాఠ రాజ్య స్థాపనకు ఎక్కువ ప్రభావం చూపాయి.

శివాజి పూణే జిల్లా శివనేరిలో జన్మించాడు. ఇతని తండ్రి షాజిభోంస్లే, అహమ్మద్‌నగర, మొఘులుల మరియు విజయాపురం సుల్తానుల దగ్గర ఉన్నతోద్యోగిగా వుండేవాడు. జీజాబాయి ధర్మ శ్రద్ధవున్న సాత్విక మహిళ, పుత్రుడిలో ధర్మ, శ్రద్ధ, ధర్మ, స్థైర్యం జీవననిష్ఠ మొదలైన ఉత్తమ ఆదర్శాలను అభివృద్ధి చేసింది. దాదాజికొండదేవ్ శివాజిగురువు, శస్త్రాస్త్ర మరియు శాస్త్రాలలో శిక్షణను ఇచ్చాడు. శివాజి అంగ సాధన, ఖడ్గ ప్రయోగం, గుర్రపుస్వారి మొదలైన క్షాత్రకళలో పరిణితి సంపాదించాడు. శివాజి బాల్యంలోనే స్వతంత్ర్య రాజ్యమును పాలించాలనే కలలు కల్గివుండేవాడు, దీనితో పూణెను కేంద్రంగా చేసుకొని రాజ్యాన్ని విస్తరించే పనిలో వుండేవాడు, ఈ దశలో శివాజి తన స్వ స్థలములో వున్న మావళి యువకుల గుంపును ఏర్పాటు చేసి వారికి గెరిల్లా యుద్ధ తంత్రాలలో సైనిక శిక్షణ ఇచ్చాడు, శివాజి విజయాపురం సుల్తాన్‌నుంచి తోరణకోట, పురందరకోట, చకనకోట సింహాఘడ జవళికోటను వశపరుచుకొన్నాడు. తోరణకోటకు దగ్గరగావున్న హోసదుర్గాన్ని రాయఘడ్ అని పిలిచాడు ప్రతాపఘడ్ అనే కొత్తకోటను నిర్మించాడు. ఈ విధంగా శివాజి విజయాపురం సుల్తానుల విరుద్ధ పోరాటం జరపటంవల్ల ఇతని తండ్రి షాజిభోంస్లే సుల్తాను బంధించాడు. మరల పోరాటం జరపడు అనే ఆస్వాసనంతో షాజిని విధిచిపెట్టడం జరిగింది.



మొఘలుల మరియు శివాజి సంబంధం

శివాజి అనేక సంవత్సరాలకాలం మొఘల్ సుల్తాన్ ఔరంగజేబుతో పోరాటం జరిపాడు. దక్షిణ భారతదేశంలో షియా రాజ్యాలను ఓడించడంతో పాటు మరాఠ రాజ్యంతో సహా సంపూర్ణంగా నాశనం చేయాలని ఔరంగజేబు నిశ్చయించుకొన్నాడు. దీనికి సయిస్తాఖాన్, జైసింగ్‌ను నియమించాడు. జైసింగ్ శివాజిని ఓడించి పురంధర్‌లో ఒప్పందం చేసుకొన్నాడు. దీనికి పరిహారంగా శివాజి తన 23 దుర్గాలను, దీంతోపాటు 16 లక్షల వరమానం వచ్చే ప్రదేశాలను ఇచ్చాడు. మొఘలుతో నిష్టావంతునిగా వుండమని చెప్పి తన పుత్రుడు శంభాజి నేతృత్వంలో 5000 అశ్వదళంతో ఢిల్లీకి పంపాడు. బీజాపుర్ ఆదిల్‌షా, గోల్కొండ కుతుబ్ అతనిని ఆ గ్రాకు రమ్మని జైసింగ్ తెలుపాడు. ఔరంగజేబు తన దర్బారులో శివాజిని గౌరవించక అవమానం చేశాడు, దీనిని ప్రతిఘటంచినందుకు శివాజి అతని పుత్రుడు శంభాజిని ఆగ్రాసెలో బంధిచాడు అయితే కొన్ని దినాలలో చెరసాల శివాజి, తన పుత్రునితో మిఠాయి బుట్టలో కుర్చొని చెరనుంచి తప్పించుకొని రాయఘడ్‌కు చేరుకున్నాడు. తన సైన్యంను శక్తివంతంగా చేసుకొని తాను అప్పగించిన ప్రాంతాలను కోటలను తిరిగివశపరుచుకొన్నాడు, శివాజి మొఘలులనుంచి చౌత (భూమి శిస్తు 1/4 వంతు) మరియు తనరాజ్యంలో సరదేశముఖి (భూమి 1/10 శిస్తు వంతు) సంగ్రహించేవాడు. 1674 లో రాయఘడలో శివాజి పట్టాభిషేకం జరిగింది. అక్కడ శివాజికి "ఛత్రపతి", అని బిరుదు ఇచ్చి గౌరవించారు.

శివాజి పరిపాలన : శివాజి తన విశాల సామ్రాజ్యంలో ఉత్తమ పరిపాలన కొనసాగించాడు సామ్రాజ్యంను అనేక ప్రాంతాలుగా విభజించి వాటిని స్వరాజ్యం మొఘలుల రాజ్యాలని పిలుస్తారు. మరాఠి పరిపాలన భాష, కేంద్ర ప్రభుత్వంలో రాజుకు పరిపాలనలో సహాయం చేయడానికి అష్ట ప్రధానులు అనే మంత్రులుండేవారు. వీరికి జతకి సహాయం చేయడానికి ఇతర అధికారులుండేవారు. ప్రాంతాలు జిల్లా సహాయ గ్రామాలు పరిపాలన బాగాలుగా వుండేవి.

భూమి శిస్తు విధానము : శివాజి భూమి శిస్తు విధానం రైతులకు అనుకూలంగవుండేది. రైతువారి పద్ధతి అమలులో వుండేది. జాగీరుదారి పన్ను విధానంను రద్దు చేశాడు, శిస్తును డబ్బు మరియు వస్తు రూపంలో చెల్లించడానికి ఆదేశాన్నిచ్చాడు. చేత్, సరదేశ్‌ముఖి అనేవి భూమిశిస్తు పన్ను విధానాలు.

న్యాయాంగ విధానము : శివాజి పరిపాలనలో పారం పర్య న్యాయ విధానం అమలులో వుండేది. గ్రామాలలో పంచాయితీలు పంచాయితీలు న్యాయ తీర్పి ఇచ్చేవారు. బ్రాహ్మణ న్యాయదీసులు స్మృతులను ఆధారం చేసుకొని తీర్పులు ఇచేవారు.

> **గెరిల్లా యుద్ధం**
> కొండ-గుట్టా అడవి ప్రాంతాలలో గుంతలు తవ్విదానిపై ఆకులుకప్పి శత్రువులను వదించే కళ.

సైన్యం : మరాఠ సైన్యంలో కాల్బళం, గజదళం, అశ్వధళం మరియు ఫిరంగిదళాలు వుండేవి, రాయఘడ్, రాజఘడ్ తోరణఘడ్ ప్రతాపఘడ్‌లు ప్రముఖ కోటలుండేవి. హవల్దార కోటల ఉన్నతారిగా వుండేవాడు. ఎసైన్యంలో అనేక చిన్న విభాగాలుండేవి. గెరిల్లా యుద్ధతంత్రంలో శివాజి సైన్యం విశేష శిక్షణ కలివుండేది.

శివాజి వారసులు : శివాజి మరణించిన సమయంలోఅతని భార్యలైన సాయిదాయి (సాంబాజీతల్లి) సోయ్రాబాయిశిర్కె (రాజా రాయ్ తల్లి) ల మధ్య అంతరంగ కలహాలు ఏర్పడ్డాయి, సాంబాజి తన శక్తితో మరాఠరాజ్యమును వశపరుచుకొని పరిపాలన ప్రారంభించాడు, ఇతనికి దూరదృషి మరియు వివేకం లేనివాడు. దీంతో 1689 లో ఔరంగజేబు శంభాజిని బంధించి కన్నులు పెరికించి చంపించాడు. ఇతని భార్య, చిన్న కుమారు సాహును బంధించాడు. శంబాజి తరువాత అతని సోదరుడు రాజారామ్ రాయఘడ్‌లో పట్టాభిశక్తుడైనాడు. రాజారామ్ మళ్ళి మొఘలులతో పోరాటంచేసి గుజరాత్, మాళ్వా , ఖానదేశ, బేరార గళను మరియు కొన్ని కోటలను వశపరుచుకొన్నాడు. రాజారామ్ క్రీ.శ 1700 లో మరణం చెందిన తరువాత అతని భార్య తారాబాయి మొహితె తన 10 సం. కుమారుడు రెండవ శివాజికి పట్టాభిషేకం చేసి అధికారం ప్రారంభించింది. వీరు 1700 నుంచి 1708వరకు రాజప్రతినిధిగా కార్యం నిర్వహించారు. వీరు కూడా ఔరంగజేబుతో యుద్ధాన్ని ప్రారంభించారు. ప్రారంభంలో మొఘలులు విజయాన్ని అందుకున్న తరువాత మరాఠాలు వారు కోల్పోయిన కోటలను తిరిగి వశపరుచు కొన్నారు. ఔరంగజేబు వారసుడైన ఒకటివ బహద్దూర్‌షా సంబాజి పుత్రుడు శాహును బందవిముక్తున్ని చేసి దక్షిణభారతదేశంలోవున్న సుభాలనుంచి చౌత్ మరియు సరదేశ ముఖీలను సంగ్రహించడానికి అనుమతినిచ్చాడు తారాబాయి మరియు సాహు మధ్య అంతరంగిక కలహానికి కారణముయ్యి తారాబాయి పరాభవం చెందెను. అయితే సాహుకు అంత సామర్థ్యం లేదు. దీంతో తన పరిపాలనను పేష్వాలకు (ప్రధాన మంత్రి) అధికారాన్ని అప్పగించాడు. ఈ విధంగా మరాఠ రాజ్యంలో పేష్వాశ్వాల పరిపాలన ప్రారంభమయింది.

పేష్వాలు

బాలాజి విశ్వనాథ : సాహు సేనాధిపతియైన బాలాజి విశ్వనాథ్ ప్రసిద్ధ మరాఠ నాయకుడు నిష్టావంతుడు, సమర్దవంతంగా పనులు చేసేవాడు. అందుకే బాలాజి విశ్వనాథ్‌ను పేష్వాగా నియయించారు. ఇతను శాహు మరియు తన తల్లిని మొఘలుల బంధనం నుండి విడిపించుటలోనిర్ణాయక పాత్ర వహించాడు, మొఘల్ సుల్తాన్ సయ్యద్ సహోదరునితో స్నేహంచేసి శివాజి ఆదీనంలోవున్న మొఘలులు వశపరుచుకొన్నప్రదేశాలలో భూమిశిస్తు వసూలు చేసే అధికారం పొందాడు. మరాఠ కూటమిలో లేని బోస్లెలె, గాయక్ వాడ, హొళ్కర్, సింధియా మరియు పేష్వాలను ఒకటిగా చేసి మరాఠల కీర్తిని పునః ప్రారంభించాడు.

మొదటి బాజీరావ్ : బాలాజి విశ్వనాథ మరణం తరువాత అతని పెద్ద కుమారుడైన ఒకటవ బాజీరావు పేష్వాగా నియమించబడ్డాడు. కేవలం 19 సం॥ వయసు అయినను అప్రతిభ వీరుడు. మరాఠ రాజ్యాన్ని ఉత్తర భారతదేశంలో విస్తరించాలన్న ఆకాంక్షతో గుజరాత్, మాళ్వాలను వశపరచుకొని చౌత్ మరియు సర్దేశ్‌ముఖి పన్నులను సంగ్రహించే అధికారం పొందెను. కర్నాటకలోని చిత్రదుర్గ, శ్రీరంగపట్టణంపై దాడి

చేసెను. బాజీరావ్ మొఘులలకు విరుద్ధంగా యుద్ధం చేయునపుడు నిజామ్-ఉల్‌ముల్క్ మొఘలలకు సహాయంతో తన సైన్యంతో ఢిల్లికి పోయే సందర్భంలో భోపాల్ దగ్గర నడచిన యుద్ధంలో మరాఠుల చేత ఓడి పోయాడు దీని ద్వారా చంబల్ నది పరిసర ప్రాంతాలు మరియు యాభై లక్షల రూపాయలను పరిహారంగా బాజీరావుకు లభించాయి. ఆ తరువాత పోర్చుగీస్ నుండి సాలసేట్, బేసిన్ మరియు జంజిరా వశపరచకొనెను. పూణే ఇతని రాజధాని. ఇదే సమయంలో మరాఠులు కూటమి గ్వాలియర్‌బ్ సిందియా, ఇండోర్‌లో హోల్కర్, నాగపూర్‌లో భోంస్లే, బరోడాలో గాయక్ వాడ్ పరస్పరం స్వతంత్రులుగా ప్రకటించారు. మొదటి బాజీరావ్ సమర్థవంతంగా పరిపాలిండం వల్ల మరాఠుల శక్తి పునః స్థాపించడంలో సాధ్యమయింది. దీని ద్వార ఇతనికి రెండవ శివాజి అని పేరు వచ్చినది.

బాలాజి బాజీరావు : ఇతను ఇరవై సంవత్సరాల వయస్సులో అధికారానికి రావటంవల్ల పరిపాలన మార్గ ధర్శకానికి దగ్గరి సంబంధి అయిన సదాశివబావును నియమించు కొన్నాడు, ఇతను మరాఠల ఘనతను ఇనుమడింపజేశాడు, రాజ్యంలో ఆర్థిక స్థితి సుధారించడానికి చర్యలు తీసుకొన్నాడు, బుందేల్ ఖండ్‌లో తన సార్వభౌమత్వాన్ని స్థాపించడానికి క్రీ.శ 1742 లో హోళ్కర్ మరియు సింధ్యాలలో సైన్యాలతో పెంపొందించాడు, ఆఫ్ఘనిస్తాన్ నుంచి అహమ్మద్‌షా అబ్దాలి మొఘల్ ప్రదేశం మీద ఆక్రమణ చేసి లాహోర్, ముల్తాన్, కాశ్మీరురులను వశపరుచుకొన్నాడు. అప్పుడు మొఘల్‌రాజు సఫ్దర్ జంగ్ అంతరంగిక మరియు బాహ్యదాడికి సంబంధించి మరాఠరుంలతో ఒప్పందం చేసుకొన్నాడు, అనుకొన్నట్లుగానే అహమ్మద్‌షా అబ్దాలి భారతదేశం మీద ఆక్రమణ చేశాడు. బాలాజి బాజీరావ్ తన సైన్యంతో పానిపట్టుతో శత్రువులతో పోరాడి పరాభవం చెందాడు.

మొదటి మాదవరావు : బాలాజి బాజీరావు రెండవ పుత్రుడైన ఇతను తండ్రి మరణించిన తరువాత పీశ్వా అయినాడు. యుక్త వయస్కుడు అయినందువల్ల తన చిన్నాన్నను రాజప్రతినిధిగా నియమించుకొన్నాడు. మూడవపానిపట్ అపజయం తరువాత ఆశ్చర్యకర రీతిలో దక్షణ మరియు ఉత్తర భారత దేశంలో బలమైన స్థాపించాడు, పానిపట్‌లో ఓడిపోయిన లాభం పొందడానికి, నిజామ్ ప్రయత్నింతగా అతనిని అహమ్మద్‌నగర ప్రాంతంలో జరిగిన యుద్ధంలో ఓడించాడు, మైసూర్ హైదరాలిని కూడా ఓడించాడు, రెండోసారి మైసూరు మీద దాడి చేసి శ్రీరంగ పట్టణం మీద విజయ సాధించి శివాజి నుండి వశపరుచుకొన్నా ప్రదేశాలను హైదర్ ఆలి నుంచి తీసుకొనక అపార యుద్ధ పరిహార ఋణంను తీసుకొన్నాడు, ఉత్తరభారత దేశంలో రాజపుత్రులు, జాటులు, రోహిలులను ఓడించాడు. రాజుభ్రష్టునిగా పరిపాలన కొనసాగించే మొఘల్ చక్రవర్తి రెండవషా అలంను ఢిల్లీ సింహాసనం మీద కూర్చోవడానికి సహాయంచేశాడు ఈ విధంగ కొద్ది కాలంలోనే మరాఠుల కీర్తిని పెంపొందించాడు, మూడో ఆగ్లో-మరాఠ యుద్ధంలో బ్రిటీషులు మరాఠులను ఓడించిన తరువాత మరాఠుల పరిపాలన అంతమైంది.

అభ్యాసలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు ____________
2. మొఘలులలో ప్రసిద్ధ రాజు ____________
3. ఆగ్రాలో తాజ్‌మహల్‌ను కట్టించినవాడు ____________
4. దీన్–ఇ–ఇలాహీ అనే కొత్తమతాన్ని స్థాపించిన మొఘల్‌రాజు ____________
5. శివాజి తల్లి ____________

II. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. బాబర్ సైనిక సాధనను వివరించండి.
2. షేర్షా పరిపాలన పద్ధతితో ఈ కాలంలోని పరిపాలన వ్యవస్థకు వ్యత్యాసం తెల్పండి.
3. అక్బర్ గెలిచిన ప్రదేశాలను వ్రాయండి.
4. షాజహాన్ కాలంలో కళలు – వాస్తు శిల్పానికి చేసిన సేవను వివరించండి.
5. శివాజి పరిపాలన వ్యవస్థను రాయండి.
6. మొదటి బాజీరావు సాధనలను వివరించండి.

III. కార్య చరనాలు :

1. భారతదేశ పటంలో అక్బర్ గెలిచిన రాజ్యాలను గుర్తించండి?
2. శివాజి దేశ ప్రేమ పెంచుకొనుటలో తల్లి జీజాబాయి ఏవిధంగా సహాయం చేశారు. దీని గురించి వ్యాసం రాయండి?

IV. యోజనా కార్యం

తమ ప్రదేశంలో పరిపాలన ఘటక వ్యవస్థ గురించి క్లుప్తంగా వ్రాయండి.

****

అధ్యాయం-7

భక్తి ఉద్యమం

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- రామానందుడు, చైతన్యుడు, గురునానక్‌లను గురించి.
- కర్ణాటకలో భక్తి ఉద్యమం.
- భక్తి ఉద్యమం ఫలితాలు
- భక్తి ఉద్యమం ప్రముఖ లక్షణాలు

భక్తి ఉద్యమం ప్రచారం ఢిల్లీ సుల్తానుల కాలంలో ఒక ప్రముఖ లక్షణ ంగావుండేది. ఈ యుగంలోని మత సంస్కర్తలు, మార్గదర్శులు ఉదారమైన భక్తి మార్గాన్ని ప్రతిపాదించారు. భక్తి ఉద్యమకారుల అంటే దేవునిపై నమ్మకాన్ని కలిగివుండడం. దేవునిపై భక్తి శరణాగతి గురించి తెలిపారు. ప్రజలలో సోదర భావాన్ని పెంచడానికి ప్రయత్నించారు. సర్వమత సమాన తత్వాలను ప్రతిపాదించారు. వారు ఏ విధి విధానాలను ఆచరించలేదు రాముడు, కృష్ణుడు, అల్లా అని అనేక పేర్లతో గుర్తింపబడిన భగవంతున్ని ఆరాధించారు. వారు ముక్తి పొందడానికి భక్తి మార్గాన్ని సూచింవారు. పరిశుద్ధ మనస్సుతో దేవునికి సంపూర్ణంగా శరణాగతి కావడమే భక్తిమార్గ మూల తత్వం. భక్తిమార్గంతో ఇస్లాంమతంలోని సూఫి సంప్రదాయం అభివృద్ధి చెందింది.

రామనందుడు


రామానందుడు

రామానందుడు అలహాబాద్‌లోని బ్రహ్మణ కుటుంబంలో జన్మించారు. రామానుజ తత్వాలను అనుసరిస్తూ వుండేవారు. వారు భక్తి ప్రేమ ఆధారంగా వైష్ణవ ధర్మ పాఠశాలను ప్రారంభించారు ఉత్తర భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో సంచరించి సీతా-రాములను పూజించడాన్ని ప్రచారం చేశారు. వారణాసి వారి కేంద్రకార్యాలయం వారు జాతి పద్ధతిని ఖండించి, అన్ని జాతులవారిని తమ మతంలోనికి చేర్చుకున్నారు. వారిలో ప్రసిద్ధి చెందిన వారు కబీరు.

> మీకిది తెలిసుండనీ :
>
> **రామానందుడు ప్రజలకు ప్రత్యేక సందేశాన్ని కింది విధంగా ఇచ్చారు :**
>
> జాతిగీతిని ప్రశ్నించవద్దు,
>
> హరిని స్మరించండి. హరిలో ఒక్కరుగా చేరండి
>
> **ఏ ఏ జాతి వారని ప్రశ్నించరాదు. దేవున్ని ఎవరు స్మరిస్తారో వారిని దేవుడు ఆశీర్వదిస్తాడు.**

కబీరు : ఉత్తర భారతదేశంలో ఈ భక్తి ఉద్యమ కాలంలో ఉన్న మరొక ప్రసిద్ధ సన్యాసి కబీరు. రామానందుని శిష్యునిగా వున్న వీరు అనేక సంవత్సరాల కాలం వారణాసిలో గడిపారు. ఈయన నూతన తత్వాలను బోధించడం ప్రారంభించారు. జాతి వ్యవస్థ అనేక దేవతలను పూజను ఖండించారు, దేవుడు ఒక్కడే, హిందూ-ముస్లిం లకు ఆ దేవుడు ఒక్కడే అని ప్రచారం చేశారు. ఈ రెండు మతాల వారిలో సౌహార్ధం సమానతను పెంచడానికి ప్రయత్నించారు.



కబీరు

కబీరు దోహాలు అను పద్యాలను రచించారు వాటిని హిందూ ముస్లింలు ఉత్తర భారతదేశంలో ఇప్పటికి పఠిస్తారు కబీరు అనుచరులను "కబీరు పంథాలు అని పిలుస్తారు. అనగా కబీరు మార్గంలోని అనుచరులు అని అర్థం. కబీరు ప్రముఖ ధార్మిక, సామాజిక సంస్కర్తలుగా వుండిరి.



చైతన్య

చైతన్యుడు : భక్తి ఉద్యమంలో ప్రసిద్ధ సన్యాసులలో శ్రీ చైతన్యులు ఒకరు శ్రద్ధతో జాతి మొదలైన బేధాలు పోతాయనీ భక్తి వలన మానవుడు పరిశుద్ధుడు అవుతాడని ఉపదేశాన్ని ఇచ్చారు. కృష్ణుని ఆరాధననూ ప్రజాదరణ పొందునట్లు చేశాడు కృష్ణుని గురించి ఆరాధననూ ప్రజాదరణ పొందునట్లు చేశాడు, కృష్ణుని గురించి అనేక భక్తి గీతాలను రచించారు. వీరు ప్రజలలో జాతి పద్ధతిని నిరోధించి సోదర భావాన్ని ప్రచారం చేయడానికి ప్రయత్నించారు. వారి ఆధ్యాత్మిక చింతన బోధనలనూ **'చైతన్య చరితామృత'** అనే గ్రంథంలో సంగ్రహింప బడింది.

గురునానక్ : ఈ భక్తి ఉద్యమ కాలంలోని మరొక భక్తి మార్గ ప్రతిపాదకుడు గురునానక్. చిన్న వయస్సులోనే ధార్మిక ప్రవృత్తిని కలిగి వుండేవాడు. దేవుడు ఒక్కడే అని బోధించడమే కాకుండా విగ్రహారాధనను ఖండించారు. సత్కార్యాలు పరి శుద్ధ, నీతియుక్తమైన బోధనకు ఎక్కువ మహత్వాన్ని ఇచ్చారు వీరికి హిందూ, ముస్లింలు శిష్యులుగా వుండిరి. వారి శిష్యులను **'సిక్కులు'** అని పిలిచారు వారి బోధనలను **'గురుగ్రంథనానక్'** లో సంగ్రహించారు ఇది సిక్కుల పవిత్ర గ్రంథం.



గురునానక్

మీకిది తెలిసుండనీ :

"గురుగ్రంథ సాహిబ్‌ను సిక్కుల 'ఆదిగ్రంథం' అని పిలుస్తారు దీనిని గురుద్వారలో పెట్టి పూజిస్తున్నారు.

మీరాబాయి : భక్తి మార్గానికి పేరుగాంచిన మీరాబాయి మేవాడ రాజకువారి విలాసవంతానికి స్వస్తి చెప్పి శ్రీకృష్ణుని పరమభక్తురాలుగామారింది. శ్రీ కృష్ణుడి గురించి భక్తితో కీర్తనలు రచించారు. ఈ కీర్తనలను "**భజనలు** అని జనప్రియ మయ్యాయి, భారతదేశంతటా ఈ భజనలను పాడుచున్నారు.



మీరాబాయి

భారతదేశంలోని అనేక భాగాలలో హిందూ-ముస్లిం మతాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి అనేక సంస్కర్తలు ప్రయత్నించారు.

మహారాష్ట్రలోని భీమానది తీరంలో పండరీపురంలోని విఠోబా దేవాలయం భక్తి మార్గానికి కేంద్రంగా వుండేది. జ్ఞానేశ్వర, నామదేవ ఏకనాథ, తుకారామ్, మరియు రామదాసులు కొత్త భక్తిమార్గపు ప్రముఖులైరి పురందరదాసు నూతన మార్గం అనుసరించిన సన్యాసులుగా ప్రఖ్యాతి చెందారు. పురందర దాసుని "కీర్తన"లనూ రచించితే, కనకదాసు **"మోహన తరంగిణి"** అను కావ్యాన్ని, కీర్తనలను కన్నడ భాషలో రచించారు.

సూఫీ సన్యాసులు : సూఫీ సన్యాసులు పర్షియానుండి భారతదేశంలోని వివిధ భాగాలలో స్థిర పడ్డారు. వారిని పీర (గురువు) అని పిలుస్తారు. **'సూఫ్'** అనుసాదా ఉన్నబట్టలు ధరిస్తున్నందున ముస్లిం సన్యాసులను **'సూఫి'** అని పిలిచారు. ప్రేమ, భక్తితో పరమాత్మను లేదా అల్లాను చేరుటకు సాధ్యమని బోధించారు. అన్ని వర్గాల ప్రజలను గౌరవించి జీవించడం అనే మహాత్వాన్ని నొక్కి చెప్పారు. భక్తితో కూడిన ప్రవర్తన సంగీతం మనలను దేవుడే దగ్గరకు తీసుకొనిపోతుంది అని సూఫీ మతస్థులు నమ్మారు వారు ఉర్దూ, హిందీ భాషలలో భక్తి మహత్వాన్ని తెలియచేయడానికి అనేక కావ్యాలను రచించారు. కుతుబన్ అనునతడు 'మృగావత్తి' మల్లిక్ మహమ్మద్ జయసే 'పద్మావత్' అను కావ్యాలు సూఫీ తతాన్ని ఎత్తి చాటాయి.

కొంతమంది సూఫీ సన్యాసులు :
మొయిన్-ఉద్-దీన్ చిస్తి, బాబా ఫరీద్, నిజామ్ ఉద్-దీన్ ఔలియ, మాలిక్ మహ్మద్ మరియు ఖ్వాజా బందే నవాజ్ మొదలగువారు.

భక్తి ఉద్యమాల పరిణామాలు :

హిందూ ఆచారాల, సంస్కరణలు హిందూ-ముస్లింలలో మధుర భాంధవ్యాన్ని కల్పించడం, భక్తి మార్గపు రెండు ముఖ్య ఉద్దేశ్యాలుగా కలవు. హిందూ సమాజంలో అనేక లోపాలను భక్త సంస్కర్తలు సరి చేసారు. భారతదేశ ప్రాంతీయ భాషలు వికాసం చెందాయి. వారు దేశ భాషలలో రచించి, వాటి అభివృద్ధికి సహాయపడ్డారు. ఇది భారతీయ సంస్కృతి వికాసానికి కారణమయింది.

మీకిది తెలిసుండనీ :

భక్తి మార్గాలలో సన్యాసులు వారు పాటలను పాడే భాషలోనే కీర్తనలను భజనలను రచించారు. దీని వలన భారతీయ భాషలలో దేశ సాహిత్యం అభివృద్ధి చెందింది. హిందిలో సూరదాస్‌రు 'సుర్‌సాగర్' తులసీదాసు 'రామచరిత మానస్' ను రచించారు మరాఠ భాషలో 'అభంగాగళు' అను కీర్తనలతో పాటు 'జ్ఞానదేవర' 'జ్ఞానేశ్వరి' అను కావ్యాలు రచింపబడ్డాయి.

అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరియైన పదాలతో పూర్తి చేయండి.

1. భక్తి అంటే దేవునిపై శుద్ధ ____________
2. రామానందుని శిష్యులలో ప్రసిద్ధ చెందినవారు ____________
3. కబీరు అనుచరులను ____________ అని పిలుస్తారు.
4. శ్రీ చైతన్యుడి ఆధ్యాత్మిక చింతన సంగ్రహణ ____________ అనేగ్రంథంలో సంగ్రహించబడింది.

II. కింది ప్రశ్నలకు మిత్రులలో చర్చించి సమాధాన మివ్వండి.

1. సీతారాముల ఆరాధనను జనప్రియం చేసిందెవరు? వారి సేవలేవి?
2. సిక్కులు ఎవరు? వారి పవిత్ర గ్రంథమేది?
3. భక్తి ఉద్యమం వలన కలిగిన పరిణామాలు ఏవి?

III. కార్యచరణాలు

1. భక్తి సంస్కర్తల జీవిత చరిత్రలను తెలుసుకోండి.
2. మీ ఉపాధ్యాయుల నుంచి సంస్కర్తల పూర్తి వివరాలను తెలుసుకోండి.

IV. కార్య ప్రణాళికలు :

1. భక్తి ఉద్యమ సంస్కర్తలలో ఒకరి గురించి విపులంగా ఒక ప్రణాళికను తయారు చేయండి.
2. గుంపులగా విభజించి ప్రతి ఒక్క సంస్కర్తను గురించి ప్రణాళికను తయారు చేయండి.
3. కనకదాసు, పురందరదాసు కీర్తనలలో ఉన్న విలువలను గురించి ఉపాధ్యాయులతో చర్చించండి.
4. కనకదాసు, పురందరదాసు కీర్తనలను అభ్యాసం చేయండి.

*****

అధ్యాయం-8

ఆధునిక యూరోప్

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- పునరుజ్జీవనానికి కారణాలు, పరిణామాలు.
- భౌగోళిక అన్వేషణలు, పరిణామాలు.
- మత సంస్కరణోద్యమానికి కారణాలు, పరిణామాలు
- పారిశ్రామిక విప్లవం, పరిణామాలు.

ప్రపంచ చరిత్రలో 15, 16వ శతాబ్దంలో యూరోప్ కొత్త యుగం లోనికి ప్రవేశించింది. మధ్యయుగ అంత్యం, ఆధునిక యుగారంభం యూరోప్ చరిత్రలో రెండు ప్రముఖ ఘటనలకు దారి తీసింది. టర్కీవారిచే కాన్స్టాటినోపుల్ ఆక్రమణ, పెరిగిన వ్యాపార కార్యకలాపాలు, పునరుజ్జీవనం, భౌగోళిక అన్వేషణ, మత సంస్కరణోద్యమాలు, పారిశ్రామిక విప్లవాలకు కారణమయ్యాయి.

పునరుజ్జీవనం (RENAISSANCE) :

పునరుజ్జీవన పదానికి అర్థం పునర్జన్మ లేదా పునర్ జాగృతి. ఇది యూరోప్‌లో మధ్యయుగం చివరిలో ఏర్పడిన అన్ని బౌద్ధిక మార్పులను ఒక్కటిగా సూచించు పదం అని అనవచ్చు 14, 15వ శతాబ్దంలో పశ్చిమ యూరోప్‌లు కళ వాస్తుశిల్పం మతం, తత్వశాస్త్రం, విజ్ఞానం, రాజకీయ విషయాలు అభివృద్ధి చెందడాన్ని సూచిస్తాయి. ఇటలీలో జ్ఞాన పునరుజ్జీవన విప్లవం మొదట ప్రారంభమయినది తరువాత అది యూరోపియనుల ఇతర భాగాలకు వ్యాపించింది. అందువలన ఇటలీని **"పునరుజ్జీవనవు"** పుట్టనిల్లు అని పిలుస్తారు.

పునరుజ్జీవనానికి కారణాలు

క్రీ.శ 1453 లో కాన్స్టాంటినోపుల్ పతనం, ఫ్యూడల్ పద్ధతి పతనం, జర్మనీలో ముద్రణాయంత్రాన్ని గుటెన్ బర్గ్ కనుగొనడ. భౌగోళిక అన్వేషణలు ప్రముఖ ఘటనలు యూరోపియనుల రాజకుమారులు శ్రీమంతులు వ్యాపారస్తులు, పోపులు విద్వాంసులను కళాకారులను, విజ్ఞానులను తత్వజ్ఞానులను పోషించడంవలన మరికొన్ని కారణాలు పునరుజ్జీవన అభివృద్ధికి కారణయయ్యాయి.

పునరుజ్జీవన లక్షణాలు :

1) పునరుజ్జీవన కాలంలో ప్రజల దృష్టి మధ్యయుగం కంటే భిన్నంగావుండేంది ప్రపంచం మానవులను గురించి ప్రజల అభిప్రాయంలో మార్పు కలిగింది. దీనినే "మానవతావాదం" అని పిలిచారు మానవతావాదులు ఉత్కృష్ట సాహిత్యం గురించి ఆసక్తి కలిగి వుండిరి. మానవ జీవనానికి సంబంధించిన విషయాలకు ప్రాధాన్యతను ఇచ్చు ప్రయత్నాలు నడిచాయి.

2) పునరుజ్జీవన కాలంలోని రచయితలు ఇంగ్లీష్, ఇటాలియన్, జర్మన్ భాషలలో రచించిన సాహిత్యం ప్రఖ్యాతి గాంచింది.

3) ఆర్థిక, సామాజిక జీవనంలో మార్పులు కలిగాయి వ్యవసాయ జీవనం వాణిజ్యం, పారిశ్రామిక రంగాలలో మార్పులు కలిగాయి. సామాజిక సంబంధాలలో మౌలికంగా మార్పులను కలిగించాయి.

4) పునరుజ్జీవన ముఖ్య లక్షణం ఏమిటంటే ప్రజల ప్రసిద్ధ సంస్కృతిని గురించిన ఆసక్తి ఏది శ్రేష్ఠం అనిపించుకొంటుందో దానినే అనుకరించు ప్రవృత్తి. దీనినే 'శ్రేష్ఠానుకరణం' అని అంటారు.

5) పునరుజ్జీవన లక్షణాలు మొట్ట మొదట ఇటలీలో కనిపించాయి. దీనికి కారణం గ్రీకు, రోమన్ విద్వాంసులు ఇటలీకి వచ్చి స్థిరపడ్డారు.

పునరుజ్జీవన సాహిత్యం :

ఇటలీ అనేక సాహితీవేత్తల పుట్టినిల్లుగా ఉండేది. ఫ్రాన్స్, ఇంగ్లాండు, జర్మనీ స్పెయిన్ దేశాలు కూడ అనేక సాహిత్య సుధను పోత్సహించాయి. ఈ కాలం సాహిత్య ధర్మం నుంచి లౌకిక విషయాలవైపుకు మరలింది. మానవుని దేహం మొదలైన విషయాలను గురించి రచించారు ల్యాటిన్ భాషకు బదులు యూరోపియనుల ప్రాదేశిక భాషలు ఆచరణలోనికి వచ్చాయి.

పెట్రార్క్ : (క్రీ.శ 1304-1374)



పెట్రార్క్

పెట్రార్క్‌ను 'పునరుజ్జీవన పితామహుడు' అని పిలుస్తారు ఇతను సుమారు 200 ల్యాటిన్ గ్రీకు భాషలలో రచించిన హస్తప్రతులను సంగ్రహించారు. **'ఆఫ్రికా'** ఇతని ప్రసిద్ధ కావ్యం ఇది ల్యాటిన్ భాషలో కలదు. అనేక గీతాలు, సానెట్‌లను రచనలలో ప్రఖ్యాతి చెందారు మానవుడు భూలోకాలలో కనిపించు సుఖ దుఃఖాల దీర్ఘ చింతనను పెట్రార్క్ కవితలలో చూడవచ్చు.

బొకాసియో ఇటాలియన్ భాషలో రచించిన 'నూరు కథల' సంగ్రహణమే 'డెకమెరాన్' డాంటే రచించిన ప్రసిద్ధ కృతి 'డివైన్ కామెడి' ఇంగ్లాండు ఛాసర్ రచించిన 'క్యాంటర్ బరి టేల్స్' స్పెయిన్ సర్వారిటెస్ రచించిన 'డాన్ క్విక్సాట్' ఇంగ్లాడులో థామస్‌మోర్ రచించిన 'యుటోపియా' ప్రసిద్ధి కావ్యాలూ ఇదే విధంగా ఇంగ్లాండుకు చెందిన షేక్స్‌పియర్ ఒక గొప్పకవి నాటక రచయిత అతను ప్రసిద్ధ దుఃఖ సుఖాంత సాహిత్యంను రచించారు లండన్‌లోస్థాపించిన సైంట్ పాల్ పాఠశాల నూతన జ్ఞాన అధ్యయనానికి కేటాయించబడింది.

పునరుజ్జీవన కాలంలోకళలు (వాస్తుశిల్పం, శిల్పకళలు)

ఈ కాలంలో కళలు అత్యంత సరళంగానూ, స్వాభావికంగానూ ఉండేంది పౌరాణిక వ్యక్తులు దేవపుత్రుడు ఏసుక్రీస్తు, వారి శిష్యులను మానవ సహజ భావనలను శిల్ప చిత్రాలలో కళాకారులు చిత్రించారు.

16వ శతాబ్దంలో ఇటలీలో అనేక కళాకారులు వుండిరి మైఖలేంజలో, రాఫెల్ , లియోనార్డ్-డ-విన్స్ టిటియాన్ అను ప్రముఖ కళాకారులు వుండిరి. "ఆడం, ఆఖరి తీర్మానం" లియోనార్డ్-డ-విన్సి "లాస్ట్‌సప్పర్ మెనాలిసా రాఫెల్ "సిస్టైన్ మడొన్న " టిటియాన "అసంప్షన్ ఆఫ్ వర్జిన్" అనునవి ముఖ్యమైన వర్ణచిత్రాలు కలవు.


పునరుజ్జీవన కాలపు చిత్రం

పునరుజ్జీవన కాలంలో విజ్ఞానం (ఆధునిక విజ్ఞాన జననం)


పునరుజ్జీవన కాలంనుండి ఆధునిక విజ్ఞానం ప్రారంభమయింది. విజ్ఞానం, మతం మూఢ నమ్మకాలను తోసి పుచ్చి కొత్త పరిశోధనలను ప్రకటించింది మానవుని గురించి తెలుసుకొను విషయం ఈ కాలంలో నూతన ఆవిర్భావానికి నాంది అయింది. మధ్యకాలంలో ప్రజలు దేనిని ప్రశ్నించకుండా అన్నింటిని ఒప్పుకున్నారు అవశ్యకత ప్రశ్నించు మనోభావన పెరిగినట్లే వైజ్ఞానిక పరిశోధనలు పెరిగాయి ఫ్రాన్సిస్ బేకన్‌ను ప్రాచీన వైజ్ఞానిక తీర్మానాలు పరిపూర్ణ జ్ఞానాన్ని ప్రతిపాదించడంలో. పాటు ప్రకటించారు. డెస్కార్టీస్ 'సందేహానికి మార్గం" అను దానిలో ఏదైన సరే ఒప్పుకొనడానికి ముందు ప్రశ్నించు అను విషయాన్ని గురించి తెలెయచేశారు. పోలెండుకు చెందిన కోపర్నికస్ గ్రీసుస్ టాలెమియా భూకేంద్ర వాదాన్ని అబద్ధమని చూపించి, గ్రహాలసౌరకేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.


కెప్లర్

కెప్లర్

కెప్లర్ ఒక జర్మన్ విజ్ఞాని. గ్రహాలు సూర్యుని చుట్టూ అండాకారంలో తిరుగుతాయిని తెలియ చేశారు.

గెలీలియో


గెలీలియో

గెలీలియో టెలిస్కోపును కనుగొన్నారు. కోపర్నికస్ చెప్పిన విషయాలను తోసిపుచ్చి గ్రహాలను గురించి అనేక విషయాలను తెలియచేశారు. అందువలన రోమన్, చర్చి ఒత్తిడికి లొరిగి తన మాటలను వాపస్ తీసుకున్నాడు.

న్యూటన్

న్యూటన్ గురుత్వాకర్షణకు నియమాలను


న్యూటన్

కనిపెట్టాడు అదే విధంగా అంతరిక్షంలో అన్ని గ్రహాలు గురుత్వాక్షణకు లోబడివున్నాయని తెలిపారు.

రసాయన శాస్త్రం, వైద్యశాస్త్రం, దేహరచనా శాస్త్రం గురించి ఎక్కువ ఆసక్తిని చూపించారు ఆండ్యువసాలియస్ శరీర శస్త్ర చికిత్సను చేసి అస్తిపంజరం, మాంస ఖండాలు మెదుడు, జీర్ణాశయం, జననేంద్రియాలను పరిణామకారి చికిత్సను చేయవచ్చున్న విషయాలను దేహరచనాశాస్త్రం గురించి వైజ్ఞానిక గ్రంథాన్ని రచించారు.

పునరుజ్జీవన కాలంలో జీవనాన్ని గురించి మానవీయత భావాలు కలిగాయి విశ్వం గురించి వైజ్ఞానిక దృష్టి పెరిగింది. గ్రహాల నక్షత్రాల చలన వలనాల గురించి జ్ఞానం పెరిగింది. ఇది సముద్ర మార్గాల అన్వేషణకు భౌగోళిక అన్వేషణలకు తోడ్పడింది వైజ్ఞానిక అన్వేషణలు విజ్ఞాన పారిశ్రామిక విప్లవానికి సాధ్యమయింది మూఢ నమ్మకాలను ఖండించారు. నూతన ఆలోచనలకు పోత్సాహం లభించింది. నూతన ధృక్పథం ఏర్పడినందు వలన క్యాథలిక్ చర్చిలో మార్పులు లేదా మత సంస్కరణోద్యమానికి నాంది అయింది.

భౌగోళిక అన్వేషణలు

క్రీ.శ. 16 శతాబ్దాన్ని 'భౌగోళిక అన్వేషణల యుగం' అని పిలుస్తారు మధ్యకాలంలో చివరిరకు యూరోపియనులకు భౌగోళిక జ్ఞానం అంతగా లేదు, తరువాత జరిగిన మార్పులలో యూరోపియనులు ప్రపంచంలోని అనేక ప్రదేశాలకు సముద్ర మార్గాన్ని కనుగొన్నారు కొత్త ఖండాలయిన ఉత్తర అమెరిక, దక్షిణ అమెరిక ఆస్ట్రేలియాలు ప్రపంచానికి తెలిశాయి.

భౌగోళిక అన్వేషణలకు కారణమయిన అంశాలు:

1) క్రీ.శ 1453 తురుష్కులు కాన్‌స్టాంటినోపల్ నగరాన్ని వశపరచుకొనడం వలన తూర్పు పడమర దేశాల మధ్య వ్యాపారం నిలిచిపోయింది. దీనివలన భారతదేశంనుంచి దిగుమతి చేసుకుంటున్న మసాలా పదార్థాల వలన ఎక్కువ లాభం టర్కు దేశస్థులకు కలిగింది. అందువలన యురోపియనులకు భారతదేశనికి నూతన సముద్ర మార్గాన్ని కనుగొను పరిస్థితి ఏర్పడింది.

2) స్పెయిన్ , పోర్చుగల్ దేశాలు సముద్ర వ్యాపారస్తులు అయిన అరబ్బులకు విరుద్ధంగా పోరాడడానికి ఆసక్తి కలిగివుండేవి.

3) కొత్త దేశాలను కనిపెడితే, అక్కడ క్రైస్తవ మతాన్ని ప్రచారం చేయవచ్చు అన్న ఉద్దేశ్యం కూడ కలదు.

4) తూర్పుదేశాలకు సముద్ర ప్రయాణం సాహసానికి ప్రయత్నించడాన్ని యూరోపియనులలో కుతూహలాన్ని కలిగించింది.

5) నావికుల దిక్సూచి ఆస్ట్రోలోబ్ పరికరాలు నావికులకు సముద్రంలో ప్రయాణించడానికి సహాయకారిగా ఉన్నాయి. దిక్సూచి, భూపటాలు నావికులకు సులభంగా లభించాయి.



నావికులు చేరవలసిన ప్రదేశానికి దూరం, మార్గాలను తెలుసుకొనడానికి ఉపయోగించు సాధనం




సూర్యుడు, గ్రహాలు, నక్షత్రాలు భూమి నుంచి ఉన్న దూరం కాలాన్ని తెలియచేయు సాధనం.

6) యూరోపియనులు లాభం పొందిడానికి చైనాదేశం అనుకూలమైనదని భావించారు.

భౌగోళిక పరిశోధనలు :

మధ్యయుగం తరువాత భోగోళిక పరిశోధనలు చేయుచున్న సమయంలో ముఖ్య దేశాలు అయిన పోర్చుగల్, స్పెయిన్ నావికుడైన హెన్రి పంపించిన నావికులు దీర్ఘకాలం ప్రయాణించి ఆఫ్రికా ఖండం పశ్చిమ తీరప్రాంతాన్ని దక్షిణం వరకు పరిశీలించారు.బార్థలోమియా డయాస్ అను నావికుడు ఆఫ్రికా దక్షిణ భాగాన్ని చేరి దానికి “కేఫ్ ఆఫ్ గుడ్‌హోఫ్” అని పిలిచాడు. క్రీ. శ 1498లో వాస్కోడిగామా ఆఫ్రికాలోని కేఫ్ ఆఫ్ గుడ్‌హోప్‌ను చుట్టి హిందూ మహాసముద్రాన్ని దాటి భారతదేశంలోని కల్లికోటను



ప్రపంచ పటం (కొత్త సముద్ర మార్గం)

చేరాడు సముద్ర మార్గం ద్వారా భారతదేశాన్ని చేరాలన్న యురోపియనుల కల నిజమయింది.

> **మీరు తెలుసుకోండి**
> అమెరిగోవెస్పుసి అనునతడు అమెజాన్ నది కనుగొని కొత్త ఖండం అని చూపించారు దీనికే అమెరికా అనిపేరువచ్చింది.

జెనోవానగర వికుడు క్రిస్టోఫర్ కొలంబస్ స్పెయిన్ రాజు సహాయంతో క్రి.శ. 1492 లో అట్లాంటిక్ సరుదాన్ని దాటి వెస్ట్ ఇండీస్‌కు చెందిన బహామా ద్వీపాన్ని చేరాడు.

పోర్చుగీసు దేశస్తుడయిన కబ్రాల్ క్రీ.శ 1500లో బ్రెజిల్ చేరుకున్నాడు బల్బోవా పశ్చిమ జలసంధి దగ్గర పర్వతాన్ని ఎక్కి పశ్చిమవైపు విశాల మహాసముద్రాన్ని చూసాడు ఇదే ఫసిఫిక్ మహాసముద్రం కనుగొన్నాడు. మరొక పోర్చుగీసు నావికుడు ఫర్నినాండ్ మెగల్లన్ భూ ప్రపంచాన్ని చుట్టి వచ్చిన మొదటవాడు సుమారు 5 నెలలు ప్రయాణించి క్రీ.శ 1520 లో దక్షిణ అమెరికాను చేరాడు. ఈస్ట్‌ఇండీస్ (ఇండోనేషియా) ద్వీపాల మధ్యనుంచి ప్రయాణించి భూప్రదక్షిణ చేసి కేఫ్ ఆఫ్ గుడ్ హోప్ మార్గం ద్వారా స్పెయిన్‌ను చేరుకున్నారు.

భౌగోళిక పరిశోధనల పరిణామాలు

1) కొత్తగా కనుగొన బడిన ప్రదేశాలలో వ్యాపారం చేయడానికి సామ్రాజ్యన్ని నిర్మించడానికి ఐరోపా దేశాల మధ్య పోటీ ఏర్పడింది అమెరికా, ఆఫ్రికా, ఆసియా దేశాలలో వాణిజ్యం కోసం పోటీ ఎక్కువయింది గెలిచిన దేశాల పైవాణిజ్య ఏక స్వామ్యాన్ని స్థాపించడానికి అవకాశాన్ని కల్పించినట్లు అయింది.
2) వలస ప్రాంతాలు యూరోప్ కంపెనీలకు కావలసిన ముడి పదార్ధాలకు నిలయం అయినందువలన యూరోపియన్ కంపినీలు ఐశ్వర్యవంతమయ్యాయి.
3) ఐరోపా దేశాలలో పెట్టుబడి పెట్టడానికి పోటి ఏర్పడి పారిశ్రామిక విప్లవానికి దారి తీసింది.
4) క్రైస్తవ మత ప్రచారకులు ప్రపంచలోని అన్ని దేశాలకు వెళ్ళి మత ప్రచారాన్ని ప్రారంభించారు.
5) వలస స్థావరాలకు మరియు సామ్రాజ్యం విస్తరించడానికి ఏర్పడిన పోటీ దేశీయ-విదేశీయుల మధ్య మన స్పర్థలకు కారణమయింది.

మత సంస్కరణోద్యమం

క్రీ.శ 16వ శతాబ్దంలో యూరోప్‌లో ఏర్పడిన అత్యంత పెద్ద మత ఉద్యమం అంటే రోమన్ క్యాథోలిక్ చర్చి ఏకస్వామ్యాన్ని ప్రశ్నిస్తూ జరిగిన తిరుగుబాట్లే మత సంస్కరణోద్యమం. బహుశః మధ్యయుగం సంస్థలలో చర్చి అత్యంత ప్రధానంగా వుండేంది.

మత సంస్కరణోద్యమం కొత్తయుగం ఉదయించడాన్ని ప్రకటించింది మార్టిన్ లూథర్ ఆరంభించిన మత ఉద్యమం మత సంస్కరణోద్యమం అని పేరును పొందింది ఈ ఉద్యమం క్రైస్తవ మతంలో ప్రొటెస్టెంట్ మతం అను పేరును పొందింది. ఈ ఉద్యమానికి అనేక అంశాలు కారణమయ్యాయి.

1) అనేక క్రైస్తవ సన్యాసులు, పోపులు త్యాగ జీవనాన్ని జీవించడానికి బదులు లౌకిక సుఖంలో మునిగి పోయారు. అనేక మంది నీతి బాహ్యమైన కృత్యాలను నడిపారు. పోపుల దైవ కార్యాలను వదలి రాజకీయాలలో ఆసక్తిని చూపారు ఇటలీకి చెందిన బొకాషియా హాలెండుకు చెందిన ఇరాస్ మస్ ఇంగ్లాండుకు చెందిన జాన్ వైక్లిఫ్ ఇటువంటి కార్యాలను ఖండించారు.

2) మతాధికారులందరూ విద్వాంసులు చర్చిలనమ్మకం విధానాలను విమర్శించు వారికి విరుద్ధంగా వాదించి గెలుచుసామర్థ్యం వీరికి లేకుండెను.

3) మధ్యయుగంలో పోపులు, చక్రవర్తి మధ్య జరిగిన కలహాలు చక్రవర్తి ఆత్మాభిగౌరవాన్ని, కించపరచాయి.

4) జాతీయ ప్రభుత్వాలు పెరిగి ప్రబలమైనాయి. తమరాజ్యంలోని ఆంతరిక వ్యవహారంలో రోమన్ క్యాథలిక్ చర్చి పోపులు కలుగ జేసుకోవడానికి ఇష్టపడలేదు.

5) నవోదయం వలన కలిగిన వైజ్ఞానిక దృష్టి ఆసక్తి యూరోపియనుల ప్రజలలో ఇవి తమ మత సమస్యలకు అన్వయించవచ్చునన్న భావనలకు వచ్చునట్లు చేసింది.

6) మూల (గ్రీకు) భాషలోవుండిన బైబిలును ఇతర భాషలకు అనువాదం చేసిన దానికి చర్చి విరోధించంది.



మార్టిన్ లూథర్

మార్టిన్ లూథర్ : (క్రీ. శ.1483-1546)

మార్టిన్ లూథర్ పారంభించిన మత ఉద్యమానికి **"మత సంస్కరణ"** అని పేరు వచ్చింది మార్టిన్ లూథర్ క్యాథొలిక్ చర్చి వారి బోధనను తిరస్కరించారు. క్రీ. శ 1517లో వారు పాపక్షమా పత్రాలను అమ్మడాన్ని చర్చితి వ్యాతిరేహన్ని తెలిపారు. ప్రజలు చేసిన పాపాలకు శిక్షను తగ్గించు అధికారం పోపులకు దేవుని నుంచి లభించినదని ప్రచారం చేశారు ఏసుక్రీస్తు మత ప్రచారకులు చేసిన మంచి పనులకు ఇటువంటి అధికారం లభించింది. అని క్యాథొలిక్ చర్చివారి అభిప్రాయంగా ఉండేంది. ఈవిధంగా పాపక్షమను పొందడానికి వ్యక్తి తనంతట తానుగా లేసే మంచి పనులు చేయాల్సిన సందర్భాలలో ఈ విధంగా చేసిన చర్చికి డబ్బు సంపాదించు మార్గాన్ని అనుసరించి, ఈ పాప క్షమా పత్రాలను అమ్మటం చేశారు, పాపక్షమా పత్రాలు ఇండల్ జన్సస్' చర్చి వాట అమ్మదాన్ని ప్రబలంగా లూథర్ విరోధించారు. ఈ విధంగా మార్టిన్ లూథర్‌ను అనుచరులకు 'ప్రొటెస్టెంట్' అని పేరువచ్చింది. జర్మన్ జనాభులో సుమారు అర్థం వరకు ప్రజలు ప్రొటెస్టెంట్‌లుగా మారారు.

మత సంస్కరణ యూరోప్‌లో వేరే మార్గాన్ని అనుసరించింది మతం వాతావరణం కలుషితమైంది యూరోపియనులు ప్రజలందరి మత నమ్మకాలకు ప్రాణం అర్పించారు. వీరందరు బైబిల్ బంధింపబడ్డారు. లేదా ఆస్తిహక్కును కోల్పోయారు. రోమన్ క్యాథొలిక్‌లు తమ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో

ప్రొటెస్టెంట్‌లకు కష్టాలను కల్పించసాగారు. క్యాథలిక్, ప్రొటెస్టెంట్‌ల ద్వేషం, పోరాటాల ఫలంగా ముప్పైసంవత్సరాల యుద్ధం జరిగింది.

మత సంస్కరణల పరిణామాలు :

1) మత సంస్కరణ పరిణామంగా క్రైస్తవ ప్రపంచ ఐక్యతకు దెబ్బ తగిలింది. క్రైస్తవ మతం ముఖ్యంగా మూడు శాఖలుగా విభజింపబడింది.

2) యూరోప్‌లోని అనేక దేశాల రాజులు పోపు అధికారనుంచి స్వాతంత్ర్యాన్ని పొందారు.

3) మతసంస్కరణలు జాతీయోద్యమాలకు దారి తీసింది.

4) తమ అధ్యయనంలోనికి తీసుకొన్న చర్చి ఆస్తిని ఆర్థికాభివృద్ధి కోసం వినియోగించారు.

5) దేశీయ భావనలు మరింత బలపడ్డాయి. యురోప్ రాజులు మత సహానాన్ని అలవరచు కొన్నారు.

6) ఈ ఉద్యమం వలన సాహిత్యం కూడ అభివృద్ధి చెందింది. ప్రాంతీయ భాషలు యూరోప్, ఆసియా ప్రజల మనస్సుపై ప్రభావాన్ని చూపాయి.

7) కాథొలిక్ చర్చిలోనే సంస్కరణలు జరిగి, దాని తరువాత "**ప్రతి సంస్కరణోద్యమానికి**" దారి తీసంది.

ప్రతి సంస్కరణోద్యమం :


ప్రొటెస్టెంట్‌ల మార్గం త్వరగా ప్రభావాన్ని చూపాయి. అన్ని వైపుల వ్యాపించడం ప్రారంభమైంది. దీని వలన క్యాథొలిక్కులు మేలుకొన్నారు. తమ అస్థి త్వాన్ని కాపాడుకోవడానికి సంస్కరణలు అవసరమని తెలుసుకున్నారు ప్రొటెస్టెంట్ వాదం ప్రజల దృష్టిలో పరిణామకారిగా ప్రభావితం చేసింది. ఈ ఘటన చర్చి అస్తి త్వానికి స్థిరపడడానికి పెద్ద నష్టాని కలిగించింది చర్చిల ప్రతిరక్షణకు వెంటనే ఏదైనా చేయవలసి వుండేంది. ఇటువంటి అవసరమే ప్రతిసంస్కరణోద్యమానికి జన్మనిచ్చింది ప్రొటెస్టెంట్‌ల అభివృద్ధిని అడ్డుకొనిరోమన్ చర్చిలకు అయిన నష్టాన్ని సాధ్యమయినంతవరకు సరిచేయాలన్నదే ఈ ఉద్యమ ఉద్దేశ్యంగా ఉండేంది అందువలన చర్చిలలో అంతర్గత మార్పులను చేసి కొన్ని సమస్యలకు కనిపెట్టు కనిపెట్టు ప్రయత్నం జరిగింది అధికార దురుపయోగా న్ని అడ్డుకొనడమైంది చర్చిల పరిపాలన విధానాన్ని సరిపరచడమైంది.

ఈ ప్రతి సంస్కరణోద్యమ నాయకుడు ఒక స్ప్యానిష్ శ్రీమంతుడు అయిన ఇగ్నేషియస్ లయోలా ఇతడు క్రీ.శ 1540లో జీసస్ సొసైటీని అంత మొందించాడు ఇతని ముఖ్య గురి రోమన్ క్యాథొలిక్ చర్చికి అధికారాన్ని గడిచిపోయిన దాని వైభవాన్ని పునః స్థాపించడంగావుండేది ఈ సంఘం అనుచరులకు విద్య తర్ఫీదును ఇచ్చి, సమాజ సేవకు తమ జీవితాలను అర్పించడమే ఉద్దేశ్యంగావుండేంది.

చర్చి నియమాలను ఉల్లంఘించే వారిపై విచారణ జరిపి శిక్షించుటకు **"ఇంక్విజీషన్"** అను

మత విచారణా పద్ధతిని అమలు చేశారు. క్రీ.శ 1542 నుంచి ఇది అమలు లోనికి వచ్చింది అంతేకాకుండా ఇది క్యాథొలిక్కులు ప్రొటెస్టెంటు మతాన్ని స్వీకరించడానికి తప్పించింది.

పారిశ్రామిక విప్లవం



స్పిన్నింగ్ జెన్ని యంత్రం

వలనస్థావరాల వలన వ్యాపారం అభివద్ధిచెంది సిద్ధవస్తువులకు గిరాకీ ఎక్కువయింది. పూర్వనుంచి అనుసరిస్తున్న ఉత్పాదనా పద్ధతులు అధిక గిరాకీని పూరించడానికి సాధ్యం కాలేదు ఇదే సమయానికి మేధావి వర్గ జాగృతి రకడమే కాకుండా అధికలాభాలను ఆశించడం ప్రారంభమయింది. ఈ విషయాల వలన పరిశ్రమలలో పని చేయుకార్మిక వర్గం ఉత్పాదనా విధానాలను అభివృద్ధి చెందించడానికి ప్రేరేపించారు. 18వ శతాబ్దంలో ఉత్తరార్ధ గోళంలో నూతన విధానాలు పారిశ్రామిక రవాణా రంగాలలో మార్పులను కలిగించాయి. క్రీ.శ 1760 నుండి1830 వరకు పారిశ్రామిక కేంద్రాలలోకలిగిన అనేక మార్పులకు పారిశ్రామిక విప్లవం అని పేరువచ్చింది.

ఇది మొదట ఇంగ్లడులో ప్రారంభమయింది తరువాత ప్రపంచంలోని అనేక దేశాలకు వ్యాపించింది. విప్లవం అంటే సామాన్యంగా రాజకీయ రంగంలో త్వరితగతిన హింసాత్మకంగా కలుగు భారీ మార్పులు. అయితే ఇంగ్లాండు లో పారిశ్రామీక విప్లవం వల్ల ఈ విధమైన త్వరితగతిన హింసాత్మకమైన మార్పులేవి ఉండలేదు ఈ మార్పులు ప్రధానంగా క్రమ పద్ధతిలో అవిచ్ఛన్నంగా జరిగాయి అయితే అవి ప్రచార ముక్తంగాను, గొప్పంవిగానుఉండేవి.

క్రీ.శ 1760 కన్నా ముందు ఇంగ్లాండు వ్యవసాయ దేశంగావుండి ఉన్నిబట్టలు, ప్రత్తితో తయారైన వస్త్రాల పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. వ్యాపారం అభివృద్ధి చెందడం వలన సిద్ధ వస్తువులకు గిరాకీ ఎక్కువయింది అయితే అవసరాలకు తగిన విధంగా ఉత్పాదన జరగలేదు చేతిపనివారు ముడి పదార్థాలపై ఎక్కువ పెట్టుబడి పెట్టి ఉత్పాదనా విధానాన్ని త్వరితగతిలో అభివృద్ధిని సాధించదం సాధ్యంకాలేదు. అందువలన కొంతమంది. శ్రీమంతులు చేతి పనివారిని కూలీలుగా నియమించుకొని వారికి ముడిపదార్థాలను ఇచ్చి, వారు పరిశ్రమలలోను, పెద్ద కర్మాగారాలలోనూ పని చేయునట్లు చేశారు. ఆ తరువాత కర్మాగార పద్ధతికి నాంది అయింది. ఈ కర్మాగారాల లోని కార్మికులు ఇక్కడ తయారయిన వస్తువులను అమ్మి, అధిక లాభాన్ని గడించిననూ, చేతీ పనివారు ఇతర కార్మికులు పేదవారి గానే మిగిలి పోయారు.

క్రీ.శ 1760నుండి 1830 కాలంలో ఇంగ్లాండులో బట్టల తయారుయు పరిశ్రమలలో గొప్ప

మార్పులు సంభవించాయి. క్రి.శ 1764 లో జేమ్స్ హార్‌గ్రీవ్స్ అనునతడు స్పిన్నింగ్ జేన్ అను నూలు యంత్రాన్ని కనుగొన్నాడు కొన్ని సంవత్సరాల తరువాత రిచర్డ్ ఆర్క్‌రైట్ అనునతడు స్పిన్నింగ్ జెన్‌ను అభివృద్ధి చేశాడు. 1769లో నీటి చౌకట్టును కనపెట్టాడు.

> **చర్చించండి :**
> అప్పటి పారిశ్రామిక విప్లవం ఇప్పటి ఆర్థికాభివృద్ధికి పూరకం దీని గురించి చర్చించండి.

క్రీ.శ. 1779లో స్యామ్యుయల్ క్రాంప్టన్ అనునతడు 'మ్యూల్' అను యంత్రాన్ని కనుగొన్నాడు. 'జాన్‌కే' అను నతడు ఒక ప్రక్కనుంచి మరొక ప్రక్కకు జరుగు కండెను ను కనుగొన్నాడు. క్రీ.శ 1785లో ఎడ్మండ్ కార్ట్‌రైట్ అనునతడు పవర్‌లూమ్ అనునూలు వస్త్రాలను నేయు యంత్రాన్ని కనుగొన్నాడు. దీని వలన ఎక్కువ బట్టలను స్వల్ప సమయంలో ఉత్పాదించుటకు సాధ్యమయింది.

క్రీ.శ 1763లో ఎలి విట్నీ అనునతడు కాటన్ జిన్ అను యంత్రాన్ని కనుగొన్నారు. ఈ యంత్రాలను కనుగొనుట వలన నూలు తీయుట, నేయుట పత్తినుంచి గింజలను వేరుపచటమే కాకుండా త్వరితగతిలో ఉత్పానాదనకు కారణమయ్యాయి.

ఆవిరి యంత్రాన్ని కనుగొనడం పారిశ్రమిక విప్లవంలో మరొక మైలురాయి అయింది క్రీ.శ 1705లో థామస్ మ్యాకోమెస్ ఒక ఆవిరి యంత్రాన్ని కనుగొన్నారు. క్రీ.శ 1774 లో జేమ్స్‌వాట్ అనునతడు ఈ ఆవిరి యంత్రాన్ని అభివృద్ధి చేశాడు. క్రీ.శ 1801 లో రిచర్డ్ ట్రెవెథిక్ అనునతడు వ్యాట్ ఆవిరి యంత్రాన్ని రైలు బండికి జతపరచి నడుచునట్లు చేశాడు. తరువాత కమ్మిలపై స్వయంగా చలించు ఆవిరి ఇంజన్‌ను కనుగొన్నారు. జార్జ్‌స్టీవన్ సన్ అనునతడు క్రీ.శ 1815లో గూడ్సు బండిని కనుగొన్నారు. ఇంగ్లాండుకు చెందిన స్టాక్‌టన్, డార్లింగ్‌టన్ పట్టణాల మధ్య ప్రయాణికులను చేరవేయు ఒక రైలును, లివర్‌పూల్, మ్యాంచెస్టర్‌ల మధ్య పారిశ్రామిక ఉత్పాదనలను రవాణా చేయు రైలు మార్గాన్ని నిర్మించారు.

క్రీ.శ 1801లో విలియం సిమింగ్టన్ అను అమెరిక దేశస్తుడు వాడ్సన్ అను ఇంజను ఒక దోణికి జోడించి అది నడుచునట్లు చేశాడు రాబర్ట్ ఫుల్టన్ అను మరొకా అమెరిక దేశస్థుడు మరొక ఆవిరి పడవను కనుగొన్నారు.

పరిణామాలు : పరిశ్రమలలో అనేక మార్పులు కలిగి యంత్రాలకోసం గిరాకీ ఎక్కువయింది పారిశ్రామిక విప్లవం వలన ఆర్థిక, సామాజిక రంగాలలో అనేక మార్పులు కలిగాయి. కొత్త పరిశ్రమలు ఏర్పడ్డాయి ఉత్పాదన ఖర్చు తక్కువయి జీవనానికి అవసరమైన వస్తువులు తక్కువ ధరకు లభించాయి. గృ హపరిశ్రమలు భారీ పరిశ్రమలతో పోటీ పడలేక నశించాయి. ధనవంతులు శ్రీమంతులయ్యారు. పేవారు పేదవారిగానే ఉండిపోయారు. పల్లెలనుంచి పట్టణాలకు వలస రావలసిన పరిస్థితి ఏర్పడింది. సమాజంలో పెట్టుబడిదార్ల వర్గం ఒకటి ప్రారంభమయి అధికారులు పనివారి మధ్య బాంధవ్యం

తగ్గిపోయి, వర్గపోరాటానికి దారితీసింది.

అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి

1. రినైజాన్స్ అంటే ____________
2. 'పునరుజ్జీవన పితామహుడు' అని ____________ అనునతనిని పిలుస్తారు.
3. మార్టిన్ లూథర్ అనుచరులు ____________
4. ప్రతి సంస్కరణోద్యమ నాయకులు ____________
5. స్పిన్నింగ్ జెన్ని యంత్రాన్ని కనుగొన్నవారు ____________

II. కింది ప్రశ్నలను గుంపులలో చర్చించి సమాధానమివ్వండి.

1. మత సంస్కరణోద్యమ పరిణామాలు ఏవి?
2. భౌగోళిక అన్వేషణలకు కారణమయిన అంశాలను రాయండి.
3. లియోనార్డ్-డావిన్సి ముఖ్యమైన రంగుల చిత్రాలు ఏవి?
4. పునరుజ్జీవన కాలంలో సాహిత్యాభివృద్ధిని ఉదాహరణలతో వివరించండి.
5. పారిశ్రామిక విప్లవం పరిణామాలను తెల్పండి.

III. కార్యకాలాపాలు :

1. పునరుజ్జీవన కాలంలోని విజ్ఞానుల గురించి మీ ఉపాధ్యాయుల నుండి తెలుసుకోండి.
2. పారిశ్రామిక విప్లవంలో కనిపెట్టిన యంత్రాల చిత్రాలను సంగ్రహించండి.

IV. ప్రణాళికలు :

1. పునరుజ్జీవన కాలంలోని కళాకారులు వారి రచనలను సంగ్రహించి, ఒక ప్రణాళికను తయారు చేయండి.
2. శాస్త్రవేత్తలు, వారి పరిశోధనలను పట్టీ చేయండి.
3. మీ పాఠశాల సమాజ విజ్ఞానం ఉపాధ్యాయునితో చర్చించి, వివిధ కళాకారుల జీవన చరిత్రను సంగ్రహించండి.
4. యూరోప్‌లోని శాస్త్రవేత్తల కన్నా ముందుగల భారత శాస్త్రవేత్తలు పేర్లను వారి పరిశోధనలను పట్టీ చేయండి.

అధ్యాయం-9

విప్లవం-జాతీయ ప్రభుత్వాల ఆవిర్భావం

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- జాతీయ ప్రభుత్వాల ఆవిర్భావం, అభివృద్ధి.
- అమెరికా స్వాతంత్ర్య సంగ్రామానికి కారణాలు పరిణామాలు
- ఫ్రెంచి విప్లవానికి కారణాలు
- ఇటలీ, జర్మనీ ఏకీకరణ

ఆధునిక యుగం ప్రారంభాన్ని సూచించు అతిముఖ్యమైన అంశం ఏదనగా జాతీయ ప్రభుత్వాల ఆవిర్భావం. సామాన్యంగా 15,16 మరియు 17 వ శతాబ్దంలో ఏర్పడింది ఈ రాజ్యాల ఏర్పాటుకు తర్కబద్ధమైన ఆదారాలులేవు. అవి చక్రాధిపత్యంనుండి నగర రాజ్యాల వరకు భిన్నత్వాన్ని కలిగివుండేవి. ఈ రాజ్యాలలో నివసించుచున్న ప్రజలు ఒకే జాతికి చెందిన వారు లేరు. వారు వేర్వేరు జాతీయతను పొందివుండిరి. వేర్వేరు భాషలకు మాట్లాడు చుండిరి, వివిధ సంస్కృతులను కలిగివుండిరి.

భూస్వామ్య(ఫ్యూడలిజం) పద్ధతి పతనంతో వలన జమిందారులు రాజకీయ శక్తి కూడ తగ్గింది. దీనివలన యూరోపియనుల అనేక రాజులు జమీందారులను అణిచివేసి అన్ని అధికారాలను తమ ఆధీనంలో వుంచుకున్నారు అనేక రాజులు దైవదత్తాధికారం (Divine Right) అని భావించి, వారు ప్రజలకు సమాధానం ఇవ్వవలసిన అవసరం లేదని భావించారు.

మధ్యమ వర్గం తమ హితదృష్టితో రాజులకు మద్ధతునిచ్చారు. జాతీయ ప్రభుత్వాల ఆవిర్భావానికి, అభివృద్ధికి ప్రముఖ పాత్ర వహించారు చాలా తీవ్రమైన జాతీయ భావనలేదా దేశ ప్రేమ తనదే అయిన మంచి, చెడ్డ పరిణామాలను కలిగివుండేది. ఈ దేశాలు భూసామ్యవ్యవస్థ కాలంలోని నిరంకుశ అధికారాన్ని అంత్యం చేసింది. అవి ఒకే సంస్కృతిని కలిగిన ప్రజలు ఒక పరిపాలనలో కలిసి ఉండేటట్లు చేశాయి.

దేశ-దేశాల మధ్య ఘర్షణ మరియు పైపోటి ప్రారంభమయింది. అమెరికా, ఆసియా ఖండాలలో వ్యాపారం, వలసరాజ్యాల ఆక్రమణ కోసం ఘర్షణ యుద్ధాలకు అవకాశాన్ని కల్పించింది.

ఉత్తర అమెరికాలోని 13 ఆంగ్ల వలస రాజ్యాలు

1. న్యూహ్యాంప్‌షైర్
2. న్యూయార్క్
3. పెన్సిల్వేనియా
4. మసాచుసెట్స్
5. రోడ్స్ ఐలండ్
6. కనెక్టికట్
7. న్యూజెర్సీ
8. దిలావేర్
9. మేరిల్యాండ్
10. వర్జీనియా
11. ఉత్తర కరోలిన
12. దక్షిణకరోలిన
13. జార్జియ

అమెరికా స్వాతంత్ర్య సంగ్రామం

అమెరికా ఖండాలను కనుగొన్న తరువాత యూరోప్‌లోని అనేక దేశాలు అక్కడ వలస స్థావరాలను స్థాపించడం ప్రారంభించాయి. ఉత్తర అమెరికాలో వలస స్థావరాలను స్థాపించిన దేశాలలో ఫ్రాన్సు స్పెయిన్, హాలెండ్, ఇంగ్లాండుచ్ ముఖ్యమైనవి. ఉత్తర అమెరికాలోని అట్లాంటిక్ తీరం పొడవునా ఇంగ్లాండు 13 వలసస్థావరాలు స్థాపించ బడ్డాయి ఇవి 'నూతన ఇంగ్లీషు వలస స్థావరాలు అని పిలువ బడ్డాయి. ఉత్తర అమెరికా లోని వలస వరాల స్థాపనకు ముఖ్యంగా ఫ్రాన్సు, ఇంగ్లాండు దేశాలు పోటీపడ్డాయి. సంపూర్ణ స్వాతంత్ర్యం లభిస్తున్న తమ మాతృదేశంనుంచి అమెరికాలోని వలసలు బ్రిటిష్‌వారికి విరుద్ధంగా తిరుగుబాటు చేయునట్లు చేసింది.


కారణాలు : వలసలను గురించి మాతృదేశం ధోరణి వలసల స్వాతంత్ర్య ప్రేమ, సప్త వార్షికయుద్ధం పరిణామాలు, నావి నౌకాచట్టాలు, థామస్ పైన్, జాన్‌ఆడమ్స్ స్యామ్యుయల్ ఆడమ్స్, జాన్‌ఎడ్వర్డ్ కోక్, బెంజమిన్ ఫ్రాంక్‌లెన్ మొదలైన రచయితల ప్రభావం, క్విబెక్ చట్టం, టీన్‌శెండ్ పన్నులు, బాస్టన్ టీపార్టీ మొదలైన కారణాల వలన అమెరికాలో విప్లవానికి కారణమయ్యాయి.

మీరు తెలుసుకోండి : సప్తవార్షిక యుద్ధం (క్రీ.శ 1756-63) ఫ్రాన్స్, ఇంగ్లాండు మధ్య జరిగింది నావిగేషన్ ఆక్ట్ 1760లో అమలు చేయబడింది. ఇంగ్లాండు వలసలు సముద్ర వ్యాపారంలో ఏకస్వామ్యాన్ని అనుభవించాయి. 1764లో అమలు లోనికి వచ్చిన షుగర్ చట్టం (మొలా) అమెరికా మద్యం తయారు చేయువారికి వెగాలాసిస్ రవాణా చేయడానికి అనుకూలాన్ని కల్పించింది క్రీ.శ 1774లో క్విబెక్ చట్టం వలసల అసహనానికి కారణమయింది 1765లో స్టాంప్ చట్టం అమలు పరచడం వలన క్రీ.శ 1767లో టీ, కాగితం, గాజు మొదలైన వస్తువుల పైన పన్నులను విధంచడానికి సాధ్యమయింది.

బాస్టన్ టీపార్టీ (క్రీ.శ 1773) : వ్యతిరేకతవున్ననూ బ్రిటన్ తేయాకు పొడి పంపిన ఒక పడవను బాస్టన్ నౌకాశ్రయానికి పంపించింది. ఇది వలసస్థానికుల ఆగ్రహానికి కారణమయింది. 50 మందితో కూడిన ఒక గుంపుడ్ ఇండియన్ వేషాన్ని ధరించి తేయాకు నిండిన పడవలోనికి ప్రవేశించి, అందులోవున్న 340 తేయాకు పెట్టెలను సముద్రంలోనికి విసిరివేశారు.

స్వాతంత్ర్య ప్రకటన : పరిస్థితిని నియంత్రించడానికి క్రీ.శ 1774 లో అమెరికాలోని 13 ఇంగ్లీషు వలస స్థావరాల ప్రతినిధులు ఫిలిడెల్ఫియా నగరంలో సభ చేరారు. వార్లు తమ స్వాతంత్ర్యకోసం చేసే

ప్రతిఘటలను అణచివేయాడానికి తమ తమమాతృదేశం చేసే ప్రయత్నాలను శస్త్రాస్త్రాల ద్వారా ప్రతిఘటించాలని నిర్ణయించారు. బ్రిటిష్ రాజు ఈ పద్ధతిని విప్లవం అని ప్రకటించాడు వలసల ప్రతిఘటనను అణచి వేయడానికి సైన్యాన్నిపంపించారు. వలసలకు ఇప్పుడు అక్కడి సైన్యంలోనే బ్రిటిష్‌వారిని ఎదురించడం తప్ప వేరే మార్గమే లేకుండెను. ఈ విధంగా క్రీ.శ 1775 ఏప్రిల్ 19న **'లెక్సింగ్‌టన్'** అనుచోట ఒకసైన్యం బ్రిటిష్ వారిపై దాడి చేసినప్పుడు అమెరికా స్వాతంత్ర్య సంగ్రామం ప్రారంభమయింది, ఫిలిడెల్ఫియా సభ ఈ సమయంలో **జార్జ్‌వాషింగ్టన్‌ను** వలసల సైన్య ప్రధానాధికారిగా నియమించంది.


జార్జ్‌వాషింగ్టన్

జార్జ్‌వాషింగ్టన్ : జార్జ్‌వాషింగ్టన్ వర్జీనియాకు చెందిన ఒక తోటపనివాడు, ఇతను ఫ్రెంచివారిక విరుద్ధంగా నడిచిన సప్త వార్షిక యుద్ధంలో ప్రముఖ ప్రాత వహించి సైన్యాధికారిగాకీర్తి గడించాడు అతను శిక్షణలేని సైనికుడు అవ్యవస్థిత సైనికులలో ధైర్యం ఉత్సాహంనింపి ప్రోత్సహించాంచాడు. క్రీ.శ 1776 జులై 4 న ఫిలిడెల్ఫియలోని జాతీయసభలో ప్రఖ్యాత పదమూడు వలస స్థావరాలు మాతృదేశం నుండి రాజకీయ సంబంధాలన్నీ పోగొట్టుకొని స్వతంత్రమయ్యాయి అని ప్రతిపాదించింది. స్వాతంత్ర్య ప్రకటనను అంగీకరించారు.

యుద్ధం: ఇంగ్లాండు, వలనస్థావరాల మధ్య యుద్ధం ఐదు సంవత్సరాల కాలం జరిగింది. ప్రారంభంలో వలసలకు ఓటమి కలిగింది. జార్జ్‌వాషింగ్టన్ అనేక సమస్యలను ఎదురించవలసివచ్చింది అయితే **సారటోగయుద్ధంలో** బ్రిటిష్ సైన్యం ఓడిపోయింది ఫ్రెంచ్ సైన్యం సహాయంతో జార్జ్‌వాషింగ్టన్ యార్క్‌టౌన్ యుద్ధంలో బ్రిటిష్ సైన్యాన్ని సంపూర్ణంగా ఓడించాడు. బ్రిటిష్ సేనాని కార్న్‌వాలీస్ తన సైన్యంతో సహా శరణుపొందాడు క్రీ.శ 1783లో ప్యారిస్ ఒప్పందంలో పదమూడు వలస స్థావరాలను స్వతంత్రంఅని అంగీకరించంది. జులై 4 స్వాతంత్ర్య ప్రకటన చేసిన అమెరికన్లకు అది మహత్యమైన రోజు అయింది. ఇప్పటికి కూడ జులై 4ను అమెరికనులు స్వాతంత్ర్య దినంగా ఆచరిస్తారు.

క్రీ.శ 1787లో ఫిలిడెల్ఫియాలో స్వాతంత్ర్యం పొందిన అన్ని వలసల ప్రతినిధులు సభ చేరి జార్జ్‌వాషింగ్టన్‌ను అమెరికా సంయుక్త సంస్థాల అధ్యక్షునగా ఎన్నుకొన్నారు వారు ఒక రాజ్యాంగాన్ని రచించారు అదే ప్రపంచంలో ప్రథమ లిఖిత రాజ్యాంగం అయింది.

అమెరికా స్వాతంత్ర్య సంగ్రామ పరిణామాలు: ఇది ఫ్రెంచి విప్లవానికి ప్రేరణనిచ్చింది వలసవారి పక్షం వహించి పోరాడిన అనేక ఫ్రెంచ్ వారు ఫ్రెంచి విప్లవానికి నాయకు లయ్యారు అమెరికాలో అనేక స్పెయిన్, పోర్చుగల్ వలసస్థావరాలు తమ మాతృదేశానికి విరుద్ధంగా తిరుగుబాటు చేసి, స్వతంత్రంగావుండడానికి ప్రేరణపొందారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు అనుకొత్తదేశం ఆవిర్భవించింది.

ఫ్రెంచి విప్లవం

తమ ప్రభువుల నిరంకుశ ప్రభుత్వాన్ని రూపుమాపి, సమానత్వం ప్రజాప్రభుత్వ పునాదిపై కొత్త సామాజిక రాజకీయ వ్యవస్థను స్థాపించడమే ఫ్రెంచి విప్లవం ముఖ్య ఉద్దేశ్యంగా వుండేది. ఇది ప్రపంచంలోని ఇతర దేశాల రాజకీయ పోరాటాల పైనమా తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. ఫ్రాన్స్ విప్లవానికి ఈ కింది అంశాలు కారణమయ్యాయి.

సామాజిక కారణాలు : ఫ్రెంచ్ సమాజంలో అసమానత అన్ని రంగాలలోను తాండవిస్తుండేది అది దయనీయ అసమానతల భాధ ప్రజలహృదయాలలోని రోషం విప్లవానికి దారి తీసింది విప్లవానికి ముందు ఫ్రాన్స్ సమాజంలో మూడు వర్గాలుండేవి. మొదటి వర్గంలో మతప్రచారకులు రెండవ వర్గంలోశ్రీమంతులు మిగినవారు సామాన్య ప్రజలు మూడవ వర్గంలో మిగిలిపోయారు.

మీకు తెలిసుండనీ:
ఒక చరిత్రకారుని అభిప్రాయంలో ఫ్రాన్స్‌లో విప్లవం తోబాటుయూరోపియను చరిత్ర దేశం ఒక ఘటన ఒక వ్యక్తిలో లీనమయింది ఆదేశం ఫ్రాన్స్ ఘటననే ఫ్రెంచి విప్లవం ఆవ్యక్తే నెపోలియన్.

మొదటి రెండు వర్గాల వారు అన్ని విధాలుగా అనుకూలాలను పొందేవారు వారు అత్యంత తక్కువ సంఖ్యలో వుండేవారు. అన్ని రకాల పన్నుల నుంచి మినహాయింపును పొంది, ఐశ్వర్యవంతమైన జీవనాన్ని సాగించేవారు.

మూడవ వర్గానికి చెందిన వారు అన్ని సౌలభ్యాలకు వంచితులయిరి. బుద్ధి జీవులు, వ్యవసాయదారులు, కార్మికులు వృత్తిపరులు ఈ వర్గానికి చెందినవారు, వారి ఆదాయం చాలాతక్కువ పన్నులు విపరీతం వారి జీవనం దుఃఖ స్థితిలోవుండేంది. ఈ ప్రజలందిరికి సమాజంలో గౌరస్థానం లేకుండెను రాజకీయ. హక్కులు లేవువారు అవమానాలను భరించవలసివచ్చేది వారికి మతం విషయంలోకాని, రాజకీయ విషయంలోకానిలేదా ఏవిధమైన స్వాతంత్ర్యం లేకుండెను ఫ్రాన్స్‌లోని ప్రజలలో వారే అత్యంత అసమాధానం చెందిన ప్రజలు వారు పాత వ్యవస్థలకు తొలగించడానికి సమయం కోసం వేచివుండిరి.

ఆర్థిక కారణాలు : ఫ్రాన్స్ వ్యవసాయం ప్రధాన దేశంగావుండేంది వ్యవసాయ పద్ధతిలో అభివృద్ధి చెందిననూ వ్యవసాయం చాలా వేనుక బడివుండేది. భూమి ఉత్పత్తి చాలా తక్కువగావుండేది. రైతులు అనేక సమస్యలకులోనతుండిరి, కరువు సామాన్యంగావుండేది. అందువలన ఆహారంకోసం తిరుగు బాట్లు జరుగుతుండేవి, పరిశ్రమలు వృత్తి సంఘాల అధీనంలోవుండేవి. అంతరిక అడ్డంకుల వలననూ అధికారుల ఎక్కువగా మధ్యలో ప్రవేశించడంవలన వాటి అభివృద్ధి దెబ్బతీసింది. దీని ఫలితంగా ఉత్పత్తి చాలా తక్కువగా వుండేది.

రాజకీయ కారణాలు : ఫ్రాన్స్‌ను బూర్బన్ వంశస్థులు పరిపాలించేవారు. ఈ సంతతికి చెందిన 10 వ లూయి రాజు అయ్యాడు అతను రాజభవనంలో రాజవంశస్థుల జతతోను గొప్ప సుఖ భోగాలతో కూడిన విలాసనంతమైన జీవనాన్ని సాగించేవాడు. ప్రభుత్వ కార్య కలాపాలపై ఆసక్తి లేకుండెను. అతనికి మేరి అంటాయినెట్ అను రాణివుండేది. ఆమె ఆస్ట్రియన్ దేశపు రాజకుమారి. ఆమె తన సుఖ–భోగాలకు


పండుగలకు డబ్బును విపరీతంగా ఖర్చు చేసేది ప్రజల కష్టాలను ఆలోచించేవారు కాదు. అమె దేశ పరిపాలన వ్యవహారాలలో తలదూర్చేవారు. విదేశీయులు, తమ విషయంలో ప్రేమ లేదన్న కారణంతో ప్రజలు ఆమెను ద్వేషించేవారురాజుకు ఆమెను నియంత్రించడానికి సాధ్యంకాలేదు. క్రమంగా పరిస్థితి అతని చేయి దాటిపోయి విప్లవంగా పరిణమించింది.

ఫ్రెంచ్ చింతనకారుల ప్రభావం : ప్రసిద్ధ తత్వ వేత్తలు, విద్వాంసులు అయిన మాంటెస్క్యూ, రూసో, వాల్టైర్ తమ ప్రభావితమైన రచనల ద్వారా విప్లవ కారులకు ప్రేరణనిచ్చారు.


మాంటెస్క్యూ : మాంటెస్క్యూ తన "Spirit of Law's" అను పుస్తకంలో రాజుల దైవదత్తమైన అధికారం ("Divine Right of Kings") నిరాధారమైనదని విమర్శించి రాజ్యాంగ రాజ ప్రభుత్వాని మద్ధతునిచ్చాడు.

రూసో: రూసో తన రచన “సామాజిక ఒప్పందంలో" ("Social contract") మానవుడు స్వతంత్రంగా జన్మించాడు అయితే అన్ని చోట్ల సంకెళ్ళతో బంధింప పడ్డారు అని చెప్పారు.


వాల్టైర్ : వాల్టైర్ ఫ్రాన్సులో సంప్రదాయాలను, మూఢనమ్మకాలను ఖండించారు. అంతేకుండా రోమన్ క్యాథొలిక్ చర్చిని ఖండించారు.



మాంటెస్క్యూ



రూసో



వాల్టైర్

అమెరికా స్వాతంత్ర్య సంగ్రామ ప్రభావం: అమెరికా స్వాతంత్ర సంగ్రామం కూడ ఫ్రెంచ్‌వారిపై తీవ్రమైన ప్రభావాన్ని కలిగించింది. అమెరికాలోఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడిన అనేక ఫ్రెంచ్ సైనికులు మాతృదేశానికి వెను తిరిగారు. వారు విప్లవ కారులకు అవసరమైన బలం, ఉత్సాహాన్ని కల్పించి, విప్లవంలో మహత్తర పాత్రను వహించారు.

ఈ సంఘటనలన్నింటి వలన ఫ్రెంచ్ రాజు 175 సంవత్సరాలుగా పిలుస్తున్న 'స్టేట్స్ జనరల్' అను ఫ్రాన్స్ శాసన సభను పిలువవలసి వచ్చింది. తృతీయ వర్గపు సభ్యులు తామే తమదే జాతీయ సభ అని ప్రకటించు కొన్నారు మిగిలిన రెండు వర్గాల సభ్యులు తమలో చేరమని ఆహ్వానించారు.

క్రీ. శ 1789 జులై 14లో 'బ్యాస్టైల్' అను రాజ్య బందీఖానా మీద దాడి జరిపి, ఖైదీలను విడుదల చేసి నిరంకుశ ప్రభుత్వాన్ని అంత మొందించారు. క్రమేణ ఈ విప్లవం దేశలోని ఇతర భాగాలకు వ్యాపించింది. రాజు పేరుకు మాత్రమే రాజుగావుండిరి. జాతీయ సభ అన్ని చట్టాలను రచిస్తూ, ఆజ్ఞలను విడుదల చేసింది. క్రీ.శ 1789 ఆగస్టు 27లో మానవుని పౌర హక్కుల ప్రకటననూ అంగీకరించారు రాజరికాన్ని తోసిపుచ్చి, గణతంత్రరాజ్యాన్ని స్థాపించారు.

ఈ క్రియ హింసాత్మక రూపాన్ని దాల్చింది. తీవ్రమైన సంస్కరణలను కోరునటువంటి "జాకోభియన్‌లు" అను ఒక గుంపు అధికారానికి వచ్చింది. విప్లవం అపాయకారి స్థితిలో ఉన్నదని. పాలనచేసినట్లు కనిపించింది దీని నాయకులు రొబిస్పియర్. ప్రభుత్వ పరంగాను మరియు అనుమానవ్యక్తులను హత్యచేయడాని కోసమే తయారుచేసిన గిలోటిన్ యంత్రానికి పోరాటకారులను బలి చేశారు.

పరిణామాలు:

ఫ్రెంచి విప్లవం ప్రముఖమైన సంఘటనలకు నాంది అయింది. ఫ్యూడల్ పద్ధతి నాశనం అయింది పోపులు శ్రీమంతులు పొందిన విశేష అధికారం, సౌలభ్యాలు రద్దు అయినాయి. శ్రీమంతులు భూమిని పోగొట్టుకున్నారు. చర్చ్ రాజు ఆదీనంలోనికి వచ్చింది. దేశమంతటా ఒకే రీతిలో పరిపాలనా విధానం అమలు లోనికి వచ్చింది. ప్రజలకు స్వాతంత్ర్య సమానత్వ, సోదరభావం తత్వాలకు హామీ ఇవ్వడమైంది.

ఏకీకరణ పోరాటాలు

ఇటలీ ఏకీకరణ :

ప్రాచీన రోమన్ సామ్రాజ్య వైభవాన్ని చూసిన ఇటలీ దేశం ఒకే భాష మాట్లాడుచున్ననూ విభజింపబడ్డారు. రోమన్ క్యాథొలిక్ మతమే ఇటలీలో అందరి మతంగా వుండేది ఒకే జాతీయ



ప్రభుత్వం పొందడానికి అర్హతలు కలిగివుండిననూ ఇటువంటి ఏకీకరణ సాధ్యంకాలేదు.

19వ శతాబ్ధిలోని మొదటి భాగంలో ఇటలీ అనేక చిన్నచిన్న రాజ్యాలుగా విభజింపబడింది. వాటిలో లాంబార్డి వెనీషియా సిసిలీ నేపల్స్ (రెండు సిసిలీల రాజ్యం) పోపుల రాజ్యాలు' టస్కని పార్మ, మొడెనా ప్రముఖమైనవి, పీడ్మంట్ రాజ్యమైన సార్డీనియా పిడ్మంట్ జెనీవాలతో చేరి వుండేంది.

క్రీ.శ 1815 క్రీ.శ 1848 ల మధ్య ఇటలీ దేశం అనేక రాజ్యాలలో తిరుగుబాట్లు ప్రారంభమయ్యాయి. అన్నిరాజ్యాల తిరుగుబాట్ల ముఖ్య గురి దేశస్వాతంత్ర్యం, ఏకీకరణ జోసెఫ్ మ్యాజని, కౌంట్ కపూర్, గ్యారి బాల్డి ఇటలీ ఏకీకరణ శిల్పులుగా వుండిరి.



మ్యాజిని

మ్యాజిని, పేరు పొందిన విప్లవకారుడు, రచయిత. అతను తన గ్రంథమయిన ఇటలీ ఆస్ట్రియా ప్యాపసి లోగల రచనల ద్వారా ఇటలీదేశంలోని యువకులను ప్రేరేపించారు అతను దేశం ఏకీకరణ స్వాతంత్ర్యం మొదలైన విప్లవాత్మక అభిప్రాయాలతో మనస్సులో కలుగ చేసి అప్పటి రాజకీయ వ్యవస్థకు విరుద్ధంగా తిరుగుబాటు చేయునట్లు ప్రేరేపించారు. యువ ఇటలీ (Young Italy) అను ఒక పక్షాన్ని ఏర్పరచి జాతీయ స్వాతంత్ర్యం ఇటలీ ఏకీకరణ లక్ష్యాలను కలిగి వుండేవాడు.



గ్యారి బాల్డి

గ్యారి బాల్డి ఒక యెూధుడు పోరాటదారుడు. ఇతను "యువ" ఇటలీ పక్షాన్ని చేరి అనేక సార్లు దాని తిరుగుబాటు నాయకత్వాన్ని వహించాడు. తరువాత **"ఎర్రచొక్కాలు"** అను సైన్యాన్ని ఏర్పాటు చేసి సార్డీనియా తోచేరి ఆస్ట్రియాతో పోరాడాడు. 1860లో రెండు సిసిలీల రాజ్యాలపై తన ఎర్ర చొక్కాల సైన్యంతో దాడిచేసి, దానిని ఆక్రమించి ఇటలీ ఏకీకరణానికి ప్రజాప్రభుత్వ మార్పులకు ప్రయత్నించాడు.

ఇటలీదేశం ఏకీకరణంలో సార్డీనియా ప్రధాన మంత్రి కౌంట్ కపూర్ ప్రధాన వ్యక్తి. పత్రికోద్యకారుడుగావుండి, ఇటలీదేశ సాహిత్య పునరుజ్జీవనం కోసం "రిసార్జిమెంటో" అను పత్రికను ప్రారంభించారు. తన ప్రతిభా రచనల ద్వారా ప్రజల మనస్సుపైననూ రాజుల మనస్సుపైననూ, విపరీత ప్రభావాన్ని కలిగించారు.

ఇటలీ నుంచి ఆస్ట్రియాను తరిమివేసి సార్డీనియాను ఇటలీ యొక్క అతపెద్ద అత్యంత బలశాలియైన రాజ్యంగా చేయడానికి నిర్ణయించారు. సార్డీనియా ప్రధానిగా అధికారాన్ని స్వీకరించిన వెంకటనే తన గురిని సాధించడం పనిని ఆరంభించారు. రాజ్యంలో అనేక మార్పులను అమలులోనికి తెచ్చి, ఇటలీని అత్యంత అభివద్ధి చెందిన దేశంగా చేశాడు.

కౌంట్ కపూర్ ఫ్రాన్స్‌తో రహస్య ఒప్పందాన్ని చేసుకున్నాడు. ఆస్ట్రియాను యుద్ధానికి ప్రేరేపించి ఫ్రానుతో ఆస్ట్రియాను ఓడించి.లంబార్డి నుండి బయటకు రావడమేకాకుండా సార్డీనియా, లంబార్డిలను

తన రాజ్యంలో కలుపుకొన్నాడు టస్కని మొడెన, పార్మ, ఉత్తర పోపుల రాజ్యాలలో విప్లవాలు ఏర్పడి అవి సార్డీనియాలో ఐక్యమయ్యాయి.

కౌంట్ కెవూర్ రహస్యంగా సిసిలీ మీద దండెత్తి వెళ్ళునట్లు గ్యారిబాల్డి ప్రోత్సాహమిచ్చాడు. క్రీ.శ 1861లో విక్టర్ ఎమ్యానుయల్ ను ఇటలీ రాజుగా ప్రకటించారు. ఇటలీకి ఆస్ట్రియానుంచి వెనిషియా లభించింది. అప్పుడు రోమ్ మాత్రం ఇటలీ దేశం నుండి బయట మిగిలింది. 1870లో ఫ్రాన్స్ ప్రష్యాల మధ్య యుద్ధం ప్రారంభమయినప్పుడు ఫ్రాన్స్ తన సైన్యాన్ని రోమ్‌నుంచి వెనుకకు పిలిపించుకొనవలనసి వచ్చింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని విక్టర్ ఎమ్యానుయలో రోమ్‌పై దాడిచేసి, దానిని ఆక్రమించుకొన్నారు. రోమ్ ఇటలీ రాజధాని అయింది. ఇటలీ ఏకీకరణ పూర్తిఅయింది.



కౌంట్ కెవూర్

జర్మనీ ఏకీకరణ

19వ శతాబ్దం మొదటి భాగంలో జర్మనీ అనేక స్వతంత్రరాజ్యాలుగా విభజింప బడ్డాది. అది వాటిలో చాలా పెద్దది అత్యంత బలశాలి అయిన దేశాలు కలవు. యుటంబర్గ్, బవేరియా, బేడన్, హేస్ ముఖ్యదేశాలు మిగిలినవి చిన్నదేశాలు అనేక సమయాలలో పరస్పరం పోట్లాడు కొనుచుండేవి. ఈ దేశాలు రాజకీయంగా, బలహీనంగా ఆర్థికంగా వెనుకబడ్డాయి. ప్రస్తుత పరిస్థతుల వలన ప్రజల అసమాధానం వుండడం వలన ప్రజలు మార్పులకోసం వేచివుండిరి.

ఫ్రెంచి విప్లవం జర్మన్ ప్రజల జాతీయతను ప్రశ్నించింది దీని వలన రాజ్యా (దేశ)లలోని ప్రజలు దేశ ఐక్యతకు, సామాజిక, ఆర్థిక, మార్పులకు ఆగ్రహించారు ఆస్ట్రియా దేశం నాయకత్వంలో ఒక జర్మన్ దేశాల సంఘం ఏర్పడింది. అయితే దేశాలలోవుండే పరిపాలనాధికారులు తమ స్వాతంత్ర్యాన్ని అస్తిత్వంలోగల రాజకీయ, సామాజిక వ్యవస్తను నిలుపుకోవడానికి ప్రయత్నించేవారు.

జర్మని దేశ ప్రేమికులు, జాతీయ మనోభావం కలవారు, ప్రజాప్రభుత్వ సంస్థల కోసం, జర్మన్ ఏకీకరణ కోసం విప్లవాన్ని ప్రారంభించారు. అయితే ఈ తిరుగుబాటును అణచివేశారు. విప్లవకారులు దేశాన్ని వదిలి వెళ్ళారు ప్రష్యా ఈ కార్యకలాపాలలో మహత్తరమైన పాత్రను వహించి, ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది.

బిస్మార్క్ : జర్మనీ ఏకీకరణ ప్రధాన శిల్పి ఆట్టోవాన్ బిస్మార్క్. అతడు ప్రష్యాదేశ రాజు ఒకటవ విలియం ముఖ్యమంత్రి అయ్యాడు. అతడు ప్రభుత్వ ఉద్యోగియై. జర్మనీ శాసనసభ "డయట్" సభ్యుడై విదేశాలలో రాయభారియై వృత్తి ప్రారంభించి ప్రసిద్ధికి వచ్చాడు. ఇతడు ఆస్ట్రియా నాయకత్వంలోని



బిస్మార్క్

జర్మన్ రాజ్యాల సంఘ కార్యవైకరుల గురించి సూక్ష్మ పరిచయం కలిగి, దాని దౌర్బల్యాలు ఏవో తెలుసుకున్నాడు. ఆస్ట్రియా, ఫ్రాన్, రష్యా దేశాలలో రాయభారిగా పని చేసి వాటి బల బలాలను తెలుసుకున్నాడు జర్మన్ ఏకీకరణాన్ని సాధించడానికి ప్రష్యా ఒక్కటే సమర్థవంతమైనది భావించి, ప్రష్యా రాజ్య నాయకత్వంలోనే జరగాలని అపేక్షించాడు. ఈ ఉద్దేశాల సాధనకు అతని లక్ష్యాలు రెండు విధాలుగావుండేవి. ఒకటి ఆస్ట్రియాను జర్మన్ రాజ్యాల సంఘం నుంచి తరిమివేయడం. జర్మన్‌లో లీనమై తన వ్యక్తిత్వాన్ని పోగొట్టు కొనడంకన్నా జర్మనీనే ప్రష్యాపరంగా చేయడం అంటే ప్రష్యాసంస్కృతి సంప్రాదయం, పరిపాలన, యంత్రం, సైనిక బలాన్ని జర్మనీ దేశానికంతటికీ విస్తరింపచేయడం.

బిస్మార్క్ జర్మనీ సమస్యను పరిష్కరించడానికి "రక్తం మరియు శక్తి" తత్వాల నుంచి మాత్రమే సాధ్యమని భావించారు. రక్తం, శక్తి తత్వం అంటే యుద్ధనీతి. దీనివలన అతను ఒక బలమైన సైన్యాన్ని ఏర్పరచారు అతని తర్వాత లక్ష్య. ఆస్ట్రియాను జర్మనీ రాజ్య సంఘంనుంచి తరిమి వేయడం.

డెన్మార్క్ పరిపాలనకు చెందిన రెండు చిన్న రాజ్యాలయిన స్లేష్‌విగ్ హాల్ స్టేన్‌ను బిస్మార్క్ చేర్చుకోవాలిని అనుకున్నాడు. దీనికి కారణం ఈ రాజ్యాలలో అనేక మంది జర్మనీయులు. ఆస్ట్రియాతో చేరి, డెన్మార్క్ పైయుద్ధం చేసి, వాటిని వశపరచుకొన్నాడు.

తరువాత ఆస్ట్రియాతో యుద్ధం చేయవలసి వస్తే సహాయంకోసం ఇటలీతో ఒప్పందాన్ని చేసుకొన్నాడు. శిక్షణ పొందిన జర్మనీ సైన్యాలు ఆస్ట్రియాను ఓడించి, క్రీ.శ 1866 లో "**ఉత్తర జర్మన్ రాజ్యాల సంఘం**" స్థాపించారు ప్రష్యారాజును వంశపారంపరంగా ఈ రాజ్య సంఘం ముఖ్యస్థునిగా చేసారు.

ఆస్ట్రియాను జర్మనీ దేశంనుంచి తరిమిచేసిన తరువాత కూడ జర్మనీ ఏకీకరణ పూర్తి కాలేదు. ఫ్రాన్స్‌కు అనుకూలంగా ఉన్న దక్షిణంలోని పదహారు జర్మన్ రాజ్యాలు రాజ్య సంఘంనుంచి దూరంగా వుండినాయి. జర్మనీని బలహీన పరచడమే ఫ్రాన్స్ చక్రవర్తి మూడవ నెపోలియన్ ఆకాంక్షగావుండేంది. జర్మనీ ఏకీకరణ పూర్తికావాలంటే ఫ్రాన్స్‌తో యుద్ధం అనివార్యమని తెలుసుకున్నారు. బిస్మార్క్ యుద్ధం తయారీనీ చేసు కొనసాగాడు. నెపోలియన్ ప్రష్యాపై యుద్ధం ప్రకటించినపుడు దక్షిణ జర్మనీ రాజ్యాలు అతనిని ఓడించాయి. దీని వలన బిస్మార్క్ మిగిలిన రాజ్యాలను జర్మనీ కూటమిలో చేరునట్లు చేశాడు. జర్మనీ ఏకీకరణ పూర్తి అయింది. ప్రష్యాదేశపు మొదటి విలియం జర్మన్ చక్రవర్తి అను బిరుదును ధరించాడు. అల్సేస్, లోరేన్ ప్రాంతాలు ఫ్రాన్స్ నుంచి ప్రష్యాకు లభించాయి.

అభ్యాసాలు

I. ఈ కింది వాక్యాలను సరియైన పదాలతో పూర్తిచేయండి.

1. ఇంగ్లాండు అట్లాంటిక్ తీరంలో స్థాపించిన పదమూడు వలస స్థావరాలను ____________ అని పిలిచారు.
2. 1774 లో పదమూడు వలస రాజ్యాల ప్రతినిధుల సభ ____________ లో చేరింది.
3. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన ____________ సంవత్సరంలో ప్రకటించారు.
4. 'స్పిరిట్ ఆఫ్ లాస్‌ను రచించనది ____________
5. యువ ఇటలీ అను పక్షాన్ని ఇటలీలో ఏర్పరచినవారు ____________
6. రక్తం శక్తి తత్వాన్ని ప్రతిపాధించినవారు ____________

II. కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

1. అమెరికా స్వాతంత్ర్య సంగ్రామానికి కారణాలను పేర్కొనండి.
2. అమెరికా స్వాతంత్ర్య సంగ్రామ మహత్వాన్ని తెల్పండి.
3. ఫ్రాన్స్ విప్లవానికి ఆర్థిక అంశాలు ఏవిధంగా కారణమయ్యాయి.
4. ఇటలీ ఏకీకరణంలో గ్యారిబాల్డి పాత్ర ఏమి?
5. జర్మనీ ఏకీకరణ శిల్పి ఎవరు? అతని గురించి రాయండి.

III. కార్యకాలాపాలు :

1. ఫ్రాన్స్‌లో గొప్పవిప్లవ సమయంలో విద్వాంసులను గురించి వివరంగా మీ ఉపాధ్యాయిరాలుతో చర్చించండి.
2. ఇటలీ ఏకీకరణకు కారణమైన అంశాలను ఉపాధ్యాయుల సహాయంతో గుంపుతో చర్చించండి.

IV. ప్రణాళికలు :

1. ఫ్రెంచి విప్లవం సందర్భంలో ఉన్న విద్వాంసులను గురించి, చిత్రపటాలతో బాటు ఒక ప్రణాళికను తయారు చేయండి.
2. ఇటలీ ఏకీకరణంలో పాత్ర వహించిన విప్లవకారులను గురించి ఒక ప్రణాళిఖను తయారు చేయండి.

*****

రాజనీతిశాస్త్రం

అధ్యాయం-1

మన రాజ్యాంగం

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- రాజ్యాంగ నిర్మాణం
- రాజ్యాంగ రచనా సమితి.
- రాజ్యాంగ పీఠిక (ప్రవేశిక).
- రాజ్యాంగ లక్షణాలు.
- ప్రాథమిక హక్కులు, విధులు, ఆదేశ సూత్రాలు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. ఆ సమయంలో పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన నిరాశ్రయులకు పునర్వసతి కల్పించడం సంస్థానాల విలీనీజుక్షరణం, చట్టాన్ని సువ్యవస్థీకరించడం మొదలగు సవాళ్ళుండేవి. సంస్థానాల విలీనీకరణాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ విజయవంతంగా సాధించారు. దేశ వ్యవస్థిత పరిపాలనా నిర్వహణకు చట్టాల అవసరం, రాజ్యాంగ నిర్మాణం లాంటి సవాళ్ళను కూడా సమర్థవంతంగా నిర్వాహించడమైంది. ఇలాంటి రాజ్యాంగ రచన, వాటి లక్షణాలు, వాటిలో ప్రస్తావించిన ప్రాథమిక హక్కులు, విధుల గురించి తెలుసుకుందాం.


మీరు తెలుసుకోండి:

క్యాబినెట్ నియోగం: లార్డ్ పెథిక్ లారెన్స్– భారత దేశ వ్యవహారాల కార్యదర్శి, సర్. స్టాఫోర్డ్ క్రిప్స్ – వాణిజ్య మండలి అధ్యక్షులు, ఎ. వి అలెగ్జాండర్ నౌకాదళం అధ్యక్షులు.

భారత రాజ్యాంగ నిర్మాణ సభ దేశం మొత్తాన్ని ఒక చౌకట్టులో ఎలా నియంత్రించాలో తెలుసుకొను వ్యవస్థను రాజ్యంగం అంటారు. ఇలాంటి ఒక సభ రచన (నిర్మాణం) కు సంబంధించి మోతీలాల్ నెహ్రూ సమితి శిఫారస్సు, జాతీయ కాంగ్రెస్ కరాచి సమావేశాల నిర్ణయాలు నొక్కి చెప్పాయి.



డా. బి. ఆర్. అంబేద్కర్



డా. రాజేంద్ర ప్రసాద్

నూతన రాజ్యాంగ మొదటి నిర్మాణ సభ 1946, డిశంబర్ 9 న జరిగింది 1946 డిశంబర్ 11 న డా. రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సభలో జవహర్ లాల్ నెహ్రు, సర్దార్ వల్లబాయ్ పటేల్, డా. బి. ఆర్ అంబేడ్కర్, మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్, సి. రాజగోపాలాచారి, కె.ఎం. మున్షి, టి.టి. కృష్ణమాచారి, శ్రీమతి సరోజిని నాయడు, శ్రీమతి సుచేత కృపలాని, కర్నాటకకు చెందిన ఎస్. నిజలింగప్ప, కె.సి. రెడ్డి, కెంగల్ హనుమంతయ్య, టేకూరు సుబ్రహ్మణ్యం మొదలైన వారు పాల్గొన్నారు.

ముసాయిదా కమిటి: రాజ్యాంగ నిర్మాణ సభ దేశానికి సంబంధించిన విషయాలను వివరంగా పరిశీలించుటకు అనేక సమితులను రచించింది. వీటిలో డా. బి. ఆర్ అంబేద్కర్ అతిముఖ్యమైన సమితికి అధ్యక్షతను వహించారు. అదే ముసాయిదా సమితిలో గోపాలస్వామి అయ్యంగార్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, కె. యం. మున్షి, వి.టి కృష్ణమాచారి మొదలైన ప్రముఖులు సభ్యులుగా ఉండిరి.

రాజ్యాంగ నిర్మాణం : రాజ్యాంగ రచనా సభ ఈ సమయంలో 145 రోజులు సభలను జరిపారు ఈ సమితులు నిరంతరంగా కార్య నిర్వహణకు అవసరమైన విషయాలను గురించి, చర్చ జరిపి ముసాయిదా రాజ్యాంగాన్ని రచించారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించిన 1909, 1919 మరియు 1935వ చట్టం, బ్రిటీష్ పార్లమెంట్ వ్యవస్థ అమెరికా బిల్లు ఆఫ్ రైట్స్, ఐర్లండ్ సామాజిక ఆదేశ సూత్రాలు వంటివాటిని చేర్చడానికి నిర్ణయించడమైంది. చివరిగా నవంబరు 26, 1949లో భారత రాజ్యాంగం అంగీకారం పొంది, జనవరి 26. 1950లో అమలులోనికి వచ్చింది ఈ దిన్నానే మనం గణత్రంత దినోత్సవంగా ఆచరిస్తున్నాం.

రాజ్యాంగ పీఠిక (ప్రవేశిక): భారత రాజ్యాంగం తనదైన పీఠికను కలిగివుంది. ప్రపంచలోని చాలా రాజ్యాంగంలోని ఉత్తమ అంశాలను ఎన్నుకొని రచించడమైనది. ఈ పీఠిక రాజ్యాంగ మూల లక్ష్యాలు, యోగ్యత, సిద్ధాంతాలు కలిగి ఉంది. రాజ్యాంగం రూపు, రేఖలు, విలువలు సిద్ధాంతం, ఉద్దేశాల సారాంశమే 'రాజ్యాంగ పీఠిక' అవుతుంది. ఇది ప్రజల ధ్యేయాలను నిర్ణయించి ప్రకటించిన ఆదర్శాల తత్వం అవుతుంది.

ఈ పీఠిక డిసెంబరు 13.1946లో నెహ్రు ప్రకటించిన 'ధ్యేయాల నిర్ణయాన్ని (**Objective Resolutioin**) రాజ్యాంగ రచనా సభ జనవరి 22. 1947లో అంగీకరించింది. అప్పటికి ఇంకా దేశం విభజింపబడలేదు. 1947 ఆగష్టులో విభజన, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ఉద్దేశ్యాల నిర్ణయాల్లో కొన్ని సామాజిక, ఆర్థిక్, రాజకీయ న్యాయం కల్పించునట్లు తెలియ జేశారు.

మన రాజ్యాంగ పూర్వ పీఠిక చాలా అర్థగర్భితంగా ఉండి, దేశ రాజకీయ పద్ధతి చిత్రాన్నీ చిత్రీకరిస్తుంది. రాజ్యాంగ చేతిద్వపం అయింది. దీనిని కొందరు రాజ్యాంగ ఆభరణం (**Jewel**) అని భావిస్తే, కె.ఎం. మున్షి రాజకీయ జాతికం అని పిలిచారు.



మన

భారత రాజ్యాంగ పీఠిక

భారత దేశ ప్రజలమైన మేము, భారత దేశాన్ని సర్వసత్తాక

(సామ్యవాద లౌకిక, సర్వమత సమానత్వ పదాలను
1976 నాటి **42**వ సవరణను చేర్చడమైనది.)

ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలతో స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చటకు, వారందరిలో వ్యక్తి గౌరవాన్ని జాతీయ సమైక్యతను, సమగ్రతను సంరక్షిస్తు. భ్రాతృత్వాన్ని పెంపొందిడానికి ఈ **1949** సంవత్సరం నవంబరు **26** వ తీదనమున రాజ్యాంగ పరిషత్తులో ఎంపిక చేసుకొని శాసనముగా రూపొందించుకున్న. ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకుంటున్నాం.



భారతీయులమైన మనం: భారత రాజ్యాంగం భారతీయుల చేతనే రచింపబడింది. అందువలన వారు చాలా కష్టపడి భారతీయుల ఆశయాలను ప్రతిబింబించేటట్లు శాసనాలను రచించారు.

సార్వభౌమాధికార (పరమాధికార సంపన్న) దేశం : భారతదేశం సర్వసత్తాధికారం కలిగిఉంది. ఏదేశ అధికారానికి లోబడిలేదు ఏ ఒక్క కూటమిలోను భాగస్వామికాదు. అది ఏ ఒత్తిడికి లొంగక స్వతంత్రమైన విదేశీవిధానాన్ని విధానం అలీన విధానం, ప్రణాళికా పద్ధతులను అనుసరించి ఆంతరిక మరియు బాహ్య పమమాధి కారం పొందింది.

సామ్యవాదం : మన రాజ్యాంగం ముఖ్య లక్షణం సామాజిక సమానత్వ దేశంగా చేయడం అయంది. సామ్యవాద దేశ నిర్మాణ పునాదిమైన రాజ్య నిర్దేశక సూత్రాలను రాజ్యాంగ 42 వ సవరణ ద్వారా అలవరచారు.

లౌకిక రాజ్యం: 'మనం' అనుపదాన్ని 1976లో జరిపిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగలో చేర్చడమైంది ఏ మతానికి దేశమతంగా ప్రత్యేక స్థానం కల్పించబడిలేదు. దేశ పౌరులు వారి ఇష్టానికి అనుగుణంగా ఏ మతాన్నైనా అనుసరింపవచ్చు. అందువలననే మన దేశంలో మత సామరస్యాన్ని చూడగలుగుతున్నాం.

ప్రజాస్వామ్య రాజ్యం: ప్రజాప్రభుత్వం ప్రజలందరి సంక్షేమాన్ని సంతోషాన్ని కల్పించడమే ప్రజాస్వామ్యంలోని ప్రభుత్వ లక్ష్యం, సమస్యలను ఒకసారి సార్వజనిక వయోజన ఓటుహక్కు ద్వారా ఎన్నికలు నిర్వహించబడతాయి. ఎందుకంటే రాష్ట్రపతి కార్య నిర్వహణాధికారి, ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నుకోబడతారు అందువలన భారతదేశం గణతంత్ర రాజ్యం అయ్యింది.

భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాలు:

లిఖిత అతిపెద్ద రాజ్యాంగం : మన రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. ప్రభుత్వ రంగాలైన కార్యవ్యాప్తి లిఖిత ఆధారమయ్యాయి శాసనాధికారాలు. కార్య నిర్వహణాధికారాలు, న్యాయాంగాల నిర్మాణం, అధికారాలు ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు ఆదేశ సూత్రాలు, లిఖిత రూపంలో ఉన్నాయి. మన రాజ్యాంగంలో 22 భాగాలు, 8 ప్రకరణలు 395 విధులు కిలగి ఉంది. అనంతరం చాలా సవరణల వల్ల ప్రస్తుతం 24 భాగాలు, 12 ప్రకరణలు, 450 విధులతో కూడిన బృహత్ రాజ్యాంగమైంది.

సరళ, కఠిణ రాజ్యాంగం: ఏ ప్రదేశ రాజ్యాంగాన్ని సులభంగా సవరణ చేయవచ్చో, దానిని దృఢ లేదా సరళ రాజ్యాంగం అని పిలుస్తారు. ఏ రాజ్యాంగ సవరణ విశేష విధానానికితో బడి ఉంటుందో దానిని అదృఢ లేదా కఠిణ రాజ్యాంగం అని పిలుస్తారు. భారత రాజ్యాంగం చాలా సులభం కాకుండా చాలా కఠినం కూడా కాకుండా సరళ మరియు కఠినాలతో కూడిఉంది.

పార్లమెంటరీ వ్యవస్థ: భారత రాజ్యాంగం పార్లమెంటరీ విధానాన్ని నెలకొల్పింది. సర్వసత్తాక అధికారం ప్రజల చే ఎన్నుకోబడిన పార్లమెంటుకు. సర్వ సత్తాధికారం కలిగి ఉంది. కేంద్ర రాష్ట్రాలలో కార్య నిర్వహణశాఖ, శాసనశాఖ అధికారానికి లోబడి ఉంటుంది. శాసనశాఖ అధికారంలో ఉన్నత కాలం నిర్వహణ శాఖ అధికారంలో ఉంటుంది. శాసన శాఖ విశ్వాసాన్ని కోల్పోయిన మరుక్షణమే కార్య నిర్వహణ శాఖ రాజీనామా చేయవలసి ఉంటుంది.

గణతంత్ర్య రాజ్యం: రాజ్యాంగం భరతదేశాన్ని గణతంత్ర్య రాజ్యంగా పేర్కొంది. ఈ వ్యవస్థలో వంశపారపంర్యంగా అధికారంలోని రావడానికి వీలులేదు. అయితే ఈ పద్ధతి ఇంగ్లాండ్‌లో అమలులో ఉంది. అందువలన అది ప్రజాస్వామ్య దేశమైన గణతంత్ర రాజ్యం కాదు. కారణం దేశాన్ని పరిపాలించే బాధ్యత వంశ పారంపర్యంగా రావడమే భారతదేశంలో దేశాధినేత రాజ్యాంగానికి అధిపతి అయితే ఇతను ఎన్నుకోబడతారు. అందు వలన ఇది గణ తంత్ర్య రాజ్యం.

సంయుక్త (సమాఖ్య) పద్ధతి : భారతదేశం, వివిధ భాషలు, కులాలు, ప్రజలు మరియు విశాల భూప్రదేశం కలిగి ఉండటం వల్ల రాజ్యాంగం సంయుక్త పద్ధతికి అవకాశం కల్పించింది. కేంద్ర– రాష్ట్రలలో అధికారం పంపకమైంది. (కేంద్రపట్టి 100 విషయాలు, రాష్ట్రపట్టీతో 61విషయాలు, సమవర్తి (భాగస్వామ్య) పట్టిలో 52 విషయాలతో కూడిన అధికారం విభజించబడింది) ఈ రెండు ప్రభుత్వాల మధ్య ఎర్పడు వివాదాలను పరిష్కరించనికి సుప్రీంకోర్టు అధికారం పొందింది.

ప్రాథమిక హక్కులు : భారత పౌరులకు నేరుగా రాజ్యాంగంలో కల్పించిన హక్కులను ప్రాథమిక హక్కులు అంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేక స్వతంత్ర సంస్థలు కాని చేసే చట్టాలు ఈ హక్కులను అణచివేసే విధంగా వుండ కూడదు. ప్రాథమిక హక్కులను అణచివేయడం, భంగంకల్గడం కాని జరిగితే భారతదేశంలో హైకోర్టులో గాని, సుప్రీంకోర్టుకాలోని విన్న వించుకోవచ్చును. ఈ హక్కులను రాజ్యాంగంలోని 3వ భాగంలో పేర్కొన్నారు. ప్రస్తుతం భారత పౌరులకు ఆరు ప్రాథమిక హక్కులు మాత్రమే ఉన్నాయి. స్వతంత్ర హక్కు. సమానత్వం ప్రహక్కు శోషణను నిరోధించే హంక్కు., మత స్వాతంత్ర్య విద్యా సాంస్కృతిక హక్కు రాజ్యాంగ పరిహారపు హక్కు. అందువలన సు ప్రీంకోర్టును "ప్రాథమిక హక్కుల రక్షక "అని పేర్కొన్నారు.

ప్రాథమిక విధులు: దేశానికి మనం ఏమి చేయాలి అనునదే మన విధులు. వీటిని మన రాజ్యాంగంలోని 4 ఏ భాగంలో 51 ఎ అధికరణంలో 11 ప్రాథమిక విధులను తెలిపారు. 20 లో 86వ రాజ్యాంగ సవరణ

చటం ద్వారా 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలకు తల్లి దండ్రులు నిర్భంధ విద్య అందించే అవకాశాన్ని కల్పించారు ఇది మన రాజ్యాంగంలో 11వ ప్రాథమిక విధిగా చేర్చడమైంది.

ఆదేశ సూత్రలు: మన రాజ్యాంగం 4వ భాగంలో ఆదేశ సూత్రాలను కల్పించడమైంది. వీటిని ఐరిష రాజ్యాంగంనుంచి తీసుకోబడింది. ఇవి సామాజిక ఆర్థిక ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడానికి పునాది అయ్యాలు ప్రభుత్వం వీటిని అమలు పరచకపోతే న్యాయాలయంలో ప్రశ్నించే హక్కులేదు. అయితే ఇది దేశ పరిపాలనకు మూల నియమాలు, శాసనాలను చేసిన తరువాత దీనిని అమలు పరచేటప్పుడు ప్రభుత్వం ఈ సూత్రాలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి.

స్వతంత్ర ఏకీకృత న్యాయవ్యవస్థ : మన రాజ్యాంగం స్వతంత్ర్యమైంది, ఏకీకృతమైంది న్యాయాలయాలు మావన హక్కులను రక్షించేందుకు ధైర్యంగా న్యాయ నిర్ణయాలను తెలిపే అధికారం కలదు శాసన శాఖకాని కార్యనిర్వహణ శాఖగాని న్యాయాలయం కార్యకలాపాలలో జోక్యం చేసుకొనే హక్కులేదు. సుప్రీంకోర్టు అత్యున్నతమైన న్యాయాలయం. అన్ని హై కోర్టులు సబార్టినేట్ కోర్టులు సుప్రీంకోర్టు పరిధిలో పనిచేస్తాయి.


ఏక పౌరసత్వం: మన రాజ్యాంగందేశ పౌరులకు ఏక పౌరసత్వాన్ని కల్పించింది. దేశ సమైక్యతను సమానమైన సమగ్రతను పరిరక్షించేందుకు కల్పించారు. ఈ దేశ పౌరులు ఏ ప్రాంతాల్లో జన్మించినవూ వెరే దేశంలోను నివసించవచ్చు. అందరికి ఒకే పౌరసత్వం వుండి దానికి సంబంధించిన శాసనాన్ని చేయడానికి పార్ల మెంటుకు ఇవ్వబడింది.

సార్వ జనీన వయోజన ఓటు హక్కు: మన రాజ్యాంగం పౌరులందరికి సార్వ జనీన ఓటు హక్కును అవకాశాన్ని కల్పించింది. 18 సంవత్సరాలు నిండే ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకొవచ్చు. ఇది ప్రజల సర్వాధికారాన్ని సూచిస్తుంది.

ద్విసభా పద్ధతి : భారతదేశ శాసనాంగాన్నీ పార్లమెంటు అని పిలుస్తారు. ఈ పార్లమెంటు ద్విసభా పద్ధతిని కల్గిఉంది. దిగువ సభ (లోకసభ) ఎగువ సభ (రాజ్యసభ) కల్గి ఉంటుంది.

పార్టీల పద్ధతి: రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్థంభాలు, భారతదేశంలో బహు పక్ష పార్టీపద్ధతి అమలులో కలవు, సార్వజనిక ఎన్ని కలలో మెజారిటి సాధించిన పక్షం అధికార పార్టీగాను మిగతా పార్టీలు ప్రతి పక్షంగాను అవుతుంది.

ప్రాథమిక హక్కులు మరియు విధులు: వ్యక్తి, వ్యక్తిత్వ వికాసనానికి అవసరమైన సామాజిక, రాజకీయ వాతావరణాన్నీ ప్రాథమిక హక్కులు అని పిలుస్తారు. సమాజంలో మానవుడు పౌర జీవనాన్ని నడపడానికి ప్రాథమిక హక్కులు అత్యవసరం. ఈ హక్కులు ప్రజాస్వామ్యం జయప్రదం కావడానికి అవసరం. మన రాజ్యాంగంలోని 3వ భాగంలో 7 ప్రాథమిక హక్కులను కల్పించారు రాజ్యాంగ 44వ సవరణ చట్టం ద్వారా ఆస్తి హక్కును రద్దు పరచారు. ప్రస్తుతం 6 ప్రాథమిక హక్కులు కలవు.



మీరు తెలుసుకోండి

1895లో జాతీయ కాంగ్రెసు ప్రజలకు హక్కులను కల్పించాలని తెలియజేసింది. 1895లో బాల గంగాధర తిలక్ తన 'స్వరాజ్య బిల్'లో ప్రజల హక్కులను గురించి తెలియజేశారు. 1925లో శ్రీమతి అనిబిసెంట్ 'కామన్ వెల్తే ఆఫ్ ఇండియా' బిల్‌లో వ్యక్తి స్వాతంత్ర్యం. ఆత్మసాక్షి స్వాతంత్ర్యం, వాక్ స్వాతంత్ర్యం, శాసనాల ముందే సమానం అని ప్రతిపాదించారు. 1945వ వరది 1946 క్యాబినెట్ మిషన్ ప్రాథమిక హక్కులను సమర్థించింది.

సమానత్వహక్కు: ప్రజాస్వామ్యం విజయపంతం కావాలంటే ఈ హక్కు ముఖ్యమైనది. శాసనాత్మకంగా, సామాజికంగా, ఆర్థికంగా సమానతను కల్పించింది. చట్టం ముందు అందరూ సమానులే చట్టం కన్న ఎవ్వరూ గొప్పవారు కాదు. ప్రతి ఒక్కరూ దేశ చట్టాలకు బద్దులుగా వుండాలి. పౌరుల మధ్య జాతి, ధర్మ, లింగ, పుట్టిన స్థలం సంబంధమైన వివక్షతను అనుసరించరాదు. సార్వజనిక ప్రదేశాలు, దేవాలయాలు మొదలైన స్థలాలో ఎవ్వరికి కాని ప్రవేశాన్ని నిషేధించరాదు ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతిఒక్కరికి సమాన అవకాశాలను కల్పించారు. అస్పృశ్యతను పాటించరాదు.

స్వాతంత్ర్య హక్కు: ప్రాథమిక హక్కులలో స్వాతంత్ర్యపు హక్కు మహత్వ స్థానాన్ని పొందింది. ఈ హక్కులో వాక్, భావప్రకటన, శాంతియుతంగా నిరాయుధులుగా సమావేశాలను ఏర్పరచడం, సంఘం సంస్థలను స్థాపించుట, భారతదేశంలో సంచరించడానికి, ఏదైన వృత్తిని చేపట్టడానికి స్వతంత్ర్యాన్ని

పౌరులకు ఇదే రక్షణాత్మక హక్కుకూడ సరియైన కారణం లేకుండా కల్పించారు. ఏ వ్యక్తిని బంధించడానికి వీలులేదు. అలాగే ప్రభుత్వం ఏ శాసనాన్ని కూడ ఈ హక్కును అణచి వేసే విధంగా వేయకూడదు.

శోషణకు వ్యతిరేక హక్కు : శోషణ ఒక సామాజిక సమస్యగా వుంది. ఈ సమస్యను నివారించడానికి శోషణను నిరోధించే హక్కును రాజ్యాంగంలో కల్పించారు. దేశంకాని లేదా ఏదైన వ్యక్తిగాని బలహీనులను, మహిళలను పిల్లలను పేదవారిని దోపిడీకి గురిచేయడానికి వీలులేదు, భిక్షాటన, దేవదాసి పద్ధతి సతీసహగమనం, అనైతిక పద్ధతులు, వెట్టి చాకిరి వంటి అమానుష చర్యలను నిషేధించారు. 14 సంవత్సరాల కంటే లోపు పిల్లల కర్మాగారాలలోను గనులవంటి ప్రమాదకరమైన ఆరోగ్యానికి హాని కలిగించే పనులలో నియమించకూడదు.

మీరు తెలుసుకోండి.

శోషణను తప్పించడానికి కేంద్రప్రభుత్వం అనేక శాసనాలను అమలులోనికి తెచ్చింది.

కనిష్ట కూలీ చట్టం– 1948

వరకట్న నిషేధ చట్టం – 1961

సతీసహగమన నిషేధ చట్టం –1987

కుటుంబ దౌర్జన్యాన్ని నిరోధించే చట్టం–20054

అనైతిక వ్యవహార చట్టం – 1956

వెట్టి చాకిరి నిర్మూలన చట్టం–1976

మానవ హక్కుల పరిరక్షణా చట్టం 1993

మత స్వాతంత్ర్య హక్కు: భారతదేశం లౌకిక దేశం. ఏ ఒక్క మతాన్ని కూడ జాతీయ మతంగా స్థానాన్ని కల్పించలేదు. వారు తమ ఆత్మ సాక్షికి అనుగుణంగా ఏ మతాన్నైన్నీ స్వీకరించు పాటించు, ప్రచారం చేయు స్వాతంత్ర్యాన్ని పొంది వున్నారు. ధార్మిక సంస్థల నిర్వహణకోసం ఏ విధమైన పన్ను విధించడంగాని, వసూలు చేయడంగాని చేయరాదు. ధార్మిక సంస్థలను రాజకీయ ఉద్దేశాల కోసం వినియోగించడానికి వీలులేదు.

విద్య, సాంస్కృతిక హక్కు: దేశంలో నివసించు పౌరులు తమదే అయిన భాష, లిపి, సంస్కృతిని పొందివున్నారు. వీటి రక్షణ ప్రభుత్వ భాద్యత అవుతుంది. ధార్మిక, అల్ప సంఖ్యాకుల పరీక్షించే ఉద్దేశ్యాలతో ఈ హక్కును రాజ్యాంగంలో పేర్కొన్నారు. అల్ప సంఖ్యాత సంస్థలు, ప్రభుత్వ ధన సహాయం పొందే విద్యా సంస్థలు విద్యార్థుల ప్రవేశాన్ని ఎవరు కాని నిరాకరించకూడదు.

మీరు తెలుసుకోండి

రాజ్యాంగాన్ని 86 వ సవరణ ద్వారా 21 'ఎ' విధినియమం ప్రకారం 2002లో శిక్షణ పన్ను ఒక హక్కుగా పరిగణించారు. దీని ప్రకారం 6 నుంచి 14సం. లు వయస్సుగల పిల్లలందరికి ప్రభుత్వమే ఉచిత మరియు నిర్బంధ విద్యను ఇవ్వాలి కర్ణాటక రాష్ట్రం రాష్ట్ర విద్యా హక్కు చట్టాన్ని (ఆర్. టి. ఇ 2009)ను అమలు పరచింది.

రాజ్యాంగ పరిహార హక్కు: మన రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులను కల్పించడానికి కాకుండా వీటిని రక్షించే భాధ్యతను 32 వ విధి ద్వారా అవకాశం కల్పించింది. ఈ హక్కులను రాష్ట్ర ప్రభుత్వంగాని, కేంద్ర ప్రభుత్వంగాని నిర్లక్షంచేస్తే రక్షణకోసం నేరుగా సుప్రీంకోర్టుకు, అప్పీలు చేసుకొనవచ్చు. అందువలన సుప్రీంకోర్టును ప్రాథమిక హక్కుల రక్షక అని పిలువబడింది ఈ న్యాయాలయం హక్కుల రక్షణకోసం ఈ కింద ఇచ్చిన రిట్ ధరఖాస్తులను స్వీకరించవచ్చును.

> **కార్యాచరణం**
>
> రాష్ట్రంలోగల మానవ హక్కుల కమిషన్ హక్కుల ఉల్లంఘనం అయినప్పుడు కమిషన్ తీసుకొన్న విధానాల గురించి వార్తా పత్రికలలోని వివరాలు తెలుసుకోండి.

a) **హెవియస్ కార్పస్ :** ఒక వ్యక్తి ఏ కారణం లేకుండా బంధింపబడితే అతను లేదా ఎవరైన అతని తరపున విడుదల కోసం ఒక రిట్ దరఖాస్తును వేయవచ్చును. బంధించిన వ్యక్తి 24 గంటల లోపల న్యాయాలయం ముందు హాజరు పరచవలెను (క్రిమినల్ అపరాధానికి ఈ రిట్ ధరఖాస్తు అన్వయించదు).

b) **మాండమస్ :** ఎవరైనా ఒక అధికారి తన అధికారాన్ని చలాయించడాన్ని నిరాకరిస్తే లేదా సార్వజనిన బాధ్యతలను నిర్వహించడానికి నిరాకరిస్తే లేదా ఏదైనా సబార్డినేట్ న్యాయాలయం లేక భాధ్యతలను నిర్వహించడానికి నిరాకరిస్తే హై కోర్టుసుప్రీంకోర్టు సంబంధించిన వారికి వారి కర్తవ్యాలను నిర్వహించడానికి ఆదేశం ఇవ్వడమే పరమాదేశం.

c) **ప్రొహిబిషన్:** ఇది కూడ సహా న్యాయానికి సంబంధించిన సబార్డినేట్ న్యాయాలయాలు తమ అధికార వ్యాప్తిని ప్రతిబంధకాజ్ఞ విచారణను చేయాలి లేదా తీర్పు ఇవ్వకూడదని సుప్రింకోర్టు ప్రకటించిన రాతపూర్వక నిషేధాజ్ఞ (ప్రోహిబీట్).

d) **సర్షియోదరి:** ఈ రిట్ ధరఖాస్తు ప్రకారం కింది న్యాయాలయాలు తమ అధికారాన్ని మరి తీర్పు ఇచ్చారని దానిని రద్దుపరచి, దానికి సంబంధిచిన పై న్యాయాలయానికి బదలాయించవచ్చునని సుప్రీం కోర్టు కింది న్యాయాలయానికి ఇచ్చు ఆజ్ఞా పత్రమే సర్షియారలి.

e) **కోవారంట్:** అర్హత లేని వ్యకికో శాసనానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందివుంటే అలాంటి వ్యక్తులకు విరుద్ధంగా న్యాయాలయంలో ప్రశ్నించడాన్ని కో–వారెంట్ అంటారు.

సామాజికంగా నష్టపోయిన హక్కుల రక్షణ కొరకు లేదా సార్వజనిక హితాసక్తి రక్షిచడానికి సార్వజనిక హితాసక్తి దావాలను (Public intrest litigatin) వేయబడుతాయి. శాసనపరమైన హక్కులు, జీవనాశ్వతాలను పొందు హక్కు, పరిసర మాలిన్యంతో జీవరక్షణ హక్కు, గౌరవాన్విత జీవించే హక్కు మొదలగు వాటికి సంబంధించి ఈ దావాలను వేయాల్సి ఉంటుంది. సంఘ సంస్థలు, వ్యక్తులు సాధారణంగా న్యాయాలయంలో దావా వేయాల్సి ఉంటుంది. ఇటీవల సమాచారం (మాధ్య మూల ద్వారా) ఆధారంగా న్యాయాలియయాతే స్వయం ప్రేరితంగా సార్వజనిక హితాసక్తి దావాలను (వ్యాజ్యాలను) నమోదు చేయడాన్ని గమనించవచ్చు.

ప్రాథమిక విధులు:

హక్కులు, విధులు ఒకే నాణ్యానికి రెండు ముఖాలు. ప్రాథమిక విధులు నిర్వహించని వారికి హక్కులు ప్రాముఖ్యతగాని విలువలుగాని వుండవు. 42వ రాజ్యాంగ సవరణ ప్రకార 4 'ఏ' భాగంలో 5 'ఏ' అనే అధికారంలో 10 ప్రాథమిక విధులను చేర్చడమైంది. 2002లో 86వ రాజ్యాంగ సవరణ ప్రకారం 11వ అంశాన్ని ప్రాథమిక విధులలో చేర్చడమైంది. వాటిని ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

1) మన రాజ్యాంగం, జాతీయ పతాకం, జాతీయ గీతాన్ని గౌరవించడం.
2) స్వతంత్ర్య పోరాటానికి స్పూర్తిదాయకమైన విషయాలను ఆదర్శాలను పాటించడం.
3) భారతదేశ సార్వ భౌమత్వాన్ని, సమగ్రతను కాపాడడం, రక్షించడం.
4) అవసరమైనప్పుడు దేశాన్ని రక్షించి, దేశసేవను చేయాలి.
5) భారతీయులలో సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంచి మహిళల గౌరవానికి భంగం కలిగించే పద్ధతులను విడనాడాలి.
6) మన సంఘ సంస్కృతిని, పారంపర్యాన్ని గౌరవించి రక్షించాలి.
7) అరణ్యాలు, సరోవరాలు, నదులు మరియు వన్య ప్రాణిలతో కూడిన ప్రకృతి పరిసరాన్ని రక్షించి అభివృద్ధి చెందించాలి. మరియు వన్యజీవులకు దయను చూపించాలి.
8) వైజ్ఞానిక మరియు మానవీయ గుణాల విచారణా మరియు భావనలలో మార్పులను పెంచుకోవాలి.
9) వ్యక్తిగత మరియు గుంపు కార్యాచరణాలలో ప్రాముఖ్యత ప్రదర్శించి, దేశ అభివృద్ధికి శ్రమించాలి.
10) స్వార్వజనిక ఆస్తిని రక్షించాలి మరియు హింసామార్గాన్ని విడనాడాలి.
11) తండ్రి మరియు పోషకులు 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వరకు తమ పిల్లలు విద్యకు అవకాశాన్ని కల్పించాలి.

చర్చించండి:
ప్రాథమిక హక్కులను అనుభవించడానికి ఇష్టపడుతారో వాటికంటే ఎక్కువగా ప్రాథమిక విధులను నిర్వహించవలసి ఉంటుంది.

ప్రాథమిక హక్కులను వున్న న్యాయాలయ రక్షణ ప్రాథమిక విధులకు లేవు విధులను ఉల్లంఘిస్తే సామాన్య చట్టం ప్రకారం శిక్షను విధిస్తారు.

ఆదేశ సూత్రాలు: సంక్షేమ రాష్ట్ర ఏర్పాటుకై ఆదేశ (నిర్దేశక) సూత్రాలను రాజ్యాంగంలో కల్పించారు. ఈ సూత్రాలు రాష్ట్రం నిర్వర్తించవలసిన కార్యక్రమాల మార్గదర్శనం మన రాజ్యాంగం రచయితలు ఐరిష్ రాజ్యాంగం వలన ప్రభావితులై (సామాజిక నిర్దేశన సూత్రాలు) ప్రభుత్వంలో వీటిని సూచించారు. ఆదేశ

(నిర్దేశక) సూత్రాలు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన మార్గదర్శక సూత్రాలు ఆదేశ సూత్రాలు ప్రజలందిరికీ సాంఘిక ఆర్థిక, రాజకీయ పరమైన న్యాయాన్ని అందించే ఉద్దేశాన్ని కలిగి వుంది అయితే ఇది నైతిక బాధ్యతలను సూచిస్తుంది కాని ప్రభుత్వాలు సక్రమంగా అమలు పరచకపోతే వాటిని అమలు పరచవలసినదిగా కోరుతూ న్యాయస్థానంలో కేసును వేసే అధికారం విర్వరికి లేదు. ఈ సూత్రాలు సామ్యవాద, ఉదారవాద గాంధీజీ ఆదర్శాలను ఆధరించి రూపొందాయి. ఏ పక్షంగాని, వ్యక్తిగాని అధికారానికి వస్తే ఈ సూత్రాలను దృష్టిలో వుంచుకొని పరిపాలన కొనసాగించాలి అందువలన వీటిని మార్గదర్మక సూత్రాలని పిలుస్తారు.

1) పౌరులందరికి తమ జీవనోపాధికి కావలసిన సౌకర్యాలను కల్పించడం.
2) జాతీయ సంపద మరియు ఉత్పాదనా సాధనాలు కొందరి ప్రజల ఆధీనంలో వుండడాన్ని నివారించడం.
3) స్త్రీ, పురుషులకు సమానమైన పనికి సమాన వేతనం ఇవ్వడం కార్మికుల యోగ క్షేమాన్ని పరిక్షించడం.
4) వృద్ధులు, రోగులు, బలహీనులు మరియు అసమర్థులకు ధన సహాయాన్ని అందించడం.
5. దేశం మొత్తానికి ఒకే విధంగా పౌరచట్టాలను అమలుపరచడం.
6) 6 సం. పిల్లలందరికి శిశు సంక్షేమ విద్యను సమకూర్చడానికి రాష్ట్రం ప్రయత్నించాలి.
7) చారిత్రాత్మక కట్టడాలు స్మారకాలను రక్షించడం.
8) న్యాయశాఖను, కార్య నిర్వాహక శాఖ నుంచి వేరుచేయడం.
9) అంతర్జాతీయ శాంతి, విదేశీయ నీతిని పాటించడం, భద్రతను కాపాడి అంతర్జాతీయ శాసనాన్ని గౌరవించడం.
10) గ్రామ పంచాయతీలను స్థాపించడం.
11) గ్రామీణ మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం.
12) మధ్యపాన నిషేధాన్ని అమలు పరచడం.
13) వ్యవసాయం మరియు పశుసంపదను వైజ్ఞానికంగా అభివృద్ధి పరచడం.
14) వైజ్ఞానిక వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడం.

ఆదేశ సూత్రాలు అత్యంత ముఖ్యమైనవి. అందరి సంక్షేమాన్ని సాధించడమే లక్ష్యంగా కలదు. ప్రాథమిక హక్కులు వ్యక్తికి సంబంధించినవి. అయితే ఆదేశ సూత్రాలు సామాజిక జీవనానికి సంబంధించినవి. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఈ సూత్రాలు అమలు పరచడానికి ప్రయత్నం చేస్తాయి. ఈ సూత్రాలు భారత సర్వాంగీణ అభివృద్ధకి దిక్సూచి అయ్యాయి.

అభ్యాసాలు

I. ఖాళీలను సరియైన పదాలతో పూర్తి చేయండి.

1. దేశాన్ని పరిపాలించే మూల శాసనమే __________
2. నూతన రాజ్యాంగ రచనసభ __________ లో జరిగింది.
3. రాజ్యాంగ ముసాయిదా చట్టం సమితికి అధ్యక్షతను వహించిన వారు __________
4. మన రాజ్యాంగం ప్రజలకు __________ పౌరసత్వానికి అవకాశం కల్పించింది.
5. ప్రజలకు సంపూర్ణ అధికారాన్ని ఇచ్చు రాజ్యాన్ని __________ అని పిలుస్తారు.
6. రాజ్యాంగ పరిహార హక్కును __________ అధికరణంలో కల్పించారు.
7. ఆదేశ సూత్రాలను __________ రాజ్యాంగ నుంచి గ్రహించారు.

II. క్రింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానాలు రాయండి.

1. కొత్త రాజ్యాంగ రచన సభ అధ్యక్షులు ఎవరు?
2. భారత రాజ్యాంగ పీఠికలో ఏ ఏ అంశాలు కలవు?
3. లౌకిక రాజ్యం అనగానేమి?
4. మన రాజ్యాంగం ముఖ్య లక్షణాలను వివరించండి?
5. ప్రాథమిక విధులను తెల్పండి?
6. ఆదేశ సూత్రాలను తెల్పండి?

III. కార్యకలాపాలు.

1. రాజ్యాంగ సభలో పాల్గొన్న ప్రముఖ వ్యక్తుల చిత్రాలను, విషయాలను సంగ్రహించండి.
2. నీవు అనుభవించుతున్న ప్రాథమిక హక్కులను పట్టీ చేయండి.
3. మీ ప్రాథమిక విధులను పట్టీ చేయండి.
4. దేశ మంతటా ఏకరూప శాసనాన్ని అమలు పరచడానికి వున్న ఆటంకాలను గురించి, చర్చించండి.

IV. ప్రణాళికా కార్యం:

తరగతి ఉపాధ్యాయుల సహాయంతో ప్రాథమిక హక్కులు, విధులను గురించి వ్యాసాన్ని రచించి, చర్చించండి.

*****

అధ్యాయం-2

కేంద్ర ప్రభుత్వం

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- కేంద్ర శాసన సభలో రాజ్యసభ, లోకసభ, నిర్మాణం సభ్యత్వం, అర్హత కార్యాలు.
- కేంద్ర కార్య నిర్వహణాంగం – రాష్ట్రపతి ఎన్నిక, అర్హతలు, అధికారాలు.
- ప్రధానమంత్రి – కార్యకలాపాలు
- ఏకరూప న్యాయాంగంలో సుప్రీంకోర్టు, హైకోర్టు బాధ్యతలు, కార్యకలాపాలు.

వెనుకటి అధ్యాయంలో ఇదివరకే భారత దేశం సర్వసత్తాక, స్వాతంత్ర్య, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య దేశమని తెలుసుకున్నాం. ఇంగ్లాండు, ఫ్రాన్సులు ఏకరూప ప్రభుత్వాన్ని కలిగివున్నాయి. భారతదేశం అమెరికాలో లాగా సంయుక్త ప్రభుత్వ వ్యవస్థను కలిగివుంది. అంటే కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలలో రాష్ట్రప్రభుత్వం కలదు భారతదేశం రాష్ట్రాలతో కూడివుండి. కేంద్ర. రాష్ట్రాల మధ్య రాజ్యాంగ పరంగా అధికార విభజన జరిగింది జాతీయ సమైక్యతను సంరక్షించు భాద్యత ఉన్నందువలన కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ బాధ్యతలను ఇచ్చారు, వీటిని శాసన నిర్మాణాంగం, కార్య నిర్వహణాంగం నాయాంగాల ద్వారా నిర్వహిస్తుంది.

కేంద్రశాసనాంగం:

భారతదేశం పార్లమెంటు మాదిరి ప్రభుత్వాన్ని కలిగి వున్ననూ కేంద్ర శాసనాంగాన్ని 'పార్లమెంటు' అని పిలువబడింది మన రాజ్యాంగం 79వ అధికరణం పార్లమెంటు రచనకు అవకాశాన్ని కల్పించింది. పార్లమెంటు ద్విసభాపద్ధతిని కలిగివుండి ఎగువ సభను రాజ్యసభని దిగువసభను లోకసభ ను అని పిలుస్తారు.

రాజ్యసభ:

రాజ్యసభ గరిష్ట సభ్యుల సంఖ్య 250 ఇందులో 238 మంది సభ్యులను రాష్ట్ర , కేంద్ర పరిపాలలలో వున్న ప్రదేశాల విధాన సభ్యులచే ఉన్నుకోబడితీ మిగిలిన 12 మంది సభ్యులను సాహిత్యం, కళ, విజ్ఞానం, సమాజ సేవలలో విశిష్ట సేవలను అందించిన వ్యక్తులను రాష్ట్రపతి నామినేట్ చేస్తారు. దీనిని 'ఎగువసభ' అని అంటారు.

అధికారావధి : రాజ్యసభ శాశ్వత సభ లోకసభలాగా రద్దు కాదు అయితే సభ్యుల అధికారావధి 6 సంవత్సరాలు రెండేళ్ళకొకసారి మూడింట ఒక వంతు సభ్యులు పదవీ పరమణ చేస్తారు. సభ్యులు తమ స్థానంలో కొనసాగడానికి ఇష్టం లేకపోతే స్పీకరుకు రాజీనామాను ఇవ్వవచ్చును.

సభ్యుల అర్హతలు:

1) భారతదేశ ప్రజలైవుండాలి

2) 30 సంవత్సరాల వయస్సు కలిగివుండాలి.

3) న్యాయాలయాలలో ఏ శిక్షను పొంది వుండకూడదు.

4) మతి స్థిమితంగా లేని వారిగా ఉండకూడదు.

5) పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగివుండాలి.

ఉపరాష్ట్రపతి రాజ్యసభకు అధ్యక్షతను వహిస్తారు. సభ్యులలో ఒక్కరికి డిప్యూటీ ఛైర్మెన్ స్థానానికి ఎన్నిక చేస్తారు సభ సమావేశాలు జరపాలంటే 10/3 వంతు సభ్యులు (కనీసం 25 సభ్యులు) సభకు హాజరుకావాలి సంవత్సరంలో రెండుసార్లు సమావేశాన్ని ఏర్పరచాలి. సభ్యుల కోరిక ప్రకారం విశేష సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు.

లోకసభ:

లోక సభ సభ్యులు ప్రజలచే నేరుగా ఎన్ను కోబడుటవలన దానిని ప్రజలసభ అని పిలుస్తారు ప్రస్తుతం సభ్యుల సంఖ్య 545. అందులో 543 సభ్యులను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడుతారు మిగిలిన ఇద్దరిని ఆంగ్లో ఇండియన్‌లను రాష్ట్రపతి సభ్యులుగా నామినేట్ చేస్తారు షెడ్యూల్డు కులాల వారికి 79 స్థాలాలు, షెడ్యూల్డ్ తెగల వారికి 41 స్థానాలు కేటాయించడమైనది.

అధికారావధి: లోకసభ అధికారావధి 5 సంవత్సరాలు ప్రధానమంత్రి ఆధ్వర్యంలోని కేంద్ర మంత్రి మండలి లిఖితపూర్వక సూచనతో రాష్ట్రపతి లోకసభను గడువు పూర్తికాకముందే రద్దు చేయవచ్చును. దేశ అత్యవసర పరిస్థితులలోక సభలో అధికారాదధిని ఒక సంవత్సరానికి మించకుండా పొడగించవచ్చును.

సభ్యుల అర్హతలు:

1) భారతదేశ ప్రజలై వుండాలి.

2) 25 సంవత్సరాల వయస్సు నిండి వుండాలి.

3) ఏ ప్రభుత్వోద్యోగాలలోను ఉండరాదు.

4) మతిస్థిమితం లేనివారిగా వుండకూడదు.

5) న్యాయాలయాలనుంచి ఏవిధమైన శిక్షను పొంది వుండకూడదు.

6) పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగి వుండాలి.

లోకసభ స్పీకరు: లోకసభ సభ్యులలో ఒకరికి స్పీకరుగా, మరియొకరిని డిప్యూటి స్పీకరుగా, ఎన్నుకొనే అవకాశం కలదు. స్పీకరుగా ఎన్నికైన తరువాత పార్లమెంట్ అన్ని పార్టీలకు అతీతంగా పని చేయవలసి ఉంటుంది. సభాకార్యకలాపాలకు అధ్యక్షతను వహించి శాంతి, క్రమ శిక్షణను కాపాడు తారు. సభలో చర్చలు ఎన్నికలు, నిర్ణయాలను స్పష్టంగా తెలియ జేసే అధికారం కూడ వీరికి వుంటుంది. పార్లమెంటలో ప్రతి సభ్యుడు (ప్రధానమంత్రి సహా) స్పీకరును గౌరవించడం సంప్రదాయం, ఏదైన బిల్లు ఓటింగ్ విషయంలో సమానమైన ఓట్లు పడితే (ప్రతిష్టంబన) ఏర్పడితే నిర్ణయాత్మక ఓటును (కాస్టింగ్ ఓటును) వేసే హక్కు ఇతనికి కలదు, స్పీకరు సభకు అనివార్య కారాణాలపాలన హాజరు కాలేకపోతే డిప్యూటీ స్పీకరు సభా కార్య కలాపాలను నిర్వహిస్తారు.

ప్రతిపక్ష నాయకుడి పాత్ర-విధులు:

- అధికార యంత్రాంగానికి తప్పులను తెలియజేయడం.
- ప్రభుత్వ నీతి నియమాలను చర్చించడం.
- ప్రభుత్వం, మంత్రిమండలి, అధికారులను హెచ్చరించడం.
- ప్రతిపక్ష నాయకునికి గౌరవ పదమైన స్థానం కలదు.

కార్యాచరణం

పాఠశాలలో యువ పార్లమెంటు పోటీని ఏర్పరిచి ఇందులో ప్రధానమంత్రి, స్పీకర్, ప్రతిపక్ష నాయకునిగా పాల్గొని అనుభవాలను పొందండి.

పార్లమెంటు అధికారాలు-విధులు:

శాసన సంబంధమైనవి: పార్లమెంటు ప్రాథమికంగా శాసనాన్ని చేయు అంగం. కేంద్ర జాబితాల్లోని అంశాలకు సంబంధించిన బిల్లులను పరిశీలించి, ఆమోదించు అధికారం పార్లమెంటుకు కలదు. ఆర్థిక అంశాలకు సంబంధించిన బల్లును లోకసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. మిగతా బిల్లులను ఏ సభలోనైనను ప్రవేశపెట్టవచ్చు అయితే బిల్లు అమలు పరచలంటే చర్చల ద్వారా ఉభయ సభలలోనూ ఆమెదం పొందాలి. బిల్లు అనుకూలంగాను ప్రతికూలంగానూ సమానంగా ఓట్లు వస్తే స్పీకర్ తను కాస్టింగ్ ఓటును వినియోగించు కొన వచ్చును. బిల్లును గురించి సభలో భిన్నాభిప్రాయన్ని రాష్ట్రపతి ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఏర్పరచి పరిష్కరించవచ్చు. ఉభయసభల ఆమోదం లభించిన తరువాత ఈ బిల్లును రాష్ట్రపతి పరిశీలన, ఆమోదాలకు పంపించడం జరుగుతుంది. రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత బిల్లు చట్టంగా అమలు పరచబడుతుంది.

పరిపాలనాధికారాలు: భారత దేశం పార్లమెంటు ప్రభుత్వం అయినందువలన ప్రధానమంత్రి, మంత్రిమండల కార్యనిర్వహణాంగం కేంద్ర మంత్రిమండలి పార్లమెంటుకు బాధ్యతగా వహిస్తుంది. పార్లమెంటు మంత్రి మండలిని ప్రశ్నిచడం వంటి సభ్యుల ద్వారా కార్యాంగంపై సంపూర్ణ నియంత్రణను కలిగి వుటుంది. పార్లమెంటు విశ్వాసం ఉన్నంతవరకూ మంత్రిమండలి అధికారంలో కొనసాగుతుంది విశ్వాసం, కోల్పోతే మంత్రిమండలి రాజీనామా చేయవలసి వుంటుంది.

కార్యాచరణం

పార్లమెంటు వ్యవహారాలను దూరదర్శన్‌లో నేరు ప్రసారాలను వీక్షించి, కింది వాటి గురించి టిప్పణి రాయండి.

1) సభాధ్యాక్షుని పాత్ర

2) ప్రతిపక్ష నాయకుని పాత్ర

3) పాలనా పక్ష నాయకుని పాత్ర

కార్యాంగం మీద అందులోనూ ప్రధానమంత్రి, మంత్రిమండలిపై లోకసభ కూడా తన అధీనంలో ఉంచుకుటుంది. ప్రభుత్వం పనితీరు, నిర్ణయాల గురించి లోక సభలోని మెజారిటీ సభ్యుల విశ్వాసాన్ని కోల్పోతే ప్రభుత్వం ప్రధానమంత్రి మంత్రిమండలి రాజీనామా చేయవలసి ఉంటుంది.

ఆర్థికాధికారాలు: లోకసభ దేశ ఆర్థిక సంపదపై సంపూర్ణంగా నియంత్రణను కలిగే లోకసభ అనుమతి లేనిదే ప్రభుత్వం కొత్త పన్నులను విధించేందుకు పన్నులను సవరించేందునూ లేదా రద్దు చేసే అధికారం లేదు ఆర్థిక బిల్లును (ఆదాయం, వ్యయం) మొదటి లోకసభలో ప్రవేశ పెట్టవలసిన నియమం కలదు. ఆర్థిక బిల్లు లోకసభలో ఆమోదం పొందిన తరువాత రాజ్యసభకు పంపిస్తారు. రాజ్యసభ బిల్లును గురించి కొన్ని సలహాలు, సూచనలు ఇవ్వచ్చు మరియు 14 రోజులవరకు ఆపవచ్చును 14 రోజులలో వెనక్కు పంపించకపోతే బిల్లు అనుమతిని పొందినదని పరిగణించి, దానిని రాష్ట్రపతి అనుమతికి పంపించబడుతుంది.

న్యాయాధికారాలు: రాష్ట్రపతిని పదవీచ్యుతిని చేయు పద్ధతిలోనే సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తులను పదవీచ్యుతిని చేసే అధికారం పార్లమెంటు రెండు సభలకు కలదు న్యాయాలయానికి సంబంధించిన కొన్ని దర్యాప్తు నివేదికలను చర్చించు అధికారం రెండు సభలకు కలదు.

రాజ్యాంగాన్ని సవరించే అధికారం: రాజ్యాంగంలో సవరణలు చేయు విషయంలో లోక సభ మరియు రాజ్యసభలకు సమాన అధికారాలు ఉంటాయి సవరణలకు సంబంధించిన బిల్లును ఏసభలోనైనా ప్రవేశపెట్టవచ్చు అయితే బిల్లుకు రెండు సభల అంగీకార తప్పనిసరిగా వుండాలి. ఒక సభలో అంగీకరించిన బిల్లును ఇంకొక సభ తిరస్కరిస్తే రాజ్యాంగాన్ని సవరించడానికి వీలులేదు. కొన్ని సందర్భాలలో రాజ్యాంగ సవరణ రాష్ట్రాల విధాన సభల ఒప్పందం కూడ అవసరం.

ఇతర అధికారాలు:

1) సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయాలయాల అధికారం, పరిధిని గురించిన శాసనాలను రూపొంచించడం.

2) రెండు లేక అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు ఒకే హైకోర్టును స్థాపించు అధికారం.

3) కొత్త రాష్ట్రాల ఏర్పాటు, పేరులో మార్పు రాష్ట్రాల సరిహద్దులను నిర్ణయించడం.

4) పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రణాళిక సమితి, ఎన్నికల సంఘం, వెనుకబడినవారి వర్గాల సమితి మొదలైన సమితుల నివేదికలను గురించి చర్చించడం.

5) దేశ అత్యవసర పరిస్థితి రాష్ట్రాల అత్యవసర పరిస్థితి ఆర్థిక అత్యవసర పరిస్థితులను ప్రకటించడం.



పార్లమెంటు భవనం

కేంద్ర కార్యాంగం

కేంద్ర శాసన సభ తయారు చేసిన శాసనాలను అమలులోనికి తెచ్చునసే కార్య నిర్వహణాంగం ఇది కేంద్ర ప్రభుత్వం కార్య క్రమాలను విధినిర్ణయాలను అమలు పరచవలెను ఈ కార్యవర్గం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి మంత్రిమండలి చేరవుంటుంది. రాష్ట్రపతి నామమాత్రం ప్రధాన కార్యనిర్వహణాధికారి అయితే ప్రధానమంత్రితో సహా మంత్రి మండలి నిజమైన కార్యనిర్వహక వర్గం అవుతుంది.

రాష్ట్రపతి

మన రాజ్యాంగం 52వ అధికరణ రాష్ట్రపతి స్థానానికి అవకాశాన్ని కల్పించింది. భారతదేశ రాష్ట్రపతి రాజ్యాంగ ముఖ్యస్థుడు. దేశ ప్రథమ పౌరుడు కార్యాంగ ముఖ్యస్థుడు సైనిక దళాల (వాయుసేన, భూసేన, నౌకాసేన) సర్వోన్నతాధికారి అవుతాడు. దేత సమస్త అధికారాలు వీరికి ఉంటాయి. సర్వోన్నత స్థానాన్ని పొందారు. వీరి అధికారాన్ని ఏ న్యాయాలయంలోనూ ప్రశ్నించడానికి వీలులేదు. ఇంతటి స్థానాన్ని అలంకరించు వారు భారతదేశ సత్ప్రవర్తన కలగి వుండాలి.

రాష్ట్రపతి ఎన్నిక విధానం: రాజ్యాంగం 54, 55 అధికరణంలో రాష్ట్రపతిని ఎన్నుకొనే విధానాన్ని సూచించారు రాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ (రెండు) సభలకు ఎన్నికయిన సభ్యులు అన్ని రాష్ట్రాలు, ఢీల్లి పాండిచ్చేరి సభలలోని ఎన్నికైన సభ్యులు ఓటర్లుగా ఉంటారు. సూప్రీంకోర్టు జడ్జి వీరిని ప్రమాణవచనం చేయుస్తారు. వీరి పదవీకాలం 5 సంవత్సరాలు. తిరిగి ఎన్నిక చేసేందుకు కావడానికి వీరు అర్హులు రాజ్యాంగాన్ని అతి క్రమిస్తే మహాభియోగం ప్రక్రియద్వారా రాష్ట్రపతిని పదవినుంచి తొలగించు అధికారం పార్లమెంటుకు కలదు.

మహాభియోగం: రాష్ట్రపతి పార్లమెంటు అవిభాజ్య అంగంగావున్నారు. అంతే కాకుండా వీరు రాజ్యాంగ రక్షకులు అందువలన ఎవ్వరూ రాజ్యాంగాన్ని అతిక్రమించకుండా చూసుకోవాలి. ఒక దేశ రాష్ట్రపతియే రాజ్యాంగం నియామాలను వీరి ప్రదర్శిస్తే రాజ్యాంగం 61వ అధికరణ ప్రకారం వారి విరుద్ధగా నిందను వేయవచ్చును. దీనిని పార్లమెంటులోని ఏ సభలోనైనా ప్రవేశ పెట్టఉలువచ్చు. తరువాత 14 రోజుల ముందుగానే నోటీసు. 1/4 భాగమంత సభ్యుల మధ్యతుఉండాలి దాని సభలలో చర్చించి. ఇచ్చి చర్చకు తేదీని నిర్ణయించాలి. దానికి సభలోని సభ్యుల సంఖ్య 2/3 వంతు సభ్యులు ఆమోదిస్తే, రాష్ట్రపతిని పదవినుంచి తొలగించవచ్చు. అయితే ఇంతవరకు ఇటువంటి సంఘటనలు భారతదేశంలో జరగలేదు.

అర్హతలు:

1) భారతదేశ ప్రజలై వుండాలి.
2) 35 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సును కలిగివుండాలి.
3) పార్లమెంటు సభ్యులు కావడానికి కావలిసిన అర్హతలను పొందివుండాలి.
4) ప్రభుత్వోద్యోగంలో వుండరాదు.



రాష్ట్రపతి భవనం


రాష్ట్రపతి అధికారాలు:

కార్యనిర్వహణాధికారం: దేశ పరిపాలనంతా రాష్ట్రపతి పేరు లోనే జరుగుతుంది. ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. తరువాత ప్రధానమంత్రి సలహాపై మిగతా మంత్రులను నియమిస్తారు. భారతదేశంలో ఉన్నతమైన పదవులయిన అట్నారి జనరల్, కంట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ సుప్రీంకోర్టు న్యాయాధిపతులు, హై కోర్టు న్యాయాధిపతులు, గవర్నర్‌లు, ప్రణాళిక సమితి ఉపాధ్యక్షులు మరియు సభ్యులు, కేంద్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ ఛైర్మెన్ , సభ్యులు ఎన్నికల కమిషనర్. రక్షణాసేనల అధిపతులు మరియు వివిధ దేశాల రాయబారులను నియమించు అధికారం రాష్ట్రపతికి కలదు అదేవిధంగా పైన తెలిపిన అధికారులను రాజ్యాంగ పరంగా పదివీచ్యుతుని చేయు అధికారం కూడ రాష్ట్రపతిదే.


శాసనాధికారాలు: రాష్ట్రపతి పార్లమెంటు సమావేశాన్ని ఏర్పరచడం, రెండు సభలను ఉద్దేశించి ప్రసంగం చేయడం మరియు లోకసభదాను విసర్జించు అధికారాన్ని పొందివున్నారు. పార్లమెంటు రెండు సభలలోను ఆమోదం పొందిన శాసనాలకు, ఒప్పందాలకు వునః పరిశీలించడు వెనుకకు ఆధారంగా లేక అడ్డుపడే అధికారాన్నిపొందివున్నారు 12 మంది సభ్యులను నామినేట్ చేయు అధికారం కలదు. ఈ అన్ని అధికారాలను ప్రధాని మరియు మంత్రి మండలి సలహా మేరకు నిర్వహిస్తారు.


న్యాయాధికారం: న్యాయాలయాలు అపరాదులను ఇచ్చిన శిక్షను తగ్గించడం, మరణశిక్ష వంటి కఠిన శిక్షను రద్దుపరచడం వంటి అధికారం రాష్ట్రపతికి కలదు. చట్టపరమైన, రాజ్యాంగ పరమైన దౌత్య సంబంధాల అంశాలపై రాష్ట్రపతి సుప్రింకోర్టును సలహా కోరవచ్చు.

మనరాష్ట్రపతులు


డా. రాజేంద్ర ప్రసాద్
1950-1962


డా. ఎస్. రాధాకృష్ణన్
1962-1967


డా. జాకిర్ హుసేన్
1967–1969



డా. వి.వి. గిరి
1969–1974


డా. ఫక్రుద్దీన్ అలి అహ్మద్
1974–1977



శ్రీ నీలం సంజీవ రెడ్డి
1977–1982


శ్రీ గ్యాని జైల్ సింగ్
1982–1987


శ్రీ ఆర్. వెంకటరామన్
1987–1992


డా. శంకర్ దయాళ్ శర్మ
1992–1997


డా. కె.ఆర్. నారాయణ్
1997–2002


డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం
2002–2007


ప్రతిభా పాటిల్
2007–2012


ప్రణబ్ ముఖర్జీ
2012–

ఆర్థికాధికారాలు: రాష్ట్రపతి సమస్త లేనిదే ఆర్థిక బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టరాదు, ప్రణాళిక సమితి నివేదిక ఆధారంగా మహాలెక్కాధికారులు మరియు పరిశోధకలు ఇచ్చిన నివేదిక పార్లమెంటులో చర్చించవలసినదిగా రాష్ట్రపతి శిఫారస్సు చేస్తారు. సంచిత నిధి వీరి పేరుపై ఉండి సర్వోన్నత న్యాయాలయా న్యాయమూర్తులు, లోకసేవా కమిషన్ అధ్యక్షులు, సభ్యులకు ఈ నిధి నుండి వేతనం ముంజూరు చేయబడుతుంది. మొత్తం మీద ఆర్థిక చట్టం కావాలంటే వారి అనుమతి అవసరం.

మిలటరీ అధికారాలు: రాష్ట్రపతి సమస్త సేనాధిపతులకు అధికారి భూసేన, వాయు సేన నౌకాసేన అధికారులను మంత్రిమండలి సలహామేరకు నియమిస్తారు పార్లమెంటు ఒప్పందంపైన యుద్ధం మరియు శాంతిని ప్రకటించు అధికారం వారికి కలదు.

అత్యవసర అధికారాలు: మంత్రి మండలి లిఖిత పూర్వక్ సిఫారస్సు మేరక్క రాష్ట్రపతి 3 సందర్భాలలో అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చు. (11)352వ అధికరణ ప్రకారం అత్యవసర పరిస్థతిని 2. రాజ్యాంగ అత్యవసర పరిస్థితి (350 అధకరణ) 3, ఆర్థిక అత్యవసర పరిస్థితి (360 వ అధికరణ) ఈ పరిస్థతులలో అత్యవసర పరిస్థితిని ప్రకటిచినప్పుడూ దీనికి ఒక నెల రోజుల లోపల పార్లమెంటు అనుమతిని పొందాలి మనరాజ్యాంగ 18వ భాగంలో 3 రకాల అత్యవసర పరిస్థతికి అవకాశాన్ని కల్పిస్తుంది.

> **చర్చించండి :**
> కర్నాటక్‌లో రాష్ట్ర అత్యవసర పరిస్థితి అమల్లోకి వచ్చిన సందర్భాల గురించి మీ ఉపాధ్యాయులతో చర్చించండి.

మీరు తెలుసుకోండి:

1) **జాతీయ అత్యవసర పరిస్థతి:** (352వ అధికరణం) దేశం మొత్తానికి లేదా దేశం ఏదైన ఒక ప్రదేశంలోని భద్రతకూ యుద్ధం లేదా పొరుగు దేశాలనుంచి ఆక్రమణ వలన భంగం వాటిల్లితే లేదా ఆంతరిక గలాటాల వలన భంగం వాటిల్లితే, ఈ అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చు. ఉదా: 1961 "1975 సం. వత్సరంలలో.

2) **రాజ్యాంగ అత్యవసర పరిస్థితి:** (356వ అధికరణం) రాష్ట్రంలో గవర్నరు నివేదిక ఆధారం గా లేదా ఇతర కారణాల వలన రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ నియామాను సాంగా రాష్ట్రప్రభుత్వం కొరనదే వీలుతేని పరిస్థితి ఏర్పడి, దానికి సంబంధించిన నివేదిక అందుకున్న తరువాత 356వ అధికరణ ప్రకారం రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. (ఉదా: కర్ణాటకలో 20.1.2008 నుంచి 29.05.2009 వరకు) దేశం మరియు రాష్ట్రలలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన 6 నెలలోపుతే ఎన్నికలు నిర్వహించాలి.

3) **ఆర్థిక అత్యవసర పరిస్థితి:** (360 వ అధికరణం) దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది అనిపిస్తే 360 వఅధినియమం ప్రకారం ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చు. అయితే దానిని ఇంతవరకూ ప్రకటించలేదు.

విచక్షణాధికారాలు: రాష్ట్రపతి మంత్రిమండలి సలహాతో అవసరం లేకుండా కొన్ని విచక్షణాధికారలు ఉంటాయి అని ఏమిటంటే.

1. లోకసభ సార్వత్రిక ఎన్నికలలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేకపోతే, ఏ పార్టీకి. చెందిన నాయకులనైనా ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆజ్ఞాపించు అధికారం గలదు.
2. పార్లమెంటు ఒప్పుకొన్ని శాసనాన్ని రాష్ట్రపతి ఆమోదానికి పంపినప్పుడు దానిని మరొక సారి పరిశీలించుటకు వెనుకకు పంపించవచ్చును.
3. ప్రధానమంత్రి సలహామేరకు లోకసభలకు రద్దుచేయ అధికారం.

ప్రధానమంత్రి

రాజ్యాంగంలో సూచించిన విధంగా రాష్ట్రపతికి కేంద్ర ప్రభుత్వ అధికార విధుల విధంగా నిర్వహణలో సహాయకుడిగాను. సలహాదారుడిగా ప్రధానమంత్రితో కూడిన మంత్రిమండలికి అవకాశాన్ని కల్పించారు. అయితే ప్రధానమంత్రి రాజకీయకార్యపాలక కేంద్ర బిందువు అయినందు వలన దేశ సమగ్ర పరిపాలనకు నిర్వహించు అధికారాన్ని పొందివున్నారు. రాష్ట్రపతి అధ్యక్షులు అయితే ప్రధానమంత్రి ప్రభుత్వాధినేత అవుతారు లోకసభలో విశ్వాసం వున్నంత వరకూ వీరు అధికారంలో కొనసాగుతారు.

ప్రధానమంత్రి అధికారాలు:

మంత్రులను నియమించుట, శాఖల కేటాయింపు, మంత్రులను అధికారం నుంచి తొలగించు అధికారం: మంత్రి మండలి వ్యక్తి అయిన ప్రధానమంత్రి మంత్రులకు వివిధ శాఖలను కేటాయించడానికి రాష్ట్రపతికి శిఫారస్సుచేస్తారు. పదవులను కేటాయించు పూర్తి అధికారం ప్రధాన మంత్రికి కలదు నిందకులోనయినవారు. వివాదాలను సృష్టించు మంత్రులను మంత్రి మండలినుంచి తొలగించు అధికారం కలదు.


ప్రభుత్వాధినేత: ప్రభుత్వ ఏదుర్కొను అనేక సమస్యలకు వీరే బాధ్యులుగావుండి, వివిధ శాఖల మంత్రిల మధ్య సమన్వయం సాధించి కార్యం నిర్వహిస్తారు. ప్రణాళిక, రక్షణ విదేశాంగ నీతిని రూపొందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

కేంద్ర క్యాబినెట్ నాయకులు: ప్రధానమంత్రి అధ్యక్షతలోని మంత్రిమండలి సభ జరుగుతుంది మంత్రిమండలి కార్యకాలాపాలు, దేశ అంతర్జాతీయ విషయంలలో చర్చ, నిర్ణయం వీరి అధ్యక్షతలోనే జరుగుతుంది. వీరు రాష్ట్రపతికి మరియు మంత్రి మండలి మధ్య సంధాన కర్తగా వ్యవహరిస్తారు.


కేంద్ర మంత్రిమండలి:

మంత్రిమండలి కేంద్ర కార్యనిర్వహణాధికారిగావుండి, 2 విధాల స్థానాలను పొందివుంది. మొదటది క్యాబినెట్ మంత్రులు రెండవది సహాయ మంత్రులు (రాజ్య సచివరు) మంత్రి మండలితోని గరిష్ఠ సంఖ్య పార్లమెంటులోని మొత్తం సభ్యులలో 15% వరకు వుండాలి. ఈ మంత్రిమండలి రెండు విధాల బాధ్యతను

మన ప్రధానమంత్రులు



పండిట్ జవహర్ లాల్ నెహ్రూ
1447–1964



శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి
1964–1966



శ్రీమతి ఇందిరాగాంధి
1966–77–1980–84



మొరార్జి దేశాయ్
1977–1979



శ్రీ చరణ్ సింగ్
1997–1980



శ్రీ రాజీవ్ గాంధి
1984–89




శ్రీ వి.పి. సింగ్
1989–1990




శ్రీ చంద్రశేఖర్
1990 నవం.–1991 జూన్



శ్రీ పి.వి. నరసింహా రావ్
1991–1996



శ్రీ హెచ్.డి. దేవేగౌడ
1996 జూన్–1997 ఏప్రిల్



శ్రీ ఐ.కె. గుజ్రాల్
1997 ఏప్రిల్–1998 మార్చి



శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి
మే 18, 1996–31 మే 1996
19 మార్చి 1998–మే 2004



డా. మన్‌మోహన్ సింగ్
2004 –2014



శ్రీ.నరేంద్ర మోది
2014 –

కలిగివుంది. ప్రతి కార్యాలను మంత్రి తమ శాఖ తప్పుత ఒలను, సాధనలు, విఫలతలకు వ్యక్తిగత బాధ్యతను కలిగివుంటారు మరియు మంత్రి మండలి తన పరిపాలన నిర్వహణకు వైయక్తిక బాధ్యతను కలిగివుంటారు మరియు మంత్రి మండలి తన పరిపాలన నిర్వహణకు నీతి నిర్ణయాలకు, కార్య క్రమాలకు సంబంధించి పార్లమెంటుకు సమిష్టి బాధ్యతను కలిగి వుంటుంది. అందువలన మంత్రి మండలి పార్లమెంటు విశ్వాసం ఉన్నంత వరకూ అధికారంలో కొనసాగుతుంది విశ్వాసాన్ని కోల్పోతే, అవిశ్వాసం తీర్మానం ద్వారా అధికారం నుంచి తొలగించ వలసి వస్తుంది.

మీరు తెలుసుకోండి:

అవిశ్వాసం తీర్మానం: అధికారాన్ని (చలాయిస్తున్న) ప్రధాన మంత్రి మండలిపై లోకసభలోని అనేక మంది విశ్వాసాన్ని కోల్పో తమమద్దతును ఉపసంహరిస్తే ప్రధానమంత్రి మరియు మంత్రిమండలి రాజీనామా చేయవలసి వుంటుంది. దీనిని అవిశ్వాసం తీర్మానం అంటారు ప్రతి పక్ష మరియు ప్రభుత్వంపట్ల వారికి సమ్మతి విశ్వానం లేదని కారణాన్ని చూపి ప్రభుత్వం అధికారం త్యాగం చేయాలని కేంద్రంలో లోకసభసభ్యులు రాష్ట్రంలో విధానసభా సభ్యుల ప్రవేశ పెట్టు తీర్మానమే అవిశ్వాస తీర్మానం అందువలన కేంద్రమరియు రాష్ట్ర ప్రభుత్వం అధికార అవధి క్రమంగా లోకసభ మరియు విధాన సభ విశ్వాసాన్ని అనుసరిస్తుంది. విధాన పరిషత్ సభ్యులకు అవకాశన్ని కల్పించలేదు. భారతదేశ చరిత్రలో ఇంతవరకు సుమారు 84 అవిశ్వాస తీర్మాన నిర్ణయాలను ప్రవేశపెట్టారు.

కేంద్ర న్యాయశాఖ (ఏకీకృత న్యాయవ్యవస్థ)

మన న్యాయ వ్యవస్థ ఏకీకృత న్యాయవ్యస్థగా వుండి అతిగొప్ప స్థానాన్ని కలిగివుంది. అంటే అమెరికాలోలాగా కేంద్రం మరియు ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తిగల న్యాయవ్యవస్థవుంటే మొత్తం దేశంలో ఒకటే న్యాయవ్యవస్థ అమలులోవుంది. మన న్యాయాంగం శాసనాంగం మరియు కార్యాంగం నుంచి స్వతంత్రంగావుంది. సుప్రీంకోర్టు మరియు దాని అధీనంలోని న్యాయాలయాలు సుప్రీంకోర్టు ఆధీనంలో కార్యాన్ని నిర్వహిస్తాయి రాజ్యాంగ శాసన, సంప్రదాయ, ముందుగానే ఇచ్చిన తీర్పులు రాజ్యాంగ నిబంధనలు న్యాయనిర్ణయానికి ఆధారాలు మన దేశంలో సుప్రీంకోర్టు సర్వోన్నత న్యాయాలయం, సుప్రీంకోర్టు తర్పు అంతిమతీర్పు.

సుప్రీంకోర్టు

రాజ్యాంగంలో చెప్పినట్లు పార్లమెంటు శాసనంలో రచించబడి నసుప్రీంకోర్టు జనవరి 28 1950లో అమలులోనికి వచ్చింది. ఇది ఢిల్లిలోకలదు ఈ న్యాయాలయం ప్రధాన న్యాయ మూర్తితో సహా ఇతర న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు. దీనిలో ప్రధానమూర్తితో సహా 31 మంది న్యాయమూర్తులు కలరు. ఈ న్యాయాలయం న్యాయమూర్తులుగా నియమింపబడడానికి కావలసిన అర్హతలు భారతదేశ ప్రజలై ఉండాలి వీరు ఏదైన కోర్టులో కనీసం 5 సంవత్సరాలకాలం న్యాయమూర్తిగా అనుభవం వుండాలి లేదా ఏదైన హైకోర్టులో 10 సంవత్సరాల కాలం వకీలుగా పని చేసి ఉండాలి మరియు రాష్ట్రపతి యొక్క అభిప్రాయంతో ప్రజ్ఞావంతుడైన నాయశాస్త్ర వేత్తగా ఉండాలి.



సుప్రీంకోర్టు

ఈ న్యాయాలయం న్యాయాధిపతుల నివృత్తి వయస్సు 65 సంవత్సరాలు మరియు దీనికన్నా ముందుగా రాష్ట్రపతికి రాజీనామా ఇవ్వవచ్చును. వారిలో కర్తవ్యలోపం కనబడితే పార్లమెంటురెండు సభల నిర్దిష్టమైన మెజారిటీ ఆమోదం ప్రకార రాష్ట్రపతి వారిని తొలగించవచ్చును. నివృత్తి అయిన లేదా తొలగించబడిన తరువాత దేశంలోని న్యాయాలంలోను వారు వాదించడానికి వీలులేదు వారికి వేతనం ఇతర సదుపాయాల పార్లమెంటు శాసనం చేయడం ద్వారా నిర్ణయిస్తుంది.

అధికార కార్యాలు:

సహజ అధికారాలు : కేంద్ర – రాష్ట్రాల మధ్య రాష్ట్రం – రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలను పరిష్కరించు అధికారం సుప్రీంకోర్టుకు కలదు ప్రాథమిక హక్కులను రక్షించడం రాజ్యాంగాన్ని అర్థం, వివరణ చేసే అధికారం కలదు బంధీ ప్రత్యక్షక, హెబిమస్, ర్బస్ కోవారంట్ లాంటి రిట్లను విచారణ చేయు అధికారం కలదు.

అప్పీలు విచారణాధికారాలు: కేంద్ర న్యాయాలయాలు ఇచ్చే తీర్పుకు విరుద్ధంగా సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకొనే అవకాశం కలదు. ఇటువంటి అప్పీలులను స్వీకరించు అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. అప్పీలు చేసుకోవడానికి ప్రత్యేక అనుమతిని ఇచ్చు అధికారం కూడా సుప్రీంకోర్టుకు కలదు.

సలహానిచ్చే అధికారాలు: సార్వజనికంగా ప్రముఖంగా ఉన్న విషయం గురించి రాష్ట్ర పతి సలహా అడినప్పుడు సుప్రీంకోర్టు సలహా ఇచ్చే అధికారం కలదు. రాజ్యాంగం అమలు పరచడానికి ముందే ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందం మొదలగు విషయాల గురించి వివాదం ఏర్పడితే సుప్రీంకోర్టు సలహాను

కోరవచ్చు. చెప్పిన అధికారాలతో బాటు సుప్రీంకోర్టు కేంద్ర మరియు రాష్ట్రాలకు ముఖ్య సలహా దారులుగాను ప్రత్యేక రిట్ ధరఖాస్తులను ప్రకటించు అధికారాన్ని పొందింది.

హైకోర్టు (ఉన్నత న్యాయాలయం): ప్రతి రాష్ట్రంలోను ఒక హైకోర్టు ఉండాలని రాజ్యాంగలో తెలియబరచారు రెండులేక అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు ఒకే న్యాలయం ఉండవచ్చు. హైకోర్టుకు ఒక ప్రధాన న్యాయమూర్తి ఇతర న్యాయమూర్తులతో కూడి వుంటుంది న్యాయమూర్తుల సంఖ్య రాష్ట్రంనుంచి రాష్ట్రానికి భిన్నంగా వుంటుంది.



హైకోర్టు

మీరు తెలుసుకోండి

1) 1862 లో బ్రిటీషువారు భారతదేశంలో మొట్టమొదట కలకత్తా, ముంబాయి,చెన్నైలలో మూడుహైకోర్టులను స్థాపించారు. ప్రస్తుతం దేశంలో మొత్తం 21 హైకోర్టులు కలవు.

2) పంజాబ్, హరియాన రాష్ట్రాలకు చండీఘర్‌లోవున్న ఒకే హైకోర్టు. అదే విధంగా అస్సాంలోని గౌహాతిలోవున్న హైకోర్టు అస్సాం, మణిపుర, మెఘాలయ, త్రిపుర , నాగాల్యాండ్, మిజోరాం మరియు అరుణాచల ప్రదేశాలకు హైకోర్టుగావుంది.

3) కర్ణాటకలో ప్రస్తుతం బెంగళూరులోని హైకోర్టుతోపాటు ధారవాడ మరియు కల్బుర్గిలో సంచార పీఠాన్ని స్థాపించారు.

హైకోర్టు మరియు సుప్రీం కోర్టు న్యాయాధిపతులు కావడానికి కావలసిన అర్హతలు:

1) భారతదేశ ప్రజలుగా వుండాలి:


2) కనీసం 10 సంవత్సరాలు ఏదైన కోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా అనుభవం కలిగి వుండాలి లేదా 10 సంవత్సరాల కాలం హైకోర్టులో వకీలుగా అనుభవం కలిగి వుండాలి.

3) రాష్ట్రపతి దృష్టిలో ప్రజ్ఞావంతుడైన ప్రముఖ న్యాయశాస్త్ర వేత్తగా వుండాలి.

వీరి పదవీవిరమణ 62 సంవత్సరాలు వీరివేతనాన్ని పార్లమెంటు శాసనం మూలకంగా నిర్ణయిస్తారు. రాజ్యాంగ 15వ సవరణ చట్టం 1963 నివృత్తి వయస్సును 60 నుంచి 62కు పెంచారు. కేంద్ర మంత్రిమండలి ఒప్పుకొన్న తరువాత 31 జులై 2010లో శాసనం మూలకంగా అమలులోనికి వచ్చింది.

అధికారాలు: ఈ కోర్టు అధికార వ్యాప్తి రాష్ట్రమంతా విస్తరించివుంది అదిచేసే హక్కులు ఈ కింద తెలియజేసిన విధగా కలదు.

1. సివిల్ (Civil) మరియు (Criminal) నేర వివాదాలు, నౌకాయన, వైవాహిక సంబంధాలు న్యాయాంగ నిందన వివాదాలను సరిచేయు సహజ అధికారం.
2. అధీన న్యాయాలయాలు ఇచ్చిన తీర్పు విరుద్ధంగా హైకోర్టులో స్వీకరించి న్యాయాలయ అప్పీళ్ళను విచారించి తీర్పును ఇచ్చు అధికారం కలదు.
3. సర్వోన్నత న్యాయాలయ వ్యాప్తిలోవచ్చు హైకోర్టు అప్పీళ్ళను తమలోనికి బదలీ చేసుకొని కొన్ని న్యాయాలయ సబార్డినేట్ కోర్టులు పాటించునట్లు మరియు అన్ని ఆధారాలను దాఖలాలను సంగ్రహించినమని ఆదేశాన్ని ఇచ్చి వాటి విచారణను చేయు అధికారాన్ని పొందివుంది. ఇవేకాకుండా కూడా సిబ్బంది నియమించడం మరియు నియంత్రగా చడం ప్రాథమిక హక్కుల రక్షణ వివిధ రిట్ దరఖాస్తులకు స్వీకరించి న్యాయాన్ని కల్పించు కార్యాన్ని నిర్వహిస్తుంది.



అభ్యాసాలు

I. ఖాళీలను సరియైన పదాలతో పూర్తీ చేయండి:

1. భారతదేశం __________ గా ప్రకటింపబడ్డంది.
2. కేంద్ర శాసన శాఖను __________ అన్ని పిలుస్తారు.
3. రాజ్యసభస్పీకరుగా __________ ఉంటారు.
4. లోక సభ సభ్యులు కావడానికి __________ సంవత్సరాల వయస్సుకు కలిగిఉండాలి.
5. మూడు సైన్యాధిపతుల సైన్యాధికారి __________
6. రాజ్యాంగం __________ మరియు __________ న అధికరణంలో రాష్ట్రపతిని ఎన్నుకొనే విధానాన్ని ఏర్పరచారు.
7. కేంద్ర లోక సేవా సమితి అధ్యక్షులను __________ నియమిస్తారు.
8. సుప్రీంకోర్టు __________లో అమలులోనికి వచ్చింది.

II. ఈ క్రింది ప్రశ్నలుకు సహ విదార్థులతో చర్చించి సమాధాన మివ్వండి.

1. పార్లమెంటులోని రెండు సభలను తెలుపుము.
2. రాజ్యసభ సభ్యులు కావడానికి కావలసిన అర్హతలు ఏవి?
3. లోకసభ సభ్యులు కావడానికి కావలసిన అర్హతలు ఏవి?
4. రాష్ట్రపతి ఎన్నిక పద్ధతిని వివరింపుము.
5. ప్రధానమంత్రి అధికారాలను పట్టీ చేయండి.
6. కేంద్ర మంత్రి మండలి రచన మరియు దాని బాధ్యతలు వివరింపుము.
7. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకం మరియు వారి అర్హతలు లేవి?
8. హైకోర్టు అధికారాలు ఏవి?

III. కార్యకలాపాలు:

1. మీకు సమీపంలో వున్న వకీలలును కలిసి, సుప్రీంకోర్టు అనుసరించిన అనేక విషయాలను సంగ్రహించండి.
2. కేంద్ర ప్రభుత్వం మాదిరి మీ పాఠశాలలో మాదిరి ప్రభుత్వాన్ని ఏర్పరచండి.
3. మీ నియోజక వర్గం సభ్యులతో వారి కార్యకలాపాలను గురించి చర్చించండి.

IV. ప్రణాళిక కార్యాలు:

1. పార్లమెంటు భవన చిత్రాన్ని తయారు చేసి పాఠశాలలో పదర్శించండి.
2. దిన పత్రికలో ప్రకటించు హైకోర్టు తీర్పుకు సంబంధించిన విషయాలను సంగ్రహించి ఆల్బం తయారు చేయండి.

*****

అధ్యాయం-3

రాష్ట్ర ప్రభుత్వం

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- రాష్ట్ర శాసన శాఖలో విధానసభ, విధానపరిషత్తు స్వరూపం, సభ్యత్వం, కార్యకలాపం.
- రాష్ట్ర కార్య నిర్వహణా శాఖలో గవర్నరు, వారి అర్హతులు, బాధ్యతలు.
- ముఖ్యమంత్రి నియామకం, బాధ్యతలు.
- వివిధ దశల సబార్డినేట్ కోర్టుల కార్యకలాపాలు.
- ప్రజాకోర్టుల (జనతాన్యాయాలయాలు) స్వరూపం బాధ్యతలు.

భారతదేశం 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రదేశాలను కూడిన దేశం. కేంద్ర ప్రభుత్వం మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వంకూడ తమదే అయిన శాసనాంగం, కార్యాంగాలను కలిగి వుంది రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జాబితాలోవున్న విషయాలకు శాసనాలను చేసి, వాటిని అమలులో తీసుకొని వచ్చే అధికారాన్ని కలిగివుంది. పార్లమెంటులాగా రాష్ట్రాలలో రెండు సభలు వుండి కొన్ని రాష్ట్రాలలో సభ దిగువసభను (విధానసభ) మాత్రమే కలిగివుంది. ఎగువ సభ (విధానపరిషత్) లేదు.

మీరు తెలుసుకోండి : కర్ణాటక, ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ద్విసభను కలిగి వుండగా తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం, అరుణాచల ప్రదేశ్ రాష్ట్రాలు ఏకసభను కలిగివున్నాయి.

రాష్ట్ర శాసన శాఖ

రాష్ట్ర శాసనాంగంలో గవర్నరు కూడ కలడు విటిలో రెండు సభలు లేకుండా ఒకటే సభ వుండవచ్చు. ఎగువ సభను విధాన పరిషత్ అని, దిగువసభను విధానసభ అని పిలుస్తారు. విధానసభకు రాష్ట్ర ప్రజల ప్రతినిధులతో కూడి ఉండగా విధానపరిషత్ వివిధ క్షేత్రాలను ప్రతినిధులలో కూడి వుంటుంది.

విధానసభ:

విధానసభ సభ్యుల సంఖ్య ఆరాష్ట్ర జనసంఖ్య ఆధారంగా వుంటుంది. అదే విధంగా విధాన పరిషత్ సభ్యుల సంఖ్య ఆరాష్ట్ర విధానసభ సభ్యులలో $\frac{1}{3}$ వంతు వుంటుంది. రాష్ట్ర విధానసభ సభ్యుల సంఖ్య 500 కంటే ఎక్కువ కారాదు. 60 కంటే తక్కువ ఉండరాదు. అయినా చిన్న రాష్ట్రాలలో సభ్యుల సంఖ్య తక్కువగా ఉంది. ఉదా: మిజోరాం, గోవా రాష్ట్రాలలో 40 సభ్యులున్నారు, కర్ణాటక విధానసభకూడ 225 సభ్యులను కలిగివుంది. 224 సభ్యులు ఎన్నికల ద్వారా ఎన్నుకోబడితే, మిగిలిన ఒక్కరిని ఆంగ్లో-ఇండియన్ లను గవర్నరు నియామకం చేస్తారు.



విధాన సౌధ

కార్యాకలాపం :
మీ నియోజక వర్గ శాసన సభ సభ్యున్ని సందర్శించి, వారి విధుల గురించి చర్చ జరపండి.

శాసన సభ సభ్యుల అర్హతలు : (1) భారతదేశప్రజలైవుండాలి (2) 25 సంవత్సరాల వయస్సు కలిగి వుండాలి (3) ఏ ప్రభుత్వ ఉద్యోగంలో వుండరాదు. (4) ఏ న్యాయాలయంలో శిక్షకు గురి అయి ఉండకూడదు. (5) మత స్థిమితం లేనివారిగా ఉండకూడదు. (6) దివాలాకోరు అటు ఉండరాదు. (7) పార్లమెంటు నిర్ణయించు ఇతర అర్హతలు కలిగి వుండాలి.

అధికారావధి : విధానసభ అధికారావధి 5 సంవత్సరాలు. వ్యవధికి ముందుగా మంత్రిమండలి సలహాపై రద్దు చేయవచ్చు. ఈ సందర్భంలో రాష్ట్ర గవర్నరు పరిపాలనకు లోబడి వుంటుంది సభ్యులు తమస్థానంలో కొనసాగడం ఇష్టం లేకపోతే స్వీకరుకు రాజీనామా ఇవ్వాలి.

ఎన్నికలలో ఎన్నికయిన సభ్యులలో ఒకరిని స్పీకరుగాను, మరొకరిని డిప్యూటి స్పీకరుగానూ ఎన్నిక చేయవచ్చును. సమావేశాలు వీరి అధ్యక్షతలో జరుగుతాయి. సభ్యులలో శాంతి, క్రమశిక్షణను కాపాడడం, గౌరవాన్ని కల్పించడం, సమావేశాన్ని ఏర్పాటు చేయడం, వాయిదా వేయడం, సభ్యుల హక్కు బాధ్యతలనురక్షించడం, సభలో సమానంగా ఓట్లు వచ్చినప్పుడు మూజువాణి ఓటు వేయడం వంటి కార్యాలను నిర్వహిస్తారు.

కార్యాచరణం :
శాసన సభ సమావేశ సమయంలో సందర్శించి కార్యకలాపాలను వీక్షించండి. అక్కడ జరిగే చర్చల గురించి లఘు టిప్పణి తయారు చేయండి.

అధికారాలు

శాసనాధికారాలు : ఇప్పటికి తెలిసినవిధంగా రాష్ట్రజాబితా, ఉమ్మడి జాబితాలో వచ్చే విషయాలపై శాసనాన్ని చేయు అధికారం విధానసభకు కలదు, శాసనం అమలుకు అవసరమైతే రెండుసభల ఒప్పందాన్ని తీసుకొని గవర్నర్ సంతకాన్ని తీసుకోవాలి గవర్నరు కొన్ని చట్టాలను రాష్ట్రపతి సమ్మతికి పంపించవచ్చు.

ఆర్థిక అధికారాలు : ఆర్థిక విషయాలలో విధానసభకు ఎక్కువ అధికారాలు కలవు ఆర్థిక బిల్లులను మొదట విధాన సభలోనే ప్రవేశపట్టాలి విధానసభ అంగీకరించిన బిల్లును విధానపరిషత్తుకు పంపిస్తారు విధాన పరిషత్తు ఈ బిల్లును తిరస్కరించడానికి అధికారం లేకపోయిననూ 14 రోజుల వరకూ నిలిపి వేయవచ్చును.

కార్య నిర్వహణ పై నియంత్రణ : రాష్ట్ర కార్యాంగం విధానసభకు బాధ్యత వహిస్తుంది. విధానసభ విశ్వాసం ఉన్నంత వరకు మంత్రిమండలి అధికారంలోవుంటుంది. విశ్వాసాన్ని కోల్పోతే రాజీనామా ఇవ్వవలసి వస్తుంది. మంత్రిమండలిలోని ప్రతి ఒక్కమంత్రి వ్యక్తి గతంగాను మరియు మంత్రిమండలి సామూహికంగా విధానసభకు బాధ్యత వహిస్తుంది.

ఎన్నిక అధికారం : రాష్ట్రపతి రాజ్యసభ సభ్యులు, విధానపరిషత్ సభ్యులు, విధానసభ స్పీకరు, డిప్యూటీ స్పీకరులను ఎన్నికల మూలకంగా ఎన్నిక చేసే అధికారం విధానసభకు కలదు.

ఇతర అధికారాలు : కొన్ని విషయాలకు సంబంధినంతవరకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన శాసనాలను గురించి విధానసభలో చర్చించవలసి వచ్చినప్పుడు తన అధికారాన్ని ఉపయోగించుకొంటుంది. రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ నివేదిక మరియు ఇతర నివేదికలను సభలో చర్చించుకు అధికారం కలదు.

విధాన పరిషత్తు :

రాష్ట్రం శాసనాంగ ఎగువ సభను విధాన పరిషత్తు అని పిలుస్తారు దీనిలోని సభ్యులసంఖ్య ఆరాష్ట్ర విధాన సభ సభ్యుల సంఖ్యలో మూడవవంతు ఉంటుంది అయితే 60 కన్నా తక్కువ ఉండరాదు. ఈ కారణంవలన కొన్ని రాష్ట్రాలలో విధానపరిషత్తు సభ్యుల సంఖ్య 75. ఈ సభ్యులు 5 రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తారు విధాన సభ సభ్యుల నుంచి స్థానిక సంస్థలనుంచి పదవీధర క్షేత్రంనుంచి ఉపాధ్యాయ క్షేత్రంనుంచి కొందరు ఎన్నుకోబడితే, కళలు, సాహిత్యం, విద్య, సమాజ సేవ, విజ్ఞానం మొదలగు క్షేత్రాల సేవలను పరగణించి, గవర్నర్ నామినేట్ చేస్తారు. విధాన పరిషత్తు శాశ్వత సభ అయినందు వలన ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి అవధిని పూర్తిచేసుకొన్న సభ్యులు పదవీ విరమణ పొందుతారు.

సభ్యుల అర్హతలు : 1) భారతదేశ ప్రజలైవుండాలి. 2) 30 సంవత్సరాల వయస్సు నిండివుండాలి. 3) విధానసభ సభ్యుల కావడానికి ఉండవలసిన అర్హతలు. అన్నివుండాలి ఎన్నికయిన అభ్యర్థి పదవీకాలం 6 సంత్సరాలు. ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి సభ్యులలో $\frac{1}{3}$ వంతు సభ్యులు పదవీ విరమణ చేస్తారు. విరిలో ఒకరికి స్పీకరుగాను మరొకరిని డిప్యూటి స్పీకరుగాను ఎన్నుకొంటారు. స్పీకరు సభకు అధ్యక్షతను వహించి కార్యకలాపాలను వజయవంతంగా నిర్వహించు అధికారాన్ని కలిగివున్నారు.

అధికారాలు :

శాసనాధికారాలు : శాసనాన్ని చేయడంలో విధాన పరిషత్ కుకూడ అధికారంవుంది. సాధారణ శాసనాన్ని రెండు సభలలోనూ ప్రవేశపెట్టవచ్చు. ఒక సభ ఒప్పుకొన్న శాసనాన్ని మరొకసభకు పంపించవచ్చు.

విధానపరిషత్ శాసనాన్ని మూడు నెలల వరకు నిలిపి వేయవచ్చు. రెండవసారి మరలా పంపించినప్పుడు ఒక నెలలోపల తప్పక పంపాలి లేకపోతే దీనిని రెండు సభల ఆమోదంగా భావించి, గవర్నరు ఒప్పందానికి పంపించబడుతుంది.

శాసన రచనా ప్రక్రియ : మొదట పఠనం సభలో శాసనాన్ని ప్రవేశ పెట్టినప్పుడు శాసనాన్ని గట్టిగా చదువుతారు. రెండవసారి చదివినపుడు శాసనం పట్ల చర్చను ఏర్పాటు చేయవచ్చు లేదాశాసనానికి సంబంధించిన సమితికి పంపించనచ్చు సమితి దీర్ఘంగా చర్చించి, ఎన్నికద్వారా అంగీకరించవచ్చు లేదా తిరస్కరించవచ్చు మూడవసారి చదువువప్పుడు శాసనాన్ని నోటితో చెప్పడం లేదా మౌఖికంగా చర్చించడం చేయవచ్చు. తరువాత శాసనాన్ని ఆమోదిం చడంకోసం ఇంకొక సభకు పంపిస్తారు ఈ సభలోనూ అన్ని ప్రక్రియలు జరిగిన తరువాత గవర్నరు సంతకానికి. పంపించ బడుతుంది. గవర్నరు దానిని ఒప్పుకోవచ్చు లేదా రాష్ట్రపతి సంతకానికి నిలిపివేయవచ్చు.

ఆర్థిక అధికారాలు : ఆర్థిక విషయాలను గురించి విధానసభ ఎక్కువ అధికారాలను పొందివుంది. విధాన పరిషత్తు కేవలం 14 రోజుల వరకు నిలిపి వేయు అధికారం కలదు. 14 రోజుల కన్నా ఎక్కువకాలం నిలిపు వేస్తే రెండు సభలు ఒప్పుకున్నారని భావించి, గవర్నరు వంతకానికి పంపించ బండుతుంది.

> **కార్యకలాపం :**
> మీ గ్రామ/వార్డు సభ్యున్ని కలిసి మీ నియోజకవర్గ లోకసభ సభ్యునివరకు వివిధ ప్రజాప్రతినిధుల పేర్ల పట్టీ చేయండి.

పరిపాలనాధికారాలు: ఇది ప్రభుత్వం మీద తక్కువ నియంత్రణ కలిగివుంది. సభ్యులు మంత్రులను ప్రశ్నలను అడగడం ద్వారా విషయాలను తెలుసుకోవచ్చు. సమాధానాలు సంతృప్తికరంగా తేనిచో మంత్రి రాజీనామాకు బలవంతం చేయవచ్చును కాని అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి వీలులేదు.

చర్చా అధికారం: ప్రభుత్వ కార్యకలాపాలు, నీతి నిర్ణయాలు, శాసనాలను గురించి చర్చిస్తారు ఇది పెద్దల సభ అయినందువలన చర్చలు చాలా గంభీరంగా వుంటాయి.

రాష్ట్ర కార్య నిర్వాహక శాఖ

రాష్ట్ర కార్యాంగం గవర్నరు, ముఖ్య మంత్రి, మంత్రిమండలితోకూడి ఉంటుంది. గవర్నరు రాజ్యాంగ పరంగా కార్య నిర్వహణాధిపతిగాను. ముఖ్యమంత్రితో కూడిన మంత్రిమండలి వాస్తవ కార్య నిర్వహణాధిపతిగా వ్యవహరిస్తారు గవర్నరు లేని సమయంలో స్వయంగా లేదా తన ఆధీనంలోని అధికారుల ద్వారా అధికారాన్ని నిర్వహిస్తారు.

గవర్నరు :

కేంద్రంలోని ప్రధానమంత్రి, మంత్రిమండలి సిఫార్సుస్సులపైన గవర్నరును రాష్ట్రపతి నియమిస్తారు ప్రతిరాష్ట్రానికి ఒక గవర్నరు ఉండాలన్న నియమకలదు, అయితే రెండు లేదా అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలకు ఒక్కరినే గవర్నరుగా నియమించవచ్చు.

అర్హత, అధికారావధి, జీతభత్యాలు :

(1) భారతదేశ ప్రజలైవుండాలి. (2) 35 సంవత్సరాల వయస్సు కంటే ఎక్కువ వయస్సు కలిగివుండాలి. (3) ఏ ప్రభుత్వ ఉద్యోగంలో వుండకూడదు (4) పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనాంగం సభ్యులుగా వుండకూడదు. సభ్యత్వంకలిగివుంటే గవర్నరుగా నియమింపబడిన తరువాత సభ్యత్వానికి రాజీనామా చేయాలి. గవర్నరు పరిపాలనాధికారం 5 సంవత్సరాలు, అయితే నూతన గవర్నరు నియమించేంతవరకు అధికారంలో కొనసాగుతారు. కేంద్ర మంత్రిమండలి సలహాపై రాష్ట్రపతి గవర్నరును అవధికి మునుపే వెనుకకూ పిలిపించుకొనవచ్చును వారికి పార్లమెంటు నిర్ణయించు జీతం, భత్యం నివసించేందుకు అధికారాగృహా (రాజభవన్) న్ని ఇస్తారు వీరి అధికారాలను ప్రశ్నించడానికి వీలులేదు మరియు క్రిమినల్ సంబంమధమైన వివాదాలను గురించి విచారించకూడదు.

అధికారాలు :

గవర్నరు రాష్ట్ర కార్య నిర్వహణాశాఖకు రాజ్యాంగబద్ధమైన అధిపతి అయితే వాస్తవంగా ముఖ్యమంత్రితో కూడిన మంత్రిమండలి కార్య నిర్వహణాధికారాలను కలిగివుంటారు. అయినా గవర్నరు అధికారాలు ఈ క్రిందివిధంగా కలవు.

కార్య నిర్వహణాధికారాలు : వీరు కార్య నిర్వహణాధికారి. రాష్ట్రంలో ముఖ్య మంత్రి అతని సలహాపై ఇతర మంత్రులను నియమిస్తారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషనరునూ నియమిస్తారు. అన్ని విశ్వ విద్యాలయ కులపతిగా వుంటారు విశ్వవిద్యాలయాల ఉపకులపతులను మిగతా అధికారులను నియమించు అధికారం కలదు.

శాసన నిర్మాణాధికారాలు: సమావేశాలను ఏర్పాటు చేయడం వాయిదా, వేయడం, ముఖ్యమంత్రి సిఫారస్సులపైన విధానసభను రద్దు చేయు అధికారం కలదు. విధానసభను ఒకరిని విధానపరిషత్తుకు ఆరోవంతు సభ్యులను నియమించు అధికారాన్ని పొందారు. శాసనాంగం అంగీకరించి శాసనానికి సంతక చేయుట, నిలిపి వేయు అధికారం కలదు. అవసరమైతే రాష్ట్రపతి సంతకానికి పంపించడం చేయవచ్చు.

> **చర్చించండి :**
> రాష్ట్ర ఆదేశాలను గవర్నర్ ఆజ్ఞానుసారం అని, దేశ ఆదేశాలను రాష్ట్రపతి ఆజ్ఞానుసారం అని విడుదల చేస్తారు. ఎందుకు? మీ ఉపాధ్యాయులతో చర్చించండి.

ఆర్థికాధికారాలు : గవర్నరు సంతకం లేకుండా ఆర్థిక బిల్లులను విధానసభలో ప్రవేశపట్టడానికి వీలులేదు. రాష్ట్ర ఆర్థిక కమీషనరును, ప్రణాళిక సంఘాన్ని నియమించు అధికారాన్ని పొందివున్నారు. రాష్ట్ర అత్యవసర నిధి వీరి అధీనంలోవుంది. కరువు భూకంపంవంటి ఆకస్మిక సంఘటనలను భరించడానికి ఈ నిధినుంచి డబ్బును విడుదల చేయు అవకాశం కలదు.

న్యాయాధికారాలు : అపరాధం చేసి శిక్ష విధింప బడిన వారికి క్షమాభిక్షనుపెట్టడు శిక్షను తగ్గించడం, వాయిదా వేయడం లేదా శిక్షను వేసిన మార్చడం వంటి అధికారాలు కలవు రాష్ట్ర అడ్వకేట్ జనరల్ జిల్లా న్యాయాజలను నియమించు అధికారం కలదు.

విచక్షణాధికారం : రాష్ట్రముఖ్యమంత్రిని నియమించునప్పుడు విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు శాసన సభ అంగీకరించిన శాసనాన్ని గవర్నరు సంతకానికి పంపినప్పుడు రాష్ట్రంలో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడినప్పుడు లేదా వైఫల్యాల ఏర్పడితే రాష్ట్రపతికి నివేదికను పంపించి రాష్ట్రపతిపాలనను విధించమని కోరవచ్చు, ముఖ్యమంత్రి మంత్రిమండలిని రద్దుపరచవచ్చు విధాన సభను రద్దు చేయవచ్చును.

రాష్ట్ర మంత్రిమండలి :

మన రాజ్యాంగం రాష్ట్రంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రిమండలిని ఏర్పాటు చేసే అవకాశాన్ని కల్పించారు. మంత్రిమండలి గవర్నరు కార్య నిర్వహణలో సహాయం చేసూ విధానసభకు బాధ్యత వహిస్తారు. ఈ మంత్రిమండలి అనేక కార్యాలను నిర్వహిస్తుంది. అవి ఏమిటంటే (1) ప్రభుత్వ విధానాలను నిర్ణయిస్తుంది (2) రాష్ట్ర ఆదాయ వ్యయాలను తయారుచేసి శాసన సభలో ప్రవేశ పెట్టునట్లు చేస్తుంది. (3) రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషనరు, సభ్యులు, లోకాయుక్త అధ్యక్షులు మొదలగు అధికారులను నియమించునప్పుడు గవర్నరుకు సిఫారస్సు చేస్తుంది. (4) ప్రతి ఒక్క మంత్రిని తమశాఖకు సంబంధించిన పనులను పరిశీలన చేసి, వాటి మధ్య సమన్వయాన్ని కల్పించడం ఇదే విధంగా మంత్రిమండలి రాష్ట్ర వాస్తవిక కార్యాంగంగా కార్యాలను నిర్వహిస్తుంది.

ముఖ్యమంత్రి : ముఖ్యమంత్రి కూడా రాష్ట్ర ప్రభుత్వాధి నేత. రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి లేదా పతనం వారి వ్యక్తిగత ప్రవర్తనపై ఆధారపడివుంటుంది రాష్ట్రానికి సంబంధించిన అన్ని అధికారాలు వీరికి వుండి, రాష్ట్ర మంత్రిమండలి నిర్దేశకుడిగానూ ఆసంఖ్యలో మెజారిటీ పార్టీ నాయకుడుగానూ, రాష్ట్ర శాసనాంగంలోని ఏదైనా ఒక సభ సభ్యత్వాన్ని కలిగి వుండాలి. సభలో సభ్యత్వం లేని వ్యక్తి కూడ ముఖ్యమంత్రి పదవిని అదింష్టించడానికి అవకాశం వుంటుంది. అయితే వ్యక్తి బాధ్యతలను స్వీకరించిన నాటినుంచి ఆరునెలల లోపుగా ఒక సభలోనైనా సభ్యుడిగా ఎన్నిక కావలసిసి వుంటుంది.

> **కార్యాచరణం**
>
> మనపటి మన రాష్ట్ర ముఖ్యమంత్రుల పైర్లు, అవధుసను తెలిపే పట్టిక తయారు చేయండి.

ముఖ్యమంత్రి అధికారాలు :

1. మంత్రుల పట్టీ తయారు చేసి, గవర్నరుకు సిపారస్సు చేస్తారు.
2. మంత్రులకు శాఖలను కేటాయిచడం, పునర్వ్యవస్థీకరణకు సలహానివ్వడం.
3. ప్రభుత్వానికి నిష్టావంతుడుగా లేనివారిని, మంత్రిమండలికి విరుద్ధంగా ప్రవర్తించువారిని, క్రిమినల్ నేరం చేసినవారిని, మంత్రిమండలి నుంచి తొలగించవలసినదిగా గవర్నరుకు సిఫారస్సు చేస్తారు.

4. ప్రభుత్వాధి నేత అయి నీతి నియమాలు రచించడంలో ప్రముఖ పాత్ర వహిస్తారు.

5. మంత్రిమండలి సమావేశాలకు అధ్యక్షత వహించి సభను ఏర్పరచడం, వాయిదా వేయు అధికారాన్ని కలిగివుంటారు.

6. వివిధ శాఖల కార్యదక్షతను పరిశీలించి, వాటిమధ్య సమన్వయాన్ని సాధిస్తారు.

7. కాలమితికి ముందుగానే విధాన సభను రద్దు చేయవలసినదిగా గవర్నరును కోరవచ్చు.

8. గవర్నరు – మంత్రి మండలి మధ్య ప్రధానమైన వారధిగా ఉంటారు.

9. గవర్నరుకు సలహాదారుడిగానూవుండి వివిధ అధిపతుల నియమకానికి తమ సలహాను ఇస్తారు.

సబార్డినేట్ కోర్టులు (ఆధీన న్యాయాలయాలు) :

1948లో ఏర్పరచిన న్యాయాలయాల సమ్మేళనం సబార్డినేట్ కోర్టులకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించంది. దీని పరిణామంగా రాజ్యాంగంలో సబార్డినేట్ కోర్టులు వాటి నిర్మాణం కార్యవ్యాప్తి తెలియజేయడ అమైంది ఈ న్యాయాలయాలు రాష్ట్రం నుండి రాష్ట్రానికి కొంచెం భిన్నగా ఉండి, వాటి ముఖ్యలక్షణాలు సామాన్యంగా ఒకే విధంగా వుంటాయి. న్యాయాలయాలను రెండు భాగాలుగా విభజించారు.

అవి ఏమిటంటే :

1. పౌర (సివిల్) న్యాయాలయాలు

2. అపరాధ న్యాయాలయాలు

1. పౌర న్యాయాలయాలు (Civil Court) : ప్రతి జిల్లాలోను సివిల్ కోర్టులుంటాయి. దీనికి జిల్లా జడ్జి అధిపతిగా ఉంటారు. ఈ న్యాయాధిపతిని హైకోర్టు ప్రధాన న్యామూరితో సంప్రదింపులు జరిపి, గవర్నరును నియమిస్తారు. ఈ న్యాయాధిపతి దేశం లేదా రాష్ట్రంలోని ఏదైనా న్యాయస్థానంలో 7 సంవత్సరాల కాలం అడ్వకేట్‌గా పని చేసిన అనుభవం గలవారై ఉండాలి. ఇతర న్యాయమూర్తులను పోటీ పరీక్షమూలకంగా నియమింపబడుతారు.

ఈ న్యాయాలయం పౌరుల వివాదానికి కారణమైన ఆస్తి భూమి డబ్బులు వ్యవహారం వివాహం, విడాకులు ఇతరవివాదాలకు సంబంధించిన విషయాలను విచారిస్తాయి. అంతేకాకుండా హైకోర్టులో విచారించు అధికారాన్ని పొందివుండడం వలన, క్రింది కోర్టులో ఇచ్చిన తీర్పులను పరిశీలించు అధికారాన్ని పొందివుంది. జిల్లాజడ్డి జిల్లాలలోవున్న సివిల్ కోర్టులన్నింటిపై పర్యవేక్షణ నియంత్రించు అధికారాన్ని కలిగి ఉంటారు ఈ న్యాయాలయ పరిధిలో ఈ క్రింది న్యాయాలయాలు కలవు.

1. సభార్డినేట్ జడ్జికోర్టులు (Court of Subordinate Judges)

2. అదనపు సబార్డినేట్ జడ్జికోర్టులు (Court of Additional Subordinate Judges)

3. మున్సిఫ్ కోర్టులు (Court of Muncif)

4. అదనపు మున్సీఫ్ కోర్టులు (Court of Additional Muncif)

క్రిమినల్ న్యాయాలయాలు లేదా దండాధికార న్యాయాలయం (Criminal Court) : ఏప్రిల్ 1, 1974లో క్రిమినల్ కోర్టులు అమలులోనికి వచ్చాయి. దీనిని జిల్లా దండాధికార న్యాయాలయం అని పిలువబడుతోంది. ఇది హైకోర్టు నియంత్రణలో ఉంటుంది. క్రిమినల్ కోర్టులో జిల్లాస్థాయిలో ఉన్నత న్యాయాలయాలు జిల్లా సైషన్స్ కోర్టు ఉంటుంది ఈ కోర్టులలో హత్య, దోపిడీ, దొంగతనం చేయడం మొదలైన నేరాలకు సంబంధించిన వివాదాలకు విచారణ జరుపుతుంది. ఈ న్యాయాలయం మరణ శిక్షను జీవావధి శిక్షను ఇచ్చే అధికారం కలదు అయితే ఈ కోర్టు ఇచ్చే మరణశిక్షకు హైకోర్టు ధృడపరచుతాయి అదేవిధంగా ఈ న్యాయాలయ తీర్పుకు విరుద్ధగా హైకోర్టులో అప్పీళ్ళు చేయవచ్చు ఈ న్యాయాలయ పరిధిలో ఇతర క్రిమినల్ న్యాయాలయాలు కలవు.

ముఖ్య మేజిస్ట్రేట్ కోర్టులు: ఈ న్యాయాలయానికి మరణశిక్ష, జీవావధి శిక్షను విధించు అధికారం లేదు అయితే 7 సంవత్సరాల శిక్షన విధించు అధికారం కలదు.

ప్రథమ శ్రేణి మేజి స్ట్రేట్ న్యాయాలయం : ఈ న్యాయాలయం అప్పీళ్ళను చేసుకొనే అధికారాన్ని కలిగివుండి, మూడు సంవత్సరాల వరకు శిక్ష విధించడం లేదా 5,000/- రూపాయల జరిమానా విధించు అధికారాన్ని లేదా రెండునూ విధించు అధికారాన్ని కలిగి వుంది. ఇదేకాకుండా కింది మేజిస్ట్రేట్ న్యాయాలయాలు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా అప్పీళ్ళను విచారిస్తాయి.

ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్ కోర్టులు : ఈ న్యాయాలయం రెండు సంవత్సరాల వరకు శిక్షను విధించడం మరియు 1000/- రూపాయల వరకు జరిమానా విధించుట లేదా రెండింటిని విధించు అధికారాన్ని కలిగివుంటాయి.

తృతీయ శ్రేణి మేజిస్ట్రేట్ కోర్టులు : ఈ న్యాయాలయం తక్కువ అధికారాన్ని కలిగివుంది. ఒక నెల జైలు శిక్ష లేదా 50/- రూపాయలు జరిమానా లేదా రెండింటిని విధించు అధికారాన్ని కలిగి వుంటాయి. అయితే ద్వితీయ, తృతీయ శ్రేణి మేజిస్ట్రేట్ న్యాయాలయాలకు అప్పీళ్ళను స్వీకరించు అధికారంలేదు.

జిల్లా మరియు సెషన్స్ న్యాయాలయం వేరే వేరే కాకుండా ఒక్కటిగా వుంటే ఈ రెండు న్యాయాలయాలకు ఒక్కరే జడ్జిగా కార్యాన్ని నిర్వహిస్తారు, సివిల్ వివాదాలు విచారణ జరుపు సందర్భంలో జిల్లా న్యాయాలయాలను క్రిమినల్ వివాదాల విచారణ జరుపు సందర్భంలో సెషన్స్ న్యాయాలయం అని పిలుస్తారు.

కార్యకలాపం :
మీకు దగ్గరలోని న్యాయాలయాన్ని సందర్శించి అక్కడ జరిగే వాదోపాదాలను గమనించండి, ఉపాధ్యాయులతో చర్చించండి.

రెవెన్యూ కోర్టులు

ప్రతి ఒక్క జిల్లా కూడా రెవిన్యూకోర్టులు కలిగి వుంటుంది ఇవి రెవెన్యూకు సంబంధించిన వివాదాలను విచారణ, భూరికార్డు మొదలగు వాటిపై విచారణను నడిపిస్తుంది. రెవిన్యూకోర్టులు ఈ కింది కోర్టులను కలిగివుంటుంది.

తహసిల్దార్ కోర్టులు : రెవెన్యూ న్యాయాలయంలోనికి కింది కోర్టులు అనగ తహసీల్దార్ న్యాయాలయం తహసిల్దార్ న్యాయాధిపతిగా వుంటారు. ఈ న్యాయాలయాన్ని తాలుకా మేజిస్ట్రేట్‌కోర్టు అని పిలుస్తారు.

> **మీరు తెలుసుకోండి :**
> పరిపాలనా దృష్టితో కర్నాటక రాష్ట్రం నాలుగు విభాగాలు కలిగి ఉంది.
> 1) బెంగళూరు 2) మైసూరు
> 3) కలబురగి 4) బెళగావి

జిల్లా ఉప విభాగాధికారుల న్యాయాలయం : తహసిల్దార్ న్యాయాలయాల నిర్ణయాలు, తీర్పులకు వ్యతిరేకంగా వేసిన అప్పీళ్ళను ఉప విభాగాధికారుల న్యాయాలయం స్వీకరంచి విచారణ జరుపుతుంది. సహాయ కమీషనర్ (Assistant Commissioner) ఈ న్యాయాలయ న్యాయాధీశుడవుతారు.

జిల్లా రెవెన్యూ న్యాయాలయం లేదా జిల్లా మేజిస్ట్రేట్ న్యాయాలయం : ఈ న్యాయాలయం జిల్లా కోర్టులోవుండి తహసీల్దార్, ఉపవిభాగాధికారులు న్యాయాలయాలు ఇచ్చు తీర్పులకు వ్యతిరేతంగా అప్పీళ్ళను స్వీకరించి, విచారణ జరుపుతుంది. జిల్లాధికారి (Deputy Commissioner) ఈ న్యాయాలయ ప్రధాన జడ్జి.

కమీషనర్ న్యాయాలయం : కమీషనర్ న్యాయాలయం జిల్లా మేజిస్ట్రేట్ న్యాయాలయాలు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా అప్పీళ్ళను స్వీకరించి, విచారణను జరుపుతుంది. వీటి జడ్జిగా రాష్ట్ర స్థాయి విభాగాధికారులు ఉంటారు.

రెవెన్యూమండలి : ఇది రెవెన్యూ అప్పీళ్ళకు సంబందించినంత వరకు అత్యున్నత న్యాయాలయం ఈ న్యాయాలయం. సబార్డినేట్ రెవన్యూ కోర్టులు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేతంగా చేసిన అప్పీళ్ళలను స్వీకరించి, విచారణ, చేయు అధికారం కలదు, రెవెన్యూకార్యాధ్యక్షుడు దీని ప్రముఖులు. శ్రేష్ఠ న్యాయాలయం ఆధ్వర్యంలో వీరు కార్యం నిర్వహిస్తారు.

జనతా (ప్రజా) న్యాయాలయాలు : (లోక్ అదాలత్)

భారతదేశంలో న్యాయాలయాలలో తీర్పువెలువడడానికి చాలాసమయం పడుతుంది. ఖర్చు కూడా అధికంగా వుంటున్నది. దీనిని ఉద్దేశించి, అప్పీళ్ళను త్వరితంగానూ, తక్కువ ఖర్చుతోనూ జరిపించడానికి జనతా న్యాయాలయాలు 1985లో అమలు లోనికి వచ్చాయి. ఒక నిర్దిష్ట విషయంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు మధ్యగల వివాదాలకు రాజీ కుదర్చడం లేదా పరిష్కరించు ఉద్దేశ్యాన్ని కలిగివుంటుంది.

ఈ న్యాయాలయాలు గుజరాత్, ఢిల్లీ, కర్నాటక మొదలయిన కొన్ని రాష్ట్రాలలో కార్యాన్ని నిర్వహిస్తున్నాయి. సుప్రీంకోర్టులోని కొందరు న్యాయాధిపతులు, సమాజ సేవకులు, యువ న్యాయశాస్త్రపట్టభద్రులు ఈ న్యాయాలయ స్థాపనకు పునాది వేశారు. రాష్ట్ర ఉన్నత న్యాయాలయం మరియు వేరే ఏదైనా న్యాయాలయంలోని పరిష్కరించకుండా ఉన్న వివాదాలను ఈ న్యాయాలయం ద్వారా పరిష్కరించుకొనవచ్చును. ఇది ప్రముఖంగా మూడు గుణాలను కలిగివుంది.

1) సంధి కుదర్చడానికి ఎక్కువ ఆసక్తిని కలిగివుంది.

2) తీర్పులు త్వరగా, తక్కువ ఖర్చుతో కూడివుంటాయి.

3) ఇతర న్యాయాలయాల పని భారాన్ని తగ్గిస్తుంది.

ఈ న్యాయాలయం కొన్ని ప్రకరణలకు సంబంధించిన ప్రమాద (ఆక్సిడెంట్స్) భూస్వాధీనం, బ్యాంకింగ్ సంబంధించిన ప్రకరణలు వివాహ మరియు జీవిత భవ్యాన్ని, కార్మికుల సమస్యలకు మొదలైన సమస్యలను పరిష్కరిస్తుంది ఈ న్యాయాలయాలు జిల్లా న్యాయాలయ సేవా అధికారం మరియు తాలూకు న్యాయాలయ సేవా సమితిచే రచింపబడిన న్యాయాలయాలు గావున్నాయి దీనిలో ఇద్దరు సంధాన కర్తలుగా ఉంటారు.

ఈ విధంగా లోక్ అదాళలత్‌లో ఇచ్చిన తీర్పు అంతిమం దీని విరుద్ధగా హైకోర్టుకు అప్పీళ్ళు చేసుకొనే అవకాశం లేదు. ఈ తీర్పుకు రెండు ప్రక్కల కక్షిదారులు బద్దులుగా ఉండాలి. ఇది ఇచ్చిన తీర్పు పౌర న్యాయాలయాలు ఇచ్చిన తీర్పు అంత గౌరవాన్ని కలిగి అంటుంది.

అభ్యాసాలు

I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.

1. భారతదేశం __________ రాష్ట్రాలను మరియు __________ కేంద్ర పాలితప్రాంతాలను కలిగివుంది.
2. రాష్ట్ర విధానసభకు ఒక ఆంగ్లో ఇండియన్‌ను __________ నియమిస్తారు.
3. కర్నాటక రాష్ట్రవిధాన పరిషత్ __________ సభ్యులను కలిగివుంది.
4. రాష్ట్ర మంత్రిమండలం __________ మరియు __________ ను కూడివున్న నైజ కార్య నిర్వాహక శాఖగా వుంది.
5. గవర్నరును __________నియమిస్తారు.

6. రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను __________ నియమిస్తారు.

7. క్రిమినల్ న్యాయాలయం __________ లో అమలులోనికి వచ్చింది.

8. రెవెన్యూ న్యాయాలయాలలో కింద ఉన్న న్యాయాలయం అనగా __________ న్యాయాలయం.

II. ఈ క్రింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానమివ్వండి.

1. రాష్ట్ర విధానసభ నిర్మాణం తెల్పండి.

2. రాష్ట్ర విధాన పరిషత్ సభ్యులు ఏ రంగాల ప్రతినిధుల కలిగివుంటుంది.

3. గవర్నర్ అర్హత, అధికార అవధిని తెల్పండి.

4. ముఖ్యమంత్రిని గురించి రాయండి.

5. పౌర న్యాయాలయ ఆధీనంలోవుండే సబార్డినేట్ న్యాయాలయాలు ఏవి?

6. ప్రజా న్యాయాలయంను (లోక్ అదాలత్) స్థాపించు ఉద్దేశ్యం ఏమి?

III. కార్యకలాపాలు :

1. కర్నాటక విధాన సభ మరియు విధాన పరిషత్‌కు వెళ్ళి అక్కడ జరుగు కార్యకలాపాలను పరిశీలించండి.

2. రాష్ట్రశాసనసభ మాదరి మీ పాఠశాలలో పాఠశాల శాసన సభను ఏర్పాటు చేయండి.

3. మీకు దగ్గరలో వున్న న్యాయాలయాలకు వెళ్ళి న్యాయాలయాల కార్య కలాపాలను గమనించి ఒక నివేదికను తయారుచేయండి.

IV. కార్య ప్రణాళిక

1. మీ నియోజక వర్గ శాసన సభ్యులతో సభాకార్యకలాపాలను గురించి చర్చించండి.

2. ఇప్పటి వరకు ఉన్న రాష్ట్ర ముఖ్య మంత్రుల భావచిత్రాలను సంగ్రహించి, ఆల్బం తయారు చేయండి.

*****

అధ్యాయం-4

దేశ పరిరక్షణ

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- మన రక్షణాదళాలలోని భాగాలు, వాటి బాధ్యతలు.
- రక్షణా దళాల ముఖ్యకార్యాలయాలు, వాటి ప్రధానాధికారులు.
- రక్షణా రంగంలో దేశ రక్షణకు కల్గిన అభివృద్ధి.
- రక్షణా దళాలతో పాటు రెండవ రకం రక్షణావ్యవస్థ – భాగాలు.

మీరు ఇంతకు ముందే తెలుసుకున్న విధంగా మనదేశం విదేశీయుల ఆక్రమాలకు గురి అయి అనేకుల పోరాటం త్యాగం, బలిదాన వలన 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందింది. స్వతంత్ర భారతదేశం మరొకసారి విదేశీయుల ఆక్రమణలకు గురికాకుండా రక్షించడం మన ప్రథమ కర్తవ్యం. ఇదే సమయంలో మన రక్షణ వ్యవస్థను పటిష్ట పరచి శత్రువుల బారి నుండి రక్షించవలసివుంది.

భారతదేశం సుమారు 15,200 కి. మీ భూసరిహద్దు ప్రదేశం 7516.50 కి. మీ సముద్ర తీరాన్ని కలిగి వుంది. పాకిస్తాన్, చైనా, భూటాన్, నేపాల్, బాంగ్లాదేశ, మయన్మార్ దేశాలు మనదేశం చుట్టూ ప్రక్కలా ఉన్నాయి. సముద్రంతో సంపర్కం కలిగివున్న దేశాలయిన ఇండోనేషియా, మలేషియా, కాంబోడియా ఫిలిపైన్స్, థాయ్‌ల్యాండ్, వియత్నాం, మాల్దీవులు కలవు. మనం శాంతిని కోరుకున్ననూ చుట్టు ప్రక్కల దేశాలు మనలను శాంతియుతంగా వుండడానికి భంగం కలిగిస్తున్నాయి. శాంతిప్రయత్నాలు ఒప్పందాల ద్వారా అన్ని సమస్యలకు పరిహారాన్ని కనుగొను ప్రామాణిక ప్రయత్నం భారతదేశం చేసిననూ ఈ దేశంలో అనుకున్నట్లు ఫలితం లభించడంలేదు అందువలన మనదేశాన్ని మనం రక్షించుకోవాలి. దీనికి మన రక్షణాదళాల పాత్ర అపారమైంది.

మన రక్షణాదళాల నిర్మాణం :

మనదేశంలో భూసేన, నౌకాసేన, వాయుసేనలు ఉన్నాయి. భారతదేశ రాష్ట్రపతి ఈ రక్షనా దళాల ప్రధానాధికారి. బూసేన ప్రదానాధికారిని జనరల్ అని నౌకాసేనాధికారిని 'అడ్మిరల్' అని వాయుసేనాధికారిని ఏర్‌చీఫ్ మార్షల్ అని పిలుస్తారు. 2001లోఈ విభాగాల సమన్వయానికి చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్సే స్టాఫ్ అను అధికారిని నియమించారు. దేశ రక్షణాశాఖమంత్రి ఈ మూడు విభాగాల (భూసేన, వాయుసేన, నౌకాసేన) కార్యాలను సమన్వయ పరుస్తారు. అంతే కాకుండా మూడు దళాల కార్యాలను ఆయాదళాల అధిపతులు నిర్వహిస్తారు. రక్షణా దళాల ప్రతి విభాగం తన్నదే అయిన శిక్షణ కేంద్రాలను కలిగి వున్నాయి.

రక్షణా సచివాలయ ప్రధాన కార్యాలయం డిల్లీలో కలదు ఈ సచివాలయం నాలు ఉపవిభాగాలను కలిగివుంది. (1) రక్షగా విభాగం (2) రక్షణా ఉత్పాదనా విభాగం (3) రక్షణా పరిశోధన మరియు అభివృద్ధి విభాగం (4) నివృత్తి సేనా సంక్షేమ విభాగం.

భారతీయ సైనిక దళం :

సైనిక దళం ప్రధాన కార్యాలయం డిల్లీలోకలదు. దీని ప్రధానాధికారిని జనరల్ అని పిలుస్తారు. అతనికి లెఫ్టినెంట్ధ జనరల్, మేజర్ జనరల్ బ్రిగేడియర్ సైనికదళాల కార్యదర్శి మిలిటరీ ఇంజనీయర్ సహాయకులుగా వుంటారు. సైనిక దళం, అశ్వదళం, ఫిరంగిదళం, ట్యాంకులతో కూడి వుంటుంది అంతే కాకుండా రవాణా మరియు ఇంజనీరింగ్ విభాగాలు కలవు. పరిపాలనా సౌలభ్యంకోసం భారతీయ సైనిక దళాన్ని ఏడు కమాండులుగా విభజించారు, ఈ విభాగాలు వాటి కార్యాలయాలు కింది విధంగా కలవు.

1. పశ్చిమ కమాండ్ – చాందిమందిర్ (చండీఘర్)
2. తూర్పు కమాండ్ – కోల్కత్తా (పశ్చిమ బెంగాల్)
3. ఉత్తర కమాండ్ – ఉదయ్‌పూర్ (కాశ్మీర్)
4. దక్షిణ కమాండ్ – పూణే (మహారాష్ట్ర)
5. కేంద్ర కమాండ్ – లక్నో (ఉత్తర ప్రదేశ్)
6. తర్ఫీదు కమాండ్ – మావ్ (మధ్య ప్రదేశ్)
7. వాయువ్య కమాండ్ – జైపూర్ (రాజస్థాన్)



భూసైనిక దళం

ఈ కమాండ్‌లను తిరిగి వలయం (ఏరియా) మరియు ఉపవలయాలుగా విభజించారు కమాండ్‌ల ప్రధానాధికారి లెఫ్ట్ నెంట్ జనరల్ అని, వలయ అధికారిని మేజర్ జనరల్ అని, ఉపవలయ అధికారిని బ్రిగేడియర్ అని పిలుస్తారు పూణా నగరానికి దగ్గరలోవున్న ఖడ వాస్లాలో నేషనల్ డిఫెన్స్ అకాడెమి, ఉదకమండలం దగ్గరలోగల వెల్లింగ్టన్‌లోని రక్షణా సేనా సిబ్బంది కళాశాల, న్యూఢిల్లీలోని జాతీయ రక్షణా కళాశాల, డెహరాడూన్‌లోగల భారతీయ మిలిటరి అకాడమి, చెన్నైలోగల అధికారుల తర్ఫీదుశాల మొదలగునవి ప్రముఖ తర్ఫీదు కేంద్రాలు.

భూ సైనిక దళం కార్యాలు ఏవనగా వెలుపల దేశాల దాడినుంచి దేశ సరిహద్దును సమగ్రతను కాపాడడం. ఇప్పుడున్న భౌగోళిక రాజకీయ సామాజిక వైజ్ఞానిక పరిసరంపై రక్షణ చాలా పెద్ద సమస్యగావుండి అవేకాకుండా సైనికదళం ఎల్లప్పుడు ఎటువంటి సవాళ్ళసైనా స్వీకరించేందుకు సన్నిద్ధంగా వుంటుంది దేశం లోని అతి విస్తార మైన తీర ప్రాంత రక్షణ, ప్రకృతి వైపరి త్యాలను ఎదిరించు కార్యాలను నిర్వహించుచున్నది.

భారతీయ నౌకాదళం :

ప్రపంచంలోని అతి పెద్ద జల భాగాని కలిగివున్న భారతదేశం పొడవైన తీర ప్రదేశాన్ని అండమాన్ నికోబార్ లక్షద్వీపాలతో కూడివుంది. వీటిని రక్షించడానికి పటిష్టమైన నౌకాదళం కలదు. దీని ప్రధాన కేంద్రం ఢిల్లీలో కలదు దీని ప్రధానాధికారి రాష్ట్రపతి.

మన నౌకాదళాన్ని మూడు ప్రాంతీయ (area) కమాండులుగా విభజించారు అవి (1) పశ్చిమ నౌకా కమాండ్ (కేంద్ర కార్యాలయం–ముంబై) 2. తూర్పు కమాండ్ (కేంద్ర కార్యాలయం–విశాఖపట్టణం). 3. దక్షిణకమాండ్ (కేంద్ర కార్యాలయం–కొచ్చిన్ లుగా విభజించారు. అంతే కాకుండా భారతదేశ నౌకా దళానికి రెండు ప్లీట్లు వున్నాయి పశ్చిమ ప్లీట్, తూర్పు ఫ్లీట్, విశాఖపట్టణం లో హిందూస్థాన్ నౌకా నిర్మాణ పరిశ్రమ కలదు. అవేకాకుండా కోల్కత్తా, గోవాలలో కూడ నౌకా నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ~~ఈ~~ నౌకా నిర్మాణ కేంద్రాలలో నౌకలను జలాంతరాములును, చిన్న పడవలను నిర్మిస్తారు.



నౌకాదళం

అరులియాండర్ వర్గానికి చెందిన ఫ్రిగ్రేట్స్ అనగా యుద్ధ నౌకలను ఐ. ఎన్. ఎస్ నీలగిరి, హిమగిరి, దేవగిరి, తారాగిరి వింధ్య గిరి, చక్రధారి (మార్చి 2012లో కొత్తిగా చేర్చబడినది) మరియు ఐ. ఎన్. ఎస్ గోదావరి సంచార సర్వే, నౌకాలను, తీర ప్రాంత నౌకాలను నిర్మించారు. ఇటీవలి రోజులలో భారతీయ మాదరి ఐ.ఎన్.ఎస్. విభూతి క్షిపణి నౌకాలను నిర్మించారు. వీటి ద్వారా భారతదేశం ఇటువంటి అత్యాధునిక యుద్ధ నౌకలను కలిగిన దేశాలలో ఆరవ దేశమన్న గౌరవానికి పాత్రురాలైంది.

భారతీయ నౌకాదళ నౌకాధికారులకొరకు రెండు తర్ఫీదు కేంద్రాలను ప్రారంభించారు అవి కేరళలోని ఐ. ఎన్. ఎస్ – వందుర్తి, మహారాష్ట్రలోని లోన్వాలలోని ఐ. ఎస్. ఎన్ శివాజి.

వైమానిక దళం :

భారతీయ వైమానిక దళం ఆధునీకరణ చెంది, తంత్రజ్ఞానంతో కూడిన అత్యుత్తమమైన సాధనాలను కలిగివుంది. అంతే కాకుండా శస్త్రాస్త్రాల వ్యవస్థ ఉత్తమ సంపర్క వ్యవస్త, గూఢచారి విధానం, శత్రువులను ఎదురించు, రక్షించుకొనుసామర్థ్యాన్ని కలిగివుంది. వైమానిక దళం అతి ముఖ్యమైన సాధనాలైన యుద్ధవిమానాలు యుద్ధ వైమానిక దళం గొప్ప మహత్వాన్ని కలిగివుంది.



వైమానిక దళం

భారతీయ వైమానిక దళం యుద్ధం శాంతి సమయంలో దేశానికి ధైర్యంగాను, పటిష్టంగానూ కార్యాన్ని నిర్వహిస్తుంది. సమగ్ర దేశ రక్షణ, భద్రత స్థిరత్వాన్ని కాపాడడంలో యశస్సును సాధించింది. వైమానిక దళ కేంద్ర కార్యాలయం ఢిల్లీలో కలదు. ఇది ఐదు పరిణామకారి (Operational) కమాండ్‌లను, రెండు ఔపచారిక (Functional) కమాండ్‌లను కల్గి ఉంది.

పరిణామకారి కమాండ్ (Operational)

1. పశ్చిమ కమాండ్ – ఢిల్లీ
2. తూర్పు కమాండ్ – షిల్లాంగ్ (మేఘాలయ)
3. కేంద్ర కమాండ్ – అలహాబాద్ (గుజరాతు)
4. ఈశాన్య కమాండ్ –గాంధినగర్ (గుజరాత్)
5. దక్షిణ కమాండ్ – తిరువనంతపురం (కేరళ)

మీరు పట్టీ చేయండి :
మాజీ సైనికులతో మనసైనిక దళం వ్యవస్థ గురించి సమాచారాన్ని సంగ్రహించండి.

ఔపచారిక కమాండ్ (Funcational)

1) తర్ఫీదు కమాండ్ – బెంగళూరు (కర్ణాటక) 2) నిర్వహణా కమాండ్ – నాగపూర్ (మహారాష్ట్ర)

ఇవే కాకుండా వైమానిక దళంకు తర్ఫీదునిచ్చు నాగపూర్ (మహారాష్ట్ర) రెండు ప్రముఖ కేంద్రాలు ఏమిటంటే బెంగళూరు, హైదరాబాదు, అదే విధంగా వైమానిక దళానికి ఎన్నిక కాబడి విమానాలను నడిపే తర్ఫీదు పొందడానికి విశేషమైన ఒక శిక్షణ అకాడమిని దుండిఘాట్‌లో ప్రారంభించారు పరిపాలన మరియు సాంకేతిక శిక్షణ నిచ్చు కేంద్రాలను బెంగళూరు, కోయం బత్తూరులలో కలవు. మన వైమానిక దళం ఒక వెయ్యి కన్నా ఎక్కువ విమానాలను హెలికాప్టరులను కలిగి వుంది అందులో ప్రముఖమైన విమానాలు కెన్‌బెరా, హంటర్, అజిత్, మిగ్ 21, మిగ్ 23, మిగ్ 25, మిగ్ 27, మిగ్ 29, మిరాజ్ 200 మొదలగునవి.

మీకు తెలిసుండనీ 3 రక్షణా దళాల సేనాధికారులు		
1. సైనిక దళం	**2.** నౌకాదళం	**3.** వైమానిక దళం
a) జనరల్	a) అడ్మిరల్	a) ఏర్ చీప్ మార్షల్
b) లెఫ్టినెంట్ జనరల్	b) వైస్ అడ్మిరల్	b) ఏర్ మార్షల్
c) మేజర్ జనరల్	c) రియర్ అడ్మిరల్	c) ఏర్ వైస్ మార్షల్
d) బ్రిగేడియర్	d) కమొడోర్	d) ఏర్ కమాండర్
e) కర్నల్	e) క్యాప్టన్	e) గ్రూప్ కమాండర్
f) లెఫ్టినెంట్ కర్నల్	f) కమాండర్	f) వింగ్ కమాండర్
g) మేజర్	g) లెఫ్టినెంట్ కమాండర్	g) స్క్వాడ్రన్ లీడర్
h) క్యాప్టన్	h) లెఫ్టినెంట్	h) ఫ్లైట్ లెఫ్టినెంట్
i) లెఫ్టినెంట్	i) సబ్ లెఫ్టినెంట్	i) ఫ్లైయింగ్ ఆఫీసర్.

సేనా నియామకం: భారత దేశ ప్రతి పౌరుడు తానే స్వయంగా అతడు ఆమె ఏ కులం, మతం వర్గానికి, సముదాయానికి చెందిన వారైన బేధ భావం లేకుండా సేనలో చేరవచ్చు. అయితే ప్రభుత్వం నిర్ణయించిన కొన్ని శారీరక మానసిక, ఆరోగ్య విద్య మొదలైన సామాన్య అర్హతలను ఆ ఉద్యోగానికి కావలసిన సాంకేతిక విద్య వంటి విశేష అర్హతలు కలిగి వుండాలి.

భూసైనిక దళంలో కిందిస్థాయి ఉద్యోగాలకు నియమించునపుడు దేశ, కేంద్ర పాలిత ప్రదేశాలలో నియమింపబడుటకు ఇష్టపడు పురుషుల సంఖ్యకు అనుగుణంగా (The Recruitable Male Population (RMP) నియమించడం జరుగుతుంది వైమానిక దళానికి అర్హులైన అభ్యర్థులను ఎన్నిక మరియు రిజిస్ట్రేషన్ ద్వారా జరుగుతుంది. ఇది కేంద్ర వైమానిక దళం ఎన్నిక మండళి ద్వారా (Central

Airmen Selection Board (CASB) జరుగుతుంది నౌకాదళ నావికుల నియామకం నౌకదళ నియామత సంఘ ద్వారా జరుగుతుంది. (Naval Recuitment Organisation (NRO) దీని బాధ్యత మానవ సంపన్మూల యోజనం, నౌకదళ కేంద్ర కార్యలయ నిర్దేశనాలయంగా ఉంటుంది. ఇదికాకుండా ఈ మూడు దళాలకు మహిళలను నియమించు వప్పుడు మహిళా నియామక విశేష యోజనం ద్వారా జరుగుతుంది. (Women Special Scheme (WSES) నౌకాదళం నావకుల నియామకం నౌకాదళ నియాయక సంస్థ ద్వారా నిర్వహించబడుతుంది దీని భాద్యత మానవ సంపన్మూల యోజన నౌకాదళ కేంద్రకార్యాలయం నిర్వహిస్తుంది. ఇవే కాకుండా ఈ మూడు దళలకు స్త్రీల నియామకం జరుగునపుడు మహిళా సామా నియామక విశేష యొజన ద్వారా జరుతుంది.

రక్షణా ఉత్పాదన: రక్షణా ఉత్పాదన కర్యకలాపాలను రెండు భాగాలుగా విభజించారు మొదటిది ప్రభుత్వంచే నడిపించు కార్యాగారాలు, ప్రభుత్వ రక్షణా విభాగంనడి పించు కర్మాగారాలు, దానిలో మొదటిది పదార్థాలు ఆయుధాలు ట్యాంకులు మొదలగువవి తయారు చేసే ప్రభుత్వరంగంలోని కర్మాగారాలు. ఓడలు విమానాలు భూవాహనాలైన బుల్ డోజరులు, సబ్‌మెరిన్‌లు, క్షిపణులు మొదలైనవి తయారు చేస్తారు.

> **మీరు తెలుసుకోండి**
>
> ప్రభుత్వ అధీనంలోని కర్మాగారాలు
>
> 1954 – BEL (Bharath Electronics Ltd)
>
> 1964 – HAL (Hindusthan Aeronautics Ltd)
>
> 1964 – BEML (Bharath Earth Movers Ltd
>
> 1970 – BDL (Bharath Dynamics Ltd- etc)

మన రక్షణా సిద్ధత మరియు పరిశోధనాభివృద్ధి: ప్రస్తుతం మన రక్షణా దళం అనేక సవాళ్ళను ఎదురించవలసి వస్తున్నది అందువలన దేశ సరిహద్దును రక్షించడంలో మన సైనికులు ఎల్లప్పుడూ సిద్ధంగావుంటారు. మన సైనికదళం ప్రపంచంలో 4వ స్థానాన్ని, నౌకాదళం 5వ స్థానాన్ని వైమానిక దళం 5వ స్థానాన్ని పొందివుంది.

మన సైన్యాన్ని పట్టిష్టం చేయడానికి కారవార దగ్గర సీబర్డ్ నౌకాకేంద్రాన్ని ప్రారంభించారు, అంతేకాకుండా 1958 లో రక్షణా పరిశోధనా మరియు అభివృద్ధి సంస్థను (DRDO- Defence Research and Development Organisation) స్థాపించి, భూమి నుంచి భూమికి పంపించు క్షిపణు లయిన పృథ్వి, త్రిశూల్, ఆకాశ్ నాగ్ అగ్ని 1,2,3,4,5 అను అత్యాధునిక క్షిపణులను కలిగివుంది. 19 ఏప్రిల్ 2012లో అగ్ని 5ను వెయ్యి కి. మీ. ల గురిని కలిగివున్న క్షిపణిని ప్రయోగించారు సబ్‌మెరిన్ ఆంటి సబ్ మెరిన్ తంత్రజ్ఞానాన్ని అభివృద్ధి చేసి, భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల కోవకు చేరింది. (Elite Countries అమెరికా, రష్యా, బ్రిటిష్, ఫ్రాన్స్ మరియు ఇతర దేశాలు)

భోఫోర్స్ ఫిరంగులను కార్గిల్ యుద్ధంలో (భారత దేశం పాకిస్తాన్) సమర్థవంతంగా ఉపయోగించాయి. సమయం వస్తే అణ్వస్త్రపోరాటాన్ని సమర్థవంతంగా ఎదురించగలం అన్న తంత్రజ్ఞానాన్ని పోక్రాన్ ప్రయోగం ద్వారా తెలియ జేశారు అంతేకాకుండా దేశం వివిధ ప్రదేశాలలో 55 రక్షణా ప్రయోగాలయాలను స్థాపించారు. అందు వలన మన దేశం హితాసక్తి ఉజ్వల భవిష్యత్తుకు మనం సైన్యంలో చేరాలి. మన సైనికుల వలే సర్వ త్యాగానికి సిద్ధంగా వుండాలి.

మీకిది తెలిసుండనీ:

కార్గిల్ యుద్ధం: 1999 భారత పాకిస్తాన్‌ల మధ్య 1999 మే, జూన్‌లో కార్గిల్ యుద్ధం జరిగింది. మే 16 వ పాక్ సైనికులు కాశ్మీరులోని అత్యంత ఎత్తైన ప్రదేశం వైమానిక దాడి జరపడం ప్రారంభించింది. దీనిని సమాధానంగా ఆపరేషన్ విజయ్ అను పైరుతో భారతదేశం తిరుగుదాడిని ప్రారంభించింది మొదట భారత సైన్యానికి ఓటమి కలిగింది. ఆ తరువాత పోరాటాన్ని తీవ్ర తరం చేసి బోఫోర్సు ఫిరంగులతో జూన్ 14వ ప్రతిదాడి చేయగా పాకిస్తాన్ ఒడిపోయి ముఖభంగం అయింది. ఇది ఒక చిన్న ప్రమాణంలో జరిగిన యుద్ధం అయిననూ ప్రపంచ దృష్టికి వచ్చింది శాంతి ప్రియమైన దేశమైన భారత దేశంపై దాడి చేసిన పాకిస్తాన్‌ను ఆక్రమణకారి దేశంగా ప్రపంచమొత్తం నిందించింది. ఈ యుద్ధం భారతీయులలో జాతీయ సమైక్యతను ప్రేరేపించింది.

ఈ యుద్ధంలో భారత దేశం సుమారు 30.000 మంది సైనికులు పాల్గొన్నారు. పాకిస్తాన్ వారి ఆక్రమణ కారుల సైనికుల సంఖ్య 5000 అని యుద్ధం తరువాత అంచనా చేశారు భారత దేశ సైనిక దళానికి సహాయంగా భారతీయ వైమానిక దళం ఆపరేషన్ సేఫ్ట్ కార్యాచరణను ప్రారంభించింది. సాగర్ జులై చివరి వారంలో భారత సైన్యం చివరి దాడిని ఆరంభించింది జులై 26లో పోరాటం నిలిపివేశారు పాకిస్తాన్‌పై విజయాన్ని సాధించిన దినాన్ని కార్గిల్ విజయ దివస్ (కార్గిల్ విజయోత్సవ దినం) అని భారతదేశంలో గుర్తించారు. ప్రతి సంవత్సరం జులై 26వ తేదీ ఈ దినంగా ఆచరిస్తున్నాం.

ద్వితీయ శ్రేణి రక్షణావ్యవస్థ:

మనరక్షణాదళాలకు సహాయం కోసం ద్వితీయ శ్రేణి రక్షణా వ్యవస్థను వివిధ సంస్థల ద్వారా కల్పించారు ఆ సంస్థలు:

1) ప్రాదేశిక సైన్యం (Territorial Army)
2) ఎన్ సి. సి (National cadet Corps)
3) తీర ప్రాంతపు రక్షణాదళం (Coastal Guard)
4) సరిహద్దు భద్రతా దళం (Border security Force)
5) పౌర రక్షణ దళం (Civil Defence)
6) గృహ రక్షణా దళం (Home Guards)
7) రెడ్‌క్రాస్ (Red Cross)

ప్రాదేశిక సైన్యం: (Territorial Army) : ఇది స్వల్పకాలిక ఒక స్వచ్ఛంద సంస్థ దీనిని 1949లో పార్లమెంటు చట్టం ప్రకారం స్థాపించారు దీనిలో వృత్తిపరమైన సైనికులుండరు. కేవలం అభిరుచి కలిగిన పౌరులు తమ లౌకిక సమయాలలో సైనిక శిక్షణను పొందే, అవకాశాన్ని కల్పించారు ఉద్యోగస్తులు, 18 నుండి 42సంవత్సరాల వయస్సు కలవారు ఈ సర్వీసులలో చేరడానికి అర్హులు అత్యవసర పరిస్థితిని ఎదుర్కొను సమయం లోను ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ కార్యాన్ని నిర్వహిస్తుంది. ప్రతి సంవత్సరం నవంబరు నెల మూడవ శనివారం ప్రాదేశిక సేనాదినంగా నిర్ణయించారు.

ఎన్. సి. సి: (National Cadet Corps) ఎన్. సి. సి దేశంలో ఒక ప్రధాన యువశక్తి ఇది 1948లో స్థాపించారు దీనినిపాఠశాలలు కళాశాలలు విశ్వ విద్యాలయాల అభ్యర్థులు స్వయం ఆసక్తితో చేరుటకై ప్రారంభించారు. అయితే దీని ముఖ్య ఉద్దేశ్యం వ్యక్తిగత గుణాలను అభివృద్ధి పరచుకోవడం. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం స్నేహ భావాన్ని వెంపొందించుకోవడు ఆదర్మ స్నేహభావాలను పెంపొందించుకోవడానికి వీలు కలుగుతుంది. ఎన్. సి. సిలో రెండు విభాగాలు కలవు అవి ఏమటంటే సీనియర్ విభాగం కాలేజె విద్యార్థులకు అంటేపాఠశాల విద్యార్థులకు చేరుటకోసం కలవు. చాలా సౌలభ్యాలను ఒదిగించారు. అవి ఏవనగా.

- ఎన్.సి.సి శిక్షణ పొందినవారికి రక్షణా నౌకాదళంలో చేరడానికి విశేష అవకాశం.
- తర్ఫీదు విశిష్ట స్థానం పొందిన విద్యార్థులు వృత్తి విద్యా కాలేజీలలో రిజర్వేషన్ సౌలభ్యం.
- తర్ఫీదు సమయంలో ఆయుధాల శిక్షణను ఇవ్వడం.
- దూరంగా నడవడం (హైకింగ్)
- సాహస ప్రయాణం (ట్రైకింగ్)
- జారడం (గ్లైడింగ్)
- పర్వతారోహణం (స్కేలింగ్)



తీర ప్రాంత రక్షణాదళం: (Coastal Guards) : ఇదొక తాత్కాలిక మిలిటరి దళం అయింది. ద్వితీయ శ్రేణి రక్షణా వ్యవస్థలో ఇది చాలా ముఖ్యమైంది ఇది 1978 లో రచింపబడింది. ఇది సముద్ర సంబంధమైన దేశ హితా శక్తికి సంబంధించిన రక్షణాదళం అయింది ఇటీవల 7,616.5 సుమారు 7.5/ 6.5 కి.మీ తీరప్రాంత ప్రదేశ రషణా కార్యాన్ని నిర్వహిస్తుంది. ఈ రక్షణా దళం నౌకలకు వీరోచితమైన పేర్లను పెట్టారు అవి పుతార్, విక్రమ్, విజయ్ వీర అక్రమ సముద్ర వ్యాపారం దొంగరవాణావంటి అవ్యవహారాలను అర్థికట్టుటకు ఇది సహాయ కారిగావుండి, దీని ప్రధాన కార్యాలయం ఢిల్లిలో కలదు. దీనికి ఇక డైరక్టర్ జనరల్ ఉంటారు. ఈ విభాగం నాలుగు ప్రాదేశిక ముఖ్య కార్యాలయాలను కలిగివుంది. ముంబై, చైన్నై, గాంధినగర్, అండమాన్ నికో బార్‌లోని పోర్టు బ్లేయర్ లో స్థాపించారు.

సరిహద్దు భద్రతా దళం: (Border Security Force) : సరిహద్దు భద్రతాదళాన్ని 1965లో స్థాపించారు. ఈ సైనికులు మనదేశవు సుమారు 15200 కి. మీ సరిహద్దు ప్రదేశాలను భద్రంగా కాపాడుతారు. దీని శిక్షణా కేంద్రం బెంగళూరులోని యలహంకంలో కలదు. సరిహద్దు భాగాలలో అతిక్రమ అక్రమ ప్రవేశాలను దొంగరవాణాలలను అరికట్టడానికి ఇది సహాయకారిగా వుంది అంతేకాకుండా ఆంతరిక దృష్టితో అస్సాం రైఫిల్స్ ఇండో–టిబెటియన్ సరిహద్దు పోలీసు (ITBP) కేంద్ర ర్విజరు పోలీసు దళం (CRPF) భయోత్పాదన నిగ్రహ విశేషదళం కేంద్ర పారిశ్రామిక భద్రతాదళం (CISF) రైల్వే రక్షణాదళం (RPF) మొదలగునవి సహాయక సేనాదళాలును కార్యాన్ని నిర్వహిస్తున్నాయి.

పౌర రక్షణ: (Civil Defence) : దీని ముఖ్యగురి జీవరక్షణ లేదా నాగరిక జీవనాన్ని పరిరక్షించడం. పౌరుల ఆస్తిని నాశనం చేయడాన్ని నియంత్రించండం కర్మాగారాల ఉత్పాదనలపై జరుగు అక్రమాలను

అరికట్టడం. ఇది స్వచ్ఛంధసంస్థ ఈ పౌర రక్షణ కార్యకలాపాలు దేశంలోని సుమారు 22 భాగాలకు లేదా నగరాలకు నిర్బంధం చేసింధి ప్రస్తుతం 13 లక్షల పౌర రక్షణా స్వయం సేవకులలో 6.64 లక్షల మందికి శిక్షణ నివ్వడం జరిగింది.

కార్యాచరణం

మీ పాఠశాలలోని ఎన్.సి.సి. స్కౌట్స్ మరియు గైడులను కలిసి ఎక్కువ వివరాల గురించి నేరుగా అనుభవం పొందండి.

గృహరక్షణదళం (Home Guards) : గృహరక్షణదళం ఒక స్వయం సేవక శక్తిగావుంది. ఇది 1946లో మొదటి సారిగా అమలులోనికి వచ్చింది స్థానిక పోలీసులకు సహాయ కంగావుంది. ఇది పౌర సమాజంలో మత కలహాలను నియంత్రించడంలో శాంతి సువ్యవస్థను కాపాడడంలోను, ఎన్నికల సందర్భాలలో పోలీసులకు సహాయకారిగానూ వుంది ఈ దళాన్ని కొన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పరచుకొన్నాయి 1962లో చైనా భారత దేశాన్ని ఆక్రమించినప్పుడు అస్థిత్వంలో వున్న స్వయం సేవకుల యూనిఫారం ధరించి భారతీయ సైనికులలో చేరి పోరాడారు మన భారతదేశంలో సుమారు 5, 73, 793 గృహరక్షణదళం స్వయంసేవకులు ఉన్నారు. ఈ విభాగం దేశమంతలూ వ్యాపించివుంది.

రెడ్‌క్రాస్ (Red Cross) : రెడ్ క్రాస్ సంస్థ జాతీయ, అంతర్జాతీయ సంస్థగావుంది 1920లో భారతదేశ పార్లమెంటలో బిల్లును ప్రవేశ పెట్టడంద్వారా అమలులోనికి వచ్చింది దీని కేంద్ర కార్యాలయం న్యూఢిల్లీకలదు.

భారతదేశ రెడ్ క్రాస్ సంస్థ మానవీయ స్వయం సంస్థ గావుంది. సుమారు 700 శాఖలను కలిగి ఉండి దేశ రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలలో కలదు. భారతదేశ రాష్ట్ర పతి దీనికి అధ్యక్షుడు గవర్నరు రాష్ట్ర శాఖకు అధ్యక్షులు అంతేకాకుండా ఒక సెక్రటరీ జనరల్ ముఖ్య కార్యాన్ని నిర్వహిస్తారు. ఈ సంస్థ 19 సభ్యులతో కూడిన పరిపాలన మండలిని కలిగివుంది. ఒక కార్యాదర్శివుంటారు. 6 మంది సభ్యులను రాష్ట్రపతి సూచిస్తే మిగతా 12 మంది సభ్యులను రాష్ట్ర మరియు కేంద్ర పాలిత ప్రాంతాల శాఖలచేఎన్నుకోవడం ద్వారా ఎన్నుకోబడుతారు. రెడ్‌క్రాస్ సంస్థ మానవుని స్వయం సంస్థ అయినందువలన దేశంలో ప్రకృతిపై వైపరీత్యాలు అత్యవసర పరిస్థితి సందర్భంలో ప్రజలకు సహాయం చేస్తుంది. ఇది ఏ భేద భావం లేకుండా యుద్ధంలో గాయపడినవారికి, అనారోగ్యంతో భాధ పడేవారికి సేవలు అందిస్తుంది. ఈ సంస్థ 7 మూలభూత తత్వాలను కలిగివుంది. అవి (1) మానవీయత (2) నిష్పక్షపాతం (3) తటస్థం (4) స్వాతంత్ర్యం (5) స్వయంసేవ (6) ఐక్యత (7) విశ్వ వ్యాప్తం.

మన మూడు రక్షణా దళాలలోబాటు ద్వితీయ శ్రేణి రక్షణా దళాల వలన దేశం సురక్షితంగావుంది. మన సైనికులకు పోత్సాహం ఇవ్వడం ప్రతియొక్క పౌరుని సైనికులు దేశంకోసం తమ ప్రాణాలర్పించే వారికి గౌరవం ప్రోత్సాహం ఇవ్వాలి. ఈ దీనివల్లనే పరమవీరచక్ర, మహావీర చక్ర, వీరచక్ర మొదలైన ప్రశస్తులు సైనికులకు ఇస్తున్నారు. ఇటువంటి ప్రశస్తలు శాంతి సమయాలలో పౌరులకు ఇచ్చే అశోక చక్రానికి సరిసమానంగా వుంటుంది.

రక్షణా దళాలు-అంతర్జాతీయ శాంతి:

మన సైన్యదళాలు కేవలం దేశ రక్షణకు మాత్రమే పరిమితం విదేశాలలో శాంతి స్థాపనకు కృషి చేయడంవలన గౌరవాన్ని పొందాయి ఐక్యరాజ్య సమితి పర్య వేక్షణలో మన సైనికులు గార్జు, కొరియా, కాంగోశ్రీలంక మొదలైన దేశాలలో సేవను చేసి పేరు గడించారు. మన సైన్య సహాయంలోనే బాంగ్లాదేశం స్వతంత్ర్య దేశమయింది.

ఇలా యుద్ధసమయం లోనే కాకుండా శాంతి సమయాలలోనే మన రక్షణాదళాలు దేశం కోసం పని చేస్తాయి. వరదలు, కరువు భూకంపం తుఫాను మొదలన ప్రకృతి వైపరీత్యాలకు ప్రజలు గురి అయినప్పుడూ కష్టాలలో వున్నవారికి ఈ దళాలు సహాయపడుతాయి.

అభ్యాసాలు:

I. కింది ఖాళీలను సరియైన పదాలతో పూర్తి చేయండి:

1) మన రక్షణా నీతి ముఖ్య లక్షణం __________ కాపాడటం.

2) మన మూడు రక్షణా దళాలల సర్వసైన్యాధ్యక్షుడు __________

3) భూ సైనిక దళం ప్రధానాధికారిని __________ పిలుస్తారు.

4) రక్షణ సచివాలయ ప్రధాన కార్యాలయం __________ లో ఉంది.

5) హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం __________ లో ఉంది.

6) సరిహద్దు భద్రతా దళం తర్ఫీదు కేంద్రం __________.లో ఉంది.

7) భారతీయ రెడ్‌క్రాస్ సంస్థ __________సం.లో స్థాపించ బడింది.

II. ఈ కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానాలు రాయండి.

1) కారవార దగ్గర వున్న నౌకా కేంద్రాన్ని ఏమని పిలుస్తారు?

2) మన రక్షణాదళం నాలుగు కార్యాలయాలు ఏవి?

3) భారత సైనికదళం నిర్మాణల వివరించండి?

4) భారతీయ సైనికదళం కమాండులు ఏవి?

5) భారతీయ వైమానిక దళం కార్యాలను వివరించండి.

6) సైన్యం లో నియమించ బడడానికి అభ్యర్థులకు ఉండవలసిన అర్హతలు ఏవి?

7) ఎన్. సి. సి లక్ష్యా లేవి? వాటి సౌలభ్యాలు ఏవి?

8) భారతీయ రెడ్‌క్రాస్ సంస్థ సంనను వివరించండి.

III. కార్యకలాపాలు:

1) మన దేశం భద్రత మన సైనిక దళం పై వుంది అన్న అంశంపై ఒక వ్యాస రచనను ఏర్పరచండి.

2) మీకు దగ్గరలోవున్న రెడ్‌క్రాస్ సంస్థకు వెళ్లి అవి నిర్వహించు చున్న కార్యకాలాపాలును గురించి తెలుసుకోండి.

3) మాజీ సైనికులను పాఠశాలకు ఆహ్వానించి వారి అనుభవాలను తెలుసుకోండి.

IV. ప్రణాళికా కార్యకలాపం:

1) మన సైనిక దళం చిత్రాలను గీచి, పాఠశాలలో ప్రదర్శించండి

2) పాఠశాలలో రెడ్‌క్రాస్ సంస్థను ప్రారంభించి, నాగరికులకు సేవచేయండి.

3) యుద్ధ విమానాలు, యుద్ధనౌకల చిత్రాలను సేకరించండి.

*****

అధ్యాయం-5

జాతీయ సమైక్యత

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- జాతీయ సమైక్యత అర్థం.
- దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగించే అంశాలు.
- జాతీయ సమైక్యతను ప్రోత్సహించే అంశాలు.
- జాతీయ సమైక్యతను సాధించడంలో ఎదురయ్యే అడ్డంకులు

జాతీయత: దేశం అను పదంనుంచి 'జాతీయత' అను పదం వచ్చింది ఆధునిక విద్వాంసుల అభిప్రాయంలో జాతీయతను నిర్ణయించు అంశాలు. తాను నివసించుచున్న భూమిని మాతృ భూమి అని తెలుసుకొను జన సమూహ, ఆ జన సమూహంలో పరస్పర సోదరులన్న భావన, దేశ సుఖ దుఖాఃలలో సమానంగా పంచుకోవడం ఇటువంటి దేశ ప్రజల భావనను జాతీయత అని అంటారు.

అనాదికాలంనుండి భారతదేశమంతా నివసించుచున్న ప్రజలలో జాతీయ భావనలు ఉండడం కనబడుతుంది మనదేశం పై జరిగిన విదేశీ ఆక్రమాలకు విరుద్ధంగా పోరాడటాన్ని ప్రేరేపించింది. ఈ జాతీయ భావనే ఆంగ్లీయులకు వ్యతిరేక మన పోరాటానికి మూలస్ఫూర్తి ఇదే.



జాతీయ సమైక్యత: ఒక దేశంలోని ప్రజులు మనమం దరం ఒక్కటే అన్న భావననే జాతీయ సమైక్యత. దీని అర్థం వివిధ జాతి, మతం, సంస్కృతి, వివిధ భాషలు మాటాడే ప్రజలందరూ మనమంతా ఒకటే అని గుర్తించు కోనడం. ఈ విధమైన ఐక్యత శక్తి పరమైన దేశాన్ని కట్టడానికి చాలా మహత్వాన్ని కలిగిఉంది.

భారతదేశం విశాలంగా వుంది. ప్రపంచ జన సంఖ్యలో రెండవ స్థానాన్ని పొందివుంది. ఈ దేశంలో సుమారు 1652భాషలు ఉపభాషలను మాట్లాడు జనులు ఉన్నారు. దీనిలో 18 భాషలకు దేశ భాషలుగానూ మన రాజ్యాంగం అంగీకరించింది. మన దేశంలో అనేక ధర్మ మరియు మతాలు (హిందూ, ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, జైన సిఖ్ మరియు పార్శి) ఆచరణలో వున్న ఒక అద్వితీయ లక్షణంగావుంది. అదే విధంగా వివిధ వస్తులువు ఆహార పద్ధతి మరియు సామాజిక వ్యవస్థ ఉన్ననూ మనమందరం ఒక్కటే అన్న భావం కలిగివున్నాయి భౌగోళికంగా, నైసర్గికంగా వైవిధ్యం ఉన్నప్పటికి రాజకీయంగా ఒకటిగా ఒకే రాజ్యాంగ పరిధిలో అణిగి ఉన్నాయి.

భిన్నత్వంలో ఏకత్వం: భారతదేశం తన అనేక భిన్నత్వాల మధ్య ఐక్యత అనునది మూల పునాదిని కలిగిఉంది. భౌగోళిక, సామాజిక, భాష సంప్రదాయం రాజకీయం, ధర్మం, జనులు మరియు సంస్కృతుల మధ్య అనేక భిన్నత్వం కలిగి ఉన్ననూ హిమాలయంనుంచి కన్యాకుమారి వరకు భారతదేశం జీవన విధానంలో ఏకత్వాన్ని కలిగి ఉంది. ఏకరూప పరిపాలన వ్యవస్థ సులభ సంపర్క సాధనాలు, ఆధునిక విద్యా విధానం, న్యాయ పరిపాలన పద్ధతులు మొదలైనవి ఐక్యతా భావనను కల్పిస్తున్నాయి.

భిన్నత్వంలో ఏకత్వాన్ని కల్పించే అంశాలు:

భౌగోళిక ఐక్యత: భారతదేశం ప్రపంచంలో ఇతర దేశాలలో వేరు చేయబడిన హిమాలయ పర్వతాలు, బంగాళాఖాతం, హిందూ మహా సముద్రం, అరేబియా సముద్రం ఇవి భారత దేశాన్ని నైసర్గికాగా ఒక్కటిగా చేసింది. భౌగోళికంగా నివసించుచున్న ప్రజలు జాతీయ గీతాన్ని పాడడం జాతీయ సమైక్యతను సూచిస్తున్నది.

రాజకీయ ఐక్యత: పూర్వ కాలం నుంచి ఏకరూపాన్ని పొందివున్న భారతదేశం ఇప్పటికీ ఒకే రాజ్యాంగం ఏకరూప చట్టం, విద్యా పద్ధతి, ఏకరూప న్యాయాంగ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వం పరిపాలన నుంచి రాజకీయ ఇక్యతను సాధించింది. మనం భారతీయులం అన్న రాజకీయకంగా గుర్తించడం దీనికి తోడు విద్యా చట్టాలు, సంపర్క సాధనాలు మొదలగు రంగాలలో సర్వ సామాన్య కొలమానాలు అయ్యాయి.

ధార్మిక ఐక్యత: భారతదేశం అనేక మతాలతో కూడివుంది హిందూ, బౌద్ధ, జైన్, సిఖ్ క్రిష్టయనులు, ముస్లిం, పార్శి మొదలయి న మతాలు ఇక్కడ స్థిరపడ్డాయి. ప్రతి ఒక్కమతం తనదే అయిన పండుగల సందర్భాలలో ఆచరిస్తున్నారు ఒక మతం ప్రజలను ఇంకొక మతంల ప్రజలలో చేరి జరుపు కోనడం ద్వారా ఐక్యతభావనను కల్పించడ మేకాక సర్వమత సమస్యయం లేదా భారతదేశంలో అన్ని అంతా మతాలవారికి తమతమ మతాన్ని అనుసరించు సమాన హక్కు కలదు.

భాషా ఐక్యత: భారతదేశం వివిధ భాషలకు పుట్టి నిల్లు అనేక భాషలకు సంస్కృతి భాషయే మూలం వేరె భాషలను మాట్లాడు ప్రజలు భారతదేశంలోవున్నారు. ప్రజల ఒక్క రాష్ట్ర తనదే అయిన భాషాసాహిత్యాన్ని కలిగివుంది. అయినా భాషా ఐక్యతకు భంగంకలుగలేదు ఒకే భాష మాట్లాడు ప్రజలు ఇతర భాషలను గౌరవిస్తారు.

సాంస్కృతిక ఐక్యత: బారతదేశంలో వివిధ జాతుల ప్రజలు ధర్మాలు ఉన్ననూ, సాంస్కృతిక ఐక్యత అన్ని చోట్ల చూడ వచ్చు. వివిధ భూభాగాలలో ప్రజలు తమదే అయిన సాంప్రదాయం ఆచార విచారాలు, వేషభూషణ, ఆహార పద్ధతి, జీవన శైలి మొదలైన సాంస్కృతిక వైవిధ్యతను కలిగివున్ననూ సమైకృతను కలిగి ఉన్నారు.

జాతీయ సమైకృతను పెంపొందిచే అంశాలు: (ప్రోత్సహించు అంశాలు):

లౌకిక వాదం: బారతదేశం ఒక లౌకిక దేశం ధర్మ విరోద దేశం కాదు, దాని అర్థం దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు తనదే అయిన మతాన్ని అనుసరించు ధార్మిక హక్కును పొందివున్నారు. సర్వధర్మ సమన్వయం కలదు. అందువలన ఇది దేశ ఇక్యతను ప్రోత్సహిస్తున్నది.

ప్రజాప్రభుత్వం: భారతదేశం ఒక ప్రజా స్వామ్యదేశం దేశ ప్రజలందరూ చట్టంలో సమానులు. ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలలో దేశంలోని ప్రజలందరూ ఒక్కరే అని పరిగణించారు. ప్రజల వివిధ బాష మరియు సంస్కృతియ ఆధారంగా భేద భావం చూపించకూడదు ఇందువలన భారతదేశం ఒక ఐక్యత దేశం అని తెలుసుకోవచ్చు.

జాతీయ పండుగలు: జాతీయ పండుగలయిన స్వాతంత్ర్యోత్సవం గణతంత్రదినోత్సవం, గాంధి జయంతి మొదలైనవి భారతీయులను ఒక్కటిగా చేర్చుటలో ప్రముఖ పాత్ర వన్నాయి. ఈ పండుగలనను భారతీయులందరూ ప్రతి ఒక్క భాగంలోను ఆచరిస్తారు. భాషను సంస్కృతిని పరిగణించకుండా ఆచరించడం వలన మన పండుగలు మనమందరం ఒకేజాతి అని తెలియజేస్తున్నాయి.

మన జాతీయ చిహ్నాలు: మన జాతీయ చిహ్నాలు లేదా గుర్తులయిన జాతీయగీతం, జాతీయ పతాకం, జాతీయ పుష్పం జాతీయ పక్షి జాతీయ జంతువు మొదలయినని కూడ మనమంతా ఒక్కరే అని గుర్తుంచుకోవడానికి సహాయంగా వున్నాయి ఈ అంశం సహా ఆచరణ సందర్భంలో, విపత్తుల సంధ్బరంలోని, మనమంతా ఒకటే అని కలిసి వుండానికి ఆరోగ్యకరమైన అంశంగా కలదు.



జాతీయ ముద్ర



జాతీయ పక్షి– నెమలి



జాతీయ పుష్పం–కమలం



జాతీయ ప్రాణి– పులి

పరస్పర అన్యోన్యత: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ఉద్దేశ్యాల ద్వారా కార్యాన్ని చేస్తాయి. దేశం లోని ప్రతి ఒక్క విభాగం ఇంకొక భాగం ఆధారపడివుండి. ఆయా భాగాల ఉత్పాదనలు ఆర్థికాభివృద్ధికి. కలిగివుంది ఉదాహరణ: పంజాబ్‌లో గోధుమలు పండిస్తే తమిళనాడులో అమ్మబడుతాయి. పత్తి గుజరాత్‌లో పండిస్తే బీహార్‌లో అమ్మబడుతాయి. అందువలన ఏదైన భాగము ఇతర భాగాలపై ఆధార పడివుంది. ఏది సంపూర్ణంగా స్వార్థం కారాదు. ఈ అంశం కూడా మనమంతా ఒకే దేశంవారు అనేది సూచిస్తుంది.

ఇవేకాకుండా ఇతర అంశాలైన సంపర్క విధానం, సమూహ మాధ్యమాలు, నైసర్గిక అంశాలు, వివిధ సంస్కృతులు, ప్రాంతీయ తత్వం, మతం, భాష మొదలైనవి ఉన్ననూ మొత్తం దేశ ప్రజలు ఒక్కటే అను ఐక్యత కనిపిస్తుంది.

జాతీయ సమైక్యతకు అడ్డంకులు:

1. దేశంలో వివిధ జాతులు మతాలువున్న తమ్మ మతాలకు సంబధించిన సంఘటనలను కలిగి ఉంది. తమ తమ ప్రజలు తమ లౌకిక మతాలను, అంశాలను ప్రతి పాదించడం జాతీయ సమైక్యతను మతానికి సంబంధించిన కలిగించే ప్రయత్నంగావుంది.
2. దేశంలో అనేక భాషలు ఆచరణలోవున్నందు వలన ప్రాంతీయ భాషాభావన పెరుగుతుంది.
3. దేశంలో అనేక జాతులువారు జాతీయ సంఘటనలు ఏర్పరచు కొని, ప్రజలలో జాతీమనోభావాలను పెంచడం.
4. మన దేశం మన ప్రదేశం అను ప్రాంతీయ మనోభావనలు జాతీయ సమైక్యతకు సమస్యగామారాయి
5. అంతర రాష్ట్రాలలో ఉన్న సరిహద్దు వివాదం, జలవివాదం, భాషా వివాదాలు కూడ జాతీయ సమైక్యకు సమస్య గామారాయి.

> **కార్య కలాపం**
>
> మీ పాఠశాలలో జాతీయ సమైక్యతను పెంపొందించే సందర్భాల గురించి క్లుప్తంగా రాయండి.

పైన చెప్పిన విషయాలేకాకుండా భయోత్పాదన అస్పృశ్వత, రాజకీయ వాదులలో ఆసక్తి లేక పోవడం, ప్రజలలో అజాగ్రత్త మొదలయినవన్నీ జాతీయ సమైక్యతకు ఆటంకాలు ఉన్నాయి. అయినా ఇప్పటికీ తెలిసినట్లు వివిధ మతాలు, వర్గానికి చెందిన ప్రజలు, ప్రతిఒక్క వర్గం మరొక మతాన్ని మత ప్రచారకులను గౌరవించాలి. ప్రేమించాలి ప్రతి ఒక్క మతం పవిత్ర రోజులలో పండుగ సందర్భాలలో పరస్పర సహకారం సహాయం, అభినందలను తెలిపాలి ఏ మతానికి చెందినవారు ఇతర మతాల వారిపై ఉదాసీన భావాన్ని కలిగివుండరాదు. దేశ విద్యా నియమాలను పునరచించాలి వృత్తి విద్యకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి. మధ్యలో పాఠశాలను మానివేయు పిల్లలను నియంత్రించాలి ఇదే విధంగా బాధ్యత ప్రజలైన మనం ఇతర భాషలకు, సంస్కృతికి, మతాలన్ని సరియైన గౌరవాన్ని ఇవ్వాలి. అప్పుడు దేశంలో సహజ సమగ్రతను చూడవచ్చు.

అభ్యాసాలు

I. ఖాళీ స్థలాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1) భారత దేశం ఒక లౌకిక దేశం ____________ దేశంకాదు.

2) లౌకిక వాదం మనకు ____________ ఒకు ఒందు పెద్ద అపాయకారి.

3) గణతంత్ర దినోత్సవం ____________ పండుగలలో ఒక్కటిగా వుంది.

4) భారతదేశం వివిధ భాషల ____________ అయింది.

5) జాతీయ పతాకం ____________ చిహ్నలలో ఒకటి.

II. ఈ కింది ప్రశ్నలకు సహ విద్యార్థులతో చర్చించి సమాధాన మివ్వండి.

1) జాతీయత అంటే ఏమిటి?

2) జాతీయ సమైక్యత అంటే ఏమిటి?

3) భిన్నత్యంలో ఏకత్వాన్ని కల్పించు అంశాలేవి.

4) జాతీయ సమైక్యతను ప్రోత్సహించు అంశాలేవి ?

5) జాతీయ సమైక్యతకు గల అడ్డంకులను తొలగించడానికి మీ సలహాలు ఇవ్వండి?

III. కార్యకలాపాలు:

1) భిన్నత్వంలో ఏకత్వాన్నికల్గించు చిత్రాలను తయారు చేసి, పాఠశాలలో ప్రదర్శించండి

2) మీ ప్రాంతంలో వివిధ మతాలవారు ఆచరించు పండుగల పద్ధతి గురించి, వారి దగ్గర విషయాన్ని సంగ్రహించి రాయండి.

IV. కార్య కలాపం ప్రణాళిక

1) జాతీయ సమైక్యతను పెంపొందిచే కల్పించు ఛాయా చిత్రాలను సేకరించండి.

2) జాతీయ సమైక్యతను పోత్సహించు మత గ్రంథాలను సేకరించండి.

*****

సమాజశాస్త్రం

అధ్యాయం-1

కుటుంబం

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- కుటుంబం దాని అర్థం.
- కుటుంబంనందలి సభ్యుల సంబంధాలు.
- వ్యక్తి వికాసంలోని దశలు.

కుటుంబం:

కుటుంబం అనే పదం లాటిన్ భాషలోని 'ఫాములస్' నుంచి పుట్టింది. కుటుంబం అతి పురాతన పారంపర్య వ్యవస్థ తల్లిదండ్రుల మధ్య ఉన్న సంబంధాలవల్ల ఏర్పడ్డసంస్థను కుటుంబం అని అంటాం. కుటుంబం సమాజంలో ఒక చిన్న విభాగం ఇది ఒక జీవాణువు. అందువలనే సమాజం అభివృద్ధి చెంది దేశంగా నిర్మితమవుతుంది.

కుటుంబం సభ్యులందరి భావన లపై ఆధారపడి ఉంటుంది తల్లి ప్రేమ తండ్రివాత్సల్యయం, భార్యాభర్తల అనురాగం, బిడ్డలనుకని ఆలనాపాలనా చూసుకోవాలనే కోరిక, మొదలగు భావనలు కుటుంబానికి పునాదులు అవుతాయి.

సమకాలీన భారతదేశ కుటుంబంలో తమ నిర్ధారాన్ని తీసుకొనే ముందు తల్లి తండ్రులు తమ పిల్లలతో చర్చ జరుపుతారు కావలసిన వస్తులను కొనడం బహుమతులను యివ్వడం పిల్లల క్రమశిక్షణకు సంబంధించిన విషయం, కుటుంబం ఆయవ్యయ నిర్ధరణ మొదలగు వాటిలో తల్లి పాత్ర ప్రధానమైంది. తల్లి బరువుగల పాత్ర నిర్వహణలో సమాన అంతస్తును కల్గి ఉంది.

కుటుంబ లక్షణాలు:

కుటుంబం ఒక సార్వజనీన సాంఘిక వ్యవస్థ. ఇది తరతరాల నుంచి అన్ని దేశాలలందు కనబడు ఒక సామాజిక వ్యవస్థ. ఇది సమాజంలో వ్యవస్థలన్నింటికేకేంద్ర బిందువు కుటుంబాలవువల్లే ఇరుగుపొరుగు గ్రామ నగర దేశాలు నిర్మితమవుతాయి. కుటుంబ సభ్యులు బాల్యం నుంచే తమ సామాజిక బాధ్యతలను తెలుసుకోవడంతో పాటు సహకార అవశ్యకతను నేర్చుకుంటారు సమాజంలోని విలువ నడవడికలను కుటుంబం నియంత్రిస్తోంది ఇది సర్వవ్యాప్తి శాశ్వతం, పారంపర్యమైన ఒక చిన్న విభాగం అని చెప్పవచ్చు.

తల్లి తండ్రి భార్య, భర్త పిల్లలు : మన వివాహబంధం అన్ని కాలాలందు సర్వత్రా ప్రాధాన్యతను కల్గి వుండడంవల్ల పవిత్రమైన ఒక సాంఘిక వ్యవస్థ అయింది. తల్లితండ్రి భార్యాభర్త పిల్లలకు సంబంధించిన పరస్పర హక్కు, బాధ్యతలను ఇది సృష్టిస్తుంది భారతదేశం సంరక్షణ భర్త బాధ్యత అవుతుంది పిల్లల ఆలనా పాలనా విద్య మున్నగువాటిని అందించటం తల్లిదండ్రుల ప్రధాన కర్తవ్యం మనదేశంలో ప్రత్యేకంగా తల్లిదండ్రుల ఆలనా పాలనా, పరిరక్షణ పిల్లల విధి అవుతుంది.

బాల్యం యౌవ్వనం : ఒక వ్యక్తి పెరుగుదల దశలలో బాల్యం, యౌవ్వనం చాలా ముఖ్యం మాతృభాషను పిల్లలు నేర్చుకోవటం తోపాటు తల్లివల్ల తొలి సామాజిక జ్ఞానాన్ని నేర్చుకొంటారు. కుటుంబం, సామాజిక పరిసరంలో పెరిగిన ఆ శిశువు దానికి అనుగుణంగా గుణగణాలను అలవరచుకొంటుంది తన సమాన వయస్సు పిల్లలతో స్నేహ సంబంధం ఏర్పడుతుంది అందరితో కలిసిమెలిసి నాయకత్వ లక్షణాన్ని రూపొందించు కొంటుంది సామాజిక ప్రవర్తన, కోరికలు సంప్రదాయాలు ఆ శిశువుపై ప్రభావం చూపి సామాజిక సంబంధం కల్గుతుంది. ఇది యౌవ్వనంలో కొనసాగి తరువాత స్నేహం, స్వతంత్రత రక్షణ, అంగీకారం మొదలగు స్వభావం కోసం తపతహలాడును ఇలా ఈ వయస్సులో అలవరచుకొన్న ప్రవర్తన అభిప్రాయం ముందు యుక్త, ముసలి వయస్సు దాకా కొనసాగుతాయి.

కుటుంబం – తరతరాలు: కుటుంబం చాలా తరాల కాలంపై ఆధారపడి రూపుదిదుకుంది అనేక తరాల రక్త సంబంధాన్ని ఇది కల్గి ఉంది అన్ని సమాజంలో కనబడుతుంది మన తాతయ్యలు మొదటి తరానికి చెందినవారు మన తల్లిదండ్రులు రెండవ తరానికి చెందినవారు పిల్లలు మూడవ తరానికి చెందినవారు. ఇలా తరతరాలనుంచీ చేరిన సభ్యుల ఆధారంపై కుటుంభాన్ని విభజించడమైంది.

I. తల్లి తండ్రి, పిల్లలతో కూడిన కుటుంబం దీన్ని కేంద్రక పరిమిత కుటుంబం అని అంటారు (కనీసం రెండు తరాలు).

II. తల్లి, తండ్రి, పిల్లలు, మనుమలతో కూడిన రక్త సంబంధాల కుటుంబాన్ని ఉమ్మడి కుటుంబం/ విస్తృత కుటుంబం అని పిలుస్తారు (కనీసం మూడు /నాలుగు తరాలు)

కుటుంబం రకాలు:

కుటుంబం లోని వివిధ తత్వాల ఆధారంగా దాన్ని వివిధ రకాలుగా విభజించడమైంది. అధికారం ఆధారంగా పితృస్వామ్య, మాతృస్వామ్య కుటుంబాలని విభజించారు వివాహం ఆధారంగా ఏక పత్నిత్వం, బహుభర్తృత్వం, బహుభార్యాత్వం అని విభజించవచ్చు అలాగే దాని పరిమాణం ఆధారంగా పరిమిత కుటుంబం, ఉమ్మడి కుటుందిం అనే రెండు ర కాలను చూడవచ్చు.

1. పితృస్వామ్య కుటుంబం: ఈ వ్యవస్థలో కుటుంబానికి తండ్రి పెద్ద ఆస్తిపాస్తులన్నియు అతని పేరు మీదనే ఉంటాయి ఇలాంటి కుటుంబాలను పితృస్వామ్య (పితృవంశీయ) కుటుంబం అని అంటారు. ఈ కుటుంబాలు ప్రాచీన భారతదేశం, చైనా, రోమ్ ఈజిప్ట్ మొదలగు దేశాలలో అనాది నుంచి వస్తూ ఈనాటి దాకా కొన సాగుతున్నాయి.

2. మాతృ స్వామ్య కుటుంబం: ఈ వ్యవస్థలో తల్లి కుటుంబానికి పెద్ద ఆమె పేరు మీదనే ఆస్తి వ్యవహారాన్నియు ఉంటాయి. ఇలాంటి కుటుంబాలను మాతృస్వామ (మాతృవంశీయ) కుటుంబం అని అంటారు. భారతదేశంలో కేరళలోని మలబార్ నాయర్, ఈశాన్య రాష్ట్రాలలో కొన్ని ఆదిమవాసుల సముదాయంలో ఇలాంటి కుటుంబాలున్నాయి.

3. ఆధునిక కేంద్రక కుటుంబ: కుటుంబ అమరిక దానిలో నివాసంవుంటున్న సభ్యుల సంఖ్య ఆధారంగా కుటుంబాలను కేంద్రక కుటుంబం, విస్తృత కుటుంబం అని విభజించబడ్డాది. తండ్రి, తల్లివారి అవివాహిత పిల్లలు సభ్యులుగా ఉన్న కుటుంబాన్ని కేంద్రక కుటుంబం అని పిలుస్తాం. కేంద్రక కుటుంబాన్ని ప్రాథమిక కుటుంబం, మూల కుటుంబం, వ్యక్తిగత కుటుంబం, పరిమిత కుటుంబం అని కూడా పిలుస్తాం ఆధునిక సమాజంలో కేంద్రక కుటుంబాలు చాలా ఎక్కువగా కనబడతాయి. ఏకాంతం, వ్యక్తిగత సౌకర్యం, వ్యక్తిగత సంతోషం, సంతృప్తి ఆస్తిహక్కు, మారిన సామాజిక అభివృద్ధి, పారిశ్రామీకరణం, నగరీకరణం, ప్రజాసత్తాత్మక సమాన తత్వాలు, ధార్మిక ప్రభావం తగ్గుదల, లౌకిక మనోభావన ప్రసార సంపర్కాలు, స్త్రీ స్వాతంత్ర్యం మొదలగు అంశాలు కేంద్రక కుటుంబాలు నానాటికి ఎక్కువగుటకు కారణాలయ్యాయి

కేంద్రక కుటుంబంలో కనబడు ప్రధాన లక్షనాలు ఈ విధంగా ఉన్నాయి:

1. ఆధునికత
2. సమ్మిశ్రం
3. చిన్నపరిమాణం
4. సరళ సాంఘిక నియంత్రణ
5. సభ్యుల ఇతోదిక స్వాతంత్ర్యం

ఉమ్మడి కుటుంబం: ఉమ్మడి కుటుంబంలో భర్త, భార్యవారిపిల్లలు మనుమలు మునిమనుమలు ఇలా రెండు తరాలకన్నా ఎక్కువ మంది ఇక్కడ కలిసి జీవిస్తారు. సాధారణంగా ఒకే ఇంటిలోని ఒకే చోట తయారు చేసిన భోజనాన్ని భుజిస్తూ, సరిసమాన ఆస్తి భాగం కల్గి సామాన్య కుటుంబ పూజా పద్ధతిని కల్గి, నిర్ణిత రక్తసంబంధాలతో పరస్పర బంధుత్వం వున్న గుంపు ఉమ్మడి కుటుంబం.

ఉమ్మడి కుటుంబం లక్షణాలు:

పెద్ద పరిమాణం: ఒకే ఇంటిలో రక్త సంబంధంకల్గిన సభ్యలు చాలా కాలంగా అందరూ కలిసి జీవిస్తారు కుటుంబ పరిమాణం పెద్దదిగా ఉంటుంది.

ఆస్తి: కుటుంబ సభ్యులందరూ సమాన ఆస్తిహక్కును పొంది ఉంటారు. ఇలాంటి నాయకత్వంలో సంపాదనా, సంపద ఉపయోగం ఐక్యతతో కొనసాగుతుంది ఉమ్మడి కుటుంబం సభ్యుల పరస్పర సహకారంతో జరుగుతుంది. కాని కుటుంబం పెద్ద ధర్మకర్తగా పనిచేస్తాడు సభ్యులందరి అంగీకారంతో ఆస్తి అమ్మకం / పరాధీనం జరుగుతుంది.

> **మీరు పట్టీని చేయండి :**
> మీ తాతయ్యలకాలం నుంచీ ఈ నాటి దాకా వంశవృక్షాన్ని కుటుంబ పెద్దల తో చర్చించి పట్టీని తయారు చేయండి.

నివాసస్థలం: సాధరణంగా ఉమ్మడి కుటుంబలో సభ్యులందరూ కలిసి ఒకే ఇంటిలో జీవిస్తారు. కొడుకు, భార్య, పిల్లలతో ప్రత్యేక కుటుంబాన్ని పొందివున్నా ఆ సంబంధాన్నే కొనసాగిస్తూ ఉంటారు. ఆలాంటి కొత్త కుటుంబాన్ని ఉమ్మడి కుటుంబంలోని ఒక శాఖగా భావించబడుతుంది.

వంటగది : ఉమ్మడి కుటుంబంలో సాధరణంగా సభ్యులందరూ ఒకే వంటిగదియందు వంటచేసుకొని



ఉమ్మడి కుటుంబం

భోజనం చేస్తారు.

మతం: ఉమ్మడి కుటుంబంలో సభ్యులందరూ ఒకే మతానికి చెంది ఉంటారు. ఒకే దేవుని పూజిస్తారు. కుటుంబంలోని దినవిత్య జీవనంలో భాధ్యతలు ఆచారాలు వ్రతాలు పూజలు ప్రధాన భాగాలై ఉంటాయి.

కార్య కలాపలు
మీ తాతరల కాలంలో ఉవ్మడి కుటుంబంలోని సభ్యుల సంఖ్యను (పురుష–స్త్రీ) వారు నిర్వహించిన కార్యం, బాధ్యతలను గురించి మీ తండ్రిద్వారా తెలుసుకొండి

స్వయం పరి పూర్ణత: ఉమ్మడి కుటుంబం చాలా వరకు స్వయం పరిపూర్ణత విభాగం అదితన సభ్యుల జీవితాన్ని పూర్తిగా రక్షిస్తుంది అదితన సభ్యుల అవసరాలటిని తీరుస్తుంది. ఇక్కడ సభ్యులందరూ పనిని సమానంగా పంచుకుంటారు. శ్రమ, వయస్సు, లింగం ఆధారంగా పని విభజన జరుగుతుంది.

కార్య కలాపలు
కేంద్రక కుటుంబాలు అధికం కావడంవల్ల పెద్దల సంక్షేమం కొరత ఏర్పడింది అందువల్ల వృద్ధాశ్రవంలో పెద్దలు దుర్భర జీవతాన్ని అనుభవిస్తున్నారు. అందువల్ల ఉవ్మడి కుటుంబం ఆశయాలను పాలించుట అవసరం.

అధికారం: ఉమ్మడి కుటుంబంలో కుటుంబంపెద్ద అన్ని నిర్ణయాలను తీసుకొనే అధికారం పొంది ఉంటాడు. అతడు తన అధికారాన్ని మార్చినపుడు కూడా పెద్దరికం తత్వాన్ని అమలు పరుస్తాడు.

అభ్యాసాలు

I. ఈ కింది ఖాళీలను సరియైన పదాలతో పూర్తీ చేయండి.

1. కుటుంబం అనే పదం లాటిన్ భాషలోని ____________ పదం నుంచి వచ్చింది.
2. సమాజంలో ఒక జీవాణువు ____________

3. కుటుంబం పెద్దతండ్రి అయితే ఆ కుటుంబాన్ని ____________ అని అంటారు.

4. కేరళలోని మలబార్ నాయర్‌లో ____________ కుటుంబ వ్యవస్థ కనబడుతుంది.

II. ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. కుటుంబం సమాజంలో ఒక విభాగం. ఎలా?
2. కుటుంబం రకాలను తెల్పండి.
3. ఉమ్మడి కుటుంబం అనగానేమి?
4. కేంద్రక కుటుంబం అంటే ఏమి?
5. కుటుంబం లక్షణాలేవి?
6. వ్యక్తి సామాజిక వికాసం దశలలో బాల్యం, యౌవ్వనం పాత్రను తెల్పండి.
7. ఉమ్మడి కుటుంబం లక్షణాలను వివరించండి.
8. కేంద్రక కుటుంబాలు నానాటికి అధికముగుటకు కారణాలేవి?

III. కార్యకలాపం

1. కేంద్రక, ఉమ్మడి కుటుంబాల లాభ నష్టాలను గురించి చర్చను జరపండి.
2. ఆదిమవాసి కుటుంబ వ్యవస్థను తెలుసుకోవటానికి వారి నివాస స్థలాలను దర్శించండి.

IV. ప్రణాళికా కార్యకలాపం

1. మాతృ స్వామ్య-పితృస్వామ్య కుటుంబ వ్యవస్థ గురించి విషయాన్ని సేకరించండి.
2. మీతాతల కాలంనుంచి ఈ నాటిదాకా కుటుంబ వృక్షాన్ని పెద్దలతో చర్చ జరిపి వంశ వృక్ష పట్టికను తయారు చేయండి.

*****

అధ్యాయం-2

సాంఘికీకరణం - కుటుంబ సంబంధాలు

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- సాంఘికీకరణం–అర్థం దాని ప్రాధాన్యత.
- వ్యక్తిపైన సాంఘికీకరణ ప్రభావం.
- సాంఘికీకరణ సాధనాలు.

సాంఘికీకరణం

మానవుడు సంఘజీవి తన శిశువు ఇతర ప్రాణులలె జీవిగానే జన్మిస్తుంది క్రమేపి సంఘజీవిగా పెరుగుతుంది శిశువు పెరిగి, తరువాత సంఘ జీవిగా రూపుదిద్దు కొను ప్రక్రియను సాంఘికీకరణం అని అంటారు.

సాంఘికీకరణం స్వారజనీసం ఇది మానవుని జీవితాంతం జరిగే ప్రక్రియ జంతువులు తమ మూల సహజ ప్రేరణను అనుసరించి నడుచుకుంటాయి వాటి ప్రవర్తనలో వైవిధ్యత ఉంటుంది. కాని మానవుడు అలాకాదు అతని పుట్టుకతోనే వచ్చే సహజ ప్రేరణ సంస్కృతి అతని పై ప్రభావం చూపుతాయి ప్రాకృతిక కానుక అయిన అభ్యసన సామర్థ్యాన్ని అతడు యథాతతంగా ఉపయోగించుకుంటాడు. అతడు పరిసరం, పరిస్థితి అనుగుణంగా జీవించడానికి ప్రయత్నిస్తాడు. సమాజం నిర్దేశించిన కట్టు బాట్లను నియమనిబంధనలను ఆచారవ్యవహారాలను ప్రవర్తనావైఖరులను అలవాటు చేసుకుని చివరకు సమాజమే తనలో ఒక అంతర్భానమైనంతగా వ్యవహరిస్తాడు. ఇవి అన్నియు సాంఘికీకరణంవల్ల సాధ్యమవుతాయి. కావున సాంఘికీకరణ మానవుని విశిష్ట లక్షణమైంది.

పసిపిల్లవాడు పుటినప్పుడు అసహాయస్థితిలో ఉంటూ తనకు తానుగా జీవించలేడు. సమాజంలో పాలు పంచుకొన్సుటానికి అంత సామర్థ్యాన్ని పొంది ఉండడు. ఆశిశువు మనస్సును అర్థం చేసుకోవడం మనకు సాధ్యంకాదు అయితే ఆశిశువుకు తన దేహ కదలితను నియంత్రించే ఆసక్తి లేదని మనకు అర్థం అవుతుంది తన దేహం గురించి చెప్పడంగాని తెలియ జేయడంగాని ఆపసిపాపకు తెలిసి ఉండదు. ఆశిశువు తనదైన స్వయం అభిప్రాయాన్ని పొంది ఉండదు. క్రమ క్రమంగా మానవ సమాజ సంబమధాలను అభివృద్ధి పరచుకుంటూ అభ్యసన ప్రక్రీయను ఆకళింపు చేసుకుంటాడు స్థితిని పొందటాన్నే సాంఘికీకరణం అంటారు. ఈ ప్రక్రియ శిశువు పుట్టిన నుంచి చనిపోయేవరకు కొనసాగుతుంది. ఇలా సాంఘికీకరణంవల్ల నేర్చినదే సంస్కృతి.

ఈ విధంగా సమాజ నియమ నిబంధనల ప్రకారం నడుచుకోగలిగే

సాంఘికీకరణ ప్రాధాన్యత - కార్యకలాపాలు

- మానవుని, సంఘజీవిగాజేస్తుంది
- వ్యక్తిత్వం అభివృద్ధికి దోహదపడుతుంది.
- జీవితంలో క్రమశిక్షణను నేర్పుతుంది.

- వివిధ నైపుణ్యాల అభ్యసనానికి అలవరచుకోవటానికి అవకాశాన్ని కల్పిస్తుంది.
- సరియైన ఆశయాల అభివృద్ధికి దోహదపడుతుంది.
- సామాజిక తారతమ్యాన్ని తగ్గిస్తుంది.
- మంచి భవిష్యత్తును రూపొందించుకోవటానికి అవకాశాన్ని కల్పిస్తుంది.
- సంస్కృతిని నిరంతరంగా కొన సాగడానికి తోడ్పడుతుంది.
- సామాజిక వ్యవస్థకు రక్షణను కల్పిస్తుంది.

సాంఘికీకరణ సాధనాలు:

సాంఘిక కరణంపై ప్రభావం చూపే అంశాలలో ప్రధానంగా రెండు రకాలను గుర్తించవచ్చు మొదటిది వయస్సు, అనుభవం పెద్దల ప్రభావం రెండవది అతని సమాన వయస్సు వారివల్ల కల్గు ప్రభావం. మొదటి విభాగంలో తల్లి, తండ్రి, ఉపాధ్యాయులు, పెద్దలు అధికారులను చేర్పించవచ్చు. రెండవ విభాగంలో స్నేహితులు సమాన వయస్సువారిని చేర్పించవచ్చు. ఈ ఆధారంపై కింది అంశాలను సాంఘికీకరణ సాధనాలుగా గుర్తించవచ్చు.

కార్యకలాపం
మీకుటుంబాన్ని ఆధారంగా తీసుకొని మీ అవ్వ, తండ్రి, తల్లి అక్క, అన్న మరది అత్త వీరు నిర్వ హించిననిర్వహిస్తున్న కార్యకలాపాలను పట్టిక చేయండి.

1. **కుటుంబం:** సాంఘికీకరణ ప్రక్రియలో కుటుంబం కీలక పాత్ర వహిస్తుంది. శిశువు యొక్క సాంఘికీకరణం ఎక్కువ భాగం కుటుంబంలోనే జరుగుతుంది. తండ్రి, తల్లి శిశువుకు ప్రత్యక్షంగా రక్త సంబంధాన్ని కల్గి ఉంటారు. తల్లి శిశువు మొదటి గురువు. శిశువుకు మొట్ట మొదట పాఠశాల అనే నానుడి అక్షర సత్యం. తల్లి దండ్రుల నడవడిక, కార్యకలాపాలు, వ్యవహారం మున్నగు అంశాలు ఆ శిశువు నైతిక భావనాత్మక వికాసంపై చాలా ప్రభావితం జేస్తాయి, ప్రేమ మమకారం, విశ్వాసం, సహనం సౌహార్దం మొదలగు జీవన విలువల పాఠాలను శిశువు ఇంటిలో నే నేర్చుకుంటుంది. పిల్లలు తప్పుచేసినప్పుడు వేయు శిక్షవారిని సరియైన దారిలో పోయేటట్లు చేస్తుంది. తల్లిదండ్రుల వయస్సు అనుభవం అధికారాల్లో పెద్దలగుటవలన పిల్లలు విధేయతతో నడుచుకుంటారు తల్లి దండ్రులతో ఉండటంవల్ల ఆపరిసరం చే ప్రభావిల్ మవుతారు. మల్లె మొగ్గలా ఉండిన పిల్లల మనస్సు సాంఘిక కరణం వల్ల పువ్వులా వికసిస్తుంది.

2. **సమానవయస్కులు :** సాంఘికీకరణం అతి ముఖ్య సాధనాల్లో సమాన వయస్కులు, ఆటగాళ్ళు, స్నేహితులు ఉంటారు. ఈ సంబమధం సహకారం పరస్పర సర్దుబాటును అవలంబిస్తుంది. వీరు సాధారణంగా ఒకే వయస్సు కల్గి తన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల నుంచి తెలుసుకోలేని అనేక విషయాలను తన మిత్రులనుంచి తెలుసుకోవటానికి ప్రయత్నిస్తారు. సమాజం దృక్పదంలో ఈ జ్ఞానం అత్యవసరం.

3. **మతం :** సమాజంలో మతానికి అత్యధిక ప్రాధాన్యం ఉంది. సాంఘికీకరణ ప్రక్రియలో మతం పాత్ర మిక్కిలి ముఖ్యమైంది. మతం సాంఘిక జీవనానికి నిర్దిష్ట పునాదిని వేస్తుంది. వ్యక్తికి సరైన నైతిక ప్రవర్తన అలవర్చడంలో మత వ్యవస్థ మౌలిక సాధనంగా ఉపయోగపడుతుంది. తల్లిదండ్రులు పెద్దలు, బంధువులు ధార్మిక స్థలాలను సందర్శించటాన్ని పిల్లలు చూస్తుంటారు. పూజ, పండగ, జాతిర ఉత్సవం మొదలగు సామాజిక కార్యకలాపాలందు పాల్గొంటారు, ధార్మిక కార్య కలాపాలను అలవరచుకుంటారు ఈ కార్యకలాపాలవల్ల సామాజిక సేవ దాన దర్మం మొదలగు వాటియందు ఆసక్తి పెంచుకొని సమాజ ఉన్నతికి దోహదపడతారు.



పాఠశాల

4. **పాఠశాల:** పాఠశాల శిశువు సాంఘికీకరణంలో గొప్పప్రాధాన్యతను కల్గి ఉంది. పాఠశాలలో విద్యావిధానంతో పాటు తమ ఉపాధ్యాయుల స్నేహితుల వ్యక్తిత్వ ప్రభావానికి లోనవుతాడు. విద్యవల్ల శిశువు ప్రవర్తన, జ్ఞానం, గుణం, మనోభావాలు రూపుదిద్దు కుంటాయి. అతని సహజశక్తి సామార్థ్యం వెల్లడవుతుంది. అతని జీవితాన్ని విస్తరింపజేసి సాంఘిక జీవనానికి సిద్ధం చేస్తుంది. శిశువు సాంఘికిక రణంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ప్రధానమైంది పిల్లలు ఆ వయస్సునందు ఉపాధ్యాయులవల్ల ఎక్కువ ప్రభావం చెందుతారు. మంచి ప్రవర్తన మంచి మనోభావన సమానత ఈ గుణగణాలు ఉపాధ్యాయుల ప్రవర్తనలో వ్యక్తమై పిల్లలకు ప్రేమ విధేయత సహనం, మంచి మనోభావన మొదలైన జీవన విలువలను అలవరచుకొనునట్లు శిక్షణయివ్వాలి. పాఠ్య ప్రణాళికే తర కార్య కలాపాల్లో పాల్గొ నిర్మాణంత్మక కార్యాపాల్గొ నేటట్లు ప్రోత్సాహించాలి పాఠశాల పాఠ్యవిషయం, వృత్తిశిక్షణ. లైంగిక విద్య, ఆధ్యాత్మిక విద్య, వ్యాయామ విద్య జీవన నైపుణ్యా మొదలగు వాటిని సరైన రీతీలో లభ్యమగునట్లు చేయాలి. ఇలాంటి అంశాలను శిశువు నేర్చుకోవటంవల్ల సాంఘికీకరణ సాధ్యమవుతుంది సాంఘికీకరణ ప్రక్రియలో విద్యావిధానం మేదావులను సృష్టిస్తుంది.

> **మీరే ఆలోచించండి**
> సాంఘికీకరణ నేపథ్యంలో బాలుడు/ బాలికగా పాఠశాలలో నీవు నిర్వహించే పాత్రల కార్యదక్షతను ఆలోచించండి.

> **కార్యకలపాలు**
> మీ ప్రక్క ఇంటిలో మీ సంబంధాన్ని తెలుసుకొండి.

5. **ప్రచార సాధనం :** ఆధునిక సమాజంలో ప్రచార సాధనాలు ప్రధాన సాధనంగా పని చేస్తాయి. దూరదర్శన్, సినిమా, వార్తా పత్రికలు, నాటకాలు రేడియో మొదలగు ప్రచార సాధానాలు సాహిత్యాన్ని విరివిగా ఉపయోగిస్తాయి. ప్రకటనలు రేడియో కార్యక్రమాలు కథలు పద్యాలు నవలలు నాటకాలు నృత్యనాటకాలు, సంగీతం, గోడరాత, గొప్ప నాయకుల మాటలు, అమృత వాక్యాలు, అనుభవం మాటలుచే ప్రభావితం అవుతారు. వార్తలు క్విజ్‌పోటి కార్యక్రమాలు పరిచయం వాదం విచార వినిమయం, వివిధ స్థలాల సందర్శిన అన్వేషణ మొదలగు వాటివల్ల

సమాచార సంపర్కాలు బాగా ఉపయోగ పడతాయి. మంచి ప్రవర్తన వ్యక్తిత్య రూపకల్పనకు సహాయపడు విద్యాపాధ్యాతగల కార్యకలాపాలు మంచి పరిణామాన్ని కల్గిస్తుంది పెరిగి పెద్దలవుతున్న యువతరం సంస్కృతి విలువలకు దూరమవుతున్నారు.

6. ఇరుగుపొరుగు : ఇరుగు పొరుగు అంటే ప్రక్కప్రక్కనే నివసించేవారు అని అర్థం సమాజ లక్షణాలను కల్గిన ఒక చిన్న సముదాయం. ఇది ప్రమాణంలో చాలా చిన్నది. ప్రజలు పరస్పర సంబంధాన్ని కల్గి ఉంటారు. స్థానిక ప్రజలకు అనేక విధంగా కావలసిన సేవ చేస్తారు. ఇరుగు పొరుగు పాత్ర గ్రామ నగర ప్రదేశాల రెండింటిలోనూ కనబడుతుంది. అయితే ఆ రెండు పరిసరాల్లో పాత్ర సహజ స్వరూపం ప్రత్యేకంగా ఉంటుంది గ్రామీణ ప్రాంతాల్లో దీని పాత్ర కీలకమైంది. ఇరుగుపొరుగు ప్రజలు తమ సుఖ సంతోహం వేడుక మొదలగు వాటిని పరస్పరం పంచుకొని ఒకే కుటుంబం లాగా జీవిస్తారు. ఆసక్తి అభివృద్ధి పబ్బపండుగదినం వివాహం ధార్మిక, సమానే శాలు మొదలగు సందర్బాలలో ఒకరినాకరు కలిసి జీవిస్తారు. గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి సందర్వాలోనైనా మనమందరూ ఇరుగుపొరుగు అనే భావన తో జీవించువారే ఎక్కువ మంది ఉంటారు కాని నగర పరిసరాల్లో ఇలాంటి భావనకు కష్టసుఖాలకు ఇరుగుపొరుగు వారున్నాం అని ఊహించుకోవడం కష్టం. సాధారణంగా నగరాల్లో ఇరుగు పొరుగువారిని మనవారు అని గుర్తించ కన్నా వ్యక్తి గతంగా గుర్తించటం ఎక్కువగా ఉంటుంది.

లింగం-సాంఘికీకరణం: ఇది వరకే తెలియజెప్పినట్లు సాంఘికీకరణం ప్రతి మానవ జీవికి అత్యవసరం మానవుడు సాంఘికీ కరణం కుటుంబాలన్నిటిలో ఒకే రీతిగా జరుగదు. తల్లిదెండ్రుల ఆచారవ్యవహారాలు విద్యా ప్రమాణం ఆశయం, ఆకాంక్ష, అభివృచి, ప్రాముఖ్యత మొదలగునవి సాంఘికీకరణ ప్రక్రియలో ప్రభావి తం అవుతాయి దీని వల్ల సాంఘికీకరణ ప్రకియలో తెలిసి లేదా తెలియక విలువలను ఆచార వ్యవహారాలను విభిన్న రీతిలో తమ ఆడ, మగ పిల్లలకు తెలియజేస్తుంటారు. ఉదాహరణకు కొడుకు ఆటాడి ఇంటికి ఆలస్యంగా వచ్చితే మందలించే పద్ధతికి కూతురు ఆలస్యంగా ఇంటికి వచ్చునపుడు మందలించే మాట పద్ధతికి చాలా తేడాను చూడ వచ్చు సాధారణంగా కొడుకును చూచి వచ్చావ బాబు అంటే కూతురుతో ఆలస్యం ఎందుకు అయిందనీ చీకట పడక ముందె ఇంటికి రావాలి అని చెప్పుతా ఉంటారు భారతదేశంలో సాధారణంగా కూతురును వంట ఇంటిలో సహాయపడడానికి ఇష్టపడతారు. కానీ కొడుకుల నుంచి దీనిని ఎదురు చూడరు అదే రీతిగా ఆడబిడ్డకు ఆటళాడ డానికి 'బొమ్మ'ను మగ బిడ్డకు క్రికెట్ బ్యాట్‌ను కొంటారు. ఇలా విభిన్నంగా లింగభేదం అనుగుణంగా సాంఘికీకరణ ప్రక్రియ జరుగుతుంది. దీన్ని వ్యత్యాసం చూపు సాంఘికీకరణం అంటారు.

ఈ నాటి ఆధునిక మిశ్రమ సమాజంలో స్త్రీ సామాజిక అంతస్తు గణణీయంగా మార్పు చెందుతుంది ఇది కాలకాలానికి దేశదేశానికి మధ్య మార్పు వస్తూ ఉంటుంది భారతదేశంలో జాతీయ ప్రజాసత్తాత్మక ప్రజ్ఞ కొత్త ఆర్థిక వ్యవస్థ, ఆధునిక విద్య, స్త్రీలను పరాధీకత నుంచి విముక్తి చేసి కొత్త రూపాన్ని యిచ్చింది.

మొదట పురుషులు మాత్రమే పొందేటువంటి అంతస్తును ప్రస్తుతం స్త్రీలు పొందటానికి ప్రారంభించారు. అయిన ప్రటికీ లింగబేదం ఆధారంగా శ్రమ విభజన ఇంకనూ కొనసాగుతొంది. గనులపని, ఉక్కు కర్మ గారాల, పని సొరంగ మార్గాపని మొదలగు కార్యరంగాల్లోనూ స్త్రీలు ప్రస్తుతం అవకాశాలను పొందుతున్నారు. వైద్య వృత్తి న్యాయవృత్తి, విశ్వ విద్యాలయంలో పరిశోధనా, సైన్యం, యుద్ధపరికరాల ఉత్పత్తి కార్యకలాపాలందు ఇప్పటికే స్త్రీలు కార్యాన్ని నిర్వహిస్తున్నారు.

> **కార్య కలాపం**
> ప్రత్యేక సేవలను చేసిన స్త్రీల గురించి సమాచారాన్ని సే కరించండి.

స్వాతంత్ర్యం తరువాత భారతదేశంలో కనబడు సమానత తత్వ ఆచరణ ఆడపిల్లల విద్యా భ్యాసానికి ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక కార్యకలాపాలు ఆర్థిక ప్రగతి నగర ప్రదేశాల అభివృద్ధి మార్పు చిందిన సామాజిక దృక్పదాలు సాంఘికీకరణంలో లింగ సమానతను తీసుకో నిరావటంలో ముఖ్యమైన పాత్రనువహించింది.

అభ్యాసాలు

I. ఈ కింది ఖాళీలను సరైన పదాలతో పూర్తీ చేయండి.

1. మానవుడు సామాజిక వ్యక్తిగా రూపుదిద్దుకొను ప్రక్రియను __________ అని అంటారు.
2. తల్లి పిల్లల మొట్టమొదటి __________
3. మల్లె మొగ్గలవలె ఉన్న పిల్లల మనస్సు __________ వలన వికసిస్తుంది.

II. ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. సాంఘికీ కరణంలో సమాన వయస్కు వారి పాత్రను తెల్పండి.
2. కుటుంబ పరిసరంలో పిల్లలు నేర్చుకొను విలువలు ఏవేవి?
3. సాంఘికీకరణ ప్రక్రియలో మత పాత్ర ఏమి?
4. సాంఘికీకరణ ప్రాముఖ్యలను తెల్పండి
5. ఆధునిక సమాజంలో సాంఘికీఖరణ సాధనంగా ప్రచార సాధనాలు ఎలా పని చేస్తాయి.

III. కార్యకలాపం

1. సమాజ నిర్మితిలో ప్రచారసాధనాల పాత్ర దీని గురించి వ్యాస పోటీని ఏర్పాటు చేయండి.
2. వార్తా పత్రికల్లో సాంఘికీకరణంగురించి వెలువడు వ్యాసాలను సంగ్రహించండి.

VI. ప్రణాళిక కార్యకలాపం:

వివిధ రంగాల్లో ఉత్తమ కార్యాన్ని చేసిన కర్నాటక స్త్రీల గురించి సమాచారాన్ని సేకరించండి.

అధ్యాయం-3

నగరం-ఇతర సముదాయాలు

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుందాం.

- నగరం – పదం అర్థం –నగర సముదాయం లక్షణాలు.
- పారిశ్రామీకరణ– నగరీకరణం సంబంధం.
- గ్రామీణ– ఆదిమవాసి సముదాయం లక్షణాలు.

నగరం అంటే ఏమి?

నగరం అనేది పెద్ద ప్రమాణంతో ఎక్కువ జనసాంద్రత కలిగి సామాజికంగా వైవిధ్యతను కల్గిన జనుల శాశ్వత నివాసం నగరం కూడా సముదాయం మాదిరి ఒక ప్రదేశం అని 2011 జనాభా లెక్కల ప్రకారం పరిగణించారు దానికి ఈ కింది అంశాలను నిర్ణయించారు

1. కనీసం 50,000 జనాభా
2 ఒక చదర మైలుకు 1000 జనసాంద్రత
3 అధిక భాగం ప్రజలు వ్యవసాయేతర కార్య కలాపాల్లో నిమగ్నమై ఉంటారు.
4. నాగరిక సౌకర్యాల లభ్యత 5 నగర సముదాయాన్ని పట్టణం నగరం మహానగరాలని పేర్కొంటారు.



నగరం

> **కార్యకలాపం**
> మీ నివాస స్థలానికి దగ్గర ఉన్న నగరం, గ్రామంలో కనబడు తేడాను (జనాభా, విస్తీర్ణం, సౌకర్యాలు)ను కనుగొనండి.

నగర స్వరూప లక్షణాలు:

1. సామాజిక వైవిధ్యత
2. అనామికత
3. అధిక ప్రమాణంలో సామాజిక చలనం
5. వ్యక్తివాదం, విలాసవాదం, వ్యక్తి త్వానికి అధిక ప్రాధాన్యత
6. సంఘ సంఘటనాల అభివృద్ధి
7. చిన్న ప్రమాణ కుటుంబం
8. సామాజిక పరివర్తనలో తీవ్రవేగం

పారిశ్రామీకరణం – నగరీకరణ:

పారిశ్రామికరణం అనగా సరకు సేవల ఉత్పత్తికి ఉపయోగించు తాంత్రిక జ్ఞానంలో కల్గు మార్పుల ప్రక్రియ. క్లుప్తంగా చెప్పాలంటే తయారికా పరిశ్రమల అభివృద్ధిని సూచించటానికి దీన్ని ఉపయోగిస్తాం.

బ్రిటిష్‌వారు అనుసరించిన ప్రత్యేక నీతి ఫలితంగా మొదటి ప్రపంచ యుద్ధం దాకా భారతదేశంలో పరిశ్రమలను స్థాపించలేదు. తరువాత స్థాపించబడిన పరిశ్రమలవల్ల మన కుటీర పరిశ్రమలు నాశనం అయ్యాయి. గ్రామీణ ప్రజలను నగర పారిశ్రామిక కేంద్రాలకు తరలించింది. ప్రజలు గ్రామాలను వదలి పారిశ్రామిక నగరాల్లో ఆశ్రయంపొంది, తమకు అందిన ఉద్యోగాలను అంగీకరించారు. భౌగోళిక ప్రభావం వృత్తి చలనాల వల్ల దూరం ప్రజలు దగ్గర అయ్యారు. రైలు, బస్సులాంటి సౌకర్యాలు అందరినీ ఒక్కటిగా చేసింది. పారిశ్రామీకరణం ప్రత్యేకంగా మన సామాజిక వాతావరణాన్ని మార్పుచేసి నగరాలను సృష్టించింది.

మీరే ప్రయత్నించండి

మీ జిల్లా కేంద్ర వ్యాప్తిలో ఉన్న భారీ పరిశ్రమలను పట్టిక చేసి అవి ఉత్పత్తి చేయుచున్న వస్తువుల పేర్లను పేర్కొనండి.



కర్మాగారం

సముదాయం:

మానవునికి ఒంటరి జీవనం అసాధ్యం. అతడు సంఘజీవి. అతడు తను నివసిస్తున్న గుంపు సభ్యులతో వివిధర కాలుగా సంబంధాన్ని కలిగి ఉంటాడు. నిరంతరంగా నివసిస్తున్న నిర్దిష్ట ప్రదేశ సభ్యులతో నివసించటంవల్ల అతనిలో సాధారణ భావనలు కలుగుతాయి. ఈ విధంగా నిర్దిష్ట ప్రదేశంలో సాధారణ సామాజిక బ్రతుకును సాగించు ప్రక్రియను సముదాయం అని చెప్పబడింది. సముదాయం ఈ కింది లక్షణాలను కల్గి ఉంది.

1. ప్రజాగుంపు 2. పరిమిత నిర్దిష్ట ప్రదేశం. 3. సముదాయ భావనలు
4. సాధారణ జీవిత దృక్పదం 5. చట్టరహితస్థాపన

గ్రామీణ సముదాయం దాని లక్షణాలు:

మీరు తెలుపండి
మీరు నివసించు స్థలంలో ఇరుగు పొరుగు సంబంధం గురించి మీకేం తెలుసు.

గ్రామీణ సముదాయం భారతీయ సమాజనికి ఆధారస్థంభం. దీని పునాది గ్రామం. భారతీయ సంస్కృతి చారిత్రక అభివృద్ధిలో గ్రామాలకు అధిక ప్రాధాన్యత ఉంది. సముదాయం అనగా ఒక నిర్ధిష్ట క్షేత్రంలో స్థిర సామాజిక జీవనాన్ని సాగించు గుంపు. సాధారణ జీవితాన్ని నిర్ధిష్ట ప్రాంతంలో నివసించు గుంపు గ్రామం అయింది. గ్రామం అనే భావన కేవలం వ్యవసాయం చేయువారు అనే కాకుండా ఒక జీవన విధానాన్ని అనుసరించుచున్న జవాభా సముదాయం.

గ్రామ సముదాయం లక్షణాలు:

జనాభా విస్తీర్ణం, జీవన విధానం ఈ విచారంలో ఒక గ్రామం మరొక గ్రామం కన్నావిభిన్నంగా ఉంటుంది. మైదాన ప్రాంతంలోని గ్రామం తీరప్రాంత గ్రామంకన్నా విభిన్నంగా ఉంటుంది. ఎడారి భూమి లేదా కొండ గుట్టలలో ఉన్న గ్రామాల జీవన విధానంలో వ్యత్యాసం, కనబడుతుంది. అనేక తేడాలున్నా గ్రామాల్లో కనబడు సాధారణ లక్షణాలను ఇలా పట్టిక చేయవచ్చు.

1. చిన్న ప్రమాణ సంబంధాలు
2. పరస్పర ఐక్యత
3. సామాజిక నియంత్రణ
4. అనధికార నియంత్రణ
5. ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యత
6. వ్యవసాయ ప్రాధాన్యత
7. ప్రకృతి ప్రభావం
8. ఇరుగు పొరుగు ప్రభావం
9. సరళ జీవనం
10. అధిక మత ప్రభావం
11. సాంప్రదాయిక దృక్పదం
12. వ్యాపక జాతి పద్ధతి
13. నిరక్షరాస్యత, పేదరికం పెలుదలగునవి



గ్రామీణ సముదాయం

మీరు తెలుసుకోవాలి
మీ ఊరిలో జరుగు జాతక ఉత్సవం ఆధారంగా గ్రామీణ సవముదాయం లక్షణాలను గమనించండి.

గ్రామ సముదాయం సమస్యలు:

1. వ్యవసాయ సమస్యలు
2. కుటీర పరిశ్రమల సమస్యలు
3. నిరక్షరాస్యత, పేదరికం నిరుద్యోగం
4. ఆరోగ్య వ్యవస్థ కొరత
5. పౌర సౌకర్యాల కొరత

ఆదిమతెగ ఆదిమవాసుల సముదాయం దాని లక్షణాలు:

పౌర సమాజం నుంచి దూరంగా దట్టమైన అడవి లోయకొండ మున్నగు ప్రదేశాలలో నివాసిస్తున్న జన సముదాయాన్ని ఆదిమ తెగ సముదాయం అని అంటారు. ప్రపంచమంతటా వీరు ఒకే విధంగా ఉండి కొన్ని దేశాల్లో అధిక జనాభాను కల్గి ఉన్నారు ఆఫ్రికా తరువాత ప్రపంచంలో అధిక ఆదిమ తెగ జనుల పొందిన దేశం భారతదేశం మానవ శాస్త్ర నిఘంటువులో ఆదిమతెగలను ఇలా నిర్వచించాడు "సాధారణంగా నిర్థిష్ట భూ ప్రదేశం భాష సాంస్కృతిక సమైక్యత సామాజిక ఐక్యతను కల్గిన సమూహం. భారతదేశంలో ఉన్న ఆదిమతెగలను నిగ్రిటో మంగోలియన్ మెడిటరేనియన్ అనే మూడు రకాలుగా విభజించవచ్చు.

ఆదిమతెగ జనాల లక్షణాలు:

1. సాధారణ భూప్రదేం
2. కుటుంబ సమూహాల గుంపు
3. అంతర్గత బంధుత్వం
4. సామాన్య భాష
5. సరళ, స్వయం పరిపూర్ణత
6. సామాన్యమతం
7. సాధారణ సంస్కృతి
8. సామాన్య పేరు
9. సంసక్తత
10. నిరక్షరాస్యత



ఆదిమతెగ సముదాయం

భారతీయ ఆదిమతెగలను భౌగోళికంగా మూడు విధాలుగా విభజించారు.

ఈశాన్య వలయ ఆదిమ తెగలు: మంగోల్ తెగకు చెందిన వీరు నాగాలాండ్ మేఘాలయ అరుణాచల్ ప్రదేశ్ అస్సాం, త్రిపుర, మణిపురలో ఉన్నారు వీరు చైనా టిబెట్ భాషా వర్గానికి చెందన భాషలను మాట్లాడు తారు. గురుంగ్ అంబు లెప్చా అకా మిశి గార్ ఖాసి చక్మానాగా సేమా కచారి మొదలగునవి ఇతర ప్రధాన వర్గాలు.

కేంద్రవలయ ఆదిమతెగలు : ఇది కృష్ణానది ఉత్తరం గంగానది దక్షిణ భాగంలోనున్న పర్వతం కింది భాగాలను కల్గింది. ఈ ప్రదేశాల్లో సంతాల్, ముండా, భిల్ల గోండ, ఓరాన్, బైగా, ఖారియా, ఖోండ, కోలా, భూమి, సవార్ మొదలగు ఆదిమ తెగలవారు నివసిస్తునారు ఇతర ఆదిమ తెగలవారికి పోలిస్తే వీరు అభివృ ద్ధొ చెందారు.

దక్షిణవలయ ఆదిమతెగలు: కృష్ణానది నుంచి దక్షిణానికి కన్యాకుమారి నుమచి ఉత్తరానికి ఉన్న ప్రదేశాన్ని ఇది కల్గి ఉంది ఆంధ్ర ప్రదేశ్ కర్నాటక, కేరళ తమిళనాడు కొన్ని భాగాల్లో ఈ ఆదిమతెగలు కనబడతాయి సోలిగ ఎరవ కోటా, చెంచు, ఫణియ, కాడార్, సిద్ధిగ, జేనుకురుబ మొదలగు వారు కూడా ఉన్నారు.

ఇవికాక అండమాన్, నికోబర్ ద్వీపాలలో నివసించు ఆదిమతెగలను నాల్గవ గంపుగా పేర్కొనవచ్చు. ఈ వలయంలో ప్రధానంగా జార్వాలు, ఓంగాలు, సెంతినేలిగలు, అండమాన్‌లు, నికోబర్‌లు ఉన్నారు

అభ్యాసాలు

I. ఈ కింది ఖాళీలను సరైన పదాలతో పూర్తిచేయండి.

1. నిర్ధిష్ట ప్రదేశంలో సాధారణ సామాజిక జీవనాన్ని సాగించు ప్రక్రియ ______________
2. భారతీయ సమాజ ఆధార స్తంభం ______________ సముదాయం
3. ఈశాన్యవలయ ఆదిమతెగలు ______________ తెగకు చెందినవారు.

II. ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి

1. నగరం అనగానేమి?
2. పారిశ్రామీకరణ దేనిని సూచిస్తుంది?
3. గ్రామం అనే ప్రక్రియను తెల్పండి.
4 మానవ శాస్త్ర నిఘంటువు 'ఆదిమతెగ' అనే పదానికి ఎలా వివరణనిస్తుంది?
5. నగర స్వరూప లక్షణాలను తెల్పండి.
6. గ్రామ సముదాయ లక్షణాలను పట్టీ చేయండి.
7. గ్రామ సముదాయం సమస్యలను పేర్కోనండి
8. ఆదిమవాసుల ప్రత్యేక లక్షణాలను గుర్తించండి.
9. భారతీయ ఆదిమతెగలను ఎలా విభజించవచ్చు?

III. కార్యకలాపం

1. నగరం – గ్రామీణ జీవనం ప్రయోజనాలు – దోషాల గురించి చర్చ జరపండి.
2. మీ దగ్గరిలో ఉన్నలేదా తెలిసిన ఆదిమతతెగల జీవన పద్ధతిని సంగ్రహించండి.

IV. ప్రణాళికా కార్యం

1. మీగ్రామం /నగరం సౌకర్యాల కొరత నివారణ గురించి గ్రామ పంచాయితీ /నగర సభ సభ్యులనుంచి వివరణను సంగ్రహిమచండి.

*****

భూగోళ శాస్త్రం

అధ్యాయం-1

మన రాష్ట్రం - కర్నాటక

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- మన ప్రాంతపు ప్రాముఖ్యత, తరతరాల సంస్కృతి, సంప్రదాయాలు
- కర్నాటక అన్న పేరుకు పూర్వ రంగం మరియు రాష్ట్ర అవతరణ
- కర్నాటక యొక్క భౌగోళిక స్థానం, విస్తీర్ణం, భుమి, నీటి సరిహద్దులు, పొరుగు రాష్ట్రాలు.


క్రింది తరగతిలో సహజ భౌగోళిక అంశాల గురించి అధ్యయనం చేశారు. ఇప్పుడు మన భూమి (నాడు), కన్నడిగుల భూమి గురించి అధ్యయనం చేయబోతున్నారు. ఇది తనదే అయిన గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను కల్గిఉండి భారతదేశపు రాష్ట్రాలలో ఒకటిగా ఉన్నది. ఈ ప్రాంతం అద్భుతమయిన ప్రదేశంలో ఏర్పడటమేకాక విభిన్న భౌగోళిక లక్షణాల, జంతు, వృక్షసంపద, వైవిధ్యమైన మట్టిరకాలు, జలాశయాలు, ఖనిజ, మానవ వనరులలో అలరారుచున్నది. సాహిత్యం, కళలు, తనదే అయిన ప్రత్యేక రీతిలో సంస్కృతిని కల్గి ఉండటమే కాక పవిత్రమైన **ఆధ్యాత్మిక, చారిత్రక** ఖ్యాతి గడించిన పుణ్యక్షేత్రాలు ఎన్నో మన రాష్ట్రంలో ఉన్నవి. ప్రకృతి సౌందర్యం మరియు అడవి మృగాల సంపదలో ప్రపంచ స్థాయిలో కీర్తిని గడించిన ఘనత మన రాష్ట్రానికి ఉన్నది.

పేరు నేపథ్యం : మన రాష్ట్రం పేరు వెనుక విజ్ఞాన వేత్తలలో ఏకీభావం లేదు. కర్నాటక అన్న పేరు ప్రాచీన కాలంనుండి వాడుకలో ఉన్నది. ఈ భూమిని కరునాడు (కర్ + నాడు = నల్లరేగడి భూమి) అని పిలిచేవారు. తమిళ భాషలో వ్రాసిన ప్రాచీన కావ్యం 'శిలప్పదికారంలో' కరునాట్ అన్న పదం కర్నాటక బదులుగా ఉపయోగించినారు. కరునాట్ అనగా ఎత్తైన ప్రదేశం అని అర్థం. ఇది పూర్వం కావేరి నదినుండి, గోదావరి నదివరకూ వ్యాపించి ఉండేది అని నృపతుంగ ఆస్థానకవి శ్రీవిజయుడు రచించిన వ్యాకరణ గ్రంథం కవిరాజమార్గములో పేర్కొనబడినది. స్వాతంత్ర్యానంతరం, భారతదేశం ఎన్నో రాష్ట్రాలుగా విభజింపబడినది. 1953 సం.లో 9 దక్షిణ ప్రాంతపు మైసూరు రాష్ట్రాన్ని రూపొందించారు. తరువాత భాషా ప్రాతికపై రాష్ట్రాలను ఏర్పాటు చేసినపుడు, బొంబాయి, హైదరాబాదు, మద్రాసు మరియు కొడగు ప్రాంతాలలో చేరి పోయిన కన్నడ భాషను మాట్లాడే ప్రజలు ఉండే ప్రదేశాలను ఒకటిగా చేయటం వలన 1956 నవంబర్ 1న 'విశాలమైసూరు రాష్ట్రం' రూపకల్పన జరిగినది. ఈ మరపురాని సంఘటన స్మారక చిహ్నంగా ప్రతిసంవత్సరం నవంబర్ నెలలో రాజ్యోత్సవం ఆచరించెదరు. కన్నడిగుల ఇష్టప్రకారం మన రాష్ట్రాన్ని 'కర్నాటక'

అని 1973 నవంబరు మాసంలో మరలా నామకరణం చేశారు. (ఆసమయంలో కర్నాటక ముఖ్యమంత్రిగా శ్రీదేవరాజ అరసు ఉన్నారు.)

భౌగోళిక ఉనికి:-

భారత దేశంలోని 28 రాష్ట్రాలలో కర్నాటక కూడా ఒకటి. ఇది భారతదేశపు దక్షిణాన ఉండి ద్వీపకల్పం పడమటి మధ్యభాగంలో వెలసినది. ఇది 11^0-31^0 మరియు 18^0-45^0 ఉత్తర అక్షాంశాలు, అదే విధంగా 74^0-12^0 మరియు 78^0-40^0 తూర్పు రేఖాంశాల మధ్యన విస్తరించినది. ఉత్తరాన ఉన్న చిట్టచివరి బీదరుజిల్లా ఔరాదు తాలూకా నుండి, దక్షిణపు చివరిలో ఉన్న చామరాజనగరం జిల్లావరకు మొత్తం 750 కి.మీ. పొడవు ఉన్నది. పడమట నుండి తూర్పుకు 4కి.మీ. వెడల్పుగా ఉన్నది. ఉత్తర కన్నడజిల్లా కారవార, పూర్తిగా పడమటగా ఉండగా,




భారతదేశంలో కర్నాటక ఉనికి

కోలారు జిల్లాలోని ముళబాగిలు తాలూకా తూర్పున చివరగా ఉన్నది. కర్నాటక రాష్ట్రానికి భూమి మరియు నీరు రెండూ సరిహద్దులుగా ఉన్నవి. పడమట అరేబియా సముద్రము, ఉత్తరాన మహారాష్ట్ర, తూర్పున ఆంధ్రప్రదేశ్ దక్షిణాన మరియు ఆగ్నేయంలో తమిళనాడు, నైరుతి వైపు కేరళ, వాయవ్యాన గోవా సరిహద్దులుగా ఏర్పడినవి. ఆకారంలో కర్నాటక గోడంబిని పోలి ఉండును.

వైశాల్యం:

కర్ణాటక రాష్ట్రం 1,91,791 చదరపు కి.మీ. విస్తరించి ఉన్నది. వైశాల్యంలో భారతదేశపు ఎనిమిదవ పెద్ద రాష్ట్రముగా పరిగణింపబడుచున్నది. అంతేకాక 2011 సం. జనాభా లెక్కల ప్రకారం 6,11,30,704 జనాభాను కల్గి, జనాభా విషయంలో తొమ్మిదవ స్థానాన్ని పొందినది. భారతదేశపు మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో కర్నాటక వైశాల్యం 5.83 శాతము ఉన్నది.



ప్రస్తుతం మన రాష్ట్రంలో 30 జిల్లాలు ఉన్నవి.

జిల్లాలలో 176 తాలూకాలు, 747 హోబళ్ళిలు (hoblis) 347 పట్టణాలు, 27,481 గ్రామాలు ఉన్నవి. బెళగావి జిల్లా వైశాల్యంలో చాలా పెద్దది, మరియు బెంగళూరు నగరం అతి చిన్న జిల్లా. బెంగళూరు కర్నాటకకు రాజధాని. పరిపాలనా సౌలభ్యం కొరకు కర్నాటకను నాల్గు విభాగాలుగా విభజించినారు. అవిఏవనగా - బెంగళూరు, మైసూరు, బెళగావి మరియు కలబురగి .

మీరు తెలుసుకోండి

కేంద్ర ప్రభుత్వంచే ప్రత్యేక హోదాను పొందిన హైద్రాబాదు జిల్లాలు, బీదర్, రాయచూరు, గుల్బర్గా, కొప్పళ్, యాదగిరి, బళ్ళారి.

అభ్యాసాలు

I ఈ కిందిఖాళీలను సరియైన పదాలతో పూర్తి చేయండి.

1. కన్నడ రాజ్యోత్సవాన్ని ______________ తారీఖున ఆచరించెదము
2. కర్నాటక అని నామకరణము చేసిన సంవత్సరం ______________
3. కర్నాటక తూర్పుభాగములో ______________ రాష్ట్రము కలదు.
4. ______________ జిల్లా కర్నాటకలో వైశాల్యంలో పెద్దది.
5. కర్నాటక రాష్ట్రపు భూవైశాల్యం ______________ చ.కి.మీ.

II ఈ కింది ప్రశ్నలకు గుంపులో చర్చించి సమాధానాలు రాయండి.

1. కర్ణాటక రాష్ట్రపు అక్షాంశ మరియు లేఖాంశాల విస్తీర్ణం గురించి వివరాలు రాయండి.
2. మన సరిహద్దు రాష్ట్రాల పేర్లు రాయండి.
3. కర్ణాటక రాష్ట్రపు నాల్గు పరిపాలనా విభాగాలు ఏవి?
4. భారతదేశంలో కర్నాటక రాష్ట్రభౌగోళికస్థితిని తెల్పండి.

III కార్యకలాపాలు

1. కర్నాటక పటాన్ని గీచి, జిల్లాలను గుర్తించి, పేర్లను రాయండి మరియు కర్నాటక అక్షాంశ, రేఖాంశ స్థానాలను తెలుపండి.

IV ప్రణాళిక కార్యకలాపం

1. మీజిల్లా / నగరం పటాన్ని గీయండి, మీ ఉపాధ్యాయు ఒ సహాయంతో దాని అక్షాంశాలు, రేఖాంశాలు స్దానాలను మరియు పొరుగు జిల్లాలను గుర్తించండి.

*****

అధ్యాయం -2

భౌగోళిక విభాగాలు

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- కర్నాటక యొక్క భౌతిక లక్షణాలు:-
- కర్నాటక యొక్క భౌతిక విభాగాల గురించి తెలుసుకుంటారు.
- కర్ణాటకలో ఉన్న కొండలు, ఉన్నత శిఖరాల గురించి తెలుసుకుంటారు.

కర్నాటక రాష్ట్రం భారత ద్వీపకల్పంలో ఒక భాగముగా ఉంటూ విభిన్న భౌతిక లక్షణాలను కల్గి ఉన్నది. దీని దక్షిణ భాగం ఎన్నో హెచ్చుతగ్గులు కల్గి అసమానత్వాన్ని కల్గిఉండగా, ఉత్తర భాగం విశాలమైన పీఠభూమిని కల్గిఉన్నది. తీర ప్రాంతాలు, పర్వత ప్రాంతాలమధ్య విశిష్టమైన రీతిలో భేదాలు కల్గిఉన్నది. భూమి ఈశాన్యం వైపున కొంత ఏటవాలుగా ఉండగా, పశ్చిమాన ఎక్కువ ఏటవాలుగా ఉన్నది. ఎన్నో పర్వత శ్రేణులను, లోతైన లోయలను, ఇరుకుగా ఉన్న కాలిబాటలను ఇక్కడ చూడవచ్చును. ఈ రాష్ట్రంలో ఎక్కువ ప్రాంతాలు సముద్ర మట్టానికై 450 నుండి 900 మీటర్ల ఎత్తులో ఉన్నవి. కొన్ని ప్రాంతాలు సముద్రమట్టానికి 1800 మీటర్ల ఎత్తులో ఉన్నవి. 'మల్లయ్యనగిరి' శిఖరం అన్ని శిఖరాలకంటే ఉన్నతంగా ఉన్నది.

భూమి ఉపరితలపు లక్షణాలు, భూమి ఏర్పడిన విధానం ఆధారంగా కర్నాటక మూడు సహజ విభాగాలుగా విభజింపబడినది. 1) తీరమైదానాలు 2) పర్వత ప్రాంతాలు 3) మైదానాలు.


1. తీర మైదానాలు: భాషా ప్రాతికపై రాష్ట్రాల విభజన జరిగిన తరువాత కర్నాటకకు తీరరేఖ మరియు తీర మైదానం సరిహద్దులయినాయి. ఈ ప్రకృతి విభాగము అరేబియా సముద్రము మరియు మలెనాడు మధ్య విస్తరించినది. దక్షిణాన మంగళూరు నుండి ఉత్తరాన కారవార వరకు 3కి. పొడవున విస్తరించినది. మరియు దీనివైశాల్యం 12 కి.మీ. నుండి 64 కి.మీ. వరకు విస్తరించినది. దక్షిణ ప్రాంతాన విశాలంగా ఉండి ఉత్తరం వైపునకు పోయే కొద్దీ వెడల్పు తగ్గి, చాలా చోట్లలో ఏటవాలుగా ఉన్నది. దీని ఎత్తు సముద్ర మట్టానికికి 200 మీటర్ల పైన ఉన్నది. దీనిని 'కెనరా లేక కర్నాటక తీరరేఖ' అని అంటారు . ఎన్నో నదులు ఈతీర రేఖగుండా వేగంగా ప్రవహిస్తూ సముద్ర ప్రాంతం క్రమంగా హరించి పోతున్నది. అంతేకాక అవి ఉప్పునీటి సరస్సులను సృష్టిస్తున్నాయి. కానీ నదీ ముఖద్వారాలు విశాలమైన సారవంతమైన భూమిని సృష్టించలేక పోతున్నవి.

సముద్ర తీరరేఖ పొడవునా ఎన్నో ఓడరేవులు ఉన్నవి. వాటిలో 'నవ మంగళూరు' కర్నాటక రాష్ట్రపు అతిపెద్ద ఓడరేవుగా పిలువబడుచున్నది. భట్కళ, మల్పే, కారవార, కుమట, బేలెకెరె మరియు హొన్నావర చేపల రేవులను కల్గి ఉన్నవి. ఇక్కడ ఎన్నో సుందరమైన సముద్రతీరాలు పర్యాటకులను ఆకర్షిస్తూ ఉన్నవి. అవి ఏమనగా:- మంగళూరు సమీపాన ఉన్న సోమేశ్వర,

ఉళ్ళాల, పణంబూరు, ఉడిపి సమీపానగల మల్పె, కారవార, హొన్నావర సమీపాన ఉన్న ముర్డేశ్వర మరవంతె మరియు గోకర్ణ సమీపానగల ఓం బీచ్ మొదలగునవి సముద్ర తీరాన ఎన్నో చిన్న చిన్న ద్వీపాలున్నవి. వాటిలో సెయింట్ మేరీ ద్వీపం, కారవార సమీపాన ఉన్న అంజద్వీపం, దేవగడ, కాంజిగుడ్డ ద్వీపం ముఖ్యమయినవి. తీర ప్రాంతాన నివశించే ప్రజల ముఖ్యవృత్తి - చేపలు పట్టుట. వ్యవసాయం చేయటం కూడా మరొక ముఖ్యమైన వృత్తి. ఇక్కడ గోడంబి, కొబ్బరి, వక్క, ఏలక్కి మరియు వరి పంటలను పండించెదరు. దక్షిణ కెనడ, ఉత్తర కెనడ, ఉడిపి కర్నాటకలోని తీర ప్రాంతపు జిల్లాలు.

2. మలెనాడు : మన రాష్ట్రపు పశ్చిమ కనుమలనే మలెనాడు అంటారు. దీనినే 'సహ్యాద్రి పర్వతాలు' అని కూడా అంటారు. మలెనాడు ఉత్తరం నుండి దక్షిణం వరకూ సముద్ర తీర రేఖకు సమానాంతరంగా విస్తరించి ఉన్నది. పశ్చిమాన లోతైన ఏటవాలు ప్రదేశాలు ఉండగా, తూర్పు వైపుకు పోతూ క్రమంగా, నిదానంగా అంచెలంచెలుగా ఎటవాలుగా అయినవి వీటినే కనుమలు (Ghats) అని అందురు. ఇవి 650 కి.మీ. పొడవును, 50-60 కి.మీ. వెడల్పును కల్గిఉన్నవి. వీటి సరాసరి ఎత్తు సముద్ర మట్టానికి సుమారుగా 900 నుండి, 1500 మీటర్ల వరకూ ఉన్నది. ఈ పర్వతాలు అరేబియా సముద్రం మీదుగా వార్షాన్ని మోసుకుని వచ్చే మేఘాలను అడ్డగించి, 200 సెంమీ. ఎక్కువ వర్షపాతం కల్గడానికి కంటీ తోడ్పడతాయి. ఇక్కడ ఉన్న ఎతైన శిఖరాలు ఏవనగా - ముళ్ళయ్యన గిరి, కుదురె ముఖ కల్వట్టగిరి, రుద్రగిరి, దేవీరమ్మన గుడ్డ మొదలగునవి. ఇవి చిక్కమంగళూరు జిల్లాలో ఉన్నవి. ఇవి కాక, బల్లాళయన దుర్గ, మెర్తిగుడ్డ, పుష్పగిరి, కొడచాద్రి మొదలగు పడమటి కనుమలలోని ఎత్తైన శిఖరాలు. వీటి అన్నిటిలోనూ ముళ్ళయ్యన గిరి (1913 మీ.) శిఖరం రాష్ట్రంలోనే ఎత్తైనది. ఇది బాబ బుడానగిరి పర్వతాలలో ఉన్నది.

> **మీరు తెలుసుకోండి**
>
> కర్నాటక ముఖద్వారం - నవమంగళూరు బందరు. సేంట్‌మేరీస్ ద్వీపం స్థానికంగా తోన్సేవార్ అని అంటారు. మురుదేశ్వర సమీపంలో నేతలణి ద్వీపముంది. పావురాలు అధికంగా ఉంటాయి. కావున దీన్ని పిజన్ పిల్యాండ్ అని అంటారు.



కర్నాటకలో తూర్పు మైదానాల నుండి పడమటి కనుమలను దాటి తీర మైదానాలకు వెళ్లే దారులను పర్వత మార్గాలు అంటారు ముఖ్యమైన కొండల వరుసల మద్యగల దారులు (Ghat sections) ఏవనగా

1. చార్మడి ఘాట్ : మంగళూరు, చిక్క మంగళూర్లను కలుపుతుంది

2. శిరాడి ఘాట్ : ఇది హాసన, సకలేశపుర, మంగళూరులను కలుపుతుంది.

3. ఆగుంబెఘాట్ : ఈదారి శివమొగ్గ. ఉడుపిలను కలుపుతుంది

4. హులికల్ ఘాట్ : ఈ ఘాట్ రోడ్డు శివమొగ్గ, కుందాపూర్‌లను కలుపుతుంది.

మలనాడులో వర్షపాతము ఎక్కువగా ఉండటము వలన ఈప్రదేశం అందమైన దట్టమైన సతత హరితారణ్యాలను కల్గి ఉన్నది. ఇది ఎన్నో నదులకు జన్మస్థానమయినందున, అవి లోతైన ఏటవాలు ప్రదేశాలకు ప్రవహించినపుడు అత్యంత సుందరమైన జలపాతాలు ఏర్పడును. వాటిలో - భారత దేశంలోనే ఎత్తైన జోగ్ జలపాతం (శరావతినది) కూడా ఉన్నది. ఉంచళ్ళి, మాగోడు, గోకాక్, శివసముద్రం, అబ్బె జలపాతం కూడా ముఖ్యమైన జలపాతాలు. ఈనదులు లోయలను, కనుమలను (Passes) కూడా ఏర్పరచినవి. ఇక్కడ కాఫీ, టీ, రబ్బరు, మరియు సుగంద ద్రవ్యాలు సమృద్ధిగా పండును. ఎక్కువగా కాఫీ యొక్కలు పెరుగుట వలన చిక్క మంగళూరును కాఫీనాడు అని అందురు. కొడగు జిల్లాలో చల్లటి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండుటవలన దానిని 'కర్నాటక కాశ్మీరు' అని అంటారు. నారింజ పండ్లు కొడగు జిల్లాలో సమృద్ధిగా పండుటవలన ఈ జిల్లాను నారింజ భూమి అని అందురు. మలెనాడు ప్రదేశాన్ని జీవ వైవిధ్య కేంద్రంగా గుర్తించి రక్షణను కల్పించినారు. హాసన్, కొడగు, శివమొగ్గ, చిక్కమంగళూరు మలనాడు జిల్లాలు.

> మీరు తెలుసుకోండి
>
> బాబాబుధన్ పర్వతానికి మరోపేరు చంద్రద్రోణ పర్వతం

3. మైదానాలు : తూర్పు మలనాడులో విశాలమైన మైదానాలు సముద్రమట్టానికి 450 నుండి 760 మీటర్ల ఎత్తున విస్తరించి ఉన్నవి. ఈ ప్రాంతం కృష్ణ, తుంగభద్ర, కావేరి నదులు నీటి ప్రవాహాలతో అలరారుచున్నది. మరియు ఎన్నో పర్వత శ్రేణులను కూడా ఇక్కడ చూడవచ్చును. తూర్పువైపున భూమి ఏటవాలుగా ఉండి, ఉత్తరం నుండి దక్షిణం దాకా ఎత్తు క్రమేణా పెరుగుతూ పోతుంది. మైదానాలను రెండు భాగాలుగా విభజింపవచ్చును. 1) ఉత్తర పీఠభూమి 2) దక్షిణ పీఠభూమి

> కార్యకలాపం మీ జిల్లా ఏ ప్రాకృతిక విభాగలంలో ఉంది. సరిహద్దు జిల్లాలను పేర్కొని ప్రత్యేక లక్షణాలను తెల్పండి.

1. ఉత్తర మైదానాలు : ఇది విశాలంగా ఉండి నల్లరేగడి మట్టితో విస్తరించి ఉన్నది. ఈ భూమి సముద్ర మట్టానికి 365 నుండి 610 మీటర్ల ఎత్తులో ఉన్నది. కొండలు, గుట్టలతో ఈ ప్రాంతం నిండి ఉన్నది. వాటిలో నరగుంద, పరసగడ గుట్ట, ఇళకల్ గుట్ట ముఖ్యమైనవి. తూర్పున ఉన్న సవదర్వత్తి మరియు బాదామి ప్రాంతాలలో సున్నపురాయి నిక్షేపాలు సమృద్ధిగా ఉన్నవి. 62 మీటర్ల ఎత్తునుండి ప్రవహిస్తూన్న నది ఘటప్రభ వలన గోకాక్ జలపాతాన్ని సృష్టిస్తూ పర్యాటకుల ఆకర్షించుచున్నది. ఇవేకాక ఛాయ భాగవతి, మరియు సూగల జలపాతాలు కూడా ఈ ఉత్తర పీఠభూమి ప్రాంతంలో ఉన్నవి. బీదరు, విజయాపురం, కలబురగి, యాదగిరి, గదగ్, కొప్పల్,

రాయచూరు, బళ్లారి, హావేరి, బాగలకోట, జిల్లాలు మరియు దారవాడ, బెళగాం జిల్లాలోని కొన్ని భాగాలు ఈ ఉత్తర పీఠభూమి ప్రాంతంలో ఉన్నవి. వేసవి కాలంలో ఎక్కువ వేడిగా ఉండుటవలన ఈ ప్రాంతాం అధిక ఉష్ణోగ్రత గల ప్రాంతం అని పేరుపొందినది. ఈ ప్రాంతంలో పొడివాతావరణంలో పెరిగే జొన్న, సజ్జ, వేరుశనగ, ప్రత్తి, చిక్కుడు పప్పుదాన్యాలు మొదలగునవి పండును.



ముళ్ళయ్య పర్వతం



మధుగిరి ఏకశిల పర్వతం

2. దక్షిణ పీఠభూమి ప్రాంతం: ఇది దక్షిణాన తుంగభద్రనది ప్రాంతం నుండి దక్షిణాన చామరాజనగర జిల్లావరకు విస్తరించినది. ఈ పీఠభూమి విస్తారంగా ఎర్రమట్టిని కల్గి ఉన్నది. ఇది ఎన్నో ఎత్తు పల్లాలను, కల్గి, సముద్రమట్టానికి 900 నుండి 975 మీటర్ల ఎత్తులో ఉన్నది. ఇది ఉత్తరపు పీఠభూమి కంటే ఎత్తున ఉండి, తూర్పువైపున ఏటవాలుగా ఉన్నది. బెళిగిరిర నగర కొండ, నారాయణ దుర్గ, నందికొండ, శివగంగ, సావనదుర్గ మొదలైనవి ముఖ్యమైన కొండలు ఈ పీఠభూమిలో ఉన్నవి. మధుగిరి కొండ ఆసియా ఖండంలోనే ఒక అతి పెద్ద 'ఏకశిలా' కొండ చిక్కబళ్ళాపురంలోని నందికొండ, చెన్నకేశవ కొండ, కవలె దుర్గ మరియు స్కందగిరి (హరిహరేశ్వర కొండ) మండ్యజిల్లాలోని ఆదిచుంచునగిరి, చామరాజనగర జిల్లాలోని బిళిగిరి రంగన కొండ, మలెమహదేశ్వర కొండ, గోపాలస్వామి కొండ, మైసూరు జిల్లాలోని చాముండికొండ ముఖ్యమైనవి. అంతేకాక ఈ ప్రాంతం వర్షచ్ఛాయా ప్రాంతంగా (rain-shadow) ఉన్నది. కావేరి, పాలార్, పెన్నార్ ఇక్కడ ప్రవహిస్తున్న ముఖ్యనదులు. రాగి, వరి, చెఱకు, వేరుశెనగ, మల్బరీ చెట్లు కూరగాయలు, రకరకాల ఫలాలు, పుష్పాలు మొ. ముఖ్యమైన పంటలు పండును. దావణగెరె, చిత్రదుర్గ, తుమకూరు, కోలారు, మండ్య, మైసూరు మరియు చామరాజనగర మొదలగులవి జిల్లాలు దక్షిణ పీఠభూమి ప్రాంతంలో ఉన్నవి.

> **కార్యాచరణం**
>
> మీ జిల్లా భౌగోళిక వైవిధ్యత గురించి టిప్పణి రాయండి

అభ్యాసాలు:

I క్రింది ఖాళీలను సరి అయిన పదాలతో నింపండి.

1. మల్పే సమీపాన ______________ ద్వీపం ఉన్నది.
2. సహ్యాద్రి అని ______________ ను అంటారు
3. ఆగుంచె కనుమలు ___________ మరియు_______ ప్రదేశాలను కలుపుతున్నవి.
4. కర్నాటకా కాశ్మీరు అని ______________ జిల్లాకు పేరు.

II క్రింది ప్రశ్నలకు గుంపుల్లో చర్చించి సమాధానాలు రాయండి

1. కర్ణాటక యొక్క ముఖ్యమైన భౌతిక విభాగాలు పేర్కొనండి
2. మలెనాడు లక్షణాలను రాయండి
3. కర్నాటక రాష్ట్రపు తీర మైదానాల గురించి వ్రాయండి.
4. దక్షిణ కర్నాటకలోని ముఖ్యమైన కొండల పేర్లు వ్రాయండి
5. పడమటి కనుమల్లోని కనుమదారులను గురించి తెలుపండి.

III క్రింది వాటిని జత పరచండి

అ	ఆ
1. జోగ్ జలపాతం	మంగళూరు
2. ఓం బీచ్	ఉత్తర పీఠభూమి ప్రాంతం
3. నందికొండ గిరిధామ	శరావతినది
4. ఏకశిలా కొండ	గోకర్ణ
5. వేడి ప్రదేశం	చిక్కబళ్ళాపురం
	మధుగిరి కొండ

V కార్యకలాపము

1. మలెనాడు మరియు కోస్తా జిల్లాలను కర్నాటక చిత్రపటంలో గుర్తించి, పేర్లు వ్రాసి, ప్రఖ్యాతిగాంచిన జలపాతాల చిత్రాలను సంగ్రహించండి.

*****

అధ్యాయం 3

కర్నాటక రాష్ట్రం శీతోష్ణస్థితి, మృత్తికలు, సహజ వృక్షజాలం, జంతు జాలం

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- కర్ణాటక శీతోష్ణస్థితి, ముఖ్య లక్షణాలు
- కర్నాటకలో రుతువుల ననుసరించి శీతోష్ణస్థితిలో వచ్చే మార్పులు.
- కర్నాటకలో రుతువుల ననుసరించి జరిగే వర్షపాత విస్తరణ - ఫలితాలు.
- కర్నాటకలోని మట్టి రకాలు, వాటి విస్తరణ
- కర్నాటక యొక్క వివిధ రకాలైన వృక్ష వర్గ సమూహం విస్తరణ మరియు జంతు సంపద.

శీతోష్ణస్థితి

కర్నాటకలో ఉష్ణమండల మాన్సూన్ సీతోష్ణస్థితి ఉన్నది. వేసవికాలంలో ఎక్కువ వేడిగా ఉండి ఆర్ద్రతను కల్గిఉండును. మరియు చలికాలంలో చల్లగా ఉండి, పొడిగా ఉండటము ఈ శీతోష్ణస్థితి ముఖ్యలక్షణం. ఈ శీతోష్ణస్థితి అప్పుడప్పుడూ మారుతూ ఉంటుంది. ఈ విధంగా ఉండటానికి, భౌగోళిక స్థానం, సముద్ర తీరం, భౌతిక నైసర్గిక లక్షణాలు, వృక్షవర్గ సమూహాలు మరియు రుతు పవనాలు మొదలగునవి ముఖ్య కారణాలు. కనుక సంవత్సరపు శీతోష్ణస్థితి, వర్షపాత విస్తరణ రాష్ట్రమంతటా ఒకే రకంగా ఉండదు.

రుతువులు:- భారత దేశం లాగానే కర్ణాటక వార్షిక శీతోష్ణస్థితిని నాల్గు భాగాలుగా విభజింప వచ్చును.


అవి ఏవనగా-

1. వేసవి కాలం (మార్చి నుండి మే వరకు)
2. వర్షాకాలం (జూన్ నుండి సెప్టెంబరు వరకు)
3. తిరోగమన రుతుపవన కాలం (అక్టోబరు నుండి, నవంబరు వరకు)
4. శీతకాలం (డిసెంబరు నుండి, ఫిబ్రవరి వరకు)

1. వేసవి కాలం: ఈకాలంలో ఉష్ణోగ్రత అధికంగా ఉంటుంది. వాతావరణం పొడిగా ఉంటుంది. మార్చి తరువాత ఉష్ణోగ్రత రాష్ట్రమంతా ఒకే విధంగా పెరుగుతూ ఏప్రెల్, మే నెలల్లో, గరిష్టస్థాయికి చేరుకుంటుంది. రాయచూరులో సాధారణంగా ప్రతి సం. 45.6^0సె. ఉష్ణోగ్రత నమోదు అవుతుంది కనుక అది మన రాష్ట్రంలోనే అత్యధిక ఇష్ణోగ్రత నమోదు అయ్యే ప్రాంతంగా ఉన్నది. ఉత్తర పీఠభూమి ఇతర జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రత పెరుగుతుంది. మొత్తానికి ఈ

సమయాన మొత్తం కర్నాటకలో వాతావరణం వేడెక్కుతుంది. ఉత్తర పీఠభూమిలో ఆర్ద్రత (humidity) ప్రమాణం దక్షిణ పీఠభూమి కంటే తక్కువగా ఉంటుంది. వేసవి కాలంలో అధిక ద్రవీభవనం (condensation) వలన వర్షపు మేఘాలు ఏర్పడి, ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షం కురుస్తుంది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్లు కూడాపడును. ఇవి సాధారణంగా మిట్టమధ్యాహ్నం కొంతసేపు మాత్రమే కురుస్తాయి. ఈ జల్లులు కాఫీ మొక్కలు పువ్వులు వికసించటానికి సహకరిస్తాయి కనుక ఈరకపు వర్షాన్ని 'కాఫీ పువ్వుల వర్షం' (Cherry Blossom Rain) అని, అంతేకాక ఈ జల్లులు మామిడి కాయలు పండ్లు అవటానికి తోడ్పడును కనుకు 'మామిడి జల్లులు' అని కూడా అంటారు. ఈకాలంలో రాష్ట్రపు సరాసరి వర్షపాతంలో ఈ తొలకరి వర్షాలు 7% ఉంటాయి.

2. వర్షాకాలం: దీనిని నైరుతి పవనాల కాలం అని కూడా అంటారు. అరేబియా సముద్రం మీదనుండి వీచే ఈ గాలులు తేమ అంశాన్ని కలిగి ఉండి, పడమటి కనుమలను ఢీకొని అత్యధిక వర్షాన్ని కురిపిస్తాయి. ఈ పవనాలు తూర్పువైపుకు వెళ్లేకొద్దీ వర్షం తగ్గుతుంది. పడమటి కనుమల తూర్పు భాగంలో తక్కువ వర్షం కురుస్తుంది. దీని ఫలితంగా తూర్పు పీఠభూమి 'వర్షచ్ఛాయా' ప్రదేశంగా మార్పుచెందుతుంది. ఆగుంబెలో అధిక వర్షపాతం కురుస్తుంది కనుక ఈప్రాంతాన్ని 'దక్షిణ చిరపుంజి' అని అంటారు. భాగమండల మరియు హులికల్‌లలో కూడా అధిక వర్షం కురుస్తుంది. చిత్రదుర్గలోని చళ్ళకెరె సమీపాన ఉన్న 'నాయకనహట్టి'లో అతి తక్కువ వర్షపాతం నమోదు అయినది. ఈకాలంలో రాష్ట్రమంతటా అధిక ఉష్ణోగ్రతతో పాటు అధిక ఆర్ద్రతను (humidity) కలిగి ఉండును. రాష్ట్రమంతటా మేఘాలతో కూడిన వాతావరణం ఉండును. ఈకాలంలో రాష్ట్రపు సరాసరి వర్షపాతంలో 80% వర్షాలు కురుస్తాయి.



3. తిరోగమన రుతు పవన కాలం:- నైరుతి రుతు పవనాలు అక్టోబరు ప్రారంభం నుండి వెనుతిరగడం ప్రారంభిస్తాయి. దీనిని నైరుతి రుతు పవనాల నిర్గమన కాలం లేదా రుతు పవన తిరోగమన కాలం అంటారు. ఈసమయంలో ఉష్ణోగ్రత తక్కువై పీడనం (pressure) పెరుగుతూ పోవటంతో నైరుతి రుతుపవనాలు ఈశాన్యం నుండి నైరుతి వైపునకు వీస్తూ తిరోగమిస్తాయి. ఈ పవనాలు భూమిపైనుండి వీచుట వలన వర్షాన్ని తీసుకునిరావు. అయితే బంగాళా ఖాతం పైనుండి వీచేటపుడు

దక్షిణ పీఠభూమి జిల్లాల్లో తక్కువ వర్షం కురుస్తుంది. బంగాళాఖాతం పైనుండి ప్రచండ పవనాల వలన నవంబర్, డిసెంబరు నెలలో వర్షం కురుస్తుంది. ఈరుతువులో రాష్ట్రంలో 12% వర్షం కురుస్తుంది. ఈ సమయాన రాష్ట్రపు వాతావరణం అనిశ్చితంగా ఉండును.

కార్యకలాపం

వేశవికాలం, చలికాలం, వర్షాకాలంలో మీరు నచ్చిన కాలం ఏది? ఎందుకు కారణాలను యివ్వండి

4. చలికాలం:- ఈ కాలంలో తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ ఆర్ద్రత, తక్కువ వర్షపాతం ఉంటాయి. మనం స్వచ్ఛమైన నీలి ఆకాశాన్ని చూడవచ్చును. సరాసరి ఉష్ణోగ్రత 25^0 నుండి 27^0 సెల్సియస్‌ల వరకూ ఉంటుంది. జనవరి నెలలో అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. దీనిని కర్నాటక 'విహార యాత్ర నెల' అని అంటారు. ఈ సమయాన బెళగావిలో కనీస ఉష్ణోగ్రత 6.7^0 సెల్సియస్ నమోదు చేయబడినది. ఉత్తర ప్రాంతపు జిల్లాల్లో తక్కువ ఉష్ణోగ్రత ఉండి, మడికేరి బళ్ళారి సరాసరి ఉష్ణోగ్రత 10^0 సెల్సియస్ ఉంటుంది. విజయాపురం, కలబురగి మరియు బీదరులలో చలికాలంలో వర్షపాత విస్తరణ తక్కువగా ఉంటుంది. అనగా రాష్ట్రపు సరాసరి వర్షపాతంలో 1% వర్షపాతం మాత్రం కురుస్తుంది. కొన్నిసార్లు తెల్లవారు జామున దట్టమైన పొగ మంచు కన్పించును.

వర్షపాతం


మలెనాడు (క్రొంత ప్రాంతం), తీరప్రాంత తాయి అధిక వర్షల మరియు ప్రదేశాలు. తూర్పు భాగపు మైదానాలు తక్కువ వర్షం కురియు ప్రదేశాలు అకాల మరియు అసమాన వర్ష పాతంలో రాష్ట్రంలో అప్పుడప్పుడు కరువు, వరదలు సంభవిస్తుంటాయి.

కర్నాటకలోని మృత్తికలు.

భూమిపై ఉన్న పలుచని పొరనే మృత్తిక లేక మట్టి అని అంటారు. వ్యవసాయాభివృద్ధికి సారవంతమైన మట్టి అవసరము. కర్నాటకలో వివిధ రకాలయిన మట్టి వనరులు లభించును. ఈమృత్తికలు లవణాలను, శిలాజాలను కలిగి సారవంతమై ఉండును. ఈమృత్తికలు నాల్గురకాలుగా విభజింపవచ్చును. 1) ఎర్రమట్టి 2) నల్లరేగడి మట్టి 3) ల్యాటరైట్ మట్టి 4) తీర ప్రాంతపు ఒండ్రుమట్టి.

1) ఎర్రమట్టి:- ఈమట్టిలోని ఇనుప అంశం ఇనుప ఆక్సైడ్ పరివర్తన చెందటం వలన ఇది ఎరుపు రంగును పొందింది. ఈ మట్టిలో జైవికాంశం, ఫాస్పరస్, సున్నం ఉండటము వలన పలు చని పొరలుగా ఉండి, ఎక్కువ తేలికగా ఉండటము వలన ఈ మట్టిలో సారం తక్కువ. నీటిని నిలవ ఉంచుకునే శక్తి తక్కువగా ఉంటుంది. ఈ మట్టి కర్నాటకలో ఎక్కువగా విస్తరించి ఉన్నది. దక్షిణ కర్నాటకలో ఈ రకం మట్టి ఎక్కువ రాగి, వరి, సజ్జ జొన్న, ద్విదళ ధాన్యాలు, పొగాకు, వేరుశనగ మొదలగు వర్షాధార పంటలు ఈమట్టిలో పండును. సాగునీటి సౌలభ్యం ఉన్నచోట వరి, చెరకు, పత్తి, కూరగాయలు, ఉర్లగడ్డలు అరటి, కొబ్బరి, వక్క పంటలు పండును. తుమకూరు, బెంగళూరు, రామనగరం, చిక్కబళ్ళాపురం, కోలారు, చామరాజనగర, మండ్య, మైసూరు మొదలగునవి ప్రాంతాలలో ఈమట్టి కనబడుతుంది.

2) నల్లరేగడి మట్టి:- ఈమట్టి అగ్నిశిలల శిథిలీకరణం ద్వారా ఏర్పడినది. దీనిలో అల్యూమినియం, మెగ్నీషియం, ఇనుప ఆక్సైడ్‌లున్నవి. దీని వలన ఇది నలుపు రంగులో ఉండును. దీనిని 'నల్లపత్తి మన్ను' అని కూడా అంటారు. ఈ మట్టి సారవంతమై ఉండి తేమను నిలువ ఉంచుకునే శక్తి కల్గి ఉంటుంది. కనుక ఈ మట్టిలో వివిధ రకాలయిన పంటలను పండించవచ్చును. ఈ మట్టిలో పొడిపంటలయిన పత్తి, జొన్న, సూర్యకాంతి పువ్వులు (ప్రొద్దు తిరుగుడు) మిరప, వరి మరియు ఉల్లి మొదలగునవి పండించ వచ్చును. ఈ రకమైన నల్లరేగడి మట్టి సాధారణంగా ఉత్తర కర్నాటక జిల్లాలైన ధార్వాడ, గదగ్, బళ్ళారి, కొప్పళ, కలబురగి, యాదగిరి, బాగలకోట, బెళగావి చిత్రదుర్గ మరియు చామరాజనగర జిల్లాలలో విస్తరించినది.



3) ల్యాటరైట్ మట్టి:- ఈ రకమైన మట్టి అత్యధిక ఉష్ణోగ్రత అధిక వర్షపాతం గల ప్రదేశాలలో కనబడుతుంది. నీటిలో కరిగే స్వభావంగల సున్నం మరియు సిలికేట్‌లు వర్షపు నీటిలో కరిగి, క్రింది పొరలలో చేరి స్థిరపడతాయి. కరగని గుణం గల ఇనుము, మరియు అల్యూమినియం పై పొరలలో మిగిలిపోతాయి. ఇది వర్షాకాలంలో మెత్తబడి, వేసవి కాలంలో ఎండి గట్టిపడి ల్యాటరైట్ శిల అవుతుంది. ఈ రాతిని కట్టడాల నిర్మాణాలలో ఉపయోగించెదరు. ఈ మట్టిలో గోడంబి, కాఫీ, తేయాకు, ఏలక్కి, మిరియాలు, రబ్బరు, కొబ్బరి మొదలగు పంటలను పండించెదరు. ఉత్తర కన్నడ, ఉడుపి, దక్షిణ కన్నడ, కొడగు, చిక్కమగళూరు, శివమొగ్గ, బెళగావి మొదలగు మలెనాడు జిల్లాలలో ఈ రకం మట్టి ఎక్కువగా విస్తరించినది.

4) తీర ప్రాంతపు ఒండ్రుమట్టి:- నదులు, సముద్రాల ప్రవాహాల ద్వారా కొట్టుకుని వచ్చి నిక్షేపించిన మట్టిని ఒండ్రు మట్టి (Alluvial soil) అని అంటారు. రాష్ట్రపు తీర ప్రాంత జిల్లాలయిన ఉడుపి, దక్షిణ కన్నడ మరియు ఉత్తర కన్నడలలో ఈ మట్టి ఎక్కువగా విస్తరించినది. ఈ మట్టిలో, ఇసుక మరియు బంకమట్టి కలిసిఉన్నాయి. ఈమట్టిలో జీవపదార్థ పోషకాలు ఎక్కువగా ఉన్నవి. వరి, గోడంబి, కొబ్బరి, వక్క, అరటి మొదలగు పంటలు ఈరకమైన మట్టిలో సమృద్ధిగా పెరుగును.


సహజ వృక్ష జాలం

సహజంగా పెరిగే వివిధ రకాలయిన మొక్కలు, వృక్షాలను సహజ వృక్షజాలం అని అంటారు.

కర్నాటకలో వివిధ వృక్ష వర్గ సమూహం పుష్కలంగా ఉన్నది. వృక్షజాతులు జీవరాసుల సమతౌల్యస్థితిని (ecological balance) కాపాడుటలో ప్రముఖ పాత్ర వహిస్తున్నవి. ఈచెట్లవలన కలప, వంటచెరకు, పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకులు, మందుల తయారీలో ఉపయోగపడే వనమూలికలు, పుట్టతేనె, వెదురు, బెత్తం మొ.నవి లభించును. ఈ అరణ్య ప్రాంతాలు జంతువులను ఆవాసం అయినది ఏనుగు, పులి, సింహం, చిరుతపులి, అడవి ఎద్దు, జింక నెమళ్ళ మొదలగునవి కర్నాటక అటవీ ప్రాంతంలో చూడవచ్చును, ఈ అడవులు మానసిక ఉల్లాసాన్ని కల్గించే పర్యాటక కేంద్రాలు కూడా అయినవి. ఇవి వాతావరణ కాలుష్యాన్ని అదుపులో ఉంచును. శ్రీగంధం చెట్లు కర్నాటక అడవుల ప్రత్యేకత. సెంట్లు, నైపుణ్యంతో చెక్కి చేసే వస్తువులు, సబ్బులు, మందులు మొదగునవి శ్రీగంధం వృక్షం ఉపయోగించి తయారు చేస్తారు. ఇవి ప్రపంచమంతా పేరుపొందినవి. కనుక దేశ వ్యాప్తంగానే కాకుండా విదేశాలకు కూడా ఈ గంధపు వస్తువులను ఎగుమతి చేస్తున్నారు. దీనివలన కర్నాటకను 'శ్రీగంధపు భూమి' (The land of sandalwood) అని అంటారు.

వృక్షాల రకాలు:-

కర్నాటక వృక్ష జాతులను, వర్షపు ప్రమాణం. భూమి మరియు మట్టిరకం ఆధారంగా చేసుకుని వర్గీకరణ చేయబడినది. అవి ఏవనగా:- 1) నిత్య హరిద్వార్ణ అరణ్యాలు 2) ఆకురాల్పు అడవులు 3) మిశ్రమ అడువులు మరియు గడ్డిభూములు



1) నిత్య హరిద్వర్ణ అరణ్యాలు :- ఈరకం అడవులు ముఖ్యంగా 250సెం.మీ. కన్నా అధిక వర్షపాతం,న 25^{0} సె.నుండి 27^{0} సె. ఉష్ణోగ్రతగల ప్రాంతాల్లో ఉన్నాయి. ఉదాహరణ: పడమటి కనుమల్లోని ఏటవాలు ప్రాంతాలు. ఇవి ఎల్లప్పుడూ ఆకుపచ్చగా ఉండటం వల్ల వీటిని 'సతత హరితారణ్యాలని అంటారు. ఇక్కడి అధిక వర్షం ఉష్ణోగ్రత, గాలిలో తేమ - ఆ అంశాలు అడవులు దట్టంగా పెరగటానికి కారణం అయ్యాయి. ఇక్కడి వృక్షాలు సుమారు 6మీ. ఎత్తువరకూ పెరుగుతాయి. ఎత్తైన ఈ చెట్ల చివర కొమ్మలు రెమ్మలు పందిరిలా ఒకదానికొకటి పెనవేసుకోవటం వలన సూర్యరశ్మి నేలను తాకదు. ఇక్కడ ముఖ్యంగా ఎబొని, మహాగని, నల్లతుమ్మ ఎర్రచేప, వెదురుపొదలు మరియు రబ్బరు వృక్షాలు అధికంగా పెరుగును. ఈవృక్షాల మొదళ్లలో దట్టమైన పొదలు

పెరుగుతాయి. వివిధ రకాలయిన ఔషధి మొక్కలు, దాల్చిన చెక్క, ఏలక్కాయ, లవంగాలు, ఔషధి మూలికలు విస్తారంగా పెరుగును. ఈరకమైన అరణ్యాలను ఉత్తర కన్నడ, దక్షిణకన్నడ, శివమొగ్గ, హాసన్, చిక్కమగళూరు చామరాజనగర, మరియు కొడగు జిల్లాలలో చూడవచ్చును.

2. ఆకురాల్పు అడవులు:- చలికాలం తరువాత నీటితేమ కొరత వలన వృక్షాల ఆకులు ఆకులు రాల్చును. తిరిగి వసంత కాలంలో చిగురించును. కనుక వీటిని ఆకురాల్పు అడవులు అంటారు. సంవత్సరానికి సగటున 60-120 సెం.మీ. వర్షం పడే ప్రాంతంలో ఇవి కనపడతాయి. ఉదాహరణ: చిక్కమంగళూరు, మైసూరు, చామరాజనగర, హాసన జిల్లాల తూర్పు భాగం, తుమకూరు, చిక్క బళ్ళాపుర, కోలారు దక్షిణ భాగాలు, మండ్య, రామనగర మరియు బెంగళూరులోని గ్రామీణ జిల్లాలు మొదలగు ప్రాంతాలు. టేకు, (Teak), మహాగని, వేప, మామిడి, పనస, హొన్నె, మర్రి, సాల్, శ్రీగంధం, అరటి మొదలగు చెట్లు ఈ అడవులలో ఎక్కువగా పెరుగును. ఈవృక్షాల కింద వెదురు బొంగులు, ఫేము తీగలు ఎక్కువగా పెరుగుతాయి. ఇవి వేసవిలో ఆకురాల్చును. ఈవృక్షాలు దట్టంగా పెరగవు. పలుచగాను, తక్కువ ఎత్తులోను ఉంటాయి.

3. మిశ్రమ అడవులు:- సతత హరిత మరియు ఆకురాల్చు వృక్షాలు కలిసి పెరిగే వృక్షసమూహాలే మిశ్రమ అడవులు ఈ ప్రాంతాల్లో సంవత్సరానికి సగటున 120 నుండి 150 సెం.మీ. వరకూ వర్షం పడుతుంది. ఈరకమైన అడవులు ఉడుపి, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడలోన్ని కొన్ని ప్రాంతాలు, కొడగుజిల్లా తూర్పుప్రాంతాలు మరియు చిక్కమగళూరు, హాసన, మైసూరు మొదలగు జిల్లాలలో కనబడును. టేకు, మహాగని, మర్రి, శ్రీగంధం, పనస, వెదురు మొదలగునవి ఇక్కడ విస్తారంగా పెరుగును. ఈవృక్షాలు వాణిజ్య పరంగా ఎంతో విలువైనవి.

4. ఉష్ణ వలయపు ముళ్ళుచెట్లు, పొదలు:- సంవత్సరానికి దాదాపు 60 సెంమీ. వర్షం కురిసే ప్రాంతాల్లో ఈరకమైన వృక్ష జాతిని చూడగలము. వర్షాభావము, పొడిగా ఉండే వాతావరణ ఈ రకమైన ముళ్లపొదలు, కురచగా ఉండే వృక్షజాలం పెరగటానికి కారణం. ఉదాహరణ: తుమ్మ, కసావి చెట్లు, ఖర్జూరం, తాటి. కికార్ చెట్లు, ఇతర గడ్డిజాతులు ఇక్కడ పెరుగును. అక్కడక్కడ మద్ది, మర్రి, వేప మొదలగు వృక్షాలు కూడ పెరుగును. ఈరకమైన వక్షజాలం బీదరు, గుల్బర్గ, యాదగిరి, రాయచూరు కొప్పళ, విజయాపురం, బళ్ళారి, చిత్రదుర్గ మొదలగు జిల్లాలలో విస్తరించినవి.


మీరు తెలుసుకోండి

- బెంగళూరు సమీపంనందు రామోహళ్ళిలో అతిపెద్ద మర్రిచెట్టు ఉంది.
- శిడ్లఘట్టం దగ్గర టి. వెంటకాపురంలో అతిపెద్ద వేపచెట్టు ఉంది.
- సవణూరు దగ్గర పెద్ద చింతమాను ఉంది.

సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న నదీ ముఖద్వార భూములు, నదులు నీటికయ్యలు, తీరప్రాంతాల్లోని సరస్సులు మొదలగు ప్రాంతాలలో ఈవృక్షాలు పెరుగుతాయి. ఊడలు దిగటం ఈ వృక్షజాతి లక్షణం. వీటిని మాంగ్రోవ్ అడవులు అంటారు. ఇవి నీటి ఆటు పోటుల వలన, అలల తాకిడి వలన ఏర్పడిన అడవులు. ఈ వృక్షాలు ఉప్పు నీటిలో పెరిగే ప్రత్యేక లక్షణాన్ని కల్గి ఉన్నాయి. ఈరకమైన అడవుల విస్తరణ తక్కువగా ఉన్నది.

సముద్రమట్టానికి 1400 మీ. కంటే ఎత్తుగా ఉన్న ప్రాంతాలు చల్లటి వాతావరణం కల్గి

ఉంటాయి. ఉదహరణ: కుదురే ముఖ, బాబుబుడన గిరి, బిళిగిరి రంగన గుట్ట, కొడగుజిల్లాలోని బ్రహ్మగిరి మొదలగు గుట్టలపై పచ్చిక బయళ్లతో కూడిన ఏటవాలు ప్రాంతాలు ఉన్నాయి. లోతైన ఈ లోయలలో ఎన్నో అందమైన నీటి సరస్సులు, చిన్న చిన్న జలపాతాలు చూడవచ్చును. ఈప్రాంతాలలో ప్రత్యేకమైన 'శోలా అడవులు' పెరుగుచున్నవి.



ప్రముఖ ఉద్యాన వనాలు–వన్యజీవి సంరక్షణా కేంద్రాలు

అడవుల విస్తరణ:-

అన్ని రకాల అడవులను కలిపితే కర్నాటకలో నమోదు అయిన అటవీ ప్రాంతం 43.4 లక్షల చ.కి. మీటర్లు. ఇది రాష్ట్రపు భూగోళ ప్రాంతంలో 22.6% భాగమున్నది, భారత దేశంలో ఎక్కువగా అడవులున్న రాష్ట్రాలలో కర్నాటక ఏడవ స్థానంలో ఉన్నది. ఉత్తర కన్నడ అధిక అరణ్యప్రాంతము ఉన్న జిల్లా. తరువాత శివమొగ్గ, మరియు చామరాజనగర జిల్లాలు వరుసగా రెండవ మరియు మూడవ స్థానాల్లో ఉన్నవి. అతి తక్కువ అరణ్య ప్రాంతం కల్గిన జిల్లా విజయాపురం.

కర్నాటకలోని జంతు జాలం

కర్నాటకలో మొక్కలు, వృక్షసంపద వలననే వన్య మృగసంపద కూడా ఉన్నది. విస్తారమైన అటవీ ప్రాంతమే దీనికి కారణము. పడమటి కనుమలు ప్రపంచంలోని 'జీవ వైవిద్య ఉల్లాస ప్రదేశాలలో (Hotspots) ఒకటిగా గుర్తింపబడినది. ఇది 'ప్రపంచ వారసత్వ ప్రాంతంగా' World Heritage Area) ప్రకటించబడినది. భారతదేశంలో ఉన్న మొత్తం జంతువులలో, 25% పులులలో 10% మన కర్నాటకలోనే ఉన్నవి. ఇవి కాకుండా చిరుత, అడవి పంది, అడవి ఎద్దులు, జింకలు కణితి (Stag), ఎలుగుబంట్లు, ముళ్లపంది మరియు పాములు రంగురంగుల పక్షులు కూడా ఈ అడవుల్లో చూడవచ్చును.

పడమటి కనుమల మద్యప్రాంతమైన కర్నాటకలోని మలెనాడు ప్రాంతం మాత్రం తన సహజ జీవవైవిద్య సంప్రదాయాలను నిలబెట్టుకున్నది. దీనివలన ఈప్రాంతంలో వన్యప్రాణుల సమూహాలను చూవచ్చును. వన్యప్రాణుల గృహాలయిన కర్నాటక రాష్ట్రపు అడవులను ఆరు ప్రాంతాలుగా వర్గీకరించినారు. అవి ఏవనగా 1) తీర ప్రాంతాలయిన ఉత్తర కన్నడ, మరియు బెళగావి 2) సహ్యాద్రి పర్వత శ్రేణులు ఉదాహరణ:- బాబ బుడన్‌గిరి శ్రేణులు, బిళిగిరి రంగన కొండలు, మలై

మీరు తెలుసుకోండి

- కర్నాటకలో మూడు ప్రధాన పులుల పరిరక్షణా కేంద్రాలున్నాయి.
- బండీపుర నాగరహొళె కేంద్రం, భదల కేంద్రం, రంగన లిట్టు ప్రసిద్ధ వక్షధామం.

మహదేశ్వర గుట్ట, గోపాల స్వామి కొండలు, ఇవి దక్షిణ పీఠభూమిలో ఉన్నవి. రాణిబెన్నూరు ఉత్తర పీఠభూమిలో ఉన్న ముఖ్య మృగాలయం. కర్నాటకలో 5 జాతీయ ఉద్యానావనాలు. 4 పక్షిధామాలు, 17 వన్యమృగ సంరక్షణ కేంద్రాలు ఉన్నవి.

అభ్యాసాలు

I ఈ కింది ఖాళీలను సరియైన పదాలతో పూర్తి చేయండి

1. వేసవి కాలం __________ నెలలో వస్తుంది
2. అధిక వర్షం కురిసే ఋతువు __________
3. ఉత్తర కర్నాటకలో __________ మృత్తిక అధికంగా కనబడును.
4. సతత హరితారణ్యాలు __________ ప్రాంతాన ఉన్నవి.
5. అత్యధిక అటవీ ప్రాంతం __________ జిల్లాలో ఉన్నది.

II క్రింది ప్రశ్నలకు గుంపుల్లో చర్చించి సమాధానాలు రాయండి.

1. కర్నాటకలోని నాల్గు ఋతువులను పేర్కొనండి
2. కర్నాటకలోని వర్ష రుతువు గురించి వ్రాయండి
3. కర్నాటకలోని వివిధ రకాల మట్టి గురించి తెలుపుము
4. కర్నాటకలోని సహజ వృక్ష వర్గ సమూహం అనగా నేమి?
5. కర్నాటకను శ్రీగంధపు భూమి' అని ఎందుకు అంటారు.
6. మన అటవీ ప్రాంతాలలో గల ముఖ్యమైన వన్య మృగాలు ఏవి?

III క్రింది వాటిని జత పరచండి.

అ	ఆ
1. ఆదిచుంచన గిరి	ఎ) పక్షిధామ
2. మందగద్దె	బి) జాతీయ ఉద్యానవనం
3. నాగరహొళె	సి) ఆకు రాల్చు అడవి.
4. శ్రీగంధం చెట్టు	డి) నెమలి ఆశ్రయకేంద్రం
	ఇ) ఎర్రమట్టి

IV కార్యకలాపాలు

1. కర్నాటకలోని వన్య మృగాల చిత్రపటాలను సేకరించి ఒక ఆల్బం (Album) తయారు చేయండి. పక్షిధామ, వన్యమృగాలయాల గురించి ఒక పట్టికను తయారు చేయండి.

V ప్రణాళికా కార్యం:

1. మీ జిల్లాలో కనబడు స్వాభావిక వృక్ష వర్గాలను గుంపులో చర్చించి వివరాలను రాయండి.

*****

అభ్యాసం -4

కర్నాటక - జలవనరులు

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- కర్నాటకలో గల ముఖ్యమైన నదులు
- కర్నాటకలోని వివిధ నీటిపారుదల సౌకర్యాలు.
- జల విద్యుచ్ఛక్తి ఉత్పాదనా కేంద్రాల ప్రాముఖ్యత
- కర్నాటకలోని ప్రముఖ ఆనకట్టలు
- నదీ జలాలను పంచుకొనుటలో ఉత్పన్నమయ్యే వివాదాలు, మరియు నదులనీటి పరిరక్షణ ప్రాముఖ్యత గురించి తెలుసుకొనుట.


కర్నాటకలోని నదులు:- నదులు ముఖ్యమైన నీటి వనరులు. కర్నాటకలో ఎన్నో నదులు కలవు. కర్నాటక నదులను ముఖ్యంగా తూర్పువైపుకు ప్రవహించే నదులు, మరియు పడమరవైపుగా ప్రవహించే నదులు అని రెండు విధాలుగా విభజింపవచ్చును.

మీకు తెలుసా?

కావేరి నదీ పరివాహక ప్రాంతం (basin)లో మూడు జల పాతాలు ఉన్నవి. చుంచునకట్టె శివనసముద్రం మరియు హొగనేకల్ జలపాతాలు. శ్రీరంగపట్టణం, శివసముద్రం మరియు శ్రీరంగ అనే ద్వీపాలు ఉన్నవి.

మీకు తెలుసా?

- కూడల సంగమనందు మలప్రభానది కృష్ణనదిని చేరుతుంది.
- కూడలి- తుంగ, భద్రానదులు కలిసే ప్రదేశం
- కృష్ణరాజసాగర దగ్గర హేమావతినది కావేరి నదిలో చేరుతుంది.



1. తూర్పువైపున ప్రవహించే నదులు : ఏవనగా పెన్నార్ మరియు పాలార్ ఇవి తూర్పువైపుకు ప్రవహించి బంగాళాఖాతంలో చేరు ముఖ్యనదులు. కృష్ణానది, దక్షిణ భారత దేశపు రెండవ ముఖ్యనది. ఇది మహాబలేశ్వర్‌లో పుట్టి, 1392 కి.మీ. దూరం తూర్పువైపుకు ప్రవహించి, బంగాళా ఖాతంలో కలిసిపోవును. అయితే ఇది కర్నాటకలో 480 కి.మీ. దూరం ప్రవహించును. భీమ, తుంగభద్ర, ఘటప్రభ మరియు మలప్రభ కృష్ణానదికి ఉపనదులు. కృష్ణానది వ్యవస్థవలన ఉత్తర కర్నాటకలో నీటిపారుదల మరియు జలవిద్యుత్తు ఉత్పత్తికి లాభదాయకముగా ఉన్నది.

మీకు తెలుసా?

పెన్నార్ నదికి మరోపేరు పినాకిని. తమిళనాడులోని దక్షిణ పెన్నార్ నదిని (దక్షిణ పినాకిని) పొన్నైయార్ అని అంటారు

కావేరి కర్నాటకలో అతి ముఖ్యమైనది. ఇది 'దక్షిణ గంగ' అని ప్రసిద్ధిగాంచినది కొడగు జిల్లాలోని తలకావేరిలో జన్మించి, కర్నాటక మరియు తమిళనాడులలో తూర్పువైపున 804 కి.మీ. దూరం ప్రవహించి, బంగాళాఖాతంలో కలుస్తుంది. కర్నాటకలో 380 కి.మీ. దూరం ప్రవహిస్తుంది. ఈనదిలో అనేక ఉపనదులు వచ్చిచేరును. ఉదహరణ: హేమావతి, హారంగి, లోకపావని, అర్కావతి, శింషాస లక్షణ తీర్థ, కపిల, సువర్ణావతి మరియు కృషి మొదలగునవి. విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు, త్రాగునీటి సరఫరాకు, వ్యవసాయానికి ఈనది ఉపయోగకరంగా ఉన్నది.

పెన్నార్ మరియు పాలార్ నదులు కోలారు, తుమకూరు మరియు బెంగళూరు జిల్లాల గుండా ప్రవహించి, తరువాత ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడుల్లో ప్రవేసించును. ఉత్తర పెన్నార్ మరియు దక్షిణ పెన్నార్ అను రెండు ప్రత్యేక నదులు ఉన్నవి.

2. పడమటి వైపునకు ప్రవహించు నదులు: చాలా నదులు మలెనాడు కొండలలో పుట్టి, పడమటి వైపునకు ప్రవహించును. ఉదాహరణ: శరావతి, కాళి, గంగావళి, నేత్రావతి, వరాహి, అఘనాశిని మొదలగునవి. ఈనదులు నిటారుగా ఉంటే ఏటవాలు శిఖరాలమీద ప్రవహిస్తూ జలపాతాలను సృష్టించుచున్నవి. వీటివలన జల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జరుగుచున్నది. శరావతి నది సృష్టించిన జోగ్ బలపాతం ప్రపంచ ఖ్యాతిని గాంచినది. భారత దేశంలో అన్నిటికంటే ఎత్తైన జలపాతము (253 కి.మీ) ఇతర ముఖ్యమైన జలపాతాలు ఏవనగా గోకాక్ (ఘట ప్రభ) బండాజె (నేత్రావతి), ఉంచళ్ళి (అఘనాశిని), ఛాయ భగవతి (దూణినది), చుంచునకట్టె, శింషా, గగన చుక్కి భరచుక్కి (కావేరి) మాగోడు జలపాత (బెడ్తి) మొదలగునవి.


కర్నాటక నీటి పారుదల:- వర్షాభావం వల్ల వ్యవసాయం వీలుకాని భూములలో కృత్రిమంగా నీటిని

తెలుసుకోండి

కర్నాటకలో ప్రధాన చెరువులు

ముదుగ చెరువు (కడూరు) తొణ్ణూరు చెరువు (పాండవపుర) రామ సముద్ర చెరువు (చిక్క బళ్ళాపూర) బైరసాగర చెరువు (గుడిబండ) కళ్ళంబెళ్ళ చెరువు (శిర) బైరమంగల చెరువు (బిడది)

పంపిణీ చేసే ప్రక్రియను నీటిపారుదల అంటారు. కర్నాటకలో పుర్వం కాలంనుండీ వివిధ నీటిపారుదల వసుతుల ద్వారా వ్యవసాయం చేయటం వాడుకలో ఉన్నది. ముఖ్యమైన నీటిపారుదల వసుతులు ఏవనగా - బావులు, కాలువలు, చెరువులు. ముందు కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటిపారుదలకై బావలు త్రవ్వేవారు. తరువాత నదులనుండి నీటిని కాలువల ద్వారా వ్యవసాయ భూములకు మళ్ళించడము వాడుకలోనికి వచ్చినది. పెద్ద పెద్ద చెఱువులు ఇప్పుడు కూడా ఉన్నవి. ఉదా: దావణగెరె జిల్లాలోని శాంతి సాగర్. గుల్బర్గా జిల్లాలో 11వ శతాబ్దంలో త్రవ్వబడిన బావులు, విజయనగర రాజుల కాలంలో నిర్మింపబడిన తుంగభద్ర కాలువలు, మైసూరు మహారాజుల కాలంలో కట్టబడిన వాణి విలాస్ సాగర్, కృష్ణరాజ సాగర్ ఆనకట్టలు కర్నాటక నీటి పారుదల వసతుల్లో చిరకాలం ఉండిపోదగినవి. ఇప్పుడు రాష్ట్రంలో నదుల నీరు మరియు, అంతర్జూజలం రెండూ కూడా నీటి పారుదలకై ఉపయోగించుచున్నాము. 2011 సం.లో రాష్ట్రంలో నీటిపారుదల వలన 32.3 లక్షల హెక్టార్లు భూమి సాగుచేయబడినది. అనగా 26.2% సాగుభూమికి నీటి పారుదల వసతి కల్పింపబడినది. కర్నాటక రాష్ట్రం నీటిపారుదల విషయంలో దేశంలో తొమ్మిదవ స్థానంలో ఉన్నది. ఇంకా నీటి పారుదల విషయంలో ఎంతో అభివృద్ధిని సాధించవలసి ఉన్నది.



నీటి పారుదల క్షేత్రా ప్రమాణశావు

> **మీరు తెలుసుకోండి**
>
> కర్నాటకలో మొట్టమొదటి పెద్ద జలాశయం వాణీ విలాస్ సాగర్ హిందయూర్ దగ్గర 1907లో నిర్మించారు. దీన్ని 'మారి కణివెయొజనె అని కూడా అంటారు.

రాష్ట్రంలో రాయచూరు జిల్లా అత్యధికంగా కాలువల ద్వారా నీటి పారుదలను కల్గి ఉండగా, శివమొగ్గ జిల్లాలో ఎక్కువగా చెఱువుల ద్వారా నీటిపారుదల జరుగుచున్నది. బెళగావి జిల్లాలో ఎక్కువగా బావుల ద్వారా నీటిపారుదల వసతులు కల్పింపబడుచున్నవి. ఈమద్యకాలంలో గొట్టపు బావులను నీటిపారుదలకు ఉపయోగించటము పెరుగుచున్నది. నీటిపారుదల వసతుల ద్వారా భూమి సాగుచేయబడుచున్న జిల్లాలలో బెళగావి జిల్లా ప్రథమ స్థానం పొందగా, కొడగు జిల్లా ఆఖరి స్థానంలో ఉన్నది.

రాష్ట్రంలోని ముఖ్యమైన 'కాలువ నీటిపారుదల పథకాలు, ఏవనగా -కృష్ణరాజ సాగర ఆనకట్ట, తుంగభద్ర, హేమావతి, కబిని, హరంగి వాణి విలాస్ సాగర్, (మరి వ్యాలీ) పైన ఉన్న కృష్ణాబడ్డు, ఆల్మట్టి, నారాయణపుర, మలప్రభ, కారంజో, బెణ్ణెతొరె ఆనకట్ట హిప్పరగి బ్యారేజ్, భద్రా పథకము మొదలగునవి.


జల విద్యుచ్ఛక్తి:-

భారత దేశంలో మొదటిసారిగా జలవిద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసిన ఘనత కర్ణాటక రాష్ట్రానికి దక్కినది. బొగ్గు, మరియు పెట్రోలియం లభించని మనరాష్ట్రంలో జలవిద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయటానికి

గొప్ప అవకాశం ఉన్నది మన రాష్ట్రానికి అవసరమైన విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకోవటానికి కావలసిన నదులు, నదీలోయలు ఎన్నో ఉన్నవి. తూర్పువైపున ప్రవహించే నదులకంటే, పడమటి వైపుకు ప్రవహించే నదులు విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు ఎంతో, అనుకూలంగా ఉన్నవి.

కోలారు బంగారు గనులకు అవసరమైన విద్యుచ్ఛక్తిని సరఫరా చేయుటకై 1902లో శివసముద్రం దగ్గర విద్యుచ్ఛక్తి కేంద్రము స్థాపించబడినది. ఈ పథకము కావేరి నది దగ్గరలో ప్రారంభించబడినది. దీనికి దగ్గరలోనే 1940లో శింషానది సమీపాన రెండవ విద్యుదునిత్తి కేంద్రాన్ని స్థాపించటం జరిగినది. అధిక విద్యుచ్ఛక్తి డిమాండును ఎదుర్కొనటకై శరావతి నదియొక్క జోగ్ జలపాతం సమీపాన మహాత్మాగాంధీ జలవిద్యుత్ పథకాన్ని 1947లో స్థాపించినారు. తరువాత పంచవర్ష ప్రణాళికలలో మరెన్నో జలవిద్యుచ్ఛక్తి పథకాలను ప్రారంభించినారు. దీని ఫలితంగా కర్ణాటక రాష్ట్రం భారత దేశంలోనే జలవిద్యుచ్ఛక్తి ఉత్పాదనలో ప్రథమ స్థానం పొందినది.

కర్ణాటకలోని ముఖ్యమైన జలవిద్యుచ్ఛక్తి పథకాలు:- శివ సముద్రం, శింషా (కావేరి నది) శరావతి, లింగన మక్కి, గేరుసొప్ప, మరియు మహాత్మాగాంధీ జలవిద్యుత్ కేంద్రం (శరావతినది) సూప, నాగఝురి, కద్ర మరియు కొడసళ్ళి (కాళినది), వారాహి మరియు మారి కణివె (నది) భద్ర, తుంగ భద్ర, ఘటప్రభ మరియు ఆల్మట్టి (కృష్ణానది) పథకాలు.



నదీ జల వివాదాలు:-

భారత దేశంలో ఎన్నో నదులు అనేక రాష్ట్రాలగుండా ప్రవహించుచున్నవి. దీనివలన రాష్ట్రాల మధ్య పరస్పర అవగాహన, సర్దుబాటు, ఆధారపడటం అవసరము. అయితే దురదృష్టవశాత్తూ నదీ జలాల పంపిణీలో రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తినవి. కావేరి నదీ జలవివాదం, కృష్ణాజల వివాదం మన రాష్ట్రంలో తలెత్తినవి. కర్నాటక, తమిళనాడు, కేరళ మరియు పాండిచ్చేరి రాష్ట్రాలు కావేరి నదీ తీరాన ఉన్నవి. కర్నాటక మరియు తమిళనాడుల మధ్య తలెత్తిన కావేరి నదీజలాల వివాదం ఒక శబ్దం కాలం పాతది. అయినా ఈనాటికీ అది ఒక తీవ్రమైన సమస్య. కృష్ణానది కూడా అనేక రాష్ట్రాల గుండా ప్రవహించును. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కృష్ణానదీ తీరంలో ఉన్నవి. ఇది కూడా మరొక జలవివాదానికి దారితీయుచున్నది.

అభ్యాసాలు

I క్రింది ఖాళీలను సరి అయిన పదములతో పూరించండి.

1. కావేరి నది కొడగు జిల్లాలోని _______________ లో పుట్టినది.
2. ప్రఖ్యాతి గాంచిన జోగ్ జలపాతం _______________ నదిచేత సృష్టింపబడినది.
3. కృష్ణరాజసాగర్ ఆనకట్ట _______________ జిల్లాలో ఉన్నది
4. కర్నాటకలోని మొదటి విద్యుత్చ్ఛక్తి ఉత్పాదనా కేంద్రం _______________
5. ఆల్మట్టి ఆనకట్ట _______________ నదిపైన నిర్మించబడినది.

II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి ఒకటి లేక రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి

1. కర్నాటకలోని ముఖ్యమైన నదులను తెలుపండి.
2. కృష్ణానది గురించి సంగ్రహముగా వ్రాయండి.
3. కావేరి నది ఉపనదుల గురించి జాబితాను తయారు చేయండి.
4. కర్నాటకలోని వివిధ రకాలైన నీటిపారుదల గురించి తెలుపండి.
5. మనరాష్ట్రపు ప్రముఖ జలవిద్యుచ్ఛక్తి కేంద్రాలను పేర్కొనండి.

III క్రింది వాటిని జత పరచండి

అ	ఆ
1. లింగన మక్కి ఆనకట్ట	ఎ. జల విద్యుచ్ఛక్తి కేంద్రం
2. గగన చుక్కి, భరచుక్కి జలపాతాలు	బి. నది
3. వాణి విలాస్ సాగర్	సి. కాళినది
4. నాగఝరి	డి. కావేరి నది
5. పెన్నార్	ఇ. శరావతినది
	ఎఫ్. మారికణివె

IV కార్య కలాపాలు

1. కర్నాటకలో ఉన్న నదులు మరియు వాటి ఉపనదుల గురించి జాబితాను తయారు చేయండి
2. కర్నాటకలోని ముఖ్యమైన విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాల గురించి ఒక పట్టికను తయారు చేయండి

V ప్రణాళిక

1. మన రాష్ట్రంలో ఉన్న ఆనకట్టలను కర్నాటక చిత్ర పటంలో గుర్తించి పేర్లు వ్రాయండి
2. మీ ఊరు సమీపంలో ఉన్న చెరువు, కాలువ, నది, సరస్సు మొదలగు వాటిని సందర్శించి అక్కడి ప్రకృతి రమణీయాన్ని గురించి చర్చించండి.

అధ్యాయం-5

కర్నాటక - భూసంపద

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.
- కర్నాటకలోని భూ వినియోగ పద్ధతులు
- వ్యవసాయం ప్రాముఖ్యత, రకాలు
- కర్నాటకలోని ముఖ్యమైన పంటల విస్తరణ మరియు ఉత్పాదన


కర్నాటక రాష్ట్రం భౌగోళికంగా సమృద్ధిగా ఉన్నది. ఇది వివిధ రకాలయిన భౌతిక లక్షణాలు, మట్టినేలలు, వృక్ష జాలం, ఖనిజాలు, నదినీరు మరియు భూగర్భజల వనరులు కల్గి ఉన్నది. అన్ని వనరులలోనూ భూమి అతి ముఖ్యమైనది రాష్ట్రపు ఆర్థికాభివృద్ధి భూమి వినియోగము, అభివృద్ధి పై ఆధారపడి ఉన్నది. సక్రమమైన భూవినియోగము రాష్ట్రాభివృద్ధిని గట్టిపరచును.

భూమి వినియోగము:-

భూమిని వివిధ ఉపయోగాలకు వినియోగించుటను భూవినియోగము అంటారు. దీనిలో సారవంతమైన భూమి, అటవీ ప్రదేశం, బీడుభూమి, నివాసగృహాలకు ఉపయోగించు భూమి, రోడ్ల, రైలు మార్గ నిర్మాణాలు, ఆనకట్టలు, కాలువలు. బంజరు భూమి, గడ్డి భూమి మొదలగు నవి ఉన్నవి. భూమిని సక్రమముగా ఉపయోగించుట ద్వారా ఆర్థికాభివృద్ధికి పునాది వేయవచ్చును.

కర్నాటక - భూవినియోగ రకాలు:-

1. **సాగుబడిలో ఉన్నభూమి:** రాష్ట్రమంతటా సాగుబడి భూమి ఒకే రకంగా లేదు. కలబురగి జిల్లాలో రాష్ట్రంలో పెద్ద మొత్తంలో సాగుబడి భూమి ఉన్నది తరువాత స్థానాలు వరుసగా బెళగావి



వివిధ భూ ఉపయోగాల ప్రమాణ శాతం

విజయాపురం, తుమకూరు, రాయచూరు, బాగల కోట, బళ్ళారి, చిత్రదుర్గ మరియు మైసూరు జిల్లాలు. బెంగళూరు జిల్లా అతి తక్కువ సాగుబడి భూమిని కలిగి ఉన్నది. ఎందుకనగా ఇక్కడ ఎక్కువగా పట్టణీకరణ జరుగుచున్నది. మరియు ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, ఉడిపి, కొడగు జిల్లాలలు అతి తక్కువ సాగుబడి భూమిని కలిగి ఉన్నవి.

2. అటవీ ప్రాంతం:- రాష్ట్రంలో ఉత్తరకన్నడ జిల్లా ఎక్కువ అటవీ ప్రదేశాన్ని కలిగి ఉన్నది. తరువాత శివమొగ్గ, చామరాజనగర, చిక్కమగళూరు, కొడగు, బెళగావి దక్షిణ కన్నడ, ఉడుపి మరియు బళ్లారి జిల్లాలలో కూడా ఎక్కువగా అటవీ ప్రాంతాన్ని చూడవచ్చును. విజయాపురం జిల్లా అత్యంత తక్కువ అటవీ ప్రాంతాన్ని కలిగి ఉన్నది. బెంగళూరు, బెంగళూరు గ్రామీణ ప్రాంతాలు, రాయచూరు, బీదరు, గదగ్ జిల్లాలలో కూడా తక్కువ అటవీ ప్రదేశాన్ని కలిగిఉన్నది.

3. వ్యవసాయానికి అందుబాటులో లేని భూమి:- ఇది బంజరు భూమి. ఇళ్లు, రోడ్లు, రైలుమార్గాలు, పరిశ్రమల నిర్మాణానికి ఉపయోగించ బడిన ప్రదేశం, నదులు, కాలువలు సరోవరాల వంటి నీటిపారుదలతో ఆక్రమించబడిన ప్రదేశాలను కలిగి ఉంది. ఈమధ్య కాలంలో అభివృద్ధికై ఈరకంగా భూమిని వినియోగించటం పెరుగుతున్నది. ఈవిధమైన భూమి ఉపయోగంలో బెంగళూరు పట్టణ జిల్లా ప్రథమ స్థానాన్ని పొందుతున్నది. ఈవిధమైన భూవినియోగం శివమొగ్గ, తుమకూరు, బెళగావి, బళ్ళారి, మైసూరు, దక్షిణ కన్నడ జిల్లాలలో కూడా ఎక్కువగా ఉన్నది. ఇది బీదర్ జిల్లాలో అతి తక్కువగా ఉండి, ఇతర జిల్లాలలో మితంగా (moderate) ఉన్నది.

4. వ్యవసాయం చేయని ఇతర భూములు:- ఇవి శాశ్వత పచ్చిక బయుళ్ళు, చెట్ల తోపులు, డొంకలు (groves) మొదలగు వాటిని కలిగి ఉన్నాయి. శివమొగ్గ, తుమకూరు, కోలారు చిక్కమగళూరు మరియు చిత్రదుర్గ జిల్లాలలో ఈరకం భూములు ఎక్కువగా చూడవచ్చును. ఈరకమైన భూమిని వ్యవసాయ యోగ్యంగా చేసి, గదగ్ బాగలకోట, ధార్వాడ జిల్లాలలో ఉపయోగంలోనికి తీసుకుని రావచ్చును.

5. బీడు భూమి:- ఈ భూమి నిస్సారైన మట్టిని కలిగి ఉండును. లేదా నీటి కొరత వలన వ్యవసాయానికి అనుకూలంగా ఉండదు. ఇంతకు ముందు రెండు లేక మూడు సంవత్సరములు వ్యవసాయం చేస్తూ ఉండిన భూములు నేడు నీటి కొరత, భూసారం తగ్గటం వలన నిరుపయోగంగా ఉన్నాయి. అయితే ఈమద్య కాలంలో ఇలాంటి బీడు భూములను ఎక్కువ కాలం నిరుపయోగంగా వదిలివేయటం బాగా తగ్గినది. ఇలాంటి భూములను కొన్ని జిల్లాలలో మాత్రం చూడగలము. గుల్బర్గా జిల్లాలో అధిక భాగం బీడు భూమిని చూడగలం. రాయచూరు, బెళగాం, బిజాపూరు, కొప్పళ, తుమకూరు తరువాతి స్థానంలో ఉన్నాయి. చిక్క మగళూరు కొడగు, మైసూరు, ఉత్తర కన్నడ మరియు ఉడిపి జిల్లాలలో తక్కువగా బీడు భూమి ఉన్నది, ఈరకమైన భూమిని సారవంతం చేసి, వ్యవసాయానికి ఉపయోగించుకొనవచ్చును.

వ్యవసాయం

భూమిని దున్ని రకరకాలయిన విత్తనాలు వేసి మనిషి తను బ్రతకటానికి కావలసిన పంటలు, ముడిసరుకులు పండించే ప్రక్రియనే వ్యవసాయం అంటారు, పశుపోషణ కోళ్ల పెంపకం, తేనె టీగల పెంపకం, చేపల పరిశ్రమ, పట్టు పురుగుల పెంపకం, మొదలగునవి వ్యవసాయ రంగంలోని భాగాలు. కర్నాటకలో 61.4% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్నారు. వారందరూ జీవనోపాధికై వ్యవసాయం మీద ఆధారపడినారు.

ప్రాముఖ్యత:- కర్నాటకలోని పురాతన ప్రాధమిక ఉత్పత్తులలో వ్యవసాయం కూడా ఒకటి. ఇది అనేక మందికి ముఖ్యమైన జీవనాధారంగా ఉన్నది. మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక లాంటిది. ఆర్థికాభివృద్ధి వ్యవసాయం పై ఆధారపడి ఉంటుంది. ఇది ఆహారంతో పాటుగా పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులను కూడా అందించును. ఇది రాష్ట్రంలో ఆదాయానికి మూలంగా ఉండి, విదేశీమారాక ద్రవ్యాన్ని సంపాదించటానికి సహాయపడును. వ్యవసాయ ఉత్పత్తులయిన కాఫీ, పట్టు సుగంధ ద్రవ్యాలు, పొగాకు, ప్రత్తి మొదలగు వాటిని ఎగుమతి చేస్తున్నారు. వ్యవసాయం తృతీయ రంగపు వృత్తులయిన రవాణా, బ్యాంకింగ్, భీమా మొదలగు వాటి అభివృద్ధికై సహాయపడును. రాష్ట్రపు సాంఘిక, రాజకీయ వ్యవస్థలలో వ్యవసాయం ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నది.

వ్యవసాయ విధానాలు:- కర్నాటకలో ఎక్కువగా సాంద్ర (Dense) వ్యవసాయాన్ని అనుసరిస్తున్నారు. ఇక్కడ భూకమతాల పరిమాణం, భూసారం, నీటివసతి, వర్షపాతపు పరిమాణం, శీతోష్ణస్థితి భూమి స్వరూపం మార్కెట్‌ల అందుబాటు మొ. వాటికి అనుగుణంగా వివిధ రకాల పంటలను పండించుచున్నారు. ఈ అంశాల ఆధారంగా వ్యవసాయాన్ని వివిధ రకాలుగా వర్గీకరించవచ్చును. జీవనాధార వ్యవసాయం, సాగునీటి వ్యవసాయం, మెట్ట వ్యవసాయం, (dry farming) మిశ్రమ వ్యవసాయం, వాణిజ్య వ్యవసాయం, తోటపంటల వ్యవసాయం, మార్పిడి వ్యవసాయం (shifting cultivation) మొదలగునవి. కాలువలు, చెరువులు, బావుల ద్వారా నీటి వసతిని కల్పించి పంటలు పండించితే దానిని 'నీటి పారుదల పంటలు' అంటారు. వరి, చెరకు ముఖ్యమైన సాగునీటి సేద్యం పంటలు. వర్షం మీద ఆధారపడి పండించే పంటలను 'మెట్టవ్యవసాయం' అంటారు.

విస్తారమైన సారవంతమైన భూమిలో, ధనార్జనకై పండించే పంటలను తోట పంటలు అని అంటారు. తోట పంటల్లో ముఖ్యమైన ఒకే పంటను సంవత్సర కాలంలో పండిస్తారు. దీనిని తోట పంటల వ్యవసాయం అని అంటారు. ఉదా:- కాఫీ, తేయాకు, రబ్బరు, కోకో (coco) మొదలగునవి. వ్యాపార ఉద్దేశంతో దేశీయ మార్కెట్ల కొరకే కాకుండా, విదేశీ మార్కెట్లను కూడా దృష్టిలో ఉంచుకొని పండించే పంటలను వాణిజ్య పంటలు అని అంటారు. ఉదా: పొగాకు, జనుపనార, ప్రత్తి మొదలగునవి రైతులు తమ నిత్యజీవనానికి పండించే పంటల వ్యవసాయాన్ని జీవనాధార వ్యవసాయం అంటారు. ఇది ఒక పురాతన వ్యవసాయ పద్ధతి.

ఈమధ్యకాలంలో మిశ్రమ వ్యవసాయ పద్ధతి ఎక్కువగా అనుసరింపబడుచున్నది. వ్యవసాయ పంటలతోపాటు పశుపోషణ, పాడిపరిశ్రమ, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, పట్టుపురుగుల పెంపకం మొదలైనవి ఒకే వ్యవసాయ భూమిలో సాగించుటయే మిశ్రమ వ్యవసాయం.

పంటల విశిష్టత

నంజన గూడు	- అరటి,
	- మిరపకాయ,
తిపటూరు	- టెంకాయలు,
మైసూరు	- తమలపాకు
బెంగళూరు	- నీలి ద్రాక్ష
దేవనహళ్ళి	- కూరాకు
ఉడుపి	- వంకాయ
నిప్పాణి	- పొగాకు

కర్నాటక - ముఖ్య పంటలు.

ఇంతవరకూ వివరించిన విధంగా వ్యవసాయంలో వివిధ రకాలు ఉన్నట్లుగానే రకరకాల పంటలను కూడా కర్నాటకలో పండించుచున్నారు. దీనికి కారణములు - వివిధ రకాలయిన మట్టి నేలలు, శీతోష్ణస్థితి, భూగోళ లక్షణాలు, నీటిపారుదల వసతులు, రైతుల ఆచారాలు, వ్యవసాయ ఉత్పత్తులకు గల డిమాండు మొదలగునవి. కర్నాటకలో పండించే పంటలను క్రింది విధంగా వర్గీకరించినారు ఆహార పంటలు - వరి, రాగి, మొక్కజొన్న, తృణ ధాన్యాలు వాణిజ్యపంటలు - చెరకు, ప్రత్తి, పొగాకు, మల్బరీ, నూనెగింజలు, వేరుశెనగ, నువ్వులు, ప్రొద్దు తిరుగుడు పువ్వులు (sunflower) మొదలగునవి. తోటపంటలు:- కాఫీ, కొబ్బరి వక్క, రబ్బరు, అరటి మొదలగునవి. వీటితోపాటుగా రకరకాలయిన పూలు, పండ్లు, కూరగాయల తోటలు పెంచటం జరుగుతున్నది. ఇప్పుడు కర్నాటకలో పండించే కొన్ని ముఖ్యమైన పంటల గురించి తెలుసుకుందాము.


ఆహార పంటలు:-

1. వరి: కర్నాటకలో ఇది ముఖ్యమైన ఆహార పంట. కర్నాటక ప్రజల ముఖ్య ఆహారం వరి. మొత్తం వ్యవసాయ భూమిలో 28.2 శాతపు భూమిలో వరిని పండిస్తున్నారు. నీటిపారుదల సౌకర్యాలు, రాసాయనికి ఎరువులు, అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాల వినియోగం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు మొదలగు వాటివలన వరి ఉత్పాదనలో ప్రగతి సాధించబడినది. వరి ఉష్ణ వలయపు పంట. వరిని సేద్యం చేయాలంటే అధిక వర్షపాతం, అధిక ఉష్ణోగ్రత అవసరం. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రదేశాల్లో, నీటి పారుదల సౌకర్యాలు అవసరం వరి పంట కోసే వరకు నీరు నిల్వ ఉంటం అవసరం అందువల్ల చదునైన భూమి అవసరం. సారవంతమైన ఒండ్రుమట్టి నేలలు, బంకమట్టి నేలలు వరిపంటకు శ్రేష్ఠమైనవి. సేంద్రీయ ఎరువులు (organic manure) చెట్ల ఆకుల ఎరువులు మరియు ఎక్కువ సంఖ్యలో కూలీలు వరిపంట పండించటానికి అవసరం. 70% వరినాట్లు జూన్ నెలనుండి ఆగస్టు నెలల వరకూ కొనసాగించెదరు నవంబరు, డిశంబరు నెలలో కోతలు పూర్తి చేస్తారు. దీనిని

మీకు తెలియాలి

వరి, పోయెసి, గడ్డివర్గానికి చెందింది. దీని వైజ్ఞానికి పేరు ఒరైసా సటైవా

'ఖరీఫ్' పంట అందురు. వేసవి కాలంలో కూడా నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో వరి పండించబడును. (ఫిబ్రవరి-జూన్) దీనిని 'రబీ' పంట అంటారు. వరిని మలెనాడులో వెదజల్లి పండించే విధానం మరియు పీఠభూముల్లో నాటు వేయటం ద్వారా పండించెదరు.



వరిని పండించే ప్రదేశాలు:- వరి కర్నాటకలోని అన్ని జిల్లాలలోనూ పండించెదరు. వరిని కర్నాటకలో కృష్ణా, తుంగభద్రా నదీలోయ ప్రాంతాలు, కావేరి నదీలోయ, కోస్తా జిల్లాలలోను పండించెదరు. వరి ఉత్పాదనలో రాయచూరు జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నది. తరువాత బళ్ళారి, శివమొగ్గ, దావణగెరె, మైసూరు, మండ్య, కొప్పల్, ఉత్తర కన్నడ, ఉడుపి, దక్షిణ కన్నడ మరియు కలబురగి ముఖ్యమైన వరి పండు జిల్లాలు. తుమకూరు, హాసన, చిక్కమగళూరు, కొడగు మరియు బెళగావి జిల్లాలలో కూడా వరిపంటను పండించెదరు. నీటి పారుదల వసతులు ద్వారా వరిని ఎక్కువగా పండించుచున్నారు.

> మీకిది తెలుసుండనీ :
> కలబురగి కందుల కణజం అని పిలుస్తారు.

2. జొన్న:- వరి తరువాత జొన్న కర్నాటక రాష్ట్రంలో ద్వితీయ స్థానపు పంటగా ఉన్నది. మొన్నటి వరకూ వరిపంట ఉండేవి. కానీ ఈమధ్యకాలంలో తగ్గినది. మొత్తం వ్యవసాయ భూమిలో 26% భాగం జొన్న పంటను పండించుచున్నారు. భారతదేశంలో జొన్న పంటను పండించటంలో కర్ణాటక రాష్ట్రం ద్వితీయ స్థానంలో ఉన్నది.


కర్నాటకలో జొన్నను ఉత్పత్తి చేస్తున్న ప్రాంతాలు

జొన్న ఉత్తర కర్నాటక ప్రజల ముఖ్య ఆహారం. దీనిని ఎక్కువగా రొట్టె తయారు చేసుకోవటానికి ఉపయోగించెదరు. జొన్న దంటును (stalks) పశువులకు మేతగా ఉపయోగించెదరు. దక్షిణ కర్నాటకలో జొన్న పంటను పశువుల మేతకొరకే ముఖ్యంగా పండించెదరు.

ఈపంట కూడా గడ్డిజాతికి చెందినది. దీని శాస్త్రీయ నామం 'సూర్గామ్ వల్గరె'. ఇది ఉష్ణ వలయపు పంట. దీనికి సాధారణమైన వర్షం, తగినంత శీతోష్ణస్థితి అవసరం. నలుపు కలిసిన

ఎర్రమట్టి మరియు ఒండ్రుమట్టి ఉంటే ఈపంటకు అనుకూలంగా ఉంటుంది. ఇది వర్షాధారపు పంట. మరియు దీనిని విత్తనాలు నాటటం ద్వారా పండిస్తారు. ఇది ముఖ్యంగా నైరుతి రుతు పవనం మీద ఆధారపడిన పంట.


జొన్న పండే **ప్రాంతాలు:-** దక్షిణ కర్నాటకలోని కొన్ని జిల్లాలు తప్ప, మిగిలిన అన్ని జిల్లాలలోనూ జొన్న పంటను పండించెదరు. విజయాపురం, కలబురగి, బాగలకోట, రాయచూరు బెళగావి, బీదరు, బళ్ళారి, దావణగెరె, కొప్పల్ మరియు గదగ్ జిల్లాలలో జొన్న పంటను పండించెదరు. విజయాపురం జిల్లా రాష్ట్రంలోనే జొన్న ఉత్పత్తిలో ప్రధమ స్థానంలో ఉన్నది. చిత్రదుర్గ, శివమొగ్గ, చామరాజనగర, హాసన, తుమకూరు మరియు మండ్య జిల్లాలలో కొంత వరకూ జొన్నను పండించెదరు.



3) రాగి:- ఇది అత్యధిక పోషక విలువలున్న ఆహారధాన్యము. దీని శాస్త్రీయ నామం - యెలియుసిన్ కోరాకాన. రాగితో రాగిముద్ద, రాగిగంజి, రొట్టె, మొలకెత్తిన ధాన్యంతో చేయు పిండి, మాల్ట్, దోశ మొదలగునవి రాగులతో తయారు చేస్తారు. వరి, జొన్నలతరువాత రాగి ముఖ్యమైన మూడవ ఆహార ధాన్యము. ఇది తక్కువ ధరకు లభించును. దీని కాండము (stalk) పాడి పశువులకు మేతగా ఉపయోగించెదరు. రాగిని ఎక్కువ కాలం నిలవ ఉంచవచ్చును. ఇది ఉష్ణవలయపు పంట ఎక్కువ ఉష్ణోగ్రత, తగినంత వర్షం, ఎర్రమట్టి, ఒండ్రుమట్టి నేల, రాగి పంటకు అనుకూలంగా ఉంటాయి. ఇది వర్షాంభావ ప్రాంతాల్లో కూడా పెరుగును. కొన్ని ప్రాంతాల్లో నీటి పారుదల సౌకర్యాలను కల్పించి రాగిని పండిస్తారు. రాగి మొక్కలను నాటటానికి, కలుపు మొక్కలను ఏరి పారవేయుటకు, రాగిపంట కోతలకు (harvest), నిలవ చేయటానికి ఎక్కువ మంది కూలీలు అవసరం. ఇది కూడా ముఖ్యంగా నైరుతి రుతపవనాల మీద ఆధారపడి పెరిగే పంట. దీనిని వేసవి కాలంలో కూజా నీటి వసతిని కల్పించి పండించవచ్చును.

రాగి పండే ప్రాంతాలు:- రాగిని పండించుటలో భారత దేశంలోనే కర్నాటక ప్రధమ స్థానంలో ఉన్నది కానీ ఈ మద్యకాలంలో రాగిని ఉపయోగించటం తగ్గినది. మొత్తం వ్యవసాయపు భూమిలో

14% భాగంలో రాగి పంటను పండించుచున్నారు. దక్షిణ పీఠభూమి జిల్లాలలో రాగి పండించే ప్రాంతాలు కేంద్రీకరించబడినవి. ఇది పాత మైసూరు ప్రాంతంలో పండించే సాంప్రదాయపు పంట. ఉత్తర కర్నాటకలో జొన్న ముఖ్యమైన పంట అయితే, దక్షిణ కర్నాటకలో రాగి ప్రధానమైన పంట. కర్నాటకలో తుమకూరు జిల్లాలో అధికంగా రాగి పండును. తరువాత స్థానంలో రామనగర, హాసన, మండ్య, బెంగళూరు గ్రామీణ, కూలారు, చిక్కబళ్ళాపూరు, శివమొగ్గ, చిక్క మగళూరు, చామరాజనగర, మరియు దావణగెరె జిల్లాలు రాగి పంటను ప్రముఖంగా పండిస్తున్నాయి.



వాణిజ్య పంటలు:-

1. చెరకు:- ఇది కర్నాటకలో పండే ముఖ్యమైన వాణిజ్య, మరియు పరిశ్రమలకు అవసరమైన పంట. భారతదేశంలో చెరకు పండించే రాష్ట్రాలలో కర్నాటకది నాలుగవ స్థానం. ఇది ఉష్ణవలయపు పంట. ఇది అధిక ఉష్ణోగ్రత, అధిక వర్షపాతం లేక నీటిపారుదల వసతులు ఉన్న ప్రాంతాల్లోపండుతుంది. ఒండ్రు మట్టినేల, నల్లరేగడి నేలల్లో చెరకు బాగా పండుతుంది. చెరకును కోతలు పూర్తి అయిన వెంటనే ఫ్యాక్టరీలకు రవాణా చేస్తారు కనుక చెరకును పండించే ప్రాంతాలలో సరి అయిన రవాణా వసతులు ఉండవలెను.

చెరకు కూడా గడ్డిజాతి మొక్క. ఇది మూడు మీటర్ల ఎత్తువరకూ పెరుగును. దీని శాస్త్రీయ నామం 'స ఖ్యారమ్ అఫిసినేరం'. దీనిలో చక్కెర పదార్థం ఉన్నది. కనుక చెరకును ఉపయోగించి పంచదార, బెల్లం, కలకండ (stone sugar) లేక ఖండసారీ చక్కెరలను తయారు చేస్తారు. ఇది దీర్ఘకాలం పంట కనుక దీనికి నీటి పారుదల సౌకర్యాలు ఉండవలెను.

చెరకు పండే ప్రదేశాలు:- చెరకు కర్నాటకలోని అనేక జిల్లాలలో పండిస్తారు. కృష్ణానదీ లోయ, కావేరి నదీ లోయ ప్రాంతాలలో ఉన్న జిల్లాలలో నీటి వసతి సమృద్ధిగా ఉన్నందువలన అక్కడ చెఱకు ఎక్కువగా పండును. రాష్ట్రంలో బెళగావి జిల్లాలో చెఱకు అత్యధికంగా పండును. తరువాత స్థానం బాగల్‌కోటకు దక్కినది. ఆల్మట్టి ఆనకట్టవలన ఇక్కడ నీటిపారుదల సౌకర్యం ఉండటమే దీనికి కారణం.

కార్యకలాపం

మీ జిల్లాలో పండించే ఆహార, వాణిజ్య పంటలను పట్టిక చేయండి

మరికొన్ని ముఖ్య జిల్లాలు ఏవనగా - బిజాపూరు, బీదరు, బళ్ళారి మరియు ఉత్తర కర్నాటక జిల్లాలు.

దక్షిణ కర్నాటకలో స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచీ కూడా మండ్య జిల్లా చెఱకును ఉత్పత్తి చేయుటలో ప్రథమ స్థానంలో ఉన్నది. దీని చక్కెర జిల్లా అని పిలుస్తారు. కృష్ణ రాజసాగర ఆనకట్ట నిర్మాణమే దీనికి కారణం. అంతేకాక, మైసూరు, చామరాజనగర, శివమొగ్గ, దావణగెరె, హాసన్, కొప్పల్ మరియు హావేరి జిల్లాలలో కూడా చెఱకు పండును.

2. ప్రత్తి:- ప్రత్తి నారపంట. ఇది వస్త్రపరిశ్రమలలో ముడిసరుకుగా ఉపయోగ పడును. అంతేకాక, ఇది తివాచీల తయారీలోనూ, పరుపులు, దిండ్ల తయారీ లోనూ, ఉపయోగపడును. ప్రత్తి గింజల నుండి వంటనూనెను కూడా తయారు చేస్తారు. ప్రత్తి గింజల పిండిని పశువులకు ఆహారంగా ఉపయోగిస్తారు. ప్రత్తి 'మల్వసియ' జాతికి చెందినది. దీని శాస్త్రీయ నామం - 'గొస్సిప్పియమ్'.

ప్రత్తి ఉష్ణవలయపు మరియు ఉప ఉష్ణ వలయపు పంట. తగినంత వర్షపాతం, అధిక ఉష్ణోగ్రత, నల్లరేగడి భూమి ప్రత్తి పంటకు అనుకూలముగా ఉండును. కర్నాటకలో ప్రత్తిని కాలం నుండీ చాలా నిత్య జీవనంలో ఉపయోగిస్తున్నారు. పొడుగు పింజ ప్రత్తి, మధ్యమ పింజప్రత్తి, పొట్ట పింజ ప్రత్తి అన్నవి ప్రత్తిలోని రకాలు. కర్నాటకలో ఎక్కువగా మధ్యమ, పొట్టపింజ ప్రత్తి పండును. ప్రత్తి నైరుతి రుతుపవనాల మీద ఆధారపడి పండే పంట. ఆగస్టు, సెప్టెంబరు నెలలలో ప్రత్తిగింజల నాట్లు (sown) జరుగును. ఇది వర్షాధార పంట. దీనిని నీటిపారుదల వసతిని కల్పించుటద్వారా కూడా పెంచవచ్చును.

ప్రత్తి పండే ప్రాంతాలు:- ఉత్తర కర్ణాటక ప్రాంతాల్లో నల్లరేగడి భూమి ఎక్కువగా ఉన్నందుకు, ఇక్కడ ప్రత్తి ఎక్కువగా పండించబడును. కర్నాటకలో ప్రత్తిని పండించే ముఖ్యమైన జిల్లాలు ఏవనగా - హావేరి, ధార్వాడ, గదగ్, మైసూరు, బళ్ళారి, రాయచూరు గుల్బర్గా, బెళగాం, దావణగెరె, చిత్రదుర్గ, కొప్పల్ మరియు బిజాపూరు మొ.నవి. ఈ జిల్లాలలో హావేరి జిల్లా ప్రత్తిని పండించటలో ప్రథమ స్థానంలో ఉన్నది ధార్వాడ జిల్లా ద్వితీయ స్థానంలో ఉన్నది.

రానురాను ప్రత్తిని పండించే ప్రదేశాలు క్షీణించిపోతున్నవి. క్రిమికీటకాలు, రోగాలను నిరోధించుట ప్రతిపంటకు ఒక సమస్యగా మారినది. కానీ, వ్యవసాయ పరిశోధనా సంస్థ' (agricultural research institute) పరిశోధనల ఫలితంగా, రోగనిరోధకత కలిగిన, అధిక దిగుబడి నిచ్చే సంకరజాతి ప్రత్తి కనిపెట్టబడినది. దీనివలన ప్రత్తిని పండించుటలో అభివృద్ధిని చూస్తూ ఉన్నాము.

3. పొగాకు:- పొగాకు 'నికోషియానా' జాతికి చెందిన మొక్క. దీనిలో 'నికోటిన్' అన్న మత్తు పదార్థం ఉన్నది. పొగాకును బీడీలు, సిగరెట్లు, సిగార్, నశ్యం మొదలగు వాటి తయారీలో ఉపయోగించెదరు. ఈ పొగాకు మొక్కను 17వ శతాబ్దంలో పోర్చుగీసువారు భారత దేశానికి తెచ్చారని తెలిసింది. తరువాత కర్నాటకలో కూడా పండించటం ప్రారంభించినారు. ప్రస్తుతం ఇది కర్నాటకలోని ముఖ్యమైన వాణిజ్య పంటలలో ఒకటి. దీనిని, తగిన వర్షపాతం, అధిక

ఉష్ణోగ్రత, ఒండ్రుమట్టి ఉన్న ప్రాంతాలలో పండించవచ్చును. ముఖ్యమైన పొగాకు రకాల్లో - వర్జీనియా పొగాకు నాణ్యమైనది. దీనిని కర్నాటకలో పండించుచున్నారు. దీనికి అంతర్జాతీయంగా డిమాండు ఉన్నది. కర్నాటకలో వర్జీనియా పొగాకును విస్తారంగా పండిస్తున్నారు. దీనివలన రాష్ట్రపు ఖజానాకు ఎక్కువగా విదేశీ మారక ద్రవ్యం, పన్ను విధించుటద్వారా వచ్చే ఆదాయం ఎక్కువగా లభించుచున్నవి.

పొగాకును పండించే ప్రాంతాలు:- పొగాకును పండించుటలో భారత దేశంలో కర్నాటక నాల్గవ స్థానాన్ని పొందినది. ప్రథమ స్థానం మైసూరు జిల్లాకు దక్కినది. అంతేకాక, హాసన్, శివమొగ్గ, కొడగు, బెళగావి, బళ్ళారి, చిత్రదుర్గ, రాయచూరు, దావణగెరె, తుమకూరు, గదగ్ జిల్లాలలో కూడా పండిస్తారు. బెళగావి జిల్లాలోని నిప్పాణి బీడి తయారీలో ప్రసిద్ధిగాంచినది. కర్నాటకలో పండించే పొగాకు ప్రపంచస్థాయి నాణ్యతను కలిగి ఉండుటవలన అధిక భాగం ఎగుమతి చేయబడును.

4. కాఫి (coffee):- కాఫి కర్నాటక రాష్ట్రపు పానీయపంట. కర్నాటక భారత దేశంలోనే కాఫీ ఉత్పాదనలో ప్రథమ స్తానంలో ఉన్నది. క్రీ.శ. 1670లలో 'బాబాబుడన్' అన్న ముస్లిం ఫకీరు (priest) చిక్కమగళూరు కొండప్రాంతాల్లో మొదటిసారిగా కాఫీ మొక్కలను నాటటం జరిగినది. అప్పటినుండి ఈ కొండలను 'బాబా బుడన్ గిరి' కొండలు అని పేర్కొంచినవి. అయితే సక్రమమైన కాఫీ సేద్యం బ్రిటీష్‌వారి హయాంలో 1826సం. నుండీ ప్రారంభించ బడింది. ప్రస్తుతం విస్తారమైన కాఫి పంట భూములను కర్నాటకలో చూడవచ్చును.

కార్యకలాపం
పాఠశాలకు రైతులను ఆహ్వానించి వారు పండించే పంటల పద్ధతి అమ్మకం గురించి చర్చించండి

కర్నాటకలో రెండు రకాలయిన కాఫి ఉత్పత్తులు చూడవచ్చును. అవి ఏవనగా 'అరెబిక మరియు రొబస్టా' 'అరెబిక నాణ్యతను కలిగి ఉండటమే కాక, అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండును కలిగి ఉన్నది. కాఫి ఉష్ణవలయపు పంట. ఇది ఎక్కువగా కొండల వాలులో పెరుగును. దీనికి అధిక వర్షపాతం, బంకమట్టి కావలెను. కాఫి మొక్కలకు సూర్యరశ్మి నేరుగా సోకకుండా నీడనిచ్చే చెట్లను వాటి దగ్గర పెంచవలెను. కాఫి పంటకు అవసరమైన అన్ని పరిస్థితులూ మలెనాడులో ఉండుటవలన, ఇక్కడ ఈ పంట ముఖ్యమైన పంటగా పండించుచున్నారు.

కార్యకలాపం
కార్బనిక వ్యవసాయం గురించి ఎక్కువ విషయాన్ని సంగ్రహించండి

కాఫి పంట పండే ప్రదేశాలు:- భారత దేశంలో 70% కాఫి పంట కర్నాటకలోనే పండును. కొడగు జిల్లాలో అత్యధికంగా పండును. తరువాత, చిక్కమగళూరు, హాసన్ జిల్లాలలో కాఫి ఎక్కువగా పండును. మరియు శివమొగ్గ, చామరాజ నగర, దక్షిణ కన్నడ జిల్లాలలో కూడా స్వల్పంగా పండును.

కర్నాటకలో పండించే కాఫి నాణ్యతకు, స్వచ్ఛతకు రుచికి పేర్గాంచింది. దీనివలన దీనికి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మంచి డిమాండు ఉన్నది. ఈ కారణంగా కర్నాటకకు 'కాఫినాడు' (The land of coffee) అని పేరు వచ్చినది.

అభ్యాసాలు

I క్రింది ఖాళీలను సరి అయిన పదాలతో పూరించండి.

1. భూమిని వివిధ రకాలయిన ఉపయోగాలకు వినియోగించటాన్ని ________ అంటారు.
2. అధిక నీటిపారుదల గల భూమి ________ జిల్లాలో ఉన్నది.
3. 'సూర్గామ్ వల్గరె' అన్నది ________ పంటశాస్త్రీయ నామము.
4. కర్నాటకలో అధికంగా చెఱకు పండె జిల్లా ________
5. పొగాకులో ________ అనే మత్తు పదార్థం ఉన్నది.

II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి జవాబులు రాయండి.

1. కర్నాటకలోని భూ వనరుల ఉపయోగంలోని రకాలను తెలుపండి.
2. కర్నాటకలోని వ్యవసాయపు ప్రాధాన్యతను గురించి వ్రాయండి.
3. నీటిపారుదల అనగానేమి? నీటిపారుదల పంటలను తెలుపండి.
4. 'మిశ్రమ వ్యవసాయం' అనగానేమి?
5. రాగి ఉపయోగాలను పేర్కొనుము.

III క్రింది వాటిని జత పరచండి

అ		ఆ	
1.	కాఫి	ఎ.	మిశ్రమ వ్యవసాయం
2.	ప్రత్తి	బి.	పానీయ పంటలు
3.	చెరకు	సి.	పొగాకు
4.	నిప్పాణి	డి.	నారు పంట
5.	గొర్రెల పెంపకం	ఇ.	తోటపంట
		ఎఫ్.	వాణిజ్య పంట

V కార్యకలాపాలు

1. కర్నాటకలో పండే వివిధ రకాలయిన ఆహార ధాన్యాలు ద్విదళ (పప్పుదినుసులు) ధాన్యాల నమూనాలను సేకరించండి.
2. జొన్న, రాగి, ఇతర ఆహార ధాన్యాలు పండే ప్రాంతాలను కర్నాటక పటంలో గుర్తించండి.

VI ప్రణాళిక

1. మీరు నివసిస్తున్న ప్రాంతంలో, చుట్టు ప్రక్కల పండించే పంటలను పేర్కొని వాటి గురించి సంక్షిప్తంగా వ్రాయండి. వాటికి సంబందించిన చిత్రపటాలను సేకరించండి.


*****

అధ్యాయం-6

కర్నాటక - ఖనిజ వనరులు

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.
- కర్నాటకలో లభించే ఖనిజాలు మరియు వాటి ప్రాముఖ్యత
- కర్నాటకలో ఖనిజ విస్తరణ మరియు ఉత్పత్తి.

ఒకదేశం, ఒక రాష్ట్రం లేక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అక్కడ లభించే విస్తారమైన ఖనిజాలు ముఖ్యమైన పాత్రను వహిస్తున్నాయి. కర్నాటకలో వివిధరకాలయిన ఖనిజ నిక్షేపాలు లభించుచున్నాయి. వాటిలో ఇనుము, మాంగనీసు, బాక్సైటు, (మైకా) అభ్రకము, గ్రానైట మొదలగునవి ముఖ్యమైనవి. మనం వీటి గురించి ఇప్పుడు తెలుసుకుందాము. బంగారు ఉత్పత్తిలో కర్నాటక ఏకస్వామ్యాన్ని కల్గి ఉన్నది. కనుక కర్నాటక 'బంగారు భూమి' (Land of gold) అని పిలువబడుచున్నది.



ముడి ఇనుము:- ముడి ఇనుము ఉక్కు మరియు ఇనుప పరిశ్రమలకు ముడిసరుకుగా ఉపయోగపడుచున్నది. కర్నాటకలో విస్తారమైన మాగ్నటైట్ మరియు హెమటైట్ రెండు రకాల నిక్షేపాలున్నవి. భారత దేశంలో ఇనుము ఉత్పత్తిలో కర్నాటక ద్వితీయ స్థానంలో ఉన్నది. రాష్ట్రంలో 75 ఇనుప గనులు ఉన్నాయి. మన రాష్ట్రంలో లభించే ముడి ఇనుములో 63% నాణ్యమైన రకానికి చెందిన మాగ్నటైట్ లభిస్తుండగా మిగిలిన భాగము హెమటైట్ రకానికి చెందినది.

విస్తరణ:- కర్నాటకలో ఎక్కువగా బళ్ళారి, చిక్కమగళూరు, బాగలకోట చిత్రదుర్గ, తుమకూరు, శివమొగ్గ, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ మత్తు గదగ్ జిల్లాలలో ముడి ఇనుము నిక్షేపాలు ఉన్నవి. బళ్ళారి జిల్లాలోని హోసపేట

మరియు సండూరులలో అధిక ముడి ఇనుము నిక్షేపాలు ఉన్నవి. దోణిమలై, విభుతిగుట్ట, బెళగాళ, కుమారస్వామి కొండలు, తిమ్మప్పన గుడి, దేవాద్రి శ్రేణులు మరియు రామదుర్గ కొండలలో ముడి ఇనుమును త్రవ్వితీయుచున్నారు.

కార్యకలాపం
మీ జిల్లాలో దొరకు ఖనిజ వనరులను పట్టిక చేయండి

చిక్కమగళూరు జిల్లా ద్వితీయ స్థానంలో ఉన్నది. బాబా బుడాన్ గిరి కొండలు. కెమ్మణ్ణ గుండి, కుదురె ముఖ గంగా మూలకల్లత్తగిరి, కుదురెముఖ గంగా మూల కల్వాత్తగిరి, జేనుసురి గుట్టలలో ముడి ఇనుము లభ్యమగును. జీవ వైవిధ్యతను రక్షించుటకై రాష్ట్ర హైకోర్టు జాతీయఉద్యాన వనం ఉన్న కుదురె ముఖలో జరుగుచున్న ముడి ఇనుము వెలికి తీయు కార్యక్రమాన్ని నిలిపి వేయవలసినదిగా ఆజ్ఞాపించినది. హోసదుర్గ, సాసలు, బాగలుకోటలోని అమీనగడ, తుమకూరు జిల్లాలోని హులియారు, చిక్క నాయకన హళ్ళి, శివ మొగ్గ జిల్లాలోని కుంసి, శంకరగుడ్డ, సిద్ధరహళ్ళి మొదలగు ప్రాంతాలలో కూడా ముడి ఇనుము నిక్షేపములు ఇన్నవి.

రాష్ట్రంలో లభించే ఇనుప ఖనిజాన్ని భద్రావతి మరియు బళ్ళారికి దగ్గరలో ఉన్న జిందాల్ విజయనగర ఇనుము మరియు ఉక్కును కర్మాగారాల్లో కొంతభాగం ఉపయోగిస్తూ. మిగిలిన భాగాన్ని ఎగుమతి చేస్తున్నారు.

మ్యాంగనీసు:- ఇది అవక్షేప శిలలు (Sedimentary rocks) మరియు రూపాంతర ప్రాప్తి శిలలలో (Metamorphic rocks) ఆక్సైడు రూపంలో లభించును. దీనిని మిశ్రమ లోహం తయారీలో గట్టితనాన్ని పెంచటానికి ఉపయోగిస్తారు. ఈ ముడి ఖనిజాన్ని విద్యుత్ పరిశ్రమల్లోను రంగులు, వార్ణీషుల తయారీలోను, రసాయనాలు, రసాయనిక ఎరువులు, క్యాలికో ప్రింటింగ్ నందు ఉపయోగించెదరు. కనుక దీనిని అనేక విధాల ఉపయోగపడే ఖనిజము అని అంటారు.

విస్తరణ:- కర్నాటకలో మ్యాంగనీసు నిక్షేపాలు ఎక్కువగా ఉన్నవి. దేశపు మొత్తం ఖనిజ నిక్షేపంలో 27% మ్యాంగనీసు కర్నాటకలో నిక్షిప్తమై ఉన్నది. ఒడిశా తరువాత మ్యాంగనీసు ఉత్పత్తిలో కర్నాటక ద్వితీయ స్థానంలో ఉన్నది. రాష్ట్రపు మ్యాంగనీసు విస్తరణ ముడి ఇనుము లభించు ప్రాంతాన కనబడును. బళ్ళారిలోని సండూరు ఒక ప్రముఖమైన మ్యాంగనీసు ఉత్పత్తి ప్రాంతము. ఇక్కడ రాష్ట్రపు మ్యాంగనీసు ఉత్పత్తిలో 90% వరకూ ఉత్పత్తి అవుతుంది. ఇతర ముఖ్య మ్యాంగనీసు గని ప్రాంతాలేవనగా కుంసి, శంకరగుడ్డ, హోసహళ్ళి, సాదరహళ్ళి, తుమకూరు జిల్లాలోని చిక్కనాయకనహళ్ళి, సిరసి తాలూకు, సూప, లోండ, ఉస్కాండ మరియు ధార్వాడ, బీజాపూరు, చిక్క మగళూరు జిల్లాలు. రాష్ట్ర మ్యాంగనీసు ఉత్పాదనలో ఎక్కువ భాగం జపాను, చైనా మొ.గు దేశాలకు ఎగుమతి చేయబడును.

బాక్సైట్ ముడి పదార్థం:- బాక్సైట్ ముడి పదార్థాన్ని ముఖ్యంగా అల్యూమినియం లోహం తయారు చేయుటలో ఉపయోగించుచున్నారు. దీనిని సిమెంటు, ఉక్కు మరియు విద్యుత్‌వైర్లు మొదలగు వాటి తయారీలో ఉపయోగించుట వలన, బాక్సైట్‌ను రోజు రోజుకూ డిమాండు పెరుగుచున్నది.

విస్తరణ:- కర్నాటకలో బాక్సైట్ ముడి ఖనిజం నిక్షేపాలు బెళగావి, చిత్రదుర్గ, దక్షిణకన్నడ, మరియు ఉడుపి జిల్లాలలో విస్తారంగా లభించును. బెళగావి జిల్లా ప్రముఖంగా బాక్సైట్ ఉత్పత్తి చేయు ప్రాంతము. బెళగావి మరియు భానాపుర తాలూకులలో బాక్సైట్ గనులు ఉన్నాయి. ఈ లోహాన్ని బెళగాంలోని ఇండియన్ అల్యూమినియం కర్మాగారం ఉపయోగించెదరు.

బంగారం:- ఇది అపురూపమైన, మెరిసే, ఎక్కువ కాలం మన్నికగల పసుపురంగు లోహము. దీనిని ఆభరణాల తయారీ, గడియారాల తయారీ మొదలగు విలువైన వస్తువుల తయారీలో అధికంగా ఉపయోగిస్తారు. బంగారం వాడుక, డిమాండు రెండూ పెరుగుతున్నందు వలన దీని ఖరీదు కూడా ఆకాశాన్ని తాకుతున్నది.

భారత దేశంలో బంగారం ఉత్పత్తిలో కర్నాటకది ప్రథమ స్థానం. దేశంలోని మొత్తం బంగారు ఉత్పాదనలో కర్నాటకలోనే 80% వరకూ ఉత్పత్తిచేయబడుతున్నది. దీనివలన కర్నాటకు బంగారు భూమి (Land of gold) అని పేరు. పురాతన కాలంనుండీ కూడా కర్నాటకలో బంగారు ఉత్పత్తి చేయబడుతున్నది. అయితే దీర్ఘకాలిక బంగారు గని త్రవ్వకాలు 1880 సం.లో జాన్‌టేలర్ ప్రారంభించెను. దీనివలన 1885లో కె.జి.ఎఫ్ (K.G.F) స్థాపించబడినది. కోలారు బంగారు గనుల ప్రదేశంలో నాలుగు ముఖ్యమైన గనులు ఉన్నవి. అవి ఏవనగా నందిదుర్గ, ఉరిగాం, చాంపియన్ రీఫ్ మరియు మైసూరు గని, వీటిలో చాంపియన్ రీఫ్ గని ఎక్కువ లోతైన గని (3217 మీ.) చాలా సంవత్సరాలుగా నిరంతరం ఈ గనుల్లో త్రవ్వకాలు జరుగుచూ ఉన్నందువలన ఈ గనుల్లో ఉన్న బంగారం నిక్షేపాలు క్రమేణా తగ్గిపోతూ ఉన్నవి.

ప్రస్తుతం రాయచూరు జిల్లాలోని హట్టి భారత దేశం లోని అతిపెద్ద బంగారపు గని. ఇక్కడ అధికంగా బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. అంతేకార తుమకూరు జిల్లాలోని బెళ్ళార, శిరా సమీపాన ఉన్న అజ్జనహళ్ళిలలో కూడా బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. ఇతర ప్రాంతాలయిన గదగ్ జిల్లాలోని ముళగుంద, కప్పత్తగుట్ట, హాసన్ జిల్లాలోని కెంపిన కోటలలో, కూడా బంగారం ఉత్పత్తి జరుగుచున్నది.

అభ్యాసాలు

I క్రింది ఖాళీలను సరి అయిన పదాలతో పూరించండి.

1. కుదురే ముఖలో __________ ఖనిజం లభించును.
2. __________లో నాణ్యమైన ఇనుపఖనిజం దొరుకును.

3. బళ్ళారి జిల్లా సండూరులో __________ ఖనిజాలు ఉన్నవి.

4. బాక్సైట్ ఖనిజం నుండి __________ లోహాన్ని ఉత్పత్తి చేస్తారు.

5. అధిక లోతైన బంగారు గని __________

II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి సమాధానం రాయండి

1. కర్నాటకను 'బంగారు భూమి' అని ఎందుకు అంటారు?
2. కర్నాటకలో లభించు ముఖ్యమైన ఖనిజాలు ఏవేవి?
3. మిశ్రమ లోహంగా ఉపయోగించు ఖనిజం ఏది?
4. కర్నాటకలో ఇనుప ఖనిజం లభించు ప్రాంతాలు ఏవేవి?
5. బాక్సైటును ఉత్పత్తి చేసే ముఖ్యమైన జిల్లా ఏది?
6. కర్నాటకలోని ముఖ్యమైన బంగారు గనులను పేర్కొనుము.

III జత పరచండి

అ		ఆ
1. సూప	ఎ.	మ్యాంగనీసు
2. హట్టి	బి.	బాక్సైటు
3. కుంసి	సి.	సున్నపురాయి
4. ఖానాపుర	డి.	ఇనుప ఖనిజం
	ఇ.	బంగారు గని

V కార్యకలాపాలు

1. కర్నాటకలో లభించే ఖనిజాల నమూనాలను సేకరించండి.
2. ఖనిజాల విస్తరణను కర్నాటక భూపటంపై గుర్తించండి.

*****


అభ్యాసం -7

కర్నాటక - రవాణా

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- కర్నాటకలోని రవాణా వ్యవస్థ ప్రాముఖ్యత
- రహదారులు - రవాణా - వివిధ రకాలు, జాతీయ రహదారుల ప్రాముఖ్యత
- రైలు రవాణా ప్రాముఖ్యత, ముఖ్యమైన రైలు మార్గాలు
- జల, వాయు రవాణా

రవాణా అంటే వస్తువులను, మనుష్యులను ఒకచోటు నుండి మరొక చోటుకు చేరవేయటం అని అర్థం. వ్యవసాయం, పరిశ్రమలు మరియు వాణిజ్యం లేక వ్యాపారం అభివృద్ధిలో రవాణా, సమాచార వ్యవస్థలు దేహంలోని నాడి వ్యవస్థలాంటివి. కర్నాటక అనేక సహజవనరులను కల్గిన రాష్ట్రము. ఖనిజాలు, వాణిజ్య పంటలు, అరణ్యపు వస్తువులు, శక్తి ఉనికి (Source of energy) మొదలగు నవి ఈ రాష్ట్రంలో సమృద్ధిగా లభించును. వీటిఅన్నిటి వినియోగంతో ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే రాష్ట్రంలో సరి అయిన రవాణా వ్యవస్థ అత్యవసరం. కర్ణాటక వ్యవసాయు ప్రాదాన్యత కల్గిన రాష్ట్రం. ఆహారధాన్యాలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించటానికి, ఎరువులు, వ్యవసాయ సాధనాలను వ్యవసాయ భూములకు తరలించటానికి, గనుల నుండి ఖనిజాలను, ఫ్యాక్టరీల నుండి ఉత్పత్తి అయిన వినియోగ వస్తువులను మార్కెట్‌కు తరలించటానికి, ప్రజలను ఒకే ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి చేరవేయటానికి, అనేక సందర్భాలలో వివిధ రకాలయిన రవాణా సౌకర్యాలు చాలాముఖ్యం. కర్నాటకలో అభివృద్ధి చెందిన రహదారులు, రైలుమార్గాలు, జలమార్గాలు, వాయుమార్గాలు ఉన్నవి.



రహదారులు

ప్రాముఖ్యత: ఎక్కువ మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్నందువలన పట్టణాలకు,

పల్లెలకు మధ్య రహదారులు ఉండటం ఎంతో అవసరం. రహదారులను తక్కువ వ్యయంతో నిర్మించవచ్చును. దీని వలన ప్రజలను, వస్తువులను సులభంగా ఒక మూలనుండి మరొక మూలకు తరలించవచ్చును. రాష్ట్రపు వ్యవసాయ, పరిశ్రమలు, ఖనిజాలు వెలికి తీసే పరిశ్రమలు వాణిజ్యం మరియు వ్యాపారం మొ. వాటి అభివృద్ధి రహదారుల అభివృద్ధిపై ఆధారపడి ఉండును.

రహదారుల అభివృద్ధి:- పురాతన కాలంనుండీ కర్నాటకలో రహదారుల నిర్మాణం ప్రాముఖ్యత పొందినది. రాజులు, చక్రవర్తులు వారి సైనికుల కొరకు, పరిపాలనా సౌకర్యాల కొరకు రహదారులు నిర్మించారు. ఆరోజుల్లో, ప్రయాణికుల కొరకై నీడనిచ్చే ఆశ్రయాలు. (అక్కడ, విశ్రమించటానికి నీడ ప్రదేశం, త్రాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేవి) విశ్రమించటానికై తాత్కాలిక ఆశ్రయాలు, తోటలు, సత్రాలు కూడా ఉండేవి. తరువాత తీర ప్రాంతాల నుండి, మైదాన ప్రాంతాలకు రహదారులు నిర్మింపబడినవి.

మీరు ప్రయత్నించండి
మీ జిల్లాలో పోవు జాతీయ రహదారులను, అవి మీజిల్లాలోని ఏయే తాల్లూకాల్లో పోతాయి పట్టిక చేయండి

స్వాతంత్ర్యానికి పూర్వం కర్నాటకలో రహదారుల అభివృద్ధి, నిర్మాణం తక్కువగా ఉండేది. బెంగళూరు, పాత మైసూరు రాష్ట్ర జిల్లాల రహదారులు ఉండేవి. అయితే అవి సక్రమంగా లేవు. స్వాతంత్ర్యానంతరం 1961 సం.లో విశాల మైసూరు రాష్ట్రం ఏర్పడిన తరువాత, 43,182 కి.మీ. నిడివిగల రహదారుల నిర్మాణం జరిగినది. ప్రస్తుతం మొత్త రహదారుల నిడిరి (length) రాష్ట్రంలో - 2,31,062 కి.మీ. వీటిలో 37.70% పక్కా రహదారులు, 64.30% కచ్చా (mud roads) రహదారులు. ఈమధ్య కాలంలో రహదారుల నిర్మాణంలో నాణ్యతను కూడా చూడవచ్చును.

రహదారులు-రకాలు:- కర్నాటక రహదారులను నాలుగు రకాలుగా విభజింపవచ్చును. 1. జాతీయ రహదారులు 2. రాష్ట్ర రహదారులు 3. జిల్లా రహదారులు 4. గ్రామీణ రహదారులు.

1. జాతీయ రహదారులు:- ఇవి దేశపు రాష్ట్రాల రాజధానులను ముఖ్యనగరాలను, ఓడరేవులను కలుపుతున్నాయి. ఇవి సక్రమంగా నిర్మించబడి, విశాలంగా ఉండి, రెండు వరసలు, నాలుగు వరసలు, ఆరు వరసల రహదారులు నిర్మింపబడినాయి. ఇవి కేంద్ర ప్రభుత్వపు ఆధీనంలో ఉండును. వీటి నిర్వహణ బాధ్యత 'నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా' (NHAI) చేపట్టినది. ప్రస్తుతము కర్నాటకలో 14 జాతీయ రహదారులు ఉన్నవి. వాటి మొత్తం నిడివి - 4491 కి.మీ. ఇవి రాష్ట్రంలోని అన్ని జిల్లాల మధ్య సమానంగా నిర్మింపబడలేదు. ఉత్తర కన్నడ, విజయాపురం, బెళగావి, శివమొగ్గ, బెంగళూరు గ్రామీణ ప్రాంతాలు, తుమకూరు, దక్షిణ కన్నడ మరియు బళ్ళారి జిల్లాలలో ఎక్కువ జాతీయ రహదారులు ఉన్నది కానీ, రాయచూరు, కొడగు జిల్లాలలో జాతీయ రహదారులు లేవు.

కర్నాటకలో పోవు అతి పెద్ద జాతీయ రహదారి సంఖ్య 13. మంగళూరు - మూడబిద్రి, కొప్ప, శివమొగ్గ, చిత్రదుర్గ, హోసపేట, ఇళికల్, విజయాపురం మీదుగా సొల్లాపురానికి చేరుతుంది

జాతీయ రహదారి NH-4 మరియు NH-7రహదారులు జాతీయ రహదారి యాజమాన్యపు 'సువర్ణ చతుష్కోణ' 'జాతీయ రహదారి ప్రణాళిక' మరియు 'కారిడార్ ప్రాజెక్టులకు చెందినవి. ఇవి ఆరువరసుల రహదారులు. ఇతర ముఖ్యమైన జాతీయ రహదారులు కర్నాటక రాష్ట్రం నుండి ఇతర ప్రాంతాలను కలుపుతూ నిర్మించబడినవి ఏవనగా - NH-206, NH-209, మరియు NH-212, NH-13, NH-17, NH-48.

2. రాష్ట్ర రహదారులు: ఇవి జిల్లా కేంద్రాలను, జాతీయ రహదారులను, ఇతర ముఖ్య పట్టణాలను కలుపుతాయి. వీటి నిర్మాణ, నిర్వహణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వాన్నిది. కర్నాటక రాష్ట్రంలో 20,905 కి.మీ. పొడవుగల రాష్ట్ర రహదారులు ఉన్నవి. బెళగాం జిల్లా అతి పొడవు రాష్ట్ర రహదారిని కలిగిన జిల్లా. బెంగళూరు అతి తక్కువ నిడివిగల రాష్ట్ర రహదారిని కలిగి ఉన్నది. ఎందుకనగా ఇక్కడ పట్టణ రహదారులు ఎక్కువగా ఉన్నవి.

3. జిల్లా రహదారులు: ఇవి జిల్లాలలోని తాలూకా కేంద్రాలను రైలుమార్గాలను జాతీయ, రాష్ట్ర రహదారులతో కలుపుతాయి. వీటి నిర్మాణం, నిర్వహణల బాద్యత జిల్లా పంచాయతీలది. రాష్ట్రంలో మొత్తం 47,836 కి.మీ. పొడవైన జిల్లా రహదారులు ఉన్నాయి. తుమకూరు జిల్లా ఎక్కువ జిల్లా రహదారులను కలిగి ఉన్నది. రాయచూరు జిల్లా తక్కువ జిల్లా రహదారులను కలిగి ఉన్నది.

4. గ్రామీణ రహదారులు: ఇవి తాలూకా కేంద్రాలనుండి ప్రతి ఒక్క గ్రామాన్ని, అన్ని జిల్లా రహదారులనూ కలుపుతున్నాయి. వీటి నిర్మాణం, నిర్వహణ గ్రామ పంచాయితీ పరిపాలనా వ్యవస్థకు చెందుతుంది. కర్నాటక రాష్ట్రంలో మొత్తం 1,47,212 కి.మీ. పొడవు గల గ్రామీణ రహదారులు ఉన్నాయి.

పైన పేర్కొన్న రహదారులతో బాటుగా మరికొన్ని రహదారులు - అనేక రకాలైన ఉపయోగాలను ఆశించి నిర్మించబడినవి. ఇవి ప్రాంతీయ పరిపాలనా ఆధ్వర్యంలో ఉన్నవి. ఉదా:- PWD రహదారులు అటవీశాక రహదారులు నీటి విస్తరణ శాఖకు సంబందించిన రహదారులు మరియు పట్టణ మున్సిపాలిటీ, నగర పాలనా రహదారులు.


రైలు మార్గాలు

కర్నాటకలో రహదారుల రవాణా తరువాత రైలు రవాణామైనది. ఇది సరుకుల, మనుషుల రవాణా చేయును అంతేకాక రైలు ప్రయాణం ద్వారా దూర ప్రాంతాలకు తక్కువ ఖర్చుతో వెళ్ళవచ్చును.

కర్నాటకలో ప్రథమంగా రైలు ప్రయాణం 1864లో ప్రారంభించబడినది. ఇది బెంగళూరు మరియు మదరాసు నగరాల మధ్య 'మదరాసు రైల్వే నిర్మాణ కంపెని చేత నిర్మించబడినది. 1956 నాటికి మొత్తం 2596 కి.మీ. రైలు మార్గం దక్షిణ రైల్వే విభాగానికి చెందినది. ఇప్పుడు నైరుతి రైల్వే కేంద్రం అధీనంలోనికి వచ్చినది. దీని పరిపాలనా కేంద్రం హుబ్బళ్లిలో ఉన్నది.

కర్నాటకలో ఇప్పుడు మొత్తం 3244 కి.మీ. పొడవుగల రైలు మార్గాలు ఉన్నవి.

కర్నాటకలోని అన్ని జిల్లాలకూ రైలు మార్గాలు సమానంగా విస్తరింపబడలేదు. బెంగళూరు, బళ్ళారి, బెళగావి, హాసన్, ఉత్తర కన్నడ చిత్రదుర్గ, ఉడిపి, రామనగర, దక్షిణ కన్నడ జిల్లాలు సరాసరి 150-200 కి.మీ. నిడివి గల రైలు మార్గాలను కలిగి ఉన్నవి. కొడగు జిల్లాకు రైలు మార్గము నిర్మింపబడలేదు.



కొంకణ రైలు మార్గం:- ఇది ముఖ్యమైన పశ్చిమ తీరప్రాంతపు రైలు మార్గం. ఇది మంగళూరు - ముంబాయిల మధ్యన ప్రయాణించే సమయాన్ని 41 గంటలనుండి 18 గంటలకు తగ్గించినది. దీని పొడవు కర్నాటకలో 273 కి.మీ. దీనిలో 13 ముఖ్యమైన మరియు 310 ఇతర వంతెనలు ఉన్నవి వాటిలో శరావతి వంతెన (2.2 కి.మీ.) ఎక్కువ నిడివిగలది. నది వంతెన (1.2 కి.మీ) కూడా ముఖ్యమైనది. అనేక సొరంగ మార్గాలు మరియు వంతెనలు దాటుకొని పోయే ఈమార్గం అత్యంత రమణీయంగా, సహజ సౌందర్యాన్ని కలిగి ఉండి ప్రయాణికులను ఆహ్లాద పరచును.

మెట్రోరైలు:- బెంగళూరు నగరం విపరీతంగా విస్తరించుట వలన ట్రాఫిక్ సమస్య తీవ్రమయినది. దీనిని అధిగమించుటకై 'నమ్మ మెట్రో' నగర రైలు ప్రణాళికను అమలు పరచుట జరిగినది. దీనివలన అక్టోబర్ 20, 2011లో మొట్టమొదటి మెట్రోరైలు బెంగళూరు పట్టణంలోని బైయప్పన హళ్ళినుండి మహాత్మాగాంధి (M.G. Road) రహదారి వరకు ప్రయాణిస్తూ ప్రతిరోజూ లక్షల మంది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నది. ఇది అతి తక్కువ కాలంలో ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి చేరుతుంది. ఇతర అనేక మెట్రో రైలు మార్గాలు నగరంలో నిర్మాణంలో ఉన్నవి.

> **కార్యాచరణం :**
> రోడ్డు మార్గాలు, రైలు మార్గాల ప్రమాణంలో మీకు కల్గిన అనుభవాలను గుంపులలో చర్చి ఏ మార్గం ఉత్తమమైనదో నిర్ధారించి.

వాయు మార్గ రవాణా

వాయుమార్గ రవాణా అత్యంత వేగవంతమైన రవాణా, ఇది ప్రయాణికులను, తపాలా మరియు ఖరీదైన తేలికైన వస్తువులను తక్కువ సమయంలో ఎక్కువ దూరం రవాణా చేయుటకు ఉపయోగపడును. వాయుమార్గ రవాణా ప్రకృతి సహజమైన విపత్తులు సంభవించినపుడు, యుద్ధ సమయాలలోనూ మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు అందించుటకు ఎంతో ఉపయోగపడును. అయితే ఇది ఎక్కువ ఖరీదైన రవాణా సౌకర్యం కనుక మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండదు.

కర్నాటకలో మొదటి విమాన యాన సౌకర్యాన్ని 1946లో బెంగళూరు, హైదరాబాదుల మధ్య 'డక్కన్ ఏర్‌వేస్' అనే సంస్థ ప్రారంభించినది. భారతీయ విమానయాన రవాణా 1953లో జాతీయం చేయబడినది. ఇండియన్ ఏర్‌లైన్స్ సంస్థ ప్రారంభమయిన తరువాత బెంగళూరు నుండి వివిధ నగరాలు కేంద్రాలకు దేశమంతటా వాయుమార్గ రవాణా సౌకర్యం కల్పించబడినది. కర్నాటక రాజధాని అయిన బెంగళూరు 1996లోని విమానాశ్రయం అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించ బడినది. బెళగావి, హుబ్బళ్ళి, మైసూరు, మంగళూరు జిల్లాలలో జాతీయస్థాయి విమానాశ్రయాలు ఉన్నవి. హాసన్, కలబురగిలలో కూడా ఇటీవలి కాలంలో విమానాశ్రయాలు నెలకొన్నవి.

కొంతకాలము క్రింద అంతర్జాతీయ విమానాశ్రయం HAL ప్రాంతాన ఉండినది. అది 24-05-2008లో 34కి.మీ. దూరాన ఉన్న దేవనహళ్ళికి మార్చబడినది. HAL విమానా శ్రయాన్ని పైలట్‌ల తర్ఫీదు కోసం ఉపయోగిస్తున్నారు. కొత్తగా నిర్మించిన దేవనహళ్ళి విమానాశ్రయం భారతదేశం మొదటి హరిత రంగ విమానాశ్రయం. ఇది అన్ని సౌకర్యాలతో కూడిన అత్యాధునిక విమానాశ్రయం.

జల మార్గ రవాణా

కర్నాటకలో రాష్ట్రీయ జలాలలోనూ, సముద్రతీరప్రాంతాలలోనూ కూడా జలమార్గ రవాణా జరుగుచున్నది. అయితే వాటి లభ్యత తక్కువగా ఉండుటవలన రవాణా సౌకర్యాలలో జలమార్గ రవాణా చెప్పుకోదగిన స్థాయిలో లేదు. వెనుకటి రోజులలో రాష్ట్రీయ జల రవాణా, చిన్న పడవలు, తెప్పలు, డింగీలు మొదలగునవి వాటిలో ఎక్కువగా జరిగేది. ప్రస్తుతం మోటారు బోట్లు జలరవాణాలో ప్రవేశించినాయి. ఇవి ఉడుపి, ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, జిల్లాలలో గల జల మార్గాలలో ఉపయోగపడుచున్నవి. ఈజిల్లాలలో కాళి, శరావతి, నేత్రావతి నదులు జలమార్గ రవాణాకు అనుకూలంగా ఉన్నవి. తెడ్ల సహాయంతో నడిపే పడవలు కృష్ణానదిని దాటటానికి ఉపయోగిస్తున్నారు. మన రాష్ట్రంలో రహదారుల రవాణా, రైలు మార్గ రవాణాలు ఎక్కువగా అభివృద్ధి చెందటము వలన జలరవాణా తక్కువ స్థాయిలో జరుగుచున్నది.

ఓడరేవులు:- ఓడలు నిలబడే సముద్ర తీర ప్రాంతాలను ఓడరేవులు అంటారు. చేపలు పట్టటం, వ్యాపారం, ప్రజలను వస్తువులను రవాణా చేయటానికి ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉన్నవి.

కర్నాటకలో 25 చిన్న మరియు పెద్ద ఓడరేవులు ఇన్నవి. 1957 లో ఓడరేవుల అభివృద్ధికై 'ఓడరేవుల అభివృద్ధి అధికార సంస్థ' స్థాపించబడినది. ఇది ఓడరేవుల సౌకర్యాల విస్తరణకై కృషి చేయుచున్నది. 'క్రొత్త మంగళూరు రేవు' భారతదేశంలోని పెద్ద ఓడరేవులలో 9వస్థానాన్ని పొందినది అని 1974 సం.లో మే నెల నాలుగవ తారీఖున ప్రకటింపబడినది. దీనిని 'కర్నాటక ముఖద్వారం' (Gateway of karnataka) అని పిలుస్తారు.

ఈ ఓడరేవు నుండి ఇనుపఖనిజం. కాఫీ, సుగంద ద్రవ్యాలు, గోడంబి, శ్రీగంధం, పెంకులు, గ్రానైటు, క్రోమైడ్ మరియు శుభ్రపరచిన పండ్లు, చేపలను ఎగుమతి చేస్తారు. పెట్రోలును ఓడలద్వారా ఎగుమతి చేసుకుంటారు. మంగళూరు ఓడరేవుతో పాటుగా పది చిన్న ఓడరేవులు కూడా అభివృద్ధి చెందినవి. ఇవి ఏవనగా - పాత మంగళూరు రేవు, మల్పే, హంగర కట్టె, కుందాపుర, పడుబిద్రి భట్కళ్, హొన్నావర, బేలేకేరి మరియు కారవార మొ.నవి వీటిలో కారవార్ రేపు అందమైన రేవుగా పేర్కొంచినది. ఇది అన్ని రుతువుల ఓడ రేవుగా ప్రసిద్ధిగాంచి, ఇనుపఖనిజం, మ్యాంగనీసు, గ్రానైటు మరియు వ్యవసాయ ఉత్పత్తులు ఈరేవు నుండి ఎగుమతి చేయబడును.

అభ్యాసాలు

I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి

1. ప్రతి ఒక్క పట్టణాన్నీ, గ్రామాన్నీ ______________ రవాణా సౌకర్యం కలుపుతుంది.
2. కర్నాటకలో మొత్తం ______________ జాతీయ రహదారులు దాటుకొని పోవును.
3. బెంగళూరులో నగర రైలును ______________ అంటారు.
4. కర్నాటక ముఖద్వారం అని______________ ఓడరేవును అంటారు.
5. పశ్చిమతీర రైలు మార్గాన్ని ______________ అని అంటారు.

II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించండి సమాధానాలివ్వండి.

1. రహదారుల రవాణా ప్రాముఖ్యతను వివరించండి
2. కర్నాటకలోని వివిధ రకాల రహదారులను పేర్కొనండి
3. కర్నాటకలోని ముఖ్యమైన రైలుమార్గాల జాబితాను తయారు చేయండి.
4. వాయు మార్గ రవాణా వలన కలుగు లాభాలు ఏవి?
5. కర్నాటకలోని వివిధ ఓడరేవులను పేర్కొనండి.

III జత పరచండి

అ	ఆ
1. సువర్ణ చతుష్కోణ	ఎ. ఓడరేవు
2. బ్రాడ్ గేజ్	బి. బెంగళూరు
3. H.A.L.	సి. N.H.4
4. బేలేకేరి	డి. విమానాశ్రయం
5. నమ్మ మెట్రో	ఇ. రైలు మార్గం
	ఎఫ్. జలమార్గం

IV కార్యకలాపాలు

1. కర్నాటక గుండా సాగిపోవు జాతీయ రహదారులను భూపటంలో గుర్తించి వాటి పేర్లు రాయండి.

V ప్రణాళిక:

1. మీ రైలు ప్రయాణపు అనుభవాలను గురించి రాయండి.
2. మీప్రాంతం, ప్రాంతీయ రవాణా సదుపాయాల గురించి క్లుప్తంగా రాయండి.

*****

అధ్యాయం - 8

కర్నాటక - పరిశ్రమలు:

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- కర్నాటకలోని ముఖ్యమైన పరిశ్రమలు
- కర్నాటకలోని ముఖ్యమైన పారిశ్రామిక ప్రాంతాలు
- ఇనుము ఉక్కు పరిశ్రమల ఉత్పాదక శక్తి మరియు విస్తరణ.
- వస్త్రపరిశ్రమ, పంచదార పరిశ్రమ, సిమెంటు మరియు కాగింతం పరిశ్రమల విస్తరణ.
- బెంగళూరు - భారతదేశపు ముఖ్యమైన సమాచార సాంకేతిక పరిశ్రమల కేంద్రము.

దేశంలోని ఏరాష్ట్రపు అభివృద్ధిలో అయినా పరిశ్రమల అభివృద్ధి ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. మన రాష్ట్రంలో పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందినవి. దీనికి కారణము విస్తారమైన ఖనిజ వనరులు, ముడి సరుకులు, అనుకూల వాతావరణం తగిన నీటి వసతి, సరి అయిన రవాణా వ్యవస్థ, నైపుణ్యం కల్గిన కార్మికులు, విశాలమైన మార్కెట్టు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము మొ.నవి మన రాష్ట్రంలో పుష్కలంగా లభించటమే. వ్యవసాయ ఆధార చిన్నతరహా పరిశ్రమలనుండి, ఆధునిక ఫ్యాక్టరీలు వరకూ మన రాష్ట్రంలో ఉన్నవి.

కర్నాటకలో పరిశ్రమల అభివృద్ధికి సర్.ఎమ్. విశ్వేశ్వరయ్య కృషి అపారమైనది. (industrialize or perish) 'పారిశ్రామికీకరణ లేక క్షీణించుట' అన్న నానుడిని నమ్మిన శ్రీవిశ్వేశ్వరయ్య రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమలకు పునాదులు వేశారు. 1902లో శివనసముద్రం జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రారంభమయిన తరువాత నిత్యావసర వస్తువులను ఉత్పత్తి చేయు పరిశ్రమలు, అనేక ఇతర వస్తువుల తయారీ పరిశ్రమలు ప్రారంభించబడినాయి. బియ్యం, మిల్లులు, పెంకులు (tiles) బీడీ మరియు సిగరెట్ ఫ్యాక్టరీలు ఇనుము, ఇత్తడి లోహపు పరిశ్రమలు కూడా స్థాపించబడినాయి. 1923 సం. తరువాత రాష్ట్రంలో ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు, సబ్బుల ఫ్యాక్టరీలు, ప్రత్తి మరియు పట్టు మిల్లులు, పేపర్, సిమెంట్, పెయింట్, పంచదార, శ్రీగంధం నూనె మొ.లగు ఆధునిక పరిశ్రమలు నెలకొల్పబడినవి. అప్పటి మైసూరు రాజ్యం స్వాతంత్ర్యానికి పూర్వమే పరిశ్రమల విషయంలో మాదిరి (model) రాష్ట్రంగా ఉండేది. దీనికి కారణం అప్పటి బ్రిటిష్‌వారు మరియు మైసూరును పరిపాలించిన రాజులు ఆశక్తిని చూపటమే.

స్వాతంత్ర్యానంతరం కేంద్రప్రభుత్వపు పారిశ్రామిక తంత్రం (policy) రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికై మరింత చేయూతనిచ్చినది. దీని ఫలితంగా మరెన్నో ఇతర పరిశ్రమలు రాష్ట్రంలో నెలకొల్పబడినవి. ఉదా:- విమానాల తయారీ పరిశ్రమలు, ఇంజనీరింగ్, మెషీన్ టూల్స్, గడియారాలు, ఇనుము మరియు ఉక్కు, అల్యూమీనియం, సమాచార సాంకేతిక పరిశ్రమలు. ఎలక్ట్రానిక్ మరియు జీవ సాంకేతిక పరిశ్రమలు (bio-technology) మొ.నవి.

ఇనుము - ఉక్కు పరిశ్రమ:

మొదటిసారిగా దక్షిణ భారతదేశంలో ఇనుము - ఉక్కు పరిశ్రమను స్థాపించిన ఘనత కర్నాటకకు దక్కినది. సర్.ఎం. విశ్వేశ్వరయ్య దూరదృష్టివలన బాబా బుడెనగిరి కొండలలో లభించే శ్రేష్ఠమైన, అపారమైన ముడి ఇనుమును ఉపయోగించుటకై శివమొగ్గ జిల్లా భద్రావతిలో 1923 సం.లో ఇనుము మరియు ఉక్కు కర్మాగారం నెలకొల్పబడినది. ఈఫ్యాక్టరీకి మైసూరు ఐరన్ అండ్ స్టీల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (MISL) అని పేరు పెట్టబడినది. తదనంతరం ఈ ఫ్యాక్టరీని 1989 సం.లో భారత ఉక్కు అధికార సంస్థ (SAIL) అధీనంలోనికి వెళ్లినది. ఇప్పుడు దానిని విశ్వేశ్వరయ్య అరన్ అండ్ స్టీల్ ఇండస్ట్రీ (VISL) అని అంటారు. ఈ ఫ్యాక్టరీకి అవసరమైన ఇనుపఖనిజాన్ని కెమ్మన గుండి నుండి, సున్నపురాయి బండిగుడ్డనుండి, నీటివనరులు భద్రానది నుండి, మ్యాంగనీసు సందూర్ నుండి సరఫరా చేయబడును. ప్రారంభంలో కొలిమిని (furnace) మండించటానికి వంటచేరకును (firewood) ఉపయోగించేవారు. శరావతి జల విద్యుత్ ఉత్పాదక కేంద్రాన్ని స్థాపించిన తరువాత, జలవిద్యుతచ్ఛక్తిని ఉపయోగించటం ఆరంభించారు. ప్రస్తుతం ఇక్కడ ఒక ప్రత్యేకమైన ఉక్కు, దుక్క ఇనుము (pig iron) ఉత్పత్తి చేయబడుతున్నది. కర్నాటకలో మరొక ముఖ్యమైన ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ ప్రయివేటు రంగంలోని జిందాల్ విజయనగర ఉక్కు లిమిటెడ్. ఇది బళ్ళారి జిల్లా తూరణగల్‌లో 2001సం.న అత్యాధునిక కోరెక్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్థాపించబడినది. ఇది ఇనుము మరియు ఉక్కును ఉత్పత్తి చేయును.

నూలు వస్త్ర పరిశ్రమ:-

నూలు వస్త్రపరిశ్రమ ప్రధమంగా ఆరంభించబడిన ఆధునిక పరిశ్రమలలో ఒకటి. ఇది వ్యవసాయ ఆధార పరిశ్రమ. ప్రాచీన కాలంనుండి చేతి మగ్గాలచే నూలు వస్త్రాలను నేయటం కర్నాటకలో వాడుకలో ఉన్నది. ఇది ఇప్పుడు కూడా వాడుకలో ఉన్నది. కృత్రిమమైన నూలును ఉపయోగించి వస్త్రాలు ఉత్పత్తి చేసినా, విదేశా నూలు వస్త్రాలు లభిస్తున్నా. నూలు వస్త్ర పరిశ్రమలకు చాలా డిమాండు ఉన్నది.


ఆధునిక వస్త్రపు మిల్లులు 19వ శతాబ్దం చివరిలో స్థాపించబడినవి. ప్రత్తినుండి గింజను వేరుచేసే మిల్లు. (జిన్నింగ్) నూలు నుండి దారాన్ని తయారు చేసే మిల్లులు (spinning mills) ఉత్తర జిల్లాల్లో ప్రారంభింపబడినవి. మొదటి ఫ్యాక్టరీ MSK మిల్లు 1884లో గుల్బర్గా జిల్లాలో స్థాపించబడినది. తరువాత నూలు వస్త్ర పరిశ్రమలు హుబ్లిలో ప్రారంభించబడినవి. 1900 సం. తదనంతరం పెద్దపెద్ద నూలు వస్త్రాల మిల్లులు స్థాపింపబడినవి. వాటిలో బెంగళూరులోని బిన్నిమిల్, మినర్వ మిల్ మైసూరులోని కె.ఆ.మిల్. దావణగెరెలో కాటన్ మిల్ మొదలగునవి స్వాతంత్ర్యానికి పూర్వమే నెలకొల్పబడినవి.

స్వాతంత్ర్యానంతరం ఉత్తర పీఠభూమి ప్రాంతంలో మిల్లులు నెలకొల్పబడినవి. ఎందులకనగా అక్కడ విస్తారంగా ప్రత్తి పండును. దావణగెరె రాష్ట్రపు ముఖ్యమైన నూలువస్త్ర పరిశ్రమల కేంద్రంగా

మారినది. దీనిని 'కర్నాటక మ్యాంచెస్టర్' అని అంటారు. హుబ్బళ్ళి, ఇళికల్, గుళేదగుడ్డ, రబకవి, బాగలకోట, మొణకాల్మూరు, గదగ్ - బెటగేరి, బాదామి, బెళగాం నరగుంద, గోకాక్, బళ్ళారి, హాణసూరు, నంజనగూడు పెరియా పట్టణం మరియు చామరాజనగరాలలో జిన్నింగు మరియు స్పిన్నింగ్ మిల్లులు ఉన్నవి. ప్రస్తుతం రాష్ట్రంలో 44 నూలు వస్త్ర పరిశ్రమలు ఉన్నవి. సంవత్సరానికి సుమారు 5.1 మిలియన్ మీటర్ల నూలు వస్త్రం ఉత్పత్తి చేయబడును.

కొన్ని మిల్లులు ఈమధ్య కాలంలో మూసివేయబడినవి. దీనికి నూలు కొరత, పాతయంత్రాలను ఉపయోగించుట. విద్యుత్ కొరత, ఉత్పత్తి వ్యయం పెరుగుట, కృత్రిమ నూలు వస్త్రాల ఉత్పత్తి వలన తీవ్రమైన పోటీని ఎదుర్కొని రావలసి రావటం మొ.నవి కారణాలు.

కర్నాటకలో నూలు పరిశ్రమల పరిస్థితిని క్రమ పరచటానికై ప్రభుత్వం 'సువర్ణ టెక్స్టైల్ పాలసీ'ని (suvarna textile policy 2008-13)ను ఏర్పాటు చేసి, పూర్తి అయిన వస్తువుల పార్కులను 11 జిల్లాలలో నెలకొల్పినది. ఈకార్యక్రమం ముఖ్యమైన ఉద్దేశ్యం ఏమనగా ఈపరిశ్రమల ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయటం. నూలు వస్త్రాల ఎగుమతిలో కర్నాటక, దేశంలోనే ద్వితీయ స్థానంలో ఉన్నది. 'ఫినిష్డ్ గూడ్స్ పార్కులు దొడ్డబళ్లాపూరు, అంకెలా, బెళగాం, మైసూరు మరియు రామనగరాలలో ఉన్నవి.



పంచదార పరిశ్రమ:- పంచదార పరిశ్రమ కర్నాటకలోని ముఖ్యమైన పెద్ద తరహా పరిశ్రమలలో ఒకటి. ఈ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని పరిస్థితులు

రాష్ట్రంలో ఉన్నవి. ఉదా:- చెరకు ఉత్పత్తి, మహత్తరమైన వాతావరణం, విద్యుచ్ఛక్తి లభ్యత, ప్రాంతీయ మార్కెట్టు, రవాణా సదుపాయాలు. కర్నాటకలోని ఆర్థిక పరిస్థితిలో ఈపరిశ్రమ ముఖ్యమైన పాత్రను వహిస్తున్నది. 19వ శతాబ్దం ప్రథమ భాగంలోనే, శ్రీరంగ పట్టణంలోని పాలళ్ళి (అష్టగ్రామ) మరియు చిక్కబళ్ళాపురంలో పంచదార ఉత్పత్తి చేయటాన్ని సర్‌ఫ్రాన్సిస్ బుచనాన్ వ్రాత పూర్వకంగా ప్రస్తావించటం జరిగినది. ఈ పట్టణాల్లో 1847 సం.లోనే పంచదారను ఉత్పత్తి చేసి లండన్ వస్తుప్రదర్శనశాలలో కూడా ప్రదర్శించబడి ఉత్తమ బహుమానం పొందినది అని దస్తావేజులలో (records) ప్రస్తావించబడినది. మొదటి ఆధునిక పంచదార పరిశ్రమ 1933సం.లో మండ్యలో మైసూరు పంచదార పరిశ్రమ' అన్న పేరుతో ప్రారంభించబడినది. 1951 వరకూ రాష్ట్రంలో అదొక్కటే ఆధునిక పంచదార పరిశ్రమ. ప్రస్తుతం రాష్ట్రంలో 47 పంచదార పరిశ్రమలు ఉన్నవి. వాటి మొత్తం వార్షిక ఉత్పత్తి 339 లక్షల టన్నులు. కర్నాటక, భారత దేశంలో పంచదార ఉత్పత్తిలో మూడవస్థానంలో ఉన్నది.

మీరు తెలుసుకోండి

కర్నాటక పంచదార నగరం- మండ్య

పంచదార జిల్లా - బెళగావి

విస్తరణ:- కర్నాటక పంచదార పరిశ్రమ ముఖ్యంగా చెరకు పెరిగే ప్రదేశాలలో విస్తరించబడినది. కావేరి, కృష్ణ మరియు తుంగభద్రా నదీ పరీవాహక ప్రాంతపు (catchment areas) జిల్లాలలో పంట విరివిగా పండును. బెళగాం, బాగలకోట జిల్లాలలో కూడా చెరకు చాలా పంచదార పరిశ్రమలు ఉన్నవి. అంతేకార మండ్య, మైసూరు, బీదరు, విజయాపురం, కలబురగి, బళ్ళారి మరియు దావణగెరె జిల్లాలలో కూడా ముఖ్యంగా పంచదార పరిశ్రమలు ఉన్నవి.

చెరకు పిప్పి మరియు బెల్లపుపాకం ఈ పరిశ్రమలో లభించే ఉప పదార్థాలు. చెరకు పిప్పిని కాగితం తయారీలోనూ, వంటచెరకుగానూ ఉపయోగపడును. బెల్లపు పానకాన్ని మద్యపానం తయారీలో ఉపయోగించెదరు.

కార్యకలాపం

మీకు తెలిసిన ఒక కర్మాగారాన్ని సందర్శించి, వాటి ఉపయోగించే ముడి పదార్థాలను తెలుసుకోండి

కాగితం పరిశ్రమ:- కాగితం ఆధునిక ప్రపంచంలో ఒక గొప్ప వస్తువు. ఇది విద్య, ముద్రణ, దిన పత్రికలు మరియు మన సంస్కృతిని ప్రచారం చేయటానికి ఎంతగానో ఉపయోగపడును. కాగితం పరిశ్రమ అడవులపై ఆధారపడి ఉన్నది. ఈపరిశ్రమలో వెదురు, కలప గుజ్జు గట్టి, చెరకు పిప్పి, గుడ్డముక్కలు మరియు పాత కాగితలు మొ.వాటిని ముడి పదార్థాలుగా వాడుతున్నారు. మొదటిసారిగా కర్నాటకలోని శివమొగ్గ మరియు చిక్కమంగళూరు జిల్లాలలోని దట్టమైన అరణ్యాలను దృష్టిలో ఉంచుకొని భద్రావతిలో 'మైసూరు పేపప్ మిల్ లిమిటెడ్' పేపరు మిల్లు 1936లో ప్రారంభించబడినది. తరువాత దండేలిలో 'వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్' అను ఒక ప్రయివేటు పేపరు మిల్లు స్థాపించబడినది. వెదురు, నీలగిరి చెట్ల కలప గుజ్జు, కాళీనది నీరు, జోగ్‌జలపాతం నుండి విద్యుచ్ఛక్తి మొ.నవి ఈమిల్లుకు సరఫరా చేయబడును. నంజనగూడు, కృష్ణరాజ సాగర్,

సత్యగాల, ముండ గోడ, మునిరాబాద్, యడయూరు బెంగళూరులలో మరికొన్ని పేపరు మిల్లులు ఉన్నవి. భారతదేశంలో కర్నాటక కాగితం ఉత్పత్తిలో నాలుగవస్థానంలో ఉన్నది. కర్నాటకలో సంవత్సరానికి 3.6 లక్షల టన్నుల కాగితపు వస్తువుల ఉత్పత్తి జరుగుచున్నది.

సిమెంటు పరిశ్రమ:- కర్నాటకలో నగరీకరణ, పారిశ్రామికీకరణ అధికం కావటం వలన నిర్మాణ కార్యకలాపాలకై సిమెంటుకు డిమాండు పెరుగుచున్నది. భవనాలు, ప్రభుత్వ కార్యాలయ భవనాలు, రోడ్లు, నదుల ఆనకట్టలు, వంతెనలు మొదలైన వాటి నిర్మాణానికి సిమెంటు అవసరం చాలా ఉంది. సిమెంటు పరిశ్రమ స్థాపనకు అవసరమైన సున్నపురాయి రాష్ట్రంలో పుష్కలంగా లభిస్తుంది. ఇదికాక ఇతర ముడి పదార్థాలయిన బాక్సైట్, జిప్సం కూడా లభించును. రాతిబొగ్గును మాత్రం ఇతర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకోవలసివస్తున్నది. నీటి లభ్యత ఇసుక, రవాణా, విద్యుచ్ఛక్తి సరఫరా, బంక మట్టి మరియు విశాలలమైన మార్కెట్లు సిమెంటు పరిశ్రమ అభివృద్ధికి సహాయపడుచున్నవి.

రాష్ట్రంలో మొదటి సిమెంటు ఫ్యాక్టరీ 1939లో భద్రావతిలో స్థాపించబడినది. తరువాత బాగలకోట, తుమకూరు జిల్లాలోని అమ్మసంద్ర, గుల్బర్గా జిల్లాలోని శహాబాద్‌లలో కూడా సిమెంటు పరిశ్రమలు స్థాపించబడినవి. మరికొన్ని సిమెంటును ఉత్పత్తి చేయు కేంద్రాలు ఏవనగా: వాడి, లోకాపుర, చిత్రదుర్గ జిల్లాలోని ఇట్టిగెహళ్ళి, మడకెరె, కంచిపుర, కలదగి, కురకుంట, సేడం మరియు చిత్తాపుర. దేశంలోని మొత్తం ఉత్పత్తిలో 8% భాగం కర్నాటక ఉత్పత్తి చేయుచున్నది. రాష్ట్రానికి ప్రస్తుతం సుమారుగా 121 లక్షటన్నుల సిమెంటును సంవత్సరానికి ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్నది.

సమాచార సాంకేతిక పరిశ్రమలు"

భారతదేశంలో, కర్నాటక ఒక ముఖ్యమైన సమాచార మరియు సాంకేతిక కేంద్రంగా ఉన్నది. ఇక్కడ సమాచార మరియు సాంకేతిక పరిశ్రమలు ఉత్తప ప్రగతిని సాధించినవి. ఎన్నో ఇంజనీరింగ్ కళాశాలలు, పరిశోధనా కేంద్రాలు, కంప్యూటర్ ఆధార సాంకేతిక కోర్సులకు అధిక ప్రాముఖ్యతనిచ్చుట వలన ప్రావీణ్యం పొందిన అపార మానవశక్తి కూడా ఇక్కడ ఉన్నది. దీని వలన ఎన్నో సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు స్థాపించబడి, ప్రస్తుతం కర్నాటక భారతదేశంలోనే అత్యున్నతమైన స్థానంలో ఉన్నది.

> **కార్యకలాపం**
>
> మీజిల్లాలోని వివిధ కర్మాగారాలను పట్టిక చేసి, కర్మాగార విభాగాన్ని సందర్శించి అందులో ఉత్పత్తి వస్తువులను తెలుసుకోండి.

బెంగళూరు:- భారతదేశపు ముఖ్యమైన సమాచార సాంకేతిక కేంద్రం:-

బెంగళూరు పట్టణం భారతదేశపు 'సిలికాన్ లోయ' అని ప్రసిద్ధిపొందినది. సాఫ్టవేర్ మరియు కంప్యూటరు ప్రోగ్రాంలకు ఉపయోగించు వస్తు సామగ్రిని ఉత్పత్తి చేసి ఎగుమతి చేయుటలో కర్నాటక రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్నది. బెంగళూరు ప్రపంచపు పది ప్రముఖ ఆధునిక

సాంకేతిక (hi-tech) నగరాలలో ఒకటిగా ఉన్నది. సాఫ్టవేరు పరిశ్రమలు బెంగళూరు సమీపంలో ఉన్న ఇతర నగరాలకు కూడా వ్యాపించినవి. ఈనగరంలోనే 1200 ఐ.టి. బి.టి. పరిశ్రమలు ఉన్నవి. ఇవి సుమారు 4 లక్షలకంటే ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించినవి. బెంగళూరులో ఎన్నోపేరు ప్రఖ్యాతులు గడించిన ప్రపంచపు కంపెనీలు తమ శాఖలను స్థాపించినవి. ఇక్కడి ఆహ్లాదకరమైన వాతావరణం, విద్యుచ్ఛక్తి సరఫరా, సాంకేతిక నిపుణులు లభించుట, పెట్టుబడిన సమకూర్చు ఆర్థిక సంస్థలు, విశాలమైన మార్కెట్టు మరియు అవస్థాపనా సౌకర్యాలు వలన బెంగళూరు భారత దేశపు ప్రతిష్టాత్మక ఆధునిక సమాచార సాంకేతిక కేంద్రంగా ప్రపంచ ఖ్యాతిని గడించినది.

బెంగళూరులో ఇన్ఫోసిస్, విప్రో మొదలగు ప్రఖ్యాత కంపెనీలున్నవి. వీటి శాఖలు రాష్ట్రంలోని ఉతర నగర కేంద్రాలలో కూడా చూడగలము. ఉదా: మైసూరు, హుబ్బళ్ళి, కలబురగి, శివమొగ్గ, తుమకూరు, మంగళూరు మొదలగునవి. మానవ వనరుల సమాచారం, ఉద్యోగ నియామకం, శిక్షణ, పాఠ్యాంశాలు మొదలగునవి తెలుసుకోవటానికి ఈపరిశ్రమ ఎంతో అనుకూలముగా ఉన్నది.

కర్నాటక- పారిశ్రామిక ప్రాంతాలు:- పరిశ్రమల విస్తరణ ఆధారంగా కర్నాటక అయిదు పారిశ్రామిక ప్రాంతాలుగా విభజింపబడినది.

1. బెంగళూరు - కోలారు - తుమకూరు పారిశ్రామిక కేంద్రం ఇది అత్యధిక సంఖ్యలో పరిశ్రమలను కలిగిఉన్నది.
2. బెళగావి - ధారవాడ ప్రాంతం
3. దక్షిణ కన్నడ - ఉడుపి జిల్లా
4. బళ్ళారి - రాయచూరు - కొప్ప జిల్లా పారిశ్రామిక ప్రాంతం
5. మైసూరు - మండ్య పారిశ్రామిక కేంద్రం.

అభ్యాసాలు

I క్రింది ఖాళీలను సరి అయిన పదాలతో పూరించండి.

1. కర్నాటకలో మొట్టమొదటిగా ఇనుము మరియు ఉక్కు కర్మాగారాన్ని స్థాపించిన ప్రాంతం __________
2. కర్ణాటక మ్యాంచస్టర్ __________
3. చెరకు నుండి __________ ఉత్పత్తి చేస్తారు.
4. అమ్మసంద్రలో __________ పరిశ్రమ ఉన్నది.
5. 'సిలికాన్ లోయ' అని __________ నగరాన్ని పిలుస్తారు.

II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి జవాబులు రాయండి.

1. కర్నాటకలో పారిశ్రామికాభివృద్ధి గురించి క్లుప్తంగా రాయండి.
2. కర్నాటకలో ఉన్న ఇనుము, ఉక్కు పరిశ్రమ గురించి వివరించండి.
3. నూలు వస్త్ర పరిశ్రమల విస్తరణను పేర్కొనుము.
4. పంచదార పరిశ్రమను స్థాపించటానికి కావలసిన అంశాలు ఏవేవి?
5. బెంగళూరులో సమాచార సాంకేతిక పరిశ్రమలు కేంద్రీకృతం కావటానికి గల కారణాలు తెలుపుము.

III జత పరచండి:

	అ		ఆ
1.	దాండేలి	ఎ.	సిమెంట్
2.	తోరణగల్	బి.	నూలు వస్త్రం
3.	మొళకాల్మూరు	సి.	కాగితం
4.	శహాబాద్	డి.	కంప్యూటర్
5.	ఇన్ఫోసిస్	ఇ.	ఇనుము, ఉక్కు.

*****

అధ్యాయం-9

కర్నాటక - ప్రముఖ పర్యాటక కేంద్రాలు

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- కర్నాటక సహజ సౌందర్యం మరియు సాంస్కృతిక వారసత్వం కలిగిన పర్యాటక కేంద్రాలు, వాటి ప్రాముఖ్యత
- ముఖ్యమైన పర్యాటక కేంద్రాలు వాటి జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యత, వివరణ
- ముఖ్యమైన పర్వతాలు, జలపాతాలు, చారిత్రాత్మక ప్రాంతాలు.

'దేశం చూడు, విజ్ఞాన సర్వస్వం చదువు' అన్నది కన్నడిగుల సామెత ప్రజలు తమ కుతూహలాన్ని సంతృప్తిపరచటానికి, ఆధ్యాత్మిక పండుగలు ఆచరించటానికి, మనశ్శాంతి కొరకు, విశ్రాంతిని పొందటానికి, రమణీయమైన దృశ్యాలుగల ప్రాంతాలు చూడటానికి, సంతోషాన్ని పొందటానికి, ఆరోగ్యాన్ని మెరుగు పరచుకొనుటకు వివిధ ప్రదేశాలు సందర్శిస్తూ ఉంటారు. దీనినే పర్యాటక లేక విహారయాత్ర అని అంటారు. పర్యాటక కేంద్రాలలో విడిది చేయటానికి, భోజనానికి తగిన సౌకర్యాలు ఉండును. దానివలన ప్రజలు అక్కడ విడిదిచేసి ప్రకృతి దృశ్యాలను చూస్తారు. ఆధునిక ప్రపంచంలో, పర్యాటన అన్నది మానవ జీవితంలో ఒక తప్పని సరి భాగంగా మారినది. ప్రయాణం చేయటం వలన మనం విజ్ఞాన సముపార్జనతో బాటుగా ఆప్రాంతం యొక్క సంస్కృతి, నాగరికత, జీవన విధానాల గురించి తెలుసుకోగలము.

కర్నాటక భారతదేశంలోని ముఖ్యమైన అనేక రమణీయ ప్రాంతాలుగల రాష్ట్రాలలో ఒకటి. కర్నాటకలో ఎన్నో సహజమైన ప్రకృతి సౌందర్యాలు కలిగిన ప్రదేశాలు ఉన్నవి. ఉదాహరణకు సదా హరితంగా ఉండే పశ్చిమ కనుమలు వాటిలో గల నదులు, జలపాతాలు, అందమైన లోయలు, క్రూర మృగాలు శ్రీగంధపు అడవులు మొదలగునవి. సుందరమైన సముద్ర తీరాలు, చారిత్రాత్మక ప్రాంతాలు, ఆలయాలు వాటి శిల్పకళావైభవం, అనేక మతధర్మాలకు చెందిన ఆధ్యాత్మిక కేంద్రాలు ఎల్లప్పుజూ వివిధ దేశాల ప్రజలను ఆకర్షిస్తూ ఉండును. పర్యాటన ప్రాముఖ్యతను గ్రహించి కర్నాటక ప్రభుత్వం 1974లో 'కర్ణాటక రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థను' (KSTDC) స్థాపించి యాత్రికులకు అవసరమైన అవస్థాపనా సౌకర్యాలు అయినటువంటి 'టూరిస్ట్ హోమ్స్ : లాడ్జీలు (Lodges), విశ్రాంతి భవనాలు, ఉపాహార కేంద్రాలు మొ.నవి వివిధ ప్రాంతాల్లో ఏర్పరచినది.

కర్నాటక పర్యాటకుల పాలిట స్వర్గమై, అనేక సుందరమైన ప్రాంతాలను కలిగి ఉండి లక్షల మంది పర్యాటకులను ఆకర్షించుచున్నది. UNESCO సంస్థ హంపి, పట్టదకల్లులను మరియు ఈమద్యన పశ్చిమ కనుమలను ప్రపంచపు తరతరాల వారసత్వపు ప్రాంతాలు అని గుర్తించినది. దీనివలన కర్నాటక ప్రపంచ ప్రఖ్యాతిని పొందినది.

కర్నాటక ప్రభుత్వం ఒక క్రొత్త పర్యాటక చట్టాన్ని ప్రవేశపెట్టి దాని ప్రకారం ప్రయివేటు రంగంలోని కంపెనీలకు పర్యాటక కేంద్రాలను అభివృద్ధి పరిచే అవకాశాన్ని ప్రోత్సాహాన్ని కల్పించినది. 1996-97లో కర్నాటక రాష్ట్రం 'ఉత్తమ పర్యాటక నిర్వహణ' అన్న బిరుదును పొందినది.

ఈ కింది పర్యాటక్ ప్రదేశాలు ప్రసిద్ధి పేరు పొందాయి.

కర్నాటక - హిల్ స్టేషన్స్ (కొండ ప్రాంతపు మజిలీలు)

కార్యకలాపం
మీ పాఠశాలలో జిల్లా సందర్శనాన్ని ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రాల గురించి సంక్షిప్తంగా రాయండి

కర్నాటక భిన్నమైన భూగోళ లక్షణాలను కలిగి ఉండటమే కాక అనేక పర్వత సానువులను సహా కలిగిఉన్నది. దీనివలన ఇక్కడ ఎన్నో గిరిధామాలను కలిగి ఉన్నది. చిక్కమగళూరు జిల్లాలోని కుదురెముఖ కొండప్రాంతపు మజిలీ (hill station) ముఖ్యమైన హిల్‌స్టేషన్. ఇది దట్టమైన పచ్చటి అడవులు, అనేక గుట్టలు, కాఫీ తోటలు, జల పాతాలతో నిండి వీటివలన అందమైన ఆకర్షణీయమైన ప్రాంతంగా ప్రసిద్ధి చెందినది. చిక్కబళ్ళాపూరు జిల్లాలోని నందికొండ మజిలీ సముద్రమట్టానికి 1492 ఎత్తులో ఉండటమే కాక ఆహ్లాదకరమైన చల్లటి వాతావరణాన్ని కల్గి ఉన్నది. ఇది బెంగళూరు నగరానికి సమీపాన ఉండుట వలన లక్షలాది యాంత్రికులను ఆకర్షించుచున్నది. ఇక్కడ విశ్రాంతి తీసుకొనుటకు విడిది సౌకర్యములు ఉన్నాయి మహాత్మాగాంధీ ఆరోగ్యం మెరుగుపరచుకొనటానికి కొంతకాలం నందిహిల్‌స్టేషన్‌లో విశ్రాంతి తోసుకోవటం జరిగినది. దీనివలన ఆయన స్మృతి చిహ్నంగా ఇక్కడ 'గాంధి భవన్' నిర్మించినారు. అదేవిధంగా బి.ఆర్. హిల్స్, ఆగుంబె సూర్యాస్థమయ ప్రదేశం, కెమ్మనగుండి, దేవరాయన దుర్గ, చిత్రదుర్గ జిల్లాలోని జోగి కొండలు, కొడచాద్రి, హిమవద్ గోపాల స్వామి కొండలు, రామనగర జిల్లాలోని రాతికొండలు మధుగిరి ఏకశిలా కొండ, మంత్రముగ్ధులను చేసే యాణ శిలలు మడికెరె మొదలగు ప్రాంతాలలో చల్లని వాతావరణం కలిగి ఉండి యాత్రికులను ఆకర్షించును.

కర్నాటక - జలపాతాలు:- కర్నాటక రాష్ట్రం జలపాతాలకు నిలయం. నదుల నీరు శిలల మీదుగా ప్రవహిస్తూ వేగంగా క్రిందకు దూకటాన్ని జలపాతం అంటారు. పశ్చిమ కనుమల్లో అనేక జలపాతాలు ఉన్నవి. వర్షాకాలంలో నీరు పొంగి పొర్లుతూ తీవ్రమైన వేగంతో ప్రవహిస్తూ ఉంటుంది. ఉత్తర కన్నడ జిల్లా ఎక్కువ జలపాతాలను కలిగి ఉన్నది.

భారత దేశంలోనే అత్యంత ఎత్తైన జోగ్ బజపాతం శివమొగ్గ జిల్లాలో ఉన్నది. సుమారు 253 మీటర్ల ఎత్తునుండి శరావతి నది నాల్గు పాయలుగా దుముకును. వీటిని రాజ, రాణి రోరర్, రాకెట్, లేడి అని పిలుస్తారు. ఇది వర్షాకాలంలో అత్యధిక నీటిని కలిగి ఉండి శబ్దంచేస్తూ, దూకుతూ యాత్రికులకు కన్నుల పండుగగా ఉండును.

కావేరి నది, మండ్య జిల్లాలోని శివనసముద్ర సమీపాన గగనచుక్కి, భరచుక్కి అను జంట

జలపాతాలను సృష్టించినది. మడికెరి సమీపాన ఆహ్లాదకరమైన అబ్బె జలపాతం ఉన్నది. కెమ్మణ్ణు గుండి హిల్‌స్టేషన్‌లో హెబ్బె జలపాతం ఉన్నది. కల్లత్తగిరి జలపాతం, ఉత్తర కన్నడ జిల్లాలోని ఉంచళ్ళి జలపాతం (lushington) మరియు బెళగాం జిల్లాలోని గోకాక్ జలపాతం కూడా ఉన్నవి. గోకాక్ జలపాతం ఘట ప్రభా నదినుండి ఏర్పడినది. దీనిని కర్నాటక నయాగర అని అంటారు. మాగోడు జలపాతం కూడా ప్రసిద్ధి చెందినది.

కర్నాటక - వన్య మృగ అభయారణ్యాలు: కర్నాటకలో దట్టమైన పచ్చటి అడవులు ఉన్నవి. అడవుల సంరక్షణకై మరియు వన్య మృగాల సంరక్షణకై కర్నాటక ప్రభుత్వం అనేక వన్యమృగ అభయారణ్యాలు పక్షి సంరక్షణా కేంద్రాలు, జాతీయ ఉద్యానవనాలు, పెద్దపులల సంరక్షణా కేంద్రాలు, జీవవైవిద్య ప్రాంతాలు నెలకొల్పినది.

కర్నాటకలో అయిదు వన్యమృగ అభయారణ్యాలు ఉన్నవి:

అవి ఏవనగా - నాగరహొళె రాజీవ్ గాంధీ జాతీయ ఉద్యానవనం, బండీపూరు, బన్నేరుఘట్ట, కుదురెముఖ మరియు అన్ని జాతీయ ఉద్యానవనాలు.

వన్య మృగాలను వాటి సహజ నివాస ప్రాంతాలలోనే సంరక్షించుటకు రాష్ట్రంలో 18 వన్యజీవి అభయారణ్యాలను గుర్తించటం జరిగినది. వాటిలో ముఖ్యమైనవి ఏవనగా: ముత్తోడి, బండీపూరు, నాగర హొళె, దాండేలి, భద్రా, రంగన తిట్టు, కొక్కరె బెళ్ళూరు, మండగద్దె, గుడవి పక్షి సంరక్షణా కేంద్రం, మొదలగునవి ముఖ్యమైనవి.

కార్యకలాపం

ఈ విషయం తెలుసుకుందాం: మన రాష్ట్రంలో ప్రతి ఒక్క ప్రాంతానికీ ఒక ప్రాముఖ్యత ఉన్నది. మీప్రాంతపు చరిత్ర, ప్రాముఖ్యతల గురించి మీపెద్దలను అడిగి తెలుసుకోండి.

కర్నాటకలో సుందరమైన తీరప్రాంతాలు ఉన్నవి. అవి ఏవనగా గోకర్ణలోని 'ఓం బీచ్, ఉళ్ళాల బీచ్, ముర్టేస్వర, మరవంతె, మల్పె మొదలగు బీచ్‌లు అనేక దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించుచున్నాయి.

ఉడుపి సమీపాన ఉన్న సెయింట్ మేరాస్ ద్వీపకల్పంతో స్తంభాకారపు రాతిశిలాకృతులు చాలా ఆకర్షణీయంగా ఉన్నవి. మురిడేశ్వరలోని నేత్రాణి ద్వీపం, కారవార జిల్లాలోని దేవగడ మరియు కూర్మగడ ద్వీపాలు సౌందర్యానికి ప్రసిద్ధిగాంచినవి.

చారిత్రాత్మక ప్రాంతాలు:- మన రాష్ట్రాన్ని పరిపాలించిన కందంబరు, హోయసళరాజులు, చాళుక్యులు మరియు విజయనగర రాజులు వారు నిర్మించిన అద్భుత శిల్పకళా సౌందర్య పూరిత జనాకర్షణ ప్రాంతాలను వదిలి వెళ్లిపోయారు. అవి ఏవనగా:- హంపి, బేలూరు, హళెబీడు, సోమనాథపుర, బాదామి, పట్టడకల్లు, ఐహూళె, విజయాపురంలోని గోళ గుంబజ్, లక్కుండి, బనవాసి, బహరాళు, బళ్ళిగానె, మైసూరు, శ్రీరంగపట్టణ, విజయాపురం మొదలగునవి చారిత్రాత్మక ప్రాంతాలు ఇవి జాతీయ. అంతర్జాతీయ ఖ్యాతిని పొందాయి.

తీర్థయాత్రా ప్రాంతాలు:- కర్నాటకలోని అనేక తీర్థయాత్ర స్థలాలు కలవు. ధర్మస్థళ, ఉడుపి,

> **కార్యకలాపం**
> మీ ఊరి ఇరుగు పొరుగు గ్రామాల్లో ఉన్న చారిత్రాత్మక కట్టడాలను, దేవాలయాలను తెలుసుకోండి

శృంగేరి, హొరనాడు, కొల్లూరు, గోకర్ణ, ఉళవి, సిర్సి, శ్రావణ బెళగొళ, కూడల సంగమ, మేలుకోటె, ఆదిచుంచనగిరి, కార్కళ దేవరగుడ్డ, మైలార క్షేత్ర, కలబురగిలలోని బందే నవాజ్‌దర్గా, విజాపురంలోని ఇబ్రాహిం రోజా, శిరాలోని మల్లిక్ రహాన్ దర్గా, మైసూరులోని 'సేంట్ ఫిలోమినా చర్చ్; మంగళూరులో ఉన్న 'రోజారియో కెథడ్రల్ చర్చ్' మొదలగునవి కొన్ని ముఖ్యమైన యాత్రా స్థలాలు.

కర్నాటక - కోటలు :- అనేక చారిత్రాత్మక, బలిష్టమైన కోటలు కర్నాటకలో ఇప్పటికీ ప్రముఖమైన పర్యాటక కేంద్రాలు అయినవి. బీదర్ కోట, విజయాపురం, కలబురగి, విజయ నగర కెళది చిత్రదుర్గ కోట, మధుగిరి, నందికొండలు, పావగడ, మంజరాబాదు ఉచ్ఛంగి దుర్గ, కవలే దుర్గ, పరసగడ, శ్రీరంగ పట్టణ, తీరప్రాంత కోటలయిన బహద్దూర్ గడ, బసరాజ దుర్గ, దేవగడ, కూర్మగడ మొదలగునవి ముఖ్యమైన కోటలు.

పైన పేర్కోన్న అన్ని చారిత్రాత్మక స్థలాలు కర్నాటక రాష్ట్రపు గొప్పదనాన్ని చాటుతున్నాయి. కర్నాటక రాష్ట్రపు రాజధాని అయిన బెంగళూరు ఈమధ్యకాలంలో ఎందరో పర్యాటకులను ఆకర్షించుచున్నది. ఇక్కడ ఆహ్లాదకరమైన చక్కటి వాతావరణం ఉండటంతో పాటుగా విధానసౌద వంటి అద్భుతమైన భవనాలు, లాల్‌బాగ్, కబ్బన్ పార్క్ వంటి ఉద్యానవనాలు ఉండుటవలన ఈనగరాన్ని 'ఉద్యాన నగరం' అని పిలుస్తారు. ఇది కర్నాటకలోని అతిపెద్ద నగరం మరియు భారతదేశంలోని మహా గొప్ప నగరాలలో ఒక్కటిగా ఉన్నది.

అదే విధముగా మైసూరు 'రాజ సౌధాల నగరం' అని పిలుఫబడుతున్నది. దసరా పండుగ సందర్భంలో దేశ విదేశాల నుండి లక్షలాది ప్రజలు విచ్చేసి, ఆ వేడుకలు చూచి, ఆనందించి వెళ్తారు. చాముండి కొండ, కృష్ణరాజ సాగర, బృందావనం, మొదలగునవి ఇతర ఆకర్షణీయ పర్యాకట ప్రాంతాలుగా ఉన్నవి.

అభ్యాసాలు

I క్రింది ఖాళీలను సరి అయిన పదాలతో పూరించండి.

1. నంది కొండ విడిది ప్రాంతం ____________ జిల్లాలో ఉన్నది.
2. అబ్బి జలపాతం ____________ నగరపు సమీపాన ఉన్నది.
3. కర్నాటక నయాగర అని ____________ జలపాతాన్ని అంటారు.
4. గోకర్ణం సమీపాన ____________ బీచ్ ఉన్నది.
5. రాజ భవనాల నగరం ____________

II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి సమాధానాలు రాయండి.

1. ప్రయాణం చేయుట వలన కలుగు లాభాలు ఏవేవి?
2. పర్యాటక కేంద్రాలలో ఉండవలసిన ముఖ్యమైన సౌకర్యాలు ఏవేవి?
3. 'కుదురే ముఖ' హిల్ స్టేషన్ గురించి క్లుప్తంగా రాయండి?
4. కర్నాటకలోని వన్యమృగ సంరక్షణా కేంద్రాలను పేర్కొనండి ?
5. కర్ణాటకలోని చారిత్రాత్మక ప్రాధాన్యత గల ప్రాంతాలను పేర్కొనండి?

III జత పరచుము.

	అ		ఆ
1.	బిళిగిరి రంగ కొండలు	ఎ.	ఉత్తర కన్నడ జిల్లా
2.	జోగి కొండ	బి.	చామరాజ నగరం
3.	యాణ	సి.	పక్షి సంరక్షణా కేంద్రం
4.	అన్షి	డి.	చిత్రదుర్గ
5.	రంగన తిట్టు	ఇ.	జాతీయ ఉద్యానవనం
		ఎఫ్.	నెమలి సంరక్షణా కేంద్రం.

IV కార్య కలాపాలు

1. కర్నాటకలోని హిల్ స్టేషన్స్ జాబితాను తయారు చేయండి.
2. కర్నాటకలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను సందర్శించిన మీ అనుభవాల గురించి రాయండి.

*****

అధ్యాయం - 10

కర్నాటక - జనాభా

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- కర్నాటక జనాభా ప్రాముఖ్యత
- జనసంఖ్య పెరుగుదల, వ్యాప్తి, విస్తరణ
- జన సాంద్రత మరియు అక్షరాస్యత
- జనాభావలన కలుగు ప్రభావాలు, ముఖ్యమైన జనసాంద్రత కలిగిన నగరాలు.


ఒక నిర్ణీత భూగోళ ప్రాంతంలో నివశించే ప్రజల సమూహాన్ని జనాభా అంటారు. ఆప్రాంతపు ఆర్థికాభివృద్ధిలో జనాభా ముఖ్య పాత్రను వహిస్తుంది. ప్రజలు తమ విజ్ఞానం, కళాకౌశలం సహాయంతో సహజవనరులను సక్రమంగా ఉపయోగించి దేశాభివృద్ధికి దోహదం చేస్తారు. దేశాభివృద్ధి ఆదేశపు జనాభా పరిమాణం, పెరుగుదలరేటు, వయస్సువారీ విభజన, సమర్థతలపై ఆధారపడి ఉంటుంది.

జనాభా పరిమాణం:- ముందు వివరించిన విధంగా కర్నాటక భౌతిక పరిమాణంలో ఎనిమిదవ స్థానాన్ని పొందినది. జనాభా విషయంలో తొమ్మిదవ స్థానాన్ని పొందినది. 2011సం.పు జనాభా లెక్కల ప్రకారం కర్నాటక జనాభా - 6,11,30,704. దీనిలో 3,10,57,742 మంది పురుషులు, 3,00,72,662 మంది స్త్రీలు ఉన్నారు అన్ని జిల్లాలలోనూ జనాభా పరిమాణం ఒకే విధంగా లేదు. ఎక్కువ జనాభాతో బెంగళూరు పట్టణ జిల్లా ప్రథమస్థానాన్ని పొందగా, కొడగు జిల్లా ఆఖరి స్థానాన్ని పొందినది. బెంగళూరు తరువాత బెళగావి, మైసూరు తుమకూరు, కలబురగి మరియు బళ్ళారి జిల్లాలలో జనాభా ఎక్కువగా ఉన్నది.

కర్నాటకలో జనాభా పెరుగుదల: 2001 జనాభా లెక్కల ప్రకారం కర్నాటక మొత్తం జనసంఖ్య 5,28,50,562. 2001 నుండి 2011 దశాబ్దంలో 80,80,142 మంది ప్రజలు అధికంగా జనాభాలో చేరినారు. ఈసమయంలో జనాభా పెరుగుదల రేటు 15.67% గా ఉండినది. ఈ అభివృద్ధిరేటు భారతదేశపు జనాభా అభివృద్ధి రేటుకంటే తక్కువ దీనికి కారణం కుటుంబ నియంత్రణ కార్యక్రమాల ప్రచార, అక్షరాస్యత కార్యక్రమాలు, జనాభా నియంత్రణను అమలు చేయటం మొదలగునవి.

జనసాంద్రత:- ఒక చదరపు కిలోమీటరు వైశాల్యంగల ప్రాంతంలో నివశించే జన సంఖ్యను జనసాంద్రత అంటారు. 2001 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో జనసాంద్రత ఒక చదరపు కి.మీ.కు 275 మందిగా నమోదు అయినది. 2011 నాటికి నాటికి ఈ సంఖ్య 319 మంది జనాభాకు పెరిగినది. అయినా ఇది భారతదేశపు జనసాంద్రత (382per sq.m)తో పోలిస్తే తక్కువగా ఉన్నది. జనసాంద్రతను మహారాష్ట్రంలో జిల్లాల వారీగా పరిశీలిస్తే బెంగళూరు నగర జిల్లా అధిక జన సాంద్రతను కలిగి ప్రథమ స్థానంలో ఉన్నది. దక్షిణ కన్నడ మైసూరు, బెంగళూరు గ్రామీణ ప్రాంతాలు, ధారవాడ, కూలారు జిల్లాలు తరువాత స్థానాల్లో ఉన్నవి. దీనికి వ్యతిరేకంగా కొడగు జిల్లా అతి తక్కువ జన సాంద్రతను (135) కలిగి ఉన్నది.

గ్రామీణ మరియు పట్టణ జనసంఖ్య:- కర్నాటక గ్రామీణ ప్రాధాన్యతను కలిగి ఉండి 29,406 గ్రామాలను కలిగి ఉన్నది. వాటిలో మొత్తం 3.75కోట్ల జనాభా నివశిస్తున్నారు. అనగా కర్నాటక మొత్తం జనాభాలో 61.4% మంది గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తూ ఉండగా. 36.6% జనాభా (2.38 కోట్లు) పట్టణ ప్రాంతాల్లో నివశిస్తూ ఉన్నారు. భారతదేశపు సరాసరి జనాభాతో పోల్చినపుడు కర్నాటక జనాభా అధికంగా ఉన్నది జనాభా అన్ని జిల్లాలలోనూ సమానంగా విస్తరించబజలేదు. బెంగళూరు పట్టణ జిల్లా అధిక జనాభాను కల్గిఉండగా, కొడగు జిల్లా అతి తక్కువళ జనాభాను కలిగి ఉన్నది.



లింగనిష్పత్తి:- ప్రతి వెయ్యిమంది పురుషులకు ఉన్న స్త్రీల సంఖ్యను లింగనిష్పత్తి అంటారు. 2001లో కర్నాటక సరాసరి లింగనిష్పత్తి 965 గా ఉండినది. ఇది 2001నాటికి 968గా పెరిగినది. అన్ని జిల్లాలలోను లింగ నిష్పత్తి ఒకే విధంగా లేదు. ఉడుపి, కొడగు, దక్షిణ కన్నడ మరియు హాసన్ జిల్లాలలో స్త్రీల సంఖ్య పురుషుల సంఖ్యకంటే ఎక్కువగా ఉన్నది. ఉడుపి జిల్లాలో ప్రతి వెయ్యిమంది పురుషులకు 1093 మంది స్త్రీలు ఉండి, రాష్ట్రంలోనే అధిక సంఖ్యలో స్త్రీలు ఉన్న జిల్లాగా ఉన్నది. కొడగు, దక్షిణ కన్నడ, హాసన్ జిల్లాలు తరువాత స్థానంలో ఉన్నవి. బెంగళూరు పట్టణ జిల్లాలో ప్రతి వేయిమంది పురుషులకు 908 మంది స్త్రీలు ఉంటి రాష్ట్రంలో తక్కువ స్థానంలో ఉన్నది.

వయసుస్సవారీ విభజన:- 2001 జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో 15 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు కల్గిన పిల్లలు 29.7% ఉండగా, 60 సం.కంటే ఎక్కువ వయస్సు కల్గిన వృద్ధుల సంఖ్య 5.5%గా ఉన్నది. పనిచేయగల వయస్సు గల 15-60 సం. వయస్సుగల వారు 64.9%గా ఉన్నారు.

అక్షరాస్యత రేటు:- రాయగలగటం, చదవ గలగటం తెలిసిన వ్యక్తిని అక్షరాస్యుడు లేక చదువుకున్నవాజు అని అంటారు కర్నాటకలో 2011లో సరాసరి అక్షరాస్యతరేటు 75.6% ఇది భారతదేశపు సరాసరి అక్షరాస్యత (74%) కంటే ఎక్కువగా ఉన్నది, జిల్లాల వారీగా అక్షరాస్యతను పరిశీలిస్తే- దక్షిణ కన్నడ జిల్లాలో 88.6% అక్షరాస్యులు ఉండి, ప్రధమ స్థానంలో ఉన్నది. ద్వితీయ స్థానంలో బెంగళూరు పట్టణ జిల్లా (88.5%) ఉన్నది. ఉడుపి మరియు కొడగు జిల్లాలు మూడవ స్థానంలో ఉన్నవి. దీనికి వ్యతిరేకంగా యాదగిరి జిల్లాలో

(52.4%) తక్కువ అక్షరాస్యులు ఉన్నారు. కర్నాటకలో పురుషులలో అక్షరాస్యత 82.9% ఉండగా, స్త్రీలలో 68.2% ఉన్నది. పట్టణ మరియు గ్రామీణ ప్రదేశాల్లో అక్షరాస్యతను గమనిస్తే సహజంగా పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ జనాభాకంటే ఎక్కువ అక్షరాస్యత కనిపించును.

చర్చించండి

రాష్ట్రం జనాభా రాష్ట్రం మానవ వనరు. ఎలా?

కర్నాటక మొదటి పది జన సాంద్రనగరాలు

క్రమ సంఖ్య	నగరం	జనాభా	క్రమ సంఖ్య	నగరం	జనాభా
1.	బెంగళూరు	84,99,399	6.	కలబురగి	5.41.617
2.	మైసూరు	9,83,893	7.	దావణగెరె	4,35,1218
3.	హుబ్లి-ధార్వాడ	9,43,857	8.	బళ్ళారి	4,09,644
4.	మంగళూరు	6,19,664	9.	విజయాపురం	3,26,360
5.	బెళగావి	6,10,189	10.	శివముగ్గ	3,22,428

అభ్యాసాలు

I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. 2011 జనాభా లెక్కల ప్రకారం కర్నాటక మొత్తం జనాభా ____________
2. కర్నాటకలో ____________ జిల్లా ఎక్కువ జనాభాను కల్గింది.
3. స్త్రీల సంఖ్య ఎక్కువగా ఉన్న జిల్లా ____________
4. తక్కువ జనాభా కల్గిన జిల్లా ____________
5. కర్నాటకలో సరాసరి జనసాంద్రత ప్రతి చ.కీ. మీటరుకు ____________ జనాభా ఉన్నారు.

II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి జవాబులు రాయండి

1. కర్నాటక జనాభా పెరుగుదల గురించి రాయండి.
2. అత్యధిక మరియు అత్యల్ప జనసాంద్రత గల జిల్లాలు ఏవేవి?
3. కర్నాటకలోని నగర మరియు గ్రామీణ జనాభా గురించి రాయండి.

III కార్యకలాపాలు

1. కర్నాటక భూపటంపై అక్షరాస్యత విస్తరణను గుర్తించండి.

IV ప్రణాళిక

1. మీరు నివశిస్తున్న ప్రాంతం లేక నగరానికి సంబందించిన జనాభా వివరాలు సేకరించి, సంక్షిప్తంగా వ్రాయండి.

*****

అధ్యాయం-1

ఆర్థిక నిర్మాణం

ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.

- ప్రాచీన, సాంప్రదాయి ఆర్థిక వ్యవస్థలలో లక్షణాలు, మార్పులు తెలుసుకుంటారు.
- ఆదాయం ఉద్యోగ మూలాలగురించి తెలుసుకుంటారు.
- స్థిర, చర ఆర్థిక వ్యవస్థల లక్షణాలు
- భారతదేశం ముందంజలో స్వయం సమృద్ధి ఆర్థిక వ్యవస్థ

నిర్మాణాత్మక మార్పులు (Structural Transformation):

వెనుకటి తరగతిలో ఆర్థిక కార్యాచరణాల గురించి మనం తెలుసుకున్నాం. ఆర్థిక కార్యాచరణాలను వ్యవసాయం, పారిశ్రామిక, సేవా వలయాల కార్యాచరణాలను వర్గీకరించడమైంది. ఈ వలయాల గురించి తరువాతి అధ్యాయంలో వివరంగా తెలుసుకుంటాం. ఆర్థిక వ్యవస్థలోని ఈ మూడు వలయాలలోని ఉత్పాదన, ఆదాయం, ఉద్యోగాల, స్వరూపాలను తెలుసుకోవడాన్ని ఆర్థిక నిర్మాణం అంటారు.

నిర్మాణాత్మకమైన మార్పులు అంటే ఉత్పత్తి, ఉద్యోగ జీవనాధారంలో మార్పులు రావాలి. వ్యవసాయరంగంలో సాంప్రదాయ పరికరాల ఉపయోగానికి స్వస్థి చెప్పి, ఆధునిక పరికరాలు, సాంకేతిక పద్ధతులు ప్రారంభించాలి. వ్యవసాయరంగంలో సహజవనరులు ముడి సరుకులుగా ఉపయోగించి, సాంప్రదాయ పద్ధతుల్లో సాగే వస్తువుల తయారీనుండి, అత్యంత ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో ఉత్పత్తి జరగాలి. వ్యవసాయ రంగం ప్రాధాన్యత, వ్యవసాయేతర రంగాలకు ప్రాధాన్యత పెగాలి. గ్రామీణ ప్రాంతాలు పట్టణాలుగా అభివృద్ధి చెందాలి. నిర్మాణాత్మకమైన మార్పులు అభివృద్ధి జరుగుతున్న పద్ధతులపై ఆధారపడి ఉంటాయి. ఆర్థిక వృద్ధితోపాటుగా ఆర్థిక వ్యవస్థ క్రమంగా నిశ్చల ఆర్థిక వ్యవస్థ స్థాయినుండి చర ఆర్థిక వ్యవస్థగా మార్పుచెందాలి. సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థలు తరచుగా గ్రామీణ ప్రాంతాలలో చూస్తూ ఉంటాం. అక్కడ వ్యవసాయదారులు ఎక్కువ మంది వారి అవసరాలకు సరిపడా ఉత్పత్తిని మాత్రమే చేస్తూ ఉంటారు. గతంలో సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న దేశాలు మార్కెట్ ఆర్థిక వ్యవస్థలుగా లేక నియంత్రణా ఆర్థిక వ్యవస్థలుగా మార్పు చెందాయి. ప్రాచీన, సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థలన్నీ ఎక్కువగా వ్యవసాయ ప్రాధాన్యత కల్గి ఉండేవి.

ఇటీవలి సంవత్సరాలలో యువతీ- యువకులు అధిక సంఖ్యలో నగరాలకు వలసలు వెళ్ళడం మీరు గమనించి. ఉండ ఉవచ్చు. వారి వలసలకు కారణాలేమితో ఊహించగలరా? అర్థ వ్యవస్థలో మార్పులయ్యేకొలద గ్రామీణా ప్రజల ప్రమాణం తక్కువై నగరాలలో నివసిస్తున్న ప్రజల ప్రమాణం ఎక్కువ అవుతోంది. అవగా అర్థ వ్యవస్థ గ్రామాల నుండి నగరాలవైపు పరివర్తన చెందుతోంది. నిర్మాణాత్మక మార్పు, అర్థవ్యవస్థలో జరిగిన మార్పు కూడి ఉంది.

మీరుల తెలుసుకోవచ్చు
మీ ఊరిలో గతంలో మరియు ప్రస్తుత జనాభా మరియు మీ ఊరి వ్యవసాయ క్షేత్రాలలో జరిగి మార్పుల గురించి.

పురాతన అర్థ వ్యవస్థలు చాలా భాగం వ్యవసాయ ప్రధాన అర్థ వ్యవస్థలయ్యాయి. ఇందులో ప్రజలు తరు జీవన నిర్వహణకు ఎక్కువగా వ్యవసాయం మీదనే ఆధారపడ్డారు. వస్తు వినిమయ పద్ధతి ఉపయోగంలో ఉండేది కాదు. సక్రమమైన మార్కెట్లు అస్థిత్వంలో ఉండేవికాదు. మొత్తం మీద ప్రజా అవసరాలు తక్కువగా ఉండేవి వారి జీవనం సులభంగా ఉండేది.

వ్యవసాయం వాణిజ్యీకరణం చెందేకొద్దీ ప్రాచీన ఆర్థిక వ్యవస్థలు ఆధునీకరణం వైపు పరివర్తనం చెందడం ఆరంభించాయి. రైతులు కేవలం స్వంతంగా అనుభవించడానికి బదులు మార్కెట్ల కొరకు పంటలు పండించటం మొదలు పెట్టారు. వరి, గోధుమలు, కొబ్బరి, సాంబారు పదార్థాలు లాంటి వాణిజ్య పంటలు ఎక్కువ లాభం అనిపించాయి. ప్రత్తి, చెరకు మరియు ఇతర వాణిజ్య పంటలను వ్యవసాయంలో ప్రారంభించారు దీనివల్ల చాలా పరిశ్రమలు వృద్ధి చెందడానికి ప్రేరణ అయింది.


17 మరియు 18 శతాబ్ధాలలో బ్రిటన్‌లో సంభవించిన పారిశ్రామిక విప్లవం క్రమేణా వేర్వేరు భాగాలకు వ్యాపించింది. ఈ పారిశ్రామిక విప్లవం సమాజంలో పెట్టుబడిదారుల వర్గం అను కొత్త వర్గం ఏర్పడటానికి దారి కల్పించింది. భూస్వాములైన ఫ్యూడలిజం వారు తమ దగ్గర ఉన్న డబ్బును పరిశ్రలలో పెట్టుబడిగా పెట్టడానికి ముందుకొచ్చి పెట్టుబడి దారులు అనిపించుకున్నారు. నవీన పరిశోధనలు ఉపయోగించుకొని, అపారమైన లాభాలలో తులతూగిన వీరు వివిధ రకాల పరిశ్రమలను అస్తిత్వానికి తెచ్చారు. వీరు కొత్త కొత్త పరిశోధనలకు ప్రేరణనిచ్చారు. క్రమేణ ఆధునిక సాంకేతిక జ్ఞానం వ్యవసాయంతో పాటు అన్నీ రంగాలలో ఉపయెాగంలోకి వచ్చాయి.

దీనివల్ల ఉత్పాదన, ఉద్యోగావకాశాలు, ఆదాయం ఎక్కువై ప్రజల జీవనం ఉన్నతీకరించబడింది. ఇలా ప్రాచీన ఆర్థిక వ్యవస్థలు ఆధునికి ఆర్థిక వ్యవస్థలుగా మార్పు చెందుతున్నాయి. ఈ ప్రక్రియలో కొన్ని ఆర్థిక వ్యవస్థలు ముందుడటానికి ప్రయత్నిస్తున్నాయి.

ఆదాయం మూలాలు (Sources of Income):-

పరిమితమైన ఆర్థిక వ్యవస్థలో రెండు రంగాలు ఉంటాయి. అవి ఏవనగా గృహరంగం, వ్యాపార రంగం. అవి రెండూ పరస్పరం సహకారంతో లాభాలు పొందుతూ ఉంటాయి. గృహ


వ్యాపార సంస్థలు పరిమితమైన ఆర్థిక వ్యవస్థలో పరస్పరం ఎలా ఆధార పడతాయో క్రింది పటం సహాయంతో తెలుసుకుందాం.



గృహ సంస్థలు ఉత్పాదక కారకాలను వ్యాపార సంస్థలకు విక్రయించి వస్తుసేవల ఉత్పత్తికి తోడ్పడతాయి. వ్యాపార సంస్థలు ఈ ఉత్పాదక కారకాలను వాటి ప్రతిఫలాలయిన భాటకం, వేతనం, వడ్డి, లాభం రూపాలలో చెల్లించి వాటి సేవలను ఉపయోగించుకొనును. ఈ రకమైన ప్రతిఫలాలు గృహ రంగాలకు అవసరమైన వినియోగ వస్తువులను కొనుగోలు చేయుటకు వినియోగపడును.

ఒకవైపు ప్రభుత్వం, గృహసంస్థలు మరొకవైపు వ్యాపార సంస్థలు, ప్రభుత్వం మధ్య ఆర్థిక సంబందాలు చాలా ముఖ్యమైనవి. ఎందుకంటే ప్రభుత్వం ప్రజల పరిరక్షణ బాధ్యతను వహిస్తుంది కనుక. ప్రభుత్వం గృహ సంస్థలపై పన్నులు విధించి వసూలయిన ఆదాయాన్ని సామాజిక సేవలయిన విద్య, వైద్య సదుపాయం, గృహనిర్మాణం త్రాగునీటి సరఫరా, ఉద్యానవనాల నిర్మాణం మొదలగు వాటికై ఖర్చు చేయును. ప్రభుత్వం వస్తువులను సేవలను వ్యాపార సంస్థల నుండి శ్రామిక సేవలను గృహసంస్థల నుండి కొనుగోలు చేసి వచ్చిన ఆదాయాన్ని సామాజిక సేవలకై వినియోగించును.

అంతేకాక, చాలా కారణాల వన కొన్ని ముఖ్యమైన రంగాలకు, లఘు పరిశ్రమలకు, విదేశవ్యాపార సంస్థలకు కొన్ని మినహాయింపులను సబ్సిడీల రూపంలో కల్పించుచున్నది. ఈ క్రింది చిత్రపటం ద్వారా ఈ విషయాన్ని అర్థం చేసుకోగలరు.



ఉద్యోగ మూలాలు (Sources of Employment)**:-**

వ్యక్తులు వారి జీవనానికై సంపాదన చేస్తారు వారు వివిధ రంగాలయిన వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగంలో పనిచేస్తారు. ప్రాచీన ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన వృత్తి వ్యవసాయం, ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడటం వలన వ్యవసాయంలో ఉత్పత్తి తగ్గినది. చాలామంది వ్యవసాయపు కూలీల ఉపాంత ఉత్పత్తి శూన్యంగా మారినది.

క్రమంగా ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందటం వలన పరిశ్రమల రంగం. సేవలరంగం అభివృద్ధి చెందినాయి. కార్మికశక్తి కూడా వ్యవసాయరంగం నుండి పారిశ్రామిక రంగానికి, సేవల రంగానికి బదిలీ అయినది. అయితే పరిశ్రమల రంగంలోనూ, సేవల రంగంలోనూ నైపుణ్యం కల్గిన కార్మికులు మాత్రమే పనిచేయగలరు. నైపుణ్యం లేక శిక్షణ లేని వ్యవసాయ కార్మికులకు పరిశ్రమలలోకానీ, సేవలరంగంలో కానీ ఉపాధి లభించలేదు. ఎవరికైతే విద్య, శిక్షణ అర్హతలు వున్నవో వారు మాత్రమే అవసరమైన నైపుణ్యాన్ని నేర్చుకోగలరు. మిగిలిన వారు వ్యవసాయం వృత్తిగా స్వీకరించక తప్పదు. కనుక భారత దేశం లాంటి జన సాంద్రత కల్గిన దేశాలలో వ్యవసాయ రంగంమీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయకూలీల సంఖ్య పెరుగుతున్నా కూడా వ్యవసాయరంగం నుండి స్థూల జాతీయోత్పత్తికి (GDP- Gross Domestic Production) లభించే ఆదాయం తగ్గుతున్నది. ప్రభుత్వం శిక్షణలేని కార్మికులకు శిక్షణ కల్పించుటకై ఎన్నో రకాల పథకాలను చేపట్టుతున్నది.

స్థిర, చర ఆర్థిక వ్యవస్థ:-

స్టాటిక్ డైనమిక్ (Static, Dynamic Economy) ఆర్థిక వ్యవస్థ అని కూడా అందురు. 'స్టాటిక్' అన్న పదం గ్రీకు భాష 'స్టాటిక్' అన్న పదం గ్రీకు భాష 'స్టాటికె' అన్న పదం నుండి గ్రహించబడినది స్పాటికె అనగా మార్పులేక పోవటము అని అర్థము. అర్దశాస్త్రములో దీని అర్థం- ఏమార్పులు లేని పరిస్థితి. స్థిర ఆర్థిక వ్యవస్థ కాలరహితమైన ఆర్థిక వ్యవస్థ అక్కడ ఏ మార్పులు లేని స్థితిలో ఆర్థిక వ్యవస్థ సమతౌల్య స్థాయిలో ఉండును. స్థిర ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక కార్య కలాపాలు జరుగవు అని అనుకోరాదు. అయితే ఏ మార్పుల సంభవించని ఆర్థిక కార్యకలాపాలు కొనసాగుతూ ఉండును. ఉదా: ఆర్థిక వ్యవస్థలో ఒక సంవత్సరం పెరుగుదల 5 శాతముగా ఉంటే అంతే 5 శాతం పెరుగుదల ప్రతి సంవత్సరమూ కొనసాగును. ఒకవేళ ఆర్థిక వ్యవస్థ పెరుగుదల ఒక సంవత్సరములో స్వల్పంగా మారినా కూడా మరలా తిరిగి పాత సమతౌల్య స్థితికే వచ్చి చేరును.

భారత దేశపు ఆర్థిక వ్యవస్థ బ్రిటిష్ పరిపాలన కాలంలో స్థిర ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఆంగ్లేయులు అన్ని రకాలుగా భారతీయ ఆర్థిక వ్యవస్థను దోచుకోవటము వలన అది వెనుకబడిన తనానికి, పేదరికానికి దారి తీసినది. వెనుక బడిన సాంకేతిక, శాస్త్రీయ పద్ధతులను అనుసరించుటవలన బ్రిటిష్ పరిపాలనలో మన దేశంలో పారిశ్రామికీకరణ అతి తక్కువగా జరిగినది. వ్యవసాయ ఉత్పాదన తక్కువగా జరిగినది. విద్య, వైద్య, సమాచార, రవాణా వసతులు చాలీచాలనివిగా ఉండేవి, ప్రభుత్వం కల్పించిన సాంఘిక భద్రతా చర్యలు కూడా అతి తక్కువగా ఉండేవి. పై కారణాల వలన బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారత దేశపు ఆర్థిక వ్యవస్థ స్థిర ఆర్థిక వ్యవస్థగా ఉండేది.

చర ఆర్థిక వ్యవస్థ అనగా జనాభాలో మార్పులు, పెట్టుబడి సరఫరా, ఉత్పాదక పద్ధతులు, వ్యాపార సంస్థల నిర్వహణ, ప్రజల కోరికలు మొదలగు అంశాలలో ఎల్లప్పుడూ మార్పులు సంభవిస్తూ ఉండును. చర ఆర్థిక వ్యవస్థ అధ్యయనం అంత సులభంకాదు. ఈ ఆర్థిక వ్యవస్థ కాలాంశానికి ప్రాముఖ్యతనిస్తుంది. ఉదా: ఒక ఆర్థిక వ్యవస్థ ఒక సంవత్సరం 5 శాతంపెరుగుదలను సూచిస్తే, రాబోయే సంవత్సరాలలో 8 శాతం పెరుగుదలను సూచించును. ఎప్పుడయితే ఆర్థిక వ్యవస్థలో సంస్థాగత మార్పులు సంభవించునో అప్పుడే ఆర్థిక వ్యవస్థలో పెరుగుదల సాధ్యం. క్రమేణా కొంతకాలానికి వ్యవసాయం చేసే పద్దతుల్లో మార్పులు సంభవించి దానిఫలితంగా వ్యవసాయ రంగంలో ఉత్పాదకత పెరిగి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా సంపన్నమవుతుంది.

భారత దేశంలో చర ఆర్థిక వ్యవస్థ ఏర్పడవలెనంటే - ఉత్పత్తి పద్దతులు, పెట్టుబడి లభ్యత వ్యాపార సంస్థల నిర్వహణ పద్ధతుల్లో మార్పులు రావాలి. ఆర్థిక ప్రణాళికలను అవలంభించుటద్వారా భారత దేశంలో ఆర్థికాభివృద్ధిని శీఘ్రంగా సాధించవచ్చును 1991 సంవత్సరంలో రూపొందించిన నూతన ఆర్థిక ప్రణాళికకు మూలస్థంభాలయినటువంటి ఆర్థిక

స్వేచ్ఛ, (Liberalization), ప్రయివేటికరణ, ప్రాపంచీకరణ, ఆధునీకరణ భారతదేశపు ఆర్థిక వ్యవస్థ రూపురేఖలనే మార్చివేశాయి. భారత దేశంలో పెరుగుతున్న ప్రజల అవసరాలు, గిరాకీకి అనుగుణంగా వనరులు లభించటము వలన మనదేశము స్వయం సమృద్ధ ఆర్థిక వ్యవస్థగా మార్పు చెంది ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలులను సమాచార రంగంలో ఉత్పత్తి చేస్తున్నది.

అభ్యాసాలు

I ఖాళీలను పూర్తి చేయండి

1. కార్యకలాపము నిర్మాణాత్మకమైన మార్పు ____________ కార్యకలాపానికి సంబంధించినది.
2. ప్రాచీన ఆర్థిక వ్యవస్థలో ____________ పైస్థాయిలో ఉండేది.
3. సరళ ఆర్థిక వ్యవస్థలో ____________ రంగాలు ఉన్నవి.
4. స్టా**టిక్** అన్న పదం ____________ నుండి గ్రహించబడినది.
5. పారిశ్రామిక విప్లవం ____________ దేశంలో సంభవించినది.

II కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానాలు రాయండి

1. నిర్మాణాత్మకత అనగానేమి?
2. ప్రాచీన ఆర్థిక వ్యవస్థ లక్షణాలు తెలుపండి
3. పెట్టుబడిదారీ వ్యవస్థ ఎలా ఏర్పడినది?
4. ఆదాయపు మూలాలు ఏవి?
5. వృత్తి మూలాలు ఏవి?
6. స్థిర, చర ఆర్థిక వ్యవస్థలు అనగా నేమి?

III ప్రణాళిక కార్యకలాపం

1. ప్రభుత్వ ఆదాయాన్ని వలయాకారంలో పటం గీయండి.

IV కార్య కలాపం

1. మీగ్రామంలో సుమారు 20 సంవత్సరాల క్రితం ఏఏ పంటలను పండించేవారు అనేదాన్ని మీ అధికారులద్వారా తెలుసుకొని పట్టిక చేయండి. ప్రస్తుతం వారు పండించే పంటలతో పోలిక చేయండి. 20 సంవత్సరాల అవధిలో మీ గ్రామంలో వచ్చిన మార్పులను గమనించండి. ఒక సంక్షిప్త వ్యాసాన్ని రాయండి.

*****

అధ్యాయం-2

భారత దేశ ఆర్థిక రంగాలు

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- భారత దేశపు ముఖ్యమైన ఆర్థిక రంగాలు
- ప్రాధమిక రంగం అర్థం, ప్రాముఖ్యత
- ద్వితీయరంగం అర్థము, పరిశ్రమల వర్గీకరణ
- ఆర్థిక కార్యకలాపాలలో ప్రయివేటు, పబ్లిక్ రంగాల పాత్ర
- ప్రపంచంలో సేవల రంగం ప్రాముఖ్యత.
- కర్ణాటక ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన ఆర్థికకార్యకలాపాలు.

ఆర్థిక కార్యకలాపాల ఆధారంగా భారత ఆర్థిక వ్యవస్థ మూడు రంగాలుగా విభజింపబడినది. అవి ఏవనగా

1. **ప్రాధమిక రంగం :-** (secondary Sector) వ్యవసాయం, పశుపోషణ, అడవులు, కలప పరిశ్రమ, మత్స్యపరిశ్రమలు ఈరంగంలో ఉంటాయి.
2. **ద్వితీయ రంగం:-** వస్తువులను ఉత్పత్తి చేసే సంస్థలు గనుల త్రవ్వకం, ఇంధనం (గ్యాస్) నీటిసరఫరా, కట్టడాలు విద్యుచ్ఛక్తి ఈ రంగంలో ఉంటాయి.
3. **తృతీయరంగం:-** విద్య, రవాణా, గిడ్డంగులు, సమాచారశాఖ, పర్యాటకశాఖ,హోటల్స్ (ఆతిద్యపు పరిశ్రమలు) భీమా, రియల్ ఎస్టేట్, వ్యాపారం మరియు ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన సేవలు ఈరంగంలో ఉంటాయి.

ప్రాధమిక రంగం:- ఈరంగంలో వ్యవసాయం, వ్యవసాయ కార్యకలాపాలకు సంబందించిన పట్టు పురుగుల పెంపకము, తోటల పెంపకము, పశుపోషణ, కోళ్ల పెంపకము, పరిశ్రమ పూల తోటల పెంపకము మొదలగు ఈరంగంలో ఉండును.

వ్యవసాయ రంగ ప్రాధాన్యత:- భారలత దేశంలో వ్యవసాయం ముఖ్యమైన వృత్తి. మనదేశపు ఆర్థిక వ్యవస్థకు ఇది వెన్నెముకలాంటిది. దీని ప్రాధాన్యత గురించి కొన్ని వివరాలు

1) ప్రత్యక్షంగా, పరోక్షంగా 52% కంటే ఎక్కువ మంది ప్రజలు వారిజీవనోపాధికై ఇంకా వ్యవసాయరంగంపైనే ఆధారపడి ఉన్నారు.

2) ఈ రంగం వ్యవసాయం ప్రాతిపదికగా ఉన్న పరిశ్రమలకు ముడిసరుకులు సమకూర్చును.

3) మానవులకు, ఆహారాన్ని పశువులకు మేతను ఈరంగం సమకూర్చుచున్నది.

4) వ్యవసాయదారులు చేసే పొదుపు నుండి పెట్టుబడిని సమకూర్చుచున్నది.

వ్యవసాయం ముఖ్య వృత్తి అయినప్పటికీ, రైతులు పరిస్థితి సంతృప్తికరంగా లేదు. దీనికి కారణాలు ఏవనగా:-



వ్యవసాయం

1) ఎక్కువ మంది రైతులు సన్నకారు, చిన్న రైతులుగా ఉన్నారు.

2) పంట భూవములలో ఎక్కువ భాగవము వర్షాధారమైన భూమి రైతులకు వర్షాలు జూదం లాంటిది.

3) వ్యవసాయపు ఉత్పాదకత చాలా తక్కువగా ఉన్నది.

4) చాలా మంది రైతులకు ఆధునిక పరికరాలు క్రొత్త ఉత్పత్తి పద్దతులు గురించి తెలియదు.

5) మధ్య దళారుల వలన రైతులకు వారి ఉత్పత్తికి తగిన ధరలు లభించవు.

కార్యకలాపం

మీగ్రామంలో ఒక రైతును కలసి ఈ కింది విషయాలను సంగ్రహించండి

1) ప్రస్తుత సంవత్సరంలో పండించే పంటలు ఏవేవి!?

2) పంటలు పండించిన తర్వాత వారికి దొరుకు మార్కెట్ వ్యవస్థ

వ్యవసాయపు అభివృద్ధికై, రైతుల పరిస్థితులను మెరుగు పరచుటకై ఎన్నో చర్యలను తీసుకుంటున్నది.

ద్వితీయ రంగం:-

ద్వితీయరంగాన్ని వస్తువుల ఉత్పాదక రంగము అనికూడా అందురు. ఈరంగంలో ముడిసరుకులను పూర్తిగా వస్తువులుగా మార్చబడును. పరిశ్రమలు మూడు రకాలుగా వర్గీకరింపబడును. అవి ఏవనగా:-

ఎ) వ్యవసాయ ప్రాతిపదిక పరిశ్రమలు

బి) అటవీ ప్రాతిపదిక పరిశ్రమలు

సి) ఖనిజ ప్రాతిపదిక పరిశ్రమలు.

కార్యకలాపం

ఇటీవల కాలంలో వ్యవసాయరంగంలో పంటలకు సంబంధించి వచ్చిన మార్పులను తెలుసుకోండి

పెట్టుబడి, యంత్ర పరికరాలు ప్రాతిపదికగా పరిశ్రమలు క్రింది విధంగా విభజింపబడును.

పరిశ్రమల రకాల ఆధారంగా వాటిని రెండు గుంపులుగా వర్గీరించడమైంది అవి ఏవనగా సార్వజనిక రంగ పరిశ్రమలు, ప్రైవేటు రంగ పరిశ్రమలు. సార్వజనిక రంగ పరిశ్రమలు ప్రభుత్వ లేదా సార్వజనిక రంగంలో ఉంటాయి. వీటిని కేంద్ర సార్వజనికరంగంలో ఉంటాయి. వీటిని కేంద్ర సార్వజనిక పరిశ్రమలు (CPSE)

రాష్ట్ర సార్వజనిక రంగ పరిశ్రమలు (SPSE) గా వర్గీకరించారు. ప్రైవేటు రంగ పరిశ్రమలు ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉంటాయి. వీటిలో బహుళ జాతీయ కంపెనీలు, ఇతర ప్రైవేటు పరిశ్రమలు చేరుకున్నాయి.

పెట్టుబడి విలువ, యంత్రోపకరణాల ఆదారంగా పరిశ్రమలను భారీ పరిశ్రమలు సూక్ష్మ, చిన్నతరహా లేదా మధ్యమ ప్రమాణ పరిశ్రమలు, (MSME's) గా వర్గీకరించడమైంది.



పరిశ్రమలు

ప్రభుత్వ రంగం- భారతదేశం:- స్వాతంత్ర్యానికి పూర్వం ప్రభుత్వ రంగపు పాత్ర ఆర్థిక కార్యకలాపాలలో అతి తక్కువగా ఉండేది. అది కేవలం - నౌకాశ్రయం, తంతి తపాలాశాఖ, రైల్వేస్, విమానయానం, దేశరక్షణకు సంబందించిన పరిశ్రమలకు మాత్రమే పరిమితమై ఉండేది.

స్వతంత్ర భారతదేశంలో 1956 పరిశ్రమల చట్టం ప్రారంభించబడినప్పటినుంజి ప్రభుత్వరంగపు పరిశ్రమలు భారీ ఎత్తున విస్తరించబడినాయి. ప్రభుత్వ రంగపు సంస్థలు నిర్వహణా సామర్థ్యము, సాంకేతిక సామర్థ్యం, ఉద్యోగ అవకాశాలు కల్పించటం మొదలగు వాటిలో జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున సామర్థ్యాన్ని కల్గి ఉన్నవి. HMT, BHEL, ITI మొ. దలిగునవి Hindistan shipbuilding yard మొదలగు సంస్థలు కొన్ని ముఖ్యమైన ప్రభుత్వ రంగ సంస్థలు

ప్రయివేటు రంగం:- అన్ని వ్యక్తిగత మరియు కార్పొరేటు సంస్థలు వాటి నిర్వహణ ఆర్థిక కార్యకలాపాలు ప్రయివేటు రంగంలో జరుగును. ఈ రంగంలో వివిధ ఉత్పాదక కారకాలు వివిధరకాలయిన ఉత్పత్తి కార్యకలాపాలలో ఉపయోగింపబడును. వాటి నిర్వహణ యాజమాన్యం ప్రయివేటు సమిష్టి సంస్థల ద్వారా నిర్వహింపబడును. ఉదా: టాటా, బిర్లా, జిందాల్ మహీంద్ర, అంబాని, కిర్లోస్కర్ మొ. **ధంగు.**

బహుళ జాతీయ సంస్థలు (MNC):- మాతృ దేశంలో స్థాపించబడి వివిధ దేశాలలో నిర్వాహక శాఖలను కల్గి ఉన్న పరిశ్రమలను బహుళ జాతీయ సంస్థలు అందురు. సాధారణంగా ఏ కంపెనీ అయినా పావుభాగంకంటే ఎక్కువ ఆదాయం దాని నిర్వహణవలన ఇతర దేశాలనుండి పొందగలిగితే దానిని బహుళ జాతీయ సంస్థ అని అందురు. ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన తరువాత భారతదేశంలో ఎన్నో బహుళ జాతీయ సంస్థలు వస్తువుల ఉత్పత్తిని ప్రారంభించినాయి.

1991 ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తరువాత భారత ప్రభుత్వము, ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్య సంస్థల ఆధ్వర్యంలో ఎన్నో ప్రజోపయోగ నిర్మాణకార్యకలాపాలు చేపట్టినది. 1991 ఆర్థిక సంస్కరణల తరువాత ప్రయివేటీకరణకు ఎక్కువగా ప్రోత్సాహం లభించినది.

పారిశ్రామిక రంగపు ప్రాధాన్యత:- పారిశ్రామిక రంగము ఆర్థిక వ్యవస్థను కింది విధముగా బలపరచును.

1. పారిశ్రామిక రంగము దేశానికి ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చును
2. ప్రజలకు ఉద్యోగ అవకాశాలను కల్పించును
3. ప్రజల జీవన ప్రమాణాన్ని హెచ్చించును.
4. ట్రాక్టర్లు, ఇతర ఆధునిక యంత్రాలను ప్రవేశపెట్టుట ద్వారా వ్యవసాయరంగాన్ని ఆధునీకరణ చేయును.
5. పారిశ్రామికీకరణవలన ప్రజలు గ్రామాలనుండి పట్టణాలకు వలసపోవుట వలన వ్యవసాయభూమిపై వత్తిడితగ్గును.
6. విదేశీ మారక ద్రవ్యాన్ని ఎక్కువగా సంపాదించుటకై అవకాశం కల్పించును.
7. పారిశ్రామిక ప్రాంతాలు వ్యాపార కేంద్రాలను, విద్యాసంస్థలను రవాణాసౌకర్యాలను, బ్యాంకింక్ వసతులను మెరుగు పరచును.

తృతీయ రంగం (Tertiary sector):- నవీన కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సేవలరంగం నియంత్రించుచున్నది. బ్యాంకింక్, భీమా వ్యాపారం, రవాణా, సమాచార సౌకర్యాలు, విద్య వైద్య, శిక్షణ సదుపాయములు మొదలగునవి సేవల రంగంలో ముఖ్యమైన అంశాలు.

బ్యాంకులు:- బ్యాంకులు ద్రవ్య సంస్థలుగా పనిచేస్తూ ప్రజల నుండి వివిధ రకాలయిన డిపాజిట్లను స్వీకరించును. బ్యాంకులు ద్రవ్య ప్రజలకు అవసరమైన అప్పులను సమకూరుస్తూ వారికి కావలసిన ద్రవ్యాన్ని సరఫరాచేస్తాయి.

భీమా:- ద్రవ్యపరమైన నష్టాలు సంభవించినపుడు భీమా సంస్థలు రక్షణ కల్పించును. అనుకోని పరిస్థితులలో ఆస్థినష్టము, ప్రాణనష్టము సంభవించినపుడు భీమాసంస్థలు సంరక్షించును. ఉదా: మరణం, ప్రమాదాలవలన ఏర్పడిన అసమర్ధత, వృద్ధాప్యంలో కలిగే అనారోగ్యం, దొంగతనం, అగ్నిప్రమాదం, వరదలు, భూకంపాలు దోపిడీలు, పిడుగులు పడి ప్రాణ నష్టం సంభవించినపుడు, కాలినపుడు, ఓడ దొంగలు దాడిచేసినపుడు, ఓడలు మునిగిపోయినపుడు మొదగు సందర్భాలలో భీమాకంపెనీలు బాధితులకు రక్షణ కల్పించును. సాధారణ భీమా, జీవితభీమా అని రెండు రకాల భీమాలున్నవి.

రవాణా:- రవాణా అన్నది ఒక వ్యవస్థ. ఇది ప్రయాణికులను, సరుకులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తరలించును. దీనిని మానవ శరీరంలోని నాడీ వ్యవస్థతో పోల్చడం జరిగినది. రోడ్డురవాణా, వాయు రవాణా, జలరవాణా అన్నవి వివిధ రవాణా వసతులు. ఇవి ఆర్థికాభివృద్ధికి అత్యంత అవసరము. వస్తువులకు, సేవలకు విస్తారమైన మార్కెట్ వసతులను రవాణా సమకూర్చును.

సమాచార వ్యవస్థ:- సమాచార వ్యవస్థ వలన ఆలోచనలను సమాచారాలను ఒకరినుండి మరొకరు పంచుకోవచ్చును. అంతేకాక సమాచారాలను ఒక స్థలం నుండి మరొక స్థలానికి కూడా పంపవచ్చును. తంతితపాలా సేవలు, దూరవాణి సౌకర్యాలు, ఫ్యాక్సు, ఇ-మెయిల్, వార్తా పత్రికలు, ఇంటర్నెట్ మొదలగు నవి ప్రపంచం నలుమూలల ఉన్న ప్రజల మధ్య సమాచారాలను అందించుచున్నది.



రవాణా



ఆరోగ్యం:- 'ఆరోగ్యమే మహా భాగ్యం', 'ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యకరమైన మనస్సు' అన్న నూక్తులు ఆరోగ్యపు ప్రాధాన్యతను తెలియచేయును.

ప్రపంచ ఆరోగ్య సంస్థ అభిప్రాయం ప్రకారం- ఆరోగ్యం అనగా- "ఎవరైతే శారీరకంగా, మానసికంగా సామాజికముగా, తెలివితేటలకు సంబంధించి ఎలాంటి లోపాలు లేకుండా ఉంటారో వారు ఆరోగ్యవంతులు".

భారత దేశంలో క్రమంగా ఆరోగ్య పరిరక్షణ పెరుగుచున్నది. మరణాలరేటు బాగా తగ్గినది. అది ప్రతి వెయ్యి100మందికి 7.2 మాత్రమే మరణిస్తున్నారు. శిశు మరణాలు ఒక వెయ్యిమందిలో 47 మాత్రమే సంభవిస్తుండగా బాల్య మరణాలు ఒక వెయ్యికి 15 మంది మాత్రమే సంభవిస్తున్నాయి. సరాసరి ఒక వెయ్యికి 15మంది మాత్రమే సంభవిస్తున్నాయి. సరాసరి ఆయుః ప్రమాణం 66.9 సం.లుగా ఉన్నది. వైద్య సమాచార కార్యక్రమాలు మరణాంతక వ్యాధులయినటువంటి, టి.బి. మలేరియా, కలరా వ్యాధులను అరికట్టటానికై సహాయ పడుతూ ఉన్నాయి. ప్రభుత్వపు దృఢమైన నిర్ణయం వలన పోలియో వ్యాధి భారత దేశం నుండే బహిష్కరించబడినది.

విద్య:- 'ఎడ్యుకేషన్' అన్నపదం పదం (ఎడ్యుకేర్) అన్న లాటిక్ పదం నుండి గ్రహించబడినది. దీని అర్థము - వెలుగును చూపించేది. 'మహాత్మాగాంధీ అభిప్రాయం ప్రకారం విద్య అన్నది పిల్లల వ్యక్తిత్వ వికాసానికి అన్నివిధాలా తోడ్పడును.

ప్రజలలో అక్షరాక్షతను అభివృద్ధిచేయుటకై 1988సం.లో ప్రభుత్వము జాతీయ సాక్షరతా మిషన్, కార్యక్రమాన్ని, 2000లో సర్వశిక్షణ అభియాన్ కార్యక్రమాన్ని, 1995 సం.లో మధ్యాహ్న భోజన పథకాన్ని, 2009సం.లో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షణ అభియామ్ (RMSA) పథకాన్ని ప్రవేశ పెట్టుట ద్వారా మనదేశంలోని మాధ్యమిక శిక్షణను మెరుగుపరచినారు.

జాతీయ ఆదాయంలో వివిధ రంగాలు

వివిధ రంగాలు	1950-51 (%)	1990.91 (%)	2000-01 (%)	2011-2012 (%)
ప్రాథమిక రంగం	59	35	27	14
ద్వితీయ రంగం	13	24	25	27
తృతీయ రంగం	28	41	48	59

పై చార్టులోని అంకి అంశాల సహాయంతో జాతీయ ఆదాయానికి వివిధ రంగాలు సమకూర్చే ఆదాయం తెలుసుకోవచ్చును.

కర్నాటక ఆర్థిక వ్యవస్థ:-

కర్ణాటక భూమి వైశాల్యం 191, 791 చ.కి.మీ. వరకు విస్తరించి ఉన్నది. పరిపాలనా సౌలభ్యం కొరకై నాలుగు డివిజన్లు, 30 జిల్లాలు, 176 తాలూకాలుగా విభజింపబడినది. ఈ రాష్ట్రము పశ్చిమ కనుమలలో సతతహరితారణ్యాలను, సముద్రతీర ప్రాంతాన్ని, పుష్కలమైన ఫలవృక్ష సంపదను. వన్యమృగాలను వివిధ ఖనిజ నిక్షేపాలను కల్గిఉన్నది.

వ్యవసాయం:-

కర్నాటకలో 60% కంటే ఎక్కువగా కార్మిక సముదాయం వ్యవసాయరంగంపై ఆధారపడి ఉన్నారు. కర్ణాటకలో వైవిధ్యం గల పంటలను పండిస్తారు . కర్నాటకలో ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించినా కూడా పప్పుధాన్యాల ఉత్పత్తిలో కాస్త వెనుకబడి ఉన్నది.

సుమారుగా 30% వ్యవసాయ భూమి నీటి పారుదల సౌకర్యాలను కల్గి ఉండగా, 70% వ్యవసాయభూమి వర్షధారమైనది. భారీ నీటిపారుదల పథకాలు అల్పనీటిపారుదల పథకాలు ద్వారా అవసరమైన నీటి పారుదల సౌకర్యాలు కల్పింపబడినవి. ఉదా: ఘటప్రభ, మలప్రభ, నారాయణపుర, ఆలమట్టిడామ్, తుంగభద్ర, హేమావతి, హారంగి, కృష్ణరాజ సాగర్ మొదలగు చిన్న-పెద్ద డ్యాములు నీటి సరఫరాను కల్పించుచున్నవి.

కర్నాటకలో వరి, జొన్న, సజ్జ, రాగి, గోధుమ మొదలగునవి కొన్ని ముఖ్యమైన ఆహార పంటలు, ప్రత్తి, చెఱకు, పొగాకు, ఉర్లగడ్డలు, నూనెగింజలు, టీ ఆకులు మొదలగునవి ముఖ్యమైన ఇతర పంటలు. మిరియాలు, ఏలక్కి, కొబ్బరి, వక్క, అరటి మొదలగునవి ముఖ్యమైన తోటపంటలు.

తోటల పెంపకము:- తోటల పెంపకములో కర్ణాటక కూడా అగ్రస్థానంలో ఉన్నది. తోటల అభివృద్ధికై కర్ణాటక ప్రభుత్వము వివిధ రకాలయిన సహాయ సహకారాలను అందించుతున్నది. అవిఏమనగా, తోటల అభివృద్ధికై ఎక్కువ భూమిని కేటాయించుట, రైతులకు కావలసిన సహాయాన్ని అందించుట, మొక్కలను, గింజలను సరఫరా చేయుట, చిన్ననీటిపారుదల సౌకర్యాలను కల్పించుట. క్రిమికీటకాలను, పంటలకు సంక్రమించే రోగాలను అరికట్టడం, పంటలు పండిన తరువాత వాటి సంరక్షణ, మార్కెటింగు, బాధ్యతలు వహించుట మొ.నవి. 'కర్నాటక రాష్ట్ర తోటల అభివృద్ధి సంస్థను' స్థాపించి, దానిద్వారా తోటవ్యవసాయం, నర్సరీలు సాంకేతిక పద్ధతుల్లో అభివృద్ధి చేస్తున్నారు. NABARD అభివృద్ధికి వివిధ సంస్థలద్వారా తోటవ్యవసాయా/నికి అవసరమైన రుణ సౌకర్యాలను రైతులకు అందజేయుచున్నది.



మామిడి చెట్టు



పూల తోట

పూలతోటల పెంపకము:- పూల వనాల పెంపకంలో పూల పెంపకంతోపాటుగా ఉద్యానవనాల అలంకరణకు, పూవుల పరిశ్రమలకు అవసరమైన పుష్పజాతులను పెంచెదరు. పూలతోటల పెంపకంలో కర్నాటక రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకముగా ఉన్నది. దేవనహళ్లి, చిక్క బళ్లాపూర్ తాలూకాలు రెండూ ఎక్కువగా పూల వనాలు పెంచుతున్నాయి. భారత దేశం నుండి పూల ఎగుమతులు అభివృద్ధి చెందుతున్నవి. పుష్ప ఎగుమతులలో కర్ణాటక రాష్ట్రం అగ్రస్థానంలో ఉన్నది. కర్నాటక వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషను (KAIC) జాతీయ తోటల బోర్డు పుష్పవ్యాపారానికి అవసరమైన శీతల గిడ్డంగి (cold storage) రవాణా ఖర్చులకు సంబందించిన రాయితీలను కల్పిస్తున్నది.

పశు పోషణ పాల ఉత్పత్తుల అభివృద్ధి:- పాల ఉత్పత్తిలో కర్నాటక రాష్ట్రం ద్వితీయ స్థానంలో ఉన్నది. ప్రాణి సంపద, దేశంలో 6.2% ఉండగా, కోళ్ల సంఖ్య 6.48% వరకూ ఉన్నది. దేశంలో పాల ఉత్పత్తి 2008-09సం.లో 4.5 మిలియన్ టన్నుల నుండి 2009-10 నాటికి 4.8 మిలియన్ టన్నులకు పెరిగినది. వెటర్నరీ కేంద్రాల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలోని పశు సమూహం, కోళ్ల సమూహాల ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకోబడినది.



పశు పోషణ

కర్నాటక పాల ఉత్పత్తి కేంద్రము (KMF) అన్నది ఒక రాష్ట్రస్థాయి సంస్థ. ఈసంస్థ ఆపరేషన్ ఫ్లడ్ అన్న పథకంద్వారా కంద్వారా పాల ఉత్పత్తిని రాష్ట్రంలో అధికంచేస్తున్నారు.

మత్స్య పరిశ్రమ :- సముద్రతీర ప్రాంతం మత్యపరిశ్రమ అభివృద్ధికి గొప్ప అవకాశాన్ని కల్పించుచున్నది. మొత్తం రాష్ట్రంలో 7.66 లక్షల మత్స్యకారులు ఉన్నారు. వారిలో 2.75 లక్షలు సముద్రతీర ప్రాంతాల్లో ఉండగా 4.91 లక్షలు నదీతీర ప్రాంతాల్లో, చెరువుల్లో వారివృత్తి కొనసాగించుచున్నారు. గత అయిదు సంవత్సరాల్లో సరాసరి మత్స్య ఉత్పత్తి 300 లక్షల టన్నులు. రాష్ట్రం ఆధ్వర్యంలో 4.8% మత్య ఉత్పత్తి జరుగుచున్నది. 7 చేపల రేవులు ఉన్నవి. అవి కారవార, **తద్రి, హొన్నావర,** మల్పే, భట్ కల్, గంగొళ్ళి, మల్పే, మంగళూరు మత్స్య ఎగుమతులు ద్వారా భారతదేశానికి ఎక్కువగా విదేశీ మారకద్రవ్యం లభించుచున్నది.

పరిశ్రమలు :- కర్నాటకలో కొన్ని అతిపెద్ద ప్రభుత్వ రంగపు పరిశ్రమలు కేంద్రీకరించి ఉన్నవి. హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL)లో భారత విమానదళానికి అవసరమైన ప్రత్యేక యుద్ధ విమానాలకు సంబందించిన పరిశోధనలు జరుగుచున్నవి. HAL కర్నాటకలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ పరిశ్రమ ఈ పరిశ్రమలో దాదాపుగా 9,500 కంటే ఎక్కువమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. NAL, BHEL, ITI, BEML, BEL, HMT మొదలగు పరిశ్రమలు ఇతర ప్రభుత్వరంగ భారీ పరిశ్రమలు. మైసూరులోని TVS మోటారు సైకిలు ఉత్పత్తి సంస్థ, ధార్వాడలోని టాటా మోటార్ పరిశ్రమ, కిర్లోస్కర్, ABB, కవిక, లార్సెన్ మరియు టర్బ్రో (L&T) మొ. ప్రముఖ పరిశ్రమలు ప్రయివేట్‌రంగంలో స్థాపించబడినది. ఇన్‌ఫోసిస్, విప్రో మొదలగు సమాచార సాంకేతిక జ్ఞానం పరిశ్రమలు సహా కర్నాటకలో ఉన్నవి.

కర్నాటక జైవిక సాంకేతిక జ్ఞానం పరిశ్రలలో ముందంజలో ఉంది. ఇది గణనీయ ప్రమాణ సంపదలు, పరిస్థితిని నిర్మించాయి. కర్నాటక పారిశ్రామిక ఆధారిత జైవిక సాంకేతిక జ్ఞానం నీతిని రూపించిన మొదటి రాష్ట్రం ప్రపరిశ్రమల రంగం రాష్ట్రప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నది. దీనివల్ల ఆర్థికవ్యవస్థ వృద్ధి చెందడానికి సహాయపడుతోంది

బ్యాంకింగు వ్యవస్థ:- భారత రత్న ఎమ్. విశ్వేశ్వరయ్య స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూరును 1913లో స్థాపించినారు. అప్పటినుండి బ్యాంకింక్ వ్యవస్థలో ప్రథమ స్థానంలో ఉన్నది. దక్షిణ కన్నడ, ఉడిపి బ్యాంకింక్ పరిశ్రమకు పుట్టినిల్లులాంటిది. కెనరా బ్యాంకు, విజయాబ్యాంకు, సిండికేట్ బ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకు మొదలగునవి పేరు పొందిన ప్రభుత్వ బ్యాంకులు, ఈ బ్యాంకులన్ని కూడా దక్షిణ కన్నడ, ఉడిపి జిల్లాలో ప్రథమంగా స్థాపించబడినాయి. రాష్ట్రంలో మొదటిసారిగా (RRB) రీజనల్ రూరల్ బ్యాంకుకు కెనరా బ్యాంకు జామీనుగా ఉండును. ప్రస్తుతం రాష్ట్రంలో 27 (పబ్లిక్ సెక్టార్) ప్రభుత్వ రంగ బ్యాంకులు, 16 ప్రయివేట్ కమర్షియల్ (వ్యాపార) బ్యాంకులు 6 గ్రామీణ ప్రాంతీయ బ్యాంకులు పనిచేయుచున్నవి. IDBI బ్యాంకు, ICICI బ్యాంకు ఇండస్ బ్యాంకు మొదలగునవి పేర్కొనదగిన ప్రయివేట్ బ్యాంకులు రాష్ట్రంలో పనిచేయుచున్నవి.

పర్యాటక శాఖ:- కర్నాటక ప్రాచీన, సాంస్కృతిక సౌరభాలకు పేరుగాంచినది కనుక ఈ రాష్ట్రం**లో** పర్యాటకశాఖ విస్తారమైన అభివృద్ధితో నిలదొక్కుకుని కొనసాగుచున్నది. 1988వ **సంవత్సరం** నుండి పర్యాటకశాఖరు ఎక్కువగా ప్రాముఖ్యత ఇవ్వబడినది. పర్యాటక శాఖవలన రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక అభివృద్ధి జరిగినది. ఎందరో నైపుణ్యం కల్గిన, నైపుణ్యం లేని కార్మికులకు **టూరిజమ్** డిపార్టుమెంటులో ఉద్యోగ అవకాశాలు లభించినవి. పర్యాటకశాఖ అభివృద్ధి వలన రవాణా, వైద్య, తోటల పెంపకము, పూదోటల పెంపకము MSME's **మొదలగునవి** అభివృద్ధి చెందినవి.




విద్యుచ్ఛక్తి:- కర్నాటకలో విద్యుచ్ఛక్తి ఐదు రకాలుగా ఉత్పత్తి చేస్తున్నారు. అది ఏవనగా - **హైడ్రో**పవర్, థర్మల్ పవర్, విండ్ పవర్ మరియు సోలార్ పవర్, **అణువిద్యుచ్ఛక్తి** (**సూర్యరశ్మి** ద్వారా శక్తి ఉత్పాదన) హైడ్రో పవర్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో ముఖ్యమైన ఆధారంగా ఉన్నది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే అన్ని సంస్థలు KPCL ఆధీనంలో, నియంత్రణలో ఉండి పనిచేయుచున్నవి. కర్నాటక పవర్ **ట్రాన్స్‌మిషన్** కార్పొరేషన్ లిమిటెడ్ (KPTCL) రాష్ట్రవ్యాప్తంగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేసే బాధ్యతను చేపట్టినది.



వాయువిద్యుచ్ఛక్తి

ఆలోచించండి: మన దగ్గరనే పర్యాటక స్థళాలు ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం



సౌర విద్యుచ్ఛక్తి



జల విద్యుచ్ఛక్తి

రోడ్డు మార్గాలు : కర్నాటక విస్తారమైన రోడ్డు జాలం కల్గి ఉంది. రహదారులు రాష్ట్ర నలుమూలలకు సంపర్కిస్తున్నాయి. అవి గ్రామీణ నగర ప్రదేశాలు రెండింటికీ మూల సౌకర్యాలుగా పనిచేస్తున్నాయి. ప్రముఖ రోడ్లు, సేతువులను ప్రైవేటు పెట్టుబడిదారుల భాగాస్వామ్యంతో అభివృద్ధి పరచబడుతున్నాయి. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజనలో ముఖ్య రహదారుల నుండి ప్రతి గ్రామానికి రహదారి సంపర్కం ఒదిగించబడుతోంది.

పశు పోషణ రవాణా:- రక్ణాటక రాష్ట్రం ప్రభుత్వ రవాణాశాఖ అందించే సేవలు రాష్ట్రవ్యాప్తంగానూ, పొరుగురాష్ట్రాల ప్రయాణీకులను సంతృప్తి పరుచుచున్నవి. సమర్థవంతమైన సేవలను ప్రయాణీకులకు అందించుటకై కర్ణాటక ప్రభుత్వం కర్ణాటక కర్ణాటక రోడ్డు రవాణా సంస్థను నాలుగు సంస్థలుగా విభజించినది. అవి ఏవనగా **1.** కర్నాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ KSRTC **2** బెంగుళూరు మహా నగర రవాణా సంస్థ BMTC **3)** వాయువ్య కర్నాటక రోడ్డు రవాణా సంస్థ NWKRTC **4)** ఈశాన్య కర్నాటక రోడ్డు రవాణా సంస్థ NEKRTC మొదలగునవి.

రైలు రవాణా:- కర్ణాటకలో రైలు మార్గాలు రెండు కరాల గేజ్ పద్ధతిలో ఉన్నవి. (guage system). అవి ఏవనగా బ్రాడ్ గేజ్ మరియు మీటరు గేజ్. మొత్తం బ్రాడ్‌గేజ్ 2,761 కి.మీ. వ్యాపించి ఉండగా, 410.65 కిమీ. మీటర్ గేజ్ రైలు మార్గం వ్యాపించి ఉన్నది. కర్ణాటక రాష్ట్రంలో దక్షిణ కర్నాటక ఒక పెద్ద రైలు జంక్షనుగా ఉంటూ, ఉత్తర కర్నాటక కంటే ఎక్కువ సంఖ్యలో రైలు స్టేషన్లను కల్గి ఉన్నది.

జలమార్గ రవాణా:- కర్ణాటక రాష్ట్రం 320 కి.మీ. పొడవుగా సముద్రతీర ప్రాంతాన్ని కల్గి ఉన్నది. ఈతీర ప్రాంతంలో అనేక చిన్న, పెద్ద ఓడరేవులు ఉన్నవి. క్రొత్త మంగళూరు ఓడరేవుతో పాటుగా 10 చిన్న ఓడరేవులు జల రవాణా సౌకర్యములను కల్పించుచున్నది. అవిఏవనగా - కారవార, బెళికెరి, మల్పే పాత మంగళూరు ఓడరేవులు.

వాయు రవాణా:- మన దేశంలోనే మొట్టమొదటి హరిత విదేశీ విమానాశ్రయం బెంగళూరులోని దేవనహళ్ళిలో ప్రారంమయినది. ఈ విమానాశ్రయం నుండి ప్రతి రోజూ అనేక దేశ, విదేశీయులు ప్రయాణించెదరు. బెంగళూరు రంగాలకు ముఖ్యస్థావరమైనందుకు విదేశీ విమానాశ్రయం ప్రయాణీకుల రద్దీతో ఉండును. మంగళూరు, హుబ్బళ్ళి, మైసూరు, మరికొన్ని ముఖ్యపట్టణాల్లో కూడా కర్నాటక విమానాశ్రయములను కల్గి ఉన్నది.

సమాచార రంగం:- రాష్ట్రంలోని దూరవాణి వ్యవస్థ ప్రభుత్వ మరియు ప్రయివేటు సంస్థల నియంత్రణలో ఉన్నది. భారత సంచార నిగమ్ లిమిటెడ్ (BSNL)తో పాటుగా ఇతర ప్రయివేటు కంపెనీలు అయిన వొడాఫోన్, భారతి ఏర్‌టెల్, స్పైస్ రిలయన్స్ కూడా పనిచేయుచున్నవి.

వైద్య, విద్య సౌకర్యాలు:- కర్ణాటక ప్రజల ఆరోగ్య పరిరక్షణకై ఎంతో కృషిచేసినది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉత్తమమైన ఆరోగ్య వసతులను కల్పించుటకై అనేక సంవత్సరాలుగా కృషి చేస్తున్నది. 'కనీస అవసరాల కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య నిర్మాణ సౌకర్యాలను గ్రామీణ ప్రజలకు కల్పించుతున్నది. 8878 ఉపకేంద్రాలు, 2310 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 180 సమాజ ఆరోగ్య కేంద్రాలు కలసి ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చుచున్నవి. కుటుంబ **ఆరోగ్యం** మరియు శ్రేయస్సు సేవా శాఖ వివిధ రకాలయిన జాతీయ, రాష్ట్రీయ కార్యక్రమాలను ప్రజల ఆరోగ్య అవసరాలకై అమలు పరచుచున్నది. అంతేకాక ప్రభుత్వం అనేక ఆరోగ్య, వైద్య సంస్థల ద్వారా ప్రజలకు అవసరమైన సక్రమ ఆరోగ్య సేవలను అందించుచున్నది. ఉదా: జనని సురక్షయోజన, తాయి భాగ్య, మడిలు మొదలగునవి.

విద్య:- కర్ణాటక ఆర్థికాభివృద్ధి సమాజపు విజ్ఞానంపై ఆధారపడి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం సక్రమమైన విద్యను ప్రజలకు అందించుటకై, విద్యారంగంలో గణనీయమైన మార్పులు తీసుకురావటానికి ప్రభుత్వం ఎంతో ద్రవ్యాన్ని ఖర్చు చేయుచున్నది. కర్ణాటకలో పాఠశాలలు ఉప విశ్వవిద్యాలయాలు (Pre-university colleges) విశ్వవిద్యాలయాలు కలసి సక్రమమైన, గణనీయమైన విద్యను అందించుచున్నవి.

కర్నాటక భారతదేశంలో వేగంగా వృద్ధిచెందుతున్న రాష్ట్రాలలో ఒకటి. 2011 సం. నాటికి ఇది 75.6% అక్షరాస్యతను సాధించినది. కర్ణాటక ప్రభుత్వం 'కర్నాటక నాలెడ్జ్ కమిషన్' స్థాపించినది. దీనిద్వారా ఉత్తమైన విద్యను ఎక్కువ మందికి కల్పించటమే కాకుండా పెరుగుతున్న పరిశ్రమల, సేవారంగాల అవసరాలను తీరుస్తూ ప్రపంచపు సవాళ్ళను ఎదుర్కొనుచున్నది.

అభ్యాసాలు

I. ఖాళీలను పూరించండి.

1. భారతదేశపు ముఖ్య **ఉద్యోగం** __________
2. విద్య, ఆరోగ్యపు అంశాలు __________ రంగం **ఆధ్వర్యంలో** ఉండును.
3. కర్నాటక మొత్తం భౌగోళిక విస్తీర్ణ __________
4. 1913 సం.లో 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు' __________ వారిచే స్థాపించబడినది.
5. వస్తువుల నిర్మాణ కార్యకలాపాలు __________ రంగానికి చెందినవి
6. కర్ణాటక తీర ప్రాంతం __________ కి.మీ.
7. ఉన్నత విద్యను విస్తరించుటకై కర్నాటక ప్రభుత్వం __________ కమీషన్‌ను స్థాపించినది.
8. నూతన ఆర్థిక ప్రణాళిక __________ సం.లో జారీ చేయబడినది.

II. క్రింది ప్రశ్నలకు **గుంపులలో చర్చించి సమాధానాలు రాయండి.**

1. ప్రాథమిక రంగాన్ని నిర్వచించుము.
2. భారతదేశపు వివిధ రంగాలను పేర్కొనుము.
3. పరిశ్రమల రంగపు ప్రాముఖ్యతను వివరించండి
4. భారత దేశంలో ఏఏ ప్రదేశాలను బ్యాంకులకు ఉయ్యాల అని అంటారు?
5. మహాత్మాగాంధీ ప్రకారం విద్య అనగానేమి?
6. పరిశ్రమల సమాఖ్య గురించి పేర్కొనుము
7. కర్ణాటకలోని ముఖ్యమైన నీటి పారుదల పథకాలు పట్టిక తయారుచేయండి.
8. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఆరోగ్యం అనగానేమి?

III. ప్రణాళిక కార్యకలాపం

1. వివిధ ఆర్థిక కార్యకలాపాల ద్వారా కర్ణాటక ఆర్థిక వ్యవస్థను వివరిస్తూ ఒక ప్రణాళికను తయారు చేయండి.

IV. కార్యకలాపం

1. ''తృతీయ రంగం ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో ఉన్నది'' ఈ వాక్యాన్ని సమర్థిస్తూ వాస్తవాలను పేర్కొనండి.
2. మీ పరిసరాలలో పరిశ్రమలను పట్టి చేసి, పాటిని వర్గీకచించండి.

*****

అధ్యాయం – 3

ద్రవ్యం – రుణం

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- ద్రవ్యం కనిపెట్టబడిన గొప్పతనం, అంచెలవారీ మార్పులు, ద్రవ్యపు కార్యకలాపములు.
- స్వదేశీ బ్యాంకులు మరియు వివిధ రకాలయిన వ్యాపార విత్తం లేక పరపతి.
- బ్యాంకుల అధ్యయనం, వాటిరకాలు
- బ్యాంకులు నిర్వహిస్తున్న రకరకాల డిపాజిట్లు
- భారతదేశపు కేంద్ర బ్యాంకు స్థాపన మరియు దాని కార్యకలాపములు.

ద్రవ్యాన్ని ప్రాధమిక దశలో కనిపెట్టి మానవుడు ఒక అద్భుతాన్ని సాధించాడు. ఎందుకనగా ద్రవ్యం నిత్యం జరగే వ్యవహారాల్లో వినిమయ మాధ్యముముగా పనిచేస్తూ, వస్తువుల, సేవలకు విలువను నిర్ణయిస్తూ సంపదను దాచుకుని భవిష్యత్తులో వ్యాపారం నిర్వహించటానికి కూడా ఉపయోగపడుచున్నది. మానవుడి వ్యాపార జీవితానికి ద్రవ్యం ఊపిరి పోసినది. జి. క్రౌథర్ ప్రకారం - "విజ్ఞానపు ప్రతి శాఖలోనూ దాని ప్రాథమిక మూలాధారాలు కనిపెట్టబడినవి. యంత్రశాస్త్రంలో, అర్దశాస్త్రంలో చక్రం, సామాన్య శాస్త్రంలో నిప్పు, రాజనీతిశాస్త్రంలో ఓటు కనిపెట్టిన విధంగానే అర్థశాస్త్రంలో మానవుడి వ్యాపార సాంఘిక జీవనంలో ద్రవ్యం అతి ముఖ్యమైన పరిశోధన ఫలితము. దాని మీదనే మిగిలిన వాటన్నిటికి ఆధారముగా ఉన్నది!

ద్రవ్యం వస్తుసేవలను కొనుగోలు చేయును. సాధారణమైన వినిమయ మాద్యముగా, కొత్తగా, విలువగా అంగీకరించబడినది. రాబర్ట్‌సన్ ప్రకారంగా "ద్రవ్యం అంటే అందరిచేతా అంగీకరింపబడి, వ్యాపార సంబంధ చెల్లింపులు, వస్తువుల కొనుగోలుకు ఉపయోగపడేది".

ద్రవ్యం అన్న పదాన్ని ఇంగ్లీషుభాషలో మనీ అని అందురు. ఈ మనీ అన్న అన్న పదం రోమన్ భాష అయిన 'మోనెటా జునో' అన్న పదం నుండి స్వీకరించబడినది. మోనేట జోన్ ఒక రోమన్ దేవత. రోమన్ సామ్రాజ్యపు రిపబ్లిక్ ద్రవ్యాన్ని ఆదేవత ఇన్న దేవాలయం దగ్గర్లో ముద్రించేవారు. భారతదేశ రూపాయి సంస్కృత పదమైన 'రూప్యా' (Rupya)నుండి గ్రహించబడినది. వెండినాణ్యం అని దీని అర్థం.

ద్రవ్యం - పరిణామాలు:- ఈ రోజుల్లో మనం పేపరునోట్లు, నాణ్యాలు (Coins) ద్రవ్యంగా ఉపయోగిస్తున్నాము. అయితే ఈ స్థాయిలో అభివృద్ధి ఒక్కరోజులో సంభరించలేదు. ఈస్థాయికి చేరటానికి వేలసంవత్సరాలు సమయం పట్టినది. ద్రవ్య రూపాంతరంలో అనేక స్థాయిలు ఉన్నవి. పురాతన కాలంలో మొదటి స్థాయిలో ద్రవ్యం స్థానంలో వస్తుమయ పద్ధతి ఉండేది. ద్రవ్యంలో వచ్చిన వివిధ రకాల చారిత్రాత్మక మార్పుల గురించి తెలుసుకుందాము.

వస్తుమార్పిడి పద్ధతి:- పురాతన కాలంలో మానవులు వస్తువులను ద్రవ్యం ప్రమేయం లేకుండా పరస్పరం మార్పిడి చేసుకునేవారు. అయితే ఈ పద్ధతిలో వ్యాపారం చాలా సమస్యలను ఎదుర్కోవలసి వచ్చినది. ముఖ్యంగా చాలా సమయాన్ని, సామర్థ్యాన్ని వెచ్చించవలసి వచ్చేది. ఉదా: A అన్నవ్యక్తి ఆవును కల్గి ఉంటాడు. అయితే అతడికి ఒక గొర్రెకావలసి వచ్చినది. A తన అవును వస్తుమార్పిడి పద్ధతిలో గొర్రెను పొందాలంటే అతడు గొర్రెలు గల వాడిని వెతకాలి. అంతేకాక గొర్రెలు కలవాడికి ఆవును కొనవలసిన అవసరం కూడా ఉండాలి. చివరికి 'A'కు అలాంటి వ్యక్తి లభించినా కూడా - 'ఎన్ని గొర్రెలు ఒక ఆవుకు సమానం అన్న ప్రశ్న తలెత్తుతుంది. కనుక వస్తుమార్పిడి పద్ధతిలో మానవులు అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది ఇద్దరు వ్యక్తులకు ఏకకాలంలో రెండు వస్తువులను మార్పిడి చేసుకోవలన్న కోరి కల్గడం కష్టం, మరియు ఆవస్తువుల విలువను లెక్కించటానికి అందరికీ ఆమోదమైన వస్తువు లేకపోవటము, వస్తువులను విభజింపలేక పోవుట, వస్తువులను దాచి పెట్టటానికి వీలుగా లేక పోవుట మొదలగునవి అనేక రకాల సమస్యలను మనుష్యులు ఎదుర్కొన్నారు. తరువాత వచ్చిన దశ - వస్తురూప ద్రవ్యం.

> **గుర్తుంచుకోండి**
> వివిధ రాజుల కాలంలో ప్రవేశ పట్టిక, వాడుకలో ఉన్న నాణేల గురించి తెలుసుకున్నాం

వస్తురూప ద్రవ్యం:- ఒక వస్తువును నిర్దిష్టమైన కొలత, బరువులతో తయారు చేసి దానిని ద్రవ్యంగా అంగీకరించి ప్రతి వస్తువునూ విలువనూ కొలవటానికి దానిని ఒక నిర్దిష్ట ప్రమాణ వస్తువుగా స్వీకరించటం జరిగినది. వివిధ ఆర్థిక వ్యవస్థలలో వివిధ వస్తువులను వస్తురూప ద్రవ్యంగా వ్యవహరించినారు. ఉదా: గ్రీస్‌దేశంలో పశువులను, రోమ్‌దేశంలో గొర్రెలనూ, చైనాలో పళ్లను (teeth) ఉపయోగించేవారు, వస్తురూప ద్రవ్యాన్ని నిర్దిష్టమైన లెక్కలో ప్రవేశపెట్టిన తరువాత కూడా వస్తుమార్పిడి పద్ధతిలోని నిసమస్యలు తీరలేదు.

లోహపు ద్రవ్యము:- అతి విలువైన లోహలయిన బంగారు, వెండి, రాగి, కంచు లోహాలతో తయారు చేయబడిన నాణ్యాలను లోహపు ద్రవ్యంగా వ్యవహరించినారు. నిర్దిష్టమైన బరువు కల్గి ముఖ్యంగా బంగారు లేక వెండితో తయారుచేయబడిన దానిమీద ముద్రను కల్గిఉన్న సున్నితమైన నాణ్యాలను వినిమయ మాద్యంగా ఉపయోగించటం ప్రారంభించినారు. వాటిని వివిధ డినామినేషన్లలో సులభంగా విభజింపటానికి అనువుగా, ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి సులభంగా తీసుకు వెళ్లటానికి. కొనుగోళ్లకు చెల్లించటానికి అనువుగా ఉండేది. ద్రవ్యపు తరువాత దశ కాగితపు ద్రవ్యము.




లోహపు ద్రవ్యము




కాగి తపు ద్రవ్యం

కాగితపు ద్రవ్యం:- లోహపు ద్రవ్యాన్ని సురక్షితంగా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తరలించటము కష్టమయినది. దీని వలన వ్యాపారస్తులు పరిచయం ఉన్న పెట్టుబడిదారులు వారు చెల్లించవలసిన ద్రవ్యా ప్రమాణానికి సాక్ష్యంగా ఇచ్చిన లిఖిత పూర్వమైన పత్రాన్ని తమతో పాటుగా తీసుకుని వెళ్లేవారు. ఈ లిఖిత పత్రాలు నిజమైన ద్రవ్యంగా వ్యవహరించబడేది కాదు. కానీ ఆ పత్రాలు సకాలంలో డిమాండుకు అనుగుణంగా వెంటనే ద్రవ్యానికి బదులుగా స్వీకరించేవారు. ప్రజలు క్రమంగా బ్యాంకు నోట్లకు అలవాటుపడి వాటిని ప్రత్యామ్నాయంగా మాత్రమే కాకుండా నిజమైన అసలు ద్రవ్యంగా అంగీకరించారు. ఇది ఆయా ప్రభుత్వాలు ఆర్థికవ్యవస్థలో నోట్లను విడుదల చేసే ఏకస్వామ్యపు హక్కును కేంద్ర బ్యాంకులకు (Central Banks) అప్పగించటం వలన అది చట్టపరమైన ద్రవ్యంగా చలామణిలోకి వచ్చినది. ఏ వ్యక్తి కానీ తాను ఉన్నదేశంలో చలామణిలో ఉన్న చట్టపరమైన ద్రవ్యాన్ని వ్యాపార వ్యవహారములలో తిరస్కరించరాదు. భారతదేశంలో రూపాయి చట్టపరమైనది. అదే విధముగా అమెరికా - డాలరు, యు.కె.-పౌండు, జెర్మనీ - మార్కు, జపాను - ఎన్, చైనా యాన్ మొదలగునవి చట్టపరమైన ద్రవ్యంగా చలామణిలో ఉన్నది.



బ్యాంకు ద్రవ్యం:- వ్యాపారం, వాణిజ్య రంగాల అభివృద్ధితో బ్యాంకు మనీ చలామణిలోనికి వచ్చినది. ఉదా: చెక్కులు, డ్రాఫ్టులు, క్రెడిట్‌కార్డ్, డెబిట్‌కార్డు మొదలగునవి. ద్రవ్యం ఒక డిపాజిట్ నుండి మరొక డిపాజిట్‌కు బదిలీ అవుతుంది. అదేవిధముగా చెక్కుల సహాయముతో డిపాజిట్ల నుండి నోట్లు (Cash)గా మారుతుంది. వస్తువుల సేవల కొనుగోలు అమ్మకములలో చెక్కులు ఉపయోగింపబడును.



చెక్ లీఫ్

క్రెడిట్ కార్డు మరియు డెబిట్‌కార్డు:- క్రెడిట్‌కార్డును కలిగి ఇన్నవారు వస్తువులు సేవలను ఆయా వస్తు సరఫరాదారుల నుండి అప్పుగా పొందవచ్చును. క్రెడిట్‌కార్డును ఎలక్ట్రానిక్ మెషీన్ పైన ఒత్తి తీయుట వలన కొనుగోలు చేసేవాడి ఖాతానుండి అమ్మేవాడి



డెబిట్ కార్డు

ఖాతాకు ద్రవ్యం బదిలీ చేయబడును. డెబిట్‌కార్డు కూడా ఇదే విధంగా పనిచేయును. కానీ డెబిట్ కార్డును ఉపయోగించినపుడు ద్రవ్యం కొనుగోలుదారుడి పొదుపు ఖాతానుండి మినహా ఇంచబడును.

ద్రవ్యం - విధులు :- ద్రవ్యపు విధులను క్రింది విధంగా వర్గీకరించవచ్చును.

1. ప్రాథమిక లేదా ముఖ్య విధులు
2. ద్వితీయ విధులు
3. తాత్కాలిక విధులు.

1. **ప్రాథమిక లేక ముఖ్యమైన విధులు:-** ప్రతి ఆర్థిక వ్యవస్థలోనూ ద్రవ్యం నిర్వహించవలసిన ముఖ్యవిధులను క్రింది విధంగా వర్గీకరించవచ్చును.

అ) వినిమయమాద్యం లేక చెల్లింపుల సాధనం:- ద్రవ్యం వస్తువులు, సేవల కొనుగోలుకు మద్యవర్తి సాధనంగా ఉపయోగపడును మార్కెట్‌లోని వస్తుసేవలను కొనుగోలు, వినిమయాన్ని రెండు భాగాలుగా విభజింపబడినది. ప్రథమంగా వస్తువులను మార్కెట్‌లో విక్రయించుట ద్వారా ద్రవ్యం పొందవచ్చును. రెండవది మార్కెట్‌లో ద్రవ్యాన్ని ఉపయోగించి వస్తువులు, సేవలను కొనుగోలు చేయవచ్చును.

ఆ) విలువను లెక్కించే ప్రమాణము:- వస్తువుల సేవల ధరలను ద్రవ్య రూపంలో లెక్కించుటవలన వస్తుమార్పిడి పద్ధతిలోని లోపాలు తొలగింపబడినవి. అన్ని వస్తువుల విలువలను ద్రవ్యరూపంలో వ్యక్తిపరచుట వలన వివిధ వస్తు సేవల మద్య వినిమయపు రేటు (rate of exchange)ను నిర్ణయించుట సులభ సాద్యమయినది.

2. **ద్వితీయ విధులు:-** ముఖ్యమైన మూడు ద్వితీయ విధులు ఏవనగా:-

అ) వివిధ నిర్దిష్ట చెల్లింపులు:- భవిష్యత్తులో చేసే చెల్లింపులు కూడా ద్రవ్యం సహాయంతో చేయవచ్చును. అప్పుచేసే ఒక వ్యక్తి నిర్దిష్ట ప్రమాణమయిన మొత్తం ద్రవ్యాన్ని భవిష్యత్తులో నిర్ణయించిన తారీఖున చెల్లించే ఒప్పందం మీద ద్రవ్యాన్ని అప్పుగా పొందవచ్చును. అదే విధంగా ఒక వ్యక్తి వస్తువులను, సరుకులను వర్తమాన కాలంలో కొనుగోలు చేసి వాటి ద్రవ్యాన్ని భవిష్యత్తులో నిర్ణయించ బడిన తారీఖున చెల్లించవచ్చును.

ఆ) కొనుగోలు శక్తిని భద్రవరచుట లేక విలువను బద్రవరచుట లేక నిలువ చేయుట! వస్తు మార్పిడి పద్ధతిలో వస్తువులను భద్రపరచుట లేక పొదుపుచేయటాన్ని నిరుత్సాహ పరిచారు. ఎందుకంటే కొన్ని వస్తువుల శీఘ్రంగా నసించి పోవును. ద్రవ్యం చలామణిలోకి వచ్చిన తరువాత ద్రవ్యాన్ని భవిష్యత్తుకై భద్రవరచటం

ప్రారంభించబడినది. ఎందుకంటే ద్రవ్యం శీఘ్రంగా నశించిపోఏ వస్తువు కాదు. కానీ ద్రవ్యోల్బణంలో ఏర్పడే మార్పులవలన ద్రవ్యం విలువ పెరగవచ్చును లేక తగ్గవచ్చును. ద్రవ్యం మూలధనపు సేకరణకు కూడా ఉపయోగపడును.

ఇ) విలువను బదిలీ చేయవచ్చును లేక కొనుగోలు శక్తిని బదిలీ చేయవచ్చును: ద్రవ్యం వలన సంపదను, వస్తు సముదాయమును దూర ప్రాంతాలకు, విదేశాలకు బదిలీ చేయటం సాధ్యపడును. దీనివలన కొనుగోలు శక్తి కూడా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి బదిలీ చేయాల్సిన అవసరం ఏర్పడినది. అప్పు ఇవ్వటము, తీసుకోవటము కూడా ద్రవ్యరూపంలో జరుగును. ఈవిధి నిర్వహణలో ఒకే వ్యక్తి తన దగ్గర వ్యర్థంగా ఉన్న ద్రవ్యాన్ని మరొక వ్యక్తికి అప్పుగా ఇవ్వటం వలన వడ్డీని సంపాదించవచ్చును. ద్రవ్యాన్ని అప్పుగా తీసుకున్న వ్యక్తి దానిని ఉత్పత్తికై ఉపయోగించవచ్చును.

3) **తాత్కాలిక విధులు:** ప్రాథమిక, ద్వితీయ విధులతోపాటుగా ద్రవ్యం కొన్ని తాత్కాలిక విధులను కూడా నిర్వర్తించును. అవి ఏవనగా:-

అ) రుణానికి పునాదిగా వ్యవహరించును:- ద్రవ్యం అప్పుకు ఆధారాన్ని ఏర్పరచును, చెక్ పద్ధతి బ్యాంకులలో అప్పులు సృష్టించటానికి అవకాశాన్నిచ్చినది.

ఆ) మూలధనపు ఉత్పాదకతను హెచ్చించును: ద్రవ్యం మూల ధనం రూపంలో వివిద రకాలుగా ఉపయోగపడును. ధనానికి ఉన్న ద్రవ్యరూప లక్షణం (liquidity) పెట్టుబడిని తక్కువ ఉత్పత్తి నిచ్చే ఉపయోగాలనుండి, ఎక్కువ ఉత్పత్తినిచ్చే ఉపయోగాలకు తరలించును.

వివిధ రకాల రుణాలు:

అప్పు అనగా ఇది అప్పును ఇచ్చేవాడు అప్పు తీస్కునే వ్యక్తికి ధనాన్ని పరఫరాచేసి, ప్రతిగా భవిష్యత్తులో వస్తువులు సేవల రూపంలో దాన్ని చెల్లించు విధంగా ఒప్పందం చేసుకొనును.

భారతదేశంలో రెండు రకాలయిన వ్యాపారపు ఉన్నవి అవి ఏవనగా వ్యవస్థాగత రుణరంగం, అవ్యవస్థిత రుణ రంగం. (Formal and informal sector)

1. అవ్యవస్థా రుణ రంగం:- అవ్యవస్థారంగం పద్ధతి, స్వదేశీ రుణ సదుపాయం ప్రాచీన కాలం నుండీ ఉన్నది. పురుషులు, మహాజనులు, సేటులు, షావుకార్లు, వైశ్యులు మొదలగు వారంతా అవ్యవస్థ అయిన బ్యాంకింక్ రంగంలో బ్యాంకర్లుగా పిలువబడుతూ వడ్డీవ్యాపారం చేస్తూ అవసరమైన వారికి రుణసదుపాయాలు చేస్తున్నారు. వారందరూ చాలాకాలంగా వడ్డీవ్యాపారం చేస్తున్నారు. వారితో పాటుగా, స్నేహితులు, బంధువులు, వ్యాపారులు, ఉద్యోగులు కూడా రుణ సహాయం చేస్తున్నారు.

19వ శతాబ్దం మధ్యకాలం వరకూ స్వదేశీ బ్యాంకులు రుణ సదుపాయాలలో ముఖ్యమైన పాత్రవహించేవి. యూరప్ బ్యాంకర్, ప్రవేశించి దేశీయ బ్యాంకర్ల ఏకస్వామ్యాన్ని భంగపరిచారు. విదేశీ బ్యాంకర్లు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని కూడా పొందినాయి. ఆతరువాత కూడా వడ్డీవ్యాపారులు రుణ సౌకర్యాలను కల్పించటములో ముఖ్య పాత్రవహించేవారు. స్వాతంత్రానంతరము ప్రభుత్వము రుణవ్యవస్థను వడ్డీవ్యాపారుల కబంద హస్తాలనుండి విముక్తి చేయటానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేసినది. 1969 సం.లో ప్రభుత్వం 14 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసినది. 1980లో 6 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసినది. గ్రామీణప్రజల రుణం అవసరాలను తీర్చటానికై ప్రాంతీయ రూరల్ బ్యాంకులను గ్రామీణ ప్రాంతాలలో స్థాపించినది. కానీ దురదృష్టవశాత్తూ ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రుణ సదుపాయాలూ కల్పించుటలో వడ్డీవ్యాపారులదే పైచేయిగా ఉన్నది.

వడ్డీవ్యాపారాలు గ్రామీణ, మరియు పట్టణ ప్రాంతాల్లో చిన్నమొత్తాలలో అప్పులు తీసుకునే పేదవారికి సులభంగా అందుబాటులో ఉంటారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో వడ్డీవ్యాపారాల ప్రాబల్యం ఎక్కువగా ఉన్నది. వారు ప్రాబల్యం ఎక్కువగా ఉన్నది. వారు దరఖాస్తు (applicaton) మీద సంతకం చేయించుకొని వెంటనే రుణాన్ని దరఖాస్తుదారుడికి (applicant) అందజేస్తారు. అయితే ఈ వడ్డీ వ్యాపారులు ఎక్కువ మొత్తాలలో వడ్డీని వసూలు చేస్తారు. ఒక్కొక్కసారి వడ్డీ వ్యాపారులు వారానికి ఇంత లేక / రోజుకు ఇంత అని వడ్డి విధిస్తారు. వడ్డీశాతము అప్పుతీసుకునే వాడి అవసరాన్ని బట్టి 24 నుండి 100 దాకా వడ్డీ విధించబడును. చాలామంది అప్పులు తీసుకున్న వారు రుణపు వలలో ఇరుక్కుని పెరుగుతున్న వడ్డీని చెల్లించలేక పోతారు.

2. సంస్థాగత రుణం లేక నిర్దిష్టమైన రుణం:- సంస్థాగత రుణ రంగంలో బ్యాంకులు, కో ఆపరేటివ్ సంస్థలు ఉండును. వారు మితిమీరిన వడ్డీరేటును విధించరు. వాటి ఉద్దేశ్యం కేవలం లాభాలు గడించటం మాత్రమే కాదు, సమాజానికి ఉపయోగకారిగా ఉండటము కూడా. వాటి కార్యకలాపాలు రిజర్వ్ బ్యాంకు అజమాయిషీకి లోబడిఉండును.

బ్యాంకులు - డిపాజిట్లు :- ఆర్థికాభివృద్ధి సాధించటంలో బ్యాంకులు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. **బ్యాంక్** అన్న పదానికి మూలాధారం గురించి ఏకాభిప్రాయం లేదు. ఇంగ్లీషు పదం **బ్యాంక్** అన్నది ఇటలీభాష **బ్యాంకో** (Banco) పదం నుండి గ్రహించబడినది అని కొందరు నమ్ముతారు. బ్యాంక్ అంటే బెంచ్ (Bench) అని అర్థం. మరికొందరు ఇది జర్మనీ భాష బ్యాంక్ (Bank) అన్న పదం నుండి వచ్చింది అంటారు. **భాగస్వామ్యనిధి** లేక **సామాన్య నిధి** అని దీని అర్థము.

1949లో వచ్చిన భారతీయ బ్యాంకుల నియంత్రణ చట్టం నిర్వచనం ప్రకారం 'భారత దేశంలో బ్యాంకింక్ కార్యకలాపాలు నిర్వహించు ఏ కంపెనీ అయినా బ్యాంకింగ్ కంపెని అని పిలువబడును. బ్యాంకింక్ అనగా ''రుణాన్ని మంజూరు చేసే లేక పెట్టుబడిని సమకూర్చే

ఉద్దేశ్యంతో ప్రజలనుండి ద్రవ్యాన్ని డిపాజిట్లుగా స్వీకరించటము, డిమాండు చేసినప్పుడు వారికి ఆద్రవ్యాన్ని తిరిగి చెల్లించటము లేక చెక్కులు, **డ్రాఫ్టులు**, ఆర్డర్ రూపంలో విత్‌డ్రా చేసుకునే అవకాశాన్ని ఇవ్వడము''

బ్యాంకుల ప్రాముఖ్యత:- ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర చాలా ముఖ్యమైనది బ్యాంకులు **ఆకర్షణీయమైన వడ్డీలను** ఇవ్వటంద్వారా ప్రజలనుండి పొదుపులను సేకరిస్తున్నాయి. పెట్టుబడి సేకరణలో సహాయం చేస్తున్నాయి. బ్యాంకులు చెక్కు పద్ధతిద్వారా సులభమార్గాన చెల్లింపులు చేయుటకు అవకాశాన్ని కల్పిస్తున్నాయి. బ్యాంకులు స్థిర డిపాజిట్లకు ఎక్కువ వడ్డీరేటును చెల్లించుచున్నవి. బ్యాంకులు అప్పులు **తీసుకునేవారికి** మార్కెట్‌లో ఉన్న వడ్డీరేటు ప్రకారం **వడ్డీని** విధించి సహాయపడును. బ్యాంకులు వ్యవసాయ అభివృద్ధికి, పరిశ్రమలు, సేవల అభివృద్ధికై సహాయపడును. అంతేకాక బిల్స్ ఆఫ్ ఎక్స్ఛేంజ్ (Bills of exchange)కు **డిస్కౌంట్లను** ఇవ్వును. ఇంకా డిమాండు డ్రాఫ్టు (Demand drafts) క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులను విడుదల చేయును. బ్యాంకులు పేర్లపై ద్రవ్యాన్ని పెట్టుబడిగా పెడ్తాయి. ఈ విధంగా బ్యాంకులు వ్యాపార రుణాలను సృష్టించటంలో ప్రముఖ పాత్రను వహిస్తున్నవి.

వివిద రకాల బ్యాంకులు:- బ్యాంకులలో చాలా రకాలు ఉన్నవి. ప్రతి బ్యాంకూ సాధారణంగా ఒక ప్రత్యేకమైన వ్యాపారంలో విశిష్టతను కల్గి ఉం ఉండును.

1. **పరిశ్రమల బ్యాంకులు:-** ఇండస్ట్రియల్ బ్యాంకులు పరిశ్రమలకు అవసరమైన స్వల్పకాల, దీర్ఘకాల రుణాలను సమకూర్చును. ఈ బ్యాంకులు దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేసి పరిశ్రమలకు అవసరమైన స్థిర మూలధనాన్ని సమకూర్చును. ఉదా: ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్, పరిశ్రమల రుణ మరియు మూలధన సంస్థ, IDBI, అనేక రాష్ట్ర ఆర్థిక సంస్థలు.
2. **వినిమయ బ్యాంకులు:-** ఈ బ్యాంకులు దేశ విదేశీ వ్యాపారానికి అవసరమైన ధన సహాయము, విదేశీ మారక ద్రవ్యాన్ని మంజూరు చేయును. ముఖ్యమైన రుణ సాధనము బిల్ ఆఫ్ ఎక్స్ఛేంజ్ మరియు వీటి ముఖ్యామైన విధులు విదేశీ బిల్లులను డిస్కౌంట్‌చేయుట, సేకరించుట, అంగీకరించుట. ఈ బ్యాంకులు సాధారణ బ్యాంకు వ్యాపారాన్ని కూడా చేయును కానీ దాని పాత్ర తక్కువ.
3. **సేవింగ్స్ బ్యాంకులు:-** ఈ బ్యాంకులు ప్రజలలో ముఖ్యంగా తక్కువ ఆదాయవర్గాల వారిలో కూడా పొదుపు ప్రవృత్తిని ప్రోత్సహించును. ఈబ్యాంకులు చిన్న పొదుపు మొత్తాలను వ్యక్తులనుండి సేకరించును. ఈ బ్యాంకులు అమెరికా, యూరప్ దేశాలలో కూడా ఉన్నవి. భారతదేశంలో సేవింగ్స్ బ్యాంకు వ్యాపారాన్ని పోస్టాఫీసులు, వాణిజ్య బ్యాంకులు కూడా నిర్వహిస్తున్నారు.

4. **సహకార బ్యాంకులు:** సహకార బ్యాంకులు సహకారం అన్న లక్షణంపై ఆధారపడి పనిచేస్తాయి. ఈబ్యాంకులు కో-ఆపరేటివ్ సొసైటీ చట్టం పేరుమీద రిజిస్టరు చేయబడినవి. ఈ బ్యాంకులు వాటి కార్యకలాపాలు వాటి ఖాతాదార్లకు మాత్రమే పరిమితం చేశాయి. ఈ బ్యాంకులు ఖాతాదార్లనుండి డిపాజిట్ల సేకరణ, పరిమితమైన వడ్డీరేట్లకు ఋణ సదుపాయాన్ని కల్పించటం చేయును.

5. **భూమి తనఖా బ్యాంకులు:-** ఈ బ్యాంకులు కూడా సహకార బ్యాంకులయినవి. ఈ బ్యాంకులు దీర్ఘకాలిక రుణాలను వ్యవసాయదారులకు, భూమి పునరుద్ధరణ, నీటిపారుదల సౌకర్యాలు, కాలువలు కట్టడానికి వ్యవసాయకట్టడాలు మొదలగు వాటికై మంజూరు చేయును.

వాణిజ్య బ్యాంకుల డిపాజిట్లు:- డిపాజిట్ల సేకరణ వాణిజ్య బ్యాంకుల ముఖ్య లక్షణం. ముఖ్యమైన డిపాజిట్ల రకాలు ఏవనగా కరెంటు ఖాతా (current accounts) డిపాజిట్ సేవింగ్స్, పొదుపు ఖాతా డిపాడిట్లు (Savings account deposit) స్థిరమైన, వాయితా పద్ధతి డిపాజిట్లు

ప్రస్తుత ఖాతా డిపాజిట్లు:- కరెంటు అకౌంట్లు సాధారణంగా వ్యాపార సంస్థలు, వ్యాపారస్తులు ప్రభుత్వ అధికారులు తెరుస్తారు వారు జిపాజిట్లను తెరవటానికి కారణం. వడ్డీ సంపాదనకంటే ఎక్కువగా చెక్కుల రూపంలో ద్రవ్యాన్ని చెల్లించటానికి సౌలభ్యంగా ఉంటుంది.

పొదుపు ఖాతాలు:- ఖాతాదార్లు తమ ప్రస్తుత ఆదాయం **నుండి** ద్రవ్యాన్ని పొదుపుచేయటానికై ఈఖాతాలు తెరుస్తారు. ఖాతాదార్లు తమకు అవసరమైనపుడు ద్రవ్యాన్ని తమ ఖాతా నుండి పొందవచ్చును (withdraw) బ్యాంకులు కూడా ఈ తరహా సేవింగ్స్ డిపాజిట్లపై తక్కువ వడ్డీలను కూడా తమ ఖాతాదార్లకు ఇచ్చును.

స్థిరమైన డిపాజిట్లు:- స్థిరమైన ఖాతాలు ఎవరైతే వారి అసలు (Principal) సురక్షితంగా ఉండి ఎక్కువ లాభాలు పొందాలి అనుకుంటారో వారి కొరకు ఏర్పరచబడినవి. స్థిరమైన డిపాజిట్లను వాయిదా డిపాజిట్లుగా కూడా వ్యవహరించెదరు. ఎందుకంటే ఒక స్థిరమైన కాల పరిమితిలో అవిస్థిరంగా ఉండును.

భారతీయం రిజర్వ్ బ్యాంకు (RBI) భారతీయ రిజర్వ్ బ్యాంకు సెంట్రల్ బ్యాంకుగా ఉన్నది. ఇది ఏప్రిల్ మొదటి తారీఖు, 1935లో స్థాపించబడినది. ఇది ప్రారంభంలో షేర్లు కలిగిఉన్నవారి (share holders) బ్యాంకుగా ఉండేది. జనవరి 1949లో జాతీయం చేయుబడినది. అప్పటినుండి భారత ప్రభుత్వం అధీనంలో ఉండి పనిచేయుచున్నది.



భారతీయ రిజర్వ్ బ్యాంకు

మీకిది తెలిసుండనీ :

భారతీయ రిజర్వ్ బ్యాంకు ఉపోద్ఘాతంలో రిజర్వ్ బ్యాంకు కార్యకలాపాలను ఈవిధంగా **వర్ణించబడినది**-'' బ్యాంకు నోట్ల విడుదలను అదుపులో ఉంచి, భారతదేశపు ద్రవ్య సంబంధమైన **స్థిరత్వాన్ని** సంరక్షించు దృష్టితో రక్షణ కల్పించుట, మరియు సామాన్యంగా దేశపు ద్రవ్య, రుణ వ్యవస్థలను నిర్వహించుట.

కేంద్రబ్యాంకు లేక RBI విధులు:-



నోట్ల ముఖ విలువ

1) **నోటు చలామణిలో ఏకస్వామ్యం:-** RBI రూ.2 మరియు దానికంటే ఎక్కువ విలువను కల్గిన నోట్లను ముద్రించి చలామణిలోనికి తెచ్చే ఏకస్వామ్యపు హక్కును పొందినది. అది రూ.2, 5, 10, 20, 50, 100, 500 మరియు 1000 మౌలిక విలువను కల్గిన నూట్లను ముద్రించి చలామణి చేస్తుంది. ఒక్కరూపాయి నోటును ప్రభుత్వపరంగా RBI ముద్రించి చలామణిలోనికి తీసుకు వస్తున్నది. అది కూడా ఒక్క రూపాయి నోటును చలామణిలోనికి తెచ్చే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఉన్నది.

2) **ప్రభుత్వపు బ్యాంకుగా విధులు:-** RBI కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వపు డిపాజిట్లను స్వీకరించును. ఇది ప్రభుత్వం తరపున ద్రవ్యాన్ని పన్నుల రూపంలో, ఇతర ధరలరూపంలో వసూలు చేస్తుంది. ఇది ప్రత్యేకమైన సూచనల ప్రకారం ప్రభుత్వం తరపున ప్రజలకు ద్రవ్యాన్ని చెల్లిస్తుంది. ప్రభుత్వపు రుణ పత్రాలను, ట్రెజరీ బిల్లులను జారీచేయును. RBI ఆర్థిక విషయాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా కూడా పనిచేయును.

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు RBI మార్గాలు మరియు సాధనాలు అడ్వాన్సులను విస్తరించును. WMA అన్నది వ్యాపార బ్యాంకు రుణం కాదు. ఈ సౌకర్యం ఆదాయ సేకరణ, ఆదాయపు ఖర్చుల మద్య తాత్తాలికంగా ఏర్పడిన అసమతల్యాన్ని సరిదిద్దును. గరిష్ట పరిమాణం, సమయం గల్గిన అడ్వాన్సులు RBI మరియు సంబందించిన ప్రభుత్వల ఒప్పందాలకు లోబడి ఉండును.

3) **జాతీయ క్లియరింగ్ హౌస్:-** RBI బ్యాంకుల తీర్మానాలకు ఆర్థిక వ్యవహారాలకు క్లియరింగ్ హౌస్‌గా పనిచేయును. ఈ విధి బ్యాంకుల మద్యగల అంతర్గత సమస్యలను పరిష్కరించును. రుణ సదుపాయములను అదుపులో ఉంచును. RBI వ్యాపారబ్యాంకులు

సృష్టించే రుణ విస్తరణను అదుపులో వుంచును. ఈ రుణాల విస్తరణ ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిస్థితికి అనుగుణవుుగా ఉండునట్లుగా చర్యలు తీసుకొనును. RBI పరిమాణాత్మక, గుణాత్మక పద్ధతుల ద్వారా రుణ వ్యాప్తిని అదుపులో ఉంచును.

> **మీకిది తెలిసుండనీ**
> - చాలా పురాతన కేంద్ర బ్యాంకు స్వీడన్‌లోని రిక్సీ బ్యాంక్, ఇది 1668 లో స్థాపించబడినది.
> - బ్రిటన్‌కు చెందిన కేంద్ర బ్యాంకు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండును 1694 లో స్థాపించారు.
> - యు.ఎస్.ఎ కి చెందిన కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ను 1913 లో స్థాపించారు.

విదేశీ మారక ద్రవ్యపు నిల్వలకు రక్షణ కల్పించును. RBI విదేశీ మారకద్రవ్యపు నిలువలకు రక్షణ కల్గించును. సక్రమమైన విదేశీ మారకద్రవ్య నిల్వలు విదేశీమారక ద్రవ్యపురేటును పడిపోకుండా లేక తగ్గకుండా నిర్వహిస్తుంది. RBI పరిస్థితులకు అనుగుణంగా విదేశీ మారక ద్రవ్యంలో వచ్చే హెచ్చుతగ్గులను తగ్గించుటకు విదేశీ మారకద్రవ్యాన్ని కొనటం, అమ్మటం చేయును.

6) **ఆర్థిక గణాంక వివరాలను, ఇతర సమాచారాన్ని ప్రకటించును.** RBI ఆర్థశాస్త్రం, ద్రవ్యపు లావాదేవీలకు సంబందించిన గణాంక వివరాలను నియమిత కాలంలో ప్రకటించును.

7) **ఆర్థిక అంకెల అంశాలు:** అంతేకాక చలామణిలో ఉన్న కరెన్సీ నోట్ల గురించి, మూలధనం, ఆదాయపు పరిస్థితులు, రాష్ట్ర ప్రభుత్వపు రాబడి, గణాంక వివరాలకు సంబందించిన కరపత్రాలు, భారత ఆర్థిక వ్యవస్థ మొదలగు వాటి గురించి నివేదికను ప్రకటించును.

8) **బ్యాంకింగ్ అలవాట్లను ప్రజలలో పెంపొందించును:-** RBI సంస్థాగత పొదుపును, బ్యాంకింగ్ అలవాట్లను పెంపొందించుటకై దేశంలో బ్యాంకు శాఖలు లేని మారుమూల ప్రాంతాల్లో కూడా బ్యాంకులను విస్తరించి ప్రజలకు సహాయపడుచున్నవి.

9) **వ్యవసాయానికి సమకూర్చే సదుపాయాలు:-** RBI పరోక్షంగా ద్రవ్య సహాయం, ఋణ సౌకర్యాలను వ్యవసాయదారులకు క్రమం తప్పకుండా కల్పించుచున్నది. NABARD ద్వారా దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణసదుపాయములను వ్యవసాయ రంగంపై ఆధారపడిన వారికి దానికి సంబందించిన కార్యకలాపాలలో నిమగ్నమయిన వారికి, అందించుచున్నది.

భారత దేశపు ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అభివృద్ధి వ్యూహంలో RBI ప్రముఖ పాత్రను వహించుచున్నది. భారత రిజర్వ్ బ్యాంకు గణాంక వివరాల సేకరణ, సమగ్రమైన ఆర్థిక పరిశోధన, విజ్ఞానము, జ్ఞాన ఆర్జునను పంచుకోవటము మొదలగు విషయాల్లో RBI ఒక సుసంపన్నమైన సాంప్రదాయాన్ని కల్గి ఉన్నది. RBI తీస్కునే సక్రమమైన సరి అయిన చర్యలు దేశం ఎదుర్కొనే ఎన్నో ద్రవ్యానికి సంబందించిన సమస్యలనుండి రక్షింపబడటానికి సహాయ పడుచున్నవి.

అభ్యాసాలు

I ఈకింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి:

1) భారత దేశపు రూపాయి __________ ప నుండి వచ్చినది
2) చెక్కులు __________ ద్రవ్య సాధనాలు
3) విదేశీ మారక ద్రవ్యాన్ని నిర్వహిస్తున్న బ్యాంకులు __________ అని అంటారు.
4) భారత దేశపు ద్రవ్యం __________
5) జపాన్ దేశపు ద్రవ్యం __________
6) భారత ప్రభుత్వం 14 వాణిజ్య బ్యాంకులను__________ లో జాతీయం చేసినది.

II క్రింది ప్రశ్నలకు గుంపులతో చర్చించి సమాధానాలు రాయండి:

1) వస్తు మార్పిడి పద్ధతి అనగానేమి?
2) ద్రవ్యం సాధనాలను పేర్కొనండి
3) భారతదేశపు కేంద్ర బ్యాంకు ఏది?
4) ద్రవ్యం విధులను వివరించండి
5) వివిధ రకాలయిన బ్యాంకులను పేర్కొనుము
6) **భారతీయ రిజర్వ్ బ్యాంక్ కార్యాలు** వివరించండి

III ప్రణాళిక కార్యకలాపం:

1) ద్రవ్యం పరిణామం గురించి చిత్రపటాల సహాయంతో వివరించండి

IV కార్యకలాపం:

1) వాణిజ్య బ్యాంకుల విధుల గురించి, నిజమైన పరిశీలనతో ఒక నివేదిక తయారుచేయండి.
2) మీకు దగ్గరలోని బ్యాంకును సందర్శించి అది ఏఏ పనులు నిర్వహిస్తున్నదో వీక్షించి, గుర్తించండి.

*****

అధ్యాయం - 4

శ్రమ-ఉద్యోగం

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- శ్రమ ప్రాముఖ్యత మరియు దానిలోని రకాలు
- శ్రమ విభజన వలన కల్గు లాభనష్టాలు
- ఉత్పాదక మరియు అనుత్పాదక శ్రమ
- సమాజంలో స్త్రీ పాత్ర మరియు స్త్రీ - పురుషుల అసమానత
- ఉద్యోగం, మరియు దానిరకాలు

శ్రమ అతిముఖ్యమైన అవిభాజ్యమైన ఉత్పాదక కారకము వివిధ రకాల వృత్తులలో వివిధ రకాలశ్రమ అవసరమవుతుంది. భూమి, పెట్టుబడితో పాటుగా శ్రమకూడా ఒక ముఖ్యమైన ఉత్పాదక కార్యక్రమం. శ్రమ సహాయం లేనిదే ఏ ఉత్పత్తి కూడా సాధ్యపడదు. మానవులు శ్రమించి పనిచేయకపోతే ఎంత గొప్ప ప్రకృతి సంపద, మూలధనం ఉన్నాకూడా సంపదను ఉత్పత్తి చేయటము అసాధ్యం.

- బాల కార్మికుల, వెట్టిచాకిరీ పద్ధతుల నిర్మూలనకై చేసిన శాసనాలు

మీకు తెలిసుండనీ : శ్రమ అర్థం శ్రమ అనగా వస్తుసేవలను ఉత్పత్తి చేయటానికై మానసిక లేక శారీరకంగా పనిచేసే సామర్థ్యం. ఈసందర్భంలో కేవలం మానవుల శ్రమను మాత్రమే ప్రస్తావించుచున్నాము. జంతువుల శ్రమను, శ్రమ అని అనుకోరాదు.

బ్రతకటానికి కావలసిన సంపాదనను పొందటానికై చేసే మానసిక, శారీరక ప్రయత్నాలన్నీ కలిపి శ్రమగా పరిగణించవచ్చును. ఎవరైనా వారి సంతోషానికి లేక, వేరేవారిపై జాలితోనో పనిచేస్తే దానిని శ్రమగా పరిగణనలోనికి రాదు. ఒక నర్సు జీతాన్ని ఆశించి ఆసుపత్రిలో చేసే సేవలు శ్రమగా పరిగణించవచ్చును. అయితే ఒక తల్లి తన పిల్లలకు అనారోగ్యంగా ఉన్నపుడు చేసే సేవలను శ్రమ అని అనరాదు.

మీకు తెలిసుండనీ

"సంతోషాన్నిచ్చే పని కాకుండా వస్తువుల దృష్టితో మానసిక, మరియు దైహిక ప్రయత్నాన్ని పూర్తిగా కానీ, కొంత మాత్రంకానీ చేస్తే దానిని శ్రమ అని అందురు" -

ఆల్‌ఫ్రెడ్ మార్షల్

శ్రమ - ముఖ్య లక్షణాలు

1. శ్రమను శ్రామికుడి నుండి విడదీయలేము.
2. శ్రమను ప్రోగుచేయలేము
3. శ్రమ సప్లంతు కాలానుగుణంగా మారుతూ ఉండును.
4. శ్రమ సామర్ధ్యంలో వ్యత్యాసాలు ఉన్నవి
5. శ్రమ చైతన్యంతో కూడినది.
6. శ్రమ తక్కువ చలనాన్ని కల్గి ఉంటుంది.

శ్రమ ప్రాముఖ్యత :- శ్రమ ఉత్పదకా సామర్థ్యాన్ని కల్గిన ఉత్పత్తి కారకము, శ్రమకు ఉత్పాదనా సామర్థ్యం ఉన్నందుకు మాత్రమే దీనిని ముఖ్యమైనదిగా పరిగణించలేదు, కానీ శ్రమ ఇతర ఉత్పాదక కారకాలను చైతన్యంవంతంచేసి వాటిని ఉత్పత్తి కార్యకలాపములలో పాల్గొనేలా చేస్తుంది. కనుక శ్రామికశక్తి అన్నది ఒక దేశములోని 15 నుండి 60 సం. వయస్సు కల్గిన జనాభా వర్గం మీద ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కల్లిన పిల్లలు, 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు ఉత్పాదక వయస్సు కల్గిన పిల్లలు, 60 సం. పైబడిన వృద్ధులు ఉత్పాదక కార్యక్రమంలో పాల్గొనలేదు. భారతదేశంలో 2011 సంవత్సరం లో దేశ జనాభాలో 40 శాతము శ్రామిక శక్తిగా ఉండినది.

శ్రమ - రకాలు: శ్రమ అనేక రకాలుగా వర్గీకరింపబడును.

1. **పని స్వరూపము:** శారీరక, మానసిక శ్రమ
2. **ప్రావిణ్యత నైపుణ్యం:** నైపుణ్యం కల్గిన, తక్కువ నైపుణ్యం కల్గిన, నైపుణ్యం లేని శ్రామికులు
3. **శిక్షణ:** వృత్తిపరంగా మరియు పరిపాలనాపరంగా శిక్షణ పొందిన శ్రామికులు.
4. **ఆదాయ సంపాదన:** ఉత్పాదకత కల్గిన, అనుత్పాదక శ్రామికులు.

శమ విభజన Division of Labour:-

శ్రమవిభజన మానవాళి పుట్టినప్పటి నుండీ అమలులో ఉన్నది. పురాతన యుగంలో కూడా స్త్రీ పురుషుల మద్య ప్రాథమిక స్థాయిలో శ్రమ విభజన ఉండేది. పురుషులు వేట, చేపలు పట్టటం చేస్తే, స్త్రీలు వంటచేసి బట్టలు నేసి, పిల్లల ఆలనా పాలనా చూసేవారు.

శ్రమ విభజనను ప్రవేశపెట్టుట వలన, వివిధ భాగాలను తయారు చేసేపని అనేకమంది శ్రామికులకు ఇవ్వడం జరుగును. ఏ నవీన ఆర్థిక వ్యవస్థలో అయినా శ్రమ విభజన ఒక ముఖ్య లక్షణంగా ఉంటుంది.

మీకు తెలిసుండనీ :- ఆడమ్ స్మిత్ వివరణ : ఆడమ్‌స్మిత్ అర్థశాస్త్ర పితామహుడు. 'అతడు తమ దేశాల సంపద (1776)' అన్న గ్రంధాలో రచించిన వ్యక్తి. అతడి ఈ ఉపోద్ఘాతంలో శ్రమవిభజనను ప్రవేశపెట్టటం వలన కల్గే లాభాలను సోదారహణంగా వివరించినాడు. "ఒక గుండు సూదిని తయారు చేసే పనిలో - ఒకరు తీగను లాగితే, మరొక వ్యక్తి దానిని నిలువుగా చేస్తాడు, మూడవ వ్యక్తి దాన్ని కత్తిరిస్తాడు. నాల్గవ వ్యక్తి దాని చివరను చూపుగా చేయును, అయిదవ వ్యక్తి దాని తలభాగాన్ని తయారుచేయటానికై ఆతీగను సాన పట్టుతాడు. చివరికి గుండు సూది తయారు అవుతుంది. ఆడమ్ స్మిత్ ప్రకారం, శ్రమవిభజనను ప్రవేశ పెట్టటం వలన, 10 మంది కలిసి ఒక రోజుకు 4,800 గుండుసూదులను తయారు చేయగా, శ్రమవిభజన, నైపుణ్యం లేనివారయితే, ఒక వ్యక్తి ఒక రోజుకు కేవలం 10 గుండు సూదులను మాత్రమే తయారు చేయగలడు.

శ్రమవిభజన వలన కల్గేలాభాలు:

1. **శ్రామిక సామర్థ్యం:-** ముఖ్యమైన ప్రాధమిక లాభం ఏదనగా శ్రమవిభజనవలన శ్రామిక సామర్థ్యం పెరుగును.
2. **నాణ్యమైన ఉత్పాదన:-** శ్రామిక సామర్థ్యం పెరుగుటవలన ఉత్పత్తి ప్రమాణం పెరగటంతో పాటుగా, నాణ్యత గల వస్తువులు సేవలను కూడూ ఉత్పత్తి చేయవచ్చును.
3. **లాభం:-** ఉత్పత్తి ప్రమాణం, పరిమాణం పెరగటం అపారమైన లాభాలు వచ్చును.
4. **సగటు ఖర్చు:-** శ్రమ విభజనను ప్రవేశ పెట్టుటవలన ఉత్పత్తి పెరిగి, ఒక వస్తువును ఉత్పత్తి చేసే సగటు ఖర్చు తగ్గి, వినియోగదారులు వస్తువులను సరసమైన ధరలకు కొనుగోలు చేస్తారు.
5. **పరిశోధన మరియు అభివృద్ధి:-** శ్రమవిభజనను ప్రవేశపెట్టుట వలన దీర్ఘకాలంలో పరిశోధన చేసి క్రొత్త రకాలయిన వస్తువులను కనుగొనడానికి వీలవుతుంది.

శ్రమ విభజన వలన కలిగే నష్టాలు:-

1. **పనిలో విసుగు:-** శ్రమ విభజన వలన శ్రామికులు ఒకే పనిని, ప్రతిరోజూ, అదే సమయాన, పదేపదే చేయవలసి రావటము వలన, కొంత కాలమయిన తరువాత విసుగు కల్గును.
2. **బాధ్యత లేక పోవుట:-** వస్తువుల నాణ్యత సరిగా లేక పోతే - బాధ్యత ఎవరిదీ కాకుండా పోతుంది.
3. **పరస్పరం ఆధారపడటం పెరుగును:-** ఉత్పత్తి కార్యకలాపము విభజింపబడి, ఒక్కొక్క భాగం వేరేవేరే కార్మికులు నిర్వహించటం వలన అది వారిమధ్య పరస్పరం ఆధారపడటానికి ఎక్కు అవకాశాన్ని కల్పిస్తుంది.

4. నిరుద్యోగం:- శ్రమ విభజన వలన కార్మికులు ఒక వస్తువు తయారీలో ప్రవీణులవుతారు కానీ ఏదైనా కారణం వలన మొత్తం పూర్తి వస్తువు తయారీలో కాకుండా ఆవస్తువులో ఒక చిన్న భాగం తయారు చేయటంలో మాత్రమే ప్రావీణ్యతను సంపాదిస్తారు. దీనివలన వారు ఏదైనా కారణం వలన ఉద్యోగం నుండి తొలగించబడితే, ఆవ్యక్తి తిరిగి అదే రకమైన వస్తుత్పత్తిని చేసే పరిశ్రమలో, అట్లాంటి విభాంగలోనే ఉద్యోగం వెతుక్కోవలసి వస్తుంది. అంతేకాక, అట్లాంటి అదే రకమైన పని లభించేవరకు ఆ వ్యక్తి నిరుద్యోగుడిగా ఉండవలసి వస్తుంది.

5. వర్గ సంఘర్షణ:- శ్రమవిభజన వలన దీర్ఘకాలిక భారీ ఉత్పత్తి సాధ్యపడుతుంది. దీనివలన ఉత్పత్తి దారులు ఎక్కువ లాభాలు పొంది ధనిక వర్గంగా మారతారు. కార్మికులకు అతి తక్కువ వేతనాలను చెల్లించెదరు. దీనివలన సమాజం ధనిక, పేద వర్గాలుగా విభజింపబడుతుంది.

కార్మికులలో స్త్రీ పురుష నిష్పత్తి (Gender dimention of labour) :- స్త్రీలలో 30% మంది గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులుగా పనిచేస్తుండగా 20% పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. స్త్రీ కార్మికశక్తి, పురుషులతో పోల్చినపుడు తక్కువగా ఉన్నది. అయితే పూర్తి కార్మిక శక్తిలో, స్త్రీ కార్మికశక్తి సంఖ్య క్రమేణా పెరుగుచున్నది. దేశ ప్రగతికి పురుషులతో సమానంగా స్త్రీలు కూడా చాలా ముఖ్యం. ఆర్థికాభివృద్ధితో పాటుగా స్త్రీలు కూడా దేశ ప్రగతి నిర్మాణంలో ఒక శక్తిగా మారుతున్నారు. అయితే, దురదృష్టకరమైన విషయం ఏమిటంటే స్త్రీ కార్మికుల ఆర్థిక, సాంఘిక స్థాయి మనదేశంలో అభివృద్ధి చెందటం లేదు, ఏదో ఒక విధంగా స్త్రీలు సమాజంలో స్త్రీలు దోచుకోబడుతున్నారు.



వివిధ క్షేత్రాలలో మహిళలు

2011 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారము, భారతదేశంలో 587 మిలియన్ల స్త్రీలు ఉన్నారు. దేశంలో స్త్రీ పురుషుల మధ్య తారతమ్యాలు. అసమానత ఎక్కువగా ఉన్నది. (లింగబేదం) ప్రభుత్వం కూడా బడ్జెట్ (ఆదాయ, వ్యవసాయపట్టిక)లో స్త్రీల అభివృద్ధికై కొంత మొత్తాన్ని కేటాయించటకు తీర్మానించినది.

లింగ భేదం :- లింగ భేదం అన్నపదం స్త్రీలు పరుషులతో సమానంగా అవకాశాలా లభించక, ఆర్థికంగా వెనుకబడి ఉండటాన్ని సూచిస్తుంది. ఎప్పుడయితే స్త్రీలకు పురుషులతో సమానంగా అవకాశాలు లభించవో, ఆపరిస్థితిని లింగ అసమానత (gender ineuqality) అని అందురు.

భారత దేశంలో స్త్రీ పురుషుల మధ్య ఎంతో అసమానత ఉన్నది. స్త్రీలు ఎన్నో సందర్భాలలో పురుషులకంటే తక్కువగా చూడబడతారు. ఉదా: స్త్రీ పురుషనిష్పత్తి, అతితక్కువ అక్షరాక్షత, తక్కువ రోజులు పనిచేయగల్గటం, తక్కువ స్థాయిలో ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొనుట, పురుషులతో పోల్చితే పైస్థాయి ఉద్యోగాలు (IAS, IPS, IFS services) తక్కువమంది మహిళలు మాత్రమే నిర్వహించుట, విధానసభ, లోక్‌సభలలో స్త్రీ సభ్యుల సంఖ్య చాలా తక్కువగా ఉండటం మొ.నవి. ఇంటా, బయటా, కూడా స్త్రీలమీద అత్యాచారాలు కొనసాగుచున్నవి. బాల్యవివాహాలు, చిన్నవయస్సులోనే గర్భం ధరించుట మొదలగునవి తగ్గినా కూడా ఇంకా ఈదురాచారాలు కొనసాగుతునే ఉన్నవి.

స్త్రీలు పరుషులకంటే ఎంతో ఎక్కువ పనిభారాన్ని మోస్తున్నారు. స్త్రీలు ఇంటిబాధ్యతను ఎక్కువగా నిర్వహిస్తూ, శ్రమ మార్కెటోలో ప్రవేశించుటవలన వారిపై పనిభారంద పెరిగినది. ఈ ద్వి పాత్ర వలన వారు చేసే పనిని సామాజిక శాసనాల్లో కానీ, అంకెలలో కానీ గుర్తించలేదు.

ఉత్పాదక శ్రమ:- ఉత్పాదక శ్రమ అనగా ప్రయోజనంతో పాటుగా, సంపాదనను కూడా ఇవ్వగల శ్రమ. సాంఘింక విద్రోహచర్యలు ఉత్పాదక శ్రమగా పరిగణింపబడవు. ఎందుకంటే అలాంటి చర్యలు ఇతరుల సంపదను దోచుకోవటానికి చేయబడేవి. ఆడమ్‌స్మిత్ ప్రకారం ఏ శ్రమ అయితే భౌతిక వస్తువులను, ఆస్థిపాస్తులను సృష్టించటానికి ఉపయోగపడుతుందో అలాంటి శ్రమను ఉత్పాదక శ్రమగా పరిగణించాలి.''

పునరుత్పాదక శ్రమ:- ఇంట్లో చేసే పనిని పునరుత్పాదక శ్రమ అని అంటారు. దీనిని గృహశ్రమ అని కూడా పిలువవచ్చును. ఇది ప్రతిఫలాక్షలేకుండా ఇంట్లో స్త్రీలు చేసే పని. పిల్లలను, కని, పెంచి, పోషించి వారి భారం వహించటం, ఇంటిని శుభ్రం చేసి, వంటచేయటం మొ.నవి పురుత్పాదక శ్రమ అని పిలువబడును. ఇంటి పనిని స్త్రీలు మాత్రమే చేయదగిన పనిగా పరిగణిస్తూ, స్త్రీపురుషులమధ్య అసమానతకు, స్త్రీపై పురుషుల ఆదిపత్యానికి అవకాశం కలిపిస్తున్నది. పురుషాధిక్యత, నిరక్షరాస్తత, అజ్ఞానం, మూఢ నమ్మకాలు మొదలగునవి పునరుత్పత్తి శ్రమకు అనాది నుండీ సమాజంలో అవకాశాన్ని కల్పించినాయి.

వెట్టిచాకిరీ నిర్మూలన:- ఒక కార్మికుడు భూస్వామి ఇంట్లో చేసిన అప్పు తీరేదాకా, నిర్ణయించబడిన కాలపరిమితివరకూ తనను తానే తాకట్టు (pledge) పెట్టుకుని పనిచేయటాన్ని వెట్టిచాకిరీ అంటారు. ఈపరిస్థితిలో ఎన్నోసార్లు భూస్వాములు జీతగాళ్లకు తక్కువ వేతనాలను ఇచ్చి ఎక్కువ పనిచేయించుకుంటారు. ఇది ఒక రకమైన బానిసత్వం. భారత ప్రభుత్వం 1976లో ఈ వెట్టిచాకిరీ పద్ధతిని రద్దుచేసినది. ఇది ఒక సామాజిక దురాచారం. ఇప్పటికీ దేశంలో పూర్తిగా సమసిపోలేదు. కొన్ని ప్రాంతాలలో ప్రజల నిరక్షరాస్యత, నిర్బలత వలన కొనసాగుచునే ఉన్నది.

బాలకార్మిక పద్ధతి నిర్మూలన: 14సం. వయస్సు కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను జీతానికి పనిలో నియమించబడితే వారిని బాల కార్మికులు అంటారు. ఇది మనదేశంలోని ఒక తీవ్రమైన సమస్య. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే పిల్లలు 90 శాతము వ్యవసాయం, దానికి

సంబంధించిన ఇతర పనులలో కార్మికులుగా నియమించబడినారు. పట్టణప్రాంతాల్లో, బాలకార్మికులు చిన్న చిన్న పరిశ్రమల్లోనూ అగ్గిపెట్టెలు తయారుచేసే పరిశ్రమల్లోనూ, గరాజుల్లోనూ, హోటల్స్‌లోనూ, వ్యాపార సంబంధమైన కార్ఖానాలలోనూ పనిచేయుచున్నారు. ఈ పరిస్థితి పిల్లలను విద్యాభ్యాసం నుండి దూరం చేయటమే కాకుండా వారిని అనారోగం పాలు చేసి, వారి భవిష్యత్తుపై చెడ్డ ప్రభావాలను చూపును. భారత ప్రభుత్వం 1986లో బాలకార్మికులు నియామకాన్ని రద్దుచేస్తూ చట్టాన్ని అమలు చేసినది. ఈ చట్టం ప్రకారం 14 సం. కంటే తక్కువ వయస్సుగల పిల్లలు ప్రమాదకరమైన ఉద్యోగాల్లో నియమించబడుటను నిషేధించినారు.

ఉద్యోగం:- ఉద్యోగం అన్నది ఒక పరిస్థితి. ఈ పరిస్థితిలో ఓ వ్యక్తి అయినా మార్కెట్‌లో అమలులో ఉన్న వేతనాలకు అంగీకరించి, తనను, తన కుటుంబాన్ని పోషించుకోవటానికై, సక్రమంగా వేతనాలు చెల్లించే ప్రభుత్వం లేక ప్రయివేటు రంగంలో పనిచేయటాన్ని ఉద్యోగం అని అంటారు. మరోవిధంగా చెప్పాలంటే తమను తాము పోషించుకోవటానికై, అనేక ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొని సాధారణమైన వేతనాలు పొందుతారు.

నిరుద్యోగం:- ఎవరైనా ఒక నిరుద్యోగి, మార్కెట్‌లో అమలులో ఉన్న వేతనాలకు అంగీకరించి, పనిచేయటానికి సిద్ధంగా ఉన్నా కుడా అతడికి ఉద్యోగం దొరక్కపోతే ఆస్థితిని నిరుద్యోగం అని అంటారు. మరొక రకంగా చెప్పాలంటే ఎవరైతే పనిచేయగల సామర్థ్యం ఉండి, మానసికంగా, శారీరకంగా మార్కెట్ వేతనానికి పని చేయటానికి సిద్ధంగా ఉండికూడా ఉద్యోగ అవకాశాలు దొరకని పరిస్థితి.

భారత దేశంలో, నిరుద్యోగులు మరియు ఉద్యోగాలు లేని వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుచున్నది. వీరిలో విద్యావంతులు, ప్రతిభ గలవారు కూడూ ఉన్నారు. 1951 లో నిరుద్యోగుల సంఖ్య 5 మిలియన్లు ఉండగా, 2007-08 నాటికి వారిసంఖ్య 40.47 మిలియన్లకు పెరిగినది. ప్రస్తుతం 9.79% శ్రామిక శక్తి నిరుద్యోగులుగా ఉన్నారు.

NSSO వర్గీకరణ: నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (NSSO) ప్రకారం నిరుద్యోగాన్ని లెక్కించటానికి మూడు సూచికలు ఉపయోగించారు. అవి ఏవనగా:- సాధారణ స్థితి, ఒక వారం పరిస్థితి, నిత్య పరిస్థితి.

మీకిది తెలుసా?

మొత్తం శ్రమ శక్తి- కార్యనిరత శ్రమ (పనిశక్తి) నిరుద్యోగం

Labour force- work force = unemployment


1) **సాధారణ పరిస్థితి:-** ఏ కార్మికుడయినా ఒక సంవత్సరకాలంలో 183 రోజులు పనిచేయలేక పోతే అతడిని నిరుద్యోగిగా పరిగణించవచ్చును. కార్మికులు సంవత్సర కాలంలో ఎక్కువ రోజులు పనిలేకుండా ఉంటారు ఇది విద్యావంతులయి ఉండి, సక్రమమైన, శాశ్వతమైన ఉద్యోగానికై ప్రయత్నిస్తున్న వారికి కూడా వర్తించును. మరియు వారు దిన కూలికి దొరికే పనులను అంగీకరించరు, ఈ భావన లేక సూచిక దీర్ఘకాల నిరుద్యోగానని, దృగ్గోచర నిరుద్యోగాన్ని (open unemployment) లెక్కించటానికి ఉపయోగపడును.

2) **వారతపు స్థితి:-** ఏ వ్యక్తి అయినా పరిశీలనా వారంలో ఒక్కగంట కాలం కూడా పని ఉద్యోగం చేయలేక పోతే వారిని వారపుస్థితి నిరుద్యోగి అని పరిగణిస్తారు. కొన్ని రుతువులలో ఏర్పడే నిరుద్యోగాన్ని లెక్కించటానికి ఉపయోగిస్తారు.

3) **నిత్య స్థితి:-** ఏ వ్యక్తి అయినా ప్రతినిత్యం లేక ఏరోజు అయినా కనీసం ఒక గంట కాలం కూడా ఉద్యోగం చేయలేని స్థితిని నిరుద్యోగంగా పరిగణిస్తారు. ఏవ్యక్తి అయినా ఒకరోజులో ఒక గంటకాలం లేక, నాల్గుగంటలకంటే తక్కువ కాలం మాత్రమే పనిచేయగల్గితే ఆస్థితిని అసంపూర్ణ ఉగ్యోగం (underemployed) లేక అర్ధ రోజు ఉద్యోగం అని అంటారు. ఒకవేళ ఒకవ్యక్తి ఒకరోజులో 4గంటలకంటే ఎక్కువ సమయం కూలిని ఆశించి పనిచేస్తే ఆపనిని ఒకదినం లేక ఒక రోజంతా పనిచేశాడు అని అర్థము. ఇది ఒక వ్యక్తి యొక్క ఒకరోజు పని అని చెప్పవచ్చును. ఇది దినకూలి నిరుద్యోగాన్ని లెక్కించుటకై ఉపయోగపడును.

యువతలో నిరుద్యోగం. 15 నుండి 33 సం.ల మధ్య వయస్సుగలవారు నిరుద్యోగులుగా ఉంటే దానిని యువతలో ఉన్న (youth unemployment) నిరుద్యోగం అని అందురు. ఎక్కువగా పట్టణ, మరియు గ్రామీణ ప్రాంతాల్లో, ఉన్న చదువుకున్న వారి మధ్య, మరియు ఎవరయితే (వైట్ కాలర్ జాబ్స్). శారీరక శ్రమచేయకుండా, సౌకర్యంగా ఫంకా క్రింద కూర్చుని చేసే ఆఫీసు ఉద్యోగం కొరకై ఎదురుచూస్తు కూర్చుంటారో వారిలో ఉన్న నిరుద్యోగాన్ని యువత లేక యువతరం వారిలో నిరుద్యోగం అని అంటారు.

వివిధ రకాలైన నిరుద్యోగం:-



నిరుద్యోగం - ఇతర రకాలు:

1. సంఘర్షణాత్మక నిరుద్యోగం
2. దిన భత్యపు నిరుద్యోగం
3. నిర్మాణాత్మక నిరుద్యోగం
4. సాంకేతిక నిరుద్యోగం
5. చక్రీయ నిరుద్యోగం
6. దీర్ఘకాలిక నిరుద్యోగం.

అగోచర నిరుద్యోగం: ఒక పనిలో అవసరానికి మించి ఎక్కువమంది శ్రామికులు పనిచేస్తున్నపుడు వారిలో కొందరి ఉపాంత ఉత్పాదన శూన్యం అవుతుంది. ఇటువంటి పరిస్థితిని అగోచర లేక అదృశ్య నిరుద్యోగం అని అంటారు. అవసరానికి మించి ఎక్కువగా ఉన్నవారిని పనినుండి తొలగించినా మొత్తం ఉత్పత్తి పరిమాణంలో ఎలాంటి మార్పు ఉండదు. ఈ పరిస్థితిని అసంపూర్ణ ఉద్యోగ స్థితి (under employment) అని కూడా అనవచ్చును. ఉదా:- ఒక కుటుంబ వ్యవసాయ భూమిలో నలుగురు వ్యక్తులు కలిసి సక్రమంగా వ్యవసాయం నిర్వహించగలరు. అదే క్షేత్రంలో మరి ఇద్దరు కార్మికులు నియమింపబడినారు. అయినా కూడా మొత్తం ఉత్పత్తిలో మార్పు ఉండదు. అలాంటి స్థితిలో ఆఇద్దరు కార్మికులు అగోచరమైన నిరుద్యోగాన్ని పొందుతున్నారు అని భావించవలెను. భారతదేశం వంటి వెనుకబడిన దేశాలలో ఈరకమైన నిరుద్యోగం ఎక్కువగా గ్రామీణ రంగంలో చూడగలం. క్లుప్తంగా చెప్పాలంటే ఏవృత్తిలో అయినా అవసరానికి మించి అనేకమంది పనిచేసేటపుడు అది అదృశ్య నిరుద్యోగ పరిస్థితికి దారి తీయును. జనాభా ఎక్కువగా ఉన్న దేశాలలో ఈ రకమైన నిరుద్యోగం సర్వసాధారణంగా ఉంటుంది.

రుతువులననుసరించి నిరుద్యోగం (Seasonal unemployment): వ్యవసాయం, హహ్యాళి కేంద్రాలలో (holiday resorts) కేటరింగ్, కొన్ని వ్యవసాయ సంబందిత ఆర్థిక కార్యకలాపాలయిన చక్కెర మిల్లులు, బియ్యం మిల్లులు మొదలగు వాటిలో పనులు కొన్ని రుతువులలో మాత్రమే ఉండును. దానివలన కార్మికులకు సంవత్సర కాలంలో కొన్ని రుతువుల్లో మాత్రమే పనులు లభించును. మిగితా రుతువుల్లో వారు నిరుద్యోగులుగా ఉందురు. దీనిని రుతువులననుసరించి నిరుద్యోగం అని అందురు.

ఐచ్ఛిక నిరుద్యోగం: ఎవరైనా ఇష్టాపూర్వకంగా నిరుద్యోగిగా ఉండటం అని అర్థం. ఎవరికైనా కావలసినంత ఆస్తులు ఉండి, బుద్ధి పూర్వకంగా, తీరికగా, నిదానంగా ఏ పనిచేయకుండా బ్రతుకుతూ ఉంటారో, అటువంటి దారి మద్యగల నిరుద్యోగం ఇచ్ఛిక నిరుద్యోగం అని పిలువబడును. అన్ని సమాజాల్లో కూడా కొంత మంది వ్యక్తులు మార్కెట్‌లో కొనసాగే వేతనాలకు పనిచేయటానికి ఇష్టపడరు. మరికొందరికి, వారికి ఉన్న ఆస్తుల వలన నిరంతర ఆదాయం లభిస్తూ ఉంటుంది. అటువంటివారు ఉద్యోగం చేసే అవసరం ఉండదు. అటువంటింటి వ్యక్తులందరూ ఇష్టపూర్వకంగా నిరుద్యోగాన్ని అనుభవిస్తూ ఉంటారు.

అభ్యాసాలు:

I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి

1) ఆడమ్ స్మిత్ వ్రాసిన ప్రముఖ గ్రంథం __________

2) వెట్టి చాకిరీ రద్దుకు సంబందించిన శాసనం __________ సం.లో జారీ చేయబడినది.

3) శ్రామికుల ఉపాంత ఉత్పాదన శూన్యంగా మారినపుడు దానిని _____ అని అంటారు.

4) శ్రమ విభజన ప్రవేశ పెట్టుటవలన __________ పెరుగును.

5) బాల కార్మికుల నియామకాన్ని నిషేధిస్తూ __________ సం.లో చట్టం జారీ చేయబడినది.

II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి సమాధానాలు రాయండి

1) శ్రమ విభజన అంటే ఏమి?

2) బాల కార్మిక పద్ధతి అనగా నేమి?

3) నిరుద్యోగం గురించి పేర్కొనండి

4) శ్రమ విభజన వలన కలిగే లాభాలు వివరించండి.

5) శ్రమ విభజన వలన కల్గే నష్టాల గురించి పట్టిక తయారు చేయండి.

6) ఉత్పాదక మరియు అనుత్పాదక శ్రమ అనగా అర్థము వివరించండి.

7) వివిధ రకాల నిరుద్యోగం గురించి పట్టికను తయారు చేయండి

8) అదృశ్య రూప నిరుద్యోగం మరియు ఋతువుల వారీ నిరుద్యోగం మద్యగళ వ్యత్యాసం గుర్తించండి.

III ప్రణాళికా కార్యకలాపం

1) వివిధ రకాల నిరుద్యోగం గురించి ప్రణాళికను తయారు చేసి ప్రస్తుతం భారత దేశంలో వాటి స్థానం ఎమిటో వివరించండి.

2) స్త్రీ పురుషుల మధ్యగల (శ్రమ వ్యత్సాసాలను వివరిస్తూ ఒక నివేదిక రాయండి.

IV కార్యకలాపం

1) ఒక సంస్థను సందర్శించి అక్కడ జరుగుతున్న పనిలో శ్రమ విభజనను ఏవిధంగా ప్రవేశపెట్టినారో గమనించి మీ నిజమైన అనుభవం గురించి ఒక నివేదికను తయారు చేయండి.

*****

వాణిజ్య అధ్యయనం

అధ్యాయం-1

వాణిజ్య నిర్వహణ

ఈ అధ్యాయంలో ఈ కింది విషయాలను తెలుసుకుంటారు.

- వ్యాపార నిర్వహణ అర్థం
- వ్యాపార నిర్వహణ సూత్రాలు
- నిర్ణయ ప్రక్రియ పద్ధతి, ప్రాముఖ్యత
- నిర్వహణ కార్యచరణ పరిధులు మరియు విస్తరణ.

నిర్వహణ అర్థం: నిర్వహణ అన్న పదానికి వివిధ అర్థాలు కలవు. సాధారణంగా నిర్వహణ అన్న పదాన్ని ఒక సంస్థ నిర్వహించే వివిధ కార్యకలాపాలు ఒక పద్దతి అను అర్థంతో ఉపయోగించెదము. నిర్వహణ అన్నపదాన్ని అధ్యయన రంగం లేక విజ్ఞాన శాఖ అన్న అర్థాన్నిచ్చే సందర్భంలో కూడా ఉపయోగించెదము. జె.ఎల్. జేన్స్ అభిప్రాయం ప్రకారం నిర్వహణ అనగా ఇతరులతో సమర్థవంతంగా పనిచేయించగల నైపుణ్యాన్ని కలిగి ఉండుట.

జార్జ్ ఆర్ టెర్రి ప్రకారం- నిర్వహణ అనగా "ప్రజలను మరియు వనరులను ఉపయోగించి సంస్థ లక్ష్యాలను గుర్తించి వాటి సఫలత కొరకై ప్రణాళిక, వ్యవస్థ, ప్రేరణ మరియు నియంత్రణలతో కూడిన ఒక ప్రత్యేకమైన కార్యాచరణ".

పైన పేర్కొనిన నిర్వచనాల ప్రకారం నిర్వహణ అనగా వ్యాపార లక్ష్యాలను సఫలం చేయటానికై ప్రజల ప్రయత్నాలకు సమన్వయ మరియు సహకారాల మూలకంగా ఇతరుల ద్వారా నిర్వహణ అనగా - ఎ) ప్రణాళిక, బి) వ్యవస్థీకరణ సి) నియామకం డి) నిర్దేశనం ఇ) సమన్వయపరచుట ఎఫ్) నియంత్రిచుట మొ. ముఖ్యమైన కార్యక్రమాలు మొత్తం రూపం.

నిర్వహణ సూత్రాలు:- ఒక వ్యాపార సంస్థ ఏ సమస్యలూ లేకుండా సమర్ధవంతంగా వ్యాపారాన్ని నిర్వహించాలంటే కొన్ని నిర్దిష్టమైన సూత్రాలు అనుసరించవలెను క్రింది సూత్రాలను షెన్రా ఫాయల్ సూచించటం జరిగినది.

పని విభజన:- పనిని విభజించి ఉద్యోగులందరికీ కార్యనిర్వహణను. అప్పగించవలెను. పని విభజన అన్నది ఉద్యోగులలో సామర్థ్యాన్ని పెంచటమేకాక, ప్రత్యేకీకరణకు దారితీస్తుంది. ఇది దుర్వినియోగాన్ని తగ్గించి, ఉత్పత్తిని, లాభాన్ని పెంచుతుంది. ఈసూత్రాన్ని వ్యాపార సంస్థయొక్క అన్ని స్థాయిల్లోనూ ప్రవేశపెట్టాలి.

అధికారము మరియు బాద్యత:- ఈసూత్రం అధికారం మరియు బాద్యతల గురించి వివరించును. ఈరెండు అంశాలు కార్యనిర్వాహకుడి అధికారాన్ని బాద్యతను గుర్తుచేయును. ఈఅంశాలు కార్యనిర్వహకుడి తెలివితేటలు, పూర్వ, ప్రస్తుత అనుభవం, నైతిక బాద్యత మొదలగు వాటి మిశ్రమంగా ఉండును.

క్రమశిక్షణ: ఈ సూత్రం అన్నిస్థాయిలోను అధికారులు మరియు క్రింది ఉద్యోగుల మద్య ఉండవలసిన సక్రమమైన క్రమశిక్షణను సూచించును పై అధికారులలో స్పష్టమైన క్రమశిక్షణ నిస్పక్షపాతంగా ఉండవలెను. న్యాయబద్ధమైన దండనలు (penalities) కూడా అన్ని స్థాయిల్లోనూ అవసరాన్ని బట్టి విధించవలెను.

ఏక వ్యక్తి ఆజ్ఞ:- ఈ సూత్రం ప్రకారం ఉద్యోగి ఆదేశాలను ఒక్క పైఅధికారి నుండి మాత్రమే పొందాలి.

సమైక్య నిర్దేశన:- ఈ సూత్రం ప్రకారం ఒకే రకమైన ధ్యేయాన్ని కల్గిన ప్రతి సముదాయపు కార్యకలాపాలు ఒకే వ్యక్తి ఆధ్వర్యంలో ఒకే ప్రణాళికను కల్గి ఉండవలెను.

తక్కువ స్థితిలో ఉన్న ఏకైక ఆసక్తి, సామాన్య ఆసక్తి అధీనత:- ఈ సూత్రం ప్రకారం నిర్వాహకులు ఉద్యోగులలో ఉన్న భిన్న అభిప్రాయాలను తగ్గించి, సంస్థ సామాన్య లక్ష్యాలబ సాధనలో ఆటంకాలు రాకుండా చూసుకోవాలి.

ఉద్యోగుల వేతనాలు: వేతనం, వేతన చెల్లింపు పద్ధతులు స్పష్టంగా ఉండి ఉద్యోగులకు ఎక్కువ సంతృప్తిని కలిగించాలి.

కేంద్రీకరణ:- ఈసూత్రం ప్రకారం అధికారం కేంద్రీకరించబడితే, వ్యాపారసంస్థకు అధిక ప్రతిఫలం లభించును.

తరతమ వర్గవ్యవస్థ వరన:- (Scalarchain): ఈ సూత్రం ప్రకారం ప్రతి సంస్థలోనూ అధికార వర్గంలో వివిధ స్థాయిలలో అనగా పై అధికారులకు వారి సబార్డినేట్లకు మద్య మంచి అవగాహన ఉండవలెను. పైస్థాయి అధికారులకు వారి క్రిందిస్థాయి ఉద్యోగులపై ఉండే అధికార క్రమం, బాద్యత ప్రతి స్థాయిలోనూ స్పష్టంగా ఉండవలెను.

సమానత్వం:- ఈసూత్రం ప్రకారం పైఅధికారులు మరియు సిబ్బందికి మద్యన పరస్పర సహకారం, అనుకూలత మొ. గుణాలు కల్గి ఉండవలెను.

సిబ్బంది ఉద్యోగావధి సుస్థిరత: నిర్వాహకులు వారి దగ్గర పనిచేసే సిబ్బందికి ఉద్యోగ సుస్థిరతను కల్పించవలెను. ఉద్యోగ అస్దిరత అన్నది కార్యనిర్వాహకుల అసమర్ధత ఫలితం. సిబ్బంది పదే పదే మారుతూ ఉండటము అన్నది కార్యనిర్వాహకులు అసమర్ధతకు దారితీయును.

చొరవ: (Initiative) సంస్థ తీసుకునే చొరవ లేక ముందడుగు సంతృప్తికరంగా ఉండవలెను. కారయకార్యనిర్వాహకులు ప్రాధమిక ప్రణాళికలను సరి అయిన మార్గంలో అమలు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉండవలెను.

సమైక్యతా బలం: (Espirate de-corps) ఈ సూత్రం ప్రకారం ఒక సంస్థలో పనిచేయు అందరు ఉద్యోగులు సంఘటనాత్మక అవగాహనతో, పరస్పర సంప్రదింపులతో ఒక జట్టుగా ఎర్పడి నిర్వహణలో పాలుపంచుకొనవలెను.

సంస్థ కార్యకలాపాలలో నిర్ణయాలు

అర్థం:- ఒక సంస్థ కార్యకలాపాలలో నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ మానసికమైనది. ఈమానసిక ప్రక్రియద్వారా వివిధ కార్యకలాపాలకు సంబంధించిన ముఖ్యమైన సరియైన ఉత్తమమైన నిర్ణయాలు తీసుకోబడును.

నిర్ణయాలను తీసుకోవలసిన అవసరం: (Decision making) ప్రతి వ్యాపార సంస్థకూ కొన్ని లక్ష్యాలు, కొనిలు ఉండును. ఈ ఉద్దేశాలు లక్షాలను, ధ్యేయాలను సాధించటానికై వ్యాపార సంస్థలు నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది. ఒక చిన్న విషయానికి సంబందించి కూడా ఎన్నో ప్రత్యామ్నాయాలు ఉండును. ఉదా: ఒక వ్యాపారస్తుడు తన సరుకులను రవాణా చేయటానికో ఒక నిర్ణయాన్ని తీసుకోవలసి ఉండును, అనగా ఏ రవాణా సౌకర్యాన్ని ఉపయోగించాలి, లారీ, టెంపో, రైలు, విమానం వీటిలో దేనిని ఉపయోగించి సరుకులు రవాణా చేయవలెను అన్న నిర్ణయాన్ని తీసుకోవలసి ఉంటుంది. అతడు ఈ ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలలో సరిఅయినదాన్ని ఎంచుకోవలెను. దాని వలన తక్కువ ఖర్చుతో మితవ్యయంతో అతడు తన సరుకులను రవాణా చేయగలుగుతాడు. ఇది ఆ వ్యాపారి తీసుకునే సరిఅయిన నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది. కనుక నిర్ణయాలు తీసుకోవటం వ్యాపారంలో అత్యంత అవసరం. ఈనాడు మనదేశంలో వైవిద్యంగల వ్యాపార సంస్దలు ఎన్నో సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. రాబోవు సంవత్సరాల్లో ఇంకా ఎన్నో... సంస్దలు ఏర్పడతాయి. వివరణతో కూడిన సంఘటన పెరిగినది. అందువలన నిర్ణయాలను తీసుకోవలసిన అవసరం ఎంతోఉంది

నిర్ణయం తీసుకునే ప్రక్రియ రెండు రకాలుగా విభజింపబడినది అవి ఏవనగా-

1. వ్యక్తిగత నిర్ణయాలు 2. సమగ్ర నిర్ణయాలు.

ఏక వ్యక్తి నిర్వహించే ఒక చిన్న వ్యాపార సంస్థలో ఒక్క వ్యక్తి నిర్ణయాలకే ప్రాముఖ్యత ఉంటుంది. దీనిని వ్యక్తిగత నిర్ణయం అని అంటారు. ఈనిర్ణయాలు ఒకవ్యక్తి నిర్ణయ సామర్థ్యం మీద ఆధారపడి ఉంటాయి.

భాగస్వామ్య సంస్థలలో కొంతమంది కలిసి సమగ్రంగా తీసుకునే నిర్ణయాలు, జాయింట్‌స్టాక్ కంపెనీలు, సహకార సంస్థలలో డైరెక్టర్ల బోర్డ్‌లు తీసుకునే సామూహిక సమగ్ర నిర్ణయాలు - సమగ్ర నిర్ణయంగా పరిగణింపబడును. ఇక్కడ కొంతమంది కలిసి నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో పాల్గొంటారు.

నిర్ణయాలు తీసుకోవటంలో ముఖ్యమైన అంశాలు:

- లక్ష్య స్థాపన
- కార్య నిర్వచన
- ప్రత్యామ్నాయాల కొరకు వెతుకుట
- ప్రణాళికలను ఫలవంతం చేయుట
- తర్కబద్ధమైన మరియు సహేతుకమైన ఉద్దేశ్యాలు
- పరిస్థితి సమీక్షించుట
- మూల్యాంకనం

నిర్ణయ ప్రక్రియ - ప్రాముఖ్యత:- నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ వ్యాపార సంస్థలలో ఎన్నో సమస్యలను పరిష్కరించును. సరి అయిన సమయాన సరిఅయిన నిర్ణయం తీసుకోగలిగితే సంస్థలాభాన్ని ఆర్జించగలదు. తప్పు నిర్ణయం నష్టానికి దారితీస్తుంది. ఒక నిర్ణయాన్ని తీసుకునే సమయాన క్రింది అంశాలు దృష్టిలో ఉంచుకోవాలి. సమయం, అనుభవం, ఉత్తమ నిర్ణయం, (జ్ఞానం), స్థిరత్వం, ధైర్యం, స్పష్టత.

సమస్య పరిష్కారం నేరుగా నిర్ణయంతో ముడిపడి ఉంటుంది. సమస్య పరిష్కారంలో నిర్ణయం తీసుకునేటపుడు కొన్ని అంశాలు గుర్తుంచుకోవలెను. అవి ఏవనగా

- సమస్య విశ్లేషణ
- కార్యక్రమ ప్రణాళిక
- ధైర్యం, ఓపిక కలిగి ఉండటం
- ముందుచూపు
- సత్వర, ఉత్తమ నిర్ణయం తీసుకోగల సమర్థత

విధులకు సంబందించి నిర్వహణ (functional areas of management) నిర్వహణ అనగా ఇతరుల ప్రయత్నాల ద్వారా పనులు చేయించుకోగలగడం. ఇతరుల ద్వారా పనులు చేయించాలంటే నిర్వాహకులు కొన్ని కార్యాలను క్రమశిక్షణతో పాటించవలసి ఉంటుంది. ఈక్రమశిక్షణతో కూడిన కార్యకలాపాలను నిర్వహణ విధులు (Managerial functions) అని అంటారు

నిర్వహణ విధులను వివిధ శాఖలుగా విభజింపవచ్చును. అవి ఏవనగా

1) ప్రణాళిక (Planning) 2) వ్యవస్థీకరణ (Organising)
3) నియామకం (staffing) 4) నిర్దేశనం (Directing)
5) సమన్వయం (Co-ordinating) 6) నియంత్రణ (controlling)

1. **ప్రణాళిక:** ఇది కార్యనిర్వాహకుల ముఖ్యమైన విధి. ప్రణాళిక అనగా ఒక నిర్ణీత కాలావధిలో భవిష్యత్తుకు సంబందించిన కార్యక్రమాలను ముందుగానే నిర్ణయించుట. ప్రణాళికా ప్రక్రియలో నిర్ణయాత్మక వ్యవస్థీకరణ ఉద్దేశ్యాలు, ప్రణాళిక రచన, వ్యూహం, కార్యాచరణ విధానం, కార్యక్రమాలు, పద్దతులు మరియ నియమిత కాల వివరాల పట్టిక మొ.నవి చేర్చవలెను.

2. **వ్యవస్థీకరణ:-** ఈప్రక్రియలో మానవశక్తిని మరియు భౌతిక వనరులను ఒక్కచోట చేర్చటం జరుగును. కొన్ని భౌతిక వనరులను, మరియు మానవ వనరుల/ఒకచోట చేర్చి పనిచేయించి ఆసంస్థ ద్యేయాలను నెరవేర్చుటమే వ్యవస్థీకరణ ముఖ్య ఉద్దేశ్యం. ఒక ప్రతినిధిని నియమించి, ఆయా పదవులలో ఉన్న అధికారులకు అవసరమైన సౌకర్యాలను కల్పించి వేరు వేరు స్థాయిలలో సిబ్బందిని సమన్వయ పరచి కార్యక్రమాన్ని నిర్వర్తించుటకు అవకాశం కల్పించుట కూడా ఈఅంశంలో చేరి ఉన్నది.

3. **సిబ్బంది నియామకం:-** ఈవిధి నిర్వహణలో, భర్తీచేయుట, ఎంపిక, నిర్దిష్ట స్థానంలో నియమించుట, శిక్షణ మరియు వారి అభివృద్ధి మొ.నవి ముఖ్యమైనవి.

4. **నిర్దేశనం:-** కార్యనిర్వాహక విధులలో గురిచూపించటం ఒక ముఖ్యమైన విధి. సిబ్బందికి అవసరమైన సూచనలివ్వటం, మార్గనిర్దేశన నిచ్చి, పరిశీలనచేసి, మరియు సంస్థ సిబ్బందికి వారు పనిచేయు సంస్థ లక్ష్యాలు నెరవేర్చటానికి సహకరించవలెను.

5. **సమన్వయ పరచుట:-** వివిధ విభాగాల కార్యకలాపాల మద్య సామరస్య పూరకమైన ఐక్యతతో కావలసిన ఫలితాలను పొందవలెను.

6. **నియంత్రించుట:-** ఇది ఒక ముఖ్యమైన కార్యనిర్వాహక విధి. ఇది అన్ని కార్యనిర్వాహక కార్యకలాపాలకూ వర్తిస్తుంది ఇది కార్యనిర్వాహకులు ఇతర విధులను నియంత్రిస్తుంది. ఈవిధిని అన్ని సంస్థల అధికారులు నిర్వర్తించవలెను. నియంత్రణ యొక్క ముఖ్యమైన ధ్యేయాల పరిధి:-

ఎ) సంస్థలో క్రమశిక్షణతో కూడిన ఒక వాతావరణాన్ని ఏర్పరచి, సంస్థ కార్యకలాపాలు నిర్విఘ్నంగా సామరస్యంతో సాగిపోవటానికి అవకాశం కల్పించుట.

బి) ముందుగా నిర్ణయించిన ప్రణాళికల ప్రకారం వర్తమానంలో నిర్వహణను ధృవీకరించి భద్రపరచుట.

సి) సంస్థయొక్క సంపూర్తి సామర్థ్యాన్ని పెంచటానికి సాధన చేయుట.

అభ్యాసాలు

I. క్రింది ప్రశ్నలకు ఒకటి, రెండు వాక్యాల్లో సమాధానం రాయండి

1. నిర్వహణ అనగానేమి?
2. నిర్ణయ ప్రక్రియ అనగా ఏమి?
3. వ్యక్తిగత నిర్ణయం మరియు సమగ్ర నిర్ణయం అనగా ఏమి?
4. నిర్వహణ సూత్రాలలో అధికార మరియు బాధ్యతాయుత సూత్రాలను వివరించండి.

II. క్రింది ప్రశ్నలకు నాలుగు లేక అయిదు వాక్యాలలో సమాధానాలు రాయండి.

1. హెన్రీ ఫైట్ సూచించిన నిర్వహణ సూత్రాలు ఏవి?
2. నిర్వహణ విధులేవి?
3. అధికారం మరియు బాధ్యత, తరతమ వర్గవ్యవస్థ వరస మరియు కేంద్రీకరణల నిర్వహణ సూత్రాలు వివరించుము.
4. వ్యాపార నిర్వహణలో నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎందుకు?
5. నిర్ణయం ప్రక్రియ ముఖ్య అంశాలు ఏవి?
6. నిర్ణయాలు తీసుకునే సమయాన గుర్తుంచుకోవలసిన అంశాలు ఏవి?
7. ప్రణాళిక మరియు వ్యవస్థీకరణ నిర్వరణ విధులు:
8. కార్యనిర్వాహక వర్గపు పరిధుల్లో ప్రణాళిక, నిర్వహణలను వివరింపుము.
9. నియంత్రణ నిర్వహణా కార్య కలాపాలలో చాలా ముఖ్యమైనది'' వివరించుము.
10. 'నిర్దేశనం మరియు సమన్వయం రెండూ అతి ముఖ్యమైన వ్యాపార నిర్వహణ విధులు' - వివరించుము.

కార్యకలాపాలు

1. మీరు నివసించే ప్రాంతంలో ఉన్న ఒక టోకువర్తకుడు (Sole trader) కలిసి, అతడు తన వ్యాపారంలో ప్రతిరోజు నిర్ణయాలు ఏవిధంగా తీసుకుంటాడో విచారించి ఒక వ్యాసం వ్రాయండి
2. మీకు దగ్గరలో ఉన్న ఒక సహకార సంస్థకు వెళ్లి అక్కడి అధికారుల నుండి క్రింది విషయాలు సేకరించి ఒక వ్యాసం వ్రాయండి
   ఎ) కార్యక్రమాల పట్టిక (Agenda)
   బి) కార్యనిర్వాహక కనిష్ఠ సంఖ్య (Quorum)
   సి) కార్యకలాపాల అధికారిక సంగ్రహ వివరణ (Minutes)

*****

అధ్యాయము-2

ఆర్థిక నిర్వహణ

ఈ అధ్యాయంలో ఈ కింది విషయాలను తెలుసుకుంటారు.

- వ్యాపారంలో విత్తం ప్రాముఖ్యత మరియు పాత్ర.
- వ్యాపారవిత్తం, మూలాధారాలు - దీర్ఘకాలిక, అల్పకాలిక
- ద్రవ్య సంస్థలు - పెట్టుబడి మార్కెట్టు మరియు స్టాక్ఎక్స్ఛేంజ్
- విత్తం లేక ద్రవ్యం - అర్థం, పాత్ర

అర్థం:- ద్రవ్యం అనగా వ్యాపార సంస్థల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ద్రవ్యం ప్రోగుచేసి దానిని లాభదాయకంగా ఉపయోగించుట అని అర్థం.

గట్‌మన్ మరియు డాగల్‌ల నిర్వచనం ప్రకారం -"ఒక వ్యాపార సంస్థ ద్రవ్య కార్యకలాపాలకు సంబందించిన ప్రణాళిక సేకరణ, విస్తరణ మరియు దానిని సమర్థవంతంగా వినియోగించుట".

పైనపేర్కొనిన నిర్వచనం వలన మనకు అర్థమైనది ఏమనగా వ్యాపార సంస్థల ద్రవ్య కార్యక్రమం అనగా నిధుల సేకరణ, విస్తరణ మరియు లాభదాయకంగా దాన్ని ఉపయోగించటం అని.

వ్యాపార సంస్థలలో ద్రవ్యం పాత్ర మరియు ప్రాముఖ్యత

- వ్యాపార విత్తం మానవుని శరీరంలోని రక్తంతో సమానము. ఏవిధంగా అయితే రక్తం మానవుని శరీరంలో వివిధ అంగాలకు కావలసిన ఆక్సిజన్ సరఫరాచేసి అతను ఆరోగ్యవంతంగా జీవించటానికి దోహదం చేస్తుందోగా ఒక సంస్థలోని ప్రతి విభాగానికి కావలసిన ద్రవ్యాన్ని సరఫరాచేసి సంస్థ తన ధ్యేయాలను సాధించటంలో విత్తం ప్రధాన పాత్రను వహిస్తుంది.
- వ్యాపార విత్తం ఉత్పత్తి కార్యకలాపాలలోనూ మరియు ఉత్పాదక కారకాలను పొందటానికి, మార్కెట్‌విశ్లేషణ, వస్తు విశ్లేషణల కొరకు అవసరం అవుతుంది.
- వ్యాపార విత్తం, ఉత్పాదక సంస్థల వివిధ విభాగాలు వాటి ధ్యేయాలు పూరించటానికి మరియు వ్యాపారం కొనసాగించటానికి అవసరమైన దిశలో ముఖ్యమైన పాత్ర వహిస్తుంది.
- వ్యాపార విత్తం, పెట్టుబడిని సమకూర్చుకోవటానికి మరియు వినియోగం చేయు దిశలో ఒక క్రమమైన మార్గాన్ని నిర్దేశిస్తుంది.
- వ్యాపార విత్తం సంస్థ ఆధునికీకరణలోను, వైవిద్యానికి, నవ కల్పనకు పరికల్పనకు, సంస్థ విస్తరణకు, అభివృద్ధికి దోహదం చేయును.

- వ్యాపార విత్తం / పరిశోధనలను చేపట్టటానికి, మార్కెట్ విశ్లేషణకు, ప్రకటనలు మరియు ప్రచారం ద్వారా వారి ఉత్పత్తులకు మార్కెట్లను విస్తరించటానికి ఎంతో సహాయపడును.
- వ్యాపార విత్తం, అభివృద్ధిలో, వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు ఎంతో దోహదం చేయును.
- ఆర్థిక స్థిరత్వాన్ని పెంచి, సంస్థ సామర్థ్యాన్ని పెంచటానికి వ్యాపార విత్తం అవసరం.

వ్యాపార విత్తపు మూలాధారాలు:-

వ్యాపార సంస్థ స్వభావాన్ని బట్టి, ఉపయోగించే ఉద్దేశాన్ని బట్టి సాధారణంగా రెండు రకాల వ్యాపార విత్తం అవసరమవుతుంది. ఇది తీర్చగల సమయంపై ఆధారపడి ఉంటుంది. అవి ఏవనగా ఎ) స్వల్పకాలిక విత్తం బి) దీర్ఘకాలిక విత్తం

స్వల్పకాలిక విత్తం:- ఈ రకమైన విత్తాన్ని ఒక సం.లోపుగా సంస్థకు అవసరమయ్యే రోజు వారి కార్యకలాపాలకు నిర్వహణ మూలధనంగా ఉపయోగిస్తారు. ఇది చర మూలధనంగా ఉపయోగిస్తారు. ముడిపదార్థాల కొనుగోలు, వేతనాల, జీతాల చెల్లింపు, ఆఫీసు నిర్వహణ ఖర్చులు, మార్కెటింగ్ ఖర్చులు మొ.నవి.

సంస్థలు వస్తువుల ఉత్పత్తికి, అమ్మకానికి మధ్యగలకాలాన్ని నిర్వహణ వలయం అని అంటారు. ఆమధ్యకాలంలో సంస్థలకు నిర్వహణ మూలధనం అవసరం ఉంటుంది. ఇటువంటి అవసరాలను స్వల్పకాలిక విత్తం తీర్చును.

స్వల్పకాలిక విత్తానికి మూలాధారాలు:- వ్యాపార సంస్థలు స్వల్ప కాలిక విత్తాన్ని అనేక విధాలుగా సేకరించును. అవి ఏవనగా:-

ఎ) **వ్యాపార రుణం:-** ఈరకమైన రుణాన్ని వ్యాపార సంస్థలు వస్తువులను సరఫరాచేసే వారినుండి పొందును. వస్తువులు సాధారణంగా రుణంపై కొనుగోలుచేయబడి, రెండుమూడు నెలల తరువాత చెల్లింపులు జరుగును.

బి) **బ్యాంకు పరపతిలేక బ్యాంకు ఋణం:-** సాధారణంగా వ్యాపార సంస్థల బ్యాంకులనుండి ద్రవ్యాన్ని అప్పుగా తీసుకొనును. ఈ అప్పు మూడునెలలనుండి ఒక సంవత్సరం కాలపరిమితిని కలిగి ఉండును. బ్యాంకులు కూడా వ్యాపార సంస్థలకు 'ఓవర్ డ్రాఫ్ట్' ద్వారా విత్తాన్ని అందజేయును.

సి) **వినియోగదారుల నుండి సేకరించే అడ్వాన్సులు:-** కొన్ని సందర్భాలలో వ్యాపార సంస్థలు తాము సరకులను అమ్మే వినియోగదారులనుండి ముందుగానే ద్రవ్యాన్ని వసూలు చేస్తారు.

డి) **స్వల్పకాలిక పబ్లిక్ డిపాజిట్లు లేక కంతులవారీ పరపతి** దీని ప్రకారం, వ్యాపార సంస్థలు కొన్ని సార్లు ప్రజలనుండి డిపాజిట్ల రూపంలో ద్రవ్యాన్ని సేకరిస్తారు లేక ప్రాంతీయ వడ్డీ వ్యాపారుల నుండి కంతుల వారీగా ద్రవ్యాన్ని వాపస్ చేసే ఒప్పందపై ద్రవ్యాన్ని సేకరిస్తారు.

ఇ) అసంఘటిత బ్యాంకర్ల నుండి సేకరించే ఋణం: పికొన్నిసార్లు అత్యవసర పరిస్థితుల్లో వ్యాపార సంస్థలు అప్రాంతపు వడ్డీ వ్యాపురులు, అసంఘటిత బ్యాంకర్ల నుండి స్వల్ప కాల రుణ సేకరణలను చేయును.

దీర్ఘకాలిక వ్యాపార విత్తం:- వ్యాపార సంస్థ దీర్ఘకాలిక ప్రయోజనాలకై వినియోగించే నిధులను దీర్ఘకాలిక విత్తము లేక దీర్ఘకాలిక మూలధనం అంటారు. సంస్థలు దీర్ఘకాలిక మూలధనాన్ని భుమి, భవనాలు, ప్లాంట్, యంత్రాల కొనుగోలు, వ్యాపార ప్రక్రియ విస్తరణ కొరకు, ఆధునికీకరణకి వినియోగించును.

దీర్ఘకాలిక వ్యాపార విత్తము స్వల్పకాలిక విత్తముకంటే ఖరీదయినది అనగా దీర్ఘకాల విత్తానికి ఎక్కువ వడ్డీరేటును చెల్లించవలసి ఉంటుంది. దీనిని వాటాల జారీద్వారా డిబెంచర్ల జారీద్వారా బ్యాంకుల నుండి, ఇతర ఆర్థిక సంస్థల నుండి, ప్రభుత్వ గ్రాంటులద్వారా కూడా పొందవచ్చును.

ఎ) షేర్లను జారీ చేయుట:- జాయింట్ స్టాక్ కంపెనీలోని మూలధనాన్ని చిన్న వాటాలుగా విభజించెదరు. వీటినే షేర్లు అంటారు. జాయింట్‌స్టాక్ కంపెనీని ప్రారంభించాలంటే స్థాపకులు షేర్లను జారీ చేస్తారు. అంతేకాక ఈసంస్థలు ఎప్పుడైనా దీర్ఘకాలిక అవసరాలకు ఎక్కువ మూలధనం కావలసినపుడు కూడా ప్రజలకు షేర్లను జారీచేయుట ద్వారా కూడా విత్తాన్ని సేకరించును.

బి) డిబెంచర్లు:- భారీ వ్యాపార సంస్థలు తమ సంస్థలకవసరమయిన దీర్ఘకాలిక అవసరాలకు కావలసిన మూలధనాన్ని డిబెంచర్లు లేక బాండ్లు జారీచేయటం ద్వారా సమకూర్చుకొనును. డిబెంచర్లు అనగా ఋణాలు ఈరుణాలను కంపెనీలు అప్పుగా పొందును.

అప్పును ఒప్పుకుంటూ అధికార ముద్రవేసి కంపెనీ ఇచ్చిన ఋణ పత్రాన్నే 'డిబెంచరు' అంటారు. ఈపత్రం కంపెనీ తీసుకొన్న అప్పుకు సాక్షంగా ఉంటుంది. ఈపత్రాలలో నిర్దిష్టమైన కాలపరిమితి తరువాత ఋణం తీర్చబడును అన్న అంశం కూడా ఉండును. డిబెంచర్లపై స్థిరమైన రేటు ప్రకారం వడ్డీచెల్లించవలసి ఉండును.

వ్యాపార సంస్థలకు విత్తాన్ని చౌకగా సమకూర్చే ప్రభుత్వ సంస్థలు :

ఎ) సంస్థాగత ఋణం సరఫరాచేసే ప్రభుత్వ విత్త కార్పొరేషన్లు:-

1. ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియ - (IFCI)
2. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (SFC's)
3. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ (IDBI)
4. ఎగ్సిమ్ బ్యాంకు (Exim Bank)
5. షెడ్యూల్డ్ అండ్ కమర్షియల్ బ్యాంక్స్ లేక వాణిజ్య బ్యాంకులు
6. కో ఆపరేటివ్ బ్యాంకులు.

1) ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (IFSC):- దీనిని పార్లమెంటు శాసనం ప్రకారం పరిశ్రమలకు దీర్ఘకాలిక ఋణం మంజూరు చేయటానికి 1948లో స్థాపించబడినది. ఈ సంస్థ ఋణసౌకర్యాలను ప్రభుత్వ లిమిటెడ్ కంపెనీలకు మరియు సహకార సంస్థలకు మాత్రం మంజూరు చేయును. రాష్ట్ర ప్రభుత్వపు ఆధ్వర్యంలోని కంపెనీలు కూడా నిధులను ఈ కార్పొరేషను నుండి అప్పుగా పొందవచ్చును.

2) స్టేట్‌ఫైనాన్స్ కార్పొరేషన్ (SFC):- భారతదేశ పార్లమెంటు 1951లో రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్రస్థాయిలో మూలధన లభ్యతకై స్టేట్‌ఫైనాన్స్ కార్పొరేషన్లను స్థాపించటానికి చట్ట పూర్వకంగా అవకాశం కల్పించినది.

3) భారత పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు (IDBI):- బారత పరిశ్రమల అభివృద్ధి బ్యాంకులకు సంబందించిన చట్టాన్ని 1964లో అమలు పరచినారు. ఇది 1976 సం.వరకూ భారతీయ రిజర్వ్‌బ్యాంకు అధీనంలో ఉండి తరువాత కేంద్ర ప్రభుత్వ అధీనంలోనికి వెళ్లినవి. ప్రస్తుతం ఈబ్యాంకు స్వతంత్ర్య ప్రతిపత్తిని పొంది స్వంత నిర్వహణలో పనిచేయును. ఈబ్యాంకు కంపెనీల షేర్లను కొనటంద్వారా కంపెనీలకు దీర్ఘకాలిక మూలధనం అవసరాన్ని తీర్చును. ఈబ్యాంకు భారతీయ పరిశ్రమల ఫైనాన్స్ కార్పొరేషను మరియు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ల షేర్లను కూడా కొనుగోలు చేయటమేకాక ఈఆర్థిక సంస్థలకు ఋణాలను కూడా మంజూరు చేయును.

4) ఎక్జిమ్ బ్యాంకు (Exim bank): ఇది భారతదేశపు ఎగుమతి, దిగుమతుల బ్యాంకు: దీనిని 1982సం.లో ఏర్పాటు చేయటం జరిగినది. ఇది ప్రభుత్వ అధీనంలో ఉన్న బ్యాంకు మరియు ఇది ఎగుమతిదారులకు మరియు దిగుమతి దారులకు అవసరమైన ఋణసౌకర్యాలను అందించును. అంతేకాక ఎగ్జిమ్ బ్యాంకు, ఎగుమతిదారులకు, దిగుమతి దారులకు అవసరమైన పరపతిని సమకూర్చే ఆర్థిక సంస్థలకు సహాయపడును. అంతేకాక ఈ బ్యాంకు, భారతదేశంలో ఎగుమతి, దిగుమతిదార్లకు పరపతిని కల్పించే ఇతర ఆర్థిక సంస్థల కార్యకలాపాల నిర్వహణను సమన్వయపరచి ఎగుమతిదార్లకు, దిగుమతిదార్లకు సహాయపడును.

పైన సూచించిన పరపతి సంస్థలతోపాటుగా వ్యాపార సంస్థలు దీర్ఘకాలిక ఋణాలను, వాణిజ్య బ్యాంకులు మరియు షెడ్యూల్డ్ బ్యాంకులు, సహకార పరపతి సంస్థలు, దీర్ఘకాలిక పబ్లిక్ డిపాజిట్లు, సాహసమూలధనం మరియు పరస్పర నిధులు మొ. వాటినుండి పొందును.

దీర్ఘకాలిక పబ్లిక్ డిపాడిట్లు:- వ్యాపార సంస్థలు వాటికి అవసరమైన దీర్ఘకాలిక ద్రవ్యనిధులను ప్రజలనుండి దీర్ఘకాల డిపాజిట్ల రూపంలో సేకరించును. ఈవిధమైన విత్త సౌకర్యాలను పొందటం సులభతరము మరియు ఎక్కువ నియమనిబంధనలు ఉండవు. వ్యాపార సంస్థలు ఈరకమైన డిపాజిట్లను 5సం. కాల పరిమితితో సేకరించును. ఈవిధమైన డిపాజిట్లకు భద్రత ఉండదు; మరియు 8% నుండి 10% వరకూ వడ్డీని చెల్లించెదరు. ఈవిధమైన పబ్లిక్ డిపాజిట్లరూపంలో సేకరించే విత్తం గరిష్టపరిమితి కంపెనీ మొత్తం పూర్తిగా చెల్లించే పెట్టుబడిలో (Paid up capital) 25% కంటే మించరాదు ఈ డిపాజిట్లవలన ప్రజలు తమ ద్రవ్యాన్ని డిపాజిట్ల రూపంలో పెట్టుబడిగా పెట్టి లాభం పొందటానికి వీలు పడుతుంది.

సాహస మూలధనం (Ventur capital):- ఈరకమైన నిధులు నూతన పధకాలు అమలు చేయటానికి కంపెనీలు వినియోగించును. అనగా పరిశోధనల మూలకంగా నూతన సాంకేతిక పద్ధతులను ఉపయోగించి వస్తూత్పత్తిచేస్తారు. ఈరకమైన వస్తూత్పత్తిలో నష్టభయం ఎక్కువగా ఉన్నాకూడా ఫలవంతమైన హెచ్చు ఆదాయాన్ని సంపాదించే అవకాశం కూడా ఉన్నది. ఈసాహస మూలధనం ఏర్పరచుకొన్న కంపెనీలు వాటికి కావలసిన పెట్టుబడిని సమకూర్చుకోవటంతోపాటుగా సాంకేతికపరమైన, ప్రత్యేకీకరణకు సంబందించిన నూతన దృక్పధాన్ని కల్గిఉంటాయి.

పరస్పర నిధులు: (Mutual funds): భారతదేశంలో దీర్ఘకాలిక ఋణ సౌకర్యాలు కల్పించు సంస్థలలో పరస్పర నిధి కూడా ఒకటి. ఇవి 1964లో ప్రవేశపెట్టుబడినవి. ప్రస్తుతం భారతదేశంలో పెద్దమొత్తంలో ప్రయివేటు మరియు ప్రభుత్వరంగాలలో ఇవి స్థాపించబడినవి. పరస్పర నిధి అనగా ఒక సంస్థ సమాజంలో ప్రజలు చేసిన పెద్ద పొదుపు మొత్తాలను సేకరించి ఆ మొత్తాన్ని వివిధరకాలయిన పెట్టుబడి పత్రాలు ఇవి ప్రభుత్వ పెట్టుబడి పత్రాలు, డిపాజిట్ పత్రాలు మొ.వాటిని పెట్టుబడిగా పెట్టు ద్రవ్యనిధి. ఉదా:- యూనిట్ ట్రస్ట్ఆఫ్ ఇండిట (U.T.I), SBI, మాగ్నమ్ ఈక్విటీ ఫండ్, జీవితభీమా సంస్థ అభివృద్ధినిధి, UTI మార్కెట్ ప్రణాళిక, ICICI ప్రుడెన్సియల్ బ్యాలెన్స్ ఫండు, HDFC ఆదాయనిధి, బజాజ్ అలియన్స్ మొదలగునవి.

అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ డిపాజిట్స్ రిసెప్ట్స్(GDR) అమెరికరన్ డిపాజిట్ రిసెప్ట్, (AMD) ముఖ్యమైనవి.

బి) పెట్టుబడి మార్కెట్లు:- వీటిలో ముఖ్యంగా రెండు రకాలు ఉన్నవి.

1. ద్రవ్య మార్కెట్టు 2. పెట్టుబడి మార్కెట్ వ్యవస్థలోని స్వల్పకాలిక ఋణాలను మంజూరు చేయు, మరియు సేకరించు ద్రవ్య సంస్థలకు సంబందించినది.

1. ద్రవ్య మార్కెట్టు:-ఇలాంటి ద్రవ్య మార్కెట్టు రోజువారీ కార్యకలాపాల నిర్వహణ మూలధనాన్ని (working capital) సమకూర్చును. ఈఋణాలపై వడ్డీరేటు పెట్టుబడి మార్కెట్టు సంస్థలు విధించే వడ్డీరేటు కంటే తక్కువగా ఉంటుంది. ఈ మార్కెట్‌లో ఋణాలను ఒక రోజునుండి, ఒక వారం, ఒకనెల, 3 నుండి 6 నెలల కాలపరిమితితో పొందవచ్చును. ఈఋణాలను వ్యాపార వినిమయ పత్రాలు, స్వల్పకాలిక కో-ఆపరేటివ్ సంస్థల బాండ్లు, ట్రెజరి బిల్లులు మొ.నవి తనఖా పెట్టి పొందవచ్చును. ద్రవ్య మార్కెట్లలో వాణిజ్య బ్యాంకులు, అసంఘటిత వడ్డీవ్యాపారులు కూడా ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు.

2. పెట్టుబడి మార్కెట్లు:- దీర్ఘకాలిక స్థిరమూలధనాన్ని ఫలరూపంలో పొందటానికి, ఇవ్వటానికి అవసరమైన సౌకర్యాలను కల్పించు సంస్థాగత వ్యవస్థలను పెట్టుబడి మార్కెట్లు అంటారు ఈమార్కెట్లలోని సంస్థలు మంజూరు చేయు ఋణాలపై వడ్డీరేటు ద్రవ్య మార్కెట్ల సంస్థల వడ్డీరేట్ల కంటే తక్కువగా ఉండును. సాధారణంగా ఇవి సంస్థలకు అవసరమైన స్థిర మూలధనాన్ని సమకూర్చును. ఇవి 20 నుండి 30 సం.ల కాలపరిమితిగల ఋణాలను మంజూరు చేయును. పెట్టుబడి సంస్థలు, ద్రవ్యసంస్థలు, పెట్టుబడి ట్రస్టులు (Investment trusts), పరస్పర

నిధులు (mutual funds) మొ. సంస్థలు పెట్టుబడి మార్కెట్లలో ప్రముఖమైనవి.

షేరు మార్కెట్లు (షేర్ల వినిమయ కేంద్రాలు) (Stock Exchange) : ఇది మూలధనపు మార్కెట్టులో ఒక అవయవం వంటిది. చలామణిలో ఉన్న షేర్లు మరియు బాండ్లను కొనే వారు అమ్మేవారు లేక వారి తరపున వారి ప్రతినిధులుగా వ్యవహరించేవారు ఉండు స్థలమే షేరు మార్కెట్ అని పిలువబడును. ప్రపంచంలో మొదటిసారిగా షేరు మార్కెట్ 1773లో లండన్ నగరంలో ఏర్పడినది. భారత దేశంలో ప్రథమ షేరు మార్కెట్టు 1875లో బొంబాయి నగరంలో ప్రారంభించబడినది. ప్రస్తుతం మనదేశంలో 24 షేరు మార్కెట్లున్నవి. వీటిలో 13 ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే కంపెనీలయితే, ఆరు కంపెనీల హామీపై నియమింపబడినవి. మిగిలినవి స్వచ్ఛంద లాభరహిత సంస్థలుగా ఏర్పడినవి. కేవలం ఎనిమిది షేరు మార్కెట్లు మాత్రం శాశ్వత షేరు మార్కెట్లుగా ఉన్నవి. మిగిలినవి కొనసాగాలంటే ప్రతి సంవత్సరం కాలపరిమితిని క్రొత్తగా పొడిగించు (renew)కోవలెను.

షెరు మార్కెట్లు షేర్లను మరియు సెక్యూరిటీలను కొనుగోలు చేయటాన్ని, విక్రయించటాన్ని నియంత్రిస్తుంది. ఇవి ప్రభుత్వ అదుపులో ఉండును. ఇవి షేర్లను, బాండ్లను అమ్మటము, కొనటమే కాక వీటిని పొందిన షేరు మార్కెట్ల సభ్యులకు తమవ్యాపారాన్ని కొనసాగించటానికి ఒక ప్రదేశాన్ని ఏర్పాటు చేయును. ఈసభ్యులు వారి స్వంత నియమాలు, పత్రాలు, సాంకేతిక పదాలు (codes) ఏర్పాటుచేసుకుని పాటించుతూ ఉంటారు.

జాతీయ షేరు వినిమయ కేంద్రాన్ని (NSE) జాతీయ స్థాయిలో షేర్ల వ్యాపారానికి సౌలభ్యం కల్గించటానికి స్థాపించబడినది. ఈసంస్థ పెట్టుబడిదార్లకు అంతర్జాతీయ పెట్టుబడి మార్కెట్ల దిశలోనే భారతదేశపు ద్రవ్య మార్కెట్టు కూడా వ్యవహరించు విధంగా సహాయపడును. ఇది 1993లో కార్యకలాపాలులను ప్రారంభించినది. ప్రస్తుతం ఇది కంప్యూటర్లు, దూరవాణికి, టెలెక్స్, ఫ్యాక్స్‌ల సహాయంతో దేశవ్యాప్తంగా వ్యాపారాన్ని కొనసాగించుచున్నది. ఈజాతీయ షేరు వినిమయ కేంద్రంలో బ్రోకర్లకు మాత్రం వ్యాపార లావాదేవీలు చేయటానికి అవకాశం ఉంటుంది.

అభ్యాసాలు

I. కింది వాక్యాలలో వదిలిన స్థళాలను సరైన పదాలతో పూరించండి.

1. వ్యవహార సంస్థలకు రెండు విధాల ఆర్థిక అవసరాలు ఉంటాయి. అవి ఏ వనగా ________ మరియు ________
2. వస్తువులను సరఫరా చేయువారు కొనడం వల్ల అప్పు చేస్తారు. దీనిని ________ అప్పు అంటారు.
3. వ్యవహార సంస్థలు తమ దినసరి పనుల కొరకు ________ విధమైన అప్పు చేస్తారు.
4. అత్యంత త్వరితగత అవసరాల కొరకు వ్యవహార సంస్థలు ________ నుండి అప్పు చేస్తారు.

5. కూడబెట్టిన పెట్టుబడి సంస్థల పెట్టుబడిని చిన్నచిన్న భాగాలుగా విభజిస్తారు. వీటిని __________ అని పిలుస్తారు.

6. వ్యవహార సంస్థల నిర్ణాయక, అనిర్ణాయకాలకు అప్పు ఇచ్చే బ్యాంకు __________

7. భారతీయ పారిశ్రామిక ఆర్థిక సంస్థ __________ సంవత్సరంలో స్థాపించబడింది.

8. భారతదేశంలో మొట్ట మొదట షేరు మార్కెట్ __________ పట్టణంలో ప్రారంభమైంది.

II క్రింది ప్రశ్నలకు రెండులేక మూడు వాక్యాలలో సమాధానాలు రాయండి

1. వ్యాపార శాస్త్రంలో విత్తం నిర్వహణ అందురె ఏమి?
2. వ్యాపార సంస్థలకు అవసరమైన రెండు రకాల ఋణాలు ఏవి?
3. వ్యాపార సంస్థలకు స్వల్పకాలిక ఋణసదుపాయం చేసే నాలుగు మూలాధారముల గురించి తెలుపుము
4. వ్యాపార సంస్థలకు స్వల్పకాలిక ఋణం ఆవశ్యకత ఏమి?
5. దీర్ఘకాలిక ఋణం అనగానేమి?
6. పరస్పర నిధులకు సంబందించి ఏవైనా మూడు సంస్థలను తెలుపండి.

II క్రింది ప్రశ్నలకు ఎనిమిది లేక పది వాక్యాలలో జవాబులు రాయండి

1. వ్యాపార సంస్థలలో ఋణం ప్రాముఖ్యత మరియు పాత్రను తెలుపుము.
2. వ్యాపార సంస్థల దీర్ఘకాలిక ఋణం పొందటానికి గల కారణాలను క్లుప్తంగా వివరించండి.
3. 'షేర్లు డిబెంచర్లను జారీచేయుట' - దీర్ఘకాలిక వరపతిలో ముఖ్యమైన పాత్రనువహిస్తుంది. అవి ఏవి? ఏవిధంగా వ్యాపారంలో సహాయపడును.
4. వ్యాపారాన్ని కొనసాగించుటకు కావలసిన మూలధనాన్ని సమకూర్చుటలో ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ల పాత్రను వివరించండి.?
5. దీర్ఘకాలిక పబ్లిక్ డిపాజిట్ల అందురె ఏమి? వాటివలన కలుగు లాభాలు తెలుపుము.
6. ద్రవ్య మార్కెట్ అంటే ఏమి? ఇది పెట్టుబడి మార్కెట్‌కంటే ఎట్లా భిన్నంగా ఉన్నది?
7. వ్యాపార సంస్థల ద్రవ్య అంశాలకు సంబంధించి షేరు మార్కెట్ల పాత్రను వివరించండి.

*****

అభ్యానము-3

మార్కెట్ నిర్వహణ

ఈ అధ్యాయంలో ఈ కింది విషయాలను తెలుసుకుంటారు.

- మార్కెట్ - అర్థం మరియు రకాలు
- విక్రయ వ్యవస్థ - అర్థం మరియు ప్రాముఖ్యత
- విక్రయ వ్యవస్థ మిశ్రమం - ఉత్పదక వస్తువు, ధర, స్థలం, ప్రమోషన్
- ఉత్పత్తిదారుడు - మధ్యవర్తులు, వినియోగదారులు
- వినియోగదారుల హక్కులు మరియు వినియోగదారుల న్యాయస్థానాలు

మార్కెట్ నిర్వహణ లేక విక్రయ శాస్త్రాన్ని అర్థం చేసుకోవాలంటే మార్కెట్ గురించి కొన్ని విషయలు తెలుసుకోవాలి.

మార్కెట్ - అర్థం :- మార్కెట్ అన్నపదం లాటిన్ భాషలోని 'మార్కటస్' అన్న పదం నుండి గ్రహించబడినది. దీనికి అర్థం వ్యాపారము లేక వ్యాపారం జరిగె ఒక ప్రాంతం. వాడుక భాషల మార్కెట్ అనగా అది ఒక స్థలానికి సంబందించినది. ఆస్థలంలో కొందరు కొనుగోలుదారులు మరియు అమ్మకపుదారులు పరస్పరం ముఖాముఖి కలిసి వారి కొనుగోలు, అమ్మకము పనులు చేస్తూ ఉంటారు. అనగా ఒక స్థలంలో వస్తువులు కొనుగోలు, అమ్మకము జరుగుచూ ఉండును.

మార్కెట్లు - రకాలు:- వివిధ రకాల స్వభావాల ఆధారంగా మార్కెట్లు వివిధ రకాలుగా విభజింపబడినవి. అవి ఏవనగా:-

1. **భూమి వైశాల్యం ఆధారంగా ఆధారంగా:- (On the basis of area)**

   స్థానిక మార్కెట్ - ఈ రకమైన మార్కెట్టు సాధారణంగా ఒక ప్రత్యేక ప్రదేశంలో మాత్రం కొనుగోలు అమ్మకాలు జరుగును. ఇది ఆప్రాంతానికి మాత్రమే పరిమితమై ఉండును.

   ప్రాంతీయ మార్కెట్:- ఈ రకమైన మార్కెట్ సాధారణంగా ఒక ప్రత్యేకమైన భూగోళ ప్రాంతానికి లేక ఒక రాష్ట్రానికి మాత్రం చెంది ఉంటుంది.

   జాతీయ మార్కెట్:- ఈ రకమైన మార్కెట్లు వాటి కార్యకలాపాలు ఒక దేశ సరిహద్దులలోపల జరుగును.

   అంతర్జాతీయ మార్కెట్:- ఈ రకమైన మార్కెట్లు వాటి కార్యకలాపాలు ఒక దేశపు సరిహద్దులను దాటి ఇతర దేశాలలో జరుగును.

2. **వస్తువుల ఆధారంగా మార్కెట్విభజన:- (On the basis of area)**

   వస్తువుల మార్కెట్ :- ఈ రకమైన మార్కెట్లలో వివిధరకాల వస్తువులు అనగా ముడిసరుకులు, సగం తయారయిన వస్తువులు, ఉత్పాదక వస్తువులు, వినియోగ వస్తువులు మొ. వాటి కొనుగోలు, అమ్మకము జరుగును.

ద్రవ్యపు మార్కెట్లు:- ఇది ఒక ప్రత్యేకతమైన మార్కెట్టు. ఇక్కడ వ్యాపార కార్యకలాపాలకు అవసరమైన స్వల్పకాల, ఋణాలు వ్యాపార సంస్థలకు లభించును.

పెట్టుబడి మార్కెట్:- ఇది ఒక ప్రత్యేకమైన మార్కెట్టు. ఇది వ్యాపార సంస్థలకు అవసరమైన దీర్ఘకాలిక ఋణా సౌకర్యాలను అందజేయును. ఇవి సాధారణంగా ద్రవ్య సంస్థలయి ఉండును. ఉదా: షేరు మార్కెట్లు.

3) **పరస్పర సంబంధంపై ఆధారపడిన మార్కెట్లు (on the basics link)**

ప్రాథమిక మార్కెట్టు:- ఈ రకమైన మార్కెట్లలో ఉత్పత్తి దార్లు తమ వస్తువులను టోకు వర్తకుల (wholeseller)కు అమ్ముతారు. (ముఖ్యంగా వ్యవసాయ వస్తువులు).

ద్వితీయ మార్కెట్టు:- ఈ మార్కెట్టులో టోకు వ్యాపారులు తమ సరుకులను చిల్లర వ్యాపారలకు (retailers)

చివరి మార్కెట్టు:- ఈ రకమైన మార్కెట్టులో చిల్లర వర్తకులు సరుకులను తక్కువ ప్రమాణంలో, వినియోగదారులకు దుకాణాల ద్వారా అమ్ముతారు.

4. **వ్యాపారపు ప్రమాణం ఆధారంగా విభజన:-**

టోకు వ్యాపారపు మార్కెట్:- ఈ రకమైన మార్కెట్లులో చిల్లర వర్తకులకు టోకు వర్తకులు పెద్ద ప్రమాణాలలో వస్తువులను అమ్ముతారు.

చిల్లరగా అమ్మె మార్కెట్టు:- ఈ రకమైన మార్కెట్‌లో వస్తువులు తక్కువ ప్రమాణంలో వినియోగదారుల అవసరాలను బట్టి వస్తువులను వారికి విక్రయించెదరు.

5. **వ్యాపార నిర్వహణ ఆధారంగా విభజన:-**

స్థానిక మార్కెట్టు:- ఇక్కడ అమ్మకపుదారులు వస్తువులను వినియోగదారులకు వారు ఉన్న స్థలంలోనే విక్రయిస్తారు. వినియెగదారులు కూడా దానికి నమ్మతించి అమ్మకపుదారులు ఉన్న స్థలంలోనే కొనుగోలు చేస్తారు.

6. **వస్తువుల సహజ స్వభావం ఆధారంగా విభజన:-**

వినియోగదారుల మార్కెట్టు:- ఈరకమైన మార్కెట్టులో వస్తువులను స్వంత వినియోగానికై కొనుగోలు చేస్తారు.

7. **ఉత్పత్తిదారుల మార్కెట్టు:-** ఈ రకమైన మార్కెట్లలో వస్తువులను ఉత్పత్తిచేయటానికి కొనుగోలు చేస్తారు.

ఉదా: ఉత్పాదక కారకాలు, ముడిసరుకులు మొ.నవి నియమబద్ధత లేక క్రమ బద్ధత ఆధారంగా:-

ఈ రకమైన మార్కెట్లు కొన్ని నియమాల ప్రకారం క్రమబద్ధంగా కొనసాగును.

నిబంధనా రహిత స్వేచ్ఛా మార్కెట్లు:- ఈ మార్కెట్లు ఎలాంటి నియమ నిబంధనలూ లేకస్వేచ్ఛగా వ్యవహరించును. అనగా కొనుగోలు, అమ్మకాలపై ఎలాంటి నిబంధనలూ ఉండవు.

8. సాంప్రదాయ మరియు సాంప్రదాయ రహిత మార్కెట్లు:-

సాంప్రదాయ మార్కెట్లు:- ఇవి పూర్వకాలం నుండీ కొనసాగుతూ వస్తున్న మార్కెట్లు. ఇక్కడ కొన్ని పాతకాలంనాటి నిర్ణయాల పై ఆధారపడి వస్తుమార్పిడి జరుగును. ఇది ఒక ప్రత్యేక స్థలంలో మార్కెట్ ఏర్పడును. ఒక స్థలం, కొనుగోలుదారులు, అమ్మకపు దారులు, వస్తువుల ప్రమాణం, స్వభావం మొ.నవి ఒక ప్రత్యేక రీతిలో ఉండును.

సాంప్రదాయ రహిత మార్కెట్లు:- ఈరకమైన మార్కెట్లకు ఒక నిర్ణీతమైన స్థలం ఉండదు. కొనుగోళ్లు, అమ్మకాలు ఎక్కడ అయినా ఏప్రదేశంలో అయినా జరుగుతాయి.

- ఉదా:- తపాలా ద్వారా అమ్మకాలు చేసేసంస్థలు (mail order houses)
- దూరవాణి ద్వారా జరిగే కొనుగోళ్లు (teleshoppe)
- వాస్తవమైన దుకాణాలు (virtual stores)
- వస్తువులు వాటిధరలతో కూడిన కేటలాగ్ మార్కెట్లు (catalogue market)

అమ్మకపు వ్యవస్థ (Marketing):-

అర్థం:- మార్కెటింగ్ అంటే మార్కెట్ కంటే ఎక్కువ అర్థాన్ని తెలియజేయును. మార్కెటింగ్ అంటే వస్తువులు మరియు సేవలు వాటికి సంబందించిన కార్యకలాపాలు ఉత్పత్తిదారులకు మరియు వినియోగదారులకు మద్యనిరాటంకంగా కొనసాగుట.

ఫిలిప్ కూట్లర్ ప్రకారం "విక్రయ వ్యవస్థ లేక మార్కెటింగ్ ఒక సామాజిక కార్యకలాపం. దాని వలన జరిగే మానవ చర్యలు మార్పిడి పద్ధతిద్వారా తమ కోరికలను, అవసరాలను సంతృప్తి పరచుకొనెదరు.

అమెరికన్ మార్కెటింగ్ అసోసియేషన్ నిర్వచనం ప్రకారం - మార్కెట్ వ్యవస్థ ఉత్పత్తిదారులనుండి వినియోగదారులకు లేక కొనుగోలుదారులకు వస్తువులు మరియు సేవలను నిరాటంకంగా కొనసాగే వ్యాపార కార్యకలాపం.

పైన పేర్కొనిన నిర్వచనాల ప్రకారం మార్కెట్వ్యవస్థ భౌతికంగా వస్తువులను మరియు సేవలను వినియోగదారులకు తనంతటతానే విక్రయంచేయదు. అయితే అన్ని మార్కెట్ వ్యవస్థలూ వినియోగదారులకు అత్యంత ప్రాముఖ్యతనివ్వరు.

విక్రయ వ్యవస్థ విధులు:- మార్కెటింగ్‌లో ఎన్నో విధులు ఉన్నాయి కొన్ని ప్రత్యేకమైన విధులు:-

1. కొనుగోలు మరియు అమర్చుట
2. అమ్మకము
3 రవాణా
4. గిడ్డంగి సదుపాయాలు

5. మార్కెట్ పరిశోధన 6. ప్రమాణీకరణ మరియు శ్రేష్ఠత
7. శ్రేష్ఠత ఆధారంగా వర్గీకరణ 8. ముద్రవేయుట

1. **కొనుగోలు మరియు అమర్చుట** : Buying and assembling విక్రయ వ్యవస్థలో ఉత్పత్తిదారులు. ఈ వస్తువులను ఉత్పత్తి చేయటానికి కొనుట లేక వస్తువులను మద్యవర్తుల నుండి కొనుగోలుచేసి మారువర్తకం చేయుట. ఇది వినియోగం కొరకు వస్తువులను వినియోగదారులు కొనుగోలు చేయుట కాదు కొనుగోలు చేసివాటిని ఒక స్థలంలో పోగుచేసి అన్నిటినీ ఒక ప్రత్యేకమైన స్థలంలో అమర్చిఉంచెదరు. వాటిని వివిధ స్థలాలనుండి వివిధ సప్లయ్‌దారులనుండి సేకరించెదరు.

2. **అమ్మకము:-** మార్కెటింగ్‌లోని చివరి కార్యకలాపముూ అమ్మకము వస్తువులను అమ్మకము ద్వారా వినియోగదారులకు పంపిణీచేస్తారు. ఒక లాభసాటి ధరను నిర్ణయించి అమ్మకపుదారుడు వినియోగదారులకు విక్రయించెదరు. మార్కెట్టు ఏర్పాటు, నిర్వరణ, విస్తరణ ఒక వస్తువుకు సంబందించి పై అంశాలు కూడా విక్రయం అన్న కార్యకలాపంలో చేర్పచబడినవి.

3 **రవాణా:-** రవాణా అన్నది మార్కెట్‌లోని అంతర్గత భాగము. రవాణా అన్నది వస్తువులకు సంబందించి వినిమయ ప్రయోజనం (T ime utility) స్థల ప్రయోజనం, మరియు వస్తువులకు విలువను కూడా సృష్టించును. వేగము మరియు ధరలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలు ఆధారపడి ఉండును. అనగా ఏ రకమైన రవాణా మాద్యమాన్ని ఉపయోగించాలి అన్నది ఆవస్తువు ధర, అమ్మవలసిన సమయాలపై ఆధారపడి ఉండును.

4. **గిడ్డంగి సదుపాయాలు:-** ఒక వస్తువు ఉత్పత్తికి మరియు అమ్మకానికి మద్య కొంత సమయం ఉంటుంది ఆసమయంలో ఉత్పత్తిని గిడ్డంగులలో భద్రపరచవలసిన అవసరం ఉన్నది.

5. **మార్కెట్ పరిశోధన:** భవిష్యత్తులో సమాజంలోనూ వినియోగదారుల అభిరుచులలోనూ వచ్చే మార్పుల కనుగుణంగా వస్తువుల ఉత్పత్తి పద్దతులు, డిమాండు మారుతూ ఉండును. దీనికి సంబందించి మార్కెట్ పరిశోధనలు అత్యవసరము.

6. **ప్రమాణీకరణ మరియు శ్రేష్ఠత:** (Standarization and Grading) మార్కెట్ వ్యవస్థలో ప్రమాణ విశ్లేషణ లేక శ్రేష్ఠత అనగా వస్తూత్పత్తి భౌతిక రూపం, ఒకే రకంగా ఉండటము, వస్తువు నాణ్యత మొ. వాటికి సంబందించి కొన్ని ప్రమాణాలు మార్కెట్లలో ఉండును. వస్తువులు వాటికి అనుగుణంగా ఉన్నవా లేదా అన్న అంశంపై దాని ధర, అమ్మకము ఆధారపడి ఉండును.

7. **శ్రేష్ఠత ఆధారంగా వర్గీకరణ:** (Grading) గ్రేడింగ్ అనగా మార్కెట్టులోని వస్తువులను కొన్ని ప్రమాణాల ఆధారంగా వివిధరకాలుగా విభజించవచ్చును. అనగా మేలు రకమైన

వస్తువులు, తక్కువ రకం వస్తువులు అని విభజించి ధరలు నిర్ణయించుట వలన వినియోగదారులు నాణ్యతను గుర్తించి కొనుగోలు చేస్తారు.

8. **ముద్రవేయుట (Branding):-** బ్రాండింగ్ అనగా ఒక గుర్తును లేక అక్షరాన్ని వస్తువుపై ముద్రించుట ద్వారా దానిని అదే రకపు ఇతర వస్తువులనుండి వేరుచేయవచ్చును. ముద్ర వేసే పద్దతుల వలన అమ్మకపు ఖర్చులు తగ్గును, డిమాండు పెరుగును, ఆప్రత్యేక బ్రాండు వస్తువులకు మార్కెట్టు కూడా విస్తరించును. వ్యాపారస్థులు తమ వస్తువులకు నిర్ణయించే బ్రాండులను వ్యాపార మార్కెట్టుచట్టం క్రింద నమోదుచేసుకోవలెను. 'A' అన్న అక్షరము ఒక వృత్తంలో ముద్రించి అన్ని వస్తువుల మీద వాటి ప్యాకేజిమీద కనబడువిధముగా చేయవలెను. వినియోగదారులు అటువంటి బ్రాండు వస్తువులపై ప్యాకెట్లపై చూచినపుడు అది చట్టపరంగా నమోదు అయినది అని అర్థం చేసుకొనెదరు. మరి ఏ ఇతర వ్యాపారి అయినా ఆబ్రాండును తాను ఉత్పత్తిచేసిన వస్తువులకు ఉపయోగించినచో అతడిపై చట్టపరంగా చర్య తీసుకోబడును.

9. **భీమాసౌకర్యం:-** ఇది మరొక ముఖ్యమైన ప్రక్రియ. మార్కెటింగ్‌లో ఎన్నో ప్రమాదాలు కూడా ఉన్నవి. వస్తువులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తరలలిచే సమయంలో లేక గిడ్డంగిలో సేకరించి ఉంచినపుడు ప్రమాదవశాత్తూ నాశనం అయ్యే పరిస్థితులు ఉండును. ఇటువంటి ప్రమాదాలు సంభవించినపుడు వ్యాపారస్తులు నష్టపోకుండా భీమా కంపెనీలు నష్టపరిహారాన్ని అందజేయును.

విక్రయ వ్యవస్థ నిర్వహణా ప్రాముఖ్యత: (Importance of Marketing)

ఒక దేశపు ఆర్థికాభివృద్దిలో విక్రయ వ్యవస్థ లేక మార్కెటింగ్ ప్రముఖ పాత్ర వహించును. అర్థికాభివృద్ధిలో దీని పాత్ర:-

- **జీవన ప్రమాణం:-** వివిధ రకాల వస్తువులు, సేవల లభ్యత మరియు వినిమయం ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచును. మార్కెటింగ్ ద్వారా ప్రజలకు కావలసిన వస్తుసేవలను సకాలంలో, నాణ్యమైన వాటిని ప్రజలకు అందించి వారి జీవన ప్రమాణాన్ని వృద్దిచేయవచ్చును.
- **వినియోగదారుల సంతృప్తి:-** వివిధ రకాలయిన వస్తువులు సేవలు విక్రయించుటవలన వినియోగదారులకు రకరకాలయిన వస్తువులను సేవలను పొందే అవకాశం లభిస్తుంది. ఇది ప్రత్యేక్షంగా వినియోగదారుల సంతృప్తిని పెంచటమేకాక, ఉత్పత్తిని కూడా పెంచటానికి ప్రోత్సాహం కల్పిస్తుంది.
- **ఉద్యోగ అవకాశాలు:-** మార్కెటింగ్ వ్యవస్థలో అనేక సంస్థలు భాగం వహిస్తాయి. ఉదా:- ఉత్పత్తిదారులు, టోకు వ్యాపారులు, మారు వర్తకులు, రవాణా సంస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు, వస్తువులను నిరంతరంగా సరఫరా చేసే నిర్వాహక సంస్థలు మొ.నవి. ఈ సంస్థలు, వ్యాపారస్తులు మార్కెటింగ్ కార్యకలాపాలు నిర్వహించు సమయాన ఎన్నో ఉద్యోగ అవకాశాలు. దేశ వ్యాప్తంగా సృష్టించబడును.

- **వనరులు:- (Resources)** మార్కెటింగ్ వలన అత్యధికంగా వనరులు ఉత్పత్తిలో ఉపయోగపడి, తప్పనిసరిగా భారీ ఎత్తున వినియోగింపబడును.

- **అంతర్జాతీయ మార్కెటింగు:-** మార్కెటింగులో స్వదేశీ వ్యాపారం మాత్రమేకాక వస్తుసేవలను దేశ సరిహద్దులు దాటి విదేశాలకు కూడా విక్రయించవచ్చును దీనివలన విదేశీ మారక ద్రవ్యం సంపాదించటమేకాక విదేశాలతో సత్సంబంధాలను కూడా పెంపొందించుకోవచ్చును.

- **ఆర్థికాభివృద్ధి:-** ప్రణాళికా బద్ధమైన వనరుల పంపిణీ మరియు అధిక ఉద్యోగ అవకాశాలు ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచి, పొదుపు మరియు ఆదాయ స్థాయిలను పెంచి దేశస్థాయిలో ఆర్థికాభివృద్ధిని సాధించటానికి మార్కెటింగు దోహదం చేస్తున్నది.

మార్కెట్ మిశ్రమం (Marketing Mix)

అర్థం:- మార్కెటింగ్ పద్ధతులను ఏర్పాటు చేసి, అమలు చేయటాన్ని 'మార్కెటింగు మిక్స్' అని అందురు.

ఈ భావనను మొదటిసారిగా ప్రస్తావించిన వ్యక్తి - అమెరికాలోనిఒక హార్డ్‌వేర్ బిజినెస్ స్కూల్ ప్రొఫెసరు ఎన్.హెచ్.బోర బోర్డన్. అతడి ప్రకారం మార్కెటింగ్ మిశ్రమం రెండు జాబితాలలో సూచింపబడినది.

- మార్కెటింగు కార్యక్రమానికి సంబందించిన ముఖ్యమైన అంశాల జాబితా. మార్కెటింగు కార్యాలకు దోహదం చేసే అంశాల జాబితె.

- మార్కెటింగు మిశ్రమానికి సంబందించిన అంశాలను ముఖ్యంగా నాలుగు ప్రభావాలుగా విభజింపవచ్చును.

మార్కెటింగ్ మిక్స్ యొక్క నాలుగు ముఖ్యమైన ప్రభావాలు

1. **వస్తు మిశ్రమం Product mix:-** ఈఅంశం మార్కెటింగ్ మిశ్రమంలో చాలా ప్రధానమైనది. వస్తుమిశ్రమం అనగా విక్రయించే సరుకుల ప్రధాన లక్షణాలను పొందిన వివిధ ప్రత్యామ్నాయ వస్తువుల సంయోగం అని పేర్కొనవచ్చును (Different alternative combinations of the feature of marketing). ఉత్పత్తిదారులు నాణ్యమైన సరకులను ఉత్పత్తి చేయటంతోపాటుగా అనేక రకాల సరకులు లేక వస్తువులు, వాటి వర్గీకరణ, వాటిపై ముద్రలు వేయటం, ఉత్పత్తిచేసిన వాటిపై గుర్తులను ముద్రించుట (Branding) మరియు ఆకర్షణీయమైన ప్యాకెట్లలో వాటిని ఉంచుట మొ. సేవల మిశ్రమం దానిలో చేరిఉండును. వినియోగదారుల సంతృప్తి కూడా వస్తువు మిశ్రమలో చేరి ఉండును.

2. **ధర మిశ్రమం:-** ధర అనగా వినియోగదారుడు తనకు కావలసిన వస్తువులను లేక సేవలను పొందటానికి దాని విలువను ద్రవ్యరూపంలో చెల్లించును. వినియోగదారుడు కొన్నిసార్లు తగ్గింపు ధరలు, మినహాయింపులు, పరపతి సమయం, చెల్లింపు పద్ధతులు మొ.వాటిని ఉపయోగించుకొనును.

3. **స్థల మిశ్రమం:** ఒక సంస్థ వివిధరకాలయిన కార్యకలాపాలను అనుసరించి వస్తువులను మార్కెట్లో అందుబాటులో ఉంచటాన్ని స్థల మిశ్రమంగా భావించవచ్చును. స్థలమిశ్రమం అన్ని రకాల పంపిణీ మార్గాలకూ ప్రాముఖ్యత నిచ్చును. ఇది వినియోగదారుల కోరికల ప్రకారం ఒక స్థలం నుండి మరొక స్థలానికి రవాణా చేయబడటం కూడా స్థలమిశ్రమంలో చేరి ఉండును.

4. **ప్రచారపు మిశ్రమం:-** దీనిని సందేశ మిశ్రమం అని కూడా భావించవచ్చును. ఈమిశ్రమం ప్రకారం అమ్మకపుదారులు తమ ఉత్పత్తులను ప్రచారం ద్వారా కొనుగోలు చేసే సామర్థ్యం ఉన్న వినియోగదారులకు విక్రయించటానికి ప్రయత్నించెదరు. ప్రచారమిశ్రమంలో ప్రకటనలు, సేల్స్‌మెన్‌ను నియమించుట, అమ్మకపు ప్రమోషను మరియు ప్రచారము మొ.నవి ఉన్నది. ఒక్క మాటలో వివరించాలంటే వినియోగదారులను ఆకర్షించి వస్తువులను వారికి విక్రయించటానికి నిర్వహించే అన్ని రకాల కార్యకలాపాలు ప్రమోషన్ మిక్స్‌లో చేరిఉన్నవి.

వస్తువుల మార్పిడి, ఉత్పత్తిదారులు, మధ్యవర్తులు మరియు వినియోగదారుల పాత్ర:-
(Role of producer middlemen and consumers in the exchange of goods)

పంపిణీ చేయు మార్గాలు మార్కెటింగులోని స్థలమిశ్రమంలో ముఖ్యమైన పాత్రవహించును. వస్తువుల మార్పిడి ద్వారా వస్తువులపై యాజమాన్యం ఉత్పత్తిదారుడినుండి వినియోగదారుడికి బదిలీ అగును. ఈప్రక్రియ పంపిణీ వ్యవస్థ వలన జరుగును.

పంపిణీ మార్గాలు ముఖ్యంగా రెండు వర్గాలుగా విభజింపవచ్చును. అవి ఏవనగా:-

a. ప్రత్యేక్ష పంపిణి లేక ప్రత్యక్ష అమ్మకం

b. పరోక్ష పంపిణి లేక పరోక్ష అమ్మకం

(a) ప్రత్యేక్ష పంపిణి లేక ప్రత్యక్ష అమ్మకం : ప్రత్యక్ష విక్రయంలో వస్తువులను ఉత్పత్తిదారులే ప్రత్యక్షంగా వినియోగదారులకు విక్రయించెదరు. ఉదా: బాటా షూ, రేమాండ్ క్లాత్ షాపులు.

(b) పరోక్ష పంపిణి లేక పరోక్ష అమ్మకం పరోక్ష అమ్మకాలలో క్రింది పంపిణీ మార్గాలు ఉన్నవి.

1. ఉత్పత్తిదారుడు → మారు వర్తకుడు → వినియోగదారుడు
2. ఉత్పత్తిదారుడు → టోకు వర్తకుడు → మారువర్తకుడు

3. ఉత్పత్తిదారుడు → ఏజెంట్ -టోకు వర్తకుడు → మారు వర్తకుడు

4. ఉత్పత్తి దారుడు → టోకు వర్తకుడు → వినియోగదారుడు

1. **ఉత్పత్తిదారుడు → మారు వర్తకుడు → వినియోగదారుడు** : ఈ రకమైన పంపిణీలో ఉత్పత్తిదారుడు వస్తువులను మారు వర్తకులకు అమ్మగా, అతడు వినియోగదారులకు ఆ వస్తువులను ప్రత్యక్షంగా అమ్మును. సాధారణంగా ఈ రకమైన మార్గంలో అధిక విలువగలిగిన వస్తువులు మరియు మన్నికగల వస్తువులు చేర్చవలెను. ఉదా:- రెడీమేడ్ దుస్తులు ఆటోమొబైల్ పరికరాలు. మారు వర్తకులే మద్యవర్తులుగా వ్యవహరించెదరు.

2. **ఉత్పత్తిదారుడు → టోకు వర్తకుడు → మారువర్తకుడు→ వినియోగదారుడు:** ఈ రకం అమ్మకపు విధానంలో ఉత్పత్తిదారులు ఎక్కువ ప్రమాణంలో సరుకులను టోకు వర్తకులకు విక్రయించెదరు. టోకు వ్యాపారులు మారు వర్తకులకు తక్కువ ప్రమాణంలో అమ్ముతారు. చివరకు మారు వర్తకులు వినియోగదారులకు వారికి అవసరమైన ప్రమాణంలో విక్రయించెదరు.

   ఉదా:- నిత్యావసర వస్తువులు, మందులు, ఇనుప సామాను, స్టేషనరీ మొ.నవి.ఈ సందర్భంలో టోకు వర్తకులు విక్రయ కార్యకలాపాలలో ఎక్కువ ప్రచారంచేసి అమ్మటానికి కావలసిన ఉత్సాహాన్ని సమకూర్చెదరు.

3. **ఉత్పత్తిదారులు → ఏజెంట్ → మారువర్తకులు → వినియోగదారులు** : ఈరకమైన పంపిణీ విధానంలో మారువర్తకులు తక్కువ సంఖ్యలో ఉంటారు. ఉత్పత్తిదారులు కొందరు ఏజెంట్లను నియమించెదరు. వారు నేరుగా మారువర్తకుల దగ్గరకు వెళ్లి సరకులను అమ్ముతారు. మారు వర్తకులు ఆ సరకులను వినియోగదారులకు అమ్ముతారు. ఈ రకమైన పంపిణీ పారిశ్రామిక వస్తువులు మరియు వ్యవసాయ వస్తువుల విషయంలో జరుగును.

4. **ఉత్పత్తిదారులు → ఏజెంట్లు → టోకు వర్తకుడు → మారు వర్తకుడు:-** వినియోగదారుడు:- ఈరకమైన పంపిణీ విధానం దీర్ఘమైన సంపూర్ణమైన పంపిణీ పద్ధతి. ఈపద్ధతిలో మొదట సరకులు ఏజంట్లకు అమ్మబడును. తరువాత వారు ఆసరకులకు వారికి రావలసిన లాభాన్ని చేర్చి, టోకు వర్తకులకు విక్రయించెదరు. వారుకూడా వారికి లభించవలసిన లాభాన్ని జతచేసి సరకులను మారువర్తకులకు విక్రయించెదరు... ఆఖరిగా మారువర్తకులు సరకులను వినియోగదారులకు వారికి అవసరమైన ప్రమాణాలలో విక్రయించెదరు.

పంపిణీ విధానంలో మద్యవర్తుల పాత్ర

పంపిణీ విధానం ఉత్పత్తిదారుడితో ప్రారంభించబడి వినియోగదారులతో ముగించబడును. ఉత్పత్తిదారుడికీ, వినియోగదారులకూ మద్యలో అనేక మద్యవర్తులు ఉంటారు. వారు సరకులను

ఉత్పత్తిదారులనుండి కొని టోకు వర్తకులకు విక్రయించెదరు. లేక సంప్రదింపుల ద్వారా కొనుగోళ్లు, అమ్మకాలు నిర్ణయిస్తారు. రవాణాపద్ధతులు, బ్యాంకులు, భీమా కంపెనీలకు కూడా సరకులు సరఫరాకు సహాయపడును. అయితే వాటిని పంపిణీ, పద్ధతిలో చేర్చలేదు. దీనికి కారణం పై సంస్థలు విక్రయానికి సహాయపడినాకూడా సరకులను కొనుగోలు చేయుట, అమ్ముట అను కార్యకలాపాలలో పాల్గొనలేదు. టోకు వర్తకులు మరియు మారు వర్తకులు సరకులపైఆధిపత్యాన్ని పొందుతారు. అయితే మద్యవర్తులు కొనుగోలు మరియు విక్రయ కార్యకలాపాలలో బేరమాడటం వలన వారుకూడా వ్యాపారవు పంపిణీలో భాగస్తులవుతారు. పంపిణీ మార్గాన్ని నిర్ణయించుకొనేటపుడు మద్యవర్తుల లబ్యత, వారి ప్రవర్తన, వారికి చెల్లించవలసిన ధర, సామర్థ్యాలను గమనించవలసి ఉంటుంది. ఎక్కువ మంది మద్యవర్తులు ఉన్నపుడు ఖర్చు పెరిగి వస్తువుల ధరలు కూడా అతిగా పెరుగుతాయి. కనుక సక్రమమైన పంపిణీ విధానాన్ని నిర్ణయించుకొనవలెను.

వినియోగదారుల హక్కులు మరియు వినియోగదారుల న్యాయస్థానాల (Consumer forums) విధులు:వినియోగదారులు అనగా వస్తువులను కొనుగోలు చేయువారు లేక సేవలను ధరల రూపంలో ప్రతి ఫలం లేక వేతనం రూపంలో ప్రతిఫలాన్ని చెల్లించి, పని చేయించుకొనేవారు. కొనుగోలు చేసిన వస్తువులు స్వంత వినియోగానికి ఉపయోగించవచ్చును లేక మారువ్యాపారానికిగాని వ్యాపార ఉద్దేశ్యంతో లాభం పొందటానికి సరకులను కొనుగోలు చేయవచ్చును. ప్రతి వినియోగదారుడికీ అనేకమైన కోరికలు ఉండును అతడు తన కోరికలను సంతృప్తిపరచుటకై వస్తువులను కొనుగోలు చేయును. వినియోగదారుల నిత్యావసరాలను సంతృప్తిపరచాల్సిన బాద్యత ప్రతి ఉత్పత్తిదారుడిపై ఉన్నది. మనదేశంలో స్వతంత్ర్యమైన ఉద్యమ. ఆర్థిక వ్యవస్థ అమలులో ఉన్నది. ఇక్కడ వినియోగదారుడికి కొనుగోలు విషయంలో రాజులాగా పూర్తి స్వాతంత్ర్యం ఉన్నది. అయితే దురదృష్టవశాత్తూ చాలాసార్లు వినియోగదారులు వ్యాపారస్తుల చేత నిర్లక్ష్యానికి గురి అవుతారు, దోచుకోబడతారు, మోసపోతారు. వారు ఎక్కువగా బాధలకు గురి అవుతారు.

వినియోగదారుల రక్షణ: దీని అర్థం - వినియోగదారులు ఉత్పత్తిదారుల, మరియు వ్యాపారుల చేతిలో దోచుకోబడకుండా, మోసగించబడకుండా వారికి రక్షణ కల్పించగలగటం. వినియోగదారుల రక్షణకొరకై వినియోగదారుల హక్కులు ఏర్పడినవి.

వినియోగదారుల హక్కులు: వినియోగదారులు అమ్మకందారులవలన మోసపోయినపుడు తగిన పరిహారం పొందటానికి మనదేశంలో అనేక ప్రభుత్వచట్టాలు జారీ చేయబడినవి.

1) 1872లో భారత ఒప్పంద చట్టం
2) 1930లో వస్తువుల అమ్మకపు చట్టం
3) 1952లో భారత స్టాండర్ట్ సంస్థల చట్టం
4) 1952లో నిత్యావసర వస్తువుల చట్టం
5) 1986లో వినియోగదారుల సంరక్షణా చట్టం

యునైటెడ్ నేషన్స్ వినియోగదారుల హక్కులను రక్షించటానికి జారీచేసిన ప్రాతిపదిక సూత్రాల (guidelines)ను అనుసరించటానికై మన దేశంలో కేంద్ర ప్రభుత్వం 1986లో వినియోగదారుల పరిరక్షణా చట్టాన్ని జారీ చేసినది. ఇది 1987నుండి అమలు చేయబడినది. తరువాత 1992, 1993 మరియు 2002 సం.లలో ఈ చట్టం సవరణలు చేయబడినది.

వినియోగదారుల పరిరక్షణ చట్టం జమ్ము, కాశ్మీర్‌లో తప్ప, దేశమంతటా అమలు చేయబడినది. ఈచట్టం అన్ని వస్తువులు మరియు సేవలకు వర్తిస్తుంది. ఈచట్టం వినియోగదారుల హక్కులను బలపరుస్తుంది.

- వినియోగదారుల ప్రాణానికి మరియు సంపదకు హానికల్గించు వస్తువుల అమ్మకాలకు విరుద్ధంగా రక్షణ పొందే హక్కు
- సమాచారం పొందే హక్కు:- వస్తువుల మరియు సేవల నాణ్యత, స్టాండర్డు, సామర్థ్యం, ప్రమాణం, స్వచ్ఛత, మరియు వాటి ధరలగురించి సమాచారాన్ని పొందే హక్కు.
- ఎన్నుకునే హక్కు:- పోటీ ధరల మధ్య వివిధరకాల వస్తువులను ఎన్నుకునే హక్కు.
- వస్తువుల గురించి వినే హక్కు:- వినియోగదారుల అభిరుచులను తెలుసుకొని వాటిని అమ్మకపుదారులు సక్రమంగా పరిగణనలోకి తీసుకోవటం.
- వినియోగదారుల రక్షణ హక్కులను గురించి తెలుసుకునే హక్కు:- వినియోగదారుల అమ్మకపుదారుల చేతిలో మోసపోకుండా వారికి గల రక్షణ హక్కులను తెలుసుకోవటం కూడా వారి హక్కు.
- అమ్మకపుదార్ల వంచనను అరికట్టేహక్కు.
- వినియోగదారులకు ఆరోగ్యకరమైన మరియు ఉత్తమ భౌతిక పరిసరాలను ఏర్పరచి వారి జీవన పద్ధతులు మెరుగు పరచుకునే హక్కు.

వినియోగదారుల సంరక్షణా చట్టం, జాతీయస్థాయిలో సెంట్రల్ ప్రొటెక్షన్ కౌన్సిల్ (central protection council), రాష్ట్రస్థాయిలో రాష్ట్రవినియోగదారుల సంరక్షణా మండలి, జిల్లాస్థాయిలో జిల్లా వినియోగదారుల రక్షణ మండలుల స్థాపనకు దోహదం చేసినది. ఈ మండళ్ళు తమ పరిధుల్లో లేక తమ ప్రాంతపు సరిహద్దుల్లో వినియోగదారులకు రక్షణ కల్పించటానికి కేంద్ర స్థాయిలో ఒక మంత్రి నియమించబడును. (Minister incharge of consumer affairs).ఆ మంత్రి రాష్ట్రస్థాయిలో వినియోగదారులకు సంబందించిన అన్నిరకాల సమస్యలకు, హక్కులకు బాధ్యత వహించును. జిల్లాస్థాయిలో వినియోగదారులకు రక్షణ కల్పించటానికి జిల్లా కలెక్టరు బాధ్యత వహించును.

పరిహార సంస్థలు (Consumer Grievance Redressed Agencies)

1) **జిల్లా స్థాయిఫోరమ్ (District forum)**:- ప్రతిజిల్లాలోను ఒక ఫోరమ్ ఉండును. దీనికి రాష్ట్ర ప్రభుత్వం చేత నియమిచబడిన, జిల్లా న్యాయాధిపతిగా ఇన్న వ్యక్తి అధ్యక్షుడిగా ఉండును. ఈఫోరమ్ 20 లక్షలకంటే తక్కువ విలువ కల్గిన వస్తువులు లేక సేవలకు సంబందించిన వివాదాలను పరిశీలించును. ఈఫోరమ్‌లో ఇద్దరు సభ్యులు ఉంటారు, వారిలో ఒకరు స్త్రీ సభ్యురాలై ఉండవలెను.

2) **రాష్ట్రస్థాయి కమీషన్:** (State commission) హైకోర్టు న్యాయాధిపతి దీనికి అద్యక్షుడిగా ఉండును. మరియు ఇద్దరు సమర్థులైన సభ్యులు కూడా ఈరాష్ట్ర కమీషన్‌లో ఉందురు. ఈకమీషన్ 20 లక్షలకంటే ఎక్కువ, కోటిరూపాయలకంటే తక్కువ విలువ కలిగిన వివాదాలను స్వీకరించి, తగిన పరిహారాన్ని ఇప్పించును.

3) **జాతీయ స్థాయి కమీషను:-** (The National Commission) ఈ కమీషనుకు అద్యక్షుడిగా సుప్రీంకోర్టు న్యాయాధిపతి ఉండును. ఇతడు కేంద్ర ప్రభుత్వం చేత నియమించబడును. ఈ కమీషనులో సామర్థ్యము, సహకారము, స్థిరత్వము కల్గిన నల్గురు ఇతర సభ్యులు ఉందురు. వారిలో ఒకరు స్త్రీసభ్యురాలై ఉండవలెను. ఈ జాతీయ కమీషను కోటిరూపాయలకంటే అధిక విలువ కలిగిన, వినియోగదారుల వివాదాన్ని, మోస్నియైనా, ఫిర్యాదునయినా పరిశీలించి వినియోగదారులకు తగిన పరిహారాన్ని సమకూర్చును.

అభ్యాసాలు

I క్రింది ఖాళీలను పూరించుము

1. వస్తువులను విక్రయించేవారు మరియు కొనుగోలుదారులు ఉండే ప్రదేశాన్ని సాధారణంగా __________ అంటారు.
2. ఒక భూగోళ ప్రదేశానికి పరిమితమయిన మార్కెట్టును __________ మార్కెట్టు అని అందురు.
3. శాసనాల అధికారానికి లోబడి కొనుగోలు, అమ్మకము జరుగు మార్కెట్లను __________ అంటారు.
4. వస్తువుల ఉత్పత్తి అయిన సమయం నుండి వాటిని అమ్మకం చేసే సమయం వరకూ నిలువ చేసే స్థలాల __________ అని అంటారు.
5. వినియోగదారులు వస్తువులను కొనుగోలు చేయటానికి వారిని ఆకర్షించే కార్యకలాపం __________ మిశ్రమంలో చేరినది.
6. ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను వినియోగదారులకు ప్రత్యక్షంగా అమ్మకము చేసే వస్తువులకు ఉదాహరణ __________
7. ఉత్పత్తి వస్తువుల వ్యాపార ముద్రను రిజిష్టరు చేసినపుడు __________ అను అక్షరపు గుర్తు ప్యాకెట్లమీద ముద్రించెదరు.
8. వస్తువుల ప్రమాణ విశ్లేషణ వినియోగదారులకు __________ వస్తువుల నాణ్యతను సూచించును.

II క్రింది ప్రశ్నలకు ఒకటి లేక రెండు వాక్యాల్లో సమాధానం రాయండి.

1. ఒక ప్రాంతానికి సంబంధించి విభజింపబడిన నాల్గు రకాల మార్కెట్లను పేర్కొనుము.
2. ద్రవ్య మార్కెట్లు అనగానేమి? ఇవి పెట్టుబడి మార్కెట్ల కంటే ఏవిధంగా భిన్నంగా ఉండును.
3. వినియోగదారుల మార్కెట్టు మరియు ఉత్పత్తిదారుల మార్కెట్టులు అనగానేమి?
4. స్థానిక మార్కెట్టు అనగానేమి?
5. సాంప్రదాయ రహిత మార్కెట్లకు సంబందించి నాలుగు లక్షణాలను తెలుపుము.
6. మార్కెట్టు మిశ్రమం అనగానేమి?
7. వినియోగదారుల సంరక్షణ అనగానేమి? వారికి రక్షణ ఎందుకు కల్పించాలి?
8. వస్తువులపై ముద్రవేయుట అనగా ఏమి?

III కింది వాటిలో ప్రతి ప్రశ్నకు గుంపులో చర్చించి ఎనిమిది లేదా పది వాక్యాలలో సమాధానం రాయండి.

1. మార్కెట్ శాస్త్ర కార్యాలేవి? ఏదైనా ఒకదానిని గురించి వివరించండి.
2. మార్కెట్ మిశ్రమపు మూలాంశా లేవి? ఏదైనా ఒకదానిని గురించి వివరించండి.
3. పరోక్ష అమ్మకపు వితరణా మార్గాలేవి?
4. మార్కెట్ శాస్త్ర ప్రాముఖ్యత ఏమి? ఇది ప్రజల జీవనస్థాయిని ఎలా పెంచుతుంది?

III కార్య కలాపాలు

1. ఏవైనా పది రకాలవస్తువులను సంపాదించి వాటి ప్యాకెట్లపై ఉన్న వివరాలను ఈక్రింది పట్టికలో రాయండి.

క్రమ సంఖ్య	వస్తువు పేరు	వివరాలు	ఉత్పత్తి చేయబడిన తారీఖు ఆఖరి తారీఖు (Expiry date) వస్తువు గరిష్టధర (MRP)

*****

అధ్యాయం - 4

అకౌంట్స్

ఈ అధ్యాయంలో ఈ కింది విషయాలను తెలుసుకుంటారు.

- అకౌంటింగ్ అర్థము మరియు నిర్వచనాలు
- వ్యాపార శాస్త్రంలో అకౌంటింగ్ ప్రాముఖ్యత
- అకౌంటు అర్థవివరణ, వివిధరకాలయిన అకౌంట్సును వాటిసూత్రాలను గుర్తించుట.
- వ్యాపార కార్య కలాపాలను రోజువారి పుస్తకం మరియు ఖాతాలలో నమోదు చేయుట
- వ్యాపార వ్యవస్థల ఆస్తుల, అప్పుల పరిస్థితిని అర్థం చేసుకోవటం
- వ్యాపార సంస్థ ఇతరులకు చెల్లించవలసిన... ఋణాలు, ఇతరులు ఆ సంస్థకు చెల్లించవలసిన ఋణాల వివరాలు.

చివరగా ఒక నిర్ణీత కాల పరిమితిలో వ్యాపార సంస్థ సంపాదించే లాభం, లేక నష్టం - వివరాలు

అకౌంటింగ్ అర్థం నిర్వచనం

ద్రవ్యం లేక ద్రవ్యానికి సంబందించిన వ్యాపారకార్యకలాపాలను గుర్తించి వాటి ద్రవ్యపు విలువలను తెలుసుకొని ద్రవ్యరూపములో లావాదేవీలను నమోదుచేసి సంక్షిప్తపరచేకళే 'అకౌంటింగ్' అని చెప్పవచ్చును.

నిర్వచనాలు:-

1) అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ సంస్థ (AICPA - American Institute of Certified Public Accountants) "ఆర్థిక లక్షణాలు గల వ్యవహారాలను, సంఘటనలను, వాటి ఫలితాలను వివరించడానికి, ద్రవ్య రూపంలో లావాదేవీలను నమోదు చేసి, వర్గీకరించి, సంక్షిప్త పరచే కళ 'అకౌంటింగ్' అని చెప్పటం జరిగినది.

2) అమెరికన్ అకౌంటింగ్ అసోసియేషన్ (A.A.A. - America Accounting Assocation) నిర్వచనం ప్రకారం - "ఆర్థిక సమాచారం ఉపయోగించేవారు సరి అయిన నిర్ణయాలు తీసుకోవటానికి కావలసిన సమాచారాన్ని గుర్తించి, నమోదుచేసి, వర్గీకరించి మరియు సంక్షిప్తపరచే ప్రక్రియ".

అకౌంటింగ్ లక్షణాలు (Features of accounting)

1. అకౌంటింగ్ అన్నది ఒక విజ్ఞానం మరియు ఒక కళ కూడా. ఎందుకనగా అకౌంటింగ్ కొన్ని స్పష్టమైన విధానాలను మరియు నియమాలను కల్గిఉన్నది, కనుక అది ఒక విజ్ఞానం అని చెప్పవచ్చును. అకౌంటింగ్ కొన్ని లక్ష్యాలను నెరవేర్చటానికి కొన్ని విధానాలను పాటించును కనుక అది ఒక కళ అని చెప్పవచ్చును.

2. అకౌంటింగ్ వ్యాపార కార్యకలాపాలను నిర్ణయిస్తుంది.

3. అకౌంటింగ్ వ్యాపార కార్యకలాపాల ద్రవ్యరూప విలువ ఎంత ఉన్నదో వివరిస్తుంది.

4. అకౌంటింగ్ వ్యాపార ఆర్థిక కార్యకలాపాలను వర్గీకరించి క్రమ పద్ధతిలో సరి అయిన ఖాతాలలో నమోదు చేస్తుంది.

5. అకౌంటింగ్ నమోదు చేసిన వ్యవహారాలను వర్గీకరించి ఒకే తరహా వ్యవహారాలను, ఆవరాలోని వాటి సంబంధింత ఖాతాలలో ఒకేచోట నమోదు చేస్తారు.

6. ఈవిధంగా వర్గీకరించిన వ్యవహారాలను ఆర్థిక నివేదికలు అనగా ముగింపు లెక్కలు తయారీలో పొందుపరుస్తారు.

అకౌంటింగ్ అవసరం:- W.C.F. హార్టలి (Y.Ç.E. Hartely) నిర్వచనం ప్రకారం - శరీరానికి ఆహారం ఎంత ముఖ్యమో వ్యాపారానికి లాభం కూడా అంతే ముఖ్యం. ప్రతి వ్యాపారవేత్త కూడా లాభాపేక్షతో వ్యాపారాన్ని ప్రారంభిస్తాడు. వ్యాపార వ్యవహారాలయిన వస్తూత్పత్తి, వస్తువుల కొనుగోలు, వస్తువుల విక్రయం ఆదాయాన్ని పొందటం మొ. వాటి ద్వారా వ్యాపారవేత్త లాభాలు సంపాదించును. అతడు ఒక నిర్ణీత కాలవ్యవధిలో ఎంతలాభాన్ని సంపాందించవచ్చునో తెలుసుకోవాలి అనుకుంటాడు. అతడు ఆనిర్ణీత సమయంలో తానుచేసిన అన్ని వ్యాపార వ్యవహారాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవలెను. వ్యాపార వ్యవహారాలు వ్యాపారానికి సంబందించి అనేకం ఉండును. దాని వలన ఏ వ్యాపారస్థు ఒకయినా అన్ని వ్యాపార వ్యవహారాలను గుర్తుంచుకోవటం అసాధ్యం. దాని వలన ప్రతి వ్యాపారవేత్త కూడా అతడి వ్యాపార వ్యవహారాలన్నీ కొన్ని పుస్తకాల సముదాయంలో రాసుకోవలసిన అవసరం ఉన్నది. దీనినే అకౌంటింగ్ పుస్తకాలు (Books of accounts) అని అంటారు. వ్యాపారంలో అకౌంట్లను ఒక క్రమ పద్ధతిలో నమోదు చేసే ప్రక్రియను బుక్‌కీపింగ్ అని కూడా అంటారు.

అకౌంటింగ్ లేదా ప్రయెాజనాలు లాభాలు:-

- ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక వ్యాపార సంస్థ నమోదు చేసిన వ్యాపార వ్యవహారాలు ప్రస్తుత మరియు భవిష్యత్తులో పోల్చిచూసుకోవటానికి ఉపయోగపడును.
- ఒక ఆర్థిక సంవత్సరంలో వ్యాపార సంస్థ లాభం లేక నష్టాన్ని నిర్ధారించటానికి ఉపయోగపడును.
- వ్యాపార సంస్థయొక్క ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవటానికి ఉపయోగపడును.

- అకౌంటింగ్ వ్యాపార సంస్థకు వ్యాపార ఫలితాలను, అభివృద్ధిని ప్రతి సంవత్సరం పోల్చిచూచుకోవటానికి ఉపయోగపడును.
- వ్యాపార సంస్థసక్రమమైన నిర్ణయాలు తీసుకోవటానికి సహకరిస్తుంది.
- వ్యాపార సంస్థలకు ఇతరుల నుండి పొందవలసిన ఆదాయపు అప్పు, చెల్లించవలసిన అప్పులు తెలుసుకోవటానికి సహకరించును.
- అకౌంట్సు ప్రభుత్వానికి కట్టవలసిన ఆదాయపుపన్ను, వాణిజ్య పన్ను నిర్ణయించటానికి లిఖిత పూర్వకమైన సాక్ష్యంగా ఉపయోగపడును.

అకౌంటింగ్ పద్ధతులు:- (Book keeping)

అకౌంటింగ్‌లో క్రెడిచ్ మరియు డెబిట్ ముఖ్యమైనవి. ఈ క్రెడిట్ మరియు డెబిట్ వివరాలను వాటికి సంబందించిన అకౌంట్సు పుస్తకాలలో నమోదు చేయు కళాను అకౌంటింగ్ నిర్వహణ (keeping) అని అంటారు. క్రెడిట్ మరియు డెబిట్‌ను సంబందించిన అకౌంట్స్‌ను నమోదు చేయు పుస్తకాన్ని ఖాతా (Ledger) అంటారు.

అకౌంట్స్‌ను రెండు విధాలుగా నమోదు చేయువచ్చును.

1. ఒంటి పద్దు విధానం (Single Entry System)
2. జంట పద్దు విధానం (Double E ntry System)

ఏకనమోదు పద్ధతి:- ప్రతి వ్యాపార వ్యవహారంలో రెండు అంశాలు ఉంటాయి. అందులో ఒక అంశాన్ని మాత్రమే పుస్తకాలలో నమోదు చేసే విధానాన్ని 'ఒంటి పద్దు విధానం' అంటారు. ఈ విధానంలో అకౌంటెంటు కేవలం వ్యక్తిగత ఖాతాలను, నగదు పుస్తకాన్ని మాత్రమే నిర్వహిస్తాడు. అందువలన ఈ పద్ధతిని 'అసంపూర్ణ ఒంటి పద్దు విధానం' అంటారు. అంకణా తయారు చేయటానికి పూర్తి సమాచారం అందుబాటులో ఉండదు. ఈ పుస్తకంలో అన్ని వ్యవహారాలు నమోదు కావు. ముగింపు లెక్కలు తయారు చేసి వ్యాపార సంస్థ నిర్వహణ ఫలితాన్ని, ఆర్థిక స్థితిగతులను ఈపద్దతిలో తెలుసుకొనలేము. కనుక కాలానుగుణంగా నిర్ణయాలు తీసుకొనలేము.

ద్వినమోదు పద్ధతి:- ప్రతి వ్యవహారం ఇద్దరు వ్యక్తుల మద్యకాని, రెండు వ్యాపార సంస్థల మధ్యకాని జరుగుతుంది. ఇటువంటి వ్యవహారాలు జరిగినపుడు ఒక వ్యక్తి ప్రయోజనాన్ని పొందితే, మరొక వ్యక్తి ప్రయోజనాన్ని ఇవ్వడం జరుగును. జంట పద్దు విధానంలో వ్యవహారాలన్నింటిన రెండు రకాల ఖాతాలుగా విభజించవచ్చును. అవి వ్యక్తిగత ఖాతాలు, వ్యక్తిగతేతర ఖాతాలు ఈ పద్దతిలో వ్యాపార సంస్థయొక్క అన్ని వ్యవహారాలను నమోదు చేస్తారు ఇది సరయిన, కచ్చితమైన సమాచారం అందజేస్తుంది. ఇది అంకణా తయారు చేయడం ద్వారా

అంకగణిత కచ్చితత్వాన్ని తెలుసుకోవటానికి సహాయ పడుయుంది. ఇది వ్యాపార సంస్థ యొక్క లాభనష్టాలను, ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవటానికి దోహదపడుతుంది. ఇది మొత్తం డెబిటర్స్, మొత్తం క్రెడిటర్స్ గురించి సమాచారాన్ని అందజేయటమేకాక, ఆస్తులు, అప్పుల వివరాలకు సంబంధించిన చిట్టా పద్దులు (balance sheet) తయారు చేయటానికి దోహద పడుతుంది.

ఈ రోజులలో జంటపద్దు విధానంలో బుక్ కీపింగ్‌ను అమలు చేస్తున్నారు.

ఎ) వ్యాపార సంస్థ వ్యవహారాలు ఎప్పుడు జరుగునో అప్పుడు వాటిని ఒక రఫ్‌బుక్‌లో నమోదు చేయబడును.

బి) రఫ్ బుక్‌లోని వ్యాపార వ్యవహారాలను పరిశీలించి ఏ ఖాతా క్రెడిట్‌లో నమోదు కావలెను మరియు ఏ ఖాతా డెబిట్‌లో నమోదు కావలెను అన్నవిషయం తెలుసుకుని ఈ క్రింది నమూనా రోజు పుస్తకం (journal)లో నమోదు చేయబడును.

రోజు వారి పుస్తకం నమూనా:- (తొలిపద్దు పుస్తకం.)

తేది	వివరాలు	ఖాతా పుట	డెబిట్ (రూ.)	క్రెడిట్ (రూ.)
....	.... ఖాత-డెబిట్	–	* * * * *	
	.... ఖాత క్రెడిట్	–		* * * * *
	(వివరాలు..............)			

వ్యాపార వ్యవహారాల నమోదు పూర్తి వివరాలతో పాటుగా తొలిపద్దు పుస్తకంలో నమోదు చేయబడును కనుక తొలిపద్దు పుస్తకాన్ని నమోదుల మొదటిపుస్తకం అని అంటారు.

- ప్రతి వ్యవహారానికి ఉంటే డేబిట్, క్రెడిట్ అంశాలకు వేరు వేరుగా పట్టీలను ఏర్పాటు చేసి నిల్వ తేల్చడం జరిగితే ఆ పట్టీలకు ఖాతాలు అంటారు.
- ఈ నిల్వల పట్టీని 'ట్రయల్ బేలెట్స్ (Trial Balance) అంటారు.
- ట్రయల్ బ్యాలెన్స్ తయారు చేసిన తరువాత ముగింపు లెక్కలను తయారుచేయవలెను.


ఎ) వ్యాపార ఖాతా (Trading Account)

బి) లాభ మరియు నష్టం ఖాతా (Profit and Loss Account)
సాధారణంగా ఈరెండు అంకెలను ఒకే దగ్గర రాయటం అలవాటులో ఉన్నది ఉదా:---------దారి---------------సమయపు చివరన వ్యాపారం మరియు లాభం మరియు నష్టం ఖాతా

సి) బ్యాలన్స్‌షీట్:- దీనిలో వ్యాపారపు అన్ని ఆస్తులు మరియు అప్పులను పట్టిని తయారుచేస్తారు.

ఈ అన్ని నమూనాలను అకౌంట్స్ వలయాకారపు రేఖాచక్రం అందురు.

అకౌంటింగ్ చక్రం (Accounting Cycle)



ఖాతాల వర్గీకరణ: వ్యాపార సంస్థలు వ్యవహారాలను రాయటానికి మూడు రకాల ఖాతాలను ఏర్పాటుచేసుకున్నది.

1. వ్యక్తి ఖాతాలు లేక వ్యక్తిగత ఖాతాలు (Personal Accounts)
2. ఆస్తి ఖాతాలు లేక వాస్తవిక ఖాతాలు (Real Accounts)
3. నామ మాత్రపు ఖాతాలు (Nominal Accounts)

వ్యక్తిగత ఖాతాలు:- వ్యాపార సంస్థ ఏఏ వ్యక్తులతో లేదా సంస్థలతో వ్యవహారాలు జరుపుతుందో, ఆయా వ్యక్తుల సంస్థల పేర్లతో ఖాతాలు నిర్వహిస్తుంది. ఆఖాతాలనే'' వ్యక్తిగత ఖాతాలు అని అంటారు. ప్రతి వ్యక్తి లేక సంస్థ పేరున ఒక ప్రత్యేక ఖాతాను ప్రారంభిస్తారు. ఉదా:- సురేశ్ ఖాతా, బ్యాంకు ఖాతా, రాజన్ ఖాతా ABC భాగస్తుల ఖాతా, X కంపెని ఖాతా మొ.నవి.

ఆస్తి ఖాతాలు లేక వాస్తవిక ఖాతాలు:- కనిపించే, కనిపించని ఆస్తులన్నిటికి సంబందించిన ఖాతాలను వాస్తవిక ఖాతాలు అంటారు. వ్యాపార సంస్థలో ఉన్న ప్రతి ఆస్తికి ఒక ప్రత్యేక ఖాతాను వ్రాస్తారు. ఉదా:- భవనాల ఖాతా, ఫర్నీచరు ఖాతా, గుడ్‌విల్‌ఖాతా, పేటెంట్ల ఖాతా మొ.నవి.

నామ మాత్రపు ఖాతాలు:- ఖర్చులు, నష్టాలు, ఆదాయాలు లాభాలకు సంబంధించిన ఖాతాలను 'నామ మాత్రపు ఖాతాలు' అంటారు. వ్యాపార సంస్థలు ఖర్చులకు, ఆదాయాలకు లాభాలకు విడివిడిగా ఒక ప్రత్యేక ఖాతాను ఏర్పాటు చేస్తాయి. ఉదా: జీతాల ఖాతా, వేతనాల ఖాతా, రాని బాకీల ఖాతా, వచ్చిన కమీషన్ ఖాతా, రాని బాకీల వసూలు ఖాతా, ఆస్తి పెరుగుదల ఖాతా మొ.నవి.

> **మీరు తెలుసుకోండి :**
>
> అకౌంటు పుస్తకంలో డెబిట్ అన్న పదాన్ని Dr అని, క్రెడిట్ అన్న పదాన్ని cr అని రాయటం జరుగును.

వివిధ ఖాతాలు- జమా, ఖర్చు నిబంధనలు:- నమోదుల్లో క్రెడిట్, డెబిట్‌ల నియమాలు: వ్యాపార వ్యవహారాలను నమోదు చేయటానికి మూడు రకాల ఖాతాలను వ్యాపార సంస్థలు నిర్వహించును అని తెలుసుకున్నాము. ఈ మూడు రకాల ఖాతాలలో డెబిట్ మరియు క్రెడిట్‌లను నమోదు చేయటానికి పాటించ వలసిన నియమ నిబంధనలు:-

వ్యక్తిగత ఖాతాలకు:- ప్రతిఫలం పుచ్చుకునే వారి ఖాతాకు చేయాలి డెబిట్ / ఇచ్చేవారి ఖాతాకు క్రెడిట్ చేయాలి. (Debit- the receiver and credit - the giver)

వాస్తవిక ఖాతాలకు:- ఆస్థిలోపలికి వస్తు ఆఖాతాకు డెబిట్ చేయాలి. ఆస్తి బయటకు వెళ్తే ఆఖాతాకు - క్రెడిట్ చేయాలి. (Debit - what comes in, credit what goes out)

నామ మాత్రపు ఖాతాలకు:- వ్యయాలను, నష్టాలను డెబిట్ చేయాలి; ఆదాయాలను, లాభాలను క్రెడిట్ చేయాలి. (Debit - all expensess and losses; credit - all incomes and gains)

పైన వివరించిన నియమాల ప్రకారం డెబిట్, క్రెడిట్‌ల ఉదాహరణలు.

1. రాజన్ 80,000 రూపాయలతో వ్యాపారం ప్రారంభించాడు ఇందులో రెండు ఖాతాలు (ఎ) నగదు ఖాతా - ఆస్తి ఖాతా నగదు వచ్చింది - నగదు ఖాతాలో డెబిట్ వైపు నమోదు చేయవలెను. (బి) పెట్టుబడి ఖాతా - ఇది వ్యక్తిగత ఖాతా నగదు వెళ్తున్నది కాబట్టి పెట్టుబడి ఖాతాలో క్రెడిట్ వైపు నమోదు చేయవలెను.

> **గమనించండి :**
>
> వ్యాపారం కోసం హెచ్చించిన డబ్బును పెట్టుబడి అంటారు. ఇది వ్యక్తిగత ఖాతాలోకి చేరుతుంది.

2. బ్యాంకుకు ద్రవ్యం రవాణా అయినది 50,000/- ఇక్కడ రెండు ఖాతాలు (ఎ) బ్యాంకు ఖాతా - వ్యక్తిగత ఖాతా బ్యాంకు నగదు పొందుతున్నది కనుక - బ్యాంకు ఖాతాలో డెబిట్ వైపు నమోదు కావలెను (బి) నగదు ఖాతా ఆస్తి ఖాతా నగదు వెళ్తున్నది కాబట్టి నగదుఖాతాను క్రెడిట్‌గా భావించి నమోదు చేస్తారు.

అకౌంట్స్ నమోదుల రకాలు వివరాలు :

రాజన్ వ్యాపారసంస్థ ప్రారంభించి ఈక్రింది వ్యవహారాలు జరిపిన వాటిని పద్దు పుస్తకంలో ఈ విధంగా నమోదు చేయటం జరిగినది క్రింద చిట్టా పద్దులు రాయబడినవి.

వ్యవహార సంఖ్య	తేది	వ్యాపార వివరాలు	మొత్తం రూపాయలలో
1.	2012, సెప్టెంబరు 1	నగదు పెట్టుబడి తెచ్చి వ్యాపారం ప్రారంభించినది	1,00,000
2	2012, సెప్టెంబరు 1	నగదు ఇచ్చి సరకులను కొనుగోలు చేసినది	20,000
3	2012, సెప్టెంబరు 2	బ్యాంకుకు ద్రవ్యాన్ని కట్టినది	50,000
4	2012, సెప్టెంబరు 2	మోహన్ నుండి సరకులను పొందినది	20,000
5	2012 సెప్టెంబరు 4	ఫర్నిచర్‌కు చెల్లించిన నగదు	10,000
6	2012, సెప్టెంబరు 4	స్టేషనరీ కొనుగోలు	1,000
7	2012, సెప్టెంబరు 5	నగదుకు వస్తువులు అమ్మినది	8,000
8	2012, సెప్టెంబరు 5	రంగరాజ్‌కు సరుకులు విక్రయించినది	4,000
9	2012, సెప్టెంబరు 6	మోహన్‌కు పంపిన ద్రవ్యం	5,000
10	2012, సెప్టెంబరు 8	రంగరాజ్ నుండి వచ్చిన ద్రవ్యం	4,000
11	2012, సెప్టెంబరు 10	రంగరాజ్ నుండి వస్తువులు కొనుగోలు	6,000
12	2012, సెప్టెంబరు 15	తపాలా ఖర్చుకై	150
13	2012, సెప్టెంబరు 20	మోహన్‌కు సరకు వాపస్ ఇచ్చింది	2,000
14	2012, సెప్టెంబరు 20	రవాణా వ్యయం	800
15	2012, సెప్టెంబరు 25	పనివాళ్లకు ఇచ్చిన వేతనాలు	2,5000
16	2012, సెప్టెంబరు 28	మేనేజర్-------------	

పైన పేర్కొనిన అన్ని వ్యవహారాలను తొలిపద్దు పుస్తకంలో నమోదు చేయవలసి ఉన్నది. తొలిపద్దు పుస్తకంలో నమోదు చేయటానికి ముందు తెలుసుకోవలసిన అంశాలు తెలుసుకొని వివరాలకు సంబందించి రెండు ఖాతాలను గుర్తించవలెను. నిబందన ప్రకారం ఏరకమైన ఖాతాలో డెబిట్, మరియు ఏ ఖాతాలో క్రెడిచ్ అన్న విషయం తెలుసుకున్న తరువాత చిట్టాలో (తొలిపద్దు పుస్తకం) నమోదు చేయాలి.

వివరాల సంఖ్య	వివరాలు	రెండు ఖాతాలు
1)	రాజన్ మూలధనం తెచ్చి వ్యాపారం ప్రారంభించినది	1) నగదు ఖాతా - ఆస్తి ఖాతా - నగదు వచ్చింది - డెబిట్
		2) పెట్టుబడి ఖాతా - వ్యక్తిగత ఖాతా - ఫల క్రెడిట్

దానివలన నగదు ఖాతాలో డెబిట్ - పెట్టుబడి ఖాతాల క్రెడిట్ చిట్టా పద్దు:-

వ్యవహారం	తేది	వివరాలు	ఆవర్జపు పుట	సంఖ్య డెబిట్ మొత్తం (రూ)	క్రెడిట్ మొత్తం (రూ)
1)	2012 సెప్టెంబరు	నగదుఖాతా ---- డెబిట్ మూలధనం ఖాతా ----క్రెడిట్ (మూలధనం తెచ్చి వ్యాపారం ప్రారంభించినది)		1,00,000	1,00,000

2) నగదు ఇచ్చి సరకులను కొనుగోలు చేసినది సరకు కొనుగోలు ఖాతా డెబిట్ చేయవలెను క్రెడిట్ చిట్టాపద్దు

1) సరకు ఖాతా - ఆస్తి ఖాతా - వచ్చింది డెబిట్
2) నగదు ఖాతా - ఆస్తి ఖాతే - పోయింది -

2)	2012 సెప్టెంబరు 2	సరకుకొనుగోలు ఖాతా డెబిట్ నగదు ఖాతా క్రెడిట్ నగదు ఇచ్చిజి సరకులను కొనుగోలు చేసినది		20,000	20,000

3) బ్యాంకుకు జమచేసిన నగదు బ్యాంకు ఖాతా - డెబిట్ చేయవలెను

నగదు ఖాతా జమచేయవలసినది

1) బ్యాంకు ఖాతా - వ్యక్తిగత ఖాతా- (వడ్డీ) ఫలితం వచ్చినది - డెబిట్
2) నగదు ఖాతా - ఆస్తి ఖాతా, ఆస్తి పోయినది- క్రెడిట్

చిట్టా పద్దు

3)	2012 సెప్టెంబరు 2	బ్యాంకు ఖాతా డెబిట్ నగదు ఖాతా క్రెడిట్ (బ్యాంకుకు జమచేసిన ద్రవ్యం)		50,000	50,000

4) మనోహర్ నుండి పొందిన సరుకు 20,000   1) సరకుకొనుగోలు ఖాతా - ఆస్తి ఖాత వచ్చినది - డెబిట్

మోహన ఖాతాకు జమకావలసినది 20,000/-   2) మోహన్ ఖాతా - వ్యక్తిగత ఖాతా -

సరకు కొనుగోలు ఖాతాకు డెబిట్ వేయాలి.   పోయినది - డెబిట్

చిట్టాపద్దు

4)	2012 సెప్టెంబరు 2	సరకు కొనుగోలు ఖాతా డెబిట్ మోహన్ ఖాతా క్రెడిట్ (మోహన్ నుండి సరకును కొనుగోలు చేసినందున)		20,000 20,000	

5) నగదు చెల్లించి ఫర్నిచర్ కొనుగోలు - 10,000

ఫర్నిచర్ ఖాతాకు డెబిట్ వేయాలి   1) ఫర్నిచర్ ఖాతా - ఆస్తి ఖాతా - వచ్చింది డెబిట్

నగదు ఖాతాకు క్రెడిట్ వేయాలి.   2) నగదు ఖాతా - ఆస్తి---

చిట్టాపద్దు

5)	2012 సెప్టెంబరు 2	ఫర్నిచర్ ఖాతా డెబిట్ నగదు ఖాతా - క్రెడిట్ (నగదు ఇచ్చి ఫర్నిచరు కొన్నందుకు)		10,000	10,000

6) స్టేషనరి కొన్నందుకు - 1000

స్టేషనరి ఖాతాకు డెబిట్ వేయాలి   1) స్టేషనరి ఖాతా - నామమాత్రపు ఖాతా - వ్యయం - డెబిట్

నగదు ఖాతాకు క్రెడిట్ వేయాలి   2) నగదు ఖాతా - ఆస్తి ఖాతా - పోయినది క్రెడిట్

చిట్టాపద్దు

6)	2012 సెప్టెంబరు 4	స్టేషనరి ఖాతా డెబిట్ నగదు ఖాతా క్రెడిట్ (నగదు చెల్లించి స్టేషనరి కొనుగోలు చేసినందుకు)		1,000	1,000

7) నగదుకు సరుకు అమ్మినది 6000   1) నగదు ఖాతా - ఆస్తిఖాతా, వచ్చినది - డెబిట్

సరుకు అమ్మిన ఖాతాకు క్రెడిట్   నగదు ఖాతాకు డెబిట్

2) సరుకు అమ్మిన ఖాతా - ఆస్తి ఖాతా - పోయినది - క్రెడిట్

చిట్టాపద్దు

7)	2012 సెప్టెంబరు	నగదు ఖాతా డెబిట్ సరుకు అమ్మిన ఖాతా క్రెడిట్ (నగదురు సరుకు అమ్మినందుకు)		8,000 8,000	

8) రంగరాజుకు సరుకు అమ్మినందుకు రంగరాజు ఖాతా డెబిట్ వచ్చింది - డెబిట్

1) సరుకు కొనుగోలు ఖాతా - ఆస్తి ఖాతా పోయినది - క్రెడిట్
2) రంగరాజు ఖాతా - వ్యక్తిగత ఖాతా ప్రతిఫలం

చిట్టాపద్దు

8)	2012 సెప్టెంబరు 5	రంగరాజు ఖాతా డెబిట్ సరుకు అమ్మిన ఖాతా - క్రెడిట్ (రంగరాజుకు సరుకు అమ్మినందుకు)		4,000	4,000

9) మోహన్‌కు చెల్లించిన నగదు 5000 మోహన్ ఖాతాకు డెబిట్ వేయాలి

1) మోహన్ ఖాతా - వ్యక్తిగత ఖాతా - రాబడివచ్చినది డెబిట
2) నగదు ఖాతా - ఆస్తి ఖాతా నగదు పోయినది - క్రెడిట్

చిట్టాపద్దు (తొలిపద్దు పుస్తకం)

9)	2012 సెప్టెంబరు 6	మోహన్ ఖాతా డెబిట్ నగదు ఖాతా క్రెడిట్ (మోహన్‌కు చెల్లించిన నగదు)		5,000	55,000

10) రంగనాజన్ నుండి చెల్లింపబడిన నగదు - 4000 నగదు ఖాతాలో డెబిట్ రంగరాజన్ ఖాతాలో క్రెడిట్

1) నగదు ఖాతా - ఆస్తి ఖాతా, వచ్చినది - డెబిట్
2) రంగరాజన్ ఖాతా - వ్యక్తిఖాతా రాబడి వచ్చింది - క్రెడిట్

చిట్టా పద్దు

10)	2012 సెప్టెంబరు 8	నగదు ఖాతా డెబిట్ రంగరాజన్ ఖాతా క్రెడిట్ (రంగరాజన్ నుండి నగదు చెల్లింపబడినది (వచ్చినది)		4,000	4000

11) రంగరాజన్ నుండి సరుకు కొనుగోలు: 6000 సరుకు కొన్న ఖాతాకు డెబిట్ రంగరాజన్ ఖాతాకు క్రెడిట్

1) సరుకు కొనుగోలు ఖాతా - ఆస్తి ఖాతా వచ్చినది - డెబిట్
2) రంగరాజన్ ఖాతా - వ్యక్తి ఖాతా రాబడి వచ్చినది - క్రెడిట్

చిటపద్దు

11)	2012 సెప్టెంబరు 10	సరుకు కొనుగోలు ఖాతా డెబిట్ రంగరాజన్ ఖాతా క్రెడిట్ (రంగరాజన్ నుండి సరుకు కొనుగోలు చేసినందుకు)		6000	6000

12) పోస్టేజి చెల్లింపులకు - 050 నగదు ఖాతా - క్రెడిట్

1) పోస్టేజి - నామమాత్రపు ఖాతా-పోస్టేజి ఖాతా - డెబిట్ వ్యయం డెబిట్

2) నగదు - ఆస్తి ఖాతా - చెల్లించినది క్రెడిట్

చిట్టాపద్దు

12)	2012 సెప్టెంబరు 15	పోస్టేజీ ఖాతా డెబిట్ నగదు ఖాతా క్రెడిట్ పోస్టేజి చెల్లించినందులకు		150 150	

13. మోహన్‌కు సరుకు వాపస్ చేసినది 2000 మోహన్ ఖాతా డెబిట్ సరుకు వాపస్ చేసిన ఖాతా క్రెడిట్

1) సరకువాపస్ - ఆస్తిఖాతా పోయినది క్రెడిట్

2) మోహన్ ఖాతా - వ్యక్తిఖాతా ప్రతిఫలం వచ్చినది - డెబిట్

చిట్టాపద్దు

13)	2012 సెప్టెంబరు 20	మోహన ఖాతా డెబిట్ సరుకు వాపస్ ఖాతా క్రెడిట్ (మోహన్‌కు సరుకు వాపస్ ఇచ్చి నందుకు)		2,000	2000

14) రవాణా ఖర్చు చెల్లించినది 800 నగదు ఖాతాకు క్రెడిట్ వేయాలి

1) రవాణా ఖర్చు ఖాతా - నామమాత్రపు ఖాతా - వ్యయం - డెబిట్

2) నగదు ఖాతా - ఆస్తి ఖాతా - పోయినది - క్రెడిట్

చిట్టాపద్దు

14)	2012 సెప్టెంబర్	రవాణా వ్యయపు ఖాతా డెబిట్ నగదు ఖాతా క్రెడిట్ (రవాణా ఖర్చు చెల్లించినందుకు)		800	800

15) పనివారికి వేతనాల చెల్లింపు - 2,500 వేతన ఖాతాకు డెబిట్ వేయాలి నగదు ఖాతాకు క్రెడిట్ వేయాలి.

1) వేతనాల ఖాతా - నామమాత్ర పుఖాతా - వ్యయం - డెబిట్

2) నగదు ఖాతా - ఆస్తిఖాతా పోయినది - క్రెడిట్

చిట్టాపద్దు

15)	2012 సెప్టెంబరు 25	వేతన ఖాతా డెబిట్ నగదు ఖాతా క్రెడిట్ (పనివారికి వేతనాలు చెల్లించినందుకు)		2,500	2,500

16) మేనేజరుకు చెల్లించిన జీతం - 2,500

జీతం ఖాతా డెబిట్ 1) జీతం ఖాతా - నామమాత్ర ఖాతా వ్యయం, డెబిట్

నగదు ఖాతా క్రెడిట్ 2) నగదు ఖాతా - ఆస్తిఖాతా - పోయినది క్రెడిట్

16)	2012 సెప్టెంబరు 28	జీతాల ఖాతా డెబిట్ నగదు ఖాతా క్రెడిట్ (మేనేజరు జీతం చెల్లించినందుకు)		2,500	 2,500

17) రంగరాజుకు చెల్లించిన నగదు 2000 1) రంగరాజు ఖాతా - వ్యక్తిగత ఖాతా డెబిట్ వేయాలి

రంగరాజు ఖాతాకు రాబడి వచ్చినది - డెబిట్ 2) నగదు ఖాతా - ఆస్తి ఖాతా - పోయినది -క్రెడిట్

నగదు ఖాతాకు క్రెడిట్ వేయాలి

చిట్టా పద్దు

17)	2012 సెప్టెంబరు	రంగరాజన్ ఖాతా డెబిట్ నగదు ఖాతా క్రెడిట్ (రంగరాజన్‌కు చెల్లించిన నగదు)		2,000	 2,000

ఖాతా:-

ఖాతా వ్యాపార సంస్థలలో అకౌంట్స్ పొంది ఉంటుంది. (వ్యక్తిగత ఖాతాలు, ఆస్తి ఖాతాలు మరియు నామమాత్రపు ఖాతాలు) తొలిపద్దు పుస్తకంలో నమోదులను చేసిన తరువాత ప్రతి రోజూ నమోదు చేసిన విషయాలకు సంబంధించిన ఖాతాలు వర్గీకరణ చేయవలెను. ఖాతా రెండు వైపుల రాసి ఉండును. ఎడమవైపు డెబిట్ వివరాలు, కుడివైపు క్రెడిట్ వివరాలు నమోదు చేయబడును.

ఖాతా నమూనా ఈక్రింది విధంగా ఉండును.

క్రెడిట్ ....ఖాతా డెబిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
ఈ కాలమ్ లో ట్రాన్సాక్షన్ తారీఖు నమోదు చేయబడును	ఏ ఖాతాలో క్రెడిట్ చేయాలో ఆ ఖాతా పేరును రాయాలి.	చిట్టా పద్దు పుట నమోదు చేయబడును	వ్యాపార వ్యవహారాల డెబిట్ మొత్తాలు నమోదు చేయబడును	ఈ కాలమ్ లో ట్రాన్సాక్షన్ తేదీని నమోదు చేస్తారు	ఏ ఖాతా నుండి డెబిట్ చేయాలో ఆ ఖాతా పేరును వ్రాయాలి.	చిట్టా పద్దు పుట నమోదు చేయబడును	ట్రాన్సాక్షన్ మొత్తాలు నమోదు చేయబడును

రాజన్ చిట్టా పద్దు నమూనాలను ఖాతాలో

(వివరాలకు సంబందించిన కాలమ్‌లో డెబిట్ వైపు ఏ ఖాతాలో చేరినది అని నమోదించబడినది అదే విధంగా క్రెడిట్ ఏ ఖాతానుండి డెబిట్ అయినది అని నమోదించబడినది.

ఉదా:- నగదు ఖాతా డెబిట్. ఇక్కడ నగదు ఖాతాలో డెబిట్ వైపు మూలధనం ఖాతా పెట్టుబడి ఖాతా క్రెడిట్ అని రాస్తాము. పెట్టుబడి ఖాతాలో క్రెడిట్ వైపు నగదు ఖాతానుండి అని రాస్తాం.

ఖాతాల నిల్వతేల్చడం:-

ఏ వ్యాపార సంస్థ అయినా ఒక నిర్ణీతకాల పరిమితి తరువాత అవసరం అనుకున్నపుడు తమ వ్యాపారపు ద్రవ్య పరిస్థితి కాని, లేక స్థిరత్వ ఫలితాలను తెలుసుకోవటం అత్యవసం. వ్యాపార సంస్థలు తమ అన్ని వ్యవహారాలను ఖాతాలలో నమోదు చేయును. ఈఖాతాల నిల్వతేల్చటం జరగాలి. కనుక అంకణా తయారు చేసి అంకగణిత ఖచ్చితత్వాన్ని ముగింపు లెక్కలద్వారా ఫలితాలను తెలుసుకొనవలెనన్న ముందు అన్ని ఖాతా నిల్వలను తేల్చిచూపాలి. ఒక ఖాతాలోని డెబిట్ మొత్తం, క్రెడిట్ మొత్తం విలువల వ్యత్యాసమే ఆ ఖాతాయొక్క నిల్వ అని పిలువబడుతుంది. డెబిట్ వైపు మొత్తం క్రెడిట్‌వైపు మొత్తం కంటె ఎక్కువగా ఉంటే అది డెబిట్ నిల్వను, అదే విధంగా ఖాతా క్రెడిట్‌వైపు మొత్తానికంటే డెబిట్‌వైపు మొత్తం తక్కువగా ఉంటే క్రెడిట్ నిల్వని సూచిస్తుంది. ఒక వేళ సమానంగా ఉన్నట్లయితే ఆఖాతా ఎట్టి నిల్వను చూపదు.

మీరుతెలుసుకోండి :

సరుకుల ఖాతాను విడివిడిగా, సరుకు అమ్మకపు ఖాతా మరియు సరుకు కొనుగోలు ఖాతా అని చూపించాలి. అదేవిధంగా సరుకువాపస్ ఇచ్చినది మరియు సరుకు వాపస్ వచ్చినది విడివిడిగా చూపించాలి. ఈ ఖాతాల మొత్తాలను ట్రయల్ బేలెన్స్ (Trial Balance)లో చూపించవలెను. నిల్వలను తేల్చే అవసరము ఉండదు.

వెనుక తెలిపినట్లుగా సరుకుల అమ్మకాల మొత్తం, పరుకులు కొన్న మొత్తం, సరుకులు వాపసు వెళ్ళి వచ్చిన మొత్తం, సరుకులు వాపసు పంపిన మొత్తలను మాత్రం లెక్కకు తీసుకుంటారు. ఈ ఖాతాబన్నింటి మిగులు పట్టిక తయారు చేయబడుతుంది. ఈ పట్టికను నిర్ధారణా పట్టిక (Trial Balance) అని పిలుస్తారు. నిర్ధారణా పట్టిక రెండు వైపులో సమానంగా ఉన్నప్పుడు మాత్రమే నమోదులు సరిగ్గా ఉన్నట్లుగా పరిగణించవచ్చు.

డెబిట్ నగదు ఖాతా క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
2012 సం.	మూలధనం ఖాతా	10	1,00,000	2012 సం.1	సరుకు ఖాతానుండి	10	20,000
2012 5	సరుకు ఖాతాకు	12	8,000	2012 సం. 2	బ్యాంకు ఖాతానుండి	11	50,000
2012-8	రంగరాజన్ ఖాతా	08	4,000	2012 సం. 4	ఫర్నిచరు	11	10,000
				2012 సం. 4	స్టేషనరి ఖాతానుండి	12	1,000
				2012 సం. 6	మోహన్ ఖాతానుండి		5,000
				2012 సం. 15	పోస్టేజి ఖాతానుండి	13	150
				2012 సం. 20	రవాణా ఖర్చు ఖాతానుండి	14	800
				2012 సం. 25	వేతనాల ఖాతానుండి	14	2,500
				2012 సం. 28	జీతం ఖాతానుండి	14	2,500
				2012 సం. 30	రంగరాజు ఖాతానుండి ఆఖరు నిల్వముందు కొనసాగించినది	14	2000
			112000				18050
2012 సం.	మొదటి నిల్వ		8050				

డెబిట్ మూలధనం ఖాతా క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
	ఆఖరి కొనసాగించినది		1,00,000	2012 సం.	నగదు ఖాతానుండి ప్రారంభ నిల్వ	11,10	1,00,000 1,00,000
			1,00,000				1,00,000

డెబిట్ సరుకు కొనుగోలు ఖాతా క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
2012 సం.2	నగదు ఖాతాకు	110	20,000				
2012 సం.2	మోహన్ ఖాతాకు	11	20,000				
2012 సం.10	రంగరాజు ఖాతాకు	13	6,000				
			46,000				

డెబిట్ సరుకు అమ్మకపు ఖాతా క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
				2012 సం.5	నగదు ఖాతానుండి	12	8.000
				2012 సం.5	రంగరాజు ఖాతానుండి	12	4,000
							12,000

డెబిట్ నగదు ఖాతా క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
2012 సం.2	నగదు ఖాతేకు		50,000	ఆఖరి నిల్వ కొనసాగినది			50,000
	ప్రారంభ నిల్వ		50,000				50,000
	కొనసాగినది		50,000				50,000

డెబిట్ బ్యాంకు ఖాతా క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
2012 సం.6	నగదు ఖాతాకు	12	5,000	2012 సం. 6	సరుకు ఖాతా నుండి	11	20,000
2012	సరుకు వాపస్ వచ్చిన ఖాతాకు	14	2000				
	ఆఖరున తేల్చిన		13,000				
	నిల్వకొనసాగినది		20,000		తేల్చిన నిలవ		20,000
					కొనసాగినది		13,000

డెబిట్ మనోహర్ ఖాతా క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
2012 సం.4	నగదు ఖాతాకు	11	10,000		ఆఖరున తేల్చిన నిల్వ కొనసాగినది		10,000
			1,000				1,000
							10,000
	ప్రారంభ నిల్వ కొనసాగించు		1,000				

డెబిట్ **స్టేషనరి ఖాతా** క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
2012 సం.4	నగదు ఖాతాకు	12	1,000		ఆఖరు నిల్వ కొనసాగినది		1,000
			1,000				1,000
	ప్రారంభ నిల్వ కొనసాగించు		1,000				

డెబిట్ **రంగరాజు ఖాతా** క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
2012 సం.5	సరుకు ఖాతాకు	12	4,000	2012 సం.8	నగదు ఖాతా నుండి	13	4,000
2012 సం.10	నగదు ఖాతాకు	14	2000	2012		13	6,000
	ఆఖరు నిల్వ కొనసాగినది		4000		సరకు ఖాతా నుండి		10,000
			10,000				4,000

డెబిట్ **పోస్టేజి ఖాతా** క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
2012 సం.5	నగదు ఖాతాకు	13	150		ఆఖరు నిల్వ కొనసాగినది		
							150
	ప్రారంభ నిల్వ		150				150
	కొనసాగినది		150				

డెబి **సరుకు వాపస్ ఇచ్చిన ఖాతా** క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
				2012 సం.9	మనోహర్ ఖాతానుండి		2,000
							2,000

డెబిట్ **వేతనాల ఖాతా** క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
2012 సం.20	నగదు ఖాతా	14	2,500		ఆఖరు నిల్వ కొనసాగినది		2,500
			2,500				2,500
	ప్రారంభ నిల్వ కొనసాగినది						

డెబిట్ **జీతం ఖాతా** క్రెడిట్

తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)	తేదీ	వివరాలు	ఆ పు	మొత్తం (రూ.లలో)
2012 సం. 29	నగదు ఖాతాకు	14	2,500		ఆఖరు నిల్వ తెల్పిముందు కొనసాగినది		2,500
	ప్రారంభ నిల్వ కొనసాగినది		2,500				
			2,500				2,500

రాజన్ యొక్క సెప్టెంబరు నెలకు ముగిసిపోయే (Trial Balance) ట్రయల్ బ్యాలెన్స్ క్రింద చూపించబడినది.

తేదీ	వివరాలు	రూపాయలలో డెబిట్	రూ.లలో క్రెడిట్
1)	పెట్టుబడి ఖాతా	-	1,00,000
2)	నగదు ఖాతా	18,050	-
3)	బ్యాంకు ఖాతా	50,000	-
4)	సరుకు కొనుగోలు మరియు అమ్మకము	46,000	12,000
5)	సరుకు వాపస్ ఇచ్చినది	-	2,000
6)	మనోహర్ ఖాతా	-	13,000
7)	ఫర్నీచరు ఖాతా	10,000	-
8)	స్టేషనరి ఖాతా	1,000	-
9)	రంగరాజు ఖాతా	-	4,000
10)	పోస్టేజి........	150	-
11)	రవాణా ఖర్చు	800	-
12)	వేతనాలు	2,500	-
13)	జీతాలు	2,500	-
		1,31,000	1,31,000

మీరు తెలుసుకోండి:-

- ప్రతి ఖాతాకు, అకౌంటుకు ఎక్కువగా ఆవర్జా పుటలను వ్యాపార వ్యవహారాలను అనుసరించి కేటాయించబడును.
- ఆవర్జా పుట (కాలమ్)ని కేటాయించిన విభాగంలో తొలిపద్దు పుస్తకపు ఏ పుటలో ఈ ఖాతా నమోదు చెయ్యాలో ఆపుట యొక్క సంఖ్య నమోదు చేయవలెను.

గమనించండి

జమా ఖర్చుల మొత్తం సమతుల్యమైనప్పుడు రోజువారీ లెక్కలు ఖాతాలలోనికి చేర్చినది సరిగ్గా ఉందని తెలుసుకోవచ్చు.

ముగింపు లెక్కలు:-

1. ఆఖరి అకౌంట్సు యు లాభ, నష్టాల ఖాతా   2. ఆస్తి మరియు అప్పుల చిట్టా

వ్యాపారం, లాభనష్టాల ఖాతాలను కొన్నిసార్లు వ్యాపార ఖాతాలు, లాభనష్టాల ఖాతాలు అనురెండు భాగాలుగా తయారు చేస్తారు. సాధారణంగా ఈ రెండు ఒకటిగా కలిపి వ్యాపార, సాధారణంగా ఈ రెండు చేయడం రూఢీలో ఉంది.

వ్యాపార ఖాతా వ్యాపారానికి సంబంధించి సరుకుల ప్రారంభ మిగులు, సరుకులు కొన్న, సరుకులు అమ్మిన సరుకులు వాజిపర్ఘుస పంపిన వాపసు వెళ్ళి వచ్చిన, వ్యాపారానికి సంబంధిచిన వాటి ఖర్చులు ఉదా. రవాణా ఖర్చులు, అమ్మకపు పన్ను, తాయరు చేయడానికి అయ్యే ఖర్చులు, కూలి, వృధా మొదలన వాటితో కూడి ఉంటుంది. వ్యాపార ఖాతా అంతిమ వలన వచ్చిన లాభం లేదా స్థూల నష్టంగా పిలుస్తారు. దీనిని లాభ-నష్టాల ఖాతాకు మార్పు చేస్తురు. లాభ-నష్టాల ఖాతాలో వ్యాపారంలో వచ్చిన లాభం లేదా నష్టాన్ని పరిగణలోనికి తీసుకొని సంస్థం అర్జించిన అన్ని ఆదాయాలు, లాభాలు, ఖర్చులు, నష్టాలు మొదలగు వాటిని చూపించబడుతాయి. అంతిమ ఫలితారోమైన నిఖర లాభం లేదా నష్టాన్ని పైట్టుబడి ఖాతాకు (మార్పు) చేస్తారు. ప్రతి సంవత్సరం ప్రతి సంవత్సరం స్థిరాస్తులు తమ ముఖ విలువలో కొద్ది భాగం నష్టపోరాయి. దీనిని దివాలో అంటారు. ఈ దివాలాను స్థిరాస్తులలో తీసి వేయాలి. దివాలాను లాభం- ఆస్తులను, బాధ్యతలుగా చూపుతాయి. ఆస్తులు- బాధ్యతలు వ్యత్యాసం పెట్టుబడి అవుతుంది.

సెప్టెంబరు నెల 2012కు ముగించబడే రాజన్ వ్యాపార మరియు లాభ నష్టాల ఖాతా.

డెబిట్ **క్రెడిట్**

వివరాలు	మొత్తం (రూ.లలో)	వివరాలు	మొత్తం (రూ.లలో)
సరుకు కొనుగోలు చేసినది 46,000		సరుకులను అమ్మినది 12000	12,000
వాపస్ ఇచ్చినది 2,000	44,000		
రవాణా ఖర్చు	800	ఆఖరు నిల్వ	38,000
స్థూల లాభం, లాభనష్టాల	5,200	(నిల్వ తేల్చడం)	
ఖాతాకు వర్గీకరించినది	50,000		50,000
స్టేషనరి ఖాతాకు	1000	వ్యాపార లాభం	5,200
పోస్టేజి	150		
వేతనాలు చెల్లించినది	2,500	అధిక నష్టంపెట్టుబడి ఖాతాకు	950
జీతం చెల్లింపులు	2,500	వర్గీకరించినది	
	6,150		6,150

2012 సెప్టెంబరు నెలలో రాజన్ ఆస్తి అప్పుల పట్టి

ఋణాలు	మొత్తం (రూ.)	మొత్తం (రూ.)	ఆస్తులు	మొత్తం (రూ.)	మొత్తం (రూ.)
ఋణదాతలు		17,000	చేతిలో ఉన్న నగదు ద్రవ్యం		18,050
			బ్యాంకులోని ద్రవ్యం		50,000
మూలధనం	1,00,000		ఫర్నీచరు		10,000
అధిక నష్టం	950	99,050	సరుకుల మిగులు		38,000
		1,16,050			1,16,050

అభ్యాసాలు

I ఈ కింది సరియైన పదాదతో పూర్తీ చేయండి.

1. వ్యాపార రోజువారీ వ్యవహారాలను రాసే పుస్తకాన్ని __________ పుస్తకం అంటారు.
2. జీతాల చెల్లింపు వ్యవహారం __________ ఖాతాలో చేరును.
3. ఆధునిక, శాస్త్రీయ లెక్కప త్రాలను పద్ధతిని (Documentation) __________ పద్ధతి అంటారు.
4. ఒక ఖాతా యొక్క క్రెడిట్ మరియు డెబిట్‌ల వ్యత్యాసాన్ని __________ అంటారు.
5. నగదు సహాయంతో వ్యాపారం ప్రారంభిస్తే రెండు ఖాతాలు __________ మరియు __________ అయినవి.
6. ముగింపు లెక్కలలో వ్యాపారంలో వచ్చిన లాభాన్ని __________ఖాతాలో నమోదు చేస్తారు.
7. స్థిరాస్తులు ప్రతి సంవత్సరమూ ఫేస్ వాల్యూ కోల్పోయిన కొంత భాగాన్ని __________ అంటారు.
8. ఒక వ్యాపారి ఆస్తి మరియు అప్పులు మద్యగల వ్యత్యాసం ఆ వ్యాపారి యొక్క __________ అవుతుంది.

II ఈ క్రింది ప్రశ్నలకు గుంపుల్లో చర్చించి సమాధానాలు రాయండి

1. అకౌంట్స్‌లో తొలిపద్దు పుస్తకం ఏది? దానిని ఎందుకు తొలిపద్దు పుస్తకం అని అంటారు?
2. వివిధ రకాల ఖాతాలు పేర్కొని, ఉదాహరణ నివ్వండి.
3. వ్యాపారంలో అకౌంట్సు ప్రాముఖ్యత ఏమి?

4. జంట పద్దు విధానపు అకౌంట్సు అనగా నేమి?

5. ముగింపు లెక్కలు ఏవి? లాభ నష్టాల ఖాతా ఫలితాంశాల ప్రభావమేమిటి?

6. సరుకు మరియు సరుకు ఖరీదులకు సంబంధించి ఖాతాల నిల్వతేల్చడం అవసరం లేదు. ఎందుకు?

7. స్థిరమైన ఆస్తులకు సంబంధించి స్థిరత్వం (stagnation) ప్రభావం ఏమి?

8. ఈ క్రింది వ్యాపార వ్యవహారాలకు సంబంధించిన రెండు ఖాతాలను తెలిపి, వాటి క్రెడిట్ యొక్క నియమాలను తెలుపుము

ఎ) శివరాజ్ వ్యాపారాన్ని ప్రారంభించినది

బి) మోహన్ నుండి సరుకు కొనుగోలు చేసినది

సి) రాజేష్‌కు సరుకు వాపస్ ఇచ్చినది

డి) అంగడికి అద్దె చెల్లించినది.

9. ఈక్రింది వ్యాపార వ్యవహారాలను తొలిపద్దు పుస్తకంలో నమోదు చేసి సంబంధించిన ఖాతాలలో ట్రాన్స్‌ఫర్ చేసి చూపించండి.

తేదీ	వివరాలు	(రూ.లలో)
2009 జనవరి 1	వ్యాపారం ప్రారంభించినది	1,00,000
2009 జనవరి 2	బ్యాంకుకు కట్టిన ద్రవ్యం	5,000
2009 జనవరి 3	నగదుకు సరుకు కొనుగోలు	20,000
2009 జనవరి 4	బండికి అద్దె చెల్లించినది	15,000
2009 జనవరి 5	పోస్టేజి చెల్లించినది	250
2009 జనవరి 15	వేతనాల చెల్లింపు	250
2009 జనవరి 20	జీతం చెల్లించినది	1,000
2009 జనవరి 25	రమేశ్‌కు సరుకు అమ్మకం	2,000
2009 జనవరి 26	నగదుకు సరుకు విక్రయం	7,500
2009 జనవరి 30	అంగడికి చెల్లించిన అద్దె	2,500

*****